కళాపూర్ణోదయము

రచయిత:

పింగళి సూరనార్యుఁడు.

ప్రకాశకులు:

మహారాజా రావు వేంకటకుమార మహీపతి
సూర్యారాయబహద్దరువారు
పీఠికాపురసంస్థానాధిపతులు.

సంపాదకుఁడు:

సాహిత్య విశారద
కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రి.
పీఠికాపురసంస్థానపండితుఁడు.

1943.

[వెల, రు. **2-8-0**

కాకినాడ:
రావుసాహేబ్ పట్టమట్ట శేషగిరిరావుగారి
జాఙ్జిముద్రణాలయమందు ముద్రింపఁబడినది.
1943.

సంపాదకోక్తి.

మానవసమితి కేకకాలమున హృదయంగమసంగతిని విజ్ఞానానందముల నందఁజేయుటకు సమర్థము లగుపదార్థములలో నగ్రగణ్యము వరేణ్యసాహిత్యమే. సందియము లేదు. కాని సుదీర్ఘకాలమునకుఁగాని యర్థోదయపుణ్యసమయము సమకూరనేరనట్లు చిరకాలమునకుఁగాని దివ్యకావ్యోదయము కలుగనేరదు. సత్కావ్యసుధామాధురి నిత్యసేవ్యము. నిస్తులము. "సుకవితా యద్యస్తి రాజ్యేన కిమ్" (సుకవితాసంపదకు రాజ్యవైభవముగూడ సాటి కాఁజాలదు) అని సాహితీరసాభిజ్ఞులు దెలిపి యున్నారు.

నిజాసమానమాధుర్యగరిమచే రసికహృదయముల నానందముగ్ధములనుగాఁ జేయునదియే సుకవిత. అట్టిసాహితీభారతి నితరభాషాసాహిత్యరచనలకంటెఁ దేటతేనెనీటుమాటలతో నలరారు తెనుఁగుఁగైతలయల్లికలు పరిమళమిళితమృదులసుమదళసుందరము లగుప్రసూనవల్లీమతల్లికలతీరునఁ జదువరులయుల్లముల నానందభరితములనుగాఁ జేయు ననుట నిక్కమగుమాట.

గీర్వాణవాణీనిర్మితము లగుకావ్యములు భావప్రౌఢములయ్యుఁ బదలాలిత్యగరిమను దెలుఁగుఁగబ్బములవన్నెకు సరిరాకున్నయవి. ఈయది సామాన్యజనభావము గాదు. ప్రాకృతసంస్కృతాదిభాషాసౌకుమార్యములఁ జక్కఁగ నెఱింగినరసజ్ఞుల

యభిప్రాయము. కాని కేవలాంధ్రపదకదంబమునకంటె సంస్కృతమిళితము లగు తెలుఁగునుడులపలుకుబడి శ్రుతిలీన మగుగాన నినదముకై వడి వీనులకు నింపు జనింపఁజేయు ననుటకు సందియము లేదు. సంస్కృతకృతులయందలి ఘనతను బాగుగ నెఱిఁగిననన్నయభట్టారకాదిపండితకవితల్లజులు దెలుఁగునుడికారంపుసొంపులకుఁ బరవశు లై తెలుఁగునాఁటిమాటలపూఁదోటలలో లలితమోహనము లగుత్రిలింగసాహితీకృతిలతికల మొలకలెత్తించిరి.

మున్ను నన్నయనాఁట నాంధ్రకవితావసుంధరను నాఁటఁబడినయీ తెలుఁగులేఁగైతతీఁగియ నానాఁటికి విరివిగఁ బెరిఁగి మహదామోదసుందరము లగుసాహితీసుమమంజరుల వెల్లివిరియఁజేసినది. ఈరీతి లలితకవితావ్రతతీప్రసూనసౌరభములతో నలరారు నాంధ్రసాహిత్యోద్యానవాటికను బింగళి సూరనార్యునికవితావల్లరి మల్లెతీవియచందాన నన్నివిధముల మిన్నగా నెన్నికఁ గాంచియున్నది.

ఈకవితల్లజుఁ డనేకామూల్యకావ్యముల విరచించియున్నాఁడు. కాని నేఁడు మనకందోయికి విందొనంగుచున్న పసందుఁగబ్బములు "రాఘవపాండవీయ" "కళాపూర్ణోదయ" "ప్రభావతీప్రద్యుమ్న" ములు మాత్రమే. వీనియం దాద్యంతములు పురాణేతివృత్తశోభితములు. నడిమికబ్బ మన్ననో చిత్తహారము లగుకొంగ్రొత్త కతలవిన్నాణములతో నలరారుచున్నది. పెక్కుపలుకు లేల? తెలుఁగుబాసలో నిదివఱ కిట్టిప్రశస్తవస్తుసుందరమగుపుస్తక ముదయించి యుండలేదు.

నిరుపమానకావ్యనిర్మాణచాతురీవిలసిత మగునీకళా
పూర్ణోదయకావ్యము ప్రాజ్ఞు లగుభాషాభిమానులచే నేఁటి
కాఱుతడవ లచ్చొత్తింపఁబడినది. కాని యీముద్రితప్రతు
లన్నియు ఛందోదోషమిళితము లై పాఠసంశయకలితము లై
వ్యాకృతిచ్యుతివలితము లై యుండుటచేఁ బాఠకమహాశయుల
కక్లేశముగ రుచ్య మగుకావ్యరసము నాస్వాదించుభాగ్యము
నందీయఁజాలకున్నవి. అందుచేఁ గళాపూర్ణోదయమునకు వే
ఱొకనిర్దుష్టముద్రణ మావశ్యక మైనది.

'పద్యసవల' యనఁ దగునీకళాపూర్ణోదయమునకుఁ బరి
శుద్ధ మగుప్రతిని ముద్రింపించ నెంచి సత్కావ్యపఠనప్రకట
నాభిలాషులును, సలక్షణాంధ్రభాషాపోషణమనీషులును, అస్మ
త్ప్రభువరేణ్యులు నగు శ్రీ శ్రీ పీఠికాపురమహారాజ రావు వేం
కటకుమారమహీపతి సూర్యారావుబహద్దరువారు న న్నాద
రము మీఱ సంబోధించి "కళాపూర్ణోదయమునందలిసందిగ్ధ
పాఠముల ముద్రితాముద్రితప్రతులసాహాయ్యమున సవరించు
టయే కాక క్లిష్టము లగుఘట్టములకు లఘువ్యాఖ్యను వ్రాసి,
అకారాదిక్రమముగఁ గఠినపదముల కర్థముల సమకూర్చి యి
చ్చునకు సిద్ధము చేయుఁడు. వీనితోఁ గళాపూర్ణోదయమును
దిరుగ ముద్రింప నెంచితిమి" అని సెల విచ్చిరి.

తోడనే నేను శ్రీవారియాజ్ఞానుసార మముద్రితకళా
పూర్ణోదయప్రతులకై సంచారము సాఁగించుచుండఁ బరమే
శ్వరకృపచేఁ బశ్చిమగోదావరీమండలములోని యేలూరుపుర
నివాసులును నాంధ్రభాషాభిమానులును న్యాయవాదకోవి

దులు నగు శ్రీమాన్ నల్లానిచక్రవర్తులకృష్ణమాచార్యులయ్యవార్లంగారిదర్శనభాగ్యము సంప్రాప్తమాయె.

అంత నేవారితో నాప్రయత్నమును దెలుప వెంటనే "మాతాతగారు సంపాదించి యుంచినయాముద్రితగ్రంథములలోఁ గళాపూర్ణోదయప్రతి యొకటి గలదు. మీరు మాయింటికి వచ్చినచో నిచ్చెదను" అని సౌహార్దముతో సెలవిచ్చిరి. అంతనేఁ బేదకుఁ బెన్నిధి దొరకినచందాన నుప్పొంగి వారిభవనమునకేఁగితిని. తోడనే శ్రీయాచార్యులవారు కళాపూర్ణోదయము యొక్క వ్రాఁతప్రతిని గొనివచ్చి నాకందిచ్చి గౌరవించిరి.

ఆప్రతిలో నిదివఱకు ముద్రితము లైనకళాపూర్ణోదయములలోఁ జూపట్టనిచక్కనిపాఠభేదము లనేకములు గన్పట్టినవి. పిమ్మట శ్రీసూర్యరాయాంధ్రనిఘంటుకార్యాలయమున నున్నపరవస్తుచిన్నయసూరిగారివ్రాఁతప్రతులలో నిఁకఁ గొన్ని సునిశితము లగుపాఠములు చూపట్టినవి. కాని యింకను సంగ్రహింపవలసినపాఠములు మిగిలియుండుటచేఁ బ్రస్తుతము తిరుపతిలో నున్నప్రభుత్వమువారి ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారములోనియముద్రితప్రతులను, తంజనగరములోనిసరస్వతీమహాలునందలివ్రాఁతప్రతులను బరిశీలింప మఱికొన్ని యనుకూలపాఠములు గానవచ్చినవి. తరువాత శబ్దరత్నాకరసూర్యరాయాంధ్రనిఘంటువులలోఁ గొన్నిసరసము లగుపాఠములు గోచరము లైనవి. ఈరీతిగ సంప్రాప్తము లైనపాఠము లెనిమిదివందలకుఁ బైగా నిందుఁ బొందుపఱచితిని. ఇందుచే నీకళాపూర్ణోదయేందుబింబము పాఠసంశయనీహారముక్తమై యనాయాసాస్వాద్య

మగు నిజకథాసుధామాధుర్యముచే విబుధామోదమును సమ
కూర్పఁ జాలు నని నమ్ముచున్నాఁడను.

ఈకవితిలకునికవితాఘనతనుగూర్చి వివేకనిధు లగు
శ్రీశ్రీపీఠికాపురాధిపతు లిందుఁ బొందుపఱచినపీఠికవలన
సూరనార్యునిరచనావైభవము చదువరులకు సాకల్యముగ
విదితము కాఁగలదు. నిజముగ నాపింగళికులనలిన హేళికవితా
ప్రతిభ నెన్న నీసూర్యరాయనృపాలవర్యులే యన్నివిధముల
నర్హులు. మఱియు నీప్రభుచంద్రునకు సూరనార్యకావ్యరచ
నలపై గౌరవాదరములు మెండు. కావుననే మొదట వావిళ్ల
వారు "రాఘవపాండవీయ" "కళాపూర్ణోదయ" ముల ముద్రిం
చునాఁడును బిమ్మట పురాణపండమల్లయ్యశాస్త్రిగారివ్యా
ఖ్యాసముతో "ప్రభావతీప్రద్యుమ్నమును" ప్రకటించునప్పు
డను, పిదప శ్రీమల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు కళా
పూర్ణోదయము సచ్ఛాత్రింపదనునను నేఁ డీసంపుటమును
వెల్లడించువేళను వలయుధనముల నొసంగుటయే గాక యీ
నూతనప్రతికి సూరనార్యకవితాఘనతనుగూర్చినచక్కనిపీఠిక
నుగూడ వ్రాసియున్నారు.

నిజమే. నళినీముకుళములకృత్యము నీటినుండి వెలికి
వచ్చుట. ఆపైని వానిని వికసింపఁజేసి ఘనామోదశ్రీసుందర
ములనుగా నొనర్చుట తామరతేనిపని. అటీరుననే సాహితీకోశ
ములకార్యము కవివరునికలమునోటినుండి వెలువడుటయే. అనం
తర మాకోశములఁ బ్రకాశింపఁ జేసి యమందానందేందిరామం
దిరములనుగాఁ జేయుట వసుంధరారమణులకార్యము. కావున
నట్టిపద్మినీముకుళదిననాయకులును, ఇట్టికవితాకోశ మేదినీశు

లును లోకానందసంధానకార్యపరాయణులై తేజరిల్లుదురు గావుత.

నే నీనూతనప్రతిని సమకూర్చుటలో వావిళ్ల వారియచ్చుకూటమునను సరస్వతీముద్రణాలయమునను బ్రకటితము లైన కళాపూర్ణోదయములఁ బ్రమాణముగాఁ దీసికొంటిని. వీనియందుఁ జూపట్టని పాఠముల మీఁదఁ బేర్కొనఁబడిన గ్రంథముల నుండి చేకొంటిని. మఱియుఁ గ్రొత్తఘట్టములకు మూలసంఖ్యల నిచ్చి "వెన్నెల" అను పేరుతో లఘువ్యాఖ్యను, కఠినపదముల కకారాదిక్రమముగ నర్థవివరణమును, క్రొత్తగాఁ జేర్చినపాఠముల నేయేప్రతులనుండియు నేయేగ్రంథములనుండియుఁ దీసికొంటినో తెలుపుటకై పద్యసంఖ్యలతో నాయాపాఠములను వానిమాతృకానామములను గ్రంథాంతమునఁ బ్రకటించితిని.

ఈనూత్నపాఠసంగ్రహోద్యమమున నాకు బాసటనైన పండితమండలికి గౌరవపూర్వకముగా ధన్యవాదముల నందఁజేయుచున్నాఁడను. మఱియు లఘువ్యాఖ్యను వ్రాయుటలో బ్రహ్మశ్రీ ప్రయాగ వేంకటరామశాస్త్రిగారు చేసినసాహాయ్యము ప్రశంసార్హము.

నేను సర్వజ్ఞుఁడను గాకుండుటచే నిం దేవియేని ప్రమాదము లుండనోపు. వానిని సహృదయు లగుపాఠకసోదరులు పాటింపకుందురుగాక.

ఓం తత్సత్.

విబుధ విధేయుఁడు,

కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రి.

సింగళీసూరన.



శ్రీమదాంధ్రసారస్వత మమృతతుల్యము. ఈభాష విశేషశ్రీవణీయమై సర్వాంగసుందరమై పరిస్తుతికి బాత్రమగుచుఁ బ్రకాశించుచుండును. సంస్కృతకవియైనసుధాకరుఁ డాంధ్రభాషాసుధామాధుర్యము నిట్లు మిక్కిలి యెక్కువగఁ గొనియాడినాఁడు.

శ్లో॥ "యో వేత్త్యాంధ్రమయీం వాణీం
శిరీషసుమపేశలామ్
కిం తస్య సుధయా కార్యం
మాధుర్యరసనిర్ణయే॥"

మనతెలుఁగు ప్రాగ్దేశభాషలంతెల్ల నెక్కుడు శ్రావ్యమైన దని పాశ్చాత్యఖండవాసులచేఁ బొగడఁబడినది. ఐరోపాదేశీయుఁడైన 'బిషప్ కాల్డువెల్' అను దొర మనదక్షిణహిందూదేశమునకు వచ్చి యిచటిదేశభాషల నెల్ల మిగుల బాగుగ నేర్చికొని భాషాతత్త్వవేత్తలలో నగ్రగణ్యుఁడుగ నెంచఁబడినవాఁ డాంధ్రము దేశభాషలలో నెల్ల మిక్కిలి శ్రావ్యమైనదని శ్లాఘించెను. తెలుఁగుబాస సంగీతమునకెంతయుఁ దగియున్నది. గాయకు లాంధ్రులు కాని యనాంధ్రులుకాని యర్థము తెలిసినను, తెలియకున్నను, తెలుఁగుపాట లనేకములు పాడుదురు. ఇట్టియత్యధికమాధుర్యగరిమ గలమనయాంధ్రభాషయొక్క ప్రాశస్త్యము పురాతనాంధ్రకవిప్రవరులచే స్తుతింపఁ

బడినది. అఖండపండితుఁడు, అనేకగ్రంథావలోకనకుశలుఁడు, వివిధదేశభాషాకోవిదుఁడును, రసగ్రహణపారీణుఁడును, కవిశిఖామణియు నైనకృష్ణదేవరాయభూపాగ్రణి

ఆ. " తెలుఁగదేల యన్న దేశంబు తెలుఁగేను
తెలుఁగువల్లభుండఁ దెలుఁగొకండ
యెల్లనృపులుఁ గొలువ నెఱుఁగవే బాసాడి
దేశభాషలందుఁ దెలుఁగు లెస్స."

అని దీనిని మెచ్చినాఁడు. కొండొకపురాతనకవీంద్రుఁడైన వినుకొండ వల్లభరాయఁడో లేక శ్రీనాథుఁడో రచియించిన క్రీడాభిరామము నందు

ఆ. " జనని సంస్కృతంబు సకలభాషలకును
దేశభాషలందుఁ దెనుఁగు లెస్స
జగతిఁ దల్లికంటె సౌభాగ్యసంపద
మెచ్చుటాఁడుబిడ్డ మేలు గాదె "

అని దేశభాషలందుఁ దెనుఁగు లెస్స యనియే కాక సంస్కృతముకంటెఁ గూడ నుత్కృష్టమైన దనియు వచింపఁబడినది. ఈభంగిని మనభాషాప్రాశస్త్యము ప్రశంసింపఁబడియె. ఇట్లు మహత్తరముగ భాసిల్లుమనభాషయం దనేకసత్కావ్యములు వెలయుచున్నవి. వీనిలో నెల్ల నుత్తమోత్తమము లైన సుప్రశస్తప్రబంధములు కొన్ని గలవు. వీనిని మించినచెలువము గల రచనలు ప్రపంచమునం దెందును గోచరింపవు. ప్రభావతీప్రద్యుమ్నము, కళాపూర్ణోదయము, ప్రబంధరాజము లీగ్రంథరాజి

లోఁ జేరి రాజిల్లునవియు. ఇట్లు పేర్కొనఁబడినగ్రంథచ్చాయను నకుఁ గర్త సూరనార్యకవివరేణ్యుఁడు. ఇతఁ డత్యుత్తమకవివతంసులలోనివాఁ డని మఱి వేఱె వక్కాణింప నక్కఱ లేదు.

ఉ. "ఎంగిలిత్రోవలం బడక యెప్పటికప్పు నవీనకల్పనల్
సంగతముం బొనర్చి సరసప్రకృతిం గృతిఁ గూర్చునట్టి పే
రంగులు రిక్తు లెవ్వరికి రావుగదయ్య తలంచిచూడ నో
పింగళిసూరనార్యసుకవీ! శుకవిభ్రమకృల్లసద్గవీ!"

అనెడి మోలేటి వేంకటరామశాస్త్రి విద్వత్కవిసత్తముని వాక్కులు నిక్కువములు. ఈపింగళి సూరనార్యుఁడు మహాకవివర్యుఁడు. కళంకరహిత మైనకవితాకళాకౌశలవైశాల్యము గలిగి విలసిల్లువాఁడు. అత్యద్భుతప్రతిభాశాలి. విశ్వకవి. మృతిరహితుఁ డైనరచయిత. ఆచంద్రతారక మీతనికావ్యములు ప్రకాశించుఁగాక! ఇతఁ డాంధ్రకవీంద్రులందఱిలో నగ్రగణ్యులలో నొకఁడు. ఇంతియ కాదు. హిందూదేశ మందలియితర మండలములందే కాక ప్రపంచమునందు సర్వదేశముల, సర్వభాషల, సర్వకాలములయందు, వెలసినకవిశిరోమణిశ్రేణిలోనివాఁడు. ఈతనిమించినకవిని విశ్వమునం దెందును గానము. ఇతఁడు బహుగ్రంథరచనాధురంధరుఁడు. నిర్దుష్టకవితాదక్షుఁ డైనమహాలాక్షణికుఁడు. వింతవింతత్రోవలు ద్రొక్కిన తేజశ్శాలి. తనప్రభావతీప్రద్యుమ్నమునఁ దా నిటులు చెప్పుకొనియె.

మ. "జనము ల్మెచ్చఁగ ము న్రచించితి నుదంచద్వైఖరిం గారుడం
బును శ్రీరాఘవపాండవీయముఁ గళాపూర్ణోదయంబు న్మఱిం

చెనఁటుఁగబ్బము లెన్నియేనియుఁ బుత్త్రమిత్రాదిసంతానవ
ర్ణన కేమిం బరితుష్టి నా కవి యొనర్చుం జాల వాత్సల్యముల్".

ఇందు వచింపఁబడినవానిలో 'రాఘవపాండవీయము', 'కళాపూర్ణోదయము', 'ప్రభావతీప్రద్యుమ్నము' అనుమూఁడు ప్రబంధరత్నములు మాత్రము మనకు లభించుభాగ్యము గలిగినది. తదితరగ్రంథములు మందదృష్టవశమున మనకు దొరకలేదు.

ఈగ్రంథత్రయమునందు మొదటిదైన 'రాఘవపాండవీయము' ద్వ్యర్థిప్రబంధము. ద్వ్యర్థిదైన నర్థము సులభముగ బోధపడదు. రామాయణభారతగాథలలో చేరిన సందర్భము పద్యమున నుంచి చెప్పఁబడెనో దానికిఁ దగినవ్యాఖ్యను తేటగాఁ దెలియును. ఇప్పుస్తకమునుంగూడ [illegible] నాఁడు. ఇది సంక్లిష్టకావ్యము. దీనిని సరి [illegible] వ్యము వేఱొకటి లేదని వచింపవచ్చును. రెండవది యగు 'కళాపూర్ణోదయము' స్వకపోలకల్పితము. అనిర్వచనీయరచనాసముచితమైనకావ్యరత్నము. మూఁడవదియగు 'ప్రభావతీప్రద్యుమ్నము' పురాణకథయైనను నూతనసంగతులు గలిగి రమణీయములగు వర్ణనలతో విరాజిల్లుచున్నది. అతిలలితశైలీవిలసితము. ఇది మిగుల మనోహరమగు మహాకావ్యము.

కవిత్వతత్త్వమీతీరున నుండఁదగు నని సూరనార్యుఁడు తనకావ్యములలో నీలీల నిర్వచించె.

సీ. "శబ్దసంస్కార మెచ్చుటను జాలఁగనీక
పదమైత్రి యర్థసంపదలఁ బాటిఁ
దలఁపెల్ల నక్లిష్టతను బ్రదీపితముగాఁ
బునరుక్తిదోషంబుఁ బొంతఁ బోక

యాకాంక్షితసుప్రాప్తి యాచించుచును శా
ఖాచంక్రమక్రియఁ గడపఁజనక
ప్రకృతార్థభావంబు పాదుకొ [illegible]
సుకవి ... సాహిత్యవిద్యయు గ
గీ. నొకటఁ బూర్వోత్తరవిరోధి యొందకుండఁ
బ్రస్తుతవచనవాక్యతాత్పర్యసరణి
ములు మహావాక్యతాత్పర్యమునకు నొసఁగఁ
బలుకనేర్చుట బహుతపఃఫలము గాదె ?"

(ప్రభావతీప్రద్యుమ్నము)

సీ. "పొసఁగ సత్పుస్తకంబుల శోధించినట్లుఁ
దమలోన బొరయుక్తపదములఁ గూర్చి
యర్థంబు హాస్యలక్ష్యవ్యంగ్యపటంబు
లెఱిఁగి సంఘటిత నొనఁగఁ జేసి
రసభావములకు స్థానంబుగ నైవచ్చి
కొదువ వైసరీతు లిమ్ముగ నమర్చి
గతులు సుచితంబు వైతనరాసెను
ప్రాసంబు లింపు గాఁ బాదుకొల్పి
గీ. యతుల సుషమాకరముగ యమకాదులు నగు
సకలచిత్రశబ్దాల క్రియలు ఘటించి
కవితఁ జెప్పంగ నేర్చుసత్కవివరునకు
వాంఛితార్థంబు లొసఁగనివారు గలరె ?"

లయవిభూతి :-

"చలువ గలవెన్నెలలచెంగుప్రసరు సౌరభము
గలిగినను సౌరభము చలువయును దలిర్పం

బాలు పెసఁగుకవ్వరపుఁబలుకులకుఁ గోమలత
నెలకొనిన సౌరభముఁ జఁజువపసయుం గో
మలతయును గలిగి జగముల మిగులఁ బెంపెసఁగు
మలయపవనంపుఁగొదమలకు మధురత్వం
బలవడిన నీడు మఱి కల దనఁగవచ్చుఁ గడు
వెలయఁగలయీసుకవిపలుకులకు నెంచన్."

(కళాపూర్ణోదయము)

సీ. "విశ్రామవిహతి గావింపక సారవ
త్సాహిత్యసౌమనస్యంబు లెఱిఁగి
సమయంబు దప్పక శ్రవణకఠోరంబు
లైనశబ్దముల నత్యాకులాత్మఁ
జేయక సత్పరిచితసుకుమార వా
క్సరళితాభిప్రాయఁ గా నొనర్చి
పదబంధశిథిలత వాటిల్లఁగా నీక
యేచందములయందు నేమరిలక

ఆ. పరఁగుకవియు దోషాకరుఁడును యశము శు
ద్ధమును బడయు నట్లు గాని నాఁడు
కృతియుఁ దాఁపు మొదవుఁ గీర్తియుఁ బాలు నీ
కుంట కాదు హాసయోగ్యుఁ జేయు."

(కళాపూర్ణోదయము)

సూరనరచన సురుచిర మైనది. సత్కావ్యములకుఁ గలసినసకలసద్గుణమణిగణములు గలిగి యగ్రగణ్య మైనది.

మృదుమధురపదగుంఫితము. సాధుజాతీయదేశీయపద తేజోవి
రాజితము. అనర్గళధారాశుద్ధి గలదై శోభిల్లుచుండును. సరస
సారస్వతాంశప్రశస్తితోఁ బ్రకాశించును. శబ్దార్థాలంకారసం
కలితమై కలకలలాడుచుండును. వ్యర్థపదకళంకరహితమైనది.
తేటతెనుఁగుమాటలతోఁ దేజరిల్లుచుండును. పలుకుపలుకున
కుఁ దేనియ లొలుకును. రసపోషణమునకు మిగుల బాగుగఁ
దగినయందమైనపదములపొందికయు, వృత్తములవరుసయుఁ
గలిగి వెలుఁగొందుచుండును. వేఱువేఱురసములు వర్ణించు
నపుడు భిన్నభిన్నభంగులపలుకులకూర్పును బద్యములపోకడ
లును నొప్పారుచుండును. సాధారణముగ మనము వాడుచుం
డుసాధుప్రయోగములతో నిండి కరము రమ్యముగ నుండును.
మొత్తముమీఁద ద్రాక్షాపాకము. ఇందు సుప్రసాదశక్తి
యసదృశము. శ్లేష యట్టిదటఁ గాననగు. దాని నాయాప
ట్టులఁ గవియే సూచన చేయుచుండును. ఈకవితల్లజుఁడు చిత్ర
విచిత్రములైనపోకడలఁ బోయె. అపూర్వానల్పకల్పనాజల్పి
తములఁ జేసె. అత్యంతచమత్కారములైనరచనలచాతుర్య
ముఁ గనఁబఱిచె. ఈమహనీయుని భావనాశక్తి మిక్కిలి సంభా
వితము. ఈతనికవితను విశేషవిస్మయావహములును సముదీర్ణ
ములు నైనసహజవర్ణనలు సంపూర్ణరసభరితములై భాసి
ల్లును. వర్ణనావైదగ్ధ్యమమితౌచిత్యకరమై రాణించును. వర్ణి
తాంశము మనకనులకట్టెదుటఁ బటముగట్టినట్లు కన్పట్టును.
ఎవ రెచట నేయేపట్టుల నెటులు వచింపవలయునో చరింపవ
లయునో యనువిషయములు చక్కనియౌచిత్యముతోఁ బాటిం
పఁబడెను. ఇక్కవి మానుషప్రకృతి కూలంకషముగఁ దెలిసి
కొనినశేముషీవిభవాభిశోభితుఁడు. లోకజ్ఞానసంపన్నుఁడైన

ప్రజ్ఞాశాలి. ఈశ్వరసృష్టిరహస్యమును స్పష్టముగ గ్రహించినప్రతిభావంతుఁడు. "రవి గాననిచోఁ గవి గాంచునే కదా" అనువార్యోక్తి యిట వ్యక్తమయ్యె. రస మీమాంసీపివృషభునిచే మహాహర్షదాయకముగఁ బోషింపఁబడి పొంగిపొరలుచుండును. ప్రపంచమందలిమానవప్రకృతి యీకవితయందుఁ బ్రతిఫలించును.

'కళాపూర్ణోదయము' నందు సర్వరసములు విశేషభాసుర భాతిఁ బరిపోషితము లయ్యె. పరమరమణీయము లగువర్ణనలతో సొంపారుచున్నది. ఇందు ముఖ్యమైనది శృంగారరసము. అయిన నది యెంతమాత్ర మతివేల మన వీలులేదు. 'కళాపూర్ణోదయము,' 'ప్రభావతీప్రద్యుమ్నము' హృదయాహ్లాదకరములైనప్రబంధరత్నములు. చదువరులడెందముల సమ్మోదసుఖాంబుధి నోలలాడించుచుండును. వీనిని జదువఁ జదువఁ జవులూరుచుండును.

ఈ కవికులతిలకుని చతురకవితావిలాసము గణనాతీతమై రసోచితశయ్యతో నతిశయిల్లుచున్నది. ఎన్నితడవులుఁ దిలకించినను దనివి తీఱదు దీనం గలుగునమందానంద మనవద్యమై యనుభవైకవేద్యమైనది. ఇట్టిసుప్రశస్తప్రబంధములు గల యాంధ్రభాష ధన్యాతిధన్యము. ఆంధ్రులమైనమనము కృతార్థులము. ఈసత్కావ్యములరసాస్వాదన మొనర్చి బహులాభములఁ బొంది తరింతుము గాక! సూరనార్యకవీశ్వరా! గౌరవపురస్సరములును ననేకములు నైననానమోవాకములు కైకొనుము

రావు వేంకటకుమారమహీపతిసూర్యారావు.

శ్రీరస్తు.

కళాపూర్ణోదయము

—:o:—

పీఠిక

శ్రీలావణ్యవతీకుచద్వితయకాశ్మీరప్రభాచారువ
క్షోలంకారమణిప్రకాండము నవీనార్కుండుగా సన్మనో
నాళీకావిరతప్రభాత మగుచు న్భాసిల్లుతత్త్వంబు నం
ద్యాలశ్రీనరసింహకృష్ణవిభు నిత్యశ్రీయుతుం జేయుతన్.

చ. ప్రమదవిలాసనర్తనవిభాసురగోపకిశోరమూర్తితోఁ
దమ కిలువేలు పై వెలయుతాండవకృష్ణపదాబ్జసేవ ను
త్తమతనయాదిసంపదలు తామరతంపర లై ప్రవర్ధిలన్
రమణఁ దనర్చుఁగావుత ధర న్నరసింగయకృష్ణుఁ డెంతయున్

మ. వలకేల్దాపలికిం గుచస్తబకసేవాలోలతం బోవ డా
పలికేల్స్నిగ్ధనమాన్ప నల్కసవి దత్పార్శ్వంపు లేఁజెక్కుఁగో
మలపాదంబును ముట్టుచు న్వలచుబ్రహ్మాం బర్ధనారీశ్వరుం
డెలమిన్నిత్యముఁ బ్రోచుఁగృష్ణవసుధాధీశున్ నృసింహాత్మజున్

చ. అనయముఁ బ్రేమసంధిలఁగ నాస్యచతుష్టయయాగపద్యముం
బనఘనకాంక్షఁ బోలె నిగమంబులపేరిట నాల్గురూపులం
దనరెడుభార్యమాట జవదాఁటక సృష్టి యొనర్చువారిజా
సనుఁడు నృసింహకృష్ణవిభుఁ జాలఁ జిరాయువుఁ జేయుఁగావుతన్

చ. ఒనరఁగ నూర్ధ్వలోకమున నుండి ధరిత్రికి డిగ్గు గంగకు
న్మనసిజవైరిమౌళియు హిమక్షితిభృత్కటకంబుఁబోలె శో
భనరసభవ్యకావ్యమయభారతికి న్వసతిస్థలంబు లై
తనరెడువామలూరుభవతాపసు సాత్యవతేయుఁ దెల్చెదన్.

చ. పలుకఁ దలంప దవ్వు లగుభారతరామకథార్థముల్ విభా
సిలఁగ నరంటిపం డొలిచి చేతికి నిచ్చినరీతి నంధ్రవా
క్సులలితశక్తి నందఱకు సుప్రథితంబులు చేసినట్టిధ
న్యుల నుతియింతు నన్నయబుధోత్తముఁ దిక్కన నెఱ్ఱసత్కవిన్

ఉ. మెచ్చి యొకింతగౌరవము మెచ్చక యుండి లఘుత్వలేశముం
దెచ్చుటకు న్సమర్థు లై కృతిక్రియకుం గుకవిత్వగర్వితుల్
తచ్చరితం బుపేక్ష కుచితం బగుఁగాక నగం గనైన వా
క్రుచ్చి యజాగళస్తనసగోత్రుల వారల నెన్న నేటికిన్. 2

సీ. విశ్రామవిహతి గావింపక సారవ
త్సాహిత్యసౌమనస్యంబు లెఱిఁగి
సమయంబు దప్పక శ్రవణకఠోరంబు
లైనశబ్దముల నత్యాకులాత్మఁ
జేయక సత్పరిచితసుకుమారవా
క్సరళితాభిప్రాయఁగా నొనర్చి
పదబంధశిథిలత వాటిల్లఁగా నీక
యేచందములయందు నేమరిలక

ఆ. పరఁగుకవియు దోషాకరుఁడును యశము దు
గ్ధమును బడయు నట్లు గాని నాఁడు

కృతియుఁ దాఁపు మొదవుఁ గీర్తియుఁ బాలు నీ
కుంట కాదు హాసయోగ్యుఁ జేయు. ౮

వ. అని యిష్టదేవతాప్రార్థనంబు గావించి సుకవుల సేవించి కుకవు లుపేక్షామాత్రదండ్యు లగుట భావించి సకలలక్షణలక్షితం బైనమహాప్రబంధంబు కీర్తికారణం బనియు నితరం బపహాస కారణం బనియు నూహించి యెద్ది యేనియు నొక్క సరస ప్రబంధనిబంధనంబునకు జాతకౌతూహలుండ నై యుండు నంత. ౯

సీ. తనకీర్తి సకలదిగ్దంతిదంతానంత
కాంతిపంక్తికిఁ జెలికత్తె గాఁగఁ
దనప్రతాపంబు మార్తాండమండలచండి
మోషదేశమునకు నొజ్జ గాఁగఁ
దననీతిపస యుగంధరభట్టిచాణక్య
ఘనచాతురికి నిదర్శనము గాఁగఁ
దనవిలాసంబు కందర్పేంద్రనందన
వార్తకు ఖండనవాది గాఁగఁ

గీ. వెలయు మనుమార్గవర్తనావిరతవిహిత
ధరణిపరిపాలనాపరిస్ఫురితరాజ్య
వైభవుండు నృసింహభూవరసుతుండు
జిష్ణుతుల్యుండు నంద్యాలకృష్ణవిభుఁడు. ౧౦

వ. అనర్ఘ్యమణిమయాభరణకిరణకిమ్మీరితదిగంతరుండును గంధసారకస్తూరికాద్యనులేపసౌరభసంవాసితపర్యంతభాగుండు

నగుచుం జెలువుమీఱి కొలువుకూటంబున గురుశుక్రనీతిచా
తురీఖ్యాతివచనాచుంచుపంచాంగ నయజయాతిశయభూ
షితశేముషీవిశేషవైయాత్యు లగునమాత్యులును సదనూ
చాన సంప్రదాయ సిద్ధాధ్యయన శుద్ధిగరిమపరిపూర్ణశక్తి వి
భ్రాజమాన నానా వేదమంత్ర తంత్రసంతాయమాన శాంతిక
ర్మదూరవారితదైవికాత్యాహితు లగుపురోహితులును గా
ణాదకాపిలగౌతమీయజైమినీయ వైయాసిక పాతంజలతంత్ర
రాద్ధాంతపూర్వపక్ష వైపరీత్యకరణచణయుక్తికల్పనానల్ప
కల్పితప్రతివాదిబుద్ధివిధ్వంసు లగువిద్వాంసులును బ్రాహ్మ
పాద్మవారాహవైష్ణవమాత్స్యమార్కండేయభాగవతబ్రహ్మ
కైవర్త కౌర్మగారుడస్కాందవాయవ్య వామన బ్రహ్మాండాది
నిఖిలపురాణకథాకథనపాండిత్యపరితోషితాంతర్వాణికు ల
గుపౌరాణికులు నాశు మధురచిత్రవిస్తారకవితావిజృంభణ
స్తంభితబాణభవభూతిభాసకాళిదాసముఖ్య విఖ్యాతిగౌరవు
లగుకవులును బహువిధపురాతనజ్యౌతిషసిద్ధాంతసంఘర్షనిశి
తమతిచతురిమ సమధిగత కళాకాష్ఠానిమేషాదిసూక్ష్మసూక్ష్మ
తర సూక్ష్మతమ కాలకలనా కౌశలప్రకాశకీర్తికు లగుమౌ
హూర్తికులును ధన్వంతరిదస్రచరకప్రముఖనిఖిలాద్యవైద్య
వైశారద్యదృష్టాంత భావభాజనాయుర్వేద వేదిత్వ వైభవా
లంకారు లగునగదంకారులును విశ్వావసుతుంబురునారదాం
జనేయభరతమతంగకోహలదత్తిలప్రభృతిగాంధర్వకౌశలగౌ
రవ స్మరణకారణగానమాధురీధురీణతాప్రీణిత బుధశ్రేణికు
లగువైణికులును రూపలావణ్యవిభ్రమవిలాసవిభవవిస్మాపిత

వివిధజనస్వాంత లగువారకాంతలును నిరంతరపరిణతబహు
విధప్రహరణవ్రణకిణగణకాఠిన్యఖండిత కంకటాపేక్షవక్షో
విభాగజోఘుష్యమాణశౌర్యసాహసోద్భటు లగుభటులు
ను యథోచితప్రదేశవర్తు లగుచుం గొలువ వేత్రహస్తజనస
నామాఖ్యానసందర్శితసామంతకుమారులసేవలు కటాక్ష
హాసభాషణాదులనాదరింపుచుగీతవాద్యతాళానువర్తి నర్తకీ
నర్తనప్రవర్తనంబు లవధరింపుచు ననేకవిధరాజ్యకార్యవిని
యుక్తు లైనయధికారపురుషులవిన్నపంబు లాలింపుచు వంది
బృందపఠ్యమానబిరుదావళి ప్రబంధబంధురశబ్దార్థచమత్కా
రంబులు పరికింపుచు నొడ్డోలగం బై కూర్చుండి కావ్యప్రసం
గవశంబున. ౧౧

సీ. శోభితాపస్తంబసూత్రు గౌతమగోత్రు
సుచరిత్రుఁ బింగళిసూరసుకవి
పౌత్రు నన్నపపతి భావనదౌహిత్రు
నమరధీనిధికి నబ్బమకుఁ బుత్త్రు
ననుజన్ము లైనట్టియమరనయెఱ్ఱనా
ర్యులు భక్తిసేయంగ నలరువాని
సత్కావ్యరచనావిశారదుం డగువాని
సూరననామవిశ్రుతుని నన్నుఁ

ఆ. ప్రియము సంధిలంగఁ బిలిపించి బహువస్త్ర
భూషణాదిదానములఁ గరంబు
సంతసం బొనర్చి యొంతయు గారవ
మొసఁగ మధురఫణితి నిట్టు లనియె. ౧౨

శా. నీచే నొక్కమహాప్రబంధముఁ గడు న్నిర్ణిద్రసారస్యలీ
లాచిత్రం బగు దాని నోయనఘ వాలాయంబుఁ జేయించుకో
మాచిత్తంబున వేడ్క యుండు నది నీమాధుర్యధుర్యోరు వా
గ్వైచిత్రి న్నఫలంబు సేయుము సుధీవర్గంబు లోహోయనన్
మ. ఇట ము న్గారుడసంహితాదికృతు లీ వింపొందఁగాఁ జెక్కొన
ర్చుట విన్నారము చెప్ప నేల యవి సంస్తుత్యోభయశ్లేషసం
ఘటనన్ రాఘవపాండవీయకృతి శక్యంబే రచింపంగ నె
చ్చట నెవ్వారికి నీకె చెల్లె నది భాషాకావ్యముం జేయఁగన్
క. అని యాదరణము మిగులం
దనర నియోగింప నేను నాకొలఁది గనుం
గొన కీయకొంటిఁ దగ నా
యనఘుఁడు సంకల్పసిద్ధుఁ డనుటనమ్మిక చేన్. ౧౬
వ. ఇవ్విధంబునం బూని యమ్మహాప్రభువుసగౌరవనియోగం
బునకు ననుగుణంబుగ మదీయశక్త్యనుసారంబున విచా
రించి యత్యపూర్వకథాసంవిధానవైచిత్రీమహనీయంబును
శృంగారరసప్రాయంబును బుణ్యవస్తువర్ణనాకర్ణనీయంబును
నగుకళాపూర్ణోదయం బనుమహాకావ్యంబు నిర్మింపం గడం
గితి నిట్టిమహనీయ కృతి కధీశ్వరుం డగుచుం బొంపొందునం
ద్యాలభూవిభునికృష్ణరాయనివంశావతారం బభివర్ణించెద.
గీ. సకలకువలయపాలనైశ్వర్యయుతుఁడు
చండధామకృతశ్రీఘనుండు నైన
రాజచంద్రుండు జగతిఁ గరంబు వెలయు
సంతతోదయసౌభాగ్యశాలి యగుచు. ౧౭

గీ. అత్రిలోచనభవుఁ డయ్యె నతఁడు మీఁద
నపరిమితతారకావళి కధిపుఁ డగుచుఁ
దాఁ ద్రిలోచనభవుఁ డయి ధరఁ గుమారుఁ
డేకతారకజయ మొందు టేమియరుదు. ౧౮

క. ఆచంద్రునివంశంబున
భూచంద్రుం డారుపీటిబుక్కనరేంద్రుం
డాచక్రవాళశైల
ప్రాచక్రస్ఫూర్తికీర్తిసాంద్రుఁడు పుట్టెన్. ౧౯

క. ఆబుక్కనృపాలునిబా
హాబలముకొలంది తదసిహతరిపువీర
ప్రాబల్యనిరాకృతనల
కూబరునకుఁ దెలియుఁ దెలిసికొనఁగలఁడేనిన్. ౨౦

చ. మతినజుఁడంచురూపమున మన్మథుఁడంచునయోన్నతిన్బృహ
స్పతియనుచున్వదాన్యతను భానుసుతుండనుచున్నుతించు నా
ర్యతతి'నిరంకుశాః కవయ'యంచదియోర్చుటగానిబుక్కభూ
పతికి సముండు లేఁడు తలఁప న్భువనంబుల నేగుణంబులన్.

క. పావనగుణ యగునబ్బల
దేవిని గులశీలగుణనిధి న్మాటి బల్లా
దేవిని వివాహమయ్యె మ
హావిభవుఁడు బుక్కనరవరాగ్రణి వేడ్కన్. ౨౨

క. అందును బల్లాదేవికి
నందను లుద్భయించి రింద్రనందనసదృశుల్

చందనవిశదయశుల్ సం
క్రందనవైభవులు రామరాజప్రముఖుల్. ౨౩

ఉ. భూమహనీయశీలుఁ డగుబుక్కయయగ్రవధూటి కబ్బలాం
బామణికిన్ జనించిరి సమస్తగుణాఢ్యులుసింగరయ్యయున్
రామనిభుం డహోబళధరారమణుండును విక్రమాన్వయో
ద్దామత నొప్పు నీతికి నుదగ్రజయాభ్యుదయంబులుం బలెన్.

ఉ. అందును సింగభూరమణుఁ డౌబళదేవిని బెండ్లియాడి సం
క్రందనతుల్యవైభవులఁ గాంచెఁ దనూజుల ముప్పురన్ సుధా
నందవిధాయినిర్మలగుణప్రకరు న్నరసింగరాజు శ్రీ
నందనతుల్యు నారవిభు నవ్యపురూరవుఁ దిమ్మపార్థివున్.

ఉ. వాలినకీర్తిఁ బెంపెసఁగి వారలలో నరసింగరాజు నం
ద్యాలపురాధిపత్యవిభవాతిశయంబు వహించి మించె ను
ద్వేలనిరూఢి నెల్లెడల విశ్రుతమై తనవంశ మెల్ల నం
ద్యాలపదప్రసిద్ధిఁ దనరారుచు నెంతయుఁ దేజరిల్లఁగన్. ౨౬

క. ఆనరసింగక్షితిపతి
మానవతీతిలక మైనమాదమదేవిన్
భూనుతసమస్తగుణల
క్ష్మీనిధిఁ దగఁ బెండ్లియాడెఁ గీర్తి దలిర్పన్. ౨౭

సీ. మందారమందాక్షసందాయిదానప్ర
సిద్ధుండు సింగరక్షితివరుండు
గర్వితారాతిదోర్గర్వనిర్వాపణో
దీర్ణుండు నారధాత్రీవిభుండు

భూభువనప్రశంసాభిశోభితమహా
ప్రాభవాఢ్యుఁడు కుమారాభళుండు
శరదిందుచంద్రికాపరిశుద్ధివిహసన
స్ఫురదనర్ఘళకీర్తి వరదరాజు

గీ. ప్రచురవిక్రమరఘుపతి రఘుపతియును
దనయు లేవురు గల్గి రుదాత్తసకల
గుణగరిష్ఠులు నరసింగకుంభిసీత
లాధినాథున కమ్మాదమాంబయందు. ౨౮

క. నరసింగవిభునిసింగరి
నరవరుఁ డసమానుఁ డధికనయసారత ని
ర్భరశూరత నతిధీరత
వరు దగుదానక్రియావిహారత నిలలోన్. ౨౯

క. నారాయణభక్తుఁడు సుజ
నారాధనపరుఁడు జలరుహాక్షీసుమనో
నారాచుఁడు నరసింగయ
నారావనిపాలకుండు నరనిభుఁ డాజిన్. 30

సీ. స్వారాజభావంబు కారణంబుగ నేమొ
శక్రుండు నెలవున జడియ కునికి
మిత్త్రిపుత్త్రితఁ దాను మిత్త్రిండ నని యేమొ
యముఁ డాత్మపురమునఁ దెమల కునికి

వారుణీసేవామదారూఢిచే నేమొ
జలభర్త దనవీటఁ గలఁగ కునికి
తల్లడంబేల యే ధనదుండ నని యేమొ
ధనరాజు నిజపురిఁ దలఁగ కునికి
గీ. తమకు మఱి దిక్కు లేమిని దలఁకి యేమొ
కడమనలువురు మూలల నడఁగి యునికి
వీరవరుఁ డైనసంద్యాలనారవిభుని
యాజి ఘోరభేరీధ్వను లడరునపుడు. 30

చ. పగ లనుశబ్దమాత్రము నభఃకుసుమంబు నిజంబు నారభూ
జగదధిపప్రతాపగుణసంపదచే రవిఁ దత్సమానుఁగాఁ
దగు నె నుతింప నారవిప్రతాపమహత్త్వము చేతఁ బేర్చుచుం
బగ లొక నాఁడుఁ దప్పక యపారతఁ జొప్పడుఁగాక మానునే
చ. వదలక యుత్కలేంద్రునిసవాయిబరీదు నడంచుదుర్జయుం
గుదుపనమల్కుఁ దల్లడిలఁ గొట్టె మహాద్భుతసంగరంబులో
నెదిరిచి కొండవీటికడ నెవ్వరు సాటి విచిత్రశౌర్యసం
పదపస నారసింహవిభుపట్టికి నారనృపాలమౌళికిన్. 33

సీ. శ్రీవిష్ణుపదభక్తిచే ధర్మసంపత్తి
ధర్మసంపత్తిచేతను జయంబు
జయసిద్ధిచేత నుజ్జ్వలబాహుశౌర్యంబు
శౌర్యగౌరవముచేఁ జతురనీతి

నీతిపెంపున మహనీయసామ్రాజ్యంబు
సామ్రాజ్యమహిమచే శాంతిగుణము
శాంతిచే వేదాదిసకలసద్విద్యలు
విద్యలచే బుద్ధివిలసనంబు

గీ. దానఁ బాత్రవివేకంబు దాన నీగి
దానఁ బ్రవిమలకీర్తియు దానఁ గులముఁ
బ్రేమ నత్యంతము నలంకరించుకొనియె
భళిర నంద్యాలనారభూపాలకుండు. 38

చ. ఘనతరదానచాతురిన కాదు శ్రుతిస్మృతిశాస్త్రనైపుణం
బునను బుధానురంజనుఁడు భూరిశుచిత్వమునంద కాదు శో
భనపుఁబ్రతాపసంపదను బావకుఁ డానరసింగభూపనం
దనుఁడుకుమారయోబవసుధాతలనాయకుఁ డివ్వసుంధరన్

ఉ. సాత్వికతాపరాయణుఁడు సత్యవచస్కుఁడు దానశాలి దో
స్సత్వవిజృంభితుండు రణసత్వధురీణుఁ డకల్మషుండు ధీ
రత్వమునన్ మహా పట్టు చతురత్వనిధానము నీతిపద్ధతిం
దత్త్వవిశారదుండు వరదక్షితిపాలుఁ డలోలుఁ డెయ్యెడన్.

క. కరుణాఘనవీక్షణమున
శరణాగతరక్షణమున సంగరశౌర్యా
భరణాహితశిక్షణమునఁ
దిరముగ రఘుపతియ రఘుపతిం దలపోయన్. 39

ఆ. అందు సింగరయ్య యనవద్యగుణ గౌర
మాంబఁ బెండ్లియాడి యాత్మజులను

గనియె నారసింహాజననాథు రఘుపతి
ఘస్మితలేంద్రు నోబమనుజవిభుని. ౩౮

క. ఆనారసింహావిభుఁ డస
మానగుణుఁడు రఘుపతిక్ష్మావరుఁడు యశ
శ్శ్రీనిధి యహోబళాఖ్యధ
రానాథుఁడు సకలగుణవిరాజితుఁ డయ్యెన్. ౩౯

క. ఆముగ్వురలో నగ్రజుఁ
డై మించునృసింహునకుఁ దదంగన యగుశ్రీ
రామాంబకు నుదయించి మ
హామతి హావళిచినౌభళాఖ్యుఁడు వెలయున్. ౪౦

ఉ. దేవవిభుండు భోగమునఁ దీవ్రమయూఖుఁ డఖండచండతే
జోవిభవంబునం దపనసూనుఁ డనూనవితీర్ణిపెంపునం
దైవతమేదినీధరము ధైర్యమహత్త్వమునం దలంపఁ గా
నావళిచిన్నయోబమనుజాధిపముఖ్యుఁడు రాజమాత్రుఁడే. ౪౧

క. ఇది సింగరయ్యసంతతి
తదనుజునముజుఁ డగునోబధరణిపువంశా
భ్యుదయక్రమ మభివర్ణిం
చెద నిఁక భువనప్రసిద్ధి చెన్నెసఁగంగన్. ౪౨

ఆ. ఆకుమారయోబభూకాంతుఁ డింపుతోఁ
బెండ్లియాడె గుణగభీరచరితఁ
దిరుమలాంబ నెందుఁ బరమపాతివ్రత్య
పావనతఁ దనర్చుభాగ్యనిధిని. ౪౩

సీ. నానాగుణైకనిధానంబు నా నొప్పు
నరసింగమేదినీనాథవర్యు
నిద్దంపుఁగీర్తులఁ దద్దయు విలసిల్లు
నట్టిపెద్దయహోబళాధిపతిని
నాదిమనృపగతి మేదినీజనములఁ
బ్రోదిసేయుచు నొప్పుమాదవిభుని
సన్నుతోన్నతవృత్తి నెన్నికఁ గన్నట్టి
చిన్నయహోబళక్షితితలేంద్రు

గీ. సారతరచారుచారిత్రు నారనృపుని
నాకుమారాబళుండు తిమ్మాంబయందుఁ
గనియె నేవురుసుతుల సత్కాంతియుతుల.
విష్ణుసేవాభిరతులఁ బ్రవీణమతుల. ౪౪

క. అందు నరసింగవిభుఁ డిం
పొందఁగఁ దాఁ బెండ్లియాడె నుభయకులశ్రీ
సౌందర్యగుణచరిత్రము
లం దిర మై తనకుఁ దగినలక్ష్మీదేవిన్. ౪౫

స్ర. ఆలక్ష్మీదేవియం దాయతమతి నరసింగావనీశుండు గాంచెం,
త్రైలోక్యస్తుత్యుల న్నందనుల నురుయశోధన్యు నోబాహ్వా
యక్ష్మా, పాలోత్తంసుం గవిత్వప్రముఖబహుకళాపారగుం
దిమ్మరాజుం, బాలాదిత్యోపమానప్రచురతరరుచిస్ఫారు
నారక్షితీంద్రున్. ౪౬

ఉ. వైభవజృంభణావమతవాసవుఁ డిందుముఖీనవీనచే
తోభవమూర్తి కల్మషవిదూరుఁడు నిత్యరమావిహారలీ
లాభవనాయమానసువిలాసకటాక్షనిరీక్షుఁ డాకుమా
రాభళునారసింహసుతుఁ డౌభళుఁడెన్నికకెక్కె నెంతయున్

శా. అత్రాసోజ్జ్వలశూరతాగుణకుమారాహోబళక్ష్మాపస
త్పుత్త్రిశ్రీనరసింహతిమ్మవిభుకీర్తుల్మిటి యత్యంతవై
చిత్రిం దిక్తటుల న్నటింప నది దా శీలింపుచున్నట్లు తత్
స్తోత్రాకారసరస్వతీసతి నటించున్ సూరిరాడ్జిహ్వలన్. ౪౮

క. ఏసీమ నెదురు లేక వి
భాసిలు నంద్యాలతిమ్మపార్థివుబలముల్
వాసి గలయతివిభాసి
పాసాదులతోడ సత్ప్రబంధములగతిన్. ౪౯

ఉ. భూలలనాలలామ కడుఁ బొల్పెసలారెడువేడ్కతోడ నం
ద్యాలకుమారయోబనరనాథునృసింహుని నారశౌరియు
త్తాలభుజాగ్రమెక్కటయుఁ దక్కకయొక్కెఁ దదీయకీర్తియుం
బాలసుమేరుశృంగము సపత్నికి మచ్చర మెచ్చకుండునే.

ఆ. అతనిపిన్నతండ్రి యగుపెద్దయోబభూ
నాయకుండు గాంచె నందనులను
సారసుగుణమణిపయోరాశి నుద్దండ
యోబళేంద్రుఁ జిన్నయోబళునిని. ౫౧

ఉ. ధీరజనాభివర్ణ్యుఁడు తదీయకనిష్ఠపితృవ్యుఁ డుజ్జ్వలా
కారుఁడు పిన్నయోబళుఁడుగాంచెఁ దనూజుల ముప్పురస్మరో

హారిగుణోన్నతుం దిరుమలయ్యను రాజమనామునఁ గృష్ణభూ
మీరమణోత్తముం దిశల మించి నిజాన్వయకీర్తి వర్తిలన్.

క. ఇల నంద్యాలకుమారా
బళువంశచరిత్ర మిది సుపావనవృత్తిం
బోలు పొందుతదనుజన్ముని
విలసితవంశక్రమంబు వివరింతు నిఁకన్. ౧౩

ఉ. సంగరపార్థుఁ డావరదశౌరి సుతత్రితయంబుఁ గాంచె నా
త్మాంగనయైనశ్రీతిరుమలాంబికయందు మహాగుణాఢ్యు శ్రీ
రంగజనాధిపు న్బుధవరప్రణుతు న్నరసింగమేదినీం
ద్రుం గవిపోషణాతిచతురుం గనకక్షితిపాలశేఖరున్. ౧౪

గీ. అందు శ్రీరంగరాజు సమస్తగుణని
కేతనుం డాశ్రితసుపర్ణకేతనుండు
తనకుఁ గులరూపగుణములఁ దగినయట్టి
తిరుమలాంబికఁ బెండ్లియై తేజరిల్లె. ౧౫

సీ. శోభనజయలాభసౌభాగ్యభూరిగు
ణాభిశోభితుఁ డైనయాభశేంద్రు
నిర్మలసత్కర్మధర్మనిర్మితబుధ
సమ్మోదుఁ డైయొప్పుతిమ్మవిభుని
సురదంతిశరదభ్రహారిదంతిరిపునిభ
స్ఫురదమదంచితకీర్తి వరదవిభుని
విష్ణుసేవాధ్యంభవిష్ణు నిత్యాచార
నిష్ణాతహృదయుని గృష్ణనృపుని

గీ. నందనులఁ గాంచె నలువుర నందనప్రభు
మానువర్తనకీర్తనీయానవరత
దానముదితార్యతతుల ననూనమతుల
రమణఁ దిమ్మాంబయందు శ్రీరంగరాజు. ౫౬

గీ. అట్టి శ్రీరంగవిభుద్వితీయానుజునకుఁ
గనకవసుధాధిపతికిని గలిగె సుతుఁడు
ధరఁ గనకగిరియాబళేశ్వరుఁ డనంగ
నభినుతాహ్వయుఁ డగుచుఁ బెంపారు ఘనుఁడు. ౫౭

వ. ఇది వరదరాజువంశక్రమంబు. ౫౮

గీ. ఇట్టి వంశాభివృద్ధికి హేతువులయి
తనరుసౌజన్యనిధు లన్నదమ్ము లెపుడుఁ
దనదుసౌభ్రాత్రమునకుఁ జిత్తముల నలర
వెలసె నంద్యాలనారపృథ్వీవరుండు. ౫౯

క. ఆనారక్షితిపాలుఁ డ
నూనశ్రీవిభవసముచితోద్వాహవిధిం
బూని వరియించె నిజరూ
పానుగుణం దిరుమలాంబ నధికప్రీతిన్. ౬౦

గీ. పుణ్యకులశీలమహిమలప్రోక యనఁగ
నిష్కళంకపాతివ్రత్యనిధి యనంగ
వెలయునంద్యాలనారభూవిభునిదేవి
పరమశుభగుణనికురుంబ తిరుమలాంబ. ౬౧

క. ఆతిరుమలాంబయందుఁ బ్ర
భూతయశుఁడు నారవిభుఁడు పుత్త్రులఁ గనియెం
బూతాత్ముల నరసింగ
క్ష్మాతలవిభు మాదనృపుని గనకక్షితిపున్. ౬౨

ఉ. ఉన్నతిఁ జేర్చి యెందు వెలయు న్నరసింగవిభుండు శౌర్యసం
పన్నుఁడటంచు విద్యఁ బ్రతిపన్నుఁడటంచుఁ గవీంద్రకోటికిన్
సన్నిధి యంచు నిత్యహరిసన్నిధి యంచు విపన్నరక్షణా
సన్నుఁడటంచు నెప్పుడుఁ బ్రసన్నుఁడటంచు జనుల్నుతింపఁగన్

క. నారయనరసింహుఁడు మహి
నారయ నరసింహుఁడే యథార్థము కరజ
శ్రీరచితార్యస్థితి యై
భూరిప్రహ్లాదభరణమున శోభిలుటన్. ౬౪

శా. స్ఫూర్తిప్రౌఢి నిరంతరం బగుచు నెచ్చోటం బ్రకాశింపఁగా
వర్తిల్లు న్భువనంబులందును సహావస్థానవత్కౌముదీ
మార్తాండద్యుతివైభవంబుల ననిర్మర్యాదవైచిత్రితోఁ
గీర్తింప న్వశమే నృసింహవిభుసత్కీర్తిప్రతాపోన్నతుల్.

ఉ. భానుసమానతేజుఁడు విభాసురరూపమనోజుఁ డుజ్జ్వలా
నూనయశోవిభాసి విభవోదయనిత్యవిలాసి విశ్వస
న్మానితవర్తనుండు కవిమండలనిర్మితకీర్తనుండు ల
క్ష్మీనవమాధవుండు నరసింహునినారయమాధవుం డిలన్.

క. వితరణమున రణమున ను
న్నతవినయంబున నయంబునం దన కిలలోఁ

ప్రతి లేక నారభూపతి
సుతుఁ డౌమాదప్రభుండు శోభిలు మిగులన్. ౬౭

క. కనకమహీభృద్వరుఁ డల
కనకమహీభృద్వరుండ గట్టిగ శౌర్యం
బున విబుధాధారత్వం
బునఁ బరహితధర్మభావమునఁ దలపోయన్. ౬౮

శా. స్థానం బెన్నఁడుఁ బాయ దుత్సవఘనస్వస్త్రీసుఖక్రీడ పై
పై నొంద న్భువి నర్థిలోకము దివిం బ్రత్యర్థిలోకంబు న
న్యూనం డాకనకయ్యయుద్యతకృపాణుం డైనమాత్రంబునన్
దానక్షాత్త్రము లింతయంతయనుచుం దర్కింపఁగా శక్యమే

సీ. సంతానసురధేనుచింతామణిశ్రీకి
లజ్జఁ దా నొనరించు నొజ్జ యగుచు
నలకాధిపతిసూనునలకాములకు దర్ప
రహితత్వ మొనరించు మహితలీల
నరభీష్మకోదండగురుభీష్మసమరంబుఁ
దక్కువ యనిపించు నిక్కవముగఁ
గుంభీనసక్రోడకుంభీనగిరులకు
విశ్రమం బొనరించు నశ్రమమున

గీ. సంతతౌదార్యసౌందర్యశౌర్యధరణి
భరణనైపుణగుణములఁ బ్రౌఢి మెఱసి
వరుస నరసింగమేదినీశ్వరుని నార
నరవరేణ్యునికనకభూనాయకుండు. ౭౦

క. ఆముప్పురందు నగ్రజుఁ
డై మించిన నారసింహుఁ డతులితవిభవ
శ్రీ మెఱయఁ బెండ్లియాడెం
బ్రేమం బెదకొండమాంబఁ బినకొండాంబన్. ౨౧

చ. నిరుపమవిక్రమంబును వినీతియు నీతియుఁ బోలెఁ దత్త్వవి
త్పరిచయమున్విరక్తియును భక్తియుఁబోలెసుయోగవర్తనా
దరవిభవంబు శాంతియును దాంతియుఁబోలెఁ గరంబలంకరిం
చిరి తమనిత్యసేవ నరసింగయ నిద్దఱుకొండమాంబలున్. ౨౨

ఆ. అందుఁ బెద్దకొండమాంబయుం దానర
సింగభూవరుఁడు విశిష్టమతులఁ
గాంతియుతుల సుతులఁ గనిరి యె మూర్తిత్రమా
రమణుఁ దిమ్మవిభుని రమణ మీఱె. ౨౩

ఉ. ఆనరసింగభూపతి ప్రియం బెసఁగం బినకొండమాంబయుం
దానమితాఖిలాహితసమాజుఁ దనూజుని గాంచె బంధుసం
తానసురావనీజు సముదంచితభోగబిడౌజు సూరిమై
శ్రీనవభోజు భానునిభతేజుని గృష్ణమరాజు నున్నతిన్. ౨౪

వ. అందు. ౨౫

సీ. శేషుదర్పము చివ్వి శీతాంశురుచి నవ్వి
పాలమున్నీటిపైఁ గాలు ద్రవ్వి
యాదిత్యుపస యూఁచి హాలహాలంబును లోఁచి
హుతవహుగర్వ ముజ్జూఁతలూఁచి

కల్పశాఖిని గెల్చి కర్ణుకీర్తి మరల్చి
ఖచరువార్తఁ దరల్చి ఘను సదల్చి
కందర్పు మఱపించి యిందుని నిందించి
నలకూబరు హసించి నలుని మించి

గీ. తనరుకీర్తిప్రతాపవదాన్యతాసు
రూపవిలసనములచేత రూఢి కెక్కె
ధరణి నంద్యాలనరసింగనరవరేణ్యు
పట్టి యైనట్టిమూర్తిభూపాలకుండు. ౭౬

వ. తదనుజుండు. ౭౭

క. తిమ్మక్షితిపతి శోభిలు
నిమ్మహిలో మిగుల వాసి కెక్కెడుగాంభీ
ర్యమ్మున ధైర్యమ్మున శౌ
ర్యమ్మునఁ బ్రఖ్యాతుఁడై జనావళి పొగడన్. ౭౮

సీ. శ్రీపుత్త్రితులనానురూపంబు రూపంబు
నిర్మలాంగిరసవినీతి నీతి
మహనీయతానుపమానంబు మానంబు
భూతిమద్రిపుదావహేతి హేతి
ధాత్రీసురశ్రీనిధానంబు దానంబు
తులితమారుతిభీమబలము బలము
గోవిందచింతాస్వభావంబు భావంబు
కోవిదబంధుసంకులము కులము

గీ. తరమె నుతియింప ఘనకుభృత్తటకుటీర
కటురటద్ఘల్లికాచ్ఛటాఘటితబిరుద
కాహళారావశంకాప్రకంపితప్ర
తీపనృపజాలు నంద్యాలతిమ్మవిభుని. ౭౯

ఉ. చెన్నెసఁగెన్నృసింహనృపశేఖరుతిమ్మనృపాలమౌళియ
భ్యున్నతకీర్తి ముజ్జగము నూనఁగ మానవకన్యలట్ల తా
రెన్నఁడుఁ బోనిపున్నమసమృద్ధులు గాంచితిమంచునుబ్బుచు
న్వెన్నెలకుప్పలాడుదురు వేలుపుఁగన్నెలు నాగకన్యలున్

ఉ. శ్రీయుతుఁ డైనయట్టినరసింహునితిమ్మనికీర్తివైభవ
శ్రీ యనుమౌక్తికావళికిఁ జెల్వధికంబుగ దిక్కులన్నిజ
స్థాయదకీర్తినీలపటసంవరణాంబొనరించు మున్నుగా
నాయనశత్రువర్గము ప్రియాంబిఁక నెవ్వఁగు సేయకుండెడున్

మ. క్షితి నంద్యాలనృసింహుతిమ్మవిభుసత్కీర్తిప్రతాపంబు లు
న్నతిఁ బర్విన్నవఫేనవిద్రుములు లై నానాబ్ధులన్ సింహాసం
తతిధాతుప్రకరంబు లై వలయగోత్రంబున్ శ్రవశ్చామరో
ర్జితసిందూరము లై దిశాగజతతిం జెన్నొందఁ గై సేయుచున్

మ. అతిధన్యుం డగునారసింహవిభుతిమ్మాధీశుహస్తాబ్జసం
గతిచే వింతగ దానవారి సముద్రగ్రప్రౌఢిచే విప్రసం
తతియందు న్నెఱపున్ ధ్రువస్థితినిదానత్వంబుఁ బ్రహ్లాదపో
షితయుంగాకయశేషభోగపదతం జెన్నొందుసౌభాగ్యమున్

ఆ. ఇట్టితిమ్మమేదినీశ్వరుం డనుఁగుఁద
మ్ముఁడు సభక్తివినయమోదగరిమఁ

దను భజింప నలరుఁ జినకొండమాంబగా
రాబుఁబట్టి కృష్ణభూపవరుఁడు. ౧౪

సీ. ఆఖండలాహంక్రియాఖండనోదంచి
తాఖండవిభవోదయాంచితుఁడు
వారణారిత్రపాకారణాజిస్థలా
వారణాంచద్భుజాపౌరుషుఁడు
మందేహరిపుదీప్తిసందేహఘటనాత్మ
మందేహతేజస్సమన్వితుండు
బంధురాజీపయస్సింధురాజీభవ
ద్బంధురాజీజయభ్రాజితుఁడు
గీ. వెలయు నిఖిలదిగంతపృథ్వీతలాధి
పతిశిరఃకంపకంపితశ్రుతివలక్ష
మణిమతల్లీఘృణిప్రతిమల్లఫుల్ల
కీర్తివిభవుండు నంద్యాలకృష్ణవిభుఁడు. ౧౫

మ. అనఘాత్ముం డ్నరసింహకృష్ణవసుధాధ్యక్షున్ విరాజత్ప్రశా
కనిధిన్ వర్ణనసేయఁగాఁ దరమె దిక్చక్రంబునం దెల్ల శో
భనతత్కీర్తినదీమతల్లి ప్రవహింపం బూన మున్మున్నగా
ఘనమై యుబ్బుఁ గవీంద్రు లచ్చెలమలం గావ్యామృతం
బెంతయున్. ౧౬

చ. అవిరళనిత్యభోగవిభవాతిశయోల్లసితుండు నారసా
ర్థిపునరసింహుకృష్ణజగతీపతి నిత్యసువర్ణవర్షముల్
కవినికరంబుపైఁ గురియఁగాఁ బ్రవహించుచు హృద్యగద్యప
ద్యవివిధకావ్యరూపత ననంతసువర్ణమహాప్రవాహముల్.

ఉ. దానమునందుఁ గృష్ణవసుధావరుఁడప్రతిముండు యుక్తముం
దీని గణించినన్ సురమణీతతి గొల్చుచు నునికి సప్తసం
తానసమృద్ధి చేకుఱుటఁ దద్వినయాదిగుణంబు లన్నియున్
బూనికమీఱఁగానయమున్సురభిత్వము దాల్చియుండుటన్

మ. తమి నంద్యాలనృసింహకృష్ణునిమహాదానక్రియాకౌశలం
బు మహత్త్వంబున నర్థిబృందము ధనంబుం జెందఁబ్రత్యర్థిబృం
దము చెందు న్నిధనంబు నింతయు మదిం దలంప యుక్తంబ త
థ్యము వర్ణాధికులైనఁ గోరుదురు వర్ణాధిక్యవద్యోగమున్

మ. ఒకప్రద్యుమ్నుని గాంచెఁ దొల్లి యదువంశోద్భూతిఁ బెం
పొందుచున్, సకలక్ష్మాసురులం గరం బిపుడు శ్రీనంద్యాల
కృష్ణక్షితీం, ద్రకరాబ్జాన్వయసంభవంబుకతనం బ్రద్యుమ్న
లం జేయుచుం,బ్రకటం బయ్యెడు దానవారి యవతారంబౌం
ది ధాత్రీస్థలిన్. ౯౦

చ. కలన నృసింహకృష్ణుఁ డతికౌశలతన్ జళిపించుఖడ్గ మ
గ్గలికఁ దటిల్లత ల్వెడలఁగ్రాయు నరాతినరాధిపు ల్మనన్
వలసిన వీనిఁ గైకొనుఁడు వక్త్రములం దని పండుఁబూరిపు
ల్లలు వెదచల్లెనో యనుతలంపులు చూపఱకుం జనింపఁగన్

క. బల్లిదుఁడు కృష్ణభూపతి
పెల్లుగ జళిపించువాలు పెనుధాకకు భీ
తిల్లినపగవాఁ డడవిని
భిల్లవిలాసినులచూపు బెళుకుల కులుకున్. ౯౧

చ. పొలుపుగ నారసింహనృపపుంగవుకృష్ణుఁ డనంతవైభవో
జ్జ్వలుఁడు ప్రతాపకుంకుమపుఁజర్చలఁ బాండుయశఃప్రసూన
పూ,జలనలరించువిశ్వమును జక్రివిరాజ్ఞను వాటెఱింగి యౌ
భళి యదివో మహాద్భుతపుభక్తి మనంబున నెన్నిచూడఁగన్

చ. సుమధురమూర్తిఁగృష్ణవిభుఁజూడనియింతులెటన్ననంద్రుఁగా
ని మది యొకింత చేర్చియతనింగనుఁగొన్నతుదన్సుధాంశురూ
పము ప్రియ మన్నవారు మఱి భావజు మే లనువారుఁగల్గుట
బ్ర మిదియ సాక్షి యానృపతిరాజమనోజులరూపువాసికిన్

మ. అవనీకాంత కరంబు రంజిలెడు నంద్యాలాధిపుం గృష్ణపా
ర్థివునిం జేరి సదా యనంతవిభవాధిక్యంబు సొంపు న్వరా
హావసతౌ-శలజృంభణంబుఁ గులగోత్రౌన్నత్యము న్మానసో
త్సవమైనట్టియనేకపావనగుణోదారత్వముం గల్గుటన్. -గి

సీ. శ్రీవిష్ణుభజనైకశీలుం డలోలుండు
వైదికమతరక్షణాదరుండు
నెఱబంటుతనమున మెఱయుజోదులయందు
గజహయారోహదీక్షాగురుండు
కీర్తిప్రియుండు సంగీతసాహిత్యాది
సకలకళావిచక్షణుఁడు రసికుఁ
డీవిపట్టునఁ గొంచె మెఱుఁగఁడు తగవరి
కలనైన నెఱుఁగఁడు కల్లలాడ

గీ. ధీరుఁడు గభీరుఁ డుచితవిహారుఁ డార్య
వర్తనుఁడు శరణాగతవత్సలుండు

శేషునకు నైన వర్ణనసేయ వశమె
యనఘు నంద్యాలకృష్ణధరాధిపతిని. ౯౬

—♦ షష్ఠ్యంతములు ♦—

క. ఈదృశగుణరమ్యున క
న్యాదృశధరణీవరదురభినయసామ్యునకున్
వైదికపథరక్తునకు న
లాదికనృపనయతిరస్క్రియాదక్షునకున్. ౯౭

క. ఆధునికరామభద్రున
కాధిక్యచణాహవక్రియారుద్రునకున్
మాధవపదపద్మసమా
రాధనవిధిసాధితావిరతభద్రునకున్. ౯౮

క. జయలక్ష్మీపరిణయసహృ
దయకీర్తిసతీసమర్పితస్ఫుటతేజో
మయహారిద్రాక్షతసం
చయమధురితదిక్పురంధ్రిజననిటలునకున్. ౯౯

క. దానోదకధారామహి
మానారతశీతలీకృతాంగణభూభా
గానుష్ఠితయాచకసం
తానాకించన్యజన్యతాపక్షతికిన్. ౧౦౦

క. ఇభకర్ణతాళవృంత
ప్రభవానిలసుఖితపరనృపప్రహితసువ

స్తుభరవనా జనసమాకీ
ర్ణభవనగోపురబహిర్ధరాభాగునకున్. ౧౦౧

క. శ్రీనంద్యాలనృసింహ
క్ష్మానాథతనూజునకు సముంచితవిభవ
శ్రీనవ్యబిడౌజునకును
దానకళాతులితదైవతక్ష్మాజునకున్. ౧౦౨

క. ఆత్రేయమానిగోత్రప
విత్రునకు విరోధిమదలవిత్రునకు దిశా
జైత్రునకు లోచనోత్సవ
గాత్రునకును గొండమాంబికాపుత్త్రునకున్. ౧౦౩

క. విశ్రుతతిరుమలతాతా
ర్యశ్రేష్ఠాన్వయసుదర్శనాచార్యతనూ
జశ్రీనివాసగురుచర
ణాశ్రయణసమార్జితాఖిలాభ్యుదయునకున్. ౧౦౪

క. జిష్ణుయశోధిక్షేపణ
ధృష్ణుమహాశౌర్యపద్ధతీఖేలునకున్
వైష్ణవమతశీలునకుం
గృష్ణమహీపాలునకును గృతిలోలునకున్. ౧౦౫

వ. అభ్యుదయపరంపరాభివృద్ధియు నాయురారోగ్యసమృద్ధియు
నగునట్లుగా నాయొనర్పంబూనినకళాపూర్ణోదయం బను
మహాప్రబంధంబునకుం గథాక్రమం బెట్టి దనిన. ౧౦౬

క. శ్రీలకు నాకర మై వి
ద్యాలతలకు నాలవాల మై హరికి సదా
కేళీభవనం బై మహిఁ
జాలన్ ద్వారవతి యొప్పు సౌభాగ్యములన్. ౧౦౭

ఉ. తోయధియంకభాగమునఁ దోరపుఁబెంపులతోడఁ దత్పుర
శ్రీ యతఁ డూర్మిహస్తములచేఁ దను నిట్టటు ముట్టిలాలనల్
సేయఁగ నొప్పు నంగగుణలీలల నెంతయుఁ బెద్ద యయ్యె నే
ప్రాయము లైనఁ దండ్రియెడఁ బట్టరు వేఱొకరీతిగా జనుల్.

చ. సురుచిరవస్తుసంపదలసొంపునఁ బెంపు వహించుచున్న య
వ్వరపురి యాత్మసామ్యపృథ్వివాదము దీర్చుకొనంగఁబిల్చు ని
ర్జరనగరిన్ సువర్ణమయసౌధకరప్రసరంబుచేత నం
బరము గ్రహించిభూరితరపౌరజనారవగౌరవంబునన్. ౧౦౯

చ. అహిమకరప్రచారసుదురాసద మై నిబిడాంధకారస
న్నహనముపోల్పుదెల్పుచుఁదనర్చుసముద్రమహోదకంబుచే
బహిరభివేష్టితం బగుచుభాసిలుఁ దత్పురికోట మిక్కిలిన్
మహిమనుజక్రవాళగిరిమాడ్కి నిజాడ్కికి వేడ్క సేయుచున్

చ. నలుగడలందుఁ గంబము లనం దగి రైవతకాదిపర్వతం
బులు వయి కప్పుఱాచలువపోలికి నింగియు నందు చిత్రభం
గులు పచరించుసౌధమణికూటమరీచులు నొప్ప నొప్పు మి
క్కిలిఁ బురలక్ష్మి కొల్వుచవికెం గొలువున్నగతిన్ శుభస్థితిన్

చ. కొలఁదికి నెక్కుడై వరుణుకోటలు మేడలు గోపురంబులుం
గొలువఁగ వచ్చి యప్పురముకోటల మేడల గోపురంబులన్
జలనిధి తుంగ భంగచయసంగతతత్ప్రతిబింబసంతతి [వ్యాన్.
చ్ఛలమున నంత్రమొక్క ధరఁజాఁగిలి యీడను వాఁసుచిన్న

ఉ. శైవలనీలముం గమలశాలియు నైనయగడ్తనీరు ప
ద్మావళి వ్రాఁతతోడికరకంచుగ నొప్పుచుఁ గోట శాటిలా
గై వఱలంగ హర్మ్యకనకాంశుని కాయము పేరఁ దత్పుర
శ్రీ విలసిల్లు నభ్రచరసింధువు మాళికి మల్లెదండగన్. ౧౧౩

చ. విలసితవీచికాయతరప్రతిబింబమిషంబున న్మహా
జలనిధిలక్ష్మిపార్శ్వశయచక్రిక్షయిం జెయిసాఁచి యొప్పు సం
ధ్యలఁ బురలక్ష్మి ధర్మవిధు లన్నియు నొజ్జలపుచ్ఛకాయ గా
వలయు విడం డతండు రసవత్పరిఖామిష బాహుబంధమున్.

చ. అగణితలీల నప్పురమునందు విరాజిలుచుండు నెంతయున్
మృగమదపంకలేపముల మేలిమికోటలుఁ బువ్వుఁదోఁటలు
న్నిగనిగ మన్విటంకములనీలపు మేడలుఁ బైఁడిగోడలుం
బగడపుటాచుపొంకములపచ్చలతిన్నెలు వింతవన్నెలున్.

లయ. అలికులము నీలములచెలువము వహింప నవ
దళములు హరిన్మణులపోలుపునఁ దలిర్పం
దలిరుగమి కెంపులుగఁ బలుదెఱఁగుక్రొవ్విరుల
విలసనము ముత్తియపుగుళికలకుఁ దక్కం

గలమణులకుం బసిఁడికళుకులకు నీ డగుచు
వెలయఁగఁ బరాగములు లలితపువితానం
బులుగ గృహముఖ్యముల చెలువు ప్రతిబింబములు
బలెఁ బురమునన్దెసలఁ బొలుచును వనంబుల్.

చ. అనుపమితస్వవాద్యనివహంబులతోసరిమ్రోయుటల్ సహిం
పనియది యై పురంబెదురుపోఁజులుదీర్చెనో మచ్చరంబున
న్వనధి కనంగనయ్యుపవనంబులుపొల్చు మిళిందబృందముల్
ఘనమకరాకృతిం దనర గాడ్పులఁ జింద మరందబిందువుల్.

చ. కొలఁదికి మించుకెంజిగురుగుత్తుల మొగ్గలఁ బుష్పగుచ్ఛకం
బులఁ బుప్పొడిఁ దేనెఁ బుష్పోద్గములఁ బూపలఁబిందెలఁ గాయలన్
ఫలంబుల నెపుడున్ సమగ్రపరిపూర్తి వహింపుచుఁ దద్వన
వ్రజం, బెలమిఁదలిర్చునందనసమృద్ధికిఁగోటిగుణాధికంబుగన్

శా. చాతుర్యాధిగతాఖిలశ్రుతిచయుల్ షడ్దర్శనీపారగుల్
శ్రౌతస్మార్తవిధిప్రసిద్ధపదవీసంచారసన్మార్గణుల్
చేతోనామవిలోచనాచలితలక్ష్మీనాథసంజ్ఞాదిమ
జ్యోతిర్నిత్యనిరీక్షు లప్పురములో నున్నట్టియుర్వీసురుల్.

శా. నానాయుద్ధవిహారశూరులు గుణానందజ్ఞయుశ్రీనఖాం
కానూనభ్రమదాయుధవ్రణకిణోదంచచ్ఛరీరుల్ సదా
దానప్రౌఢియశోవిశేషజితమందారుల్ గభీరుల్ మహా
మానాధారులు రాకుమారు లతిభూమన్నింతు రవ్వీటిలోన్

చ. తమతమపెద్దవారు మునుదాఁచినద్రవ్యములున్నయట్లయుం
డ మితములేక యెప్పుడుధనంబులు దారుగడించి యుర్వి ని
త్యము సమితంబుగా నవనిధానము లున్పుచు నప్పురంబులో
నమరెడుకోమటుల్ నగుదు రల్లకుబేరునిధీశ్వరత్వమున్.

క. ద్విజులను శాస్త్రనియుక్తిని
భజియింపుచు నిండ్ల సకలభాగ్యవిభవ మ
క్కజమై తనర సుఖింతురు
సుజనులు తత్పురములోని శూద్రులు నెమ్మిన్. ౧౨౨

క. ఎప్పట్టున ఘనసారపుఁ
గుప్ప లగుగజాశ్వసుభటకోటులచేతం
గప్పురపుఁగ్రోవి యనఁ దగి
యప్పురము కరంబు వెలయు నవనీస్థలిపై. ౧౨౩

బంధు. అరుదుగఁ బిడికిట నడఁగెడునడుముల్
హస్తిసమానపుయానములున్
గురుజఘనములును గుచములభరముం
గొప్పలగొప్పతనంబులు మే
గరగరికలు సిరి గలనగుమొగముల్
కల్కిమెఱుంగుఁగనుంగవలున్
దొరయఁగ వెలపడఁతులు విటధనముల్
దోఁతురు చొప్పడ నప్పురిలోన్.

చ. అమరఁగ వింతయిం పొసఁగు నందు విటాలికి వేశవాటిహా
ర్మ్యములు విమానమానహరహారిశిరోగృహభాగభోగభా
గమరభుజంగసంగహృదయంగమరంగదనంగసంగర
క్రమరమణీమణీమణితకల్పన నేర్చినపారువాలచేన్. ౧౨౫

ఉ. మాటలు వేయు నేటికి రమావిభుఁ డందు పదాఱువేలపై
నూటెనమండ్రుభార్యలు దనుం బరిపూర్ణరతోత్సవంబులన్
గాటముగాఁ దనర్చుకుతుకంబులఁ గొల్వఁ గడున్ సుఖించునే
నాఁట నెఱుంగు నివ్విలసనంబు లతం డలతెల్లదీవిలోన్.

ఉ. అందును వారు పీరనక యందఱు ధర్మధురీణులైనవా
రందఱు శుద్ధభాగవతు లందఱు వేదనిరూఢిఁ గన్నవా
రందఱు సాత్త్వికప్రవరు లందఱుఁ దత్త్వ మెఱింగినట్టివా
రందఱు సత్కృపానిరతు లందఱుఁ బావనులెన్నిచూడఁగన్

క. ఇట్టట్టన నేటికిఁ ద
త్పట్టనమున నున్నయట్టిప్రజ లేజాతిం
బుట్టినవారలు వంద్యులు
గట్టిగఁ దద్వినుతి నెల్లకలుషము వాయున్. ౧౨౮

క. అం దొకనటముఖ్యునిప్రియ
నందన శైశవమునంద నానాగుణరే
ఖం దనరారుచుఁ గ్రమమున
నందంబుగ యౌవనోదయముఁ బ్రాపించెన్. ౧౨౯

క. కలభాషిణి యనుపే రా
వెలఁది మును వహించు సహజవిలసత్కలభా
షలకుఁ దగఁ జాల దిపు డది
కలికితనముఁ జతురతయును గలపలుకులకున్. ౧౩౦

వ. ఆ సమయమున. ౧౩౧

క. బాలిశకేలిశతాలస
తాలసదచిరావతరణతరుణిమతరుణీ
లోలాలసాలసవిలస
నాలోకనములు విటాళి నట్టిటు చేసెన్. ౧౩౨

ఉ. కూఁకటి వేణితోఁ గురులు కూడకమున్న కుచప్రరోహముల్
పోఁకలతోడిసామ్యమును బొందకమున్న నితంబసీమకున్
వేఁకఁదనం బొకింత ప్రభవింపకమున్న ప్రసూనబాణుఁ డ
ప్పాఁకలఁ బెట్టెఁ దా నటువ నావెలబాలికకై విటావళిన్.

చ. తనదుమెఱుంగుఁజెక్కులు దాఁకఁగనీక మొగంబు నాఁపు
చున్, జనుబాగడల్ నఖాకలనఁ జక్కిలిగింతలువోవ లోఁగు
చున్, మనసిజుమించుభీతియును నానయుఁ బూనుచు నీ
మృగాక్షి యిం, పొనరుచు టెన్నఁడొకో యని యువ్విళు
లూరుదు రత్తఱిన్ విటుల్. ౧౩౪

క. తొలుఁద్రాయపు మగకొదమల
తలఁపులతగులములు మిగులఁ దను నెదురుకొనన్

జలజాక్షి జవ్వనము గడు
వెలసెఁ బ్రతిక్షణము వింతవింతగ సంతన్. ౧౩౫

ఆ. మొదల బలురేఖ గల దఁట యదియుఁ గాక
వయసు క్రొత్తఁట వెలయాలివంగడ మఁట
వనితచక్కఁదనంబును వన్నెలాఁడి
తనముఁ గల్కితనంబును దరమె పొగడ. ౧౩౬

సీ. మెఱుఁగుటద్దముమించుమించు బాగుల నింపు
నింపుచక్కనిముద్దు నెమ్మొగంబు
నవచంద్రికల నవ్వునవ్వుఠీవులఁ జూపు
చూపులచ్చోక్కపుసోయగంబు
నారూఢిఁ బలుమారు మారువిండ్లకు నేర్పు
నేర్పుకన్బొమదోయి నెఱతనంబు
కటికిచీకటికప్పుకప్పుపూనిక కొప్పు
కొప్పుతోరంపుఁబెక్కువ బెడంగు

గీ. గుబ్బపాలిండ్లు లేఁగౌను గొప్పపిఱుఁదు
బాహులతికలు మృదుపదపల్లవములు
బంగరుసలాకపస భంగపఱచుమేనుఁ
గలిగి చెలువొందుచుండు నాచెలువ మిగుల. ౧౩౭

చ. బెళుకులఁ జిమ్ముచుం గలికిబిత్తరిచూపు సరత్నకుండలాం
చలకమణోజ్జ్వలత్వముపస ల్నెఱపం జళిపించున్ భుజం

గులహృదయస్థలుల్ వ్రాడిచికొంచకతోడన పోటుగంట్లఁదూ
ఱె లలనయూరయొక్కకతటింబువుఁబోండ్లుకటారికత్తియల్

ఉ. కీర్తనపాత్రచిత్రమృదుగీతకళాకలనప్రవీణతన్
నర్తననైపుణీవిలసనంబుల పెంపున నత్యపూర్వని
ర్వర్తితపంచబాణసమరక్రియలన్ హరిణాక్షి యప్సరః
కీర్తిబలెన్ హరింపఁదొడఁగె న్విటసంచయచిత్తవిత్తముల్.

ఉ. ఆరమణీశిఖామణి మహావిభవంబున నొక్కనాఁడు సిం
గారము లెంతయు న్మెఱయఁగాఁ జెలికత్తెలతోడఁ జేటికా
వారముతోడ వింతచెలువంబు నయంబుఁ దలిర్పఁగా వసం
తోరువిలాసభాసురపురోపవనంబున కేఁగి యచ్చటన్.

సీ. క్రొన్నన ల్వలరాచమన్ననల్ గనఁ గర
మల్లిక ల్గొనియున్నమల్లికలును
సంతానముల కళిసంతానములయాట
పాటల ములుచూపుపాటలములు
తీవి చేకొన్నపూఁదావిచేఁ బథికాంత
రంగముల్ నొంచునారంగములును
మారు మేలైనబంగారుమేడలఁ బోల్ప
భంగి యై మించుసంపంగిగములు

గీ. మంజులము లై కనంబడువంజులములుఁ
గుంధములును వాసంతికాబృందములును

గేసరములును నవనాగకేసరములుఁ
గాంతలార కంటిరె కడువింత లనుచు. ౧౪౧

పూఁబోఁడి యొరసికొని చనఁ
గాఁ బయ్యెద యొడిసి పట్టెఁ గనుఁగొంటె చెలీ
లేఁబొన్నను భళిరా యిది
గోఁ బురుషాహ్వయము నిలుపుకొనుసమయంబున్. ౧౪౨

ఆలికుచంబులు నాగ
య్యాలికుచంబులును వాదులాడెడురొద గాఁ
బోలు ననఁ దనరె నూపుర
కోలాహలచకితకీరఘోషము వింటే. ౧౪౩

క. లేఁగరువలిచే ముందటి
పూఁగొమ్మలు పాయవడుచు భుజగతి నెఱపం
గాఁ గురవక మిదె తివిరెడుఁ
గాఁగిటికి స్త్రీకుఁ దగునె కైకొనవె చెలీ. ౧౪౪

చ. పయఁటచెఱంగు శాఖ యనుపాణిఁ దెరల్చుచు నోలతాంగి
తా, బ్రియమున భృంగకైతవనిరీక్షణము లుఱచకుట్మలంబు
లం, గయికొన నొప్పుపల్లవశిఖామణి మామిడి రిత్తవోవునే
భయ మిఁక నేల యేమిచటఁ బత్త్రముఁ బుష్పము వేడ్క
నందితో. ౧౪౫

వ. అని యీప్రకారంబుల మఱియుఁ దానుం జెలికత్తెలు నోం
డొరులతో ననేకవిధసరససల్లాపంబులం బిసాళింపుచు నిం
పుదళుకొత్తఁ గ్రొత్తవిరిగుత్తులచేత నేత్రపర్వం బగుచున్న
యాపువ్వుఁదోఁట దఱియంజొచ్చి. ౧౪౬

సీ. అరవీడుకొప్పులవిరులవాసనకుఁ దో
రపు టూర్పుఁదావులు ప్రాపు గాఁగఁ
నడలమందతఁ బొంచుబడలికలకుఁ బిఱుఁ
దులప్రేఁగుఁ జనుప్రేఁగుఁ దోడుపడఁగఁ
జెమటచిత్తడిఁ గ్రొత్తచెలువు గాంచినవళుల్
మొలనూళ్లకాంతికి బలిమి నోసఁగఁ
బయ్యెద లాడింపఁ బ్రభవించుకంకణ
నాద మందెలమ్రోఁతఁ బ్రోదిసేయ

గీ. మిగుల రొదగాఁ గికాకిక నగుచు రతుల
యాయములు సోఁక నెద్దియే నాడుకొనుచు
సందడింపుచుఁ బుష్పాపచయము సలిపి
యంతఁ గడఁగిరి డోలావిహారములకు. ౧౪౭

వ. అప్పు డాకాశమార్గంబునం గృష్ణసేవాలాలసుం డగుచు
నేఁగుదెంచునారదమహామునీంద్రుని మణికంధరుం డనుగం
ధర్వకుమారుండు గానవిద్యావిశేషాభిలాషంబునం గొలిచి
వచ్చుచు నుండి యమ్మగువలప్రగల్భతాగరిమకు వెఱఁగం
దుచు శతానందనందనున కిట్లనియె ౧౪౮

మ. తమిఁ బూఁదీఁగెలఁ దూఁగుటుయ్యెలలఁ బంతాలాడుచుం
దూఁగు నా, కొమరుంబ్రాయపుగబ్బిగుబ్బెతలయంఘ్రుల్
చక్కఁగాఁ జాఁగి మిం, టిమొగం బై చనుదెంచుకైవి గనుఁ
గొంటే దివ్యమానీంద్ర నా, కమృగీనేత్రలమీఁదఁ గయ్యా
ములకుం గాల్చాఁచులా గొప్పెడున్. ౧౪౯

వ. అనుటయు నారదుండు. ౧౫౦

మ. బళిరా సత్కవి వోకు నిక్కము తగ న్భావించి నీ వన్నయా
యెలప్రాయంపుఁబిటారికత్తెలబెడం గే నెందునుం గాన వా
రలడోలాచలనోచ్చలచ్చరణముల్ త్రైవిష్టపస్త్రీలయా
దలఁ దన్నంజనునట్లు మించెననినం దప్పేమి యొప్పేయగున్.

క. అని పలుకునపుడు నికటం
బున నలకూబరుఁడుఁ దాను మొగులుమఱుఁగునన్
ఘన మగుదివ్యవిమానం
బునఁ జనుచున్ రంభ విశదముగ నది వినియెన్. ౧౫౨

ఆ. విని యొకింత కనలి మన సోకలా గైన
నతని నారదుఁ డని యాత్మ నెఱిఁగి
భావవికృతి యెఱుకపడనీక యడఁచి య
మ్మగువ తనదుప్రియుని మొగము చూచి. ౧౫౩

క. ఆలించితె యీపలుకుల
పోలిక దెలియంగఁ గలహభోజనముని గాఁ

బోలు మన మితనిఁ గని యుచి
తాలాపము లాడి చనుట యభిమత మనియెన్. ౧౧౪

ఉ. నారదుఁడుం దదీయవచనంబు వినంబడుదిక్కుఁ జూచె నె
వ్వారలొ మాటలాడుచును వచ్చుట తోఁచె నటంచు నచ్చ
టన్, వారివిమానరత్నము ను వారిధరంబుమఱుంగు వాసె
బాలారుణభానుబింబ ముదయాద్రిమఱుంగునఁ బాయుచా
డ్పునన్. ౧౧౫

క. ఆ రంభయును గుబేరకు
మారుఁడు నవ్వేళఁ దమవిమానోత్తమమున్
నారదమౌనీంద్రుపవాం
భోరుహములక్రిందిచాయఁ బోనిచ్చి తగన్. ౧౧౬

ఆ. పారిజాతకుసుమసౌరభంబులు వెద
చల్లుతమశిరంబు లల్లనల్ల
నద్దుచును దదీయ మగుపాదయుగళి వా
సించి రంతఁ గొంతసేపు నిలిచి. ౧౧౭

క. ఆ వరమానియు నొం డొరు
పై వదలనిప్రేమ కలిగి భాసిలుఁ డనుచున్
దీవించె రంభ యపు డా
దైవతమునివర్యుఁ జూచి దరహాసమునన్. ౧౧౮

క. ఓమునివర మీదీవన
చే మాపైఁ బ్రేమ కొంత చెడక నిలుచునో

యేమో కాని యిఁక స్మర
భామలపోఁడుముల కిఁకఁడు భ్రమయక యున్నే. ౧౧౭

వ. అని తనమనంబునం గలయీరసంబు సైరింపంజాలక యొక్క-సక్కెంబుగా నాడుమాటలకు సందియంబు నొందుచు నిది యేమి యనుట వివరింపు మని మునివరుండు నిలిచి యడుగుటయు దేవరకుం బ్రస్తుతగమననిరోధంబు గాకుండ విమానంబుమీఁదికి విచ్చేయుఁడు మీవంటిమహానుభావులం గొంతమేరయైనం గొలిచివచ్చుట భాగ్యంబుగాదె యనుచుశిష్యసమేతంబుగా నతనిం దమవిమానమునందు నునుచుకొని తదలంకారచామరంబులు రెండును విడిచి పుచ్చుకొని తన ప్రియుండునుం దాను నిటిగెలంకుల నిలిచి యల్లనల్లన వీచుచు నప్పుడంతి మానివర్యా యిప్పుడు మీరలాడోలికా విహారిణులప్రసంగంబున శిష్యుతోడ నే మనిపలికితి రది యానతీయవలయు ననుటయుఁ జలునగవుతో నతండు.

మ. బళిరా సత్క-వి వౌదు నిక్క-మ తగ న్భావించి నీ వన్నయా యెలప్రాయంపుమిటారికత్తెలబెడం గే నెందునుం గాన వారలడోలాచలనోచ్చలచ్చరణముల్ త్రైవిష్టపస్త్రీలయా దలఁ దన్నంజనునట్లు మించెననినం దప్పేమి యొప్పేయగున్.

క. అని పలికితి నిం దే మై
నను గానితెఱంగు గలిగినం జెపుమా యో

వనజాక్షి యింక దాఁపం
బని యేమి మనంబులోనిభర మని పలికెన్. ౧౬౨

వ. పలికిన నవ్విలాసిని యతనిం జూచి. ౧౬౩

క. వీరలు పెద్దలు త్రైలో
క్యారాధ్యుల రేమియన్న నంటిరిగా కె
వ్వారలు మాన్పెద రిదియే
మారసి యాడితివొ యనుచు నడిగితి ననఘా. ౧౬౪

ఉ. ఊహ యొనర్పరో యతిశయోక్తులవర్ణనలందు నిట్టియ
వ్యాహతి చెల్లు నంచునో యిటాడితి రింతియ కాక యేవరా
రోహలు మమ్ముఁ బోలమికి శ్లాఘగ నిమ్మెయి నున్నయాజగ
న్మోహనమూర్తి యర్థపతిముద్దుకుమారుఁడె సాక్షి నాపుడున్

ఉ. అల్లన నవ్వుచున్మునిసురాంగనఁ జూచి యెటాడుకొన్ననుం
జెల్లుఁగదమ్మ నీకుఁ గడుఁ జెల్వఁడు నిబ్బర మైనప్రేమ రా
జిల్లఁగ నిట్లు వర్తిలుటఁజేసి మృగేక్షణ యైన నిట్ల రా
వెల్లదినంబులున్ సవతి యేగతిఁ గల్గునో మీఁదు గంటివే.

క. నినుఁ బోలువనిత నీకును
వనజముఖీ యితనిఁ బోలువాఁ డితనికి నెం
దును గల్గి కలఁచునో యి
ట్టినిగాఢపుముదముసొంపుఠీవులు చనునే. ౧౬౭

క. అనుటయు నవ్వుల కనినన్
మునివర మీమాట యి ట్లమోఘం బగునో
వినలే నిట్టివి మానుఁడు
నను మన్ననచేసి యనుచు నాతుక ప్రొక్కెన్. ౧౬౮

వ. అంత నమ్మహామునీంద్రుని యాజ్ఞానుసారంబునం దద్విమా
నంబు కలభాషిణి విహరించుచున్న యెలదోఁటలోనికిం దిగి
యె నట్టియెడ రంభానలకూబరులు వినయపూర్వకంబుగా
నతనిచేత ననిపించుకొని యప్పు డెదుటఁ గాన్పించువాసు
దేవుని ప్రాసాదరాజంబునకుం జెయ్యెత్తి ప్రొక్కి తమ
విమానంబుతోడ నిజేచ్ఛం జనిరి. కలభాషిణియు నట
మున్ను తన కనతిదూరంబున వినంబడువారలసల్లాపంబు
లాలకించియుఁ దదనంతరంబ ధగధగితదిగంతరం బగుచుం
జేర నేతెంచువిమానంబు నవలోకించియు నాశ్చర్యంబు
నొందుచుండి యప్పుడ ట్లరుగునలకూబరునిరూపలావణ్యాది
సౌభాగ్యంబులకు మిక్కిలి మెచ్చుచుఁ దదాలోకనంబులం
దనియక కొంతమేర తద్విమానంబుక్రిందటిచాయఁ బూఁ
బొదరిండ్లయీరమిమఱుంగున వారిసల్లాపంబు లాలకింపు
చుం జని యంత నది మిక్కిలి దూరంబుగా నేఁగుటయుఁ
దిరిగి వచ్చుచుఁ దనమనంబున. ౧౬౯

ఆ. ఇంతరూపవంతు నెంతయుఁ దనకుఁ గై
వసము చేసికొని యుభార్యగర్వ

మతిఁ జెలంగుభాగ్యవతి యీలతాంగి యె
వ్వతె యొకో మనంగవలదె యిట్లు. ౧౭౦

చ. మునుపు నిజేశు నర్థపతిముద్దుకుమారుఁ డటంచు నానితం
బిని పలుకంగ వింటిని గుబేరతనూజునికిం గరంబు మో
హనయగుకాంత రంభయని యాడుకొనంగ వినంబడు న్మనం
బున నిపుడెన్న నామెఱుఁగుఁబోఁడియ కావలయు న్నిజం
బుగన్. ౧౭౧

క. ఇప్పు డిది నిశ్చితంబుగ
నప్పరమమునీంద్రుఁ జేరి యడుగఁగవలయుం
దప్పక తఁ డమరహానియ
యప్పటి కప్పటికి వచ్చు యదుపతికడకున్. ౧౭౨

క. అని చింతించుచు నాయం
గన తా నొక్కతియ యేఁగి కడుఁ జేరువ నా
యనుపమతేజుని నారద
ముని గాఁగ నెఱింగి వినయమునఁ బ్రణమిల్లెన్. ౧౭౩

వ. ప్రణమిల్లి లేచి విరచితాంజలి యై. ౧౭౪

క. మానీంద్రచంద్ర యిపుడు వి
మానముతో నేఁగినట్టిమహితాత్మలు రం
భానలకూబరు లే యన
నానారదుఁ డట్ల యగుదు రని యాయకతోన్. ౧౭౫

క. నీ వెల్లెఱిఁగితి చెపుమా
నావుడు మీరాడుకొన వినంబడుమాటల్
భావింప నట్లయై నా
భావమునకుఁ దోఁచె ననుచు భామిని పలికెన్. ౧౭౬

చ. పలికిన మింట నాడుకొనుపలుకులు వింటివొ యన్న వింటినో
యలఘుతపోనిధాన తనయత్యధికం బగురూపసంపదం
జెలువుఁడు కైవసం బనుచుఁ జెల్లుఁబడిం బచరించి పల్కనా
కలికి తదుక్తి కోర్వమి ప్రకాశిత మయ్యెను మీవచస్స్థితిన్.

క. అనుటయు మునినాయకుఁ డో
వనితా యెట్లోర్వవచ్చు వలవనిగర్వం
బునఁ గన్నుగాన కాడెడి
యనుచితవాక్యంబు లెరికైనఁ దలంపన్. ౧౭౮

క. తరుణీ యెరికిఁ జెల్లునె
యరయఁగ నే మింతవార మనుకొన నిదిగోఁ
బిరువీఁకు గ నున్నది తాఁ
గర మద్భుత మైనసవతికయ్యము చేతన్ ౧౭౯

క. సవతి యన నింక నొకతెన్
భువిలోపల వేఱ వెదకఁ బోవలయునె యో
ధవళాక్షి నీవ కానే
రవె దైవనియుక్తిఁ గొంత ప్రాప్తి గలిగినన్. ౧౮౦

క. నావుడు సంతతిరూప
శ్రీవైభవవతికిఁ గాక సిద్ధించునె యీ
దైవనియుక్తియు మాబోం
ట్లేవిధమునఁ బాట్లఁ బడిన నిద్ధవివేకా. ౧౮౧

గీ. అనుడు నామాట కేమి యోయంబుజాక్షి
రంభ మొదలైనయేయచ్చరలకు నైనఁ
దక్కవే నీదురూపసౌందర్యమహిమ
లెక్కడే కాక మిగుల నూహించి చూడ. ౧౮౨

ఆ. అది యటుండనిమ్ము ముదిత నిన్నును జూచి
నట్లు దోఁచుచున్నయది యొకింత
నలిననాభుకొలువునకు వత్తువో యన
వత్తు మిమ్ముఁ జూతు వరమునీంద్ర. ౧౮౩

సీ. అని యింతి పల్కిన మునిపల్కె నవునవు
నెలఁత నిన్నెఱుఁగుదుఁ దలఁచుకొంటి
మాశిష్యుఁ డైనయీమణికంధరాహ్వయుఁ
డిట గొన్నినాళ్ల క్రిందటను గ్రొత్త
గాఁగ హరిం బొడగానంగఁ దా వచ్చి
దండకరూపసంస్తవనరచన
యొనరింప నేకసంధన గ్రహించి పఠించి
నట్టినేర్పరివిగదమ్మ నీవు

గీ. పేరఁ గలభాషిణివిగద బిరుదుచదుర
వగుదు బళిబళి యిపుడు నీ కది ముఖస్థ
మగుచు నున్నదియే శక్యమగునె చదువ
ననుడు శక్యంబు గా కేమి యనుచుఁ బలికి. ౧౮౪

వ. అమ్మదిరాక్షి మధురగంభీరస్వరంబున నిట్లని చదివె. ౧౮౫

దండకము. శ్రీకామినీకామితాకార సాకారకారుణ్యధారాన
వాంకూర శంకాకరాశోణరేఖామయూఖాళికిమ్మీరితాశో
కనాలోకలోకైకసంస్తుత్యనిత్యప్రభావా విభావైభవాధిక్య
ధిక్కారితానంత మార్తాండకోటీక యాటీకమానామలా
స్తంభ శుంభద్యశః పూరకర్పూరసౌరభ్యమైత్రీపవిత్రీకృతా
మ్నాయవాయుప్రచారార్ణవాశాపాదితాపారసంసారసంతాప
నిర్వాపణా పాపనిర్వాపణోపాయ నామప్రశంసానుభావా
భవాభావలోభాకులీభూతచేతస్సుధీవ్రాతనిర్ణీత సంప్రాప్తస
ద్భక్తిమార్గైకవిశ్రామ భూమీభవ త్తత్త్వరూపా సురూపా
వళీమర్శ్నిరూఢస్వరూపా గుహూపాసనాసాదితానారతానన్య
సాంకర్యకైంకర్యమాధుర్యధుర్యప్రసన్నా ప్రసన్నావళీమా
నసోదస్తభోగాపవర్గాభిలాషా హృషీకేశ యీశానవాణీ
శముఖ్యు ల్సువిఖ్యాత మైనట్టినీదివ్యచారిత్రచారుప్రచారం
బు పారంబుముట్ట న్నుతింపంగ లే రంచు నెంచంగ వించుం
బ్రపంచస్వభావంబు భావంబున న్మాన కిట్టేము నీముం
డటం జాటువాచాటత ల్చూపుచున్నార మిన్నేరము ల్సన్న

నంజేసి సైరింపు మో వాసుదేవా సదానంద గోవింద నీ
విందు మావింద వై డెంద మానంద మొందింప నెందు
న్విచారంబు లేమి న్వచోగోచరాగోచరత్వంబు లూహింప
లే మైతి మో దేవ మీపాదసేవాదరంబు న్మదిం గోరుచు
న్వేదవాదు ల్యమాదు ల్కడుం జాలనార్జించి భోగేచ్ఛ
వర్జించి నానాతపశ్చర్య లాశ్చర్యతాత్పర్యపర్యాకులత్వం
బునం గైకొన న్మాకు నేయత్నము ల్లేక యోకృష్ణ యీ
కైవడిన్ మీకృపాలోకసంసిద్ధి సిద్ధించుట ల్బుద్ధిఁ దలంప
నత్యంతచిత్రంబు గాదే జగన్నాథ యీరీతిఁ జెన్నార ము
న్నేఋషు ల్మిమ్ముఁ గన్నారఁ గన్నారు మాకన్ను లెన్నంగ
నేపుణ్యము ల్సేసెనో యీవిశేషంబుఁగాం చె న్విరించోదయ
స్థాననాభీసరోజాసరోజాతజాతాండము ల్తండతండంబు లై
యుండ నొండొండ నీరోమకూపంబు లేపారఁగాఁ దాల్చుట
ల్చెప్పఁగా నీవుగోవర్ధనం బెత్తి తంచు న్వరాహావతారంబునన్
ధారుణీచక్రమున్ దాల్చి తంచు న్మహాకూర్మభావంబునన్మం
దరగ్రావము న్మోచి తంచు న్నగంబు ల్సమస్తంబుఁ ద్రివిక్ర
మ ప్రక్రియా వేళఁ బాదత్రయిం జాలఁ బూరించి తంచు
న్నుతింపంగ యుక్తంబె భక్తప్రజాధీన దీని న్వివేకించి లో
కంబులోఁ గొంద ఱార్యోక్తము ల్సర్వవేదంబులు న్సర్వ
వాదంబులు న్సర్వయాగంబులు న్సర్వయోగంబులు న్సర్వ
మానంబులు న్సర్వదానంబులుం జూడ నీదాసదాసానుదా

పాంఘ్రిసంసేవలోఁ గోటికోట్యంశము నోఁచలఁగాఁ జాల వంచుం దదాచారముం బూనివర్తింతు రత్యున్నతిన్ సత్య సంకల్పనిత్యోదయా యేము నీనామమాత్రంబు మానాలుకం జేర్చుట ల్దక్క నొక్కింతయుం దక్కఁ ద్రోవన్ భవన్మాయదాఁటంగలే మయ్యయా భవ్యయోగీంద్రసాంద్రాదరా కాంక్షితైకాంతసంసేవనా భావనాతీత కల్యాణనానాగుణ శ్రీసముద్భాసితాంగా మముం గేవలం బైనకారుణ్యదృష్టిం గటాక్షించి రక్షించు లక్ష్మీమనోవల్లభా దేవదేవా నమస్తే నమస్తే నమస్తే నమః. ౧౮౬

మ. అని యీవైఖరి నంతయుం జదివి దైత్యారాతి యీదండకం బునకు న్మెచ్చుచు నిచ్చినట్టిదిగదా భూరిద్యుతి న్నీదుశిష్యునికంఠంబున నొప్పునావిమలరత్నోదారహారంబు సన్మునిలోకోత్తమ యంచుఁ బల్కి మఱియుం బూఁబోఁడి దానిట్లనున్. ౧౮౭

సీ. పొసఁగ ముత్తెపుసరు లొప్పహణించినలీలఁ
దమలోన దొరయుశబ్దములు గూర్చి
యర్థంబు వాచ్యలక్ష్యవ్యంగ్యభేదంబు
లెఱిఁగి నిర్దోషత నెసఁగఁ జేసి
రసభావములకు నర్హంబుగ వైదర్భి
మొదలైనరీతు లిమ్ముగ నమర్చి
రీతుల కుచితంబు లై తనరారెడు
ప్రాసంబు లింపుగాఁ బాదుకొల్పి

గీ. అమర నుపమాదులును యమకాదులు నగు
నట్టియర్థశబ్దాలంక్రియలు ఘటించి
కవితఁ జెప్పంగ నేర్చుసత్కవివరునకు
వాంఛితార్థంబు లొసఁగనివారు గలరె. ౧౮౮

లయ. చలువ గలవెన్నెలలచెలువునకు సౌరభము
గలిగినను సౌరభముఁ జలువయుఁ దలిర్పం
బొలు పెసఁగుకప్పురపుఁబలుకులకుఁ గోమలత
నెలకొనిన సౌరభముఁ జలువపసయుం గో
మలతయును గలిగి జగముల మిగులఁ బెంపెసఁగు
మలయపవనంపుఁగొదమలకు మధురత్వం
బలవడిన నీడు మఱి కల దనఁగవచ్చుఁ గడు
వెలయఁగలయీసుకవిపలుకులకు నెంచన్.

వ. కావున. ౧౯౦

క. ఊరక యటు మిముబోఁటుల
చేరువఁ జరియింపఁగనిన సిద్ధింపవె యే
కోరిక లైన నజస్రముఁ
గోరుదు మీవీణె మోచుకొని కొల్చుటకున్. ౧౯౧

సీ. మునినాథ యిటమున్ను వనజదళాక్షుని
యంతఃపురంబున కరుగువేళ
మణికంధరుని దదంగణమున నిల్పి మీ
వీణియ మీరలే పాణిఁ బూని

పోవఁగాఁ జూతు నప్పుడు దాని నేఁ బుచ్చు
కొని కొల్చివత్తునో యని తలంతు
దేవరచిత్తంబు దెలియమి నట్లు సే
యఁగ నేమి దోఁచునో యనుచు వెఱతుఁ

గీ. కరుణ నంతమాత్రపుటూడిగంబు నాకు
ముదలవెట్టుఁ డటంచుఁ గేల్మోగిచి మిగుల
వినయ మొప్పఁగ నాయింతి వేఁడుకొనియె
నతఁడు నట్ల కానిమ్మని యనుమతించె. ౧౯౨

వ. అనుమతించుటయు నిమ్మహాత్మునియనుగ్రహం బీపాటిగలిగె
దీనం జేసి నావాంఛితంబును సఫలం బగునని సంతసిల్లి రం
భానలకూబరులవలనఁ గడపట వినంబడినవాక్యంబొకటి
దలంచుకొని యది తెలియుటకుఁ గృతాంజలి యై వినయ
భరంబునఁ గొంకుచు దానను మణికంధరుండు రహస్యశంక
నెడ గలుగఁ జనఁగ నమ్మహామునికిట్లనియె. ౧౯౩

సీ. మహితాత్మ మీర లిమ్మహినుండ సంకోచ
పడియేమొ మిక్కిలి పొడవు చనఁగ
నీక విమానంబు నిలచేర్పునన కొంత
మేరఁ బోనిచ్చె నమ్మిథున మిప్పు
డేను వృథాభ్రాంతి నింతనంతను దాని
వెంబడిఁ జని పల్కు వింటి నొకటి

వినుఁ డది యర్థేశతనయుఁ డోయబల యి
న్నారదుమాటలనడుమ వేఱ

గీ. పొడమె నే మయ్యె నలకళాపూర్ణుసుద్ది
కడమచెప్పు మన్న రంభ యప్పుడ తెలుపనె
నీకు మఱి చెప్పరాకుంట యీకథయును
నీకు నాతోడుసు మ్మబ్బనీకు మనియె. ౧౯౪

గీ. ఏ నెఱుఁగ వేడ్క పడుచున్నదాన నోత
పోధనోత్తమ యాకళాపూర్ణుఁ డనఁగ
నెవ్వఁ డాతనిసుద్ది ము న్నేమి చెప్పె
నెద్ది చెప్పరా దనియె నాయిగురుఁబోఁడి. ౧౯౫

వ. ఇది యానతీయవలయు ననిన నతండు వెఱఁగంది యిదియం
తయుఁ గడునపూర్వంబు దీనిఁ దెలిసెదంగాక యని కొంత
తడవు నిశ్చలుం డగుచు విశ్వప్రపంచంబునం గలభూత
భవిష్యద్వర్తమానవర్తనంబు లన్నియు విమర్శించి తత్ప్రకా
రంబుఁ గాంచి కలభాషిణిం జూచి యారంభ ప్రియునకుఁ
జెప్పరా దనినకథ యత్యపూర్వంబు నాకునుం జెప్పఁ దగ
దని పలికిన. ౧౯౬

గీ. అనఘ చెప్పరానికథాంశ మట్ల యుండ
నిమ్ము నలకూబరునకు నయ్యింతి యేమి
కారణమ్మున నీప్రసంగము వచించెఁ
దెలుపుఁడన దానికి ట్లని తెలిపె మౌని. ౧౯౭

సీ. ఈరంభయును వీఁడు నేవేళయును రతి
క్రీడాపరాయణుల్ కేవలమును
వీరి నొండొరుహాసవీక్షణోక్తులు దక్షి-
ణట్టిచేష్టితములు నెట్టివైన
మన్మథోద్దీపనమహిమఁ జొక్కించు నొ
క్కొక్కప్రేమచొప్పిది యుర్విఁ గలదు
కావున మము నేఁడు కనుఁగొనుటకు మున్ను
రంభ నవీనమార్తాండుదండ

గీ. శుభ్రఘనరేఖ వర్తిల్లఁ జూచి నగుచు
బ్రహ్మతోనున్న శారదారమణిఁ బోల్చె
ధనదసుతుఁడు నమ్మాటకుఁ దరుణిమోవి
దంతశిఖ నొత్తె నత్తఱిఁ దనరుతమిని. ౧౫౭

క. ఒత్తుటయు నొందుఁ గలుగని
క్రొత్తతెఱంగునఁ జెలంగుకోమలకలవా
గ్వృత్తి యపు డొకటి బహువి
ఛ్ఛిత్తికమై దానికంతసీమన్ బొడమెన్. ౧౫౮

ఉ. ఏమొడ నెన్నఁడుం గననియింపులు గుల్కెడుతద్గళస్వనం
బాయతమైనకౌతుకము నద్భుతము న్మొలపింప నేదియో
దీ యిది చాలఁ గ్రొత్తబళి యింకొకమాఱొక నొక్కమా
ఱటం,చాయలినీలవేణి నలకాధిపసూనుఁడు వేఁడె వేఁడినన్

క. నా చేఁత నింకఁ గా దిది
యో చెలువుఁడ యనఁగఁ గాకయున్నన్ విడనే
నో చెలువ యనఁగ వచనా
గోచరసల్లాపరసము కొంతపు డోదవెన్. ౨౦౧

వ. అంత నక్కాంత కాంతునికి సంతసంబుగాఁ గొంతకొంతతత్ప్రార్థనంబు సఫలంబు చేసె నతం డంత నింతకు మున్ని దియెన్నఁడును విన్నయదిగాదిప్డు జెప్పగిది నోదవెఁ జెప్పుమని గ్రుచ్చి గ్రుచ్చి యడుగ నిది నేఁడు నేర్చినది కాదు తడవులనుండి నే నెఱింగినదియ యొక్క కారణంబున నిది యెఱుక పఱుపక నెఱియ మఱచియు నేఁడు బాలభానుపాండు మేఘసంసర్గ విశేషవీక్షణంబునం దలంపైన మానసంబులోనన పూని యుండి యిప్పటినీదుండగంబువలనఁ గలఁగి వెలివిరియనిచ్చితినని పలికిన నతం డిట్లనియె. ౨౦౨

గీ. ఏమికారణమున దాఁచి తిన్నినాళ్ళు
తరుణి యెఱిఁగింపు మనుడు నేతత్ప్రసంగ
మునఁ గళాపూర్ణకథలు వచ్చునో యనియెడు
తలఁపుచే దాఁచితి నటంచు వెలఁది పలికె. ౨౦౩

సీ. పలికి యోపౌరుషాభరణ తత్కథలు వ
చ్చిన నేమి యంటేని వినుము తెలియ
నాకథ లింకఁ జెప్పినట్టివారును విని
నట్టివారును ధాత్రియందుఁ బుత్త్రి

పౌత్త్రిప్రపౌత్త్రాదిబహుసంతతిని దన
ర్చుచుఁ జిరకాలంబు ప్రచురసంప
దభివృద్ధిశోభితశుభసౌఖ్యములు గాంతు
రనుమాట యున్నది యాదియంద

గీ. యేను నీ కది చెప్పిన వాఁడకొఱకు
నవనిఁ బుట్టంగవలయునో యని వెఱచెదఁ
బ్రాణవల్లభ యవి తావకాంగసంగ
సౌఖ్యమునఁ బేర్చునాకు నిష్టంబు లగునె. ౨౦౪

గీ. ఆది నీకథ వింటి వె ట్లనియెదేని
యేను వినినట్టిపిమ్మట నిట్టిమాట
పలికె నొకఁడమోఘవాగ్విలసనుండు
కావున వచింప విన నిఁకఁ గాదు నీకు. ౨౦౫

వ. అని చెప్పె నని చెప్పి నారదుండు. ౨౦౬

గీ. అతివ విను రంభకును గలయట్టిభయము
నాకుఁ గల్గుటఁ దత్కథ నీకుఁ జెప్పఁ
గూడ ద ట్లయ్యు మిక్కిలిఁ గువలయమున
వెలయఁ గల దది వెలయుఁబ్రోవలును గలుగు. ౨౦౭

వ. అది యట్లుండె రంభానలకూబరు లవ్విధంబున సల్లాపం బొనరించినయనంతరంబ తద్విమానంబు మత్సమీపంబున కేతేర మీఁదోలికాప్రసంగంబులు వడియె నని కలభాషిణికిం

జెప్పి యప్పుడు తద్వనలక్ష్మీవిలోకనకౌతుకంబున నెడగాఁ
జనియున్నమణికంధరుం బిలిచి యంబుజాక్షునికొలువువేళ
దప్పకుండఁ బోవలయు రమ్మనుచు నచ్చటు గదలిచనియెం
గలభాషిణియు నంతఁ దనుఁ జేరవచ్చిననెచ్చెలులుం దాను
ను నిజగృహంబున కేఁగి వేగంబ కొలువుసింగారంబు సంఘ
టించుకొని కృష్ణనగరి కరిగె. ౨౦౮

శా. శ్రీనంద్యాలపురాంక వాగ్విభవలక్ష్మీనాథపర్యంక సు
జ్ఞానశ్రీమిథిలేంద్ర సూనృతవచస్సంధాహరిశ్చంద్ర వి
ద్యానైపుణ్యసముద్భటార్భటికవిద్వద్వాదవాచాలితా
స్థానీమందిర యిందిరారమణపత్పంకేరుహేందిందిరా. ౨౦౯

క. అంభోనిధిసాధారణ
గాంభీర్య యరాత్యసుప్రకంపనచయకు
జ్జింభరితరవారిమహా
కుంభీనసవర్య సమరగురుభుజశౌర్యా. ౨౧౦

మానిని. శేషసుభాషణ శీలవిభూషణ సేవకపోషణ చిత్తరిపూ
న్మేషనివర్తన నిర్మలకీర్తన నిత్యసువర్తన నీతికళా
పోషవిచక్షణ పుణ్యనిరీక్షణ భూసురరక్షణ భూరిమద
ద్వేషణశాసన ధీజలజాసన దీప్తివిభాసన ధీరమతీ. ౨౧౧

గద్య. ఇది నిఖిలసూరిలోకాంగీకారతరంగితకవిత్వవైభవపింగళి
యమరనార్యతనూభవసౌజన్యజేయసూరయనామ
ధేయప్రణీతం బైనకళాపూర్ణోదయం బను
మహాకావ్యంబునందు
ప్రథమాశ్వాసము.

కళాపూర్ణోదయము

—:o:—

ద్వితీయాశ్వాసము.

శ్రీఖండాద్రిహిమాచల
మేఖలికావిలసదపరిమితహయరింఖా
లేఖితజయలాంఛన నృప
శేఖర నంద్యాలనారసింహునికృష్ణా. ౧

వ. అవధరింపు మవ్విధంబునం గలభాషిణితోడ సంభాషించి
యరుగుచు నారదుండు తనమనంబున. ౨

చ. హృదయము వేఁగొకింత శమియించెను జెల్వపుఁగొవ్వు
పెంపునం, బొదలెడురంభకున్ సవతిపోరు ఘటించుట కంకు
రార్పణం, బిది యిటు గొంత చేసితి నపేక్షిత మంతయు నైన
యట్ల యీ, సుదతియ చాలు దీనికి నసూయయు నున్న ది
మాట లారయన్. 3

క. ఎంచఁగ నాగమనమునకు
నించుక చుట్టయిన నయ్యె నిది యోగ్యమ సా
ధించుట కెవ్వారిని బో
రించనిక్షణ మొకట-టియుఁ దరింపఁగ వశమే. ౪

వ. అని తలపోయుచు శిష్యులందునుం దానును బురప్రవేశమార్గం
బున నడుచుచుండె నప్పుడు. ౫౯

సీ. దవుదవ్వులనె నేఁడు ధరణికి దిగి వచ్చు
చున్నవాఁ డిది యేమియొక్కొ యనియుఁ
గయ్యంబు లిడ నెందు గతి గల్గునో యని
వెదకుచు నేతెంచువిధమొ యనియుఁ
బవనేరితము లైనపాదపాంసువుల నిం
దఱఁ గృతార్థులఁ జేయుకొఱకొ యనియు
నీమార్గమహిపుణ్య మెట్టిదియో ఫలం
బునకు రాకది చిత్త చనునె యనియుఁ

గీ. దను నెఱుఁగువార లతిదూరమునన లేచి
రెండుచేతులు మొగిచి వర్తిల్లుచుండ
నికటమునఁ గన్నవారలు నేలఁ జాఁగి
యాదరమునఁ బ్రణామంబు లాచరింప. ౬౦

చ. అలఘువినీతిసంభ్రమసమాకులత న్వెసఁ బల్లకీలు సం
దలములు వారువంబులును దంతులు నాదిగఁ గల్గువాహనం
బులుడిగివచ్చి మ్రొక్క దొరమూఁకలపెల్లునఁ ద్రోవచాలసం
కులముగ నందు గొంద ఱొకకొంత బరాబరిచేసికొల్చిరాన్

మత్త. కొందఱం గడకంటిదృష్టులఁ గొందఱి న్నెఱచూడ్కులం
గొందఱిం జిఱునవ్వుడాలునఁ గొందఱిం దగుదీవెనం

గొందఱం జేయిసాఁచి తెమ్మని కొందఱం గయిదండ గొం
చుం దపోధనుఁ డాదరించెను సొంపుగాఁ బ్రణతాత్ములన్.

వ. ఇవ్విధంబున సకలజనసేవ లాదరింపుచు శిష్యుండునుం దాను
నమ్మునివరుండు పరస్పరవిఘట్టనవాచాల వీచీహస్త సమా
ర్జితచర్చరిమచర్చికాచర్చాంకురంబులవలనను సంకులకల
హంసచక్రవాకపుష్కరాహ్వయప్రముఖజలపక్షిసందోహ
కోలాహలంబువలనను నవిరళపరిఘాకమానడిండీరఖండమం
డలీపాండిమచ్ఛలవిలసితప్రహసితంబులవలనను నికటంబు
నం బొదలుజలధివిలసనంబులం జెలరేఁగి గేలిసేయుసోయ
గంబునం బరఁగుపరిఖావలయంబులును బరిఖావలయసలిల
నిధిసముత్తాలకల్లోలశీకరావకీర్యమాణంబు లగుచుం దమ
యం దుభయతస్సమాకృష్యమాణభోగీంద్రభోగవేష్టనపరి
కారానుకారపారీణంబులై రాణింపుచుం దిరుగుమెఱుఁగుఁ
దీఁగెలు ప్రకాశింప వైశాఖపర్వతనితంబడంబరవిడంబనచతు
రంబులై చూడ నొప్పు వైడూర్యప్రాకారంబులును బ్రాకార
వలయవిపులకపిశీర్షసముదయసముత్కీర్యమాణ మాణిక్య
నివహవివిధకాంతిసంతానసౌమనసమాలికాస్తోమాభిరామ
పర్యంతభాగం బగుచుం బౌరవిభవలక్ష్మికిం బట్టిన యాతప
త్త్రంబురీతి నుద్యోతించుగగనమండలంబునకుం బాండురత్వ
సంపాదనంబున సొం పొనర్చుసమున్నతశిఖరసంసక్త నిర్ణిక్త
మౌక్తికభక్తివిశేషంబుతోడం బసిండికామచెలువు నలవరిం

చు వాసుదేవప్రసాదరాజంబును వాసుదేవప్రసాదరాజ కై తపదద్యోతమానశాతకుంభకుంభినీధరంబునకుఁ బ్రత్యంతప ర్వతభంగి నంగీకరించి యలంకారంబు గావించువసుదేవసం కర్షణ సాత్యకిప్రద్యుమ్నాదియాదవసంఘ సౌధయూధంబు లును సౌధయూధభూధరవ్రాతజాతమహాతరంగిణీబృందసం దేహంబు ప్రభవింపం జేయునుభయపార్శ్వభాగహీరమయ గృహాభిత్తి సంతతతంతన్యమానమకీచినిచయ పరిపూర్ణ రాజ మార్గంబులును రాజమార్గసజ్జిత శైవాలినీ శైవలభావభాసు రంబు లై పాలుపారుగారుత్మతబహిర్వితర్దికానికాయంబును బహిర్వితర్దికానికాయవిరచిత కురంగనాభి గోముఖోపరితరం గితరంగవల్లీమతల్లికామనోజ్ఞమౌక్తిక మండలీ పాండిత్యంబు లత్యంత కాంతంబు లగుచు నుత్తుంగహర్మ్యశిఖర కేతుసంఘ సంఘర్షణశకలితపతితాంతరిక్షఖండలక్ష్యమాణనక్షత్రసము త్ప్రేక్షా సంధుక్షణవిచక్షణంబు లై వీక్షణపర్వంబునిర్వహిం ప బొంపుమీఱుచుఁ దదవలంబనలంబమానవివిధాంబుదక దంబకంబుడంబుఁ జూపుకలువడంబులును గలువడంబులం దవిలినమిళిందంబులచందంబు నందపఱచు చంద్రశాలాఖేల నాలోల నాళీకలోచనాలోచనంబుల మరీచి వీచికలపెల్లుచి ల్లునం జిమ్మసగ్రోవులఁ జిమ్ముగంధసారకస్తూరికానీరధారా ప్రసారంబుల తెఱఁ గెఱింగింప బంగారురంగుపసలఁ బసుపు వసంతంబు లాడుభావంబున తీవినెఱపుధర్మహర్మ్య శ్రీలఖే లాసంభ్రమోచ్ఛ్వసితవిశరారు కేశబంధంబులో యనంగబం

ధురంబు లగు మంథరగంధవహవిహారణవిస్మృమర కాలాగరు ధూపధూమంబులును ఘనాపఘనామ శ్యామికామిషంబున నిజ స్వామి కొలువునకు నిబ్బరంపుఁ బేరుబ్బునం బ్రబ్బికొనుచుఁ జేరిన శృంగారరస సముద్రంబునకు నిర్నిద్ర విద్రుమకుడుంగ సంఘసాంగత్యసౌభాగ్యంబు ననుగ్రహింపుచుఁ బ్రత్యగ్రజా గ్రదగ్రస్థలస్థాపిత కురువిందకలశ కందళ చ్ఛవిచ్ఛటాజటాలి తంబులగుగోపురంబులును గోపురద్వారతోరణవ్యాజవిభ్రా జమానమంగళసూత్రసువ్యక్తనిర్వర్తితపరిగ్రహగృహ వైభ వ శ్రీసముపభోగనిస్తంద్రు లగుసకలజనులును నత్యంతచిత్ర తరమహత్త్వంబునం బ్రవర్తిల్ల నుత్తమోత్తమ కీర్తులంబొగ డొందుతద్ద్వారకానగరంబుఁ దఱియం జొచ్చి యంత ౼

సీ. మహనీయకురువిందమాణిక్యకాంతుల
చేతఁ బల్లవితమై చెలువుమీఱి
మరకతమణిసముత్కరమరీచిచ్ఛటా
పత్రసంతతిచేత బాగుమీఱి
నకలంకనవ్యమౌక్తికచాకచక్యప్ర
సూనసంపదచేత సొంపుమీఱి
నింద్రనీలజ్యోతిరిందిందిరశ్రేణి
విలసనంబులచేతఁ బొలుపుమీఱఁ

గి. దనసమున్నతిచే నభస్తరువుఁ బ్రోచి
విమలశిఖరాగ్రకనకకుంభములచేత

సఫలితంబుగఁ జేయుచుఁ జాల వెలయు
నంబుజాక్షునికొలువుకూటంబుఁ గాంచె. ౧౦

క. కాంచి మణికంధరునితోఁ
గాంచనగర్భజుఁడు పలికెఁ గలకాలము వీ
క్షించిన నిది నిచ్చలు నొక
యంచితరుచి నెఱపుచున్నయది కనుఁగొంటే. ౧౧

శా. ఆవైకుంఠముఁ జూచినట్లు కడు నింపై యీసభామండప
శ్రీవిస్ఫూర్తికతంబున న్మిగుల నాచిత్తంబు నానందము
ద్రావైచిత్రిఁ గరంచుచున్నయది యేతద్ద్వారకాపట్టణం
బీవిశ్వంబునఁ గల్గుమే లిదియపో యెందు న్వివేకించినన్.

వ. అని పలుకుచుఁ జేరంబోవునంత. ౧౩

క. ఆఋషియాగమనం బపు
డారసి చని చెప్పి రంబుజాక్షునకు బహి
ర్ద్వారిణు లగుపరిచారిక
లారీతిని జెప్ప నతనియానతికల్మిన్. ౧౪

సీ. బంగారుగొలుసులుఁ బవడంపుఁదటిమెన
కోళ్లును వింతబాగులబొగడలు
రత్నంపుఁజిలుకలు రాయంచపతిమలుఁ
బసిఁడిపువ్వులవ్రాఁతపనులసొబగు

వివిధంబు లగుచిత్రవిరచనలును దసి
లీనూలిపట్టెయల్లికబెడంగుఁ
బలుదెఱంగులపట్టుతలగడబిల్లలు
మవ్వంపుఁగుంకుమపువ్వుపఱుపుఁ

గీ. గలిగి మెఱుఁగులు దిక్కులఁ గడలుకొనఁగ
మించుదంతపుటుయ్యెలమంచమునను
బొలుపుమీఱుచుఁ దనయంతిపురముసతుల
యూడిగంబులు గైకొంచు నున్నశౌరి. ౧౫

ఉ. అప్పలుకుల్చెవింబడినయంతన దిగ్గన లేచి యెట్టటూ
యప్పరమేష్ఠినందనుఁడె యక్కానె హజారపుఁద్రోవ వచ్చెనే
యెప్పుడు నంతరిక్షగతి నిచ్చటికే చనుదెంచు నివ్విధం
బిప్పుడుచాలఁజిత్రమిదియేమొకొ యంచుససంభ్రమంబునన్

సీ. తూఁగుటుయ్యెలఁ దూఁగుచోఁ గొంత చెదరిన
యరవిరివన్నెబాగట్ల యుండ
నడపంబుతొయ్యాలి మడఁచి యిచ్చినతెల
నాకుఁజీలిక చేతియంద యుండ
నట్టిటు దొడిగినయంఘ్రుల రత్నంపు
సమ్మాళిగలు సారె జాఱుచుండ
రాణివాసపుఁజామరగ్రాహిణులు గూడ
నరుగుదెంచి తమంత మరలుచుండఁ

గీ. దనకుఁ గైదండ యొసఁగినతరుణికేలు
వదల నెఱుఁగమి నది తోన వచ్చుచుండఁ
గనిసవా రెల్ల నొదుఁగుచుఁ గలఁగుచుండ
మురరిపుఁడు వాకిటిహజారమునకు వచ్చె. ౧౭

తే. ఇట్లెదురొ్కని ప్రణమిల్లి యింపుఁ బెంపుఁ
దనరఁ గైదండ యొసఁగి తోడ్కొనుచు నేఁగి
యతనియాజ్ఞ వెంబడిని శుద్ధాంతనికట
భాసి యగునొక్కమణిసభాభవనమునను. ౧౮

మ. జగదీశుండు తపోధనాగ్రణికిఁ బూజావర్తనల్నాఁడ క్రొ
త్తగ నేతెంచినవానికిం బలె మహాతాత్పర్యసంయుక్తుఁడై
తగఁజేసెంగడుఁగ్రొత్తక్రొత్తగుచు నత్యంతాదరంబెక్కు ధ
ర్మగరిష్ఠాత్ములబుద్ధి పూజ్యు లగువార ల్పల్మరు న్వచ్చినన్

ఉ. అప్పుడు తత్సభాగృహసమాగమనార్థులు కొల్వుసేతఁ గై
యెప్పటియట్ల యందఱుబహిస్స్థితులై యెఱిఁగించిపంపఁదా
సప్పురమర్ద్ది పిడ్కొలుపుసంతకు రమ్మనఁ గొంకి యచ్యుతుం
డప్పలుకు ల్గణింపక తదంచితగోష్ఠిన యుండె నింపుతోన్.

వ. అప్పు డది యెఱింగి. ౨౧

ఉ. మౌనివరేణ్యుఁ డిట్లనియె మాకొకపెద్దతనం బొనర్చి రా
జ్యానుగుణప్రవర్తనల కక్కట యిమ్మెయిఁ గొంకితేని న

న్నోనలినాక్ష పొమ్మనుట యుక్తము నీకిపు డట్లుగాక మీ
వానిఁగఁ జూచితేని గొలువం బిలిపింపుము వారి నావుడున్

మ. చెలులం జుట్టల దండనాథుల విపశ్చిద్వర్యులన్ సత్కవీం
ద్రులమంత్రీశులవారముఖ్యులముకుందుం డెంతయుం బ్రీతితోఁ
బిలిపించెం బొడగాంచి రవ్విభవశోభి న్వారలు న్వేత్రహ
స్తులు దమ్మందఱనప్డ పేరెలుఁగుతోఁ దోడ్తో నెఱింగింపఁగన్

తే. కమలనాభుండు నపుడు శీఘ్రంబ తనదు
కొలువు వీడ్కొంచు వానిఁ దోడ్కొనుచు నేఁగె
నంతిపురమున కాతండు నాత్మశిష్య
వెలుపలన నిల్పి తాఁ దనవీణెఁ గొనియె. ౨౪

ఆ. అప్పు డతనిచేతి యావీణెఁ దాఁ బుచ్చు
కొనియె సంభ్రమమునఁ గూడ నేఁగి
కరము వినయ మొప్పఁ గలభాషిణి ముకుందుఁ
డపుడు దానిఁ జూచి యల్ల నగుచు. ౨౫

క. ఏమీ శిష్యత్వంబున
నీమునివరుసేవ సేయ నిచ్చ వొడమెనో
యోమగువ యనిన విని యది
యేమియు లేదని వినీతి నిటు నటు నొదిఁగెన్. ౨౬

ఉ. ఒదుఁగుటయున్ యదుప్రవరుఁ డోహరిణాక్షి తలఁక నేల నీ
కిది కడు లెస్సబుద్ధి కృప నిట్టిమహామహులాత్మసేవకున్

హృదయమునందు నియ్యకొను నెవ్వరికున్నది వేయు నేటికిం
బ్రదికితి సేవసేయుము శుభప్రదు నిమ్ముని నిట్లమెప్పడున్

ఉ. నీమతిపెంపుఁ బాడుకొను నేరుపులున్ మృదుమంజులస్వర
శ్రీమధురత్వముం గనుచుఁ జిత్తములోపల నేను నెంతు ని
క్కోమలి గొంత నారదునకుం బరిచర్య యొనర్చునేని వి
ద్యామహిమం గడున్వెలయునంచు నినుం గనుఁగొన్న వేళలన్

మ. అనుచుం జాంబవతీగృహంబునకుఁ దా నమ్మౌనిలోకాధినా
ధుని వెంటం జని శిష్యురాలి నొకతెం దోడ్తెచ్చితిం దీనిఁ గై
కొని శిక్షింపు మటంచు నల్ల నగుచుం గోవిందుఁ డాయింతిఁ బి
ల్చి నయంబొప్పఁగఁ బల్కె నమ్మగువయుం జిత్తంబు రంజిల్లఁగన్

క. నాకు మును మీరు చెప్పెడి
యాకలభాషిణియె యిది యటంచును వినయో
త్సేకమునఁ బలికి మునికి వి
వేకిత నుచితోపచారవిధు లొనరించెన్. ౩౦

సీ. అంతట గోవిందుఁ డాయింతిఁ జూచి యో
వనజాక్షి యిచటి కిమ్మునివరేణ్యుఁ
డే తేర దొరఁకొని యెన్నియో నాళ్లయ్యె
నేనేమి దిద్దితి వెలుఁగఁ జెపుము
గానచాతురిఁ దాను గడుఁ బ్రౌఢ యయ్యెఁ దుం
బురుమీఁదిమత్సరంబునను జేసి

మనవిద్య సాధింతు నని పూనినాఁ డిది
యెందు నెవ్వరును ము న్నెఱుఁగకునికిఁ

గీ. గావున విశేషములు నీకుఁ గలవి వరుసఁ
దెలిపి నీనేర్చిన ట్లెల్ల దిద్దు మనుచు
నొప్పగించితి నిమ్మహాయోగివర్యు
ననుడు జాంబవతీసతి వినయ మొప్ప. 30

క. ఎప్పుడును మీవచస్స్థితిఁ
దప్పక యే నడపుచున్నదాన నిపుడు నా
తప్పొప్పులు మీ రరయుట
యొప్పు న్నీవన నవధరింపుఁ డోకకోం తనుచున్. 32

క. కుందనపుఁగమ్మిఁ దిగిచిన
యందంబున జవరఁదనము నలరుందేనె
ల్చిందినగతి మాధుర్యముఁ
బొందుపడ న్వీణె మ్రుట్టి పొలఁతుక పాడెన్. 33

సీ. ప్రౌఢితో సరిగమపధనిస్వరంబుల
ప్రతినియతశ్రుతిక్రమము లెఱిఁగి
రాగభేదముల వర్జములు దొలంగించి
లయతాలశుద్ధి నెంతయుఁ దలిర్ప
గ్రామవిశేషమూర్ఛన లేరుపడ మంద్ర
మధ్యమతారసామగ్రి దనర

ధాతుమాతుప్రులు గీతప్రబంధములందు
నసమానలీలమై నతిశయిల్లఁ

గీ. దొరమగుప్రేమరసమునఁ దోఁచి తోఁచి
వీనులకు నింపుఁ జలువయు విస్తరిలఁగ
నాకరణిఁ దనకాంత యనేకగతుల
నాత్మగుణగానములు సేయ నచ్యుతుండు. 38

ఆ. ముదిత మేలుమేలు కొదవలే దెందు నీ
యనఘచరితు దిద్దు మనుచుఁ జనియె
జాంబవతియు నొక్కసంవత్సరము దాఁక
బాట నేర్పె మునికిఁ బాటవమున. 39

ఉ. అంతఁ గ్రమంబునం బ్రియుని యాజ్ఞను సత్యయు భోజకన్య
యున్,సంతస మొప్ప నప్పరమసంయమి నొక్కొక యేఁడు
దిద్దె ర, త్యంతమనోజ్ఞగానపటిమాతిశయోన్నతుఁ గాఁగ న
వ్విభుం, డంతటఁ దాను దిద్దె నొకయబ్దము పూర్ణముగాఁగ
నాతనిన్. 40

వ. అప్పుడు మణికంధరుండు కలభాషిణికింబోలె నంతఃపురకాం
తలవలనిశిక్ష యేమియు లేకుండియుఁ బుండరీకాక్షునియను
గ్రహవిశేషంబున సకలరహస్యసంగీతవిద్యాసంపన్నతచేత
నారదకలభాషిణులయట్ల యత్యధికుండయ్యె. 41

క. అమ్మగురకు గానము హారి
యిమ్మెయి నఖిలంబు నేర్పి యింక మీసంగీ
తమ్మునకు సీడు లేదు జ
గమ్ముల నని పలికి మోదగరిమం దేల్చెన్. ౩౮

ఆ. అంతిపురములోని కరిగినప్పుడు తదీ
యాంగనలును దత్ప్రసంగ మైన
మానితోడ నీవు గానవిద్యకు సరి
లే దటంచుఁ బలికి రాదరమున. ౩౯

వ. అంత. ౪౦

క. మణికంధరుఁడును గలభా
షిణియుఁ గొలిచి రాఁగ నాబుధప్రవరశిఖా
మణి యొక్కనాఁడు యదుభూ
షణు వీడ్కొని వేడ్క నవని సంచారమునన్. ౪౧

ఆ. చనుచునుండి తనదుసంగీతచాతురి
గరిమపసకు మున్ను సరసిజాక్షు
చెలువ లాత్మ మెచ్చి సలిపినయట్టిప్ర
శంసచందములప్రసంగ మైన. ౪౨

వ. వారితో నిట్లనియె నివ్విధంబున నవ్వరవర్ణినులు మున్నువ్వరుం
బెక్కుమాటులు మదీయసంగీతచాతుర్యంబురీతు లతినూత
నంబు లనియు నీతెఱంగు లెవ్వరికిని దొరక వనియుఁ బలు

కుట గల దది నిజహృదయంబునఁ గలవిధంబో నాదుమదికిఁ ముదంబొనరించుకొఱకునో యెఱుంగరాదు చదురు లెవరి మదికి నెట్టిపగిది నైన సంతోదం బొదవించుట పరమధర్మం బని తలంతురు గావున నట్టికథలు గట్టిగ నమ్మరాదు తమచెలుల తోడ నేతత్ప్రసంగమున నేమి పలికి రది నిజంబు తదవబో ధంబు గలుగునందాఁక డెందంబు సందియంబు నొందుట తప్ప దనుటయు నప్పరమతపోధనునకుం గలభాషిణి యి ట్లనియె. ౭౩

క. మీవెంట రాకపోకలు
గావింపఁగ నగరిలోనఁ గలజనములు న
న్నో వాచంయమ యెఱుఁగుదు
రావనితలకడకు నాకు నరుగఁగ వచ్చున్. ౭౭

గీ. ఇట్లరిగి వారు సఖులతో నిష్టగోష్ఠి
నాడుకొనుమాటలను వినఁగూడు నైన
నేను మీదాన నగుట మీగానకథలు
వడిన నవ్వేళఁ గొదవలు దడవరేమొ. ౭౫

సీ. నా కపేక్షిత మైననాతిరూపు ధరింప
సామర్థ్య మబ్బిన నాముగుపల
సఖులరూపముఁ దాల్చి సముచితం బగువేళఁ
జని వారిహృదయంబు గనఁగవచ్చు

నన నిది నెపముగాను నిధీశసుతుని దా
రంభ నై కూడుట రమణికోర్కె
యదియు మదీయకార్యానుకూలమ కదా
యని యాత్మ నలరి యాయతివఁ జూచి

గీ. ఉవిద నీ కిట్టిసామర్థ్య మొదవుటకును
వర మొసంగితి నేను నీవలసినట్టి
యంగనలరూపుఁ దాల్చి యాయబ్జనాభు
వనితలతలంపుఁ దెలిసి రమ్మనుచుఁ బనిచె. ౪౬

సీ. పనిచిన నాచెల్వ వనజదళాక్షుని
సతులపాలికిని దత్సఖులరూపు
ధరియించి వారలొద్దను లేనివేళలఁ
జని ప్రసంగము దెచ్చి సంయమీంద్రు
సంగీతచాతుర్యభంగు లనన్యసా
ధారణం బగుట తద్వాక్యసరణి
చేత నెంతయు సునిశ్చితముగాఁ దెలిసి య
మ్ముని కది యెఱిఁగించి ముదితుఁ జేసె

గీ. సంయమియు నాయకం జూచి జాంబవతియు
సత్యభామయు భోజాత్మజయును హరియు
గురువులుగఁ గానకళ లెల్ల గరిడిముచ్చుఁ
దనముతో నేర్చితివి గద యనుచుఁ బలికె. ౪౭

గీ. కొమ్మ మున్ను నీవాత్మలోఁ గోరినట్టి
కాంతు రంభామనోహరాకారుఁ డగుచు
మెఱయువానిని గూడి రమింపఁగలవు
నమ్ము పొమ్మిఁక నీభవనమునకు ననియె. ౪౮

వ. అని యవ్వనిత ననిపి మణికంధరుండుం దానును సముచిత భాషణంబులు గొంతతడవు నడపి నారదుండు నిజేచ్ఛం జనియె మణికంధరుండునుదదాదేశంబునఁ దీర్థయాత్రకేఁగె నట మున్ను కలభాషిణియు నట్లు నారదుచేత ననిపించుకొని నిజగృహంబునకుం జని గానాభ్యసనం బుడుగుటం జేసి మున్ను వోలె నగరిరాకపోకలతగులంబు చాలమిఁ గ్రమంబునఁ దన చిత్తంబు నలకూబరచింతాయత్తం బగుచుండఁ దత్సమీపగమనంబున కుపాయంబు గానక బహుకాలంబు గడపి కాలయాపనంబు దుష్కరం బగుటయు నొక్కనాఁడు దానొక్కతియ పీఁటఁ గొని గృహారామంబున కరిగి యుండునంత. ౪౯

చ. లలితపుభూతిపూఁతయును లాతపుఁగోలయుఁ గక్షపాలయు
న్మలగొను చిన్ని కెంజడలుమందులపొత్తమునాగబెత్తమున్
లలిఁగనుపట్టుకిన్నెరయు లాహిరిమోదము సింగినాదముం
జెలువలరంగ నొప్పనొకసిద్ధుఁడు సింగపువారువంబుతోన్.

గీ. అభ్రపదవి నేతెంచి యయ్యబల యున్న
తోఁటలోనికి డిగియె నద్భుతము గాఁగ

నదియుఁ దన్మహిమకు వెఱఁగందుమనము
నల్ల నూల్కొల్పి యర్ఘ్యపాద్యాదు లొసఁగె. ౫౧

గీ. అతఁడు నోకలభాషిణి యాత్మగురుని
కృష్ణుఁ గొలువఁగ నేఁగుదే గీతవిద్య
పూర్ణముగఁ నేర్చితే రాకపోక లిపుడు
మానినాఁడుగదా దివ్యమౌనివరుఁడు. ౫౨

క. దానంజేసియు నీకును
మానస మితరప్రచింత మాని తిరముగా
నానలకూబరునంద యు
ధీనంబై నిలిచియున్నదియె. తరళాక్షి. ౫౩

చ. కడపటినాఁడు నిన్ను నిటు కాంచనగర్భతనూజుఁడంపుచోఁ
గడమయభీష్టసిద్ధియును గాఁ దగుదీవన యిచ్చెఁ గావునం
బడఁతి యమోఘ మాయనఘుపల్కుచలింపఁగనీకుతాల్మి
నీ, బడలుట చూడ నోపుదురె ప్రాణసఖుల్ క్షణమాత్రమే
నియున్. ౫౪

సీ. తడవులనుండియుఁ దపము సేయఁగఁ బూని
మణికంధరుఁడు పాట మాని యునికి
నుపవాసఖేదంబు నపనయింపఁగలేక
వ్రేఁగుచున్నవి నాదుపీను లిపుడు

వీణె వాయింపు మోవెలఁది నేఁడైనఁ దు
స్టిగ విని పారణసేయుఁ గాని
ఈభువనముల మీయిరువురగానంబ
కాని యన్యము లింపు గావు నాకు
గీ. నని పలుక మాటమాటకు నద్భుతంబు
చాలఁ బ్రబలంగ విని విని యాలతాంగి
కరసరోజము ల్మొగిడ్చి కరము వినయ
మతిశయిల్లఁగ ని ట్లను నతనితోడ. ౧౧

క. ఓయనఘ దేవుఁడవో యో
గాయతకపిలాదిసిద్ధులందు నొకఁడవో
నీయనుభావం బద్భుత
మై యున్నది నామ మెద్ది యానతి యీవే. ౧౬

క. అని పలుక మణిస్తంభుం
డనుసిద్ధుఁడ నేను జలరుహానన నీ వెం
చినవారలలో నెవ్వాఁ
డను గానని యతఁడు పలుక టయు వినయమునన్. ౧౭

ఉ. ఓమహితాత్మ మీవచన మొక్కొకటే పరికించి చూచినన్
నామదిలోన నెంతయు ఘనం బగుచున్నది యద్భుతంబు మీ
శేమహిమన్ యథార్థముగ ని ట్లిది సర్వము గంటి రిట్టిమీ
కీమహిఁ గానరానియది యేమియు లేదు గణించి చూడఁగన్

గీ. నాకుఁ దార్కాణమైనయంతయును దిరుగఁ
నడుగఁ జెప్పంగవలవ దోయనఘచరిత
యిపుడు మణికంధరుని మీరు తపము సేయఁ
జెప్పితిరి మొదలొకని యది చెప్పవలయు. ౫౯

వ. అనుటయు సతం డాయింతిం జూచి యోకాంత నాకు దూర
దృష్టిదూరశ్రవణంబులు గలవు దానం జేసి యే నున్నచో
టన యుండి సమస్తంబునుం గంటి నిందు నీ వెఱింగినయర్థం
బెల్ల సరిదాఁకెనేకదా యింక నీ వనిపించుకొనిపోయిన వెను
కటినారదమణికంధరసంభాషణ ప్రకారంబును దపఃపర్యం
తం బైనమణికంధరవర్తనంబును వివరించెద వినుమని యిట్లు
ని చెప్పందొడఁగె నట్లు నారదుండు గాన శిక్షాపరిపూర్తి
యైనవెనుక నిన్ను నీగృహంబున కనిపి యంత మణికంధరుం
జూచి. ౬౦

క. నీసంగీతవిశేషా
భ్యాసము సఫలముగ విష్ణుఁ బరమేశ్వరు న
త్యాసక్తితోడఁ బాడుచు
వేసరక భజింపు మెల్లవేళలయందున్. ౬౧

క. ఆదేవున కెంతయుఁ బ్రియ
మై దురితవినాశహేతు వగు నిది యని యే
నాదరమున నామోక్షా
సాదిన్ వీణియ ధరించి పాడుదు నెపుడున్. ౬౨

సీ. బృహతీసమాఖ్యతోఁ బెంపు మీఱెడువీణె
వహియించి యెపుడు విశ్వావసుండు
జగతిఁ గళావతిసంజ్ఞ నొప్పెడువీణె
తోడ నేప్రొద్దును దుంబురుండు
మహతీసమాహ్వయమహనీయ మీవీణె
మానక నిత్యంబుఁ బూని యేను
గచ్ఛపి యనుపేరఁ గరము శోభిలువీణె
సవరించి జగదంబ శారదయును

గీ. బాయ కెంతయుఁ బాటించుభంగు లరయ
విద్యలం దెల్ల సంగీతవిద్య మిగుల
నుత్తమము గాదె యది పురుషోత్తమునకు
నర్పితం బగునేని యే మని నుతింతు. ౯౩

ఉ. నీదుకృతార్థతామహిమ నెమ్మది నెన్నఁగ నంతయింత నా
రాదు తపంబులం గనఁగ రానిజగత్పతి కృష్ణుఁ డెట్టిభా
గ్యోదయశాలికిం దొరకు నుల్లమునం బరికించి చూడు మా
శ్రీదయితుండు నీకుఁ గృప చేసెఁ గురుం డయి గానసత్కళల్.

క. కావున నీవిద్య సదా
యావర్తింపుము కుమార యది సకలాభీ
ష్టావాప్తికిఁ గారణ మిం
పావహిలం జేయు నప్పు డటు మనమునకున్. ౯౫

శా. ఏనున్ వేగమ యేఁగి నాపడినపాట్లీడేర నాకంబులోఁ
గానీ కాంచనగర్భుకొల్వునడుమం గానీ పురద్విట్సభం
గానీ తొల్లిటివిష్ణుదేవుకడనే గానీ మదీయోల్లస
ద్గానప్రౌఢిని వాదుఁబూని గెలుతు న్గర్వోన్నతుం దుంబురున్

వ. అనిన నాపలుకు లాకర్ణించి మణికంధరుం డమ్మునీంద్రునకు ముకుళితకరకమలుం డగుచు నిట్లనియె మీకు గానవిద్యచేతఁ దుంబురుని గెల్చుసంభ్రమం బిప్పటిమాటలవలన నెఱుంగంబడియె నతనియం దిట్టిబద్ధమత్సరం బేల పుట్టె తజ్జయంబున కేమిపాట్లం బడితిరి నాకు నింతయు నెఱింగింపవలయు ననుటయు నతం డిట్లనియె. ౬౭

ఉ. వైకుంఠంబున నొక్కనాఁ డతులితైశ్వర్యుండు విష్ణుండు నా
ళీకప్రోద్భవముఖ్యదేవగణముల్ సేవింప యోగీశ్వరా
నీకంబుల్ నిగమాంతసూక్తులను వర్ణింపంగ నోలగం
బై కూర్చుండె మహాసభన్ సదవనవ్యాపారపారీణుఁడై.

వ. అప్పుడు. ౬౮

శా. కౌండిన్యాత్రిమరీచిదక్షకపిలాగస్త్యాక్షపాదాంగిర
శ్శాండిల్యక్రతుకణ్వకుత్సభృగువిశ్వామిత్రమైత్రేయమా
ర్కండేయాసురివామదేవకపిదుర్వాసోబకవ్యాఘ్రపా
న్మాండవ్యాదిమహామును ల్చనిరి ప్రేమ న్మించి తత్సేవకున్

క. అరిగితి మపు డేనును దుం
బురుఁడును విశ్వావసుండు మొదలుగ వీణా
ధరుల మొకకొందరము త
త్పరతయు భక్తియుఁ దలిర్పఁ దత్సేవకునై. ౭౧

వ. ఇవ్విధంబున దేవమునిసంఘంబులు వచ్చి సేవింప విష్వక్సే
నుండు వేత్రహస్తుం డగుచు సందడి యెడగలుగ జడియుచు
బరాబరి యొనరింప దివ్యవారాంగనానాట్యంబు లవలోకిం
చుచు న ద్దేవదేవుండు పేరోలగమ్మున నున్న సమయంబున.

ఉ. వారిదపంక్తిలో వెడలివచ్చు మెఱుంగులపిండు నా సఖీ
వారముతో రమారమణి వచ్చెను హెగ్గడికత్తె లెందఱేఁ
గోరి భజింప నాకొలువుకూటముముందరివంక నొప్పసిం
గారపుఁదోఁట నుండి యధికం బగు వైభవ మింపుమీఱఁగన్

ఉ. నెచ్చెలిపిండుఁ దానును వనీస్థలిదండ నొకింత గానఁగా
వచ్చెనొ లేదొ యాకమలవాసిని యంతనె యేమి చెప్పుదున్
హెచ్చినసంభ్రమంబున ననేకులు బద్దలవార లెక్కడన్
వచ్చిరొ మోఁది రాకొలువువారిఁ గకావికలై చన న్వడిన్

క. అప్పుడు మముబోంట్లకతల్
చెప్పఁగ నేమిటికిఁ దారసిలి వేత్రధరుల్
రొప్పఁగఁ జనియె న్నిలువక
యపర మేషియును నచటి కతిదూరమునన్. ౭౨

క. ఆతఁడని వేత్రహస్తు లో
హా తుంబురుఁడా యటంచు నుచ్చైస్స్వర ము
ద్ద్యోతింపఁ బిల్చి క్రమ్మఱ
నాతనిఁ దోడ్కొనుచుఁ బోయి రతివేగమునన్. ౨౬

వ. అట్లు తోడ్కొని పోవుచుండ. ౨౭

చ. కని తమలోనఁ దా రితనిఁ గ్రమ్మఱఁగాఁ బిలిపించె నేమొకో
యనియెడువారు గానవిధులందు ప్రసంగము లేమి గల్గెనో
యనియెడువారుఁ దచ్చతురు లన్యులు లేరె యితండె కాని
యిం, దనియెడువారునై మనములందును సంశయమొంది
రందఱున్. ౨౮

ఉ. అప్పుడు నేను నామనమునం దితనిం బిలిపించు టెట్లొకో
యిప్పు డటంచు నిల్చి యరయుంప వినంబడియె న్నిజంబుగా
నప్పురుషోత్తముండు దనయంగనతో వినుచున్నవాఁడు సొం
పొప్పఁ దదీయగాన మని యొద్దఁ జరించెడువారు చెప్పఁగన్

క. మ మ్మెల్లఁ దోలి యొకని
నిమ్మెయిఁ బిలిపించి హరియు నిందిరయుఁ గడున్
సమ్మదమునఁ దుంబురుగా
నమ్మును వినుచునికి విని మనం బెరియంగన్. ౩౦

వ. ఏ నొక్కమఱుంగునం గొంతతడవు గనిపెట్టుకొని యుండ

సీ. అని పెనావేమె మిచ్చె ననుచును సంభ్రమం
బున సందడించుచు మూఁగువారు
సర్వేశ్వరుండు శ్రీసతితోడ గానంబు
వినునఁట యదుగనే లనెడువారుఁ
గడు ననుగ్రహము నెక్కడ లేనియీయాగి
పసయుఁ దెల్పెదు నంచుఁ బలుకువారు
నీ వొక్కఁడవొ మఱి యెవ్వార లైనన
య్యెడ నుండిరో యని యడుగువారు
ఆ. నగుచు సురలు మునులు నరుదంద మేపూఁత
డంబుతోడ వచ్చెఁ దుంబురుండు
కడలవారిని గనకస్నాన మ్మాడించు
పదకమును సునేత్రపటముఁ దాల్చి. ౧౨

వ. అప్పుడు. ౧౩

క. ధగధగ యనుపదకంబున
నిగనిగ యనుక్రొమ్మెఱుంగు నేత్రపటమునన్
భుగభుగ యను మేపూఁతన్
భగభగ యనిపించె నతఁడు నాహృదయంబున్. ౧౪

సీ. తనుఁ గ్రమ్మఱంగఁ బిల్చినవేళయందు నా
తో విచారింపక పోవు టెట్లు
పోయెఁబో ననుఁ బిల్వఁజేయక తా నొక
నెఱగాణ యై విద్య నెఱపు టెట్లు

నెఱపెఁబో ప్రభువు మన్నించినాఁ డని మీఁదు
పరికింప కీసొమ్ము పట్టు లెట్లు
పట్టెఁబో దొంగఁ దే గ్రుట్టిన ట్టివి డాఁచి
కొంచుఁ బోవక మెఱయించు టెట్లు
గీ. లేఁడు తగవరి యెందును మూఁడి చొచ్చి
వాత వెడలెడువాఁడె యెవ్వాఁడు నంచుఁ
బాపి తుంబురుఁడా యంచుఁ బల్లు గొఱుకు
కొంచు లోలోన నుడికితిఁ గొంతతడవు. ౮౫

క. నాకంటెఁ దాను ఘనుఁడే
యాకొలఁదియు బయలుసేయునంతకు నేమే
పోకలఁ బోయినఁ బోని
మ్రాకరణిం జుణిఁగి పోవనిత్తునె వీనిన్. ౮౬

వ. అని యాగ్రహించుచు నతనితోడ నెందేనియు వాదు పెట్టుకొని భంగపఱచి యతులితం బైనమదీయసంగీతచాతుర్యంబువార్తలు క్రమంబున నిజ్జగన్నాయకునకు వినంబడునట్టి యుపాయంబు వెట్టెదంగాక యని యూహించి తదనంతరంబ.

చ. తలఁగక యిప్పు డిట్లు సముదగ్రతఁ బేర్చినయీర్ష్య బుద్ధిలో
పలన యడంచి మైత్రి గనుపట్టఁగ నింకను గొంత రాకపో
కలు ఘటియించి యే నతనిగానములో గుణదోషవర్తనల్
దెలియుట నీతి యా తెలివి లేకగునే జయ మంచు నెంచితిన్

ఆ. ఎంచి యతనియింటి కేఁగితి నొక్కనాఁ
డతఁడు నపుడు పాట కాయితముగ
వీణె మేళగించి వెలుపలిమోసల
నునిచి లోని కరిగి యున్న వాఁడు. ౮౯

ఉ. ఏనును దుంబురుం డెచటి కేఁగె గృహంబునను న్నవాఁడెయం
చానికటంబున న్మెలఁగునట్టిజనంబులఁ బల్కి వీణె యి
చ్చో నిడి లోని కేఁగె ననుసుద్ది వినంబడ నీవిపంచి యె
వ్వానిదొ యంచు నుండితిమి వారిదె చూతమటంచు నల్లనన్

గీ. పుచ్చుకొని పలికించి యపూర్వ మైన
శ్రుతులపెంపు నిర్దోషత నతుల మగుచుఁ
గడు చెలఁగొనర్ప దాని నక్కడన పెట్టి
మిగుల లజ్జించి వచ్చితి మగిడి యపుడు. ౯౧

వ. ఆసమయంబున నంతరంగంబున. ౯౨

మ. కడుఁ బ్రావీణ్యధురీణుఁ డీతఁ డయినం గాంధర్వసంపూర్తినె
ల్లెడఁ బ్రఖ్యాతి వహించు నాకు నకటా యీతుంబురుండం
తయె, క్కుడుగాఁ గానము నేఁటిదాఁక నని సంక్షోభించుచుం
దాడిఁ ద, న్నెడువానిం దలదన్ను వాఁడు గలఁ డన్వేషింప
నంచెన్నితిన్. ౯౩

చ. అటమును చెల్మిపెంపు దనరారఁగ నేనును దాను నప్పట
ప్పటికిని గూడి పాడుదుము పద్మభవాదులయొద్ద నప్పు డె

చ్చటఁ దన కింత గానకళసంపదకల్మి యెఱుంగనీఁడ ము
చ్చటపడి యిట్లు విష్ణుఁడు ప్రసన్నతఁ దాఁబిలిపించునంతరున్.

క. తమవిద్య నెవ్వ రేమా
త్రము గనఁజాలుదురు వారిదండను దన్మా
త్రమ ప్రకటింతురు బుధు లు
త్తములమహిమ నీరుకొలఁది తామర సుమ్మీ. ౯౫

క. ఇటు గాక విను జనంబుల
పటిమకు నెక్కుడుగ విద్య పచరించుట య
క్కట విఫలము గాదే యె
చ్చటఁ జెవిటికిఁ బట్టినట్టిసంకును బోలెన్. ౯౬

వ. అది యట్లుండె నేను నది మొదలుగాఁగ నెక్కడెక్కడ నక్క
జపుగానవిద్య గలవారు గలరు వారి నరసి యరసి తద్విద్య
సాధించుచు నెందునుం దుంబురునకు నీడు గాఁజాలమి యెడ
నెడం బరికించుచుం బెద్దకాలంబు ప్రవర్తిల్లి యీమనోర
థంబు సర్వజ్ఞుం డైనపుండరీకాక్షుని యనుగ్రహంబుననకాని
ఫలియింప నేర దని నిశ్చయించి తద్దేవునిం గూర్చి చిరకాలం
బు తపం బొనర్చితి నంత. ౯౭

సీ. అంజనాచలగర్వభంజనాచలలీల
నీలవర్ణపుమేనిడాలు దనరఁ
బుండరీకముల నుద్దండరీతుల గెల్చి
చెన్నొందునిడువాలుఁగన్నుల లమర

మకరకుండలరుచిప్రకరకుంఠితము లై
దినకరప్రభలు వెన్నెనుక కొదుఁగ
నురమురత్నమునందుఁ గరము రంజిలునీడ
తోడునీడగ లక్ష్మి క్రీడలాడ

గీ. శంఖచక్రాదిపరికరసహితుఁ డగుచు
మఘవముఖదేవతాసేవ్యమానుఁ డగుచుఁ
బతగరాజాధిరోహణోద్భాసి యగుచుఁ
గృప దలిర్పంగఁ గాన్పించెఁ గేశవుండు. ౯౮

ఆ. కానుపించి యేమి కావలయును వర
మడుగు మనిన నేను నాత్మశక్తి
కొలఁది నతులు నుతులుఁ జలిపి తుంబురు గాన
కలనవలన గెలువవలయు నంటి. ౯౯

చ. అనుటయునన్నుఁ జూచికృపనచ్యుతుఁ డిట్లను నేనుద్వాపరం
బున వసుదేవనామునకుఁ బుత్రుఁడ నై యుదయింతు శిష్టపా
లనమున దుష్టశిక్షను నిలాస్థలిఁ బ్రోవఁగ నష్ట ద్వారకా
ఖ్యనగరియందు నీయభిమతార్థ మొనర్చెద రమ్ము నాఁటికిన్

క. అని యంతర్ధానము నొం
దినఁ జిరకాలంబు నేఁ బ్రతీక్షించుచు నం
తను వాసుదేవుకడ ని
ట్లనుపమసంగీతకౌశలాఢ్యుఁడ నైతిన్. ౧౦౧

వ. అని చెప్పి మఱియు ని ట్లనియె. ౧౦౨

క. ఏ నిన్ని పాట్లఁ బడి యీ
గానమహిమఁ గంటి నీవుఁ గలభాషిణియున్
మేను చెమర్పక యుండం
బూనితి రిది యప్రయాసమున హరికరుణన్. ౧౦౩

క. అనుడు మిముఁ గొలుచుపుణ్యం
బున కిది యరుదయ్య ఘనతపోధన త న్నం
దినవారు తనంత లనన్
వినరే లోకోక్తి మీరు విశ్వంభరలోన్. ౧౦౪

మ. అది యట్లుండె నొకప్డు తుంబురుని దా నారీతిఁ బిల్పించియిం
పు దలిర్పన్ హరిపాటవింటమిగులం బూజ్యంబుగాఁజెప్పి తే
కొదయున్ లేక సదానివాసముగ వైకుంఠంబులోనుండియా
సదయు న్విష్ణుని గొల్వఁగ ల్గెడుమహాసౌభాగ్య మె ట్లబ్బునో

క. అనుటయు నమ్మాటకు నె
మ్మన మలరఁగ నతనిఁ జూచి మణికంధర య
త్యనఘుఁడవు మేలు మే లీ
యనుపమసద్బుద్ధి యేరికైనను గలదే. ౧౦౬

క. వినరే యెవ్వరుఁ బాపం
బనఁ బుణ్యం బన నిషేధ మన విధి యనఁ గీ

డస మే లనఁ నిహా మనఁ బర
మనఁ దలంపఁగ లేదుగాక యాత్మహితంబున్. ౧౦౭

చ. అలయక వేదశాస్త్రసతతాభ్యసనవ్యసనప్రసంగతిం
దెలివి యొకింత గాంచినగతి న్మతి కెక్కియు వెఱ్ఱి దీరె రోఁ
కలి దలఁ జుట్టు మన్నక్రియగా నొకకొందఱు తాత్త్వికెప్పుడు
న్గలుషపథప్రవర్తనమె కర్మపువాసన లన్నుకొల్పఁగన్.

సీ. వినుము గంధర్వనందన భూతములయందుఁ
ప్రాణు లుత్తమములు ప్రాణులందు
బుద్ధిజీవులు మేలు బుద్ధిజీవులయందు
మనుజులు శ్రేష్ఠులు మనుజులందు
బ్రాహ్మణు లధికులు బ్రాహ్మణులందు వి
ద్వాంసులు ఘనులు విద్వాంసులందు
విదితార్థకృతిలోలహృదయులు ముఖ్యులు
విదితార్థకృతిలోలహృదయులందుఁ

గీ. గర్తలెంతయుఁ బూజ్యులు కర్తలందు
బ్రహ్మవిదు లెక్కుడామీఁదఁ బరమ మొకటి
గలుగ దనుచును మున్ను దాఁ బలికె మనువు
ధర్మశాస్త్రప్రసంగవర్తనలవేళ. ౧౦౮

ఉ. నీవిధ మారయం బరిగణించినయిప్పటితారతమ్యపుం
ద్రోవ కరంబు దూరముగఁ ద్రొక్కినవాఁడవు నిక్కువంబు ల

ఙ్క్ష్మవరనిత్యసన్నిధివిశేషమహత్త్వ మెఱంగినంతనే
యావిభవంబుఁ గాంచుటకు నాసయొనర్చితిగాన నిమ్మెయిన్.

క. కావున నీ వడిగినయ
ద్దేవునియనవరతసన్నిధిమహత్త్వవిశే
షావాప్తికిఁ బెద్దలచే
నే వినినయుపాయ మిప్పు డెఱిఁగింతుఁ దగన్. ౧౧౧

క. అధికారి కానివానికి
నధికపదవి దెలుపఁ బ్రాప్త మయ్యెడుపాపం
బధికారి యైనవానికి
నధికపదవి దెలుప కున్న నగు నిక్క-ముగన్. ౧౧౨

వ. అని యి ట్లని చెప్పె. ౧౧౩

సీ. తనశక్తికొలఁది సత్క-ర్మము ల్ఫలవాంఛ
మాని కృష్ణార్పణమతిఁ జలుపుట
ప్రతిషిద్ధకర్మంబు పరిహరించుట విష్ణు
భక్తి పైక్రమమునఁ బాదుకొనుట
తద్భక్త గలపుణ్యతములసంసర్గంబు
దుర్జను లున్నట్టిత్రోవఁ జనమి
విష్ణుసన్నిధికళావిఖ్యాతవివిధది
వ్యక్షేత్రతీర్థయాత్రాచరణము

గీ. బ్రహ్మచర్యంబుఁ దపము వైరాగ్యగుణము
వలయు వైకుంఠమును గోరువారి కెల్ల

వీనిలోపలఁ గొన్ని గావింపఁ గనిన
వృథ చనవు చేర్చుఁ గ్రమమున విష్ణుపదము. ౧౧౪

వ. అని చెప్పి నీవు నిజశక్తికొలఁది నిందు బ్రవర్తిల్లుము కృష్ణా
నుగ్రహంబునం గలిగినయీయసన్యసాధారణసంగీతచాతు
ర్యంబు వృథసేయక శ్రీపురుషోత్తమశ్రీరంగాదిదివ్యక్షేత్రము
లందు ముకుందసన్నిధిం దద్దివ్యగుణనామసంకీర్తనగానంబు
గావింపు మది సకలశ్రేయోనిదానం బని పలికి తత్ప్రసంగవ
శంబున. ౧౧౫

ఉ. అక్కజ మైనభక్తి దనరార సతం డనయంబుఁ గృష్ణునిం
దక్కక యాత్మఁ జూచి ప్రమదంబునఁ బొంగుచుఁ జెంగలిం
చుచుం,జొక్కుచు మ్రొక్కుచుం బొగడుచుం బులకించుచుఁ
గన్నుమోడ్చుచున్, మిక్కిలి చోద్యమందుచును మెచ్చు
చుఁ బాడుచు నాట్య మాడుచున్. ౧౧౬

క. కేవలము సతిప్రేమర
సావేశవశంవదాత్ముఁడై తద్గుణముల్
భావింపుచు నొకరీతిం
ద్రోవ గనుచు నేఁగె నారదుండు నిజేచ్ఛన్. ౧౧౭

వ. మణికంధరుండును దచ్చరితంబులకు నతివిస్మయప్రమోద
హృదయుం డగుచు నితం డింతధన్యతామహిమంబున నొప్పా
నే యని కొనియాడుచుం దనదృష్టిమార్గంబు గడచునందాఁ

క వీక్షించి యంత నెట్టకేలకు నాలోకనంబులం ద్రిప్పకొని యె నివ్విధంబున గుఱుం దఱిగిన నతండుఁ దదుక్తప్రకారం బునఁ బుణ్యకర్మంబులు నడుపుచుఁ గ్రమంబున విష్ణుభక్తి హృదయంబునం బొదలఁ దీర్థయాత్ర గావించె నంత.౧౧౮

మ. యమునం జూచెను వీచికాచయమునం బ్రాంచద్ఘనశ్యామ తో,యమునన్ సారసకైరవోచ్చయమునన్ సారావభృంగీ నికా,యమునం జక్రమరాళసంచయమునన్ వ్యాఘోషితా ఘవ్యపా,యమునన్ సంతతపుణ్యనిశ్చయమునన్ హర్షప్రక ర్షంబు గన్. ౧౧౯

శా. విధ్యానోత్సవకారణంబు లగుచు న్మించెం గరం బాసదిన్ మధ్యేతీరవసద్ద్విజప్రకరసమ్యగ్వర్తితారణ్యక స్వాధ్యాయాధ్యయనస్వరాభియలీలాందోళనభ్రూలతా బుధ్యాపాదననైపుణీవిలసితాంభోవీచిచాంచల్యముల్.

చ. ఇరుగడలందు మించినయహీశ్వరశయ్య తెఱంగుఁ దాల్చి క్రొ న్నురువులపంక్తి రాజిలఁగ నూతనపీతపటంబు కైవడిం దరళసరోజరేణుసముదాయము సొం పెసఁగంగఁ జూడ్కి-కా తరణితనూజ యొప్పె శయితంబగువిష్ణునిమూర్తి యోయనన్

క. ఆ వైణికుండు తత్తీ ర్థావళిఁ దగువిధు లొనర్చి యాయాచోట్లన్

శ్రీవరుగుణములు వీణా
ప్రావీణ్యము పొలుపు మీఱఁ బాడుచు సంతన్. ౧౨౨

వ. మధుర సేవించి యంతట హరిద్వారంబును సాలగ్రామపర్వతంబును బదరికాశ్రమంబును నైమిశారణ్యంబును గురుక్షేత్రంబును బ్రయాగయుఁ గాశియు నయోధ్యయు గంగాసాగరసంగమంబును స్నానదానాదివిధు లనూనంబుగా నడుపుచు దర్శించి యంత నుదధితీరంబున నీలాచలసన్నిధికి నేతెంచి.

క. ఇది సాక్షా ద్వైకుంఠం
బిది నానామునితపస్సమృద్ధివిపాకం
బిది పరమం బిది శరణం
బిది పుట్టినయిల్లు సిరుల కెల్లఁ దలంపన్. ౧౨౪

తే. అని నుతించి యింద్రద్యుమ్న మనుసరసిని
రోహిణీకుండమున సమారూఢభక్తిఁ
దీర్థమాడుచు నాతఁ డాత్మీయగాన
నైపుణి వెలార్చుచును జగన్నాథుఁ గొలిచి. ౧౨౫

సీ. ఇత్తెఱంగునఁ బురుషోత్తమశ్రీజగ
న్నాథునిసంసేవనమునఁ దనరి
శ్రీకూర్మవిభునియంఘ్రిసరోరుహంబులు
గనుఁదమ్ములకు విందుగా నొనర్చి

సింహాచలాధీశ సేవావిశేషలీ
లలను జన్మంబు నలంకరించి
శ్రీమదహోబలస్వామిపాదనఖోడు
జాలసంఘము ఫాలశశికి నొసఁగి

గీ. వేంకటేశ్వరచరణారవిందగంధ
నందదిందిందిరశ్రేణినైల్యమునను
నిజశిఖాకాంతికిని బుష్టి నిర్వహింపఁ
జనియె నాదరమేదురస్వాంతుఁ డగుచు. ౧౨౬

మ. కమనీయోజ్జ్వలశీలశాలి యగునాగంధర్వుఁ డంతన్ ఘన
ప్రమదప్రేమవిశేషసంభృతపకీరంభక్రియాసంభ్రమ
భ్రమకారాభిముఖప్రసారలహరీబాహాసమూహాసమా
నమనోజ్ఞం బగుస్వామిపుష్కరిణికి న్వచ్చెం గడున్వేడుకన్

తే. అంత హరిసంతతాశ్రితస్వాంత మైన
స్వామిపుష్కరిణియును నాశౌరిభక్తు
తనువు నన్యోన్యపావనత్వము భజించె
మిగుల మజ్జనసమయసమ్మేళనమున. ౧౨౭

ఉత్సా. అంత నిత్యనియమములు సమస్తమును నొనర్చి యా
చెంతఁ జెలువు మీఱఁజేయున్నక్షితివరాహమూర్తి శ్రీ
కాంతఁ గొలిచి భక్తివినయకౌతుకప్రమోదసం
క్రాంతి శబలతావిశేషకలితచిత్తవృత్తి యై. ౧౨౮

సీ. మణిమయపాత్రికాకమండఘనోద్గృహీత
దీక్షణకాంతులచేతఁ దేజమునకుఁ
జారునదీహస్తచామరవీజన
వ్యాపారములచేత వాయువునకు
నారాధనార్థయాతాయాతజనవిభూ
పారజోవృష్టిచే ధారుణికిని
హృద్యచతుర్విధవాద్యస్వనోదయో
గ్రప్రవర్తనముచే గగనమునకు

గీ. నిజనవాగరుధూపజనీరవాహ
జననసంబంధమహిమచే సలిలమునకుఁ
బావనత్వంబు గలుగంగఁ బరఁగువేంక
టేశునగరు దాఁ జేరి యిం పెసక మెసఁగ. ౧౩౦

క. మునుపు పరివారదేవత
లను దగ సేవించి నిర్మలప్రేమభరం
బున మేను గగురుపొడువఁగ
ననఘుఁ డతఁడు లోని కరిగి యగ్రమునందున్. ౧౩౧

సీ. మృదుపదాంబుజములు మెఱుఁగుటందెలుఁ బైఁడి
దువ్వటియును మొలమువ్వడియును
మణిమేఖలయు బొడ్డుమానికంబును వైజ
యంతియు నురమున నలరుసిరియు

వరదహస్తముఁ గటి వర్తిల్లు కేలు శం
ఖముఁ జక్రమును దాల్చుకరయుగంబుఁ
దారహారంబులుఁ జారుకంఠంబు ని
ద్దపుఁజెక్కులును నవ్వుఁదళుకుపసలు

గీ. మకరకుండలములును డామరలఁ దెగడు
కన్నులు మనోజ్ఞనాసయుఁ గలికిబొమలు
ముత్తియపునామమును రత్నముకుటవరము
నెసఁగఁ గనుపట్టు శ్రీవేంకటేశుఁ జూచె. ౧౩౨

వ. ఇట్లు చూచి. ౧౩౩

శా. ప్రత్యంగంబును మిక్కిలిం దడవుగా భావించి భావించి యా
దైత్యారాతితనూవిలాసము సమస్తంబున్ విలోకించెఁ దా
నత్యంతంబును వేడ్కఁ బొంగుచు నితాంతాశ్చర్యముం బొం
దుచుం, గృత్యం బేమియుఁ గొంత ప్రొద్దెఱుఁగ కక్షీణప్రమో
దంబుతోన్. ౧౩౪

వ. పదంపడి నిజానుభవం బిట్లని యుగ్గడింపం దొడంగి. ౧౩౫

సీ. పదపద్మములఁ జిక్కి పాయదు నాదృష్టి
కనకాంబరమున కేకరణిఁ దెత్తుఁ
గనకాంబరమునఁ గీల్కొనినఁ జలింప దే
నుదరబంధమున నెట్లొనరఁ గూర్తు

నుదరబంధమున నిం పొంది భేదిల్లను
శ్రీవత్సమున కెట్లు చేరఁ దిగుతు
శ్రీవత్సమునఁ బారసిలిన ర్యానేరను
కేలుఁదామరల కేక్రియ మరల్తుఁ

గీ. గేలుఁదామరలను గళశ్రీల మోవి
మకరకుండలముల గండమండలముల
నాసఁ గనుఁగవ బొమలఁ గుంతలములందు
నెందుఁ బర్విన విడఁజాల దేమి చెప్ప. ౧౩౬

వ. అని పరమానందంబున నితరప్రపంచంబు సర్వంబునుమఱచి కొంతతడవు నిరీక్షించి తదనంతరంబ దండప్రణామంబు లనేకంబులుగావించి విపంచీసమంచితమృదుమధురనినదంబును గంఠస్వరంబును నేకం బగుచు లోకుల నస్తోకసమ్మదాశ్చర్యసంభృతస్తంభభావులఁ గావింప నద్దేవునిదివ్యమంగళగుణగానంబు లొనరించె నివ్విధంబున మూఁ డహోరాత్రంబులు సేవించి వేంకటనగంబు డిగ్గి చని చని ముందట. ౧౩౭

సీ. ఏపట్టణము ముక్తిహేతుసప్తపురాంత
రభిగణనాతివిఖ్యాతిశాలి
య్యేపట్టణము ఖేలదేకామ్రవిభుశిర
స్సింధుసత్సరిసరశ్శ్రీవిభాసి

యేపట్టణము సముదీర్ణకామాక్షీత
 పఃపరిపాకసంపద్విధాయి
యేపట్టణము సరిద్రూపవాగ్దేవతా
 సంశ్రయాంచితసమస్తద్విజాళి

గీ. బ్రహ్మయజ్ఞవపాహోమపరిమళసహ
జాతసాక్షాత్పరబ్రహ్మసన్నిధాన
భాగ్యసౌభాగ్యయోగ్య మేపట్టణంబు
పుణ్యతర మైనయాకాంచిపురము గనియె. ౧౩౭

గీ. కని మనంబున మోదంబు గడలుకొనఁగ
నందు నేకామ్రనాథుఁ గామాక్షిఁ దక్కఁ
గలుగువేల్పుల దర్శించి కరిగిరీంద్ర
మునకుఁ జని యుక్తగతి నెక్కిపోవ నెదుట. ౧౩౮

సీ. తనశంఖరుచికి నాతనిమనస్సత్త్వోద
 యంబు ప్రత్యుత్థాన మాచరింపఁ
దనచక్రమునకు నాతనిదివ్యతేజంబు
 గురుభావమున నెదుర్కోలు సేయఁ
దనకృపాలక్ష్మి కాతనిభక్తి నెనరు పెం
 పెసఁగఁ గౌఁగిటఁ జేర్చి యెత్తుకొనఁగఁ
దనకౌస్తుభమున కాతనిశుద్ధచిత్ప్రకా
 శము మైత్రి నెఱపుచు సరస మాడ

గీ. వరదరాజదేవుఁడు భక్తవత్సలుండు
మిగులఁ గనుపట్టె నతఁడు సజ్జగదక్షీశుఁ
గని పులకితాంగుఁ డగుచును వినుతి చేసి
పాడుచు భజించె నెంతయు భక్తి మీఱ. ౧౮౦

వ. అంత. ౧౮౧

శా. ఆకాంచీనగరంబు వెల్వడి సముద్యత్పూగపున్నాగరం
భాకంకేళిరసాలసాలసుమనశ్శాలీజఘూర్ణీమధూ
ళీకేళీవరగంధవాహపృథుకాళీచంక్రమాలంకృత
ప్రాక్ప్రాంగణచోళమండలమహాగ్రామంబు లీక్షింపుచున్

చ. చెఱకును రాజనంబువరిచేలును దట్టపుఁబోఁకమ్రాఁకులుం
దఱ చగుపూవుఁదోఁటలును దమ్మికొలంకులు నేటికాల్వలుం
బఱపగు నారికేళవనపంక్తులు మామిడితోఁపులుం గడున్
మెఱయుచు నాత్మకు న్ముదము మెచ్చును సచ్చెరువున్ ఘ
టింపఁగన్. ౧౮3

శా. ఆవీణాధరుఁ డేఁగి కన్గొనియెఁ బుణ్యఖ్యాతిదగ్గోల్లస
ద్దైవద్వీపవతీసమత్సరవినాదప్రౌఢిమానర్గళ
వ్యావల్గత్కరభావభృల్లహరికావద్గావృతవ్యోమముం
గావేరీతటినీలలామము నఘౌఘత్రాళనోద్దామమున్. ౧౮౮

ఆ. కని తదీయ మైనయనితరసదృశపా
వనతరప్రభావఘనత దనకుఁ

గరము మెచ్చొనర్పఁ బరమనిరూఢి నా
దరముతోడ భక్తిగరిమఁ దనరి. ౧౮౫

క. పావనగుణానుభావము
భావన గావింప నెట్టిపరమనదులు నీ
కావేరికి సదృశంబులు
గా వేరికి నైనఁ బొగడఁగా వెర వగునే. ౧౮౬

లయ. ఈనది ప్రవాహయుగళీనిభవిభాసితభు
జానియతరంగసదనూనపరిరంభం
బీనది భజన్నిఖిలమానవమనఃకలుష
తానిరసనాతిపటుతానుతజలౌఘం
బీనది సమస్తతటినీనికరదుష్కరత
రానుపమచిద్విభవదానమహనీయం
బీనది పవిత్రతర మీనది శుభైకనిధి
యీనది విముక్తికి నిదానము గణింపన్. ౧౮౭

ఉత్సా. అమితరంగధామలక్ష్మి నరయఁ బృషతమణినికా
యములఁ బూజసేయఁ దాల్చినట్టినేత్రభుజసహ
స్రములు గాని జలరుహములు జలరుహములు గావు భం
గములు భంగములును గావు గణన సేయ నీనదిన్. ౧౮౮

మాని. బంగరుచేలయుఁ బద్మనిభాక్షులు
బాహుచతుష్కము భవ్యవిభో

త్సంగితశంఖసుదర్శనశార్ఙ్గగ
దాముఖచిహ్నము తత్త్వము నీ
లాంగము నీనది యూర సృజించు ని
జాశ్రితదేహికినంతికస
ద్రంగశయానుఁ దిరంబుగఁజూచి క
రం బిడివో చతురత్వ మనన్. ౧౪౯

వ. అని ప్రశంసించుచున్న యచటిజనులవాగ్జన్మసాఫల్యంబునకు నుల్లసిల్లుచు నరవిందకుముదకహ్లారతల్లజసముల్లసితగంధసంబంధబంధురగంధవహాకిశోరవారంబులు దూరంబునన యెదుర్కొనఁ జక్రచక్రాంగబకక్రౌంచసారసారావంబులు సారస్యవికస్వరస్వాగతభాషణంబు లశేషంబు నుపచరింప నుత్కంపమానకల్లోలజాలంబులు సమాలింగనలీలాలోలబాహుకాండపాండిత్యంబు లత్యంతంబుఁ బ్రకటింపఁ దటస్థలస్థాపితస్థూలడిండీరఖండమండలవిలాసంబులు రజతాసనసమర్పణప్రకారంబు నేర్పరింప నింపుమీఱుచు నిష్టబంధుసందోహంబులలాగున నాగంతుకజనసంతతులు సంతసంబున నుపశ్లోకింపఁ బెంపు మీఱుచున్నయాకావేరియం దుచితవిధులు దీర్చి యందు మిక్కుటం బగుపెక్కువ నుక్కుమిగులుజక్కవలచక్కఁదనంబును వెక్కిరించునిరుత్తరీయవర్తులోత్తుంగరంగత్కుచయుగంబులసరస సరసంబు లాడం జేరిన తెఱంగునం గానుపింపఁ జంకల నిడినకనత్కనకకలశంబులతోడఁ బ్రా

లుపారుచు నీరాటరేవున కేవి నెఱపు ద్రావిడయువతీవితతు లయతులచతురిమపరిమిళితలలితవచనరచనలరుచులు గొన వలసి తెలిసియుఁ దెరు వడుగు తెరువరులం గూడుకొని పు రంబు ప్రవేశించి వేదాధ్యయనశబ్దంబులతోడియుద్ధు లై యు ద్దీపించుషడ్దర్శనవ్యాఖ్యానఘోషంబులచేతఁ బూతాతిథిశ్రో త్రంబు లగుబ్రాహ్మణగృహవాటికలు దాఁటి కోటానఁగో టులై కోటకొమ్మలయందు నవ్యుత్పన్ననిర్మాణంబు లగుమా ణిక్యదీపంబులు మార్తాండమండలమునకు మాఱుమూఁడు చు ఖండితబహిరంతరతమస్సముచ్చయంబు లగుచు హెచ్చ నచ్చెరువున విలోకించుచు శ్రీరంగరాజభజనయాతాయా తవర్తనవర్తకీమణివిభూషణఘోషణపోషణంబుల నినుమ డించి యేపారు పారావతారవాపార పారంపర్యంబులం బ ర్యాకులాంకణంబు లగువిశంకటవిటంకంబుల నలంకృతంబు లగుగోపురంబులు విలోకించుచుఁ బ్రాకారంబులు సొత్తెంచి యథోచితక్రమంబున వైనతేయాదుల సేవించుచు రంగసం జ్ఞితం బైనదివ్యధామంబు డగ్గఱ నేఁగి యందు. ౧౫౦

సీ. ఒసపరిపస మించుపసిఁడిదుప్పటివాని
శుభ మైనయురముకౌస్తుభమువానిఁ
దెలిదమ్మిరేకులఁ దెగడుకన్నులవానిఁ
గమ్మకస్తురితిలకంబువాని
తొలుఁబలుకు-గిలుకు-పావలఁ జరించెడువానిఁ
జలువతావులసెజ్జ నలరువాని

నింద్రనీలపుడాలు నేలువర్ణమువాని
సిరి మరుగ్గోలుపు మైచెలువువాని

గీ. మకరకుండలదీప్తిడంబరమువాని
డంబు నెఱపెడుమణికిరీటంబువాని
రంగనాయకుఁ గాంచి సాష్టాంగనతులు
సలిపి తన్మూర్తియంతయుఁ గలయఁజూచె. ౧౫౧

వ. ఇత్తెఱంగునం జూచి. ౧౫౨

చ. తమి యమరంగ నొక్కొకటి దక్కఁగ నేలెడు నార మద్విలో
కముల మణికిరీటమును గస్తురినామము నవ్వమోము హా
రములును వైజయంతియు నురస్థలరత్నము శంఖచక్రము
ఖ్యములును బొడ్డుఁదామరయుఁ గంకణకాంచిపదాంగదా
దులున్. ౧౫౩

సీ. దివ్యసంయమిమనస్థితిఁ బొల్చుమక్కల
దైవంబుపదములఁ దలఁపుఁ జేర్చు
నఖిలలోకస్రష్ట యగుబ్రహ్మఁ గన్నమ
త్ప్రాణబంధువునాభి నాత్మఁ జేర్చు
దైతేయకంఠనిర్దళనంబు లైననా
స్వామిహస్తముల భావంబుఁ జేర్చు
లక్ష్మిచన్గవకు నలంకార మైననా
తండ్రివక్షమునఁ జిత్తంబుఁ జేర్చు

గీ. నుల్లమునకును జూడ్కికి నెల్లిగొలుపు
నావరదుమోమునందు మనంబుఁ జేర్తు
ననుచు గీతరూపములుగా నాశుకవిత
నుతుల రచియించి పాడుచు నతఁడు గొలిచె. ౧౫౪

వ. అంత నాగంధర్వుం డచ్చటు వాసి యెక్కించుక తూర్పుగాఁ
జని చని. ౧౫౫

చ. అలరుచుఁ గాంచె ముందట నహామ్మతినిర్మథనప్రవీణమున్
విలసితసౌధవజ్రరుచినిర్ఝరనిర్ఝరిణీప్రవాహసం
వలనమిశ్రత్వమ త్తరుషవారమతిప్రదచంద్రశాలికా
లలితవతీవిలోలదృగలంక్రియమాణముఁ గుంభఘోణమున్.

వ. అందు కందళదమందసందీప్తిప్రవాహసంక్షాళితదిగంతరాళ
సంతమసజాలంబు లగుగోపురప్రాకారంబుల దీపించుమా
ణిక్యమయమందిరంబునందు. ౧౫౬

సీ. నునుగాడ్పుదూది నించినయట్టిచల్లని
పానుపుపై లీలఁ బవ్వళించి
పటువులై హారంబట్టుబటువులో యన నొప్పు
రమచన్నుదోయిఁ బాదములు చేర్చి
చెలువు దీపింపఁగ శిరముక్రిందట నొక్క
కేలు దలాడగాఁ గీలుకొలిపి

బంగారువలువున రంగారుకటిమీఁదఁ
జక్కఁగా నొక్కహస్తంబు చాఁచి

గీ. యన్యకరయుగ్మమునఁ బాంచజన్యమును సు
దర్శనంబును దాల్చి సుదర్శనమున
నచటిజనములచూడ్కి ధన్యముగఁ జేయు
శార్ఙ్గపాణిని గొల్చె నుత్సవ మెలర్ప. ౧౫౮

వ. మఱియు నందు కుంభేశ్వరుని సేవించి దర్భశయనంబునకరిగి యందు రామభద్రు నిర్నిద్రభక్తితాత్పర్యంబుల సేవించుచు వీణావాదనానువాదమేదురగానకౌశలంబుతోడ ని ట్లని స్తుతించె. ౧౫౯

తురగవల్గనరగడ.

దశరథావనీశవిమలతరతపఃఫలావతార
నిశితశరలఘుప్రయోగనిహతతాటకావిహార
కపటపటుసుబాహుదళనఘటితగాధిసూనుయాగ
అపరిమేయగౌతమాంగనాఘదమనపదపరాగ
కోమలేక్షుదళనసదృశఘోరశంభుచాపభంగ
భూమిజావివాహవిభవపూర్ణసమ్మదాంతరంగ
పరశురామగర్వపవనపానపీనబాహునాగ
గురువచోనుపాలనాతికుతుకవిసృతరాజ్యభోగ
పాదభజనవితరణాతిఫలితగుహసమస్తపుణ్య
పాదుకాప్రదానవిహితభరతసౌహృదానుగుణ్య

ఘనవిరాధమదవినాశకలితబహువిపన్నిరాస
వినుతపదనివేశపూతవివిధమానికులనివాస
తతనిశాచరీవిరూపతాకృతప్రియావినోద
అతులబలఖరాదిదనుజహననజనితవిబుధమోద
హరిణరూపధారిదారుణాసురాసుహరణబాణ
పరమఘోరబాహుబలకబంధమర్దనప్రవీణ
అమలశబరికాఫలోపహారరుచిఘనాభిముఖ్య
సమదవాలిదర్పదమనసఫలితార్కతనయసఖ్య
శరణవరణపరపరానుజప్రదీపితప్రసాద
అరుణితాక్షికోణవిరచితాంబురాశిగర్వసాద
పర్వతౌఘరచితసేతుబంధసుతరసింధుకాండ
గర్వితపంక్తికంఠకంఠఖండనప్రచండకాండ
సకలదివిజనుతచరిత్ర జానకీమనోజ్ఞగాత్ర
సకరుణాతరంగనేత్ర సాధుభవలతాలవిత్ర
యతిజపార్హ్వపుణ్యనామ యతివితీర్ణభక్తకామ
సతతసితయశోభిరామ సర్వలోకపూర్ణధామ
అహితవిదళనాతిరౌద్ర యార్తపాలనావినిద్ర.
మహితనిఖిలగుణసముద్ర మమ్ముఁ బ్రోవు రామభద్ర

క. పరమం బగుమీనామము
కర మామ్నాయములు తారక బ్రహ్మముగా
నిరతి న్వినుతింపఁగ నా
తర మే మిము నభినుతింప దశరథరామా. ౧౬౧

వ. అని వర్ణించి యచటు గదలి సేతుబంధంబునకుం జని యం
దు రామేశ్వరు బహుభక్తివిశేషంబుల నారాధించి యనంత
శయనంబున కరిగి యందు పద్మనాభునిం గొలుచుచు నతని
సన్నిధిం గొన్ని నాళ్లు దనదు గాంధర్వవిద్య హృద్యంబుగా నె
ఱపె. నేను గానప్రియత్వంబునం జేసి చెవియొగ్గి తత్తత్ప్రదే
శంబుల నతండు పాడెడుపాటలు వినుచు దృష్టియుం బొఱ
విడిచి యిది యంతయుం గనుంగొంటి నివ్విధంబున ననంత
పద్మనాభునిసన్నిధినుండి యతం డంత. ౧౬౨

క. ఆపడమటిదిశ దళకళి
కాపుష్పఫలాదిగరిమకతన సమీప
శ్రీపకలాపమణీపట
లీపటిమస్పర్ధ వర్ధిలెడువసవాటిన్. ౧౬౩

క. హరిఁగూర్చి తప మొనర్పఁగ
దొరఁకొనియెను దానఁజేసి తోయజముఖి యా
సరసునిగానకళామా
ధురి యేమియు ననుభవింప దొరకదు నాకున్. ౧౬౪

క. అని యాదిక్కునకు విలో
కనములు నిగుడించి యదె నిగాఢపుఁబద్మా
సనమునఁ గూర్చున్నాఁడో
వనిత యిపుడు దృఢసమాధివర్తన మీఱన్. ౧౬౫

చ. అనుటయు నాలతాంగికడు నద్భుతమింతయు నో మహాత్మ మీ
కనుఁగవ కిప్పు డిమ్మెయిఁ బ్రకాశతఁ దత్సకలప్రవర్తన
ల్గనఁబడుచున్న వే యనినఁ గంజముఖీ యనుమానమున్న ని
ష్ఠనుపుము దవ్వుగాఁ జెలుల నచ్చటితత్క్రియ లెల్లఁ జెప్పెదన్

సీ. అనుడు మహాత్మ మి మ్మంత నే నోరయంగ
నర్హ నే మీపలుకులందుఁ గలదె
యనుమాన మనుటయు నైన నిందేమి త
ప్పిదియు వినోద మోయింతి యనుచు
బలిమి నాయకచేతఁ జెలుల నిద్దఱఁ గడు
దవ్వుగా నంపించి తత్క్రియలును
దద్వాక్యములుఁ జెప్పి తార్కాణచేసి యో
యబ్జాక్షి యిది యెట్టు లట్టు లతని

గీ. తీర్థయాత్రయుఁ దపమును దేటపఱుప
నోదవినపుడు గదా మదికోదవ దీఱు
దూరతాతారతమ్యవిచార ముండు
నేమొ లే దొకతెరు వది యెఱుకపఱుప. ౧౬౭

చ. అన విని యట్టివేళ నికటావనిజంబున నున్నచిలుక యో
యనఘచరిత్ర నీపలుకులం దొకచోట నసత్యశంక గ
ల్గనె మును చెప్పినట్టికతలుం దలపోయ యథార్థము ల్మనం
బున సరిదాఁకెనొక నివఁబుల్గఁ గనుంగొని యద్భుతంబుతోన్

క. కలభాషిణి యిట్లను నీ
తలఁపున కెట్లు సరిదాఁకెఁ దథ్యము చెపు మో
చిలుక మును పెచట నుండుదు
తలపోయఁగ నీవు చతురతరమతివి కదున్. ౧౬౯

సీ. అనుడు నాపక్షి యిట్లనియె నోపూఁబోఁడి
నానివాసంబు నందనవనంబు
వనజాక్షుఁ డిచటికి మును పారిజాతంబు
దెచ్చుచోఁ దత్పక్షు లిచ్చ గలిగి
మరలి పాఱుచునుండ మద్భార్య యవ్వేళఁ
బ్రసవార్త యైయునికిఁ బఱవలేక
యె ట్లైన నయ్యె నే నిచటన యుండెద
నని యొక్కతొఱ్ఱలో నడఁగియుండె

గీ. వెనుకఁ దోడ్కొని పోవ నా కనువుపడదు
పిల్ల లీఁకలు వచ్చి వర్ధిల్లుదాఁక
నంతఁ బలుమాఱు వచ్చి రమ్మనుచు మిగుల
నెత్తు లిడియెడునన్ను నాయింతి చూచి. ౧౭౦

క. ఈభవ్యోద్యానంబుల
సౌభాగ్యముగతిని మానసమునకుఁ గడు నిం
పై భాసిల్లదు నందన
వైభవమం దెట్లు ప్రేమ వదలదొ నీకున్. ౧౭౧

గీ. అనుడు నీవనినట్ల యూ నైన మనకుఁ
గలుగుబంధువు లెల్ల నక్కడనె యునికి
నచట నెఱియంగఁ బాయలే నని యొనర్తు
రాకపోక లిప్పిటికి నాకమునకు. ౧౭౨

వ. అట్టియే నిప్పు డుప్పరవీధి నేఁగుచుండి మణికంధరుం డనుచు
మీర లాడుకొనుమాట చెవింబడిన నతని సుద్ది యిక్కడఁ
గలుగుటకు నిమిత్తం బేమి గలిగెనో తెలిసెద నని నిలిచితి
నీసిద్ధుండు నీకుం జెప్పినతీర్థయాత్రాతపశ్చర్యలవృత్తాంతంబు
నిక్కువంబుగాఁ దెలిసినప్రకారంబు వివరించెద వినుము.

సీ. శచియును దాను వాసవుఁ డలనందన
వనములోనికి నేఁడు వచ్చియుండ
నొకచారుఁ డేతెంచి యోదేవ నే నున్న
వనములోనికిఁ దీర్థవాసి యొక్కఁ
డిట కొన్నినాళ్ళకిందట వచ్చి యచ్చోటఁ
దపముసేయఁగఁ జూనె దానికొలఁది
యెఱుఁగునంతకు నేను నిన్నినాళ్ళాలసిం
చితి నది నానాటి కతులమైనఁ

గీ. జెప్పవచ్చితి నతఁడు కాశీగయాప్ర
యాగపురుషోత్తమాహోబలాదు లైన
పుణ్యభూములు బహుతీర్థములును జూచి
నాఁడఁట వచించె మొదల నే వేఁడుకొనఁగ. ౧౭౪

ఉ. ఉగ్రతపః ప్రభావవిభవోన్నతి నుద్భవ మందె నోసుప
ర్వాగ్రణి యిప్పుడాతపసి యాఁడల నిత్యజలావగాహని
ష్ఠాగ్రిహణాభిపాటలజటాపటలస్ఫుటలాలనాభృశ
వ్యగ్రసమగ్రదీప్తినివహ ప్రవహద్దహనాంకురచ్ఛటల్.

క. ఇది మాసాష్టకమున సి
ద్ధిద మిచ్చుటి కెవ్వ రేఁగుదెంచి తపమునం
బొదలినఁ జెప్పుము నా కని
త్రిదశేశ్వర నన్ను నంపితిరి తద్వనికిన్. ౧౭౬

క. అని చెప్పినఁ గలదు కలదు
నిను నట్ల వచించి యందు నిలిపితి ననియా
యనిమిషవిభుండు చారుని
ననుపుచుఁ బిలిపించె రంభ నచటికి వేగన్. ౧౭౭

క. పిలిపించి యవ్వధూటికి
నలఘుతరం బైనయట్టియాతపసితపో
బలమెల్లఁ దాను జారుని
వలనన్ వినినట్ల చెప్పి వాసవుఁ డంతన్. ౧౭౮

ఉ. ఓలలితాంగి యాతపసి యుగ్రత నింత నితాంతదుర్దమా
భీలతపోధురంధరతఁ జేస్కుట నాసురరాజ్యలక్ష్మిఁ దా
నేలఁగఁ గోరి కావలయు నిప్పుడ దీనికిఁ బ్రత్యుపాయముం
జాలఁగ నెంచి చేయఁదగు సంశయ మింతయుమానునట్లుగన్

క. చింత యొనర్పక యిది యొ
క్కింత యుపేక్షించి యున్న నెట్లగునో గో
రంతాలస్యంబునఁ గొం
డంత ప్రయోజనము దప్పు ననఁగా వినమే. ౧౮౦

క. విను మిట్టిపనుల కెంతయు
ననుకూలం బగుసహాయ మచ్చర లిపు డీ
పని కరయ వారిలోనన్
ఘనతరముగ నీకు నేర్పు గల దని తోఁచెన్. ౧౮౧

సీ. కడు నల్లికలుగొనుకలికిబిత్తరపుఁజూ
పులక్రొమ్మెఱుంగులు వలలు గాఁగఁ
నెఱయంగఁ బర్విడునిద్దంపులేనవ్వు
తెలినిగ్గుతరఁగలు తెరలు గాఁగఁ
గొమరొందునవవిలాసములకన్బొమ లులి
వాడుచొప్పుడుగోల లగుచుఁ దనరఁ
దేనె లుట్టెడుమాటతేటలపసలు వా
కట్టుమంత్రంబులకరణి నమర

ఆ. నీవు గడఁగి యమ్మునీంద్రశార్దూలుత
పోమహత్త్వదర్పమును హరించి
కీరవాణి యతనిఁ గ్రీడామృగంబుగాఁ
జేయవలయుఁ గుసుమసాయకునకు. ౧౮౨

వ. అనిన విని సురరంభ జంభవైరి జూచి యమ్మునీంద్రుం
డనఁగ నెవ్వాఁడని దేవరచిత్తంబున నున్నదియో యతండు
నారదశిష్యుం డైనమణికంధరుం డని మాకు వినంబడియె
నతని నిటమున్ను పరికించుచుందుదు మస్మదాదులవిలాసం
బు లెవ్వియు నెన్నండును సరకుగొని చూచినవాఁడు గాఁడు
నేఁడు విశేషించి తపశ్చర్యాతాత్పర్యంబునఁ బ్రవర్తిల్లుచున్న
వాఁడు గావున నవశ్యంబు దేవకార్యంబు నిర్వహింతు ననలే
ననుటయు నతం డవ్వాలుఁగంటిం జూచి నీకుఁ దొంటికంటె
వయోరూపలావణ్యవిలాసంబు లెక్కుడుగ వరం బొసంగితి
సందియంబు వలదు పొమ్ము కార్యసిద్ధి యయ్యెడు నీచా
తుర్యమహిమంబు నెఱపుము. ౧౮౩

క. అనుపలుకుల నలరించుచు
ననుప మహోత్సాహ మాత్మ ననుపమలీలం
దనర మణీభూషణములు
దనరమణీయాంగకాంతిఁ దద్దయు మెఱయన్. ౧౮౪

క. నెచ్చెలులుఁ దాను ధరణికి
నచ్చెలువ కృతప్రయాణ యయ్యె నపుడ యా
యచ్చరపదువుబెడంగు వి
యచ్చరపదవికి మెఱుంగులై కనుపట్టెన్. ౧౮౫

వ. అని చెప్పి దీనం జేసి యోకొమ్మ యిమ్మహాత్మునివాక్య

పద్ధతి యంతయు సత్యంబ యగుట యేర్పడియె నని పలికి
యిట్లనియె. ౧౮౬

శా. ఏ నానందన మంతటన్ వెడలి యిం దేతెంచితిన్ మున్నుగా
నోనారీమణి యిప్పు డేఁగెడువిధం బూహించినం దత్తప
స్థానం బింతకుఁ జేరఁబోవుదురు తద్రంభాదులు న్నావుడుం
దా నాచిల్క వచోవిలాసమున కత్యంతంబు రంజిల్లుచున్.

సీ. అఖిలంబునందు సత్యంతంబు వెలసి వ
ర్తిల్లెడుశుకసంజ్ఞఁ దేజరిలుచు
సత్యదారాగమాఢ్యవ్యాసనందన
భూయోర్జితానందమునఁ దనరుచు
ఘనపక్షవిలసనంబున హరితత్వంబు
తెల్లంబుగాఁ జేసి యుల్లసిలుచు
సరయ నైసర్గికం బైనవిష్ణుపదైక
గతికత్వమునఁ జాల నతిశయిలుచు

గీ. నున్న యోచిల్క నీమధురోక్తిమహిమ
వీనుల కమృతరసములు వెల్లిగొలుపు
చునికి యుచితంబ మిగుల నీయోగవిభవ
మింత యం తని పొగడ నే నెంతదాన. ౧౮౮

క. కావున నినుఁ బెడఁబాయఁగ
నోవిహగవరేణ్య కొలుపదుల్లం బైనం

బ్రోవలయుఁగదా నీకును
నీవనితం జూడ ననుచు నెలఁతుక యనిపెన్. ౧౮౯

ఉ. వాసుకిపూర్వజన్మకిటివర్యదిశాగజకచ్ఛపేంద్రశై
లాసుఖసక్తతత్తదబలాహృదయాంతరసంతతాదరా
శాసితనిత్యభూభరణశక్తిలసద్భుజదండ కీర్తిసం
వాసితపద్మజాండ పరివర్ధితభూసుర కాంతిభాసురా. ౧౯౦

క. కృష్ణత్మానాయక శ్రీ
కృష్ణధ్యానామృతాబ్ధిఖేలనలీలా
తృష్ణ జ్ఞాననయావహ
ధృష్ణద్బాహాబలావధీరితభీమా. ౧౯౧

మంగళమహాశ్రీ.

శీలితశుభాచరణ శిష్టజనతాశరణ
చిత్రవిజయాభరణ యుద్ధా
భీలభుజవిస్ఫురిత భీకదనయత్వరిత
ప్రేమపదసచ్చరిత భావా
లోలకరుణాసహిత లోకభరణావహిత
లోభకలనారహిత విద్యా
ఖేలనసముచ్ఛ్వసిత కేవలసుఖోల్లసిత
కేశవనుతిప్రసితధీరా. ౧౯౨

గద్య. ఇదినిఖిలసూరిలోకాంగీకారతరంగితకవిత్వవైభవ
పింగళియమరనార్యతనూభవసౌజన్యజేయ సూరయ
నామధేయప్రణీతం బైనకళాపూర్ణోదయం బను
మహాకావ్యంబునందు
ద్వితీయాశ్వాసము.

కళాపూర్ణోదయము

—:o:—

తృతీయాశ్వాసము.

శ్రీ నిత్యవిహారస్థల
తానుతలీలాకటాక్ష ధర్మవిధానా
నూనాపేక్ష విలాస
శ్రీనవ్యమనోజ నారసింహతనూజా. ౧

వ. అవధరింపుము. ౨

క. అంతట సిద్ధుం డాసీ
మంతిని వీక్షించి యేను మదిరేక్షణ నీ
చెంతకు వచ్చుట చెవులకు
వింతచెలువు గులుకుపాట వినుటకె సుమ్మీ. 3

క. కావున విపంచి గైకొని
నీ వించుక గానపటిమ నెఱపంగవలయున్
నావుడు నట్టులకా కని
యావిద్యం బ్రౌఢ్ఢవుచ్చె నతనికి మిగులన్. ౪

వ. ఇవ్విధంబునం గలభాషిణి తనగానవిద్యాకౌశలంబున నతని నుబుసుపుచ్చె నంతకమున్న రంభాదులును మణికంధరుని తపోవనంబు దగ్గఱం జని యవనికి డిగ్గి రప్పుడు. ౫

చ. వనదచయంబుతో నలిగి వచ్చుచునున్న మెఱుంగుఁదీఁగెలో
యనఁగఁ దనూలత న్మెఱయ నవ్విరహంబునకోర్వ లేక వెం
టన చనుదెంచుచుంబుదగణం బన వేణిభరంబు లింపుగా
ననయము భూజనంబులకు నచ్చెలువల్ గనుపట్టి రంతటన్

చ. కరపదపల్లవద్యుతు లకాలపుసంజ ఘటింపఁ దన్నఖ
స్ఫురణలు తారకానికరముం దలఁపింపఁగ వారిమోముఁదా
మరలబెడంగ నేకవిధుమండలవిభ్రమకారి యై మహీ
చరులకు నెల్ల నద్భుతముసౌఖ్యము నెంతయుఁ జేసె నయ్యెడన్

క. ఇలమీఁదికి దిగి వేలుపుఁ
బాలఁతులు మణికంధరునితపోవనమున కిం
పలరఁ జనిరి తమచూడ్కు లు
తోలుతగ నీలోత్పలములఁ దోరణకట్టన్. ౮

వ. అంత. ౯

చ. ప్రసవపరాగము ల్పసుపుఁబయ్యెదచాడ్పున నుద్గమింప ను
ల్లసదళిపుంజము ల్కచకలాపములీలఁ జలించుచుండఁ బ
క్షిసముదయంబుభాషణపి శేషములుంబలె మ్రోయ వారికిం
బొసఁగె వనాంతలక్ష్మి ప్రియ మొప్ప నెదుర్కొన లేచెనోయనన్

చ. అళులుఁగచంబులున్ లతలునంగములుంబువుగుత్తులుంగుచం
బులునుఁ జిగుళ్లుఁబాణులును బుష్పవిలాసముమందహాసముం

గలసి తడంబడన్ ఋషికామినుల లావనలక్ష్ము లంచు శో
భలు మిగులం బ్రవర్తిలి పాలును పేరును బోలె నేకమై.

సీ. ఆవులు నాకఁ గన్నరమోద్భుపులులును
బులులచ న్గుడువంగఁ బోవు లేళ్లు
లేళ్ల చెర్లాట రంజిల్లెడుహరులును
హరులు గోళ్లను గోఁక నలరుకరులుఁ
గరులకటాళి వైఖరి నాడుపాములుఁ
బాముల లాలించుబభ్రుతతులు
బభ్రుతతుల ప్రకట్టఁ బాయని యెలుకలు
నెలుకలఁ బెంచుపిల్లులును గలిగి

గీ. యపుడు వెర గొనరించె నాయంగనలకుఁ
గిం భాషితపోషితాఖిలతపస్వి
పటలతారకబ్రహ్మవిభావనాంబు
భావితసుభావనంబు తపోవనంబు. ౧౨

సీ. ప్రత్యక్ష మైనట్టిపావనత్వంబు నాఁ
బుంజీభవించినపుణ్య మనఁగ
సాక్షాత్కరించినశాంతరసంబు నాఁ
గరుడు గట్టినతపోగరిమ యనఁగఁ
గరువునఁ బోసినపరమసత్త్వంబు నా
రాశియై యున్నవైరాగ్య మనఁగఁ

గరచరణాదులఁ గలయోగవిద్యనాఁ
బూదె గట్టినతత్త్వబోధ మనఁగఁ
గీ. బరఁగునవ్వాని గనిరి తచ్చరణనఖర
చంద్రచంద్రికాముకుళితచారుహస్త
నలినసంగభృంగాయమాణభ్రమరక
నికర లగుచు నావేలుపునెలఁత లంత. ౧౩

క. కని యాతనియసమసమా
ధినిశ్చలత నుగ్రమైనదృష్టి కెదురుగాఁ
జనఁ గొంకుచు భయవశమున
వెనువెనుకకుఁ జని రొకింత వేలుపుచెలువల్. ౧౪

ఉ. అప్పుడు రంభచాలభయ మందుచు నిమ్మునియుగ్రరూపము
న్దప్పకచూడ మేను గరుదాల్చుచునున్నదియింద్రుకార్యమే
చొప్పున నానొకో యరసి చూడఁగ నేరక యియ్యకొంటి నే
నిప్పని కంచు బుద్ధిఁ బొరయించె దృగంచలచంచలత్వమున్

క. తదనంతరంబ మగుడం
ద్రిదశాధిపకార్యమునకు ధృతి పాదుకొనన్
మది నిలిపి చెలులు దానున్
ముదిత మెలఁగెఁ దత్సమీపమున వనకేళిన్. ౧౬

ఉ లోఁగక వార లవ్వనములో విహరించి రొకక్లొకళ్లకై
యేఁగుచుఁ గమ్మపూఁబొదరు లీఁగుచుఁ దేనియసోసవాసలం

దోఁగుచుఁ దూఁగుటుయ్యేలఁ దూఁగుచు నొక్కతె కో
యుగు ద్రిక్కి, ప్రాఁగుచుఁ గంతుపెండెలన మ్రోఁగుచు నొండొ
రు చేతు లాఁగుచున్. ౧౭

సీ. చిగురాకుఁబోఁడి యీచిగురాకు పోఁడిమి
మఱి లేదె యచటికి మరలె దేమె
కయ్యంబు వలదు నీ కయ్యాంబుజాక్షితోఁ
గేలికి మఱియుఁ గంకేలి గలదు
లీలాగుళుచ్ఛంబు లీలాగునఁ దలిర్పఁ
గలహంసగమనరో కలహ మేల
కుందరాజికి నింకఁ గుంద రాజీవాక్షి
యేటికిఁ జాలు నీయేఁటి కెల్ల

గీ. ననుపలుకు లెంతయును హాళాహళిఁ జెలంగ
రహిఁ వసంతహిందోళాదిరాగకలిత
గానములు మీఱ భూషణక్వణన మమర
నమరకాంతలు విహరించునవసరమున. ౧౮

ఉ. అంచితలీల రంభ మునియగ్రమున న్విహరించె నెంతయున్
మించునొయారము న్గులుకు నెన్నడయున్విడఁ బాఱుకొప్పునొ
క్కించుక జాఱుపయ్యెదయునిట్టటుఁ దూలెడుహారముల్మెఱా
రించుకుచంబులుం జలదరించువలగ్నముఁబొల్పుమీఱఁగన్

వ. అట్టియెడ. ౨౦

ఉ. పైపనియుక్తిఁ జేసి పిరతం బగుచున్న మనస్సమాధిలోఁ
బావసమూర్తి యాతపసి భామలయాలోద విచు నప్పు
ష్పాస్త్రపళు లంత విచ్చుచుఁ దదంగనఁ గన్గొని దానిరూపుచే
తో వికృతిన్ ఘటింపఁ బ్రకృతిం గనుమోడ్చి హరిం దలంచుచున్

ఉ. కొమ్మ బెడంగుసొంపుఁ గనుఁగొన్న కనుంగవ తత్తఱింపఁగా
నమ్మని యాఁపనోప కపుడల్లన తెప్పలు విచ్చుఁ గ్రమ్మఱం
గ్రమ్మఱఁ గృష్ణ కృష్ణ యని గన్గొనమోడ్చు మగుడ్చుఁ గ్రమ్మఱం
గ్రమ్మఱ మూయు మన్మథవికారము ధైర్యముఁ బ్రస్తులాడఁగన్

ఉ. అంతట భావికార్యఘటనానుగుణంబుగ నీశ్వరేచ్ఛచేఁ
గంతుఁడు మిక్కిలిం బ్రబలి కాంతపయిం బరఁగంగఁ జేసె న
త్యంతము వానిమానసముఁ దస్థనధైర్యకఠోరశృంఖలా
సంతతి యెంతయుం గుసుమశస్త్రికలం దెగఁగోసివైచుచున్

గీ. దర్పకోగ్రప్రతాపసంతప్త మైన
తాపసునిచిత్త మప్పు డాతలిరుఁబోఁడి
చెలువ మనియెడునమృతంపుఁగొలనిలోన
నోలలాడుచుఁ దిరిగి రాఁజాల దయ్యె. ౨౮

వ. ఇత్తెఱంగున బద్ధానురాగుం డగుచు మణికంధరుం డాగంధ
గజయానయాకారరేఖావిలాసంబు లెంతయుం బరికించి.

గీ. రంభయే యిది కాదో లేఁబ్రాయపుఁజెలు
వంబు నుజ్జ్వలరూపలావణ్యములును

నగుమొగము సొంపు నింత యెన్నఁ దను గాన
దీని కీషంతమహిమ సంధిలుట లెస్స. ౨౩

వ. అని యాపల్లవాధరసల్లాపపరిరంభాదులకు నువ్విళ్లూరుచుఁ దదీయలీలావిహారంబు లత్యాదరంబున విలోకించుచుఁ దన మనంబున. ౨౪

సీ. చెలువ మో మెత్త నాసికఁ జూచియో వింత
గతులపువ్వులు చంపకము సృజించె
వెలఁది కౌఁగిట నది వికసించెఁ దొలుమేనఁ
గురవకద్రుమ మెంతపరమమునియొ
ఘల్లున నందియ ల్గదలంగ నది తన్నెఁ
గాంత యకుజ మశోకంబ యగును
నాతి కెంగేల నంటఁగఁ బులకించుచు
న్నది చూత మెంతపుణ్యంపుఁదరువొ

గీ. యెంతజాణయొ ప్రేంకణ మింతిపాట
కలరె నూర్పుఁదావులకు వావిలియుఁ బోలె
మగువనగుచూపులఁ దనర్చుద్రుమాఁకులార
పురుషతిలకవిఖ్యాతి మీ కరుదు గాదు. ౨౫

క. ఆ నెలఁత తేటమాటలఁ
దేనియ లుట్టుటలు తేటతెల్లమ యదిగో

దానికి గుఱు తా మాటల
చే నలరెడుగోఁగులందు చిప్పిలెఁ దేనెల్. 29

క. మగువముఖాసవవాసనఁ
దగ నలరఁగ నేర్చురసికతకు సుకవీంద్రుల్
పొగడం బొగడం బొగడం
బొగడంబుల కలరుతరులు పొగులవె లజ్జన్. 30

క. ఈనెలఁతతోడిసంగతిఁ
గాననియపవర్గపదము గలుగుటకంటెన్
దీనివిహారంబుల నిం
పూనెడువనతరువు లగుట యుత్తమ మరయన్. 31

మ. మునిధర్మంబుల కెల్ల దప్పని జనంబుల్ నవ్వినన్నవ్వనీ
ఘన మైనట్టితపోధనంబు నెఱయంగాఁ బోయినం బోవనీ
మునుముట్టంగఁ బ్రబోధవాసనలపెంపు ల్మాసిన న్మాయనీ
వనితారత్నముఁగూడ కెట్లును దమిన్ వారింపలే నియ్యెడన్

క. అని సాహసమున నాతం
డనుమానము లెల్ల విడిచి యచటు గదలి యా
వనజాక్షి వనవిహారం
బొనరించుసమీపమునకు నొయ్యన చనియెన్. 33

గీ. చని చకోరాక్షి యువ్వనంబునకు నెచట
నుండి వచ్చితి నెచ్చెలిపిండుతోడ

రాకకు నిమిత్త మెయ్యది నాకుఁ జెప్పల
పండువుగ వినిపింపు నీపలుకు లనియె. 38

గీ. అనుడుఁ దనరాక క్రీడార్థ మనియె రంభ
వినుచు నది యెల్లఁ గల్ల యోవెలఁది నాత
పఃఫలంబవు నీ వని పల్కె మౌని
ముదిత ముసిముసినగవుతో మోము వంప. 39

ఉ. చంచలనేత్ర యిట్లు తనసంగతి కొప్పుటఁ గాంచి మౌని దాఁ
గొంచక పట్టెఁ బైచెఱఁగుఁ గొప్పయు మీఁ రెటువంటిపెద్దవా
రెంచ రొకింతయుం గెలనియింతుల నంచు బెనంగె నాత్మచే
లాంచలముం దదీయమగుహస్తముఁ జన్నులనూఁదిపట్టుచున్

ఉ. అయ్యెడ నింతనంతఁగుసుమాపచయంబొనరించుపువ్వుఁబోం
ట్లొయ్యనదవ్వుగానరిగి రొండొరు మోములుచూచియద్దిరా
యయ్యకు మన్మథాభ్యుదయ మంచు గరంగనివాఁడుకల్గునే
యెయ్యెడరంభదాను మెఱయించుబెడంగులకంచునవ్వుచున్

చ. బలిమిఁ దపోధనాగ్రణియుఁ బైకొనుకోరుకెలఁదత్తఱిల్లుచుం
జెలువను గాఁగిలించుకొని చెక్కును జెక్కను సంఘటిల్లఁ
దొ, ట్రిలుచుఁ బదంబు లొక్కటొకటిన్నునఁగన్మొలుపొప్ప
దార్చె లేఁ, దలిరులజొంపము ల్గలుగు దట్టపుఁబూఁబొదరిం
టిలోనికిన్. 3౦

వ. ఇట్లు తార్చి. 3౧

గీ. క్రొవ్వి కలహించుతుమ్మెదకొదమకదుపు
రాయిడిని గడు దళముగా రాలినట్టి
ప్రసవదళములు పఱపనిపఱపు లగుచు
నెసఁగ నింపొందు నాపొదరింటిలోన. ౮౦

సీ. బెరు కెఱుఁగనిగాఢపరిరంభముల నల్లి
బిల్లిగొంచుఁ బెనంగుపెనఁకువలను
బెరిఁగెడిపేరాసపేర్మి ననర్గళ
లీలఁ బర్వెడుకుచాస్ఫాలనముల
నడ్డమాఁకలు లేక యబ్బినయ ట్లెల్ల
నమరించునఖరరేఖాంకములను
గొదగొన్నతమిఁ గొంకు కొసరు లే కొనరించు
వివిధదంతక్షతవిభ్రమముల

గీ. మన్మథావేశవిలసనమహిమ నెఱపు
తపసిఁ గని సాదు రేఁగినఁ దలపొలాన
నిలువ దనుమాట నిజమయ్యె నేఁ డటంచు
మగువ నవ్వుచుఁ జేఁతకు మాఱు సేసె. ౮౧

వ. ఆ సమయంబున నటమున్న ద్వారకానగరంబునం గలకల
భాషిణిగానంబు వినుచున్నసిద్ధుండు తత్ప్రశంసాప్రసంగం
బున మణికంధరునిమాట దడవుటయుఁ దలఁచుకొని యా
చంచలాక్షి సిద్ధుని నభివీక్షించి. ౮౨

గీ. అమరపతిపంపునను వచ్చినట్టిరంభ
కతన నేమయ్యెనో మణికంధరునిత
పం బిపుడు మీర లటు దృష్టి పఱపి చూడుఁ
డనిన నొకకొంతతడ వతఁ డట్ల చేసె. ౮౩

వ. ఇట్లు దివ్యదృష్టింజూచి. ౮౪

క. నగుచు నిఁక నేమి తపమో
మగువ నలుపుచున్నవాఁడు మణికంధరుఁ డా
మృగలోచనతో నదె యొక
చిగురుంబొదరింటిలోనఁ జిత్తజులీలల్. ౮౫

వ. అనిన విని కలభాషిణి యమ్మణిస్తంభునిబోధమహిమకు వె
ఱఁగందుచు ననేకప్రకారంబులఁ బ్రశంసించి యోమహాత్మ
యొకటిరెండుపూఁటలు మాయింట నిలిచి యేము సేయుపరి
చర్య గైకొనవలయు ననిన నతండు గానలోభంబున నీభవ
నంబునకు వచ్చు టింతియుకాని మఱి మీరు వారునుం బలెఁ
బట్టణంబుల నెట్టుకొని యిట్టునట్టు మహిమలు పచరించువా
రముగాము గూఢప్రకారంబున నిలుప నోపుదేని నిసేయు
నుపచారంబులు గైకొనియెద ననుటయు నట్ల చేయుదు నని
తనగృహారామంబునందు నిలిపి యతిరహస్యంబుగా నాసిద్ధు
నకునిష్టంబు లైనయన్నపానాదుల మోదంబొనర్చుచు నచ్చ
టికి నెవ్వరిం బోనీక తాన పరిచర్య సేయుచు రెండుమూఁడు

దినంబులు హృదయంబు రంజిల్లఁ జేసి యంతరంగంబున నల
కూబరసంగమాభిలాషం బతిశయిల్ల నతనిప్రియవనిత యైన
రంభ తెఱం గెఱుంగుటకుఁ గ్రమక్రమంబునఁ బ్రసంగంబు ది
గిచి సిద్ధునితో నిట్లనియె. ౪౬

గీ. అనఘ మణికంధరుం డట్లు తనదుతపము
విఘ్న మొందించుకొనుటకు వెఱ పొడమెడుఁ
దిరుగఁ దప మొనరింపంగ దొరఁకొనియెనొ
యిపుడు రంభతో నున్నాఁడొ యెఱుఁగవలయు. ౪౭

క. అనుటయు నతఁ డమ్మునిపైన
దనదృష్టి నిగిడ్చి నగుచుఁ దరుణి యిఁకఁ దపం
బనుమాట గలదె యిదె యా
ఘనుఁ డున్నాఁ డిపుడు రంభకౌఁగిటిలోనన్. ౪౮

ఆ. అనిన వార లెంక నచ్చోటు వాసి పో
యెదరొ యుండువారొ యెఱుఁగవలయు
మఱియుఁ జూచి చెప్పుఁడు మాటికిఁ దదభివీ
క్షణము వెలయ నేఁడు శంక విడిచి. ౪౯

ఆ. అనుడు లేవు నాకు నాశంక లెవ్వియు
నెన్నిమార్లు చూడు మన్నఁ జూతుఁ
బడఁతి కలదె ఱాతిపతిమకుఁ జక్కిలి
గింత నాదుధృతికి గెంటు లేదు. ౫౦

సీ. అని పల్కి మణికంధరునిదిక్కునం దమ దృ
  ష్టి నిగిడ్చి యొక్కింత చెవియు నొగ్గి
యొక కేల మాటలాడకయుండఁ గలభాషి
  ణికి సంజ్ఞసేయుచు నిశ్చలత్వ
మున నొకించుక సేపు విని యూరకారకా
  మినుల మే లిట్టిదె యనుచు నగిన
నది యేమి యెఱిఁగింపు మని యాలతాంగి త
  న్ననయంబు నడుగ ని ట్లనియె నతఁడు

గీ. నీకు నేమని చెప్పుదు నీరజాక్షి
యడఁచుకొనియెద ననిన న వ్వడఁపరాదు
పరమసంయమిఁ దా నట్లు పరము చెఱచి
మిగులఁ దుది రంభ చేసినతగవు వినుము. ౧౧

క. కళలంటి కరఁచి తనచె
య్యులఁ జొక్కెడుతపసిమని చివుక్కురు మనఁగా
నలకూబర విడు విడురా
యలసితి నని పల్కె మన్మథాతివివశతన్. ౧౨

మ. అని చెప్ప న్విని సిద్ధుఁ జూచి నగ నేలా యింతభవ్యాత్మ యా
వనజాతేక్షణ యేమిసేయుచు మహావాల్లభ్యసౌభాగ్యవ
ర్తన నర్థేశసుకుమారుఁ డంతరహింగాఁ ద న్నేలుకోఁబోలు నా
యన దా ని త్తఱి నట్టివల్లభకు ద వ్వైవ యెందును న్నాఁడో కో.

వ. అతనిఁ బరికించి చూడవలయు ననుటయు సిద్ధుఁడు నవ్వుచు నీ కిదియే కదా ప్రధానప్రయోజనంబునని పల్కి యిటునటు పరికించి చూచి యతఁడున్నచోటు గని కలభాషిణికిట్లనియె.

ఉ. తా వెనువెంటఁ బాయక సదా చరియించినఁ దద్వినోదమో
దావృతిఁ జిక్కి రంభ తగినట్టితపోహతి సల్ప లేదు కో
పావహ మింద్రుబుద్ధి కదియట్లగుటం బ్రియఁ గూడి యట్టి కా
ర్యావసరంబులందుఁ జనఁ డాతఁడు మానఁడు పెన్విరాళిచేన్.

క. కావున మణికంధరునిత
పోవనముసమీపభాగమున నొకవనచూ
తావళిలో నున్నాఁ డదె
పూవులను జిగుళ్ల నొప్పుభూజముక్రిందన్. ౨౬

వ. అని చెప్పి యిట్లనియె. ౨౭

క. తరుణీ యిపుడాతనిపైఁ
బరాకుచే నీవు గానపాటవగుణముం
గరము మెఱయింపలే వే
నరిగెద మఱి లేద యితర మగుపని యిచటన్. ౨౮

గీ. అంపితేఁ బోయి వచ్చెద ననుటయుఁ గల
భాషిణి మహాత్మ నిన్ను నా పాలిభాగ్య

దేవతగ నమ్మియుంటి నాజీవితంబు
నేమిగాఁ జేసి పోయెద వెఱుఁగఁ జెప్పుము. ౫౯

చ. అనుటయు నన్ను నిప్పుడనునట్టిది యెయ్యది నాకుఁ జెప్పుమా
వనిత క్రమక్రమంబునను వచ్చినయట్టుల వత్తుఁ గాక నా
విని భళి లెస్సమాట యిది వేళ్ళకనాఁడెక మీరువచ్చి యే
ననుఁగృపఁగాచుటల్విననుఁడు నామదిలోపలిచింద మేర్పడన్

క. ఈ వేళన యాతని కడ
కేవిధమున నైనఁ జేర్చు టింతియ తక్కం
ద్రోవ మఱి లేదు నన్నుం
గావన్ క్షణభంగురములు కాంతల తాల్మిల్. ౬౧

క. తదుపాయము దిద్దుటకున్
మది నెన్నఁ బ్రభావఘనులు మఱి లేరు మహా
భ్యుదయానుభావగుణసం
పదఁ బొదలిన మీరు దక్కఁ బావనచరితా. ౬౨

చ. అన విని సిద్ధుఁ డిట్లనియె నంబుజలోచన నిన్ను నేఁడ యా
యనకడఁ జేర్చునంతటియుపాయము నేర్చిన నేను డాఁతు నే
యనుకొనరాదుగాక నినుఁ బ్రాణవిభుం దగఁగూర్చి ప్రోచియా
వెనుకటినీదుపాట వినువేడుక నెట్లగుచున్న వాఁడనో. ౬౩

గీ. చింత సేయుము నీవ యనంతశయన
పద్మనాభసమీపభూభాగవర్తి

యైనకౌబేరి యెక్కడ యతని ద్వార
కాజనులు నేఁడ చేరు కెక్కడ లతాంగి. ౬౪

క. మించుగ మాగురువులు శి
క్షించినయామెక్కిరింతసింగమునకు నూ
హించ నొక నాల్గుగడియల
సంచారము వలయు నతని సన్నిధిఁ జేరన్. ౬౫

వ. దీని కెంత వలసిన నేమి యిది దడవం బని లేదు నిన్ను దీని
పై నునిచికొని పోయెదనంటినేని యాపూఁబోఁడి తోడి
సిద్ధు లిది వేఱొకలాగుగా నెంతు రెవ్వరియంతస్సారం బె
వ్వ రెఱుఁగుదు రదియునుం గాక మీబోంట్లసంస్పర్శమా
త్రంబు నస్మదాదులకు సమ్మతింప నుచితంబుగాదు మఱి
వే ఱొండుసామర్థ్యంబు లేదు. నాకుఁ గల దూరదృష్టి దూ
రశ్రవణంబు లేమియు నుపకరింపలేవింక నీవు చెప్పినప్రకా
రంబు గావించెదఁ జెప్పు మనుటయు నాసిద్ధునకుఁ గలభా
షిణి యిట్లనియె. ౬౬

సీ. ఓసిద్ధపురుష మీకేసరణిని గాని
చన్న నేమగుఁ దక్కుశంక గలదె
నీమహత్త్వముఁ గాననిజడాత్ము లే మన్న
నేమి కన్నమహాత్ము లించుకయును

వేఱొక్కగతిగ భావింపర మముబోంట్ల
సంస్పర్శమాత్రంబు సమ్మతింప
నుచితంబు గా దంటి రుచితంబె మఱి నాకు
ప్రాణహానికి నోర్చు టరసి చూడఁ

గీ. బలుపలుకు లేల యింక నాచెలులు గిలులు
నేఁగుదెంచి విఘ్న మొనర్తు రిత మెఱుఁగక
కావున నగొనిపొమ్ము శీఘ్రుంబ నీదు
వెనుక నిడుకొని నన్ను మద్విభునికడకు. ౬౭

సీ. అన నియ్యకొని సిద్ధుఁ డరు దైనపులితోలు
పల్లంబుతోడ నిబ్బరపుబిగిని
బొట్టపట్టెడ గాఁగఁ గట్టినపెనుఁబాఁప
తట్టంబుతోడ వాదపుఁబసిండి
యుంకవన్నెలతోడ సంకుపేరులతోడ
వశ్యౌషధపుఁదీఁగెవాగెతోడ
నేకపార్శ్వమున భల్లూకచర్మపుఁ బొఱ
ఘటియించినట్టిబల్లతిత్తితోడ

గీ. వఱలు నేనికదిండివార్వమును దోలుత
గాఁగఁ దానెక్కి నన్ను దాఁకకయ దీని
కటివిభాగంబు నెక్కి రాఁగలవె యబల
వెనుక మరగొమ్ము నూఁతగాఁ గొనుచు నని యె. ౬౮

క. అన విని యీపాటిగ మీ
యనుగ్రహము గల్గియుండ నక్కట యిఁక నేఁ
జనుదేర యేమి యని తన
కనువుగ వారి నతఁడు నిలుప నంగన యెక్కెన్. ౭౯

గీ. ఎక్కి సిద్ధేశ యెవ్వరు నెఱుఁగకుండ
నెట్లు గొనిపోయెదో యన నేల శంక
యెందు నెద్దులు బండియు నేక మైనఁ
గొండమీఁదికిఁ బోవు నో కొమ్మ యనుచు. ౮౦

క. నింగికి ధే యని కదలిం
చెం గడు వడి గలుగుతనదుసింగముఁ బలుమా
ఱుం గలభాషిణిఁ దిరిగి క
నుంగొని పదిలంబుసు మ్మనుచు శీఘ్రగతిన్. ౮౧

ఆ. మదురుగోడమీఁద మ్రాఁకులు చిగురుజొం
పములు వానిమీఁదఁ బ్రచురదోహ
దములధూపములును దనకుఁ మాటుగ గూఢ
గతిని గాంతఁ గొనుచు నతఁడు సనియె. ౮౨

చ. చనిచనియొక్కచో నతఁడు చాలుగ నక్కజమందుచుంగనుఁ
గొనఁ దమమేఘరంజిఁ బొదిగొన్నఘనావళిలోననుండి దా
రున నెదురైరి వైభవనిరూఢిఁ జెలంగెడుకొంద ఱంగనల్
ఘనతరచాతురీమధురగానకళాకలనాకలాప లై. ౮౩

క. తమపాటఁ జినుకుచినుకుల
దుమదుమగాఁ దడిసినట్టిదువ్వలువలఁకో
ఘుమఘుమ యనుపరిమళబృం
దముతో నప్పు డొకయిం పొనర్చిరి వారల్. ౨౪

వ. ఇట్లిం పొనర్చుచు నెదురైన నతండు వారిని సంభాషణక్రమం
బున రంభాసఖు లగుట యెఱింగి యిదియేమి యనుఁగు నె
చ్చెలి నచ్చట విడిచి వచ్చితి రచ్చెలువ మణికంధరుమీఁది
యనుగ్రహంబు వదలక యింకనుం గొన్ని నాళ్లు తద్వనంబున
నిలుచునో యనుటయును నగుచు వార లిట్లనిరి. ౨౫

క. ఎక్కడిమణికంధరుఁ డతఁ
డెక్కడ వోయెనొ యెఱుంగ మిపుడు ముదముతో
నక్కొమ్మ పొదలుచున్నది
తక్కక నలకూబరుండుఁ దానున్ రతులన్. ౨౬

చ. ప్రియునిసమాగమోత్సవము పెంపుననింపలరారునామృగా
క్షి యిపుడుతద్వనిన్ రతివిశేషముసొంపులఁజిక్కియుక్కియా
రయుచుఁదదిష్టమున్విడిచి రమ్మనఁజాలకయాకె నుంచి యే
మ యరుగుచున్న వారమనిమానిను లచ్చటువాసిపోవుచున్

క. వేళాకోళపుఁదీఁగెలుఁ
జెలికలుఁ గళాసములును బీఱజడలునుం

దాలుచు టెక్కెంగొ మింటన్
లీలాహారిఁ దోల నింత నేర్పరి యయ్యెన్. ౭౮

క. ఎక్కడ దొరకెనొకో యీ
చొక్కపుగుబ్బెత వెడంగుజోగికి నహహా
యిక్కలికి గుత్తగొనుఁ బో
తక్కక దివి నిమిష మున్న దైవతవిటులన్. ౭౯

వ. అని చెప్పికొని రంత. ౮౦

క. నలకూబరుండు రంభం
గలయుట విని చిన్నవోవుకలభాషిణికిఁ
దులు దిరిగి చూచి దీనిం
గలఁచెర యివ్వార్త తాపకర మై యనుచున్. ౮౧

ఉ. సిద్ధుఁడు నవ్వె యో చెలువ చింతిలఁగావల దిప్డు డెంతయున్
బుద్ధిఁ దిరంబు గాఁగ ధృతిఁబూను మెకించుక సేపులోన నే
శుద్ధముగాఁగ నీమనముశోకము సర్వముఁ బుచ్చివైచెదన్
సిద్ధము నాదుపల్కులనఁ జెల్వయుమోమువికాసమందఁగన్

క. ఏరీతి వింత మిక్కిలి
చేరికగా నాడి తనియె సిద్ధుఁడు చూడం
గారాదె కుడువఁబోవుచుఁ
గూరలచవు లడుగ నేల కోమలి యనియెన్. ౮౩

క. కంఠీరవ మట్టి యెడం
గంఠం బెగ నెత్తి చూచి కదలక నిలిచెం
గుంఠితగతి నై యొందు న
కుంఠితగతి నెసఁగఁ ద్రొల్లి కూఁతను నెఱపియున్. ౮౪

వ. అప్పుడు. ౮౫

సీ. హుంకారములతోడ నుచ్చాటనపుబద
నికతీఁగతఱటునన్ వ్రేసి వ్రేసి
కడు ఘాక మీఁఱంగ మడమలు తాటించు
చును ముందటికి లివ చూపి చూపి
మొగము పార్శ్వములకు మగుడింపకుండ వా
కట్టుమోలికవాగెఁ బట్టి పట్టి
వడి నూర్ధ్వగతిని లేవకయుండఁ దనవాగ
బెత్తాన మూర్ధంబు మొత్తి మొత్తి

గీ. సిద్ధుఁ డధికప్రయత్న సన్నద్ధుఁ డగుచు
నెంత చేసిన నాసింహ మెదుటి కడుగు
వెట్టదయ్యెను గర్జావిభీషణముగఁ
దోఁకఁ ద్రిప్పుచుఁ గడు వెనుకఁ ద్రొక్కుఁ గాని. ౮౬

ఉ. అప్పుడు చాల సంక్షుభితయై పడఁజాటి యిదేమిదేమయా
యిప్పుడు దీనిచంద మని యొంగలభాషిణి యై చెమర్పఁగాఁ
గొప్పు విడంగఁ బాఱఁ జనుగుబ్బలఁ బయ్యెదవాయ సుస్థితిం
దప్పి పిఱుందు పల్లటిలఁ దా మరగొమ్మిరు గేలఁ బట్టుచున్

వ. సిద్ధుండు నంతఁ దద్గమననిరోధకారణంబు తలంచుకొని యాం చంచలాక్షితోడ. ౮౮

క. తరుణీ వెఱవకు పల్లపు
మరగో మ్మేమఱకు నాకు మర్యాదావి
స్మరణం బైసది మాటల
పరాకుచే ననుచుఁ దనదుపారీంద్రంబున్. ౮౯

వ. కొన్నియడుగులు దిరుగఁబట్టి ధరణికి దిగఁ దోలుకొని వచ్చి యచ్చట నచ్చెలువతోడ నవరోహణంబు సేసి కేసరిని మేఁతకు విడిచి యోపడఁతి యీముందట మృగేంద్రవాహన యనుశక్తిగలదు తన్మందిరంబుముందఱ నున్నమృగేంద్రంబునకుఁ గ్రింద మీఁదం జుట్టుపట్టున నెట్టిబెట్టిదంపుసింగంబులుం జన వెఱచు నిది మఱచి యే నెంత తోలిన మనవాహనం బె ట్టైదిరి నడచు నమ్మహాశక్తికి నభివందనంబు చేసి పోయినం గార్యసిద్ధియగు ర మ్మనుచు నల్లన తనభల్లూకచర్మకోశంబుతోడిఖడ్గంబు పుచ్చుకొని సింగంపుఁబల్లంబు సంజోకలతోడన యొకమఱుంగున డాఁచి యాచపలలోచనను మృగేంద్రవాహనగుడికిం దోడ్కొని చని తద్వాహ్యామండపంబున నునిచి యద్దేవిపూజకుఁ బువ్వులు దెచ్చెదనని బూఁదోఁట కరిగె నప్పు డత్తెఱంగు గనుంగొని. ౯౦

సీ. పసిమి పో నెండినకసవుబుట్టయుఁ బోలె
నరపెండ్రుకలు పఱ్ఱెశిరమువలన
నులిగొన్నచెలఁదిపుర్వులనూలివళ్ళనా
నమరెడుముడుతకన్బొమలవలనఁ
గడుఁ జిట్లినట్టిబంగరుపూఁతపొక్కిళ్ల
వడువు చూపెడిమేనివళులవలనఁ
దునిసి వ్రేలెడుమ్రాఁకుతుచుకలఁ దలఁపించు
బహులవక్షోజలంబనమువలన

గీ. ఘూకరవములచాడ్పున ఘోరవృత్తిఁ
దనరుఘనకాసకుహికుహిధ్వనులవలన
భావజుఁడు వెళ్లిపోయినపాడు మేడ
పగిదిఁ గాన్పించుముదుసలిపడఁతి యొకతె. ౯౧

క. కలభాషిణిఁ జేరఁగ వ
చ్చి లతాంగీ యెచటనుండి చేరితి వకటా
కలుషపు బావురుఁబిల్లిని
జిలుకయుబలె నిద్దురాత్మ సిద్ధుం డనుచున్. ౯౨

ఉ. ఎంతయు వింతచెల్వమున నివ్వన మెల్లనలంకరించుచుం
గాంతత నొప్పు మేనిపసఁ గన్నులపండువు సేయునిన్ను న
ల్లంతన చూచి దైవ మకటా దొరకించెనె యిట్టినిర్దయ
స్వాంతుని చేతి కీభువనసారము నంచుఁ గడుం గలంగితిన్.

క. ఆకలుషాత్ముఁడు క్రిమ్మరి
రాకమునుపె తొలఁగి పోవరాదా యెటకే
నోకూన యీమనోజ్ఞత
రాకృతి యేఁ జూడఁజాల నసిపా ల్గాఁగన్. ౯౪

గీ. అమ్మ విను మింక నొకయించుకంతతడవు
నీచెలువుఁ జూడ నీపేరు నీతెఱంగు
నడిగి పరికింప మది నున్న దైన వాఁడు
రాకమును నీవు తొలఁగుట నాకుఁ బ్రియము. ౯౫

శా. నీకెంతే నితఁడాప్తుఁడో జనకుఁడో నెయ్యంపుఁదోఁబుట్టువో
నీకార్యార్థమె పూని తా నిచటికేనిం గోఁచుఁ బోచున్నవాఁ
డో కాఁగా దిటువంటిప ల్కనక తోడ్తో నింత బెట్టాడ నే
నోకాంతామణి వెఱ్ఱిగా నితనిచెయ్వుల్మున్ను వీక్షింపుదున్

వ. అనుపలుకు లన్నియు విని కలభాషిణి తనమనంబున. ౯౬

క. ఈయవ్వవాక్యములు దల
పోయఁగ నాయుల్లమునకుఁ బొందుపడినయ
ట్లైయున్నవి యీసిద్ధుఁడు
మాయావియె యొక్కమాట మది నూహింపన్. ౯౭

గీ. ఇంక నొక్కింతసేపున కెల్లవగపుఁ
బుచ్చినైచెద నని పల్కి నిచ్చటికిని

జేరునప్పు డది యీయమ్మ చెప్పినట్లు
శక్తి కిడియెడు ననుట నిస్సంశయంబు. ౯౯

సీ. ప్రజల కందఱకు నాపదలు వాపెడునట్టి
చక్రిపట్టణములో జనన మంది
వారకామిని నయ్యు గౌరవంబున సభ్య
జను లిటు చేర ర మ్మనఁగ బ్రదికి
త్రైలోక్యగురుఁడు నారదమౌని ప్రియశిష్య
నిర్విశేషముగ మన్నింప నలరి
జగదీశురాణివాసపుసతుల్ శిక్ష గా
వింపంగ సంగీతవిద్య నేర్చి

గీ. తుద కొకానొకకపటసిద్ధుం డొనర్చు
శక్తిపూజకుఁ బశు వైతిఁ జర్చ సేయ
నెంతవారికిఁ దప్పింప నెట్లు వచ్చు
బ్రహ్మ దా మున్ను వ్రాసిన వ్రాఁతఫలము. ౧౦౦

క. అని మది నడలుచుఁ బ్రియసఖు
లను మొఱఁగుట దలఁచి కడుఁ గలంగుచుఁ దెగునే
యనుభావ్య మెంత యంతయు
ననుభవమునఁ గాక యనుచు ననయముఁ గుందెన్. ౧౦౧

వ. తదనంతరంబ డెందంబు డిందుపఱచుకొని ధైర్యబలంబునఁ గంఠగద్గదిక వారించుచు నావృద్ధభామినితో నిట్లనియె.

శా. అమ్మా నీపలుకెల్ల నెంతయు నిజం బై యిప్డు గాన్పించె నే
నిమ్మాయావిప్రకార మిట్లగుట యూహించంగలే కొక్కయ
ర్థమ్మున్ వీనికృపం గడింతు నని యత్యంతాశ ప్రేరేపఁగా
నిమ్మాడ్కిం దెగి వచ్చితిం దెరువులే దీపాటు దప్పింపఁగాన్.

క. ఎక్కడికిఁ బాఱిపోయెదఁ
జిక్కుపడక యేను వీని శీఘ్రగతికి నో
యక్క యిఁక దూరదృష్టియు
నెక్కడు వీనికిని గాంచు నెచ్చట నున్నన్. ౧౦౪

సీ. అన విని యాకె యోవనిత నీవు నెఱుంగు
దే వీని యాదూరదృష్టి యనిన
దానన కాదె యీతఁడు నన్ను భ్రమయించి
యీగతిఁ దోడ్తెచ్చె నిచటి కనుచుఁ
బలికి యాతఁడు దన్నుఁ బ్రథమంబునందు గృ
హారామమునఁ గాంచు టాదిగాఁగ
నది తుదగాఁగ సమస్తంబు వినిపించి
తత్ప్రసంగంబునఁ దనదు పేరు

గీ. కులము విద్యయు నప్పటికోరికయును
జెప్పి యాకోర్కి సాధించుచింతఁ దక్క
చింత యెఱుఁగక యేఁగుదెంచితిఁ గొఱుకుఁ
బోవ బడిగల్లువడియె నోపొలఁతి యనియె. ౧౦౫

చ. అనవిని యట్లయనా నిది యథార్థము నీకటు లానచూపి తో
డ్కొనిచనుదెంచెఁదాఁ దనదుకోర్కెయొనర్చుటకీవినింద్యవ
ర్తనుఁడుమనుష్యయత్నమునఁదక్కఁగనేరఁడుదూరదృష్టిసా
ధన మయినట్టిపిమ్మట నితం డొనరించు విచార మారయన్.

వ. అది యెట్టి యంటే నప్పు డితండు. ౧౦౭

గీ. ఇంతపాట్లను బడి కన్నయీవిచిత్ర
మహిమకుం దగ రాజ్యసంపదలు గనిన
నెంత యింపగు నో యని యేను వినఁగఁ
బలుమరును వీఁడు ముచ్చటపడుచు నుండు. ౧౦౮

క. ఆకోరికకై కలదొక
లోకోత్తరగానయుతయు లోకోత్తరర
మ్యాకృతియు నొకతె వార
స్త్రీకులమున ననుచు దూరదృష్టిన్ వెదకున్. ౧౦౯

క. తానును గిన్నర యొకటి మ
హానందత మీటుచుండు ననిశంబును ద
ద్గానరసజ్ఞత నిలఁ గల
గానము దూరశ్రవణముకతమున నరయున్. ౧౧౦

వ. అని చెప్పిన వృద్ధవనితకుం గలభాషిణి యిట్లనియె. ౧౧౧

సీ. తొల్లి యిచ్చటన యాదూరదృష్టియును దూ
రశ్రవణము నిద్దురాత్మకుండు

సాధించి నాఁడె తత్సాధన కెంద లెం
దఱుకుత్తుకలుఁ గోసి చెఱిచె నోకో-
యది కొంత యెఱుఁగుదే సంగన యెఱుఁగింపు
వినియెదఁ గాలయాపనముకొఱకు
మీఁదటఁ గాఁగలమేలుగీల్లేకిఁ
దప్పింపరామి యెంతయు ధ్రువంబు

ఆ. ఇంక వాఁడు వచ్చి యేమేమి సేయునో
చచ్చు టెట్లొ యనువిచారమునను
బెగడుచుండ నేల జగదంబ యాశక్తి
సేయవలసినట్లు సేయుఁగాక. ౧౧౨

క. అన విని యాయమ మెచ్చుచు
ఘనధైర్యవివేకమహిమ గలయుత్తమభా
మిని వోదు మేలుమే లీ
వనినట్ల వచింతు నీకు నని యిట్లనియెన్. ౧౧౩

క. ఓరమణి దూరదృష్టియు
దూరశ్రవణంబుఁ బడయుత్రోవ లితరముల్
ఘోరముల యైనఁ బరహిం
సారూపంబు లవి గావు సాహసపువిధుల్. ౧౧౪

క. ఆరెండు నిటఁడు వడసెం
గోరిక సలగోరుగల్లు గొని నిజనయనో

ద్ధార మొనర్చియు పేసుల
ఘోరపునారసముఁ బట్టుకొనియెన్ వరుసన్. ౧౧౫

వ. అనుచుఁ దన్మందిరాగ్రభాగంబున మృగేంద్రవాహనంబు
దండ నేకాక్షరపంక్తిచిహ్నితశిలాస్తంభంబున వ్రేలఁగట్టిన
యాశస్త్రయుగ్మంబును మఱియు నచ్చట గంధపుష్పాద్యర్చి
తంబులై యున్న యొక్క సురియయు గండకత్తెరయు దగ్గఱం
దోడ్కొనిపోయి చూపి యిట్లనియె. ౧౧౬

క. ఈకోరిక కిది తెరువిది
యీకోరిక కనుచు వ్రాసి యిడినా రిదె యా
ఊకంబంబునఁ జదువుము
నీ కాలిప్పి తెలియునేని నీరజవదనా. ౧౧౭

సీ. అనుడు నమ్మాట దా విని కలభాషిణి
యందు నున్నర్థ మి ట్లనుచుఁ జదివె
నిచట రెండేండ్లు జితేంద్రియత్వంబున
భువనేశ్వరీమంత్రమును జపింప
నెల్ల కోర్కులు నిచ్చు నిద్దేవి మఱి యట్లు
గాక సద్యస్సిద్ధి గావలసిన
దూరవీక్షార్థి యీగోరుగంట హృతాక్షుఁ
డయ్యు దూరశ్రవణార్థి చెవిని

గీ. ఘోర మైనట్టియీబలునారసంబు
పఱపుకొనియు సారస్వతప్రౌఢిమార్థి
యీసురియచేత నాలుకఁ గోసికొనియు
నిమ్మహాశక్తి మెప్పించి యిష్ట మొందు. ౧౧౮

క. ఈమెఱుఁగుగండకత్తెర
చే మిడిదల యిచ్చుసాహసికుఁడు శిరం బ
ట్టే మగుడఁగ నదుకుకొనం
గా మనుఁ జంపుఁ దనుఁ జంపఁగడఁగినవానిన్. ౧౧౯

క. పదిలముగ నిర్వపత్యా
భ్యుదయమహారాజ్యలక్ష్మిఁ బొందున్ వశతన్
సదమలరూపసుగానా
స్పదవారవధూటి నిచట బలిగా నిడినన్. ౧౨౦

గీ. అని చదివి దానఁ దలఁపులో నాత్మనిధన
శంక నిస్సంశయం బయి చాలఁ బ్రబలఁ
గలఁగి చలియించుతద్ధైర్యగౌరవంబు
నంతన మగుడ్చి కడమ యి ట్లనుచుఁ జదివె. ౧౨౧

ఉ. ఈవిధులందు నెందును నొకింత సమర్థత లేనివృద్ధు లి
ద్దేవతయొద్ద నిర్భయత దేహము నెమ్మెయిఁ బాసినన్ లస
ద్భావనరూపసిద్ధి యగు నప్పుడ యంగవిమోక్షవేళ ని
చ్ఛాభృత మెద్ది వారి కది సంఘటిలుం దిరమై తదాదిగన్.

క. అని చదివిన నందు తుదన్
వినఁబడినవిధానమునకు వృద్ధాంగన యిం
పున నవ్వుచు నిది విని సు
మ్మనిశము నే నిచట నునికి యంబుజవదనా. ౧౨౩

గీ. అబ్జముఖి సుముఖాసక్తి యంద్రు నచ్చుఁ
గరముఁ గాశ్మీరభూమిఁ బ్రఖ్యాతమైన
శారదాపీఠమున సరస్వతిని గొల్చు
నట్టిపూజరిబ్రాహ్మణుపట్టి నేను. ౧౨౪

వ. అనునంతట సిద్ధుండు దేవీపూజకుఁ దగినగంధమాల్యాదులు సంపాదించుకొని వచ్చి యమ్ముదుసలిపడఁతిం జూచి యో యవ్వ కుశలంబున నున్న దానవే నిర్మనుష్యం బైనయీశక్తిస్థానంబునఁ జిరకాలంబునఁబట్టి యెట్లు వేగించుచున్న దానవని పలికి కలభాషిణిం బిలిచి యోచెలువ మనకు నవ్వల చనవలయుఁగద మిక్కిలి ప్రొద్దుపోవుచున్న యది శక్తింబూజించి పోవుద మాయమ్మచేత ననిపించుకొని రమ్మనుటయు నది భయాకులమానస యగుచు వృద్ధాంగనంజూచి.

క. ఏ నొంటిఁ బోవ వెఱతున్
లోనికి నోయమ్మ నీవునున్ రాఁగదె నా
తో నన నెవ్వరు నేటికి
నేనుండఁగ ననుచు సిద్ధుఁ డింతిం బలికెన్. ౧౨౫

సీ. పలికి యప్పటిదానిభయచేష్ట భావించి
యిమ్మదిజంతచే నిది యొకింత
యేమైన నాతలం పెఱుఁగెఁ గాఁబోలు వి
ఘ్నం బేమి యగునొ విలంబ మైన
నని సిగ్గుఁ డాత్మలో ననయంబు వేగిరిం
పుచు నోసి చెల్లి యిమ్ముసలివగ్గు
నీకుఁ దోడై వచ్చునో కలదో మఱి
యేమైన ననుచు నాయిగురుఁబోఁడి

గీ. కొప్పు వట్టి తివంబోవ నప్పుడంతి
ప్రాణభయమునఁ గలఁగి యోయవ్వ నీకు
బిడ్డనే కావవే నాకు నడ్డపడవె
యనుచు నావృద్ధనారిమాటునకు నొదిఁగె. ౧౨౭

క. ఆవృద్ధనారియును గరు
ణావిలమతి యగుచు నాభయార్త మృగాక్షిం
దా వెనుక నిముడుకొనుచుం
గావుము కావు మని వానికరములు వట్టెన్. ౧౨౮

సీ. పట్టిన నతఁడు లోపలికి రాకుండ వి
ఘ్నము సేసె దింతియకద యటంచుఁ
దద్దేవి కిచటు ముందర గాదె యంచు న
ప్పడఁతిచేతులు ద్రుల్చి పాఱఁద్రోలి

బలిమిఁ దాఁకొని కలభాషిణి వేసలి
యొకకేలఁ బట్టి వేఱొక్కకేల
నోఱఁ గత్తి వెఱికి నీ కొప్పన మిదె యంచు
సత్తికిఁ గత్తిచే యొత్తి త్రొక్కె

ఆ. వ్రేయఁబూన దీని వ్రేసిన నిక్కడి
యాన సుమ్ము నీకు ననుచు డాసి
యానెలంత మెడకు నడ్డంబుగా మెడ
యొగ్గె వృద్ధసతి యనూనకృపను. ౧౨౯

వ. ఇవ్విధంబునం గలభాషిణిగంఠమునకుఁ దనకంఠంబు నడ్డం
బుచేర్చి వ్రేటున కను వీక దాని నిజకేలం బామునఁ బట్టు
కొని పరమకరుణాపరవశత్వంబునఁ దొలంగక యావృద్ధ
భామిని యోయి సిద్ధుండ నీకుం గార్యసిద్ధి గాదు సుమీ
యిద్దేవిమీఁదియాన నతిక్రమించిన ననుచు నోమహాశక్తి
నన్ను సత్యవచనం గావింపుమీ యనుచునుండ నతం డఖండ
రోషంబున మున్ను దానిమెడ ఖండితంబు చేసి విచిత్రవేగం
బునఁ గలభాషిణికొప్పు వట్టి పట్టెంబు జళిపించి వ్రేయ నె
త్తుటయు నెత్తినచేయి తత్క్షణంబ యుడుకొని మృగేంద్ర
వాహన నిజశపథసముల్లంఘనోత్సాహసాహసదోషదూషి
తు నతని నతిదూరంబునం బడవైచె సుముఖాసత్తియు నట్లు
సంప్రాప్తం బైనయసివిఘాతంబునం దనజరద్దేహంబు వడి
నట్టిక్షణంబునం జను. ౧౩౦

సీ. నిండుచందురు నవ్వునెమ్మోముసిరితోడ
నిరులు గ్రమ్మెడువేణిభరముతోడ
నాకర్ణలోలంబు లగునేత్రములతోడఁ
దళుకొత్తుచెక్కుటద్దములతోడఁ
మిగుల మిటారించుబిగిచనుంగవతోడ
లలితంపుబాహువల్లరులతోడ
నతికృశత్వమున జవ్వాడుమధ్యముతోడ
నభినవంబైననూఁగారుతోడ

గీ. వలువమీఁదికిఁ దొలఁకుసువర్ణపులిన
గురునితంబప్రభాపరంపరలతోడ
మహితసర్వాంగలావణ్యమహిమతోడ
నమరుప్రాయంపురూపు చిత్రముగఁ దాల్చి. ౧౩౧

గీ. తాల్చి యావికచోత్పలదళనిభాక్షి
కనుఁగొనియె నభ్రమున శక్తికరవినున్న
గాత్రు సిద్ధుని నొకకేలఁ గత్తి యొకఁ-
కేలఁ గలభాషిణిని విడకే చనంగ. ౧౩౨

క. ఆకరణిఁ జూచినదియై
యాకలభాషిణియవస్థ కాత్మఁ గలఁగుచున్
వ్యాకులత నొందెఁ దనదుచి
రాకాంక్షితసిద్ధిపెంపు నరయనిమదితోన్. ౧౩౩

సీ. అంతఁ గ్రమంబున నాసరోజాక్షి సం
సారస్వభావవిచారమహిమ
వలనఁ దద్దుఃఖంబు వారించుకొని దానఁ
దాను భోగార్థచింతనము వదలి
దేవిసత్కృపఁ బ్రసాదించినయట్టిజ
న్మసుసత్త్వము వృథా చనకయుండ
యోగవిద్యాభ్యాసనోపయోగంబునఁ
గడపెదఁగా కంచు విడువ కెపుడు

గీ. యమనియమవర్తనములతో నాసనాదు
లభ్యసింపఁగఁదొడఁగె నత్యాదరమునఁ
దాను మును విన్నభంగులు దాఁపుగాఁగ
నచటిశక్తిని గురువుగాఁ నాత్మ నునిచి. ౧౩౪

వ. అంతటం గలభాషిణి యచ్చటి కేఁగుదెంచి యాచంచలాక్షి నీక్షించి నీ వెందుండి వచ్చి తెట్టిదాన వని యడుగుటయు నప్పుడంతి యేను మును నీకు నడ్డపడి సిద్ధునిచేత ఖండిత యైనసుముఖాసక్తి యనువృద్ధవనితం జుమ్ము క్రమ్మఱ ని మ్మహాశక్తికారుణ్యంబున నిట్టియెలప్రాయంపుసొంపు వడసి యున్నదాన నని తత్ప్రకారం బెఱింగించి యాకలభాషిణి యట్లు సిద్ధునితోడ నిమ్మహాశక్తిచేత దూరవిక్షిప్తవై యె చ్చటంబడితేమియు నొవ్వక యిట్లు తిరిగి వచ్చుట యద్భు తం బగుచున్నది యనుటయుం గలభాషిణి యాయమ్మ

ధర్మగుణంబున నిమ్మహాదేవిని మెప్పించి యిప్పుగిది నీవు తిరుగం బ్రాయంబు గనుట యద్భుతంబుగాక యింతటిమహా పుణ్యనిధి వైననీ కారుణ్యంబు గలుగ నేఁ దిరిగి వచ్చుట యే మియద్భుతంబు నావిధం బాతెయు విన్నవించెద నని పలుకు చుండ. ౧౩౫

క. బంధురవిశ్వాసహిత
సకంధముతో రత్నమాలికాకలితజటా
బంధముతో నంతట మణి
కంధరుఁ డచ్చటికి వచ్చె గంభీరగతిన్. ౧౩౬

క. వచ్చినఁ గని మది మోదము
నచ్చెరువుఁ దలిర్ప మ్రొక్కె నతని కతఁడు దా
నచ్చెలువఁ జూచి మోదము
నచ్చెరువుఁ దలిర్ప వికసితాననుఁ డగుచున్. ౧౩౭

క. ఓహో హో మాబంధు
వ్యూహం బాతెయును వచ్చి యున్న ట్లయ్యెన్
నాహృదయమునకుఁ బరమ
స్నేహానిధిన్ నిన్నుఁ గనుట నేఁడు లతాంగీ. ౧౩౮

మ త్త. మచ్చెకంటి మనుందలంతువె మానసంబున నిందు నీ
వచ్చు టెట్లు కడున్ విచిత్రము ద్వారకాపురి వాయు నీ

కిచ్చు పుట్టువ యెన్నఁడున్ మఱి యిట్టి కేఁగి యెఱుంగనీ
వచ్చెలుల్ మణిగేహముల్ నీకు బట్టి యున్నవియేకదా.

సీ. ఉత్తమశ్లోకుఁ బయోజాక్షు సేవింప
నేఁగితే యీవెన్క నెన్నఁడైన
నాజగత్పతి తొంటియలవజ్రమణిసభ
కేతెంచి కొలువు సేయించుకొనునె
తనసేవగాఁ బురందరుఁడు కట్టించుకొం
పులహజారము కడముట్టె నొక్క
మనవీణియ లడంచుకొని బ్రమయించునె
లపుటరంగులకుఁ బో నిపుడు గలదె

గీ. యంతకంతకు వర్ధిల్లుహరికొమాళ్ళ
బలఁగమున కిది చాల దన్తలఁపుతోడఁ
దిరుగఁ గట్టింత మను పైఁడిగరిడిసాల
యట్ల యున్నదియే వికచాబ్జవదన. ౧౪౦

మ. చిగురుంబోఁడి యెఱుంగుదే యదుపతిస్త్రీ లెవ్వ రే నిందు లే
రుగదా యంచును శంకఁ గ్రమ్మఱితిఁ జూరుద్యూతగేహంబు
క్రొత్తగ నీ వొక్కటి చూపఁ దోడ్కొని చఁం దచ్చోక
చొవంచ యిత్తిగ బారా దుగ యంచుఁ జిల్కరోద లుద్దీ
పింప దాదవ్వులన్ ౧౪౧

చ. కుటిలకచా యెఱుంగుదువె గొబ్బున నేఁ జని కొల్వుకూట
మ్మొక్కటికడనున్కి యారయక కట్టెదుటం బటికంపుగో
డఁ బ్రబ, స్ఫుటముగ దానియందు హరిఁ జూచుచు మ్రొక్కఁగ
వెక్కనుండి యె, ట్టిటు మొగ మంచు నవ్వె సభ యెల్లను
దన్మణిభిత్తి యున్నదే. ౧౪౨

క. అని యడిగిన నన్నియు శో
భనవర్తనఁ దొంటియట్ల భాసిల్లెడు నో
యనఘ సురరాజుసేవయు
ననుపముగఁ బూర్ణమయ్యె నని యది పలికెన్. ౧౪౩

వ. పలికిన నతండు. ౧౪౪

సీ. సంగీతవిద్యాప్రసంగంబునం దైన
మముఁ దలంతువొ లేదొ మనసునందు
దనుజారి కే నొనర్చినదండకంబు నీ
వెం దైన మఱి వెలయించితొ కొ
యిప్పుడు నారదుం డప్పటప్పటికి వ
చ్చునొ రాఁడొ వసుదేవసూనుఁ గొలువ
నాలోకవిభుసతుల్ మేలేర్చి యిచ్చిన
వీణె యేమయ్యెఁ దే విచ్చుటికిని

గీ. నేమి యేమియొ నాఁడు నీహృదయమునను
గోర్కె యొక్కటి గలుగుట కొమ్మ వింటి

నది ప్రవృద్ధంబుగాఁ బెంచి యాత్మలోన
విడిచిపెట్టితొ ప్రీణపై వేడ్క లెల్ల. ౧౪౫

చ. అనుటయు లజ్జ నజ్జలరుహాననయించుక యోరగాఁగ వం
చిన మొగ మొప్ప నేమనుచుఁ జెప్పెద దాసనచేసి కాదెయో
యనఘచరిత్ర నాకుఁ గలయట్టిబలంగము లెల్లఁ బాసి యీ
ఘనగహనప్రదేశములఁ గష్టపుఁబాటులఁ గుందితిం గడున్

వ. అని పలికి తమగానవిద్యాభ్యాసపరిసమాప్తి యైనకపిస్థలఁ
దనయున్నచోటికి మణిస్తంభుఁడు వచ్చినప్రకారం బెఱిం
గించి యతండు దూరదృష్టిదూరశ్రవణశక్తిబలంబునం దన
కుం జెప్పినయర్థము సకలంబును జెప్పి తన్నుఁ నతండు మృగేం
ద్రవాహనాభవనంబునకుం దెచ్చిన తెఱంగును బలిపశూప
కరణోద్యమప్రకారంబును సుముఖాసత్తి తన్నుఁ రక్షించుట
యువివరించి యాపుణ్యసాధ్వి యీయమ యని యాయకం
జూపి తత్కులస్థానవర్తనంబులు దెలిపి యోగంధరోత్తమ
యింక నాకు నీచందంబు వినవలయు నవ్విధంబున రంభచేత
నీతపంబు విఘ్నంబు నొందుట యామణిస్తంభునిచేత నేను వి
న్నప్రకారంబు వింటివి కదా యటమీఁదటిభవదీయవర్తనం
బెఱింగింపు మనునంత మణిస్తంభుండు వచ్చుటయు నిప్పు
డేఁ జెప్పినసిద్ధుం డితం డని చూపిన నితండా యని దరహాసి
తవికసితాననుం డగుచు మణికంధరుం డతనిం దగుతెఱం
గున సంభావించె నతఁడును. ౧౪౭

క. ఇచ్చోఁ దదాగమనమునకు
నచ్చెరువు జనింప నిది మహాశ్చర్యము మీ
రెచ్చోట నుండి యిచటికి
విచ్చేసితి రని వినీతవృత్తిం బలికెన్. ౧౪౮

సీ. పలికి యంతటఁ గలభాషిణిఁ జూచి యో
యింతి నిన్ వెదకితి నెల్లచోట్ల
నెందుఁ గానక చోద్య మందితి నప్పు డె
క్కడ నుండి యిప్పు డిక్కడికి వచ్చి
తని పలుకుచును సుముఖాసత్తిఁ జూచి యె
చ్చటనుండి వచ్చి తిచ్చటికి నీవు
పే రెద్ది యని తత్ప్రకారంబు దానిచే
తన విని వెఱఁగంది వినుతిచేసె

గీ. నాసతి యతనిఁ గనుఁగొని యరుదుపడుచు
నిట్లనియె నోయిసిద్ధుండ యెచటఁ బడితి
నీవుఁ గలభాషిణియును నిద్దేవిచేత
నట్లు సరభసవిక్షిప్తు లగుచుఁ బోయి. ౧౪౯

వ. మీర లేమియు నొవ్వక తిరిగివచ్చుటయు నచ్చెరు వై యు
న్నయది నాకు నింతయు వినిపింపవలయు ననిన విని మణి
స్తంభుం డోయంబుజముఖీ నీకు నట్ల వినిపించెద విను మది
యు కాదు మఱియు నెన్ని యేని విచిత్రంబులు గని వచ్చి

నాఁడ నది యొక్కరితోడం జెప్పెదనందాఁక హృదయం
బు వేగిరపడుచున్నది కావు్క నన్నిటం బూజ్యురాల వైన
నీకు వినిపించెద నని యిట్లనియె. ౧౪౦

ఉ. ఆవిధి నీపయిం దెగి మదాతిశయంబునఁ గన్ను గానమిన్
దేవతమీఁదియానయు గణింపక యాకలభాషిణిన్ శిరో
జావళివట్టి త్రుంచుటకు నాయుధ మెత్తితి నెత్తినట్టికేల్
దేవి గ్రహించి వైవఁ జనితిం గడుదవ్వుగ నివ్వఘాటితోన్.

మ. అనుడు న్నీవిది చెప్పఁగా వలవ దే నామున్న యూహాపుఁగై
కొని వీక్షించితి నిన్ను నీచిగురుటాకుంబోఁడిమూర్ధంబు వ
ట్టినకేల్ పట్టినయట్ల యుండ దృఢముష్టిం బూని బల్లెత్తియె
త్తినకే లెత్తినయట్ల యుండ దివి నుద్వేగంబునం బోవు చోన్

క. వినిపింపు నాకు నటమీఁ
దన నతఁ డిట్లనుచుఁ జెప్పె నట్లురువడి దం
చనమున వైచినగతి నభ
మునఁ జని మణికంధరునితపోవనభూమిన్. ౧౪౩

క. ఇత్తరుణియు నేనును నొక
మెత్తనిక్రొత్తలిరుఁబాన్పుమీఁదఁ బడితి మో
మత్తేభగమన యట్లే
సత్తియ కృపసేయఁబోలుఁ జావక యుండన్. ౧౪౪

క. మునుపటిభయమున బ్రామాన్పడి
యునికి నపుడు చేతికత్తియును దనదుశిరం
బును విడువఁగ నెఱుఁగనినను
గనుఁగొని నెమ్మేను మిగుల గడగడ వడఁకన్. ౧౫౫

సీ. అమృతంబు దొలఁకున ట్లమరంగ వెల్వెలఁ
బాఱుముఖేందుబింబంబుతోడఁ
జాలఁ గర్ణద్వయీకూలంకషంబు లై
తల్లడం బందునేత్రములతోడఁ
గడుఁ జెమర్చినయట్టికలికిలేఁజెక్కుల
నంటెడువిగళత్కచాళితోడ
వలిగుబ్బపాలిండ్ల నిలువ కిట్టట్టు సం
క్షోభించుపయ్యెదకొంగుతోడ

గీ. వెఱపు నొకయొజ్జ యై వింతవిలసనములు
గఱపఁ జూపట్టుసౌందర్యగరిమతోడ
సరభసాకర్షణాక్షోభచకిత యైన
మదనుజయలక్ష్మిలీల నిమ్మగువ దనర. ౧౫౬

క. కనుఁగొంటిం గనుఁగొనునం
తన మన్మథవశుఁడ నగుచుఁ దగఁ బరిరంభం
బును గావించితి నేఁ జే
సినపాపముఁ జెప్పవలయు శీతాంశుముఖీ. ౧౫౭

మ. అది సైరింపక చాలఁ బెంపెలుఁగుతో నాక్రోశముం జేసె న
న్నిదె యీపాతకి బల్మిఁ బట్టెడుఁ గృపన్ వీక్షింపరే కావరే
సదయత్వంబున నొప్పు సత్పురుషులిచ్చో నెవ్వరున్ లేరె యా
పద వారింప శరణ్యులార యని యీపద్మాక్షి యత్యంతమున్

వ. అప్పుడు. ౧౫౯

క. నెఱయఁగ నసహ్యమగున
మ్మొఱ వీనులఁ బడిన మిన్నుముట్టు నెలుఁగుతో
వెఱవకు వెఱవకు మే నిదె
పఱతెంచితి సత్వరముగ భామిని యనుచున్. ౧౬౦

క. వెఱవక యెవ్వఁడురా వెత
పఱపెదు నిట్లితివ నెందుఁ బాఱినఁ గూడం
దఱిమెదఁ దల నరములతోఁ
బెఱికెద ననుచున్ నితాంతభీషణగతితోన్. ౧౬౧

చ. ఒకపొదరిల్లు వెల్వడి రయోద్ధతుఁడై నలకూబరుండు రాఁ
బ్రకటముగాఁ గనుంగొని యభంగురభీతిఁ గలంగి దీని నే
వికలమనోధృతిన్ విడిచి వేగమ దవ్వగఁ బాఱిపోయితిం
బ్రకుపితుఁడై యతండు ననుఁ బాయక వెన్కొనిపట్టె నుగ్రతన్

వ. ఇట్లు కూడముట్టి పట్టుకొని. ౧౬ 3

శా. ఓరీ యెవ్వఁడ వీవు పాతకముతో నున్మాదివై యిప్పు డే
నారిం బట్టితి పెట్టుగా మొఱయిడన్ నాదండ నీదుండగం

బా రారమ్మటు దానిఁజూపుదువు ప్రాయశ్చిత్తమామీఁదనీ
కేళీలం దగు నల్లి నర్తు నని తా నెంతే నమర్షంబునన్. ౧౬౮

వ. కొంతమేర నన్నుం గ్రమ్మఱఁ దెచ్చునంత. ౧౬౯

సీ. తిరముగా ముడువమి విరియఁబాఱుకొప్పుఁ
దోడ్తోన నొకకేలఁ దుఱుముకొనుచు
వల్లెవాటుగఁ గొంత వలువ చక్కగ నిల్పి
పెఱచేత నీవిఁ గల్పించుకొనుచు
నుదుటిపై నొక్కింత చెదరినముంగురుల్
పాపటకును బొందుపఱచుకొనుచుఁ
సారెకు జాఱెడుశ్రవణకహ్లారంబు
లందంద మూఁపున నానుకొనుచుఁ

గీ. జెమట నంటినపానుపుచివురుఁదునుక
లెడనెడ నఖక్షతాశంకఁ దడవుకొనుచు
రంభ యేతెంచె మిగుల సంరంభ మమరఁ
దొలుతఁ బ్రియుఁ డేఁగుదెంచినత్రోవపట్టి. ౧౭౦

శా. ఈలీలం జనుదెంచి యక్కటకటా యేమంచు నిద్దాఱుదుం
గేలం గైదువు గీదు వేమియును లేకే యిమ్మెయిన్ వత్తురే
చాలున్ దూరముగాఁగ నేని దెపరిశ్రాంతిం గడు న్నొచ్చితిం
జాలుంజాలుఁ గరంబు మెచ్చఁదగు నీచందంబు ప్రాణేశ్వరా.

వ. అని తనదుప్రియుం బలికి నన్నుం గనుంగొంచు నతనితోడ.

క. పీఁడా య ట్లన్యాయపుఁ
బోఁడుములకుఁ బూనినట్టిపుణ్యుఁడు పూవి
ల్వాఁ డోవల్లభ యొంతటి
వాఁడైన నగు న్విశంకవర్తనుఁ డెందున్. ౧౬౯

క. ఆయింతి యొందు వోయెనొ
కో యనుటయు దానిఁ జూపుకొంకుకును కాదే
యీయయ్యఁ బట్టి తెచ్చుట
యోయంగన యిప్పు డనుటయును గృప వాడమన్. ౧౭౦

వ. ఆయింతిం జూపక యితం డింక నేముందట నెందుఁబోయెడుఁ
జెయి వదలు మనుచుఁ బ్రార్థించి. ౧౭౧

గీ. విభునిచే విడిపించె నవ్వేలఁది నన్ను
నేను వారలఁ దోడ్కొని యీనెలంత
యున్న చో టారయుచు మునుపున్నతలిరుఁ
బోన్పుఁ జూపితిఁ గాన నిప్పడఁతి నచట. ౧౭౨

వ. అట్లు చూపినం దనయింతితోడ. ౧౭౩

క. తానును మనతో లుటియా
పానుపుఁ జేర్చుకొనఁబోలుఁ బడఁతుక నచుచుం
బోనీ సిద్ధుఁడు గాన న
నూనం బగుసిద్ధశయ్య కుచితుఁడ యనుచున్. ౧౭౪

క. అట్టియెడ నచ్చటను నా
పట్టెముఁ గని పుచ్చుకొనియెఁ బాలస్త్రీసుతుం
డిట్టివియుఁ దనకుఁ గొన్నియె
గట్టిగ నీజోగి బంటుగాఁ డని నగుచున్. ౧౭౫

గీ. బంటు గాకున్న నిది యింక పాఱవైచి
పెళ్లునే యని నవ్వ నవ్విబుధకాంత
యంత నన్నియు నయ్యె నయ్యతివ నెచట
నడఁచి తని నన్ను దట్టించి యడిగె నతఁడు. ౧౭౬

సీ. కిచుకతో న శ్లింతయును బెదరించుచుఁ
బిరుపీఁకు సేయఁ దత్ప్రియవధూటి
పీనితోడిది యేమి విడిచిపెట్టుము వీఁడు
తను నట్లు డించి వెళ్లిన నెడ గని
చూయింతి డాఁగి యెం దరిగెనో యెచటఁ జూ
పెడు నంచు నను విడిపించి దాని
మన మికఁ వెదకుద మని తాను నాతండు
నేఁ బోలఁ బాఱిపోయిన తెరువునఁ

గీ. జనియెఁ గడుదవ్వుగాఁ గుచ స్తబక మొకటి
వరునిభుజముతో నొరయ నవ్వలితదంస
భాగమునఁ దనకోమలపాణిఁ జేర్చి
యనుపదంబును రోమాంచితాంగి యగుచు. ౧౭౭

ఉ. ఏనును వారి వెంబడిని యేఁగితిఁ బాయక యంతరంత నెం
దేని మనోభవక్రియలనింపున నేమఱి పెట్టి పోవ్రనో
యానలకూబరుండు మదుదగ్రకృపాణము నంచు దాని న
న్యూన గుణ ప్రసాద మహిమోన్నతిఁ గాంచుటఁ బాయఁ
జాలమిన్. ౧౭౯

చ. అదియునుగాక యాఁపిన మంతయు నెంతయు సావధానతం
బదిలము గాఁగ నప్పడతిఁ బాయక యప్పుడు దూరదృష్టిచే
వెదకి కనంగలేక కడువిస్మయ మందుచు నేమి మాయయో
యిది యని పేరికైన నొకయీఁగడ వెళ్లునో యంచు నేఁగితిన్

క. అంతట నాయిరువురు న
త్యంతము నంగాంగసక్తి నాత్మలు గరఁగం
గంతుక్రీడలు సైకొని
రెంతయు నెడ గలుగ నేఁగి యేను నిలిచితిన్. ౧౮౦

శా. ఆలీలన్ రతికేళిఁ దేలి తుదయం దా యుద్ధముం గేలిభి
న్నాలంకారము లొక్కరొక్కరికి నిం పౌనట్లుగా దిద్దుచున్
లోలత్వంబున నుండ నచ్చటికి నాలోఁ దత్పదశ్రేణిచొ
ప్పాలోకించుచు రంభ వేఱొకతె డాయన్వచ్చెఁ జిత్రంబుగన్

ఆ. వచ్చి చిచ్చువడిమె నచ్చెరు వందుచు
నచ్చుకోరనయన వచ్చు టరసి

యద్భుతంబు నొందె యక్షేశసుతుఁడు న
వ్విధముఁ జూచి యేను వెఱఁగుపడితి. ౧౮౨

ఉ. అంతట యక్షరాజసుతుఁ డాకరణిం జనుదెంచి యున్నయా
కాంతప్రకారముం దనదుకాంతప్రకారముఁ గొంతప్రొద్దు వి
శ్రాంతమహావధానమునఁ గ్రమ్మఱిక్రమ్మఱిచూచె నెందునొ
క్కింతవిభేద మేర్పడమి కెంతయు నద్భుత మావహిల్లఁగన్. ౧౮౩

క. ఈమాడ్కిఁ జూడ నను న
క్కామినిఁ గడుఁ దిరిగి తిరిగి కనుఁగొనియెదు నీ
వేమి యిది నాకుఁ జెప్పుమా
నీమది యని యతని నతనినెలఁతుక పలికెన్. ౧౮౪

వ. ఇట్లు పలికిన నతండు. ౧౮౫

గీ. నీదుప్రతిబింబ మదియొ దానిప్రతిబింబ
మీవొ యేమని చెప్పుదు నిగురుఁబోఁడి
యేర్పఱుపరాకయున్నవా రీవు నదియు
దీని కరుదంది చూచెదఁ దిరిగి తిరిగి. ౧౮౬

క. తుద నేమిచెప్ప నాదం
డ దొలంగిన దాని నినుఁ దడంబడకుండన్
మదిరాక్షి యేర్పరించుట
సుదుర్లభ మటన్న నతనిసుదతి గలఁగుచున్. ౧౮౭

సీ. అక్కైనఁ బ్రాణనాయక నిన్నుఁ గౌఁగిటఁ
బాయ నే వెఱతు నీమాయలాఁడి
యీరూపుతో మఱ కెడసేయ నేతెంచి
నదియొ తొల్లియు నొక్కయసురజాత
జనకనందనకు రామునకును నెడసేయఁ
గడఁగి వచ్చుట వినఁబడుచు నుండుఁ
గావున దీని నిక్కడఁ జుట్టుపట్టున
నుండంగ నిచ్చిన నొప్పకుండు

గీ. వట్టిమొగమోట చాలించి గట్టిగాఁగ
నదర వైచుచుఁ జను మంచు నార నీవు
గదలెదుసుమంచు సంభ్రమం బొదవ నపుడు
కాంతుకంఠంబు నొకకేలఁ గౌఁగిలించె. ౧౮౮

క. క్రొత్తగ వచ్చినరంభయు
నత్తెఱఁగంతయును గని కరాంగుళి నాసన్
హత్తించి తల గదల్చుచు
నుత్తలపా టేర్పడంగ నుస్సురు మనియెన్. ౧౮౯

ఉ. అక్కమలాక్షిఁ జూచి యలకాధిపనందనుఁ డోపడంతి నీ
వెక్కడనుండి వచ్చి తిది యేటికి నుస్సురు మంటి నీకు నీ
యక్కజ మేల వచ్చెను మదంగనరూపముఁ దాల్చి తేగతిన్
రక్కసివో పిశాచివో కరం బిది చిత్ర మెఱుంగఁ జెప్పుమా.

క. అన నయ్యంగన నా కే
మన నో రున్నయది మీర లనినంతయుఁ జె
ల్లును మీ కౌఁగాములు చె
ల్ప నుపాయం బొకటి గానఁబడునందాఁకన్. ౧౯౧

ఉ. రక్కసి వన్నఁ గా నసఁగరాదు పిశాచియు నౌదు నాదురూ
పెక్కడఁదాల్ప నేరిచియొయిమ్మెయి నెంతయుహత్తుకొన్నయీ
చక్కనిముద్దరాలు తనసత్యము లోక మెఱుంగ నింకఁ దా
రక్కసియో పిశాచియొ తిరంబుగ నేర్పడిపోవునంతకున్.

క. విను మాయేర్పాటు దనం
తన యగుచున్నయది యెట్లుఁ దప్పదు సత్యం
బనఁగా దైవం బనఁగా
జనులకు లేకున్న నెట్లు జగములు నడుచున్. ౧౯౩

క. దైవం బనఁగా నా కిఁక
నోవల్లభ వేఱ యొక్కఁ డున్నాఁడే యా
దైవమవు నీవ కావునఁ
గావలసినయట్లు చేయఁగల వేర్పాటున్. ౧౯౪

సీ. అల్లవ్వె డొకచోటఁ జల్లనిసురపొన్న
నీడ మెచ్చుచును నాతోడఁ గూడి
యందు పల్లవశయ్యఁ గందర్పకేళి నిం
పొందుచోఁ బడమటియందు నొక్క

వనితయాక్రందనధ్వని వినఁబడుటయు
సీవు డిగ్గన లేచిపోవుచుండ
నేను నీతోడన యేతెంచుచోఁ గాక
యిట్టి డాపలివంక నేఁగుటయును

గీ. జూచి నిలిచితి నేను నిల్చుట గనుఁగొని
యెచట నె ట్లిడి హత్తెనో యెఱుకపడదు
వేగిరించక నీవ భావించుకొనుము
కల్లనిజములు క్రమమునఁ గానవచ్చు. ౧౯౫

చ. అనుడుఁ గుబేరసూను మొగమారసి తత్ప్రియయొక్క కేలనా
తని మెడఁ గౌఁగిలించియు యుదంచితహాసముతోడ నిట్లనున్
మనచరితంబుఁ జెప్పెను సమస్తము వేల్పులసాని చెప్పిన
ట్ల నిజముగాఁగ నివ్వరవిలాసిని యెచ్చటనుండి చూచెనో.

గీ. అచట నపు డట్ల నినుఁ గూడి యలరినదియు
నట్లు నీ వేఁగుచో వచ్చినదియుఁ దాన
యగుచుఁ దోఁప సందదికి యె ట్లాడనేర్చె
మగువ గాదుర యిది పెనుడగర గాని. ౧౯౭

ఉ. ఇప్పగిదిన్ మదాకృతి వహించి నిను న్ననుఁ బాయఁజేయ నే
చొప్పున నైనఁ దాఁగలయఁ జూచుదురాశలమాయలాఁడి వా
తప్పక యింకఁ దత్తదుచితంపుఁగుయుక్తులమాటలెన్ని యే
నొప్పగ నాడుకో నెఱుఁగ కుండు నె యిట్టివి చెప్ప నేటికిన్.

క. విను వల్లభ కన్నుండం
గపుపాపం దివియ నేప్పగలమునిము చ్చీ
వనిత తగ దిచట నుండన్
వెనుకను దిద్దుకొనవచ్చునే యొక కైనన్. ౧౯౯

వ. అని యచటఁ దన్ను నిలువనీక పోఁదోలుటకు నిజవల్లభుని
సత్వరంబుగా బోధించునాచంచలాక్షిపలుకులకు నలుక బ
లియ మనంబున సైరింపలేక యాకంబుకంఠి దాని నధిక్షేపిం
చుచు నిట్లనియె. ౨౦౦

క. త్రుళ్ళఁగ నేటికి నిలునిలు
మి ల్లలికినఁ బాడు వగునె యింతటిలోనే
వల్లభునకుఁ గడు సచ్చిన
యిల్లాలవె యేను లాఁతినే పోఁదోలన్. ౨౦౧

క. మగఁ డాపట్టెంబునఁ దల
దెగఁగొట్టినఁ గొట్టుఁగాక తెకతేరగ నీ
కెగవిడిచి పోయెదనె ప్రా
వగ నాకాణాచి యైనవలపులపంటన్. ౨౦౨

క. ఈరీతిని మద్వల్లభుఁ
గోరిక మెడఁ గౌఁగిలించుకొని నీ వుండన్
సైరించుట కొఱగా దిది
రా రమ్మిఁక నోర్వఁ జుమ్ము రావే యనుచున్. ౨౦౩

క. వెడదెరువు లిచటఁ జెల్లవు
పుడమి నహహా దొంగ లాసవాసీచిఁ గోకల్
విడుతురె గణింతురే యె
క్కుడిగతిమాలినపిశాచికవా సీమాటల్. ౨౦౭

వ. అనుటయు నాయింతి సైరింపక. ౨౦౮

మా.ని. అంత మదింపకువే యని పల్కిన
నంత మదింపకువే యనుచుం
గంతు లడంచెద లెమ్మని పల్కినఁ
గంతు లడంచెద లెమ్మనుచున్
రంతుల నేమిఫలం బని పల్కిన
రంతుల నేమిఫలం బనుచుం
బంతము చూడఁగదే యని పల్కినఁ
బంతముచూడఁగదేయనుచున్. ౨౦౯

సీ. ఒట్టుసుమీ యన్న నొట్టుసుమీ యంచు
నే మేమి యనిన నే మేమి యనుచుఁ
గానీగదే యన్నఁ గానీగదే యంచు
నిం కేల యనిన నిం కేల యనుచు
నోసి పోవే యన్న నోసి పోవే యంచు
నా నంటి వనిన నా నంటి వనుచు
మఱవకు మిది యన్న మఱవకు మిది యంచు
నీ వెంత యనిన నీ వెంత యనుచు

గీ. నొకతె మగనికి నాశించు టొప్పు దనిన
నొకతె మగనికి నాసించు టొప్పు దనుచుఁ
బట్టి యాడె నారంభతోఁ బ్రథమరంభ
ప్రియుఁడు నిలు మన్న నిలువక పెద్దరొదగ. ౨౦౭

వ. అంత. ౨౦౮

చ. జగడపుఁగూటిసత్తరువు సారెకుఁ గోరుచు వీరి వారినిం
దగిలెడుతఁదనాలజడదారి పొరిం బొరిఁ గుంచె వీచుచున్
మిగులఁగ వీణె మీటుచును నేఁడు పడంతులయొద్దనుం గడు
న్నగడెమువింము గల్గెనని నెమ్మది మెచ్చుచువచ్చెఁ జెచ్చెరన్

క. వచ్చినఁ గుబేరసూనుఁడు
నచ్చెలువలు నెదురుగాఁగ నరిగి యతనికిన్
నిచ్చల మగుతాత్పర్యం
బచ్చుపడఁగ మ్రొక్కి రతఁడు నల్లన నగుచున్. ౨౧౦

క. నలకూబర నీ కిం దే
చెలువ ప్రియవధూటి నాకుఁ జెపుమా దానిం
దెలియక దీవింపఁగ రా
దలరుఁ డొక రొకళ్ళప్రేమ ననుచున్ మిమ్మున్. ౨౧౧

మ. తనకంటెం బ్రియ నీకు లేదు తనసౌందర్యంబె సౌందర్యమం
చును గర్వించుచు నున్నరంభమదముం జూడంగ లే కిట్టిదా

నిని నీవే సృజియించితో యిదియ తా నీతోడఁ గ్రీడింపఁగాఁ
దనమే నొక్కటి చాల దంచుఁ గడఁకన్ దైన్యాస్యముం
దాల్చెనో. ౨౧౨

గీ. ఎట్లయిన నీదు ప్రేమ యీయిరువురందు
సమ మగునొ కాదొ చెప్పుమా చాలఁదడవు
వీరిఁ బోరించి తద్వేడ్క విరియఁజిమ్మ
లేక కనుఁగొంచు నుంటి నే నాకసమున. ౨౧౩

క. అనుటయు నే నెక్కడ వీ
రిని బోరించితి నహో విరించితనయ నా
కును వీరలసమరూపత
యును బోరును వెఱఁ గొనర్చుచున్నది మిగులన్. ౨౧౪

వ. అని పలికి మున్ను దా నందు నొక్కరంభఁ గూడి క్రీడించుచున్నయెడ కనతిదూరంబున వనితాకృతం బైనయాక్రందనంబు వినంబడినఁ గారుణ్యసంభ్రమంబున నద్దిక్కునకై చనుటయు నంతం దనదృష్టిపథంబునం బలాయమానుండ నగు నన్నుం దఱిమి పట్టుకొని యొకకొంతదవ్వు దిరుగఁ గొంపోవుటయు నచ్చటికిఁ దనకాంత గూడ వచ్చుటయుఁ దత్ప్రార్థనంబున నన్ను విడిచి యిచ్ఛావిహారంబుల నదియుం దానుఁ గొంతప్రొద్దు పుచ్చుటయు నంత రెండవరంభ వచ్చుటయు దానివచనప్రకారంబును గలహాభంగులుం జెప్పి యానలకూబరుం డాయిద్దఱురంభలయందు. ౨౧౫

సీ. తా నటమున్ను క్రొత్తగఁ దీర్చినట్టిక
స్తూరికాతిలకంబుసొంపుతోడఁ
గన్నెగేదఁగిఱేకు లన్నువగాఁ గొనల్
గాన్పింప నిడినకీల్గంటుతోడ
బంగారుపస మించుపసనిపుప్పొడిరేఖఁ
జూపట్టుపాపటసొబగుతోడ
సరివాటుగాఁగఁ గేసరములు గ్రుచ్చిన
కురువిందవిరిగుబ్బసరముతోడ

గీ. నొప్పుమీఱుచు నున్నట్టియొకతెఁ జూపి
యీసరోజాయతాక్షియు నేను నున్న
చోటి కింతకు మున్నావధూటి వచ్చె
ననుచు రెండవయింతి నమ్మునికిఁ జూపె. ౨౧౬

ఉ. చూపిన నాలతాంగి యజసూనున కంజలి చేసి యోమహా
తాపస యల్లనాఁడు మము ద్వారకఁ జేర్పిన నాఁడినట్టిమీ
యోపలు కింతచేసె నన నన్యయు నట్ల యనన్ మునీశ్వరుం
డాపువుఁబోండ్ల నిద్దఱ యథార్థమపల్కితి రంచు నవ్వుచున్

క. ఆమాటలు సరిదాఁకెఁ గ
దా మా కీవీక్షణోత్సవాతిశయంబుం
బ్రేమమునఁ జూడఁగల్గెను
వామేక్షణలార పోయివచ్చెద నింకన్. ౨౧౭

క. అనుటయు నలకూబరుఁ డో
మునివర యిద్దఱ యథార్థముగఁ బల్కితి రం
చును బల్కితి రెవ్వారో యిది
వినవలయుం దేటపఱచి విప్పేయుఁ డనన్. ౨౧౯

సీ. నాఁడు తా నాత్మసౌందర్యవైభవశక్తి
వాల్లభ్యమహిమగర్వమున నాకు
కొను వాక్యములు నేను వినలేక నవతి యే
గతిఁ గల్గునో మీఁదఁ గంటివె యని
నట్టిమాటఁ దలంచి యూపలు కింత సే
సె నటంచుఁ వక్కాణసేసె నొకతె
యొకతె రంభాస్వరూపయుక్తిచేఁ బ్రియుఁ గూడఁ
గాంక్షించి యొక కార్యఘటనవేళ

గీ. నాఁడియుందును నాచేత నది వరముగఁ
దనకు నిచ్చితి ననిపించుకొనుట యిపుడు
హృదయమున నిల్పి యూపలు కింత సేసె
ననుచుఁ వక్కాణసేసె రెండును నిజంబు. ౨౨౦

క. నా విని యిపు డీభావం
బీవనితకు నీవనితకు నిది యనుచు బయ
ల్గావించి తథ్యమిథ్యా
భావంబులు మీర లేరుపఱుపఁగవలయున్. ౨౨౧

క. నావుడును దథ్యమిథ్యా
భావంబుల కేమి నీకు భావింపఁగ స్వా
భావికమే యీయాకృతి
భావము నిజ మెద్ది యీప్రపంచమునందున్. ౨౨౨

క. నీవ ట్టురువడ నొకట్టే
జూపి యొక తెగరవ్వ మడఁచుచున్ వలయుగతిం
బ్రాపింపవచ్చు భోగము
నీపుణ్యం బినుమడించి నేఁడు ఫలించెన్. ౨౨౩

ఉత్సా. అనుడు నోమహాత్మ పెద్ద లైనవారిఁ దడవుగా
నునిచి యిట్టు నట్టు పలుక నొప్ప కేమి వచ్చునో
చనుఁడు నిలుప వెఱతు ననినఁ జనియె నాతఁ డట్ల యా
ననుచు నుచితలీల నుండు మనుచు నల్ల నవ్వుచున్. ౨౨౪

సీ. అర్ధేశనందనుఁ డంతట నెప్పటి
తనపువ్వుఁబోఁడికై దండ గొనుచు
నిది యెంత లేదు నెమ్మది నిట్టివిఘ్నముల్
గుఱిచేసి మన కేలి మఱవ నేల
రమ్మంచు రెండవరంభఁ గనుంగొని
నీ వెంత నేర్పులు నెఱపి తేని
మాయలే యని తోఁచు మాకుఁ గావున నీదు
సత్య మెఱింగింపఁ జాలినట్టి

గీ. సాక్షిఁ జెమ్మ్మ పొమ్మని తిరస్కారసరణి
దోఁపఁ బలికెఁ దాతాఁకలికదుర్నివార
మారకేళీకుతూహలమహిమచేత
నెచటి కేనియు నపుడు దా నేఁగఁ దలఁచి. ౧౧౫

ఉ. ఆసుదతిం గనుంగొని తదంగన యప్పుడు హెచ్చినట్టిపే
రీసున నీసడించుచు నొకించుక నీకును సిగ్గు లేదొకో
దోసము గాదె యిద్దఱు వధూవరు లేకత మున్నచోటికిం
డాసిన నిట్టియాసలఁ గడంగిన నే మని చెప్ప నాపుడున్.

వ. అరంభ యమ్మాటకు నలిగి రోషకషాయితవీక్షణంబుల నా
పక్ష్మలాక్షి నీక్షించి. ౧౧౬

శా. ఓసీ నీకొఱగామియే యిది నిజం బూహింప కిట్లంగజ
వ్యాసక్తుం డగునాథుచేష్టితముగా నైనం గుబేరుండు లేఁ
డో సుత్రాముఁడు లేఁడొ పద్మజుఁడు లేఁడో ధర్మపుంబ్రాపు లే
దో సత్యంబుచు నిల్పు నింతన కడుం బ్రమిళ్ళంగ నీ కేటికిన్.

క. అనిన విని నాయకాదర
ఘనగర్వము నిరసనంబు కడుఁ జిత్తములోఁ
దనరఁగ నప్పలు కించుక
యును నైకొన కవ్వధూటి యుద్ధతిఁ బలికెన్. ౧౧౭

క. అఱపు లుడిగి పో పో నీ
యఱచేతం బడ్డ వచ్చినప్పుడు మమ్ముం

గఱచెదవుగాని తగునెడ
మొఱ యిడు మఱి యెట్టిసేవనములు విని యెడినో. ౨౩౦

వ. అనుటయు. ౨౩౧

క. కానిమ్ము వేగిరింపకు
నీనుదుటనె బ్రాస్త వ్రాడిచనే యేదైవం
బైనను విన కిప్పుడ యిదె
నానిజ మేర్పఱచి నీ కొనర్చెద శిక్షల్. ౨౩౨

వ. అని పలికి యచ్చోటు వాసి కొన్నియడుగు లరిగి యంతటం
దనకోపంబును మించి దీపించుప్రియవియోగదర్పితానల్ప
కందర్పహేతిఘాతజాతచేతస్తాపంబున కోపక యాపదంతి
కడుం గృశించి గళితకంకణ యగుచు నిలిచి యొక్కయుపా
యంబు చింతించి తిరిగి వచ్చి యిట్లనియె. ౨౩౩

క. నీ విచ్చో మెఱియుత పై
కావరమున వలసినట్లు గయ్యాళింపం
గా వెఱచి పేదమొఱగా
నే వీరిని వారిం దగిలి యేల వచింతున్. ౨౩౪

క. నీవును రా ర మ్మిప్పుడు
దేవసభం దేఱి యేంగుదెంత మనుచుం జా
నావనజాక్షిని డగ్గఱి
తీవరముచే గొంగు వట్టి తిగిచెం గినుకన్. ౨౩౫

చ. తిరిగిచిఁ జూచితే విను మదిం గణియింపక యొ తక్కెసం
వెగియె భయంబు దక్కి పెనుప్రియమ్మునఁ దీక్షగాక మానిలో
మగువను యీ గణాళి ప్రథమంబు వ్రోల్చిన తత్ప్రకాశ
యీ, పగిది ఫలించె నంచుఁ బ్రియుఁ బల్కఁగ కెంజడి సం
భ్రమించుచున్. ౨౩౩

క. పలికిన మన కేమీ విబు
ధులసభలో పలన తనదుమాడఁగ నెల్లం
దెలిపి తగుశిక్ష చేయుద
మలిగి యిపుడు పదర నేల యని యతఁ డాడెన్. ౨౩౪

గీ. అంతఁ బ్రతిరంభ చూచి నీమాహాత్మ్యమున
నింత యుండిన నీసత్య మెఱుఁగవలయుఁ
దిరుగఁబడినచు వినఁడఁ జా దేవసభకుఁ
బద మనుచు దానిఁ గూడి పోఁ గదలుటయును. ౨౩౫

వ. కొంత చింతించి యతఁ డంత యతని కిట్లనియెం. ౨౩౬

సీ. అప్సరస్త్రీలలో నగ్రగణ్యత్వంబు
జగదుపశ్లోకితంబుగ వహించి
యూర్వశీ మేనకాద్యుత్తమస్త్రీలు రా
వమ్మ పోవమ్మ నా నతిశయిల్లి
యెన్నండు నెచ్చోట నేవారిచే వ్రేలఁ
జూపించుకొనక ప్రస్తుతికి నెక్కి

నలకూబరుండు ధన్యతరుండు నాగలు
వతసంబుచే నీకు వన్నె దెచ్చి

గీ. యొప్పునే యింకఁ గడపట నిప్పిశాచి
నాకు సరిచేసికొని దేవలోకసభను
నీవుసూ నీవు సుమ్మని యేవిధమునఁ
గలహ మాడెద నిది నీవె తలఁచి చూడు. ౨౮౦

క. కోపము పాపమునకుఁ బ్రా
ప్తిపెనుదగవునకుఁ దగఁగ నేతిట్లాటల్
ప్రాపించునో పడంతుల
కోపురుషశ్రేష్ఠ యవియు నొకబ్రదుకు లే. ౨౮౧

వ. అదియునుం గాక. ౨౮౨

క. రంభకు నహాహా యొకప్రతి
రంభ గలిగి తిగిచి తెచ్చె రచ్చల కని సం
స్తంభింపనీరు హాస్య
రంభణ మీహాహారు నిర్జరవిటుల్ నగుచున్. ౨౮౩

క. నానడకలకును యోగ్యము
కానిది యిపు డిచట నైనగలహము బ్రదు కౌ
స్థైన నగుఁ గాని యిఁక నీ
యాన ధరణి విడిచి దివికి నడు గటు వెట్టన్. ౨౮౪

క. ఈకలహ మప్పుడ వినఁబడు
నాకంబున సురలయానసము లేగతి నా
లోకింతుఁ దెగినఁ దెగనీ
నాకు మరుఁడు నిన్ను నిలు మనన్ రాకునికిన్. ౨౭౫

వ. అనుడు రెండవకొమ్మ యమ్మాట లాకర్ణించి యోకాం
తుండ యీకాంత నేర్పు చూచితే వేల్పులకడకు నేతెంచినఁ
దనమాయ బయటంబడు నని యెడుతలంపున రాఁగూడక
సురలయానసంబు లేగతి నాలోకింతు నని నాకగమనంబు
పరిహరించె నందును షరణి విడిచి దివికి నడు గటు వెట్ట నని
తొడిఁబడ నీమీఁదియాన పెట్టుకొనుట వివేకింప ఖేచర
త్వంబుకలిమియు సంశయంబ యింతతడవు ప్రియకాంత
యనుచు నెట్లు నమ్మితని పల్కిన నది వివేకమార్గంబ యగు
నని నలకూబరుండు తద్వాక్యంబులకు నిరుత్తరమై యున్న
తనదండ చెలువ నుండ నీక యోసి మాయలాఁడివిగదే యని
మెడవట్టి పాయంద్రోయుటయు నదియు సందుగా నాయిందు
ముఖి యందంద దట్టించి యిట్టివెడ నేఁతలచేత నాథుని కెడ
సేసి చేతోజాతహేతిఘాతంబులపాలుపఱచి తని పలికియా
తరళాక్షిని హేతిఘాతనిమిత్తంబుచేతన కాయవియోగంబు
నొందుమని శపించె నలకూబరుండును దత్కాలగుణంబెట్టిది
యోకాని యోఁగాములు వివేకింప లేక యిది యిట్టిశాపంబు
నకుఁ దగు నని పలికి యోసి నీవే రెడ్డి యెట్టిదానవనియడిగె
నప్పుడు తత్ప్రతిరంభ సైరింపక. ౨౭౬

శా. ఇంకాఁక న్నినుఁ జేరనీక నను న ట్లింతే మనోజవ్యథం
గుం దం జేయుట చాల కేమి డిగెదీ గొంటున్వృథా యంచు నా
కందర్పత్వర గానలే కనుచు నాకంజాక్షిఁ బోఁద్రొబ్బెఁ దా
నెంచు న్నిల్వఁగనీక పేరలుకతో నెంతేఁ గడుం దవ్వగన్.

వ. అని చెప్పి మహాసిద్ధుఁ డాసుముఖాసత్తి కిట్లనియె. ౨౪౮

గీ. అట్లు పోఁద్రొబ్బుటయు నతఁ డాత్మ నిచ్చ
గించుకొని యుండెఁ గాని తా నెంచఁడయ్యె
రంభ మహాంగాము లాప్రతిరంభ మీఁది
ప్రేమఁ గాముకుల్ నూతనప్రియులు గారె. ౨౪౯

క. అనుటయు నీ వం దేయుం
తిని సత్యపురంభ యనుచుఁ దెలిసితి వాలా
గున భంగ మొందె యూరక
చను టరయఁగ నాయ కపటసతి కావలయున్. ౨౫౦

క. త న్నట్లు పలికి ద్రొబ్బఁగ
మిన్నక చన నంత నోరు మొగయె యది యా
ము న్నాడినమాటలబిసు
నెన్నఁగ నిది గనియె యతఁ డుపేక్ష యొనర్చెన్. ౨౫౧

క. అది యట్టిద కానిమ్మా
తుద చెప్పుము సిద్ధపురుష తొల్లి యెచటఁ గ

న్నది విన్నది గా దద్భుత
మిది వినవలయు నన నాతఁ డిట్లని పలికెన్. ౨౧౨

సీ. ఇటమీఁద నింక నొక్కటి యద్భుతము విను
మోపయోజానన యోపడంతి
నాకీతి నెంతయు దూరంబుగాఁగఁ బో
ద్రోబ్బి యే తెంచి యాతోయజాక్షి
ప్రియుఁ జూచి మగవారిప్రేమ లిట్టివి గదా
యెట్లు నమ్మఁగవచ్చు నిచ్చలోనఁ
బ్రాణేశ యటు దండవాసినమాత్ర నీ
ద్రిమ్మరి నెచ్చోటఁ దెచ్చుకొంటి

గీ. నిన్ను నేమన నున్నది నిరభిమాన
గుణత నినుఁ జేసున న్ననుకొనుట గాక
నాకునా యున్నిపా ట్లంచు నాకులమతి
నడలెఁ గన్నులఁ బొటపొట నశ్రు లొలుక. ౨౧౩

చ. అడలిన నాదరంబునఁ దదశ్రుజలంబులు కేల నొయ్యనం
దుడుచుచు నాయెడంగలదెదోస మొకింతయు నెంచిచూడనో
పడఁతుక దాని నీవ యనుభ్రాంతిఁగరం బిటులాచరించి యే
ర్పడినఁ బరిత్యజించితిని బట్టఁగరా దిదె తప్పుగా మదిన్.

మ. అని యింతిన్నలకూబరుం డురముతోహత్తించుచున్దుఃఖమా
ర్చి నికుంజంబునకున్ రతిక్రియకునై చేర్పంగ వేఱొక్కఁడం

తన వచ్చెన్నలకూబరుం డచటికి న్నారూపముం దాల్చి వం
చన నెవ్వాఁడుర చేరినాఁడఁట మరాశన్ రంభనంచు న్వెసన్

గీ. ఇట్టు వచ్చినఁ గనుఁగొని యేను మిగుల
నుల్లమున వెఱఁ గందితి నొకటివెనుక
నొకటి రాఁజొచ్చె మాయ లీయుర్వి మహిమ
తెలుఁగు గాదుగదా యని ధృతి చలింప. ౨౫౬

సీ. అక్లేఁగు దెంచుచో సతని గన్గొని రంభ
బెదరు నాశ్చర్యంబు మది జనింప
విభున కిట్లనియె వల్లభ యిది యొక్క మా
యాప్రపంచము చూడు మద్భుతంబు
నీదు రూపముఁ దాల్చి భేద మొకింతుక
యును లేక కాన్పించుచున్న వాఁడు
తనదు రూపము నీవు ధరియించినాఁడ వం
చున్న వాఁ డిది గెల్వ యుక్తి చెపుము

గీ. యపుడు నారూపుతో నది యన్ని వెతలఁ
బెట్టె నది గడచితి మన బెట్టిదముగ
నిపుడు నీరూపుతోడ వీఁ డేఁగుదెంచె
దిరుగఁ డొకమాత్రమున వచ్చుబిరుసు చూడ ౨౫౭

క. మనయభిమత ఖేలనములు
మనమున నైరింప కెన్నిమాయ లకట యే

దనుజుఁడొకో మాత్సర్యం
బొనరఁగఁ జలపట్టి పన్నుచున్నాఁడు కడున్. ౩౫౮

వ. అని పల్కుచుండ. ౩౫౯

శా. అంతం జేరఁగ నేఁగుదెంచి యతఁడో యబ్జాక్షి యేమంచువి
భ్రాంతింబల్కెదు కల్లయు న్నిజము నీడ్వా టొందఁగానిష్ఠు నీ
కాంతు న్నన్నుఁబరిగ్రహింపుము మహాకారంబునీఁడెవ్వఁడో
యెంతే నొప్పఁగఁ దాల్చెవంచితవు నీ వేతన్మహామాయచేన్

మ. మది నామాటలు నమ్మవేనియునిఁకన్ స్మష్టప్రజన్ ధైర్యసం
పద పెంపారఁగ దవ్వుల న్నిలిచి యోపద్మాక్షి వీక్షింపుమే
నిదె ఖండించెద వీని మాయకమహాహేతిప్రకాండంబుచేఁ
దుద శోధించెదుగాని నీకుఁగలయుక్తుల్ మీఱ నాసత్యమున్

చ. అన విని చాలఁ దల్లడిలి యామృక నాయకుకంఠమున్ ర
యంబునఁ దనకౌఁగిటం బొదివె భూరికృప న్ననుఁ గావ రే
ప్రియున్, మనుపరె వేల్పులార యొక మాయపు రక్కసుఁ
డాక్రమించి తాఁ, దునుముచు నున్న వాఁ డలుకతోడ నిరా
యుధు నంచు నేడ్చుచున్. ౩౬౨

చ. అది గని వాఁడు నవ్వి యిది యారవి వేకముగట్టిగాఁగన
న్నె దనుజుఁ జేసితే ముగుద నీవు దలంకకు నేసి రాయుధున్
మదమతి పాఱువానిని బ్రమత్తుని జంపెదువాఁడఁగాను నా
కెదిరించి నిల్చునో యనుచు నీతనిఁ ద్రుంచెద నంటినిత్తరిన్

వ. ఎదిరించి నిల్వ నోపు నేని తన కైదువెచ్చుట నున్నది తెచ్చు
కొ మ్మను మోకొమ్మ నెమ్మనంబున నితండ నిక్కపునల
కూబరుం డనియు యుద్ధంబున జయాపజయంబు లెంచినట్లు
రావు తోడింబడ నితని కొక్కటి యయ్యెనేని యే నేమియు
గుదాన ననియు విచారించితేని నితనితథ్యమిథ్యాభావంబు
లేర్పడునందాఁక నేనును యుద్ధంబునకు వేగిరింపక సహిం
చెద నింకను మాయిరువుర వాక్యప్రకారంబులు వినియు నీ
వెఱింగినపూర్వరహస్యంబు లడిగియు మఱియు నుచితమగు
తెఱంగులవలన మాకపటాకపటవర్తనంబులు దెలిసికొను
ము నాకుం బ్రియవనిత వైననీవు నాయెదుటన యిట్లు పరు
నికంతాలింగనం బొనర్చి యుండ నిచ్చలోన మచ్చరంబు పె
చ్చుపెరుఁగక యుండదు పెచ్చుపెరిగెఁడుమచ్చరంబు సత్యా
సత్యవివేచనపర్యంతంబు నిలువ కెట్లొనర్చునో యెఱుంగ
రాదు కావున నాత్మహితంబుఁ గోరితేని యతని విడిచి యెడ
గలుగ నిలిచి నాపలుకులు విను మనిపలికిన. ౨౬౪

క. ఆచెలువ తనదుప్రియునిం
గాచుకొనఁగ నప్పు డదియె గతిగా మది నా
లోచించి చూచి మఱి త
ద్వాచాగతి నతని కెడగఁ దాఁ జని నిలిచెన్. ౨౬౫

క. అతఁడు నోతొయ్యలి యిపు
డీతనియీకత్తి గిత్తి యేను గణింపన్

భీశీలకు మఱన్న మానవు
భీతప్రకృతి వని యొప్పెఁ బ్రియ యటు చనఁగన్. ౨౨౩

శా. ఆరీతిఁ గడకేఁగి తా నిలిచి ప్రేమాచత్కటాక్షంబులన్
ఘోరాసూయనిరీక్షలన్ వరుసఁ గాంతుఁ దత్సమాకాంక్ష
న్నాకీరిత్నము చూచుచుండెనెచటన్ వ్యక్తంబులత్యుజ్జ్వలా
కారశ్రీసమతల్ జనించు ననురాగంబుల్ మమత్వంబుచేన్

సీ. రెండవనలకూబరుం డంత రంభఁ గ
న్గొని చెల్వ భావించుకొనుము నీవ
యమరేంద్రుఁ డంప నిం దనుగుదెంచితికద
మణికంధరునితపోమహిమఁ జెఱప
నతని నేచెట్లగట్టితి పేతఁ జెచ్చోట
లంకించుకొనియె నలంఘ్యమైన
విరహతాపంబునఁ బొరలుచు నీరాక
కెదురు చూచుచున్నయే నటుండ

గీ. నకట సురకార్యవిఘ్న మో యనుభయమున
వెంటరాలేనిపాప మివ్వేతలు దెచ్చెఁ
దేరకాఁ డిట్లు నిన్ను భ్రాంతిని బొరల్పఁ
బాసఁ జేయంగవలసె నే భర్త ననుచు. ౨౨౪

మత్త. వెంట వచ్చిన నీవు నాపయి వేడ్కఁ జిక్కి తపఃక్రియల్
గెంటఁజేయ నెఱుంగకుండినఁ గీడు వాసవు చేత నే

వెంట రా కటు నిల్చినన్నవింటివానికిఁ గోప మిా
రెంటఁ జింతలు కొంతప్రాపద్దానరించినం బెరుపేఁకుగాన్.

మత్త. అంతఁ గంతునిపంత మెంతయు నంతకంత కనంతవి
క్రాంతిఁ బర్వఁగ నోర్వ కెట్టిటుకానియింద్రునియల్కపై
రింతు నంచును సాహసం బొనరించి యే నిటువచ్చితిం
గొంత వెండియు నింద్రు నెంచుచుఁ గొంచితి న్నినుడగ్గఱన్

చ. తపసి తపఃక్రియల్ చెఱిచి దైవతకార్యము నిర్వహించి నీ
వెపుడెపుడేఁగుదెంతు నిను నెప్పుడు కౌఁగిటఁ జేర్తునంచు నే
నపరిమితాశ నోజలరుహాసన యివ్వనిచేరువం బ్రయా
సపడుచు నిల్చుకొంటిఁ బికసంచయపంచమవంచితాసువుల్

క. ఇక్కడ నిను పీఁ డెవ్వఁడొ
యిక్కరణిన్ మోసపుచ్చి యేలుకొనంగా
నక్కట ఎలవనిశంకల
నక్కడ నేఁ బొడుకాపులాగతి నుంటిన్. ౨౭౨

ఉ. ఇంతకుమున్ను నారదమునీశ్వరుఁ డచ్చటి కేఁగుదెంచి నీ
వెంతయు మన్మథార్తిఁ బడి యేమిటి కిచ్చటనున్న వాఁడవో
భ్రాంతుఁడ నీదురూపమున రంభ నొకం డవలంగరంబు వి
భ్రాంతిని ముంచుచున్వివిధభంగుల నేలుచునున్న వాఁ డసన్

క. విని వచ్చితి నేనమయం
బున నేగతి నందుకొనియెఁ బొలఁతుక యితఁ డీ

తని తెలుఁగుఁ జెప్ప మన నే
మని చెప్పిన నను జూచె నది ప్రియ మొగినన్. ౨౭౪

తే. చూచుటయు నేమి చూచెను శోకనాగి
నిన్నుఁ జెందినపాల్లెల్ల నన్నుఁ జెంద
కుండునే నాఁటియుల్లనారదోక్తి యరయ
నాఁడు సీతోడ నమ్మిన నాయకుండు. ౨౭౫

క. నినుఁ బోలువనిత సీకును
వనజముఖీ యితనిఁ బోలువాఁ డితనికి నెం
దును గలిగి కలంచునో యి
ట్టినిగాఢపుసొంపుచుదముకోవులు చనునే. ౨౭౬

క. అని పలికెఁ గాదె యని వృక
చనునే మైనను లతాంగి శంకింపకు నీ
మనమున సీతని నిప్పుడు
తునిమెద నాఖడ్గమునను దుర్గమలీలన్. ౨౭౭

వ. అఖడ్గం బప్పుడల్లయచటి కేగి నికుంజంబునం బెట్టినవాఁడ నదె
తెచ్చుకొనియెద నని పోవం జూచినఁ దత్ప్రతిభటుండు సకిం
తబీరంబు గలిగినం బోవు దూరంబు చేసి యిటు నటుం జన
నేల నిరాయుధుండ నంటేని నేను నాయుధంబిదె విడిచితి
నని విడిచి యడ్డంబుగా నడిచిన బెడిదంపుటీరసంబును వీరర
సంబును ఘోరంబు లగుచు నుల్లసిల్ల మల్లయుద్ధం బాయిద్ద

అసుం దగ్గయుం బ్రవర్తిల్లెనప్పు డొండొరులయుద్దండదో
ర్దండచండాస్ఫాలనాభీలఘోషవిజృంభణంబులు కుంభినీధ
రగహ్వరసముద్ధతప్రతిధ్వానంబులచేతనినుమడించి ప్రళయ
జలధరవర్గనిర్గళితంబు లగుబలుపిడుగులమ్రోఁత ననుకరింప
నిశ్శంక నిరంకుశా హంకార హుంకార గంభీరా రావంబుల
యార్భటులునిర్భరసముద్భటంబు లై దిగ్భిత్తులఁ బిక్కటిల్లు
చు బ్రకటింప నొక్కరొక్కరిమిక్కుటపు విక్రమంబులపె
కుక్కవలెక్కఁగొనియక్కజపుఁబేరుక్కున మిక్కిలి పేర్చుని
చ్చలపుటగ్గలికలఁ దగ్గుమొగ్గు లేక డగ్గఱి యాగ్రహంబు
నెఱప నొడ్డారించుచు గడ్డుఱికనీక యడ్డంబుగా నొడ్డుకొని
యెదునెదిరిపిడికిలి పాయం దట్టి బెట్టిదంపుటురువడిం దోడిం
బడఁగఁ దీసి కీలాగరిష్ఠనిష్ఠురముష్టిఘాతప్రయోగ నై పుణం
బుల దీపించుచుఁ గోపంబున నేపుచూపెడునాటోపంబుల
నాఁపరాని యనూనంపుబిరుసునుం బరుసఁదనంబును హె
చ్చఁజెచ్చెరఁజొచ్చి పట్టికొని హెచ్చరికం గచ్చు వదలక పె
ఱఁగెడియచ్చలంబులు బలంబును బ్రబలంబుఁజేయ గళంబు
ల ముంజేతులిడి పెడమఱనొక్కి త్రొక్కివిఱిచి పడవైచియుఁ
బడవైచిన విడువక తోడన పరునిం బడందిగుచుచు డిగిచిన
బిగివదలక పయింబడి కదలమెదలనీక పొదివిపట్టుచుఁ బట్టిన
నిట్టట్టు పెనంగి పట్టు వదలించి కరంబుల నురంబులనడిమికి
ముడించి యెడముకొని బడిబడిం బొడుచుచుఁ బొడిచినఁ

బోఁడఁబనీక కడిందికడిమి నడంగఁ బట్టి పగతుచేతులు తో
డల నిఱికి పరాక్రమించుచుఁ బరాక్రమించిన విక్రమంబు
దక్కక వెనుకటిదట్టికట్టు పిడికిటఁ దోడికి యెత్తి తెఱపిగొని
పఱపి మోఁకాళ్లు వక్షస్స్థలంబుల నాని వెలికిలఁ ద్రెళ్ళ బిళ్ళ
మీఁటు గాఁ జిమ్ముచుఁ జిమ్మిన మమ్మురపు వేగంబుతోడఁ
దోడన లేచి పైఁ బడఁ గడంగిన నెడ యూఁక పదంబులు చాఁ
చి యెదురొడ్డుము నఱిముఱి నొక్కింతతఱిఁ గని యద్భుతర
యంబున దిగ్గన లేచి మెడ యొడిసిపట్టి గ్రుడ్లు వెలికుఱుక
నొక్కుచు నొక్కినఁ జిక్కువడక యొక కేలఁ గోకకట్టు నొక్క
కేలఁ దోడయుఁ బట్టి కూలవైచి మఱియు మల్లచఱచి క్రమ్మ
ఱ లెమ్ము హుమ్మని గర్జిల్లుచు గర్జిల్లిన నూర్జితరయంబున
మగుడఁ దలపడి పౌరుషంబు సేయుచు వేడియుఁ బాయు
చు లాయుచు డాయుచు ననేక ప్రకారంబులఁ బోరుచుండె.

ఆ. అట్టియెడను బచ్చపట్టుదట్టీచేత
నొప్పుతనదుప్రియుని నుజ్జ్వలంపు
ఠీవి నెఱపుచంద్రకావిదట్టీచేతఁ
బసుని గుఱుతెఱింగె సురవధూటి. ౨౭౯

క. ఇక్కరణి నించుకంతయు
నెక్కువతక్కువలు లేక యిరువురు సరిగా
నుక్కునఁ బోరాడి శ్రమం
బెక్కుడుగాఁ జేసి నిలిచి రెడగా సంతన్. ౨౮౦

ఉ. రంభయు వారిరూపు గని బ్రాఢియుఁ దుల్యతఁ బోల్చి సంశ
యా,రంభ మొనర్ప నెవ్వరిఁ జిరంబుగ నమ్మ కహో నిలుం
డు సం,రంభము మాని యే నడుగు ప్రాక్తనవర్తన మొక్క
టిన్ రహ,స్సంభవ మైన దాని వయస న్వచియింపుఁడు మీ
ర లిత్తఱిన్. ౨౮౧

క. దాసన్ సత్యాసత్యత
లే నామతికొలఁది నిశ్చయించుకొనఁగ నె
వ్వానికి నెయ్యది యుచితం
బానియతి నతండు పోవు టర్హం బనియెన్. ౨౮౨

వ. అని యావనిత యామాట నియ్యకొనువారల నిద్దఱం బాయం బాయఁ బిలిచి యొకఁడు వినకుండ నొకనితోడ మనకుఁ దొల్లి కళాపూర్ణుం డనువాని ప్రసంగం బెచ్చటఁ గలిగెఁ దత్ప్రకారం బేమి నీవు వింటి వని యడుగుటయు నందు ద్వితీయుండు దానికి సమ్మతంబుగా నుత్తరం బిచ్చెఁ బ్రథముండు వెలవెలంబాఱుచు నూరకుండె నయ్యతివయు నతనిం జూచి కటకటా యిందాఁక నేను నిన్ను నిక్కపుఁ బ్రియుండనుచు నమ్మియుండితి నీవ కపటరూపధరుండవే యని యద్భుతంబును జుగుప్సయు భీతియు నాకారంబున దీపింప నతని విడిచి యితరునిం బరిగ్రహించె నతం డమ్మాయావి నాలోకించి యతని నల్పావశిష్టాయువుగా శపియించె నప్పుడు రంభ యక్కపటవర్తనుం జూచి నీ వెవ్వండ వెవ్విధంబున

నిట్టిరూపంబు ధరియించి నన్ను వంచించి తని యడుగుట
యు సత్యనలకూబరుండు. ౨౮౩

సీ. ఇందాఁక నిను జేరనీక నన్నిట్టుల
యించుట చాలక యింక నిలిపి
వాని నే మడిగె దెవ్వఁడు గాక నీకేమి
యిది కాకదంతపరీక్షసుమ్ము
నామన్మథార్తి యెన్నఁగ వలదే చాలు
రా ర మ్మటంచు నారంభ నపుడ
తోడ్కొని చనియెను వేడ్కతో మోముఁదా
మరవికసింపఁగా సురపథమున

గీ. నంత నితఁడు చింతతో సంతసింతఁ
గొంతవడి నిల్చి దీనతఁ గోమపు దఱుగఁ
జనియె మణికంధరునిపర్ణశాల పిశకు
నల్లనల్లన మిక్కిలి నలసగతిని. ౨౮౪

వ. అట్టియెడ ముష్కరుండు తనకేళికానికుంజంబునం బెట్టిన నా
పట్టెంబుఁ బుచ్చుకొని తత్సంతోషంబున నుబ్బుచు నిచటికి
వచ్చితి నిది యిచ్చు నప్పుడు మద్గురుండు నాతోడ దీని నె
వ్వరిఁ వ్రేయం బూనితి నవశ్యంబును నారిని వధియింపక మా
నదని యానతిచ్చినవాఁ డేను నిమ్మహాయుధంబు కలభాషి
ణికంఠంబు వ్రేయ నట్లు పూన్చితిం గావున నప్పటికిఁ దప్పి

చనియు మీఁదట నవశ్యంబగు నని పలుకుచు నంతం గల
భాషిణిం జూచి కడమపలుకక తక్కుటయు నాకలభాషిణి
యతని నీక్షించి సంకోచం బేల భవితవ్యతావశంబునఁ గా
నున్నయర్థంబు కాక మాన దనుటయు నమ్మాటకు మెచ్చు
చు నతండు. ౨౮౫

క. నీవు వివేకధురీణవు
గావున నిమ్మాట యంటి గాక యవశ్యం
భావి యగుదుఃఖమును జను
లే వాక్రువ్వంగ నిజము నిష్ఠుర మెందున్. ౨౮౬

గీ. ఇంక నీవృత్త మెఱిఁగింపు మేను బలిమిఁ
బట్టి మొఱవెట్టునిను డించి పాఱిపోయి
క్రమ్మఱఁగ వచ్చి మఱి నిన్నుఁ గాన నెచట
నుండి తది మొదలొ్కని చెప్పు ముదిద యనిన. ౨౮౭

శా. మేఘాంభోనిధికామధేనుసురభూమీజాతచింతామణి
శ్లాఘాలంఘనజాంఘికత్వసముదంచద్దానలీలాసఘం
టాఘోషానిశఘోష్యమాణపరిపూర్ణశ్రీకటాక్షోదయ
ద్రాఘీయోఘనసంపదూర్జిత యనంతప్రాభవస్ఫూర్జితా.

క. కంజముఖీలోచనజీ
వంజీవాజీవ మృదునవస్మితశోభా

మంజులముఖచంద్ర సదా
రంజితవిద్వత్కవీంద్ర ప్రణుతోపేంద్రా. ౨౮౯

స్రగ. నిర్వైరామధరణీభరణాంతా గర్వితారాజయకర్మవిశాంతా
సర్వదిక్చరవిశంకటకీర్తీ శర్వకీరమణసన్నిభమూర్తీ. ౨౯౦

గద్య. ఇది నిఖిలసూరిలోకాంగీకారతరంగితకవిత్వవైభవపింగళి
యమరనార్యతనూభవసౌజన్యధేయసూరయనామ
ధేయప్రణీతంబైన కళాపూర్ణోదయం బను
మహాకావ్యంబునందుఁ
దృతీయాశ్వాసము.



కళాపూర్ణోదయము

చతుర్థాశ్వాసము.

శ్రీ సౌభాగ్యవిభూతివి
లాసాలంకార నిత్యలలితాకారా
భాసురయశఃప్రసూనసు
వాసితసకలాశ కృష్ణవసుధాధీశా. ౧

వ. అవధరింపుము. ౨

సీ. ఆవధూమణి నవ్వి నావర్తనము నీవ
చెప్పితి వింక నేఁ జెప్పఁ గలదె
గురుసత్త్వుఁ డగునలకూబరుచేఁ బట్టు
వడి నీవు ననుఁ జూపఁ గడఁగి యట్లు
వచ్చుచో నెదురుగా వచ్చినరంభ నేఁ
జుమ్ము నిన్ విడిపించి యమ్మెయిఁ జని
యభిమతంబైన యట్లాఁగజలీలావి
హారంబు సలిపితి నంతలోన

గీ. నరుగుదెంచినయదియ సుమ్మాద్యరంభ
యారమణిఁ బ్రాణవిభుదండఁ జేరనీక
యవ్విధంబునఁ బోరాడి యంతమునను
దద్గతిని శాప మొందినదాన నేన. ౩

చ. అన విని వార లందఱును నత్యధికం బగువిస్మయంబునన్
మునుఁగుచు నెట్టిటూ చెపుమముద్దియ యేగతిఁ గల్గె నిట్టి రూ
పును ధరియింప నేర్చితివి పొందుగ నెమ్మియి సుందరాంగి వా
యనఘుని నట్లు గూడఁగఁ జిరాభిమతం బిఁక నీకు నాప్రభున్

సీ. ఆకాంత సిద్ధు నాలోకించి నిన్ను న
వ్వేషమునఁ దలఁచెడు వేళఁ దనదు
ప్రాణేశు వెంటన యారంభ గదలి తా
నేతెంచినంతట నిట్టి యొకటి
యెదురుగా వచ్చుట కెంతయు శంకించి
యటముందు పోవక యచట నిల్చె
నప్పుడే నీక్షించి యదియ వచ్చిన యట్లు
గాఁ దదాకృతి గట్టిగాఁగఁ దాల్చి

గీ. వచ్చితి నతండు నినుఁ బట్టి తెచ్చుచోటి
కాచెలువ రాక మసలుట నుతలి కెఱుక
పడక యునికి నాకృతి వేషభాషణాదు
లాగతిన యున్కి నాచేత లమరె నట్లు. ౫

గీ. ఆచెలువరూప మెట్లట్ల యగుచు నుండఁ
దాల్చునేరుపు మున్నొకతఁడని నాకు
నారదుం డిచ్చె నదియు వినంగఁబడియెఁ
గద యతఁడె చెప్పె నీకు మాకలహవేళ. ౬

క. అమ్మెయిఁ జెప్పియు నతఁ డపు
డమ్మాయయారంభ యిది యటంచు నను బ్రకా
శమ్ముగఁ జేయక కారు
ణ్యమ్మున మన్నించె మన్ముఖాకృతిఁ గనుచున్. ౭

వ. అది యెల్లఁ జెప్పనేమి గడపట నట్టిశాపంబునకుఁ గారణం
బైనయారూపు రోసి యది యంతయు నుజ్జగించి యవశ్య
భోగ్యం బైనతచ్ఛాపఫలం బిద్దేవిసన్నిధి ననుభవించినఁ బరో
పకారం బగు నని వచ్చితి నని చెప్పి కలభాషిణి యమ్మణి
స్తంభున కి ట్లనియె. ౮

తే. నీదుగురుఁ డన్నయట్ల నీనిశితఖడ్గ
మవితథోద్యమ మగుట సువ్యక్త మయ్యెఁ
దిరుగ నన్నును నిన్నును దెచ్చె దైవ
మిచ్చటికి ధన్య నైతి నీయిష్ట మొందు. ౯

చ. అవి యటులుండె నాపడుప్రయాసము లూరక పోక యుండన
ట్లాదవెఁ బ్రియు స్భజింపనని యుండఁగఁ జెప్పితినీవు దానికిం
గాద గలుగంగ సత్యనలకూబరుఁ డొక్కఁడు వేఁటవచ్చియా
తుద నతనిన్ శపించె నని తొల్లిటియాకపటాత్ముఁ డెవ్వఁడో

క. అన విని యేమియు మిక్కిలి
యనఁబోమెదుసుమ్ము తరుణి యట్లాగూపం
బున నున్నవాఁడ నేఁ జు
మ్మని మణికంధరుఁడు వల్కె నల్లన నగుచున్. ౧౧

వ. ఇట్లు పలికినఁ గలభాషిణి యాశ్చర్యంబు నొందుచు. ౧౨

క. విని నీ వపు డెట్లీరూ
పును దాల్చితి చెప్పు మని తపోహతి గావిం
చిన నేర్పుగంద రంభయు
ధనదసుతుఁడు గూడె ననిన తత్సఖు లెదుర౯. ౧౩

సీ. అన రంభ యిట్లు గూడినవాఁడ నేను యే
ర్పడ విను మట్లు తపంబు చేసి
మును నన్ను నడి గూడి తన రేమతజ్జ పూన
సము నలకూబరాసక్తి మగుట
ప్రకటంబుగాఁగ గోత్రస్ఖలితత్వంబు
చే నెఱింగించి నేను రోసి
దాని వీక్షించి యెందేనిఁ బోయెద నని
వీడ్కొని చనుచు నవ్వేలఁ బరతులఁ

గీ. దనియమిఁ దదాత్మరంజన దనరఁ గలయు
వలయు నని యంత మత్తపోవ్యయముచేఁ ద
దీయవిభురూపుఁ దాల్చి నే తిరిగి వచ్చి
పొసఁగఁ బల్కి రమించితిఁ బూర్ణరతుల. ౧౪

వ. అత్తెఱంగున నద్దివ్యాంగనతో రమించు చునికిం జేసి తత్ప్రకా
రంబున నొదవినసీతోడిక్రీడ లనుభవించి యమ్మాయారూ
పంబునకు సద్యఃఫలంబుగా నట్టిశాపంబుఁ దెచ్చుకొని యుం

తట బుద్ధిమంతుండ నై యప్పటిపర్ణశాలకుఁ జని యెల్లమా య లుజ్జగించి నాపేరెయు రత్నమాలికయుఁ బుచ్చుకొని యిచ్చటిమహిమలు తొల్లి యెఱింగిన వాఁడ నై యిం దేమి విశేషంబులు దొరకునో యని వచ్చితి నని చెప్పి నగుచు నిట్లనియె.

చ. నెలఁతుక రంభ పొందు విడ నేరక యెంతఘనప్రయత్నతన్
నెలకొని యే రమింప నది నీవయి తేమని చెప్ప నీవు న
త్యలఘుతరప్రయత్నపరత న్నలకూబరుఁ గూడఁ గోరి రం
జిలఁగ నతండ యే నయితిఁ జిక్కితి వెట్లును నాదుకోర్కికిన్

చ. జలజదళాక్షి యేను మునిశాపభయంబున నెందు నేరికిం
దెలివిపడంగనీక మది ధీరతఁ ద్రిప్పుదుఁ గాని నీవయిం
గలదుసుమీ తలంపు మనగానకళాభ్యసనంబువేళలన్
ఫల మిటు లొందె దానికిని భాగ్యవిశేషవశంబునం దదన్.

చ. అనుడుఁ గృతార్థనైతిఁ గుటిలాత్మకుఁ డెవ్వఁడుసన్నునట్లువం
చనమునఁగూడెనోయనువిచారము వాసెనునీదుపొందునా
కనభిమతంబె నీకుఁ దగ నన్నతలంపున నీతలంపు నేఁ
గనమినిద్రిప్పుదున్ హృదయకాంక్షనినున్మనుజూచువేళలన్

శా. నీసౌందర్యవిలాసభాసురతనూనిర్నిద్రసౌభాగ్యమున్
నీసంగీతవిశేషకౌశలము నీనిర్దోషనానాగుణో

ల్లాసంబు న్నను నప్పు డెంతపరమాహ్లాదంబు నొందెఁ జెలీ
యాసుద్దుల్ హృదయైకసాక్షికము లేమన్నన్ వృథా
యిత్తఱిన్. ౧౯

ఉ. ఆవిధి నుండు నంతట నొకప్పుడు నిన్నను జూచుచో మణి
గ్రీవుని పేరు దోఁచె మదికి న్మణికంధర యేకదేశనా
మ్యావగుణంబుచే నతని నాతనియన్నను మద్దిచెట్లుగా
దైవతమౌని తిట్టినవిధంబు తలంపునఁ బాఱె నంతటన్. ౨౦

ఉ. దానన గుండె గుబ్బుమన దా నెఱుఁగన్ విడిచెం ద్రవంగసం
గానుభవేచ్ఛ యొట్టిడిన యట్లు తదాదిగ నామది త్రిమా
మానితశీల యంతట సమంచితతాపకలాపరేఖ నొ
ప్పే నొకకొంతగల్గఁ గని యిచ్చఁ గుబేరతనూజుఁ గోరితిన్.

క. శాపభయంబున నెఱయఁగ
నీపై గోరికె మరల్చి నిధిపతిసుతు నే
పాపపువేళను జూచితి
నో పరుసాబ గేను మఱి కనుంగొన గుఱిగాన్. ౨౨

క. ఆయక్షతనయుఁ డని ని
న్నే యేఁ బొందితిఁ దుద ద్విసిర్మలభాగ్య
శ్రీ యే మని చెప్పెదుఁ బడఁ
బోయినఁ బూఁబాన్పునఁ బడుపోలిక యయ్యెన్. ౨3

ఉ. శ్రీయుత మైనదివ్యమణి చేతికి నబ్బఁగఁ బాఱవైచి త
చ్ఛాయయొకింతయున్కిఁగని చాలఁగ్రహించితిగాజుపూసకై
నాయవివేక మే మనుకొనం దుదఁ దన్మణి యబ్బె నన్నన
త్యాయతతత్సమాగమసుఖాప్తికి నోఁచమి నెంచి కుందెదన్

ఆ. ఇట్టిమాట లిప్పు డే నాడుకొనుటయు
ననుచితంబు వారవనితపలుకు
లిచ్చకంబు లనక యెవ్వరు నమ్మెద
రదియుఁ గాక దృష్ట మన్యవాంఛ. ౨౫

వ. అని లజ్జాశోకంబు లడర నవనతముఖి యైనకలభాషిణిం జూ
చి మణికంధరుం డిట్లనియె నోయుత్తమవిలాసిని నిన్ను నితర
వారవనితలయట్లసత్యవాదినిగాఁ దలంప నంతవింతవాఁడ నే
నీపలికినట్లు నీకు మున్ను నాయందు గోరిక గలుగుటకు గుఱు
తొకటి యున్నది యది యెద్దియంటేని నారదుండు కడపట
నిన్ను నింటికి ననుపుచు నేను విన నీతోడ. ౨౬

గీ. కొమ్మ నీ వాత్మలో మును గోరినట్టి
కాంతు రంభామనోహరాకారుఁ డగుచు
మెఱయువానిని గూడి రమింపఁగలవు
నమ్ము పొమ్మంక నీభవనమున కనియె. ౨౭

క. నలకూబరుఁ గూడెద వని
పలుకక యట్లనిన సత్యభాషణుపలుకుల్

ఫలసిద్ధిని నరయఁగఁ దో
య్యాలి నను మునుప నీవు గోరుట సత్యముగఁ జగమునన్. ౨౮

క. ఆకోటిక శాపభయో
ద్రేకవిశేషమున నెఱయఁ బెను టరుదుగ నా
దోకామిని లోకమున వి
వేకింపఁగఁ గలవ యిట్టివియు నేకాకారన్. ౨౯

వ. రంభాసాన్నిధ్యశోభితాభినవవిలాసభాసురుం డైన నలకూబ
రునిరూపుస హర్తినట్టిచిత్తంబునకుఁ దదన్యుం బెట్టిది యైన
ను మఱి యింపు గామియుఁ జిత్రంబు గాదు పురుషులందు
నేకాక వేళగుణంబున నిట్టివి గలవు తత్ప్రకారంబెట్టి దైనది
యొకకథ గల దది పాపనాశనం బై యొప్పుచుండుఁ గావు
నఁ దాత్పర్యంబున నాకర్ణింపుము తన్మూలంబు మొదలు
కొని చెప్పెద ననియె యిట్లనియె. 30

సీ. కాంత యేఁ దొల్లి యనంతదేవవ్రతో
ద్యాపనకోటికై యనంతపద్మ
నాభునిసన్నిధానమునకు వచ్చితి
వచ్చి యచ్చటఁ గొంత బచ్చెదనగు
కవితచే నద్దేవు వివిధభంగుల నుతి
సేయుసత్కవుల నీక్షించి యిట్టి
సౌభాగ్య మేగతి సంభవించునో యను
వాంఛతో నచ్చటివారివలన

గీ. ఈమృగేంద్రవాహనసుద్దు లెల్ల వినుచు
నచటి కిద్దేవి యునికి యతిదూరాంతరస్థ
యగుటయు నెఱింగి యేతెంచి తగ శిలాక్షు
రోక్తసాహసవిధి నిష్ఠ నొంది తిరిగి. ౩౧

వ. అరిగి యద్దేవునియగ్రమండపమున. ౩౨

ఉ. అంతముగాఁగ గౌతమకణాదమతంబులు భేదవాదిసి
ద్ధాంతము జైమినీయ మురగాధిపశాస్త్రముఁ గాపిలంబు స
త్యాంతము నాకలించి యవి యాత్మలమెచ్చనిపాంచరాత్రరా
ద్ధాంతవిధాసమర్థనసమర్థకృతార్థమతిప్రదీప్తులన్. ౩౩

సీ. శ్రీమహితాష్టాక్షరీమంత్రజపపరా
యణుల నారాయణధ్యానపరుల
దేవతాంతరచింతనావిదూరులఁ గామ
రోషాదిరహితుల సూక్ష్మమతులఁ
జడచిదీశ్వరతత్త్వవిదులఁ ద్రైలోక్య పా
వనచరిత్రుల బుధవంద్యపదుల
నకళంకశీలుర నఖిలశ్రుతిస్మృతి
శాస్త్రపురాణవిజ్ఞానఘనులఁ

గీ. దమకుఁ జక్రికి నిత్యసిద్ధంబు లైన
శేషశేషిత్వములు చింత చేసికొనుచు
నతనిదాస్యంబు గతిగాఁగ నరయుపరమ
వైష్ణవులఁ గంటి సభ యై ప్రవర్తిలంగ. ౩౪

క. కని యే దండ నమస్కృతు
లనేకము లొనర్చి వార లడుగఁగ నాపే
రును గంధర్వత్వంబును
వినిపించి వారి స్తవేచ్ఛావిధము దెలిసితిన్. ౩౫

ఆ. తెలిపి యోగబోధవిలసితులార విహా
రాయతాతిశయమున నట్లు నాకు
నాకనిత్యసేవ గైకొనుఁ డని తగు
వర్ణనకుఁ గడంగ వారు చూచి. ౩౬

సీ. ప్రకృతిపూరుషులను బహిరంతరములను
వ్యాప్తుఁ జలింపక పరిపూర్ణుఁ డగుచుఁ
దనకు నాదియును మధ్యంబు నంతము సదా
నందుఁడు నధికుండు నెంచను గలుగక
సర్వజ్ఞుఁ డై సర్వశక్తి యై సర్వని
యంత యై సర్వాత్ముఁ డై వెలయుచు
సర్వంబుఁ దనకు శేషముగ సర్వమునకు
శేషి దా నగుచు లక్ష్మియును దాను

గీ. రుచియు రవియుఁ జంద్రికయుఁ జంద్రుండు వోలె
నయుతసిద్ధత్వ మొప్పంగ నాదిమిథున
మనఁగ సకలవేదాంతవేద్యతఁ దనర్చు
పరమపదనాథుఁ బొగడ నీ ప్రౌఢికొలఁది. ౩౭

క. అని యిట్టటు నాచేఁ ద
ద్వినుతులు సేయించి మెచ్చి విశ్వహితార్థం
బును జెప్పించిరి త్రిజగ
జ్జననీపరమపదనాథసంవాదకథల్. ౩౮

క. చెప్పించి యీకవితచే
నిప్పుడు గాకున్న నీకు నిఁక నొకమేసం
దప్పక యొదవుఁ బిరంబుగ
నప్పరమునిపరమభక్తి యని రధికదయన్. ౩౯

వ. ఏనును దాదృశం బైనమదీయకవిత్వాధార శారదాపీఠంబు
నందలియందఱివినుతి కెకు్కుడై నందాఁక మిక్కిలి మెచ్చుకొన
రా దని యచ్చోటికి నంత నరిగితి నని పలికి యింకఁ బ్రకృత
కథ వచ్చుచున్నది యాకర్ణింపుమట్లు శారదాపీఠంబునకు
నేఁ జనునప్పుడు తత్సన్నిధియందు. ౪౦

సీ. ఋగ్వేదఘోషసమృద్ధి పెం పొకచోట
నొకచోట యాజుషాభ్యుదయమహిమ
సామగానధ్వానచాతుర్య మొకచోట
నొకచోట నాథర్వణోక్తిగరిమ
గృహ్యసూత్రనిపాఠఖేలనం బొకచోట
నొకచోట శబ్దతంత్రోపచయము
జ్యోతిషసిద్ధాంతసంఘర్ష మొకచోట
నొకచోట ధర్మశాస్త్రకలనంబు

గీ. లుభయమీమాంసలప్రసంగ మొక్కచోట
నొక్కచోటను బహుతర్కయుక్తికథలు
యోగసద్గోష్ఠి యొకచోట నొక్కచోటఁ
గావ్యకలకల మొప్పారఁ గనుచు నంత. ౪౧

సీ. పదవర్ణసౌష్ఠవప్రకటనం బెంతయు
నింపు మీఱంగ రవ్వించి యిచ్చి
తగ నుదాత్తాదిభేదములు గెంటక పర్వఁ
గనుబొమ్మచేష్టలఁ గఱపి కఱపి
యెడ నెడలఁ గవ్వఁ దడబడకుండంగ
గుఱుతులు మదిఁ బాదుకొలిపి కొలిపి
నిజశిక్షలో బుద్ధి నిలక విస్వరములు
పలికిన బుగ్గలు నులిమి నులిమి

ఆ. యొక్కమండపమున నుజ్జ్వలబ్రహ్మవ
ర్చసముతోడ బ్రహ్మచారులకును
బరమనియమవృత్తిపరత వేదముఁ జెప్పు
చున్నయట్టియొక్కయొజ్జఁ గాంచి. ౪౨

క. కని డగ్గఱఁ బోయిన నా
యన రా ర మ్మనుచు నెవ్వరయ్యా మీరల్
ఘనతేజంబున నొప్పెద
రనుచుం జోటిచ్చి మత్కులాఖ్యలు విని యెన్. ౪౩

క. విని పూజ్యులు వచ్చినయపు
డు నుపాధ్యాయ మని యప్పుడు వటుప్రకరం
బును జనుప మాన్చి నాతో
ననుగుణవిహితోపచారుఁ డై వర్తిలఁగన్. ౪౪

సీ. మెఱుఁగారుమౌంజియు మేనికోమలికంబుఁ
గడు దిట్టతనము గుల్కెడు మొగంబుఁ
బసుపుగోచులమొప్పు బ్రహ్మతేజంబును
జానకృష్ణాజినధారణంబుఁ
దళుకుజన్నిదము మేధావిబొట్టును జిన్ని
పట్టెవర్ధనమును జిట్టితడుపు
మొలవంకయుంగరంబులసొంపు దండపుఁ
గోలయు సన్నపు వ్రేలుసికయు

ఆ. నొప్పు బ్రహ్మచారి యొకఁ డేఁగుదెంచె బు
స్తకముఁ గొంచు మిగుల సంభ్రమమున
నొజ్జ యతనిఁ జూచి యోరి యేమిర కడు
నాలసించి తనియె ననిన నతఁడు. ౪౫

వ. ఏ నాలసించుటకు నిమిత్తంబు చాలఁ గలదు మీ కేనియు వినఁబడదు గావలయు వినిపించెద వినుం డని పలికి యి ట్లని యె నట్లు మీరు ననిచిన నేఁ జనునప్పుడు శాలీనుండు తమ పువ్వుఁదోఁటలోన నొక్కలతాగృహంబునందుఁ దనపాదం

ను సుగాత్రి వేడుకతోడఁ దోడులవిహారడ నిలుకొని మొత్త
చుండ నిష్టసల్లాపంబుల సంతసింపఁజేసి నిష్కుఁ జూచి నగుచు
నుపాధ్యాయులు పుస్తకంబు కుఁ జాచి కేయది యెక్కడనే
యిదే డాఁచినాఁడని తమయుపశాఖాగ్రశాఖఁ జూపి కొం
చుఁ బోవుపుగాని యటుఁ గూర్చుండుము మని యెదుట నున్న
యొక్కవిహారవేదికతోడి లేమావిసీడఁ జూపిఁ గూర్చుంటి
సంతఁ దనయింతిమూఁపునఁ జేయిడి పాయము కిట్లనియె.

క. అమృతము సేవించితివో
రమణీ యేమైన సిద్ధరస మబ్బెనో నీ
కౌమారప్రాయము మిక్కిలి
గామయొందెను దినముఁ గ్రొత్త క్రొత్తగ నెలమిన్. ౪౭

క. మగవానికంటె మునుపుగ
మగువ కెడలుఁ బ్రాయ మంద్రు మానవతీ నీ
జిగిబిగువు లంతకంతకు
మిగులఁగ బొలుపొందుటకు నిమిత్తము చెపుమా. ౪౮

వ. అనుటయు నవ్వనిత చిఱునవ్వుతోడ నాయనఁ జూచి. ౪౯

లయ. ఏ నెఱుఁగ నేమియును దీనికి నిమిత్తము న
నూనమమతామహిమచే నైనఁ దోఁచున్
లేనికొమరుందనము లేని చెలువంబు నన
నో నెలఁత యాగతిన లేనిమవి గావి

మ్మేరిసరి లే వెదుటవేని విసపింతు విను
కొనికి నచిత్త మది యేస యనుచున్ శా
ప్రేమంపు మాత్రిం దనపై నొరగ వచ్చి చెవి
లో నొకటి యే మనుచునో నగుచుం జెప్పెన్.

ఉ. చెప్పిన మోముం ద్రిప్పి కడుం జిత్రము నొందుచు నాధువ
క్త్రముం, దప్పక చూచి యే నొకటి తన్నును వేడిన నమ్మ
తిం జెప్పు, నప్పలు కేమి సేయునొకొ యాజగదంబ యిఁక
న్నోరుం డదిం, జెప్పెద నంచు మోము చెవిం జేరిచి యేమియొ
చెప్పెం జెప్పెనన్. ౫౧

క. ఘనరోషం డగుచు నతం డా
వనితయుం బో నదిగుదేర నడిం జని యాచే
ప్పునను శితతాళదప్పు
బనుపేర బరగుచున్న హృదయమున నుఱికెన్. ౫౨

క. పడంతియు నాకుం గతి తన
యడుగుందామరల కాక యన్యము గలదే
విడిచెడి నే తను నను దా
విడిచిన ననిపాఱి యుఱికె విభుం డుఱికినచోన్. ౫౩

క. కను నెడ గాన్రన నది యి
కన్నడ వినంబడ దేమొ పేటం గలవా రెల్లన్

వడి నేఁగి వలలచే న
మ్మృదుఁ గిటు నటు నరసి యక్షణ మగిడితి నగతోన్. ౧౪

వ. అనుచుం దిరిగి శాలీనుండు నున్న చూపినచోటి పుస్తకంబుఁ
బుచ్చుకొని వచ్చితి ననిచెప్పిన. ౧౫

క. విని యావిప్రవరేణ్యుం
డనయంబును శోకవిస్మయవిషాదములన్
మునుఁగుచు నాశుభదంపతు
లను జెందెనె యకట యితరుల తెఱఁ గనుచున్. ౧౬

చ. అవి శతతాళదఘ్నమను సార్థకనామముతోడి సత్తమ
హ్రదములలోఁ బొగత్తెఁ గనిపెట్టిది యందును బడ్డవారికిం
బ్రదుకులె యంచుఁ దప్పదు పురాకృత మెవ్వరికైన నమ్మనం
గొంత దడవు గుందె నేనపుడు తద్ద్విజముఖ్యుని జూచి యి
య్యనెన్. ౧౭

క. అనఘా యాశాలీనుం
డనఁగ సుగాత్రి యనఁ జెప్ప నాదంపతులన్
వినుతించెదు కడు నుత్తము
లని తత్కథఁ జెప్పవలయు నంటి ననుటయున్. ౧౮

క. ఆమునఘుల చరితము గా
దే యీపుస్తకములోనిదియు మనకెల్లన్

ప్రేయసి యగుచు మనీషిచెలువ
నాకాన దర్శించి ప్రణుతిబు నోత్యత్సవముల్. ౫౯

క. అని నాలుగ్రహ్మచారి తెచ్చిన పుస్తకంబుఁ బుచ్చుకొని శిరం
బున మోపుకొని కన్నుల నద్దుకొని తిరుగ సతని చేతికి యి
చ్చి చదువు మనుటయు నతం డిట్లనుచుం జదివె. ౬౦

సీ. ద్రావిడభూమికిఁ గర్ణిక యగు శార
దాపీఠమునఁ శారదను భజించు
పూజరి బ్రాహ్మణపుత్త్రి యొకర్తు సు
గాత్రి నాఁ బరఁగెడు కాంత గలదు
దానివరుండు శాలినాహ్వయుం డిల్ల
టపుటల్లుఁ డత్తయింటను వసించు
నాతండు దన కడ నాకస్యఁ బ్రథమసం
గమవేళఁ గడు నలంకారకలితఁ

ఆ. జేసి యనిపి దాని చెలు లింత యంతట
బొంచి యుండఁ దద్విభూషణాది
మహిమఁ దలఁకి పట్టు మదిని సంకోచించెఁ
దరుణి యుండి యుండి తిరిగి పోయె. ౬౧

ఉ. పోయిన దద్విభూతి బహుమ బోఁట్లు తదంబకుఁ జెప్పి భూమిలో
నేయెడ లేని చందమిది యేమి నిమిత్తమొ యంచు మంచి లేఁ

ప్రాయపువాఁడు గల్గె బళిరా యితఁ డంచు నెపంబునేఁటికిం
బోయెనొ కాక యెల్లి తమపోకలుఁ జూడకయుండునె యన్యన౯

క. ఆయన విని ప్రేలెదవు సుఁ
డీ యిట్లు గయ్యాళులార డిగవిడుతురె యే
జ్ఞాయుతులు సర్వమును దపః
నేయెడ హాస్యాస్పదం బొకింత వారిసికన్. ౬౩

గీ. అని పలికి రెండుమూఁడునాళ్లట్ల యరిపె
నల్లునొద్దకుఁ బుత్రికఁ నంప డతఁడు
నాఁడి నేభావముసఁ జూచె నట్ల చూచె
వట్టి రాకపోక లొనర్చె నాసతియును. ౬౪

వ. ఆంత లజ్జావతికిఁ దజ్జనని యనుమతిఁ బ్రియవయస్య లేకాం
తంబున ని ట్లనిరి. ౬౫

ఆ. పొలఁతి యాలిమగని పోఁడుమి లేమియుఁ
గలిగినట్టిచోఁ బ్పూ గానరాదు
మీ తెఱఁగు చూడ మే ల్మోలు దంపతు
లిరువురును వివేకు లేమిచెప్ప. ౬౬

క. కాంతుఁ డుచితజ్ఞుఁ డైనను
గాంతకు సిగ్గువడఁ జెల్లుఁగాక కటకటా
కాంతుఁడు సిబ్బితిగాఁడై
కాంతయు న ట్లైన నెట్లు గాఁపుర మింకన్. ౬౭

ఆ. లలితవదన మెచ్చి నాత్మ గాంచె జిన్నకూఁ
తురను గాన్పు సెవె తొడఁగి పతికిఁ
బరిచర్య సేయఁ గను నె యూరక యుండ
నాతఁ డేమియు ననఁ డనుచు నిట్లు. ౬౮

క. మగవాఁడు భాగ్యవంతుఁడు
మగనికి నోఁ పగునె యిట్లు మానవ్యుబిగి గ
ట్టిగఁ దాల్పఁ దనంతన యూ
డిగ మిటు నటు సేయ నతని డెందము గరఁగున్. ౬౯

క. గారామునఁ దోఁ చెంతన
తార మ్మనఁ దనుచు మగఁడిరా నేటికిఁ గ
ప్పూరంబుతో సిబాగా
లీరాదో నాకు మడిచి యీరాదో చెలీ. ౭౦

క. వెంగలివి గాక నీవో
యంగన భోగములపంటయామని యగునీ
బంగారువంటిప్రాయము
సంగతియే యకట రిత్తశయ్యకు నొసఁగన్. ౭౧

క. యౌవనము గలిగినప్పుడ
పూవుంబోఁడులకుఁ బతులభోగంబులు గా
కావిభవములకుఁ గొఱయే
యౌవనజాతాక్షి ప్రాయ ముడిగిన వెనుకన్. ౭౨

క. అన విని యీపెడమాటల
నను నేటికిఁ జంపెదరు వినన్ సైఁపవు నా
కని సిగ్గున్ బలుకుచు నాఁ
డొరిచి చూచెను దదీయయుక్తుల తెఱఁగున్. ౭౩

వ. చూచి యెంతయును ఫలంబు గానక యాసుగాత్రి యీయన నింక నేమిప్రపంచంబుఁ జేసిన నెఱయ నెడసిపోవుట తక్కఁ బ్రయోజనం బేమియు లేదు నాకును మంగళసూత్రం బేపాటిశుభస్థితి నుండుటయ పదివే లనుచు నెంచుకొనియు వే ఱొక్కలాగున నుండక యతనికి నాయురభివృద్ధికరంబు లని వివిధాలంకారంబు లెప్పుడు నేమఱక తాల్చుచుఁ దనతల్లి యతని నేమియు నిట్టట్టాడకుండం బ్రార్థించుచుండె నదియు ను దత్ప్రార్థనావశంబునఁ బెక్కుదివసంబు లెడనెడఁ గూఁతుచేత నివారితదురాలాప యగుచు నోర్చి యోర్చి యంత నొక్కనాఁ డమ్మొఱుంగుఁబోఁడితోడ. ౭౪

ఉ. ఇట్టి నిరర్థు నెందుఁ గన మే మఁటఁబోయిన నీవు మిక్కిలిం
దిట్టెదు నాదుసంపదకు దిక్కగుచున్ మగమొల్క నీకిఁకం
బుట్టునొ యంటిమే నితనిపోఁడిమి గంటిమ వట్టిగొడ్డు తా
క ట్టితఁ డెంతయున్న నినుఁ గాఱియ పెట్టుట వెళ్లఁగొట్టినన్

ఉ. పూవులతోఁట పైకెన నటు వోయి విచారముచేసి రమ్మనం
గావలయుంగదా యనుచు గారవమొప్పఁగ నల్లుఁబిల్చి ము

న్నావిధి కాంచి యంతయు గలయట్టిపనుల్ సకలంబుఁ జేయ నే
ర్పావహిల్లఁగఁ దా నతని నంతటఁ గట్టడసేసెఁ జేసినన్. ౧౦

గీ. సుజనసుత యైనశారదాదేవిపూజ
కుపకరించుకార్యంబు లిదె యొప్పు ననుచు
నధికమోదంబుతో నతఁ డాదరించి
సంతతంబు తదేకనిష్ఠతఁ దలిర్చె. ౧౧

క. సమధికమధుమదగరిమా
సమచంచలచంచరీకసంచయసంచా
రమనోరమసుమనోరమ
సమరఁగ నాపూవుఁదోఁట యనిశముఁ బెంచెన్. ౧౨

సీ. నీ రెత్తువేళల నీ రెత్తుఁ బాదుపా
దులకుఁ గాలువలు పొందుగ నమర్చి
త్రవ్వటంబులతఱిఁ ద్రవ్వటంబులు వెట్టుఁ
దగినట్టికట్టుగుద్దలి గడించి
యెరువుఁ జల్లెడువేళ నెరువుఁ జల్లు గతాభి
మానుఁడై గంపలఁ దాన తెచ్చి
యంట్లొత్తుపదనున నంట్లొత్తు నెలమి గా
న్పించులేఁగొమ్మలు వంచి వంచి
గీ. నారు వోయంగవలయుచో నారు వోయుఁ
గొమ్మ నాఁటంగ దగునెడఁ గొమ్మ నాఁటు

నొకట విసువక యంత కంతకును హెచ్చు
హాళితోడను శాఖనుఁ డవిరతంబు. ౭౯

లయ. అంగపరిఖేదము నెఱుంగక కతఁ డీగతిఁ గ
డంగి తులసీవనముఁ జెంగలువలుం గే
దంగులును జంపకములుం గురవకంబులు ల
వంగములు జాదులును లుంగతతులుం గో
జ్జంగులును మల్లెలు సురంగములుఁ బాటలము
లుం గదళికాచయముఁ దుంగతతులు న్నా
రంగములు నాదిగ ఫలం గలుగుఁ ట్టిహ్మాద
యంగమబహుక్రమకుజుంగములు వెంచెన్. ౮౦

చ. రవికిరణాళి కెందును జొరంగ నగోచర మైనసీడచే
నవిరళపుష్పరేణుయుత మై పొలుపొందుమరందవృష్టిచే
నివముగొనంగఁ దద్వనసమృద్ధిఁ గనుంగొని యవ్వసుంధరా
దివిజకులప్రసూతుఁడు మదింబరితోషమునొంది యత్తరిన్

క. ఎంతయుఁ బ్రొద్దున లేచి ని
తాంతాచరితస్వజాతిధర్ముఁ డగుచు ని
శ్చింతుఁ డయి గురుపరంపరఁ
జింతించి తదుక్తజపము చేసి ముదముతోన్. ౮౧

గీ. నియమమునఁ బుష్పములు గోసి నేర్పు మీఱఁ
బలుదెఱంగుల వింతవింతలుగ మాలి

కలువ బాణములు గందుకంబులు రచించి
బ్రహ్మయిల్లాలికిని సమర్పణము సేయు. ౮౩

వ. అప్పుడు సుగాత్రి పాతివ్రత్యధర్మనిష్ఠ కతంబున. ౮౪

గీ. తల్లిమాటలచే నిట్లు తనవిభుండు
తమ్ము బడలంగఁ బూఁదోఁటపనులు సేయఁ
జూడ నోర్వక తాను సచ్చోటి కరిగి
తోడుపడియెద నని చూచు ప్రీడ నుడుగు. ౮౫

వ. అప్పు డొకనాఁడు శాలీనుండు తోఁటకుం జని యుండ నా
సమయంబున. ౮౬

క. తళతళ మెఱుపులు మెఱయఁగఁ
జెళపెళ నుఱుముచుఁ బెకల్లు పెఠిలునఁ బిడుగుల్
గలుగడఁ బడ జడిదప్పుధా
రలు గలబలువాన జలధరంబులు గురిసెన్. ౮౭

చ. మిగుల జగంబు బెగ్గడిల మించె దదుద్ధతవృష్టి యద్భుతం
బగుచు ఘనాఘనౌఘసముదగ్రనిరర్గళఘర్ఘరార్భటీ
లగనఘనోచ్ఛలజ్జలఝళంఝళనిర్ఝరఝర్ఝరీభవ
న్నగవిగళచ్ఛిలాగణఘణంఘణఘోషణభీషణంబుగన్.

సీ. ఉదధిసమేతపీతోద్వాంతబాడబ
జ్వాలాయితోగ్రశంపాలతంబు
విఘ్నాతరవసరంధ్రీకృతాజాండబ
హిర్జలభ్రమదధారోర్జితంబు

నిర్ఝాడ్యగర్జితస్ఫూర్జథూత్తర్జిత
ప్రహేయక్షైరవరటత్పటహరవము
ఝంఝూప్రభంజనజాతసంఘట్టన
పరిగళత్తారకత్కరకగణము

గీ. నగుచు ఘనఘనాఘనసంఘ మవ్విధమునఁ
బూని హోరున బెడిదంపువాన గురియఁ
గరము భూనభోంతరము చీకట్లు గొనియె
నఖిలలోకంబు నుదకమయత్వ మొందె. ౮౯

క. అటమున్ను మొగులు బలియుచుఁ
జిటపొట మని పాటపాటచినుకులు వడఁజొ
చ్చుట యాఁడిగాఁగఁ దనపెని
మిటి దడియునో యని సుగాత్రి మిగుల వగఁపుతోన్. ౯౦

వ. అతనికి శుభంబు గోరుచునిట్లు జేసి. ౯౧

చ. అపుడు మనంబులోన భయంబుఁ బతిం దలపోసి యిట్టి ఘో
రపుఁబెనువాన నెల్లయితో ప్రాణవిభుండెయటంచు నీకుఁబా
పపుఁబువ్వుఁదోఁటపా ల్లెచటఁ బ్రాప్తము లయ్యె నటంచు
నెంతయు, న్విపులతరార్తిఁ జేవ్వడుచు నింగిఁ బొరింబొరిఁ
దొంగిచూచుచున్. ౯౨

క. ఓశారద యోపరమద
యాశాలిని యోమదంబ యారసి మన్మా

క్లేశ నడుం జూడుమీ నీ
వే శరణము గాని యేను వేఱొం డెఱుఁగన్. ౬౩

శా. ఈదేహంబునఁ బూర్వదేహములయందేనిన్ వ్రతధ్యానదా
నాద్యుద్భవ మేమియేమి గల దాయాపుణ్య మీవర్షపీ
డాదోషంబును మత్పతిం బొరయకుండ న్మాను పుంగాత నే
నాదుం గాప్రతిఁ దన్ని మిత్తపతిపాపాక్రాంతికిం బాత్రమన్.

వ. అని హృదయంబునఁ దమకులదైవతం బైనసరస్వతిం బ్రా
ర్థించుచు నంతట నిలువంజాలక తద్వర్షఘోరతయుఁ గైకొ
నక యత్యంతసాహసంబునఁ దల్లియు నెఱుంగకుండ నిల్లు వె
డలి తనపాతివ్రత్యధర్మంబుచేత వృష్టిబాధఁ బొరయక
త్రోలఁగుచుండం బొలపవెల్లి యైనజలపూరంబు పాయయి
చ్చుచుఁ ద్రోవ విడువఁ బ్రాణవల్లభుం డున్నవనంబున కరిగి
కడనయుండి పరికించి యప్పటియవ్వాతవర్షోపద్రవం బొ
క్కించుకయు లేక యాత్మసంప్రార్థితబ్రాహ్మీప్రసాదవిశేషం
బున నెప్పటియట్ల శుభవర్తనంబున నున్నతనభర్తను దదా
రామంబును జూచి నాతల్లి యోసరస్వతి నీభక్తవాత్సల్య
చింత ప్రకటించితే యని తత్కారుణ్యంబునకు నుబ్బుచుఁ
గ్రమ్మఱ గృహంబునకు వచ్చి తనవచ్చుటయుం బోవుటయు
నెవ్వరికి నెఱుకపడనీక వ్రీడావశంబున నడఁగి మడఁగి య
థాపూర్వస్థితిఁ బ్రవర్తిల్లుచుండె నప్పు డప్పువ్వుఁదోఁట గా
టంపుగాలివానచేత నేకీడునుం బొరయకునికి జనులు వెఱఁ

గందముచుండి రాసుగాత్రియు మఱియుఁ గొన్ని దినంబులు
లజ్జవెంపునఁ వల్లభుని యుడుమ పాల్ల కోర్చి యోర్చి. ౯౧

ఉ. అంతట లజ్జ క్రిందుపడ నత్యధికంబుగ నుంచి మానసా
భ్యంతరపూర్ణ మైనపతిభక్తికతంబునఁ దల్లి మాట యొ
క్కింతయుఁ బాను గైకొనక యెప్పటియట్లయలంకృతాంగియై
యెంతయు నింపుతోడఁ జవియో ప్రియుఁడున్న వనంబు
లోనికిన్. ౯౨

క. చని యాతఁడు దాఁ జలివెడు
పనులకు నీయకొసకున్న బలిమిఁ గడంగెం
దనసొమ్ము లెల్ల నొకమఱుఁ
గున నిడి పిరిచుట్టుచుట్టుకొనినవలువతోన్. ౯౩

వ. ఇట్లు గడంగి. ౯౪

సీ. తోరంపుఁజనుదోయి త్రుళ్ళింతల నిడఁగఁ
దగుచోళ్ళు గుద్దుటఁ ద్రవ్విత్రవ్వి
వ్రేఁ గైనపిఱుఁదు బల్విడిఁ జలింపఁగను
వడి నిట్టు నట్టును నడచి నడచి
యడుసుఁదువ్వర చెక్కుటద్దంబులను బర్వ
మళ్ళకు మడవలు మార్చి మార్చి
నడుము లేఁదీవియ నకనకల్ గుడువ నిం
పునఁ దగుమోఁపులు మోసి మోసి

గీ. చిఱుచెమటఁ జెన్నువింతగ్రొమ్మెఱుఁగుతోడఁ
గోముపమే నొప్పు సారెకుఁ గొప్పు వదల
నేమిటికి నైనఁ దా ముప్ప యేఁగి యేఁగి
గొల్లపనులు నొనర్చె నిం పెసక మెసఁగ. ౯౯

గీ. పడఁతి సంభ్రమించుచు నిట్లు పనులు సేయఁ
బిఱుఁదుఁ బాలిండ్లుఁ గొప్పుఁ గంపించుచొప్పు
గనుఁగొనుచు నేర్చు కొనుగతిఁ గాంతుమదిని
బెల్లు శరముల వైచె దర్పించి మరుఁడు. ౧౦౦

చ. అప్పుడతఁ డట్లు పేర్చుకుసుమాస్త్రనియుద్ధతియోఁపలేక నె
ఱ్ఱిపడుచ యెంతనూన్చిన నెఱింగెదుదానవు గావు నీకుఁదోఁ
టపనుల కెంతదూర మకటా యనుచుం దనయుత్తరీయ వ
స్త్రపుముసికొంగునం దుడిచెఁదన్వికపోలపుఘర్మబిందువుల్

చ. తుడిచినఁ బోక మన్మథునిదుర్జనతామహిమన్ బొరింబొరిం
బడఁతి మెఱుఁగుచెక్కిళులఁ బర్విడుఘర్మముఁ గాంచి యం
తనా, బడలికచూడలే కిడుమపాట్లకుఁ జొచ్చి నలంగి తంచు
నెక్కుడుతమకంబుతోడఁ దలఁగ్రుచ్చి కవుంగిటఁ గూర్చె
నత్తఱిన్. ౧౦౨

క. తదనంతరంబ మిక్కిలి
పొడిగొన్న చిగుళ్ళజొంపముల సొంపగుపూఁ

పొదరింటికిఁ దెచ్చి సతిన్
మదనమహారాజ్యభోగమహిమం దేల్చెన్. ౧౧౩

సీ. అట్లు దేల్చుచు పతి సతతహర్షము విడక
కౌఁగిట బిగించెఁ బైపయిఁ గాముఁ డదర
నిది మిగులఁ గ్రొత్త యింటికి నేఁగవలెనె
యని ప్రియముఁ జెప్పి విడిపించుకొనియె సతియు. ౧౧౪

క. విడిపించుకొని మఱుఁగున
విడిచినతనభూషణంబు లెల్లను బ్రేమం
దొడిగి గృహంబున కల్లన
నడచెఁ బతిచరిత్రభావనల మన మలరన్. ౧౧౫

క. పసివాళ్ళువాడి యప్పుడు
వసంతసమయంపుటెండవలన న్నెఱివోఁ
గసుగందులు గందిననవ
కుసుమలతికవోలె మిగులఁ గోమలి యొప్పెన్. ౧౧౬

వ. ఇవ్విధంబున నవ్వనంబునఁ బతియనుగ్రహంబు వడసి భాసిల్లుసుగాత్రి గృహంబునకుఁ జనియె నప్పుడ నప్పడంతిసఖులు ముఖవికాసాదులవలనం దన్మనోరథసిద్ధి యెఱింగి నర్మాలాపంబుల వినోదించుచుండిరి తల్లియుం బ్రమోదంబు నొందె నంత నాఁటినిశాసమయంబున నయ్యంబుజాక్షికిఁ దద్వాయ

స్యలు కౌతుకాతిశయంబున నెప్పటికంటె మిగుల నలంకరించి కేళీకాననంబున నున్నతత్స్త్రీయునికడ కనిపి రప్పుడు.

సీ. గతిసంభ్రమంబునం గరము బెడంకుచు
సకసక లాడుచు నెన్నడుముసొబగుఁ
గుచునూపుదడిమంపుఁగోకలోఁ దోలఁకెడు
కంపనూనితంబకాంతిసొంపు
బిగువుపయ్యెదలోనఁ బికటిల్లుచుఁ జాలఁ
బ్రదుల్లుచన్నుల నొప్పుముల్లపేరుఁ
జెమటచి త్తడిఁ జిట్టి యుమనుకస్తురిచుక
బొట్టుతోడిపసుపుఁబట్టసిరియు
గీ. గనిసి సారెకు వడఁకెడుగొప్పకొప్పుఁ
గలిగి యాకె దన్నోకటియుఁ జలుపనీక
తొలుతఁ బరువులు వాఱుచుఁ దోఁటపనులు
సేయుమాపు మదిన్ హత్తి పాయకునికి. ౧౦౮

ఉ. అప్పటి తద్విలేపనపటాభరణాదుల వైభవోన్నతుల్
రెప్పలు విచ్చి చూడక చలింపనియట్టిపరాకుచేతఁ దా
నెప్పటియట్ల యుండె నతఁ డింతి కడుం దడ వుండి యుండి
నా, యొప్పని యేమి సంఘటిలెనో కో యటంచు విషాద
మొందఁగన్. ౧౦౯

గీ. తొలుఁదొలుత నట్లు సాధ్వసాద్భుతకరంబు
లగుచు మనసుద్ది లేకుండ నెగయమిాఁటి

పెరుఁగనాఖ్య తచ్ఛ్వాసం బ్రీనులని
ఘనవిభూషాను లప్పుడింపు గావె యనెనె. ౧౧౧

వ. అది యట్లుండె నాయింతి యంత. ౧౧౧

ఆ. తిరిగి యనుఁగఁజూచి యరిగి యే నచట నె
వ్వారిదాన నిచట నూరక పడి
యుండ నైవ మెద్దియొకరించె నని యగుఁ
గాక యనుచుఁ దలుపుకడన యుండె. ౧౧౨

ఉ. అలలితాంగి చాలఁ దడ వచ్చట నమ్మెయి నుండి సాహసో
ద్వేలత నంతఁ జేరి కడుఁ బ్రస్మటచే శ్రమ మొందినారు గాఁ
బోలును బోదు నా నిదురవోయెద రేయని కప్పురంపుఁ దాం
బూలము తావి భుగ్గురని ముంచుకొనం జెవిదండఁ బల్కినన్

క. పైకొన్న పరాకున నతఁ
డేకోర్కిని వచ్చితనియె నింతియు వగతో
లోకము వారలు పతికడ
కేకోర్కిని వత్తు రనుచు నెంతయు సొలసెన్. ౧౧౪

వ. పదంపడి తాలిమి యవలంబించి. ౧౧౫

క. ఓనాయక యితరంబులు
పోని మ్మాపాటియైన బుద్ధి గలిగి నా
మానసములోని కోర్కుల
పూనిక యడిగితిరి లోకపూజిత నైతిన్. ౧౧౬

మ. అకటా యేమని దూఱువాఁడ నిఁక నాథా వేగుజాము య్యెం బొం, టికగాఁ బాదము లొత్త రమ్మనుటగానీ యొంటి యేమోకదా, నికటక్షోణికి నేఁకుదెమ్మనుటగానీ కొంత సెయ్యంపుంబూ,నికతోఁ గన్నులు విచ్చి చూచుటయొకానీ లేద యొక్కింతయున్. ౧౧౭

ఉ. నేఁ బలుతోఁటలో నపుడు నిబ్బర మైనమదీయభాగ్యపుం బోఁడిమిచే యెమి పాకమునఁబొందెనో మీకృపయట్లు గాంచి పె న్వాఁడిమిఁ దనప్పు నాచనపున న్మము నిమ్మెయి నంటిఁగాని యే నాఁడును బుణ్యసాధ్వికి గుణంబిది గాదని యే నెఱుంగుదున్

వ. అని పలికి యంతరంగంబున నంతకంతకుం బ్రబలుకొంతుసం తాపంబున వంత నొందుచుఁ గొంత చింతించి. ౧౧౯

క. హా యైనఁ గొంత మేల్ నా నాయణ మీమనసుకంటె రహి నిఁక నెపుడున్ మీాయందేఁ దడవెదరె యని మాయంగన యతనిపాద మల్లన పట్టెన్. ౧౨౦

ఉ. పట్టి యొకింత యొత్తుచును పాన్పుపయి న్వసిఁ గూరుచుండి కాళ్ళొంబట్టిన నొప్పునూరువులపై నిడి యొత్తి తదంఘ్రియం తేఁ జన్నట్టుపయిన్ ఘటించుచును గన్నులు చేరుచుకొంచుఁ జెక్కిట నట్టిగ నద్దుకొంచుఁ దనగాటపుఁగూరిమిఁదెల్పె మిక్కిలిన్. ౧౨౧

వ. అంత. ౧౨౨

క. ఎంతేఁ బరాకుపడఁగమికిన్
సంతియ మంతముచు నదేంచుచుంద మొకో యం
చుం దనకెంపము గొందల
మందఁగ నిందుముఖి యతని నల్లన పలికెన్. ౧౨౩

ఉ. చిత్తము వేఱొకత్తెపయిఁ జేర్చి మఱల్పఁగ నేర కేను మీ
రిత్తఱి శాష్టిఁ దెచ్చుకొనుఁడాయక నావశ మైనఁ బాపుఁ డేఁ
జెత్తు నవశ్యమున్ మఱియు దేవరకుంబలె నవ్వధూటికిం
దొత్తగుచుంబనుల్ సలుపుదు న్నిజమూఁడెద నైవనాక్షిగన్

క. తుదఁ బెక్కులేల మీామది
కొదదీఱనఁ జాలు నమ్మికొనవలసిన వ
చ్చెద నమ్మికొనుఁడు నన్నో
హృదయేశ్వర యేమిచింత యిది దెల్పఁదగున్. ౧౨౫

వ. అని యిట్లు పలుకుచుం బాదసంవాహనసేవలు సలుపు
చుండ. ౧౨౬

చ. అది యొకయించుకైన నరయంగ నెఱుంగక యాతఁ డత్తెఱి
న్మదిఁ గడు నాఁటియున్న ప్రథమంపుఁదవాకృతి నొప్పిదం
బులా, చెదరినవన్నె యాపనులు సేయుఘనత్వర యావినీతి
యా,పదిలపుఁ బ్రేమ యారతులభంగులుఁ జాల విరాళిగొ
ల్పఁగన్. ౧౨౭

క. సన్నతియును దత్పదయుగ
సంవాహనము విసువు లేక సలుపుచున్
భాసుర పాతివ్రత్యగు
ణాసక్తిం దనస్వ మెన్న కన్నిటి గడపెన్. ౧౨౮

గీ. అంతం దొలునాంటియట్ల యత్యాదరమునం
బోయి పూంటోటం బనులెల్లం జేయుచుం బతి
మన్ననలు గాంచి యొంచెం దన్మతికి నట్టి
సొంపు లేదే గాని భూషణా లింపు గామి. ౧౨౯

ఆ. ఎంచి దినము నట్ల యేంగి యాతోంటలో
నట్లు పనులు సేసి ప్రాణవిభుని
నట్ల యిష్టరతుల నలరించెం దద్విధం
బంత నంతయును దదంబ యెఱింగె. ౧౩౦

వ. ఎఱింగి కూంతుతో నేకతంబున నున్న వేళ నిట్లనియె. ౧౩౧

ఉ. అమ్మ సరస్వతీవరమహత్త్వమునన్ జనియించి తీవు నా
కిమ్ముగ సర్వధర్మములు నీవ యెఱుంగుదు వంశమెల్లం బూ
త మ్మగు నీదుచర్య యని ధాతపడంతియ యానతిచ్చె స్వ
ప్నమ్మున వచ్చి తావకగుణంబులు చూచిన యట్ల గట్టిగన్

క. పెనిమిటి దేశాంతరి యై
చనినన్ భవదీయ మైనసంతతి నాము

ప్పున కయ్యెడు ననుచును ద
జ్జననంబున కెడఁ బు చూతు సతతము నాత్మఁ జ. ౧౩౩

సీ. ఆయాస విఫల మైపోయెనో యని యెంచు
బుద్ధిని జేసి యో పుత్త్రి యేను
నీపతి నిటమున్న నిన్నుఁ జేపట్టక
యుండుకాలంబున నోర్వ లేక
విసివి యేమాడిన విని సహింపక నీవు
నన్నుఁ గోపించుచందంబు దలఁప
పరమపతివ్రత వటంచియాలుప్రుగల
తల్లివి కొదవ నాకింతయును లేదు

గీ. చిన్ననాఁడును బ్రియు నొక్క చిన్నమాట
మాటయాడిన విని తాపమగ్న వగుదు
తద్గుణము లెవ్వ రేపాటి తడవిన విని
యలుపు దొండొందు బఱటి నెచ్చెలులు నగఁగ. ౧౩౪

సీ. మఱచి తప్పియు నన్యమహిమ విమర్శింపఁ
జూడవు కన నన్యసొబగు వేడ్కఁ
బతిభక్తియందుఁ గీడ్పడనీవు వేఁడుదు
తత్సృష్టి యేదైవతంబుఁ గనిన
నధిపుఁడు హర్షింప హర్షింతు చింతింపఁ
జింతింతు చిక్కినఁ జిక్కు దెప్పుడుఁ

గడుఁ జనవిచ్చినఁ గర్వింప వీక యుం
డిన ఖేద మొందవు డెందమునను

ఆ. సొంపెక డవర్తి నుండు చెప్పుడును గం
దంతకుఁ గలఁక చేరనీక
పతిప్రసాదకేళిఁ బాటించుకొనవు నె
మ్మోన గరసికలు మెఱుఁగుఁబోఁడి. ౧౩౫

క. రాతిరిపగళ్ళు దృష్టసే
వా తాత్పర్యమున నున్నవార లటుండన్
నీతోడ మాటలాడుచు
బాతివ్రత్యమునఁ గాదె భారతి కృపతోన్. ౧౩౬

క. ఓతల్లి కొదవ యొక్కటి
నాతలఁపునఁ దోఁచినది వినన్ వలయు గుణా
న్వితుఁడు గానిసుతుఁడు ప్ర
సూతుఁ డగునఁట యకాలసురతక్రియలన్. ౧౩౭

ఉ. నాఁటికి నెట్టిదైవఘటనంబుననో నిను నొల్ల కెంతయుం
గాటపుఁగోపము న్బెనుపఁగాఁదను నెమ్మెయి నంటిఁగాక పూఁ
దోఁటకు జీతగాండ్రు మనతొల్లిటివారలు లేరె నీవిభుం
డేటికిఁ బోవఁగావలయు నీ వటు పోవఁగ నేల కూఁతురా.

క. నవళాక్షీ వయసునఁ బి
న్నవు గాని వివేకగుణమునన్ మిక్కిలి పె

ద్దప్ర నీకుం దెలియనియ
ట్టివిధినిషేధమ్ము లెక్క-సేని తఱఁపోయు నే. ౧౩౯

ఎ. అని పలికిన మొలకనగవు మొగంబున నిగుడొత్తఁ దల్లిఁ
జూచి సుగాత్రి యిట్లనియె. ౧౪౦

చ. జనకుని కెద్దియిష్టమగు సువర్తనగాఁగఁ దదర్ప్రియము బస
చ్చరితముగాఁగ నెన్నుము విసర్గము నాకిది కూడ రాద యా
శ్వయుఁడును వేదముఁగనుఁడుసర్వముఁ ధర్మము యేఁద దాక్షసు
స్థిరమతిఁ జేయుచు న్విధినిషేధము లెవ్వియుఁ గైకొనన్మనెన్

క. విను మెయ్యదియు నిషిద్ధం
బని విడుచుట లేదు విహిత మని చేయుట లే
దనుమానింపక యెద్దియుఁ
గొనిమిటి యొల్లనిని విడుతుఁ బ్రియ మొనరింతున్. ౧౪౨

సీ. అని తల్లితోడ నిట్లాయింతి పలుకఁ ద
త్పతిభక్తిమహిమ కెంతయును మెచ్చి
వాణి ప్రత్యక్షమై వాత్సల్యమున మిక్కి-
లిని గారవించి తజ్జననిఁ జూచి
యీసాధ్వివర్తనకిట్టు వంకలు
దిద్దఁ జూడకుము సుస్థిరత నొప్పు
పతిభక్తి చే నిజపావంబ కాదు నీ
యుభయవంశముల పాపోత్కరములు

గీ. నెఱయ నిష్ఠాతములుగ నీనెలఁత చేసె
ని నియ కా దింక నిమ్మీఁద నీసతికథ
వెలయు మత్ప్రీతికరముఁ బవిత్రము నయి
నేఁ వెలయించుదాన నం చానతిచ్చె. ౧౪౩

క. అని యిట్లు చదివి పుస్తక
మును గ్రైస్టిన్ వటువు విప్రపుంగవుఁడు ననుం
గనుఁగొని యిదిగో నయ్యా
యనఘము వారలచరిత్ర మని యిట్లనియెన్. ౧౪౪

వ. ఆసుగాత్రీశాలీనులయందు నరవిందభవునికాంత కెంత దయ
యో యెఱుంగము నాకు నద్దేవియ కలలోన వచ్చి యీపు
స్తకంబు నిత్యంబును బ్రాతఃకాలంబునఁ జదువుకొను మని
యిచ్చె మఱియు నివ్వీటం జదువ వ్రాయ నేర్చినవారి కెల్ల
నారాత్రియందె యట్లు యిచ్చినది యందఱు నిది యొండొరు
లతోడఁ జెప్పుకొని వెఱఁగు పడిరి నిన్న నే నాపుణ్యదంప
తులసందర్శనంబుకొఱకుఁ దత్కుసుమోద్యానంబున కేఁగి
వారలచేతం బ్రత్యుత్థానార్ఘ్యపాద్యాదివిధుల నుపచరితుఁ
డ నగుచు నచ్చట నీపుస్తకంబు మఱచి వచ్చి నేఁడు రేపక
డఁ జదువంబోయి తలంచుకొని యది తెచ్చుటకుం బంపిన
నిట్టిఘోరంపువార్త వచ్చె నని వెండియు నయ్యుత్తముల
ప్రమాదపాతంబునకుఁ బెక్కులాగుల వగచె నేను నాయధ్యా
పకుని వీడుకొని యప్పటికి నప్పురంబు తత్ప్రసంగాకులం బ

గుట యరసి చూచుట కిది సమయంబుగా దని నాగలోకం
బున కరిగి యంతం గొంతకాలంబునకు సంగీతవిద్యా సవిశే
షంబుగా నభ్యసింప వేడ్కఁ బుట్టిన నారదమహామునిం గొ
లిచి తిరుగ వారంగొంటి నని చెప్పి మణికంధరుం డోకలభా
షిణి యట్లు శాలినునిచి త్తంబు జానపదత్వమున్ గత్వదోషం
బునం జేసి మున్నత్యంతాపూర్వవస్త్రభూషణావ్యాపారంబరం
బునం దలంకి తదలంకృతపత్నీహావంబునకు నెఱయం గొలు
వకుండుటయు వెనుకం దోటపనుల నాకులితం బైనయత్త
న్నివిచ్ఛిత్తివిలసితాకారంబున హత్తియుతరంబు నెఱుంగమి
భవదీయవృత్తంబునకు దృష్టాంతంబు లని పలికి సుముఖాస
క్తిం జూచి. ౧౪౫

గీ. నీకులస్థానవార్త గణించి చూడ
నాసుగాత్రిచరిత్రంబు నంతవట్టు
నీ వెఱుంగకునికి యెట్లన్న నేల యెఱుంగ
నాసుగాత్రిన యే నని యాకె నగియె. ౧౪౬

క. అమ్మాటకు వా రందఱు
నెమ్మనములఁ జోద్య మంది నీ వాసతి వే
నెమ్మోము బ్రతికితి వేమిక
తమ్మున నిమ్మాఱుపేరు దాల్చితి వనుడున్. ౧౪౭

సీ. శతతాళదఘ్నసంజ్ఞిత మైనయట్టిపె
న్మడువున నే నట్టు వడి యెడుతఱి

మత్పతిపాదపద్మములాత్మలోనఁ ది
రంబుగా నిడి తదన్యం బెఱుఁగక
మనసుఁ గుచోనమునఁ గోల్మసలి బ్రిఁగా నది బ్రిం
గినవెన్క రక్షిగించుకొనఁగ లేక
మఱునాఁడు తత్క్రమమహిఁ బడి పొరలుచు
వెడలఁగానిసది యవ్వేళయందు

గీ. ఇచట నున్నవా రిది చెప్పి రంత నేను
నెల్లజనులును వెఱఁగంద నింటి కేఁగి
వాణికిని బ్రొక్కుకొనుచుంటి వదల కెపుడుఁ
బతిఁ దిరుగఁ గూర్ప నింక నీభార మనుచు. ౧౪౮

సీ. దేవి నాలీలఁ బ్రార్థించుచుండఁగ వచ్చె
నరలు నా కప్పుడె నాథుసేవ
మొక్కడి దీవాణి యెటు సేసె నట్లు గా
నిమ్మది యని విరాగమ్ము పొడమ
వేదాంతశాస్త్రకోవిదులగోష్ఠిని గొంత
యోగశాస్త్రజ్ఞులయొద్దఁ గొంత
ప్రొద్దు పుచ్చుచు యోగములకు నంగము లైన
యాసనాదులకు సమర్థ మైన

గీ. ప్రాయ ముడివోవుటకు వెతపడుచు నుంటి
నా కపుడు సుషుమ్ఖాసక్తినాము మొదవె

సుముఖుఁ డన శాస్త్రకోవిదులు నిత్యమును దత్స
మీపవర్తనఁ బరి... యే మెలఁగుచుండెడిక. ౧౪౯

గీ. అట్టివేరఁ బ్రసిద్ధ మైన యట్టితలోనఁ
దల్లితగు లూడఁ దీర్థయాత్రాప్రవృత్తిఁ
గ్రమ్మరించుచుఁ దద ...గుణములు విని
యచటు చేరితిఁ గడమ మీ రెఱుఁగనదియ. ౧౫౦

క. అస్మాదృశాని బాతివ్ర
త్యమ్మున నుతి గనియు నిట్టిదశ నొందితి నేఁ
గ్రమ్మఱఁ బ్రతికి మొకింతయు
నమ్మఁగునఁ గాంతుఁ జేసి యమ్మనో మోహనునిన్. ౧౫౧

ఉ. అనఘున్ ... హామ్ము బ్రతింగియుండ మన్ననాఁ జాలిల నక్కిష్ట
మూర్తిని రానేర్చిన ...కుచిత పాతివ్రత్యస్థి మోయుక్త
మానగిన నీనాథుని బ్రోవకున్న వెఱుకే కల్యాణ ప్రాపిం
చె ద్వాతనిపొందుఁ దద నాతఁ డేదని మణిస్తంభుండుసూ
పొందనున్. ౧౫౨

సీ. చూపి యే బ్రతికినచో పెల్ల వినుమట్లు
నీమాటఁ గడు నల్గి యేనెకర్మ
వశతనో యూయలక్కవడి యూఁపలేక వే
గోద్ధతిఁ జని నీట నుఱికితిఁ గద

నావెనక నాక్కొంచుకొంత సేపునకు జ
 ల స్తంభవిద్యావిలాసగుప్త
నాకసిక్కు నింటిలో నున్నట్లి యున్న మ
 హాత్ము తేజోవిధూతాంధకారుఁ

గీ. జేతిసి జేసి యటమున్న దూరపాత
సంభవం బైనఘనపరిశ్రాంతిచేతఁ
బ్రక్క లెగయంగ రోఁజుచు నొక్క క్షణము
నిలిచి కనుఁగొంటిని సమాధినిష్ఠు నతని. ౧౫౩

గీ. అంతఁ గనువిచ్చి చూచెన న్నాతఁ డేను
బ్రణతి చేసితిఁ జేసి తత్ప్రశ్నసరణి
వెంబడిని జెప్పితిని నావృత్త మతఁడు
నింత కోపివే యనుచు నొక్కింత నవ్వి. ౧౫౪

క. ఇది యొక్కలి యేకాంతపుఁ
బద మని యిట్లున్నవాఁడఁ బరుల నునుపఁ గూ
డదు క్షణము నిందు నని మ
ద్వదనము పెస యంతఁ జూచి దాక్షిణ్యమునన్. ౧౫౫

సీ. నాఁ డెల్లఁ దనయొద్ద నను నుంచుకొని నాదు
 గురుభక్తి తెలిసెఁగుఁ గన్గొనుచు నలరి
నాకు పయ స్తంభనపుమణి యొకటియుఁ
 దా నెక్కసింగపుఁదత్తడియును

దద్వశీకరణౌషధజ్ఞానమును వాద
విద్యయు నివ్వేలు వేడ్క నిచ్చి
పొమ్మని యనిపినప్పుడు గాదె యీశక్తి
యెవ్వరి వేయంగ నెత్తఁబడును
గీ. వారిఁ జంపుదు దుద కనువాక్యమునకుఁ
గడు నలరి మ్రొక్కి యతనియాకర్షణమున
నటకు మును వచ్చి కట్టినిరూహఁబు నెక్కి
మడమ యొక్కింత దాఁకించుమాత్రలోన. ౧౫౩

శా. గంభీరహ్రదము న్వడి న్వడలి యాకాశంబునం బాఱునా
కుంభిద్వేషిని మెచ్చి యెన్ని గల పీఠోణి స్వచిత్రంబు లా
శుంభద్వస్తువు లెల్లఁ జూతు నని పోచు న్వేడ్క నంటి కవ్వయ
స్తంభంబున్మణి చేతఁగాంచుటమణి స్తంభుండు నానొప్పుచున్

ఆ. అతివ నాదుగురువు లంగీకరించిన
యట్టిది యని మిగుల నాదరమున
నేను నాఁడు మొదలుగా నిట్టినిద్ధవే
షమున వలయుచోట్లు సంచరింతు. ౧౫౪

క. ఆవేడ్కలతమి నెప్పుడు
నీవిధమె తలంప నంత నీవు నెఱుఁగు దీ
చోఁ వచ్చియున్న తెఱఁగులు
నావుడు నవ్వారిజాక్షి నగి యిట్లనియెన్. ౧౫౫

స్ర. కన్యారత్నంబ వీవే యగుట కలిగెనా యల్లనాఁ డంతక్రో
ధావేశంబు న్దేర నీ నైకట పుఁబలుకు న్నేఁటి నాచేతఁ గర్ణా
భ్యాసంబుం జేసి చెప్ప న్బ్రథమమున వయఃప్రస్తుతుల్ చేసి
హాసైశ్వర్యోల్లసిల్లంగ నీవే మని పలికితి మా కాస తీర్చునంత
న్విస్పష్టిన్. ౧౬౦

సీ. అని కలభాషిణి గనుఁగొని నీ విటు
రమ్ము నీ కారహస్యమ్ము మునుపు
చెప్పి తారాగ్రణిగాఁ జెప్పింపఁ దగు మఱి
మాయచే నని యప్పుడంతి
చెవిలోనఁ జెప్పంగఁ జేసి యోహో యిని
గా దుపాయ మతండు గట్టిగాఁగ
మాకు శ్రవణకీర్తిఁ దోఁతురఁ విని యెడు
నటుగాక వ్రాసి నీ కని తెలిపెద

గీ. ననిన దూరదృష్టిని గాంచు నని యుఁ గూడ
దనుచు మణికంధరుని జూచి వినుము నీవు
మును పతనిచేతఁ జెప్పించుకొను తదర్థ
మంత నేఁ జెప్పెదనుగాని యనుడు నతఁడు. ౧౬౧

వ. అమ్మణిస్తంభుని నేకాంతంబునకుం దోడ్కొనిపోయి యతని
చేతఁ దొల్లిటితలోఁ బకారణంబును నటమునుపటిరహ
స్యవాక్యంబులను జెప్పించుకొని వచ్చి సుముఖాసత్తిం జూచి

యింక నీ వే మని చెప్పెదో చెప్పు మనుటయు నవ్వనితా
మణి యిట్లని చెప్పె నట్లు శాలీనుండు మదువ్రునకు బుట్టుటకు
మును పు నాతో నేకాంతంబున నుండి ప్రసంగవశంబున.

క. అమృతము సేవించితివో
రమణీ యే మైన సిద్ధరస మబ్బెనో నీ
కోమదుంబ్రాయము మిక్కిలి
కోమ రొందెడు నిసముం గ్రొత్తక్రొత్తగ నెలమిన్. ౧౬౩

క. మగవానికంటె మునుపుగ
మగువ కెడలుం బ్రాయ మండ్రు మానవతీ నీ
జిగిబిగువు లంత కంతకు
మిగులంగం బొలుపొందుటకు నిమిత్తము చెపుమా. ౧౬౪

క. అని యడిగిన నే నెయ్యది
యు నిమిత్తం బెఱుంగ ననుచు నూరక యిట్లం
టిని గాని యేన చెప్పెద
విను మని మొగము చెవిం జేర్చి విభుం డిట్లనియెన్. ౧౬౫

చ. అనిశము నీదుయౌవనశుభాకృతిం గొంగిటం జేర్చు వేడుకం
దనియమిం జేసి వేండితిని దక్కక నీకును గర్భ మెన్నండుం
జనితము గాకయుండ నలశారదం బూజ యొనర్చు వేళ వా
రనికృప నట్ల యిచ్చితి వరం బని యాయమ పల్కె నత్తఱిన్

30

క. దానవ సుమిత్త్రా నీ వె
మ్మేనన్ సౌందర్యగుణసమృద్ధి దలిర్పం
గా నవయౌవన మెప్పుడు
గానఁబడుట యనుడు నేను గడు వెఱఁ గొందన్. ౧౬౭

గీ. నాదుసంగంబునన నీకు నందనుండు
గలుగువర మిచ్చె నాకు నన్నలువసతియు
నేన వేఁడిన నొక్క నాఁ డిదియు నదియు
నొనరు చెట్లొకొ యంటి నయ్యనఘుతోడ. ౧౬౮

క. నాపుడు నాయిష్టమునకు
నీవు విరుద్ధముగ వరము నిట్లడిగితె య
ద్దేవి యని దుర్దమక్రో
ధావిలమతిఁ జని యతండు హ్రదమున నుఱికెన్. ౧౬౯

క. అని చెప్పాటయు మణిస్తం
భునిమాటయు నదియు నైక్యమున శోభిల్లన్
విని మణికంధరుఁ డోమా
నిని సందియపడకు మితఁడ నీవిభుఁ డనియెన్. ౧౭౦

సీ. అవధూటియును సద్యఃకందళత్త్రపా
లంకృతం బగుదృగ్విలాస మమరఁ
బతిఁ జూచి సంతోషభయభక్తివినయంబు
లుదయింపఁ దగురీతి నుపచరించి

యింతదాఁక నెఱుఁగకే నేమి యంటినో యిమ్ము
ననుచుఁ గన్నీళ్ళురా నడఁచుకొనుచు
నడపుల మాటల నగవుల మీాయందుఁ
దొంటికై వడి కొంత దోఁచుచున్న

గీ. వసుధ మానిసిఁ బోలుమానుసులు లేరె
యనుచు నుండుదు భాగ్య మట్లునికిఁ జేసి
యిప్పు డీయన్న చే ఫలియించె నదియు
సజ్జనులగోష్ఠి యిహపరసాధనంబు. ౧౭౧

క. అని మణికంధరుఁ గనుఁగొని
విను చుండుదు మును పు నిన్ను వేమఱు నిచ్చో
టన దూరశ్రవణబలం
బున నీయన నీదుగానమున్ విని పొగడన్. ౧౭౨

శా. గంధర్వుండవు జాతి యొంచఁగ శుభాకారంబు చంద్రత్రపా
సంధానక్షమ మద్వితీయుఁడ విఁకన్ సంగీతసాహిత్యధా
రంధర్యం బరయం దపస్వి వసురప్రద్వేషిభక్తుండవున్
బంధం బొక్కటి గల్గె శాప మనఁగా నాయన్న నీకుం దుదన్

గీ. అనినఁ దచ్చాపగతి కాత్మయందు వగపు
దనరఁ గలభాషిణి మణికంధరుని జూచి
మును కళాపూర్ణుకథ నీవు వినవె ధనదు
పట్టిచే నంత యక్కల తిట్టువడితి. ౧౭౪

చ. అన వుతఁ డెందు నే నెఱిఁగినట్టిది గా దది నీకు నెచ్చటన్
వినఁబడియున్కొనో యవి వివేకము సేయఁగ లేక పల్కె ది
ట్లనుడు మహిందలంచుకొని యానపుని వెడగాఁగఁ బోయియుం
టి నిజము త్రప్పసంగము ఘటిల్లినయ ప్డని పల్కె యత్తఱిన్.

సీ. నారదుప్రథమసందర్శనం బైనట్టి
నాఁడు తత్కథకుఁ బ్రశ్నప్రసంగ
మే తెంచినవిధంబు నాతపస్వియు నపూ
ర్వం బిది యని యద్భుతంబు నొంది
భూతభవద్భావిభువనవస్తువు లెల్ల
నిజయోగదృష్టిచే నెమకి కాంచి
తన కది చెప్పరా దని పల్కుటయుఁ జెప్ప
రాక యుండుటయుఁ గారణము గాఁగ

గీ. నతఁడు దెల్పిన బహుసంపదాదిఫలము
దాను వినినంతవట్టొకింతయును విడక
పూసగ్రుచ్చినరీతి నాపువ్వుఁబోఁడి
చెప్పె నది విని వార లచ్చెరువు నొంద. ౧౭౬

వ. అప్పుడు. ౧౭౭

క. మఱియాళపుబ్రాహ్మణుఁ డొకఁ
డలఘువ్రతనామధేయుఁ డచటికి సంప

త్కాలనాశనుఁడు జపవిధి
తలఁపున నేతెంచి వివిధోక్తిఁ గథేశమున్. ౧౭౮

సీ. విని యాకళాపూర్ణుఁ డన నెట్టిఘనుఁడొ త
త్కథ యంతయును వినఁగలుగు టెప్డొ
సంపదర్థంబుగ జపము చేసిన నయ్య
పూర్వపుఁగథ వినుపుణ్య మబ్బ
దది వినునట్టిభాగ్యంబు సాధించినఁ
దన్మహత్త్వంబుచేతను సమస్త
భోగవైభవమాత్రములుగాక దీర్ఘాయు
వును బుత్త్రపౌత్త్రాదిఘనవిభవము
గీ. గలుగునఁట కడుమంచిమార్గంబు దొరకెఁ
దత్కథాశ్రవణార్థ మీతల్లి నేఁ బ్ర
సన్నఁ గావింతు ననుచుఁ దాఁ జలుపఁ దొడఁగె
మహిత మగుభువనేశ్వరీమంత్రజపము. ౧౭౯

క. మనమునఁ గలభాషిణియుం
దనశాపముఁ దలఁచుకొని వృథాహతి నెచ్చోఁ
జనఁబడునో తడసిన నం
చును సిద్ధుని నతనివాలుఁ జూచి ఘనధృతిన్. ౧౮౦

క. ఏల యిఁకఁ దడయ నీబలు
వాలునియమమునకుఁ ద్రిదివవారాంగనయా

ఘీలపుశాపమునకు నను
కూలంబుగ నడచి చేప్పకొను రాజ్యంబున్. ౧౮౧

సీ. అన మణిస్తంభుఁ డాయకఁ జూచి యీసుము
ఖాసత్తి యోహరిణాక్షి తొలుత
నేను నీపైఁ గత్తి యెత్తిన నిన్ను వ్రే
యకయుండ నీజగదంబమీఁది
యాన పెట్టదె యటుగాన నే వెఱతు నీ
పయిఁ దెగ మునుపటిపాల్లెచాలు
నని మణికంధరుఁ గనుఁగొని నాదువా
లాసఁగెదఁ గొని యీపయోరుహాక్షి

ఆ. చెప్పినట్లు చేసి చేకొను మత్యంత
విపుల మైనరాజ్యవిభవలక్ష్మి
ననుచుఁ బలికె నతనివనితయు నోమణి
కంధర యిది మంచికార్య మనియె. ౧౮౨

వ. అని యతనితోడ వెండియు నిట్లను నలకూబరశాపానుభ
వంబునకుం గాచుకొని యున్నవానికి నీదుష్కర్మంబున సా
ధించినరాజ్యవైభవం బేమికీర్తిసుకృతంబులకు సాధకం బ
య్యెడు నని చింతింప వల దనివార్యం బైనశాపానుభవంబు
పరోపకారంబున కెక్కింప నుద్యోగించి తనయంతన చేరి
యత్యంతప్రార్థనంబు చేయుచున్నయిన్నెలంతచేత మహాదే

కికి సంతర్పణము సేయుట దుష్కర్మం బగుఁ గాదు కావున ని
ష్పృహంతి చెప్పినచోఁ బాప నడపు మని యత్తెఱంగున మఱే
యుఁ బెక్కు ప్రకారంబుల నొడంబఱచిన నెట్టకేలకు నా ద
యాళుం డియ్యకొని వినయపూర్వకంబుగా నద్విషక్తిఁ గాం
గెఁ గలభాషిణియు మణిస్తంభునకు దండంగనకుఁ బ్రణామం
బు చేసి కన్నీళ్లు గ్రుక్కుకొనుచు నిక్కలంకపాటు తక్కిన భ
యంబునకుఁ గాదు సుండు మిమ్ము నెప్పుడు గురుభావన నా
రాధించుచుండ లేమికిం గాని యనుటయు సుముఖాసక్తి యో
యమ్మ మన నెమ్మనంబులకూర్మి లింతటన పోయెనే మీఁద
టనైన నీపతియు నీవు నీకోరినట్లు మమ్ము గురుభావంబున న
డపుకొనియెద రనినఁ గలభాషిణి పునఃపునఃప్రణామంబు
లాచరించి ముకుళితకరకమల యగుచు నిట్లనియె. ౧౮౩

శా. పూతం బయ్యె మదీయకర్ణయుగ మో పుణ్యాంపుటిల్లాల నీ
పాతివ్రత్యముచందము ల్విని మదిన్ భావింపఁగా నెట్టిదు
ర్నీతిప్రక్రియవారికైనఁ గృపతో నీ విచ్చినం గల్గుఁ ద
త్పాతివ్రత్యము నాకు మీఁదనయినం బ్రాపింప దీవింపవే.

క. నావుడుఁ బరమపతివ్రత
వై వెలయుము రాజ్యవైభవానుభవం బెం
తే వర్తిల్లఁగ నలరుచుఁ
బ్రోవుఁడు మముబోంట్ల నీవిభుండును నీవున్. ౧౮౪

వ. అని మఱియు. ౧౮౬

ఉ. అట్టిటు చంచలింపక దృఢాత్మత నుండు మటంచు నిప్పు డే
యిట్టివి సీరుఁ దెల్పునవి యెయ్యవి పెండ్లికిఁ బోవునట్లు గ
న్పట్టుచు నున్నదాన నతిభవ్యవికాసము నుబ్బుఁ జూడ నిన్
గట్టిగ నెన్న దేవతవు గాని నరాంగనవే మృగేక్షణా. ౧౮౭

చ. అని తనుఁ బల్కునజ్జలరుహాక్షిని వీడ్కొని సిద్ధవక్త్రియుం
గనుఁగొని నన్ను చంపెదరె ఖడ్గము నిచ్చెదరే యటంచు నా
తనిబలుకత్తిఁ బుచ్చుకొని తా మణికంధరుచేతి కిచ్చి యో
గ్యనియమగంధమాల్యవతి యై కలభాషిణి నిర్విశంకతన్.

క. తగ నాశక్తికి నభిముఖి
యగుచుం బద్మాసనస్థ యై కూర్చుండెన్
మొగ మొంతయు వికసింపఁగ
బిగి వదలక పొదలుమడిగభీరత మెఱయన్. ౧౮౯

ఉ. కాంత యనంతరంబు మణికంధరుఁ గన్గొని నీ విఁక న్నిని
శ్చింతత దేవి కర్పణము సేయుము కొంకక దద్దఱిల్ల కొ
క్కింతయు శంక లేక మెఱయింపుము చూచెద నుద్ధతద్విష
త్సంతతికంఠఖండనవిచక్షణదక్షిణబాహుశౌర్యమున్.

క. సమరంబున నెదిరించిన
సమదాహితవీరవరులఁ జక్కడఁచుట నై

జము మీాకు నిట్టియెడలన్
బ్రమయక చే మఱవకునికి పటుశౌర్యమునన్. ౧౯౧

క. అని తెలిపెడికలభాషిణి
మనసు తెలివి కరుదుపడుచు మణికంఠుఁ డే
మని చెప్ప నెట్ట కేలకుఁ
దనమది నూల్కొల్పి నడపెఁ దద్వచనంబున్. ౧౯౨

వ. అప్పుడు మృగేంద్రవాహన యతని నుద్దేశించి యోమణికం ధర నీవు దయాకులత్వంబునం జేసి యీాబలిసమర్పణవిధానం బాకించుక విలంబనంబునం జలిపితివి గావున జన్మాంతరమా త్రవ్యవధానంబున సద్యోయావనుండ వగుచు మహారాజ్య వైభవంబు లనుభవించెదు కలభాషిణియుఁ బ్రాణభయంబు లేశంబును లేక మత్ప్రీణనతాత్పర్య ధైర్యాదిగుణంబులచేత నన్ను మిక్కిలి మెప్పించెం గావున మామకప్రసాదవిశేషం బునం జేసి యిపుడు పునస్సహితమస్తకయు నిజపుకీవర్తిని యు నై తనబంధుమిత్రాదుల నలరించు నని యానతిచ్చె నచ్చెలువయు నట్లు బ్రతికి కనువిచ్చి నలుదిక్కులుపరికించి యప్పుడు దా నున్నది ద్వారకానగరివేశవాటీభూషణాయ మానస్వభవనారామభూమి యై యుండుటకు వెఱఁగందు చు నిదియంతయు మృగేంద్రవాహనామహాశక్తికృపావిల సనంబు గాఁబోలు నని యద్దేవిం గొనియాడి తనగమనాగ

మనప్రకారంబు సఖీప్రముఖనిఖిలజనంబులకు వినిపించి ఘనతరాద్భుతానందంబులు గావించుచునుండె నిట మణికంధరాదులు నవ్వరవర్ణినీశరీరఖండంబు లదృశ్యంబులగుటకు వెఱఁగందియయ్యాదిమశక్తిసూక్తిమహిమ పలుదెఱఁగులం బ్రశంసించి రంత మణికంధరుండు మృగేంద్రవాహనకు దండప్రణామంబు గావించి సుముఖాసక్తిమణిస్తంభులఁ దగువిశేషంబుల వీడ్కొని శాపానుభవకాలంబుఁ బ్రతీక్షించుచుఁ గృష్ణదత్తం బైనతనరత్నమాలిక యచ్చట జపపరుం డైయున్నయలఘువ్రతునకుఁ గృష్ణార్పణబుద్ధిని సమర్పించి విపంచి యద్దేవిగృహంబున నొక్కవలభివిశేషవివరంబున నన్యులకుం గానరాకుండ గుప్తంబు చేసి. ౧౯౩

క. అమ్మణికంధరుఁ డంత మ
నమ్మునఁ బెడ రేఁచుచున్న నలకూబర శా
పమ్మునఁ జనియెను శ్రీశై
లమ్మునకును భృగునిపాతలంపటమతి యై. ౧౯౪

సీ. తగ సుముఖాసక్తి తనకు శుశ్రూష సే
యఁగ మణిస్తంభుండు నమ్మృగేంద్ర
వాహనాదేవినివాసంబునంద య
త్యంతజితేంద్రియత్వంబు మెఱసి
యష్టాంగయోగవిద్యాభ్యాసనప్రౌఢిఁ
దనరె నజ్జలజనేత్రయును బతికి

వలసినపరిచర్య సలిపినతుడఁ బహు
ష్ఠను దాను మునుపటిశమదమయోగ
ఆ. వర్తనంబు ప్రేమ వదలక తత్పః
శీలనంబు నెపుడుఁ జేయుచుండెఁ
దదనిశప్రయత్నతాత్పర్యమున నల
బ్ధావకాశుఁ డగుచు నతనుఁ డుడుగ. ౧౯౫

క. అంత మణిస్తంభుఁడు దన
యంతఃకరణంబునందు నలరారెడుదే
శాంతరవస్తువిశేషా
త్యంతదిదృక్షన్ దిగంతయాత్రాపరుఁడై. ౧౯౬

క. పరజవశాలిం దనకే
సరి నాకర్షించి యాత్మసతియుం దానుం
బరమోత్సాహమునఁ గృతా
ధిరోహుఁడై గగనమున యదృచ్ఛాగతులన్. ౧౯౭

క. అరుగుచుఁ గనుఁగొనియెను భీ
కరమకరతిమింగిలాదిఘనజలజంతూ
త్కరవిహరణభృశరౌద్రమున్
నిరుపమఘుమఘుమరవాపనిద్రు సముద్రున్. ౧౯౮

వ. ఇవ్విధంబున నయ్యంబుధిం గనుంగొని తత్ప్రకారంబు కౌతుకకారణం బగుచు సొంపుమీఱఁ దనవనితకిట్లనియె. ౧౯౯

ఉ. శీకరబృంద మెంతయు నశీతమరీచిమరీచిజాలమై
శ్రీకృతధాళధళ్య మయి తేజరిలన్ నిజధర్మ మైనర
త్నాకరభావ మీజలధి యంబుజలోచన చూచితే కడుం
బ్రాకటమై తనర్పఁ దనబాహ్యవిభాగమునందుఁ జూపెడున్.

ఉ. ఓలలితాంగి చూడు కడు నొప్పెడునీరము నోరు నిండఁగాఁ
గ్రోలి తిమిప్రకాండము శిరోవివరంబున వెల్వరించును
ద్వేలఫుటూర్ధ్వధార యలవేలుపుటేటివయిం గుతూహల
శ్రీ లమరన్ నదీవిభుఁడు చిమ్ముదుచిమ్మనగ్రోవినీ రసన్.

తే. ఉగ్రగతిమిశిరోరంధ్రనిష్ఠ్యూత మగుచు
నెగయుసలిలౌఘ మది యొడ్డు మిగుల నొప్పె
నబ్ధివేదిటికుండలితాంగభోగి
ధిస్సనం దనపడగ యెత్తెనో యనంగ. ౨౦౨

ఉ. ఔర్వము పేర ఘోరవిరహానల మెంతయు నంతరంబునం
బర్వఁ దరంగబాహువులు బారలుచాఁచుచునీపయోధి యో
పర్వసుధాంశుబింబముఖి భాసిలెడుం గడు నుల్లసద్రసా
ఖర్వసుపర్వసింధువును గాఁగిటఁ జేర్పఁగడంగు కైవడిన్.

మ. వికచాబ్జానన యీపయోధి శశియావిర్భావకాలంబునన్
సకలద్వీపవతీగణంబు యుగపత్సంప్రాప్తనవ్యోల్లస
న్మకరీభంగపయోధరత్వమునఁ గన్పట్టన్ రసోజ్జృంభణా
ధికతం జేయుచు నాచరింపఁ గడఁగుం దివ్యాపగాశ్లేషమున్

చ. ఉదకముఁ గ్రోల వ్రేలెడుపయోదము శాంపకేళిఁ బ్రభవా
భ్యుదయగళద్రసాకబరిపాలికఁ నొప్పఁ దటిద్విలాసముల్
తదభివృతాంగకస్ఫురణలం దలపింపఁగ నీపయోఘము
ప్పిదము శయించినట్టియురభేపె తెఱంగు వహించెఁ జూచితే.

క. అని పలుకుతనదుపలుకుల
కును ముసిముసినగవుతోడఁ గోమలి లజ్జా
వనతముఖి యైనఁ దద్విల
సనజృంభితకుసుమశరవశంవదుఁ డగుచున్. ౨౦౬

గీ. తనదుభావంబుఁ దెలుప నవ్వనిత మీఁకు
వలసినవిధంబునం బ్రవర్తిలుట గాక
యొందు నాకు స్వతంత్రత్వ మెక్కడియ ?
యనియె ననుటయు నాస్థిఁ డాత్మ నలరి. ౨౦౭

మాలిని. కిసలయకుసుమశాఖాకీర్ణ నానావనాంతో
ల్లసదభినవకుంజశ్లాఘ్యభాగంబులందున్
బిసరుహదళనేత్రన్ బ్రేమతోఁ గూడి నానా
ప్రసవశరవిహారప్రౌఢిఁ గ్రీడించుచుండెన్. ౨౦౮

క. అలఘువ్రతాహ్వయుం డగు
మళయాళపుబ్రాహ్మణుండు మహనీయసము
జ్జ్వలనియమంబున జపవిధి
సలిపెం బూర్ణముగ రెండుసంవత్సరముల్. ౨౦౯

ఉ. శీతలసత్యభాషణవిశేషవిలాససమార్జితాఖిల
శ్రోతృజనానురంజన విరోధినరాధిపగర్వభంజనా
నీతికలాతికౌశలవినిర్జితభార్గవదేవమంత్రివి
ఖ్యాతివిభూతిగర్వహరణ నిరంతరకల్పితవిద్వదర్హణా. ౨౧౦

క. నరసింహప్రభునందన
నరసింహబలారిసమఘనస్థేమబలా
నరసింహకృపాస్పద కి
న్నరసింహాసనపదస్థనతికృద్ద్రవిణా. ౨౧౧

తోటక. మానసుయోధన మంజులనిత్యా
నూనయశోధన యుజ్జ్వలకృత్యా
దానసుబోధన ధర్మదకృత్యా
హీనమహాధన దీపితసత్యా. ౨౧౨

గద్య. ఇది నిఖిలసూరిలోకాంగీకారతరంగితకవిత్వవైభవపింగళి
యమరనార్యతనూభవసౌజన్యజేయసూరయనామ
ధేయప్రణీతం బైనకళాపూర్ణోదయం బను
మహాకావ్యంబునందుఁ
జతుర్థాశ్వాసము.



కళాపూర్ణోదయము

పంచమాశ్వాసము.

శ్రీదఖ్యాతినిరాకృతి
వైదుష్యసుపుష్యదక్షవైభవ యశః
చ్ఛేదప్రాభవ యాచక
ఖేదప్రశమనవిలోల కృష్ణనృపాలా. ౧

వ. అవధరింపు మవ్విధంబున నలఘువ్రతుండు భువనేశ్వరీమంత్రజపంబు రెండుసంవత్సరంబులు పరిపూర్ణంబుగాఁ జేయ సంతట మృగేంద్రవాహన యోబ్రాహ్మణుఁడ నీయభీష్టంబు వేఱొకచోట సిద్ధించు నని పల్కె నప్పలుకులు వినంబడు నంతన యతం డాకస్మికోద్ధూతతీవ్రవాతానీతుఁ డగుచు ననేకజనపదవ్యవహితం బైనయొక్కపురంబునడుమ రాజస్థానమధ్యంబునం బడి తదీయక్షోభాకులత్వంబున నొక్కింత తడవుండి మూసినకను దెప్పలంత విచ్చి నలుదిక్కులుం బరికించి తనపతనప్రకారంబునకు వెఱఁగుపడుచుఁ జుట్టున నున్నసభాసదులఁ గొందఱను గట్టెదుర రెండవదేవేంద్రుం బోలె నపూర్వవైభవంబున నున్నయొక్కరాజును నతనియగ్రభాగంబునఁ బసిండితొట్టియలోపలఁ బొత్తులలో నున్నయొక్కచక్కనిబాలికనుం జూచి యొక్కింతతడవు నివ్వెఱపాటున ని

శ్చలుఁడగుచు నుండి పదంపడి దిగ్గున లేచి మణికంధరద
త్తం బైనయారత్నమాలిక యాశీర్వాదపూర్వకంబుగా నా
రాజునకుఁ గానుకవట్టుటయు నతండు నత్యాదరంబునం గై
కొని కొంతసమీపంబునం గూర్చుండ నియమించి యప్పటి
కిఁ దత్కులనామమాత్రంబు లడిగి తెలిసి యిప్పటినీయాంగ
మనప్రకారం బత్యద్భుతం బది చెప్పెదవుగాని యిటు మా
టాడక యొక్కింత నిలువు మని పలికి యిప్పటికానుక లెవ్వి
యైనను దీనిసొమ్ములు యని యమ్మణిహారంబుఁ దనయొద్ద
నున్నయాశిశువునకుఁ బెట్టించె. ౨

క. అత్తఱి నతపీక్షుల నా
పొత్తులలో శిశువుచిబుకము గళంబుపయిన్
హత్తనది చూచి తెలిదళు
కొత్తుచు లేఁజెక్కు లమర నొయ్యన నగియెన్. ౩

వ. నగి యిట్లనియె. ౪

క. తిరుగఁగ రెండేడుల కీ
సురుచిరహారోత్తమంబుఁ జూడఁగ నాకుం
దొరకె గనంగవ చేసిన
యురుపుణ్యము నేఁడు వెండియును ఫలియించెన్. ౫

గీ. అనిన విని యేమి చెప్పంగ నచట నున్న
వార లెల్లఁ జిత్తరువున వ్రాసినట్టి

ప్రతిమలును బోలె నతినిశ్చలత నొకింత
తడవు గనుపట్టి రత్యద్భుతంబు నొందె. ౩

ఉ. ఎంతయువిస్మయంబునమహీశుఁడు బాలికమోముచూచిమ
త్యంతము వింత లీపలుకు లారయఁగా నిది యెట్టిదేవతా
కాంతయొ కాక యేవిశపుఁగారణజన్మయొ యింకమాటలా
డింతముగాక యంచుఁ దనడెందమునం దలపోసి యిట్లనున్

క. ఓయద్భుతంపుబాలిక
నీయుదయం బరయ రెండునెల లయ్యెనొ కా
దో యెట్లు పలికితిమ్మోయి
నేయెడ రెండేండ్లక్రింద నిది చూచితివో. ౫

క. అన విని యిట మునుపటినా
జననంబున నేను దీనిఁ జాల గుఱుతుగాఁ
గనుఁగొన్న దానఁ గావున
ననఘా యామాట యంటి నని యది పలికెన్. ౬

వ. అమ్మహీపాలుండును నబ్బాలికం జూచి నీవు కారణజన్మవు
గాని సామాన్యం బైనమనుజశిశువుమాత్రంబు గావు కావు
న నీ తెఱం గంతయు నెఱుంగునందాఁక డెందం బమందకౌ
తుకసంరంభంబున సంభ్రమించుచున్నయది నీపూర్వజన్మ
వర్తనంబు లెవ్వి యేమికారణంబున నిచ్చటఁ బుట్టితి వెఱిం
గింపవలయు నని ప్రార్థించుటయు నది తనపూర్వజన్మవర్త

సంబును దజ్జన్మనిమిత్తం బైనతత్పూర్వవర్తనంబును సంస్మ
రణసంబంధపరంపరావశంబును సమస్తంబును గరతలామల
కంబుగా నాకలించి తనపలుకు లాస్థానం బెల్ల సావధానం
బగుచు వింజ మాఱుకిడినట్లు వినుచుండ సన్నరేంద్రచంద్రుస
కు నిట్లని చెప్పందొడంగె. ౧౦

సీ. వినవయ్య యోకీర్తిఘన యిట మునుపటి
పుట్టువు గాక తత్పూర్వ మైన
పుట్టువునందు నంబుజగర్భదేవి పెం
చినయట్టిప్రోదిరాచిలుక నేను
నాకుఁ దజ్జన్మంబునన్ శాప మొకటి
తగుల రెండవమేను దాల్పవలసెఁ
దచ్ఛాపమూల మంతయు నీకు వినిపించె
దను విను మిది నిమిత్తముగ నైన

ఆ. నొకయపూర్వకథ సముజ్జ్వలరసభావ
మాయురభ్యుదయకులాభివృద్ధి
హేతు వతిపవిత్ర మిప్పుడు వినిపింపఁ
గలిగె జిహ్వకలిమి ఫలము నొంద. ౧౧

మత్త. అంబుజాసనురాణివాసమునందు నేను వసించు కా
లంబునం దొకనాఁడు మోద మెలర్ప నాయన వాణితో
నంబరాభరణాంగరాగసమంచితాకృతివైభవా
డంబరంబు కరంబు వింతబెడంగునం గనుపట్టఁగాన్. ౧౨

క. భవనారామమునకుఁ జని
నవనానాఫేలనము లాలస్సించు నరవిం
దవనామోదభరాలస
పవనాహ్లాదములచేత భావము లెసఁగన్. ౧౩

క. కృతకమరాళసమేతా
గ్రత సమరేఖనడిమిమానికపుంగంబుతో
నుతకాంచనసోపాన
ప్రతతులతో నొప్పునొకసరసిఁ జూపెదకెన్. ౧౪

గీ. తరుణసంతానకచ్ఛాయఁ దలిరుఁబాన్పు
నందు నాసరోవరమున కభిముఖముగఁ
బవ్వళించెను దనపాదపల్లవంబు
లూరువులఁ జేర్చుకొని వాణి యొత్తుచుండ. ౧౫

ఉ. అంతట సంతకంతకు నిరంతరమై తనరారుమారుదు
ర్ద్రాంతరతిఁ గాంతఁ బాన్పునకుఁ దార్చెను దన్మఘురాఘరామృత
క్రాంతిరసోద్ధతిం దగు మొగంబులు నాలుగునొక్కమాఱియ
త్యంతముఁ దత్తఱిల్లఁగఁ దవానసముం దనకై మరల్చుచున్

వ. అప్పుడు. ౧౭

సీ. ఆళీలలకు నవ్వె మేలు మే లెంతయు
నీవింత లన్యాయ మింత గలదె

మీ మొగంబులు నాఁగ నీమాడ్కి నువ్విళు
లూఱిన నేకాస్య నొకతె నేను
జాలుదునే యివి చాలించెదనొ మఱి
యేమైనఁ గలదొ యం చామృగాక్షి
మెడ బిగించుచు నించు కెడగ వక్త్రము నిల్పి
యధరంబునకుఁ బాణి యడ్డ మిడుచు

గీ. మొలకనగవును గోపంబుఁ జెలువుఁ జిలుకు
తళుకుఁజూపులఁ జూపులోతర్జనముల
వక్రితభ్రూలతాతాండవంబుసిరుల
మిగులఁ గెరలించెఁ బ్రియుమది మెఱయుమరుని. ౧౮

ఉ. ఆయజుఁ డప్పు డంగనముఖాబ్జము బల్మిని వంచి మోవిపైఁ
జేయటు పాఱప్రొబ్బి పలు సేర్చి నొకించుక నాఁటుసట్లుగా
నాయమకుం గళాభిదుర మైమది నిం పొనరింప మోహసం
బై యుదయించె నొక్కమధురాంచితశబ్దము కంఠసీమలోన్

వ. అంత నావాగ్దేవి యావిధంబున నొదవినకళామర్మభేదనస
మాసాదితమదనసామ్రాజ్యసంపదనుభవావస్థ మానలాఘు
వశంక నప్రకాశంబుగాఁ గడపిపుచ్చుట కుపాయంబుఁ జిం
తించి తద్విరోధకారిణి యైనవిభునియభిమతకేళికి విఘాతంబు
గ నధరపీడనాసహత్వనాటితకంబున నలుకఁ గల్పించుకొని
యవ్వలిమొగంబుగా మరలిన నే నప్పుడు తదీయభావంబం

తయు నూఱ్లైషుఁడనా తమీఁదనాడు జైనకథాశాస్త్ర
ప్రసిద్ధలక్షణంబులచేత నూహించితి నట్టిభక్తుండును నశ్వి
హాదశావికలితశైత్యంబు డయ్యె నుల్లంబునఁ గల్గె నట్టి నెట్టి
కొలిపి యిట్టిటు దెల్పుటకుఁ బోకకుండఁ జింతతుఁ బట్టో
వర్తిశాఖాసమాసంచితసమంజసరత్నమంజరంబున నున్న
న్నుఁ జూచి యోచిలుకచెలువ యుబుసుపోదు కిష్టి యొక్క-
టి చెప్పుమా యనుటయు నేను నోదేవ దేవరమందట నెట్టి
కథయుఁ జెప్ప నేను భాజనంబనే మీఱు చెప్పెదనేని విని
యెద ననుమ నట్లేని వినుము చెప్పెద నని యిట్లనియె. ౨౦

క. కాసారసంజ్ఞతోడను
భాసిలుచున్నట్టియొక్క-పట్టణమున ల
క్ష్మీసంపద నొప్పును సుశీ
లాసుఁడు రాజోక్క-రుఁడు కళాపూర్ణుఁ డనన్. ౨౧

క. ఈజగములఁ గలతనసరి
రాజుల సందడను జయధురంధరుఁడు మహో
రాజితఁ డొనరించెను నిజ
రాజితలీలాకళాపరాజితు లనఁగన్. ౨౨

క. ఆతఁడు సద్యోగావనుఁ
డైతోడఁ నొకస్వభావ్రుఁడు సుసిద్ధునిచే
నూతన మొకమణియు నను
ద్ద్యోతితశార్ఙ్గము మెఱుంగుదూపులుఁ బడసెన్. ౨౩

గీ. ఈమణిశలాక యరుణమై యద్భుతంపు
రంగు గలిగినయది యామోఱుంగుఁదూపు
లక్షయము లాశరాసన మతనువిజయ
గౌరవానీకసంప్రాప్తికారణంబు. ౨౮

వ. అవి యట్లు వడసి యతండు తద్దాతృగౌరవంబునన యనవర
తంబును దాల్చియుండు. ౨౯

సీ. అంతట నొకఁడు మదాశయుం డనుజగ
తీనాయకుండు రూపానుభూతి
యనుభార్యయును దాను దనమంత్రిధీరభా
వాఖ్యుండు దోడ రా నట యదృచ్ఛ
నొక్కెంత పోలయుటయును దత్కళాపూర్ణుఁ
డాత్మకోదండవిహారపటుత
ధీరభావుని గడుదూరంబుగాఁ బలా
యనము నొందించి మదాశయాఖ్యుఁ

గీ. దనకు శరణుచొచ్చినవానిఁ దత్కళత్ర
యుక్తముగ దాసుఁగా నేలి యూడిగంపుఁ
బనులు సేయించుకొనుచు నింపెనయ నిలిపె
నతఁడు వర్తిలుచుండెఁ దదాజ్ఞలోన. ౩౦

వ. అని చెప్పిన నప్పలుకులు సభ్రూవిలాసలోలలోచనాంచలక
లితకల్పిక యగుచు నాకర్ణించి యించుక నగుచు శారద న

న్నుం జూచి యాకళాపూర్ణుండు మఱి యేమి యయ్యె ననిన
కిం దల్లిదండ్రు లెవ్వరనుగు మహాకవులు యౌవన యువగు
టయు నజ్జగన్నుండు డిట్లనియె. ౨౭

సీ. అభినవకౌముది యనుకాంతచే నంత
వరియింపఁబడియెను స్వైరవిలాసుఁ
డాతనికిని సుముఖాసక్తి యనునది
తండ్రియు మఱి మణిస్తంభుఁ డనెడి
వాఁడు తల్లియు నన వాణి హాసంబుతో
గ్రక్కునఁ గ్రమ్మఱి కౌఁగిలించి
యింతలోనన యారయెన్నితబ్బిబ్బులు
దద్దఱిల్లకుఁ డంచు దగ్గరిసిన

గీ. చఱచి యెట్లెట్టు లారాజు జనని మగఁడి
యును జనకుఁ డాఁడువాఁడు నా యనుచు మఱియు
నెంకుల నవ్వుచుఁ జెప్పంగ డాయింఁదు ప్రాణ
రమణ మఱి యేమి యయ్యె నా రాజనుటయు. ౨౮

క. ఆనర్మలీలచేత శ
తానందుం డధికసంభృతానందుండై
తానును మెల పొప్పఁగ న
మ్మానినిమెడఁ గౌఁగిలించి మక్కువ మీఱన్. ౨౯

గీ. వదనములు నాలుగింటికి వరుస గలియ
మెలపుతోఁ దన కంఠంబు మలఁచి మలఁచి
యొసఁగెఁ దదధరపానమహోత్సవంబు
గనుఁ గౌఁగిలితోన చెక్కులు నిమురుచుం. ౩౦

చ. చెలువయు నంతనం దొకటిచే జనితాధరపీడ యై మదిం
గొలఁది యెఱుంగ రెండు నని కోపము చూపుచుఁ జాలుఁ
జాలు న,వ్వలఁ జెపు డేమి యయ్యెను భవత్కథితుం డలరా
జటంచుఁ గౌఁ,గిలి విడిపించి మోము లిరుఁ గేలను బాయఁ
గఁ బట్టెఁ బట్టినన్. ౩౧

ఉ. దానఁ బ్రకాశితంబు లగుతత్కుచకుంభవిజృంభణంబు లేఁ
గానుబెడంగుఁ గొంతవడి గన్గొని చొక్కుచు నంత మోవితీ
పానసుఖంపు వేడియుఁ బ్రియత్వముతో నివి యెల్ల నేర్తు
కొ,నా నృపుఁ డేమి యయ్యెఁ గథ యానతియీం డని పల్కె
వాణియున్. ౩౨

వ. పలికిన నవ్విభుం డిట్లనియె. ౩౩

సీ. ఏమియు నేల యయ్యెడు నమ్మహారాజు
సత్వదాత్ముం డనుసచివుఁ డంత
రమణతో నంగదేశమునందుఁ బ్రముకకం
ఠోత్తరం బనుపట్టణోత్తమమునఁ
దన్నుఁ బట్టముగట్ట నున్నతసామ్రాజ్య
వైభవశ్రీసముజ్జ్వలత నొప్పె

సతనియాప్రరికి మదాశయుండు పసిండి
కోట పెట్టించి మెక్కుడుగ నతని
గీ. దయ వడసె నంతఁ దనదు భార్యయును దాను
నుడుగ కభినవకౌముదీయుతుని నతనిఁ
గొలుచుచును దన్మణివిలోకగుణమహత్త్వ
మునను మధురలాలస యనుతనయఁ గనియె. 3౪

సీ. కని తన్మణీగుణంబునకు మెచ్చుచుఁ బ్రథ
మాగముండును ద్వితీయాగముండుఁ దృ
తీయాగముండుఁ దురీయాగముండు నాఁ
బ్రఖ్యాతి నొప్పువారలు నలువ్రరు
తత్పురోహితులు సత్వరతఁ గళాపూర్ణుఁ
జేరి యాతఁడు దాల్చుచారుమణిని
బర్యాయమునఁ దారుఁ బట్టి తత్సంస్పర్శ
మహిమచే నానందమగ్నులైరి
ఆ. యతఁడు తద్వశీకృతాత్ములై వారాశ్ర
యించి యునికిఁ దనదుహృదయమునకు
నియతివశతఁ జాలఁ బ్రియ మగుచునికిఁ ద
త్క్రియల కెల్ల నిచ్చగించి యుండె. 3౫

వ. అంత వారిలో నొక్కరుండు మిక్కిలిమందెమేలమ్మున నమ్మ
ణిని గరంబు నొక్కి పట్టుటయుఁ గళాపూర్ణుఁడు కోపగించు

కొని వారిఁ బాయందోలి తదపరాధంబునం జేసి తత్స్వామి
యైనమదాశయుని కనకప్రాకారంబు నోల్లక విఘటితంబుగాఁ
జేయించె నతండును దానికిఁ దలంకక యందుల కేమియెట్లై
నను దనవాఁడన తన దేశమునంద యొండైనను బ్రదికెద నని
కళాపూర్ణుసేవ విడిచి కుటుంబసహితంబుగాఁ గ్రముకకంఠో
త్తరపురంబు వెల్వడి యొక్కించుక చనుచుండి. ౩౮

సీ. కట్టెదుటను బూర్ణకలశద్వయం బతి
శోభనస్ఫూర్తిమై సొంపుమీఱఁ
గని వేడ్క నుబ్బుచుఁ జని సుఖంబున మధ్య
దేశంబునను జిరస్థితిఁ దనర్చెఁ
గ్రముకకంఠోత్తరాఖ్యపురంబు వెడలున
ప్పుడు ప్రయాణక్షోభమునఁ గృశత్వ
మును బొంది తేరని ముద్దులపట్టిని
మధురలాలసఁ దలంపఁగ నెఱుఁగఁడ

ఆ. యప్పు డేమి సెప్ప నాతఁ డాపూఁబోఁడి
యెట్టివారిని గణియింప దంత
మీఁదమీఁద సుఖనిమిత్తంబు లొదవుచో
నడుమఁ జెందు నిజజనంబుపీడ. ౩౯

గీ. క్రముకకంఠోత్తరపురోత్తమమున కంత
నరుగుదెంచెను దిరిగి మదాశయుండు

నిజకుటుంబయుక్తముగఁ గన్నసుప్రభాగ్య
మెట్లు ప్రేరేఁచెనో మఱి యొందు నిలక. ౩౮

క. అపగిది నేఁగుదెంచి క
ళాపూర్ణుని గనుఁగొనం దెలంగి నిజకృ
త్యాపగమోల్లాసిని యై
యేపునఁ దత్పుత్త్రి యంత నెంతయుఁ జెలివిన్. ౩౯

సీ. అంత మదాళియుం డల్ల దేఱి కరంబు
పొదలెడుసుతఁ గళాపూర్ణునొద్దఁ
దగ నిల్పి యతనికిఁ దత్ప్రకారముఁ దెల్పి
యిట్టిచిత్రమహత్త్వ మెక్కడైనఁ
గలదె యెందును నీక కాకంచు భార్యయుఁ
దాను దన్మహిమ యంతయును రమణఁ
బొగడుచు నింపునఁ బొదలి రత్యంతంబు
నతనిపురోహితు లప్పుడు నినసు

గీ. పరతఁ బ్రథమాగమాదులు తిరుగఁ జేం
రాకళాపూర్ణు నాతండు నాత్మ నిచ్చ
గించుకొని యుండె నోతటిచ్చంచలాక్షి
సుప్రసన్నత్వ మెంతయు సొంపుమీఱ. ౪౦

గీ. మధురలాలస యంతఁ గ్రమంబుతోడఁ
దల్లిదండ్రులప్రోదిని దరుణి యగుచు

నాకళాపూర్ణుచేత ననన్యసదృశ
మైనసౌభాగ్యఫలముఁ దా ననుభవించి. ౭౧

వ. ఉండె నని చెప్పిన నాకర్ణించి. ౭౨

క. నిరవధికప్రేమోదయ
దురవహ్నావకందళన్మృదుస్మితశోభా
సుచిరకృత్రిమరోష
స్ఫురణంబున బొమలు ముడుఁచుచున్ సతి పతితోన్. ౭౩

చ. అటుశలఁచెరయెంతటిమహాత్ములుమీరలు నాదుమీఁద నా
కటకట మీవచోరచనకౌశల మోభువనప్రపంచసం
ఘటనధురీణ యన్న సగి కామిని యిందిపుడేమిగాంచియీ
కిటుకు గడించి పల్కె దెఱఁగింపుము కల్గిన నాకు నావుడున్

సీ. చెల్లఁబో మీసేవ సేయుచు నింతమా
త్రము నెఱుంగఁగ లేన ప్రాణనాథ
యీదంటమాటలు నిట్టిభావంబుల
విధము నే నిచ్చినవిద్యలకద
యిప్పటిమనవృత్తి మీకథ సర్వంబు
తుదముట్ట నేమి చెప్పెదరొ యనుచు
నూరక యిందాఁక నుంటి నంతయుఁ జెప్పె
దను నది వినవలసిన వినుండు

గీ. కొలఁకు కాసారపురముగాఁ బలికి యందుఁ
బొలుచునామోముసీడ సంపూర్ణశశియు
ననుతలంపునఁ బలికితి రవుడు దానిఁ
బ్రకటముగఁ గళాపూర్ణుఁ డన్ రాజు గాఁగ. 29

వ. ఆరాజు=ఆకళాపూర్ణుఁడు, సరిరాజులనెల్ల లీలాకళాపరాజి తులం జేసె ననుట=ఆవదనప్రతిబింబచంద్రుఁ డెల్లముఖచంద్రులకు నెక్కుడయినసౌందర్యము గలవాఁ డని యతిశయోక్తిని మీామహత్త్వవిశేషంబు దెలిపితిని, ఇవియంతయు విస్పష్టంబు, మఱి యతఁడు స్వభావుఁ డనుసిద్ధునిచేత తను ర్బాణంబులు నొక్కయరుణమణిశిలాకయుం బడసె ననుట= భ్రూలతాపీక్షణంబులు నఫెరంబును స్వభావంబుచేతనె కలిగియున్నవి యనుట యని యెవ్వరికిఁ దెలుంగఁబడదు, మహాకయుం డనువాఁడు సూతానుభూతి యనుభార్యయుం దాను సీరభావుఁ డనుమంత్రితో నలుఁగురు నటుల వలసినమాత్రఁ గళాపూర్ణుం డాధీనభావుని దనఫెనుస్వ్లాసంబునం బలాయనంబు నొందించి మదాశయు నతనిభార్యతోడం గూడ నిజ దాసునిం గావించి సేవ సేయించుకొనియె ననుట=ఆకాసారంబునకై మీాహృదయంబు దృష్టియుం దానును ధైర్యంబుతోడఁ గూడ నొక్కించుక ప్రవర్తించిన మున్ముఖప్రతిబింబంబు నిజభ్రూవిలాసంబున ధైర్యంబుం బొఱఁదఱిమి మీాహృదయంబును దృష్టిసహితంబుగా నాకర్షించి విడువ దను

టమై కానిపించుచున్నయది, అంత నిప్పలుకులకు నాకు న
వ్వువచ్చినది నది మన్ముఖప్రతిబింబంబునఁ దోఁచినం జూచి
మాఁకున్నను లేఁతవెన్నెలతో నామ్యాతిశయంబు దోఁపఁ
దదక్షేవాక్యవపాసంబుఁ గల్పించి యభినవకౌముదీశబ్దంబు
నఁ బలికినది స్త్రీలింగత్వసామర్థ్యంబున స్త్రీనామధేయం
బై కానుపింప నభినవకౌముది యనుకాంతచేత నతండు వరి
యింపఁబడె నంటిరి, ఆకళాపూర్ణునకు సుముఖాసత్తి యను
నది తండ్రియు మణిస్తంభుఁ డనువాఁడు తల్లియు ననుట = ఆ
ప్రతిబింబంబు శోభనముఖసామీప్యంబు కారణంబుగాఁ ద
న్మాసారమధ్యమణిస్తంభగర్భంబున నుదయించె నని చెప్పుట
కాదె యందు స్త్రీత్వపురుషత్వంబులు మీర లేమితడఁబా
టునను విజ్ఞోమపడఁ గల్పించి పలికిన నేను హాసౌత్సుక్యంబు
లాపఁ లేక మీకభిముఖంబుగాఁ బొరలినం గాసారమధ్యవి
ద్యోతమానప్రతిబింబంబు వోయి మన్ముఖంబు మీకు నెదు
టఁగాన్పించినది నది మదీయదేహంబునందుఁ గంఠోపరిభాగ
మునం గనుపట్టుటం జేసి యాకళాపూర్ణుండంగదేశంబునఁ గ్ర
ముకకంఠోత్తరపురంబునం బట్టంబుఁ గట్టుకొనియె నంటిరి,
అది మదీయాత్మాధీనంబు గావున సత్వదాత్ముం డనుమంత్రి ప
ట్టంబు గట్టుటగాఁ జెప్పితిరి, సత్వదాత్ముం డనఁగ = సమీచీన
త్వదాత్ముం డనుట తోఁచుచున్నయదియు, అంతట మీరు
మత్కంఠపరిరంభణంబు గావించి యది యుష్మదాత్మాధీనం

బగుటను మీబాహువులు సువర్ణవర్ణంబు లగుటను మదా
శయుండు క్రముకకంఠోత్తరంబునకుఁ బసిండికోలఁ బెట్టించె
ననిరి, మీయాత్మయు దృష్టియు నెట్టిమమతావశంబునో
మన్ముఖంబునం బాయక వర్తిల్లుచు మధురాధరేచ్ఛ యా
ర్జించుట యరసి మదాశయుండు భూపానుభూతిసహితుండై
యాకళాపూర్ణునకు సేవఁ జేయుచుఁ దన్మణిశలాకామహ
త్త్వంబున మధురలాలస యనుతనయుం గాంచె ననిరి, అట్లు
మధురలాలసఁ గనినం దన్మణిశలాకామహిమకు మెచ్చుచుఁ
బ్రథమాగమప్రముఖు లయినమదాశయునిపురోహితు ల
మ్మణిశలాకం బట్టి చూచుచుఁ దత్సంస్పర్శనమహత్త్వంబున
నానందమగ్ను లయి రనుట=చుంబనేచ్ఛానంతరంబున మీ
ముఖంబులు నాల్గును మదీయాధరపానంబున నింపొందె న
నుట గాదె యాముఖంబులు ఋగ్యజుస్సామాథర్వణప్రాదు
ర్భావకారణంబు లగుటను మీయాత్మకు నధీనంబు లగుట
ను గ్రమంబునఁ బ్రథమాగమాదినామధేయు లైనమదాశ
యునిపురోహితు లంటిరి, అంతట నేను మీముఖచేష్టలచేత
నధరపీడ జనించినఁ గోపించి వానివారించి కౌఁగిలి విడిపించు
కొనిన నదికళాపూర్ణుండు తనతాల్చినమణిశలాక యాబ్రాహ్మ
ణులయం దొక్కరునిచేతఁ గొంత పీడితుం డైనఁ గనలి వారిం
బాయఁ దోలించె ననియుఁ దత్స్వామి యైనమదాశయునికన
కప్రాకారంబు విఘటితంబు చేయించె ననియుఁ బలికితిరి, అంత

దేవరచిత్తం బుద్దృష్టిసహితంబై మన్ముఖంబును విడిచి పరిరం భవిశ్లేషప్రకాశితంబు లైనయితరావయవంబులకుఁ బోయి న నమ్మహాశయుండు నిజభార్యాసమేతుం డగుచు నాకళా పూర్ణునిసేవ విడిచి తదాశ్రయం బైనయంగదేశంబునకుఁ బోయె నంటిరి, అట్లు పోవునప్పు డెదుట నొదవినపూర్ణకలశ ద్వయశుభనిమిత్తదర్శనంబున నుబ్బుచు నేఁగి మధ్యదేశంబు నం జేర నివాసంబు గావించె ననుట=వక్షోజయుగళసందర్శ నంబున నానందించుచు నరిగి వలగ్నభాగంబు నవలంబించి తడవు నిలిచె నని పలుకుటగాదె ముఖంబుఁ బాయుట యూ డిగాఁగ నక్కేచ్ఛ యడంగినఁ బ్రయాణక్షోభంబున మధుర లాలస కృశత్వంబు నొందె నంటిరి, అంత దృష్టిసహితంబుగా మీమహాత్మ తిరిగి మన్ముఖమునకు వచ్చుటయు దానఁ జుంబ నేచ్ఛ మగుడం బరితుష్టినొందుటయు నది ముఖపానంబుచేత సఫల మగుటయుఁ గ్రమంబున మదాశయుండు కుటుంబస హితంబుగా మరలి కళాపూర్ణునిసేవకు వచ్చె ననియుఁ దత్రా రణంబున మధురలాలసకుఁ గృశత్వంబు మానె ననియును నది యౌవనంబునఁ గళాపూర్ణుపరిగ్రహంబు వడసె ననియు ను మీకాముకత్వసముచితవచనరచనలఁ దేటపఱచితి రిది యంతయు నిట్ల యగునో కాదో యానతీయవలయు ననిన న తం డట్ల తప్పదని నగుటయు నతనియథార్థవాదిత్వంబునకు మెచ్చుచు నిట్లనియె. ౮౬

క. ఇమ్మగుపక్షిసహస్రపువా
క్యమ్ములయెడ బొంకు పిశునుఁగా మీవలనన్
నిమ్ముఁ గనిరహస్యపాక్ప్రీటి
తమ్మికడుపు చల్లనై సదా మనవలయున్. ౮౭

క. అని పలికినతఁ బ్రియభా
మినిపలుకులకును బ్రమోదమేనుకహృదయుం
డును దత్సురరంభణపటుఁ
డును నై యాపద్మజుఁడు గడుం బొలుపొందెన్. ౮౮

ఆ. అని సరస్వతికిని గనకగర్భుఁడు రహ
స్యముసఁ జెప్పినట్టిసరసపుఁగథ
యేర్పడంగఁ జెప్పి యిట్లని పలికె నా
శిశువు వినుజనులకుఁ జిత్ర మొదవ. ౮౯

తే. తమయభీష్టకేళితమినో తిర్యగ్జంతు
వని యొకను గణింప కవ్విధమునఁ
జెప్పుకొనఁగ వింటి నప్పలుకు లేను నా
నడుమఁ గదలి పోవ జడిసి యుంటి. ౯౦

ఉత్సా. అంతఁ బంజరంబు వెడలి యట్టు నిట్టు నొయ్యనం
గంతు లిడుచు జాజి జాజి కడకుఁ దొలఁగి వచ్చితిం
జింత సేయ మింతతడవుఁ జిలుకయున్కి యనుచు నా
యింతి కొంత యలుగ నున్న నేమి యనుచుఁ బతి నగన్. ౯౧

సీ. అంతట నాకసమయంబున నంభోజ
సంభవు సేవ తాఁ జలుపుకొఱకు
ననుపెంచు సిద్ధేశ్వరుని వెంటను రంభ
చనఁ బెంచి భారతీసతిని గొల్వ
నంతఃపురంబుకన్యాంతరంబులు కొన్ని
చొచ్చి యేతెంచి యచ్చోట నొకట
పంజరంబునను ముప్పటియట్ల వాగ్దేవి
మణితవిశేష మాత్మకు సుఖముగ

గీ. నొయ్యనొయ్య నావర్తించుచున్న నన్నుఁ
జూచి దగ్గఱ వచ్చి యాసొంపు మిగులఁ
జిత్ర మిది యయ్యవారిసంసేవవేళ
నమ్మగా నగ్గడించిరో యనుచు నడిగె. ౧౩

ఉ. ఏమనఁ దాఁపురాని తెఱఁగేర్పడఁ జెప్పితిఁ దత్స్వరోదయం
బైన తెలుఁగుఁ దత్ప్రభవ మైనకథాకథనంబు నంతటన్
మానఁగ నీక యవ్విబుధమానవతీమణి ప్రేమతోడఁ బై
పై నడుగన్ వివేక మొకపాటియె చిల్కల కేమి నేర్పనన్.

ఆ. ఇట్లు చెప్పి యంత నే నవ్విలాసిని
పలుకు మనఁగఁ దొంటిపలుకుఁ బలుకు
రెండుమూఁడుమాఱ్లు వెండియుఁ బలుకంగ
నచటి కేఁగుదెంచె నజునియతివ. ౧౪

వ. ఇట్లేఁగుదెంచి కనుబొమలు ముడివడఁ జూచు నన్ను నవలోకించి.

చ. తలఁకక యోసి యేమిటికి తల్ తలపెట్టి దాని కిచ్చెదం
వెలియుటు గాచి నీవు పెచ్చు పెమ్మ తేహారితంబు దానికి వేకెదా
బళిబళి యాపికారములు భ్రాంతి యుపేక్షితఁ బాగ లండె పై
యిలపయిఁ బుట్టు మంచు నిపియించె మనంబున నల్ల-
హొచ్చఁగన్. ౯౩

క. రంభయుఁ జతోత్రపపుస
రంభమునకు వెఱచి యొక్కరత్నము యోషి
స్తంభమునుఱుఁకొన నొకిఁగని
జృంభితత్రపోషభాష చెప్పఁ బడుకొంకెన్. ౯౪

సీ. సలువ యేతెంచి యెన్నఁడు లేని యింతకో
పప్పుఁబలు కిది యేమి పతిఁతి యనుచుఁ
దనభార్యఁ బలికె నవ్వనితయుఁ గోపంబు
మించి శోభిలుమృదుస్మితముతోడ
వినరుగా యీచిల్కపక్షిము మున్నుద్యాన
వనములో మన మాడుకొనినయట్టి
యాకథమాట లాద్యంతంబు రంభతోఁ
జెప్పుచున్నది యేచు నప్పలుకులు

గీ. వింటి నిపుడు వచ్చుచు గోడవెనుక నిలిచి
యనుడు నది యేమి యెఱుఁగు నిట్లదయవృత్తిఁ

దిట్టదురె యంచు సతిఁ బలికి యట్టిశాప
గతికిఁ గుందెడున న్నంతఁ గరుణఁ జూచి. ౫౪

వ. మీయమ్మశాపంబునకు నొఁగా దన నెవ్వరికి నెట్లు వచ్చు నది యట్లనుభవించి తదనంతరజన్మంబున మదాశయుం డనుజగతీపతికి మధురలాలస యనం దనయ వై జనియించి కళాపూర్ణుం డనురాజునకు భార్య వై యనన్యసాధారణం బైన యైశ్వర్యభోగంబు లనుభవించుచు సహజం బైనపరమపాతివ్రత్యంబున సకలధర్మంబులు సాధించి కృతార్థ వయ్యెదు విచారింపకు మని వారిజాసనుండు పలికిన శారద యవ్విభునిం జూచి యిది యేమయ్యా వెండియు మదాశయుండును మధురలాలసయును గళాపూర్ణుండు నంచుఁ బలుకుచున్నవాఁడ దేవరకు నిప్పుడు నవియ కలవరింత లై యున్నవియె యనుచుఁ బలికి నవ్విన నతండు భవదీయవదనవర్ణనాసంబంధకథలయందు నాకుఁ గలవరింతలు సంతతంబును గలుగుట నిజంబ యైన నిది యట్లు గాదు మేదినిమీఁద నింకఁ గళాపూర్ణుం డనురాజు పుట్టఁగలం డతని కిది పత్నియుఁ గాఁగల దనుటయు నేఁ దత్కథ వినవలయు నానతిమ్మని సరస్వతి పల్కిన నిట్లనియె. ౫౫

సీ. కాంత మున్నిన్నయీకథ యీకథయ నమ్మ
మంచు వాచ్యత తోఁచినట్టినామ

జాతిక్రియాదికసకలపదార్థవా
క్యార్థాంతరము లెఱ్ఱఁ జూపెడు నుపాయ
గలయవి యిందు తత్పాఠకేంద్రు భేదంబు
పఠికింప నోపరింపఁ బడనె పలికె
నను నివి మొదలైనయట్టిభూతార్థంబు
క్రియలపట్టున నోపరించుఁ బడయు

గీ. నిలుపు ననునివి యాజిగాఁ గలభవిష్య
దర్థవచనంబు లైనక్రియాపదంబు
లనుచుకొనుటయె వాసి యొందును దలంప
నోసుధాంశువిలాసప్రహాసివదన. ౭౦

వ. మఱియు శ్రోతృజనాపేక్షానుసారంబునఁ దత్తన్నిమిత్తోపా
ఖ్యానంబులచేత నిదియు కొంత విస్తారంబు నొందఁగల దవి
చెప్పఁ బనియేమి ప్రధానకథాభాగం బింతియె నాప్రన. ౭౧

సీ. అనిన సరస్వతి యద్భుతం బంది యో
క్కింత విచారించి కాంతుఁ జూచి
యారాజునకు సుముఖాసత్తియనునది
తండ్రియు మఱి మణిస్తంభనాముఁ
డగువాఁడు దల్లియు నయ్యోదరే యన్న
నం దేమి సంపియం బదియు నీదు
చేష్టావిశేషంబుచేతన కాఁగల
దని బ్రహ్మ పలికె నవ్వనజముఖియు

గీ. మిగుల వెఱఁగంద మొనయఁ జగుచు మీరు
స్సృష్టికర్త తెట్లైనఁ జేయఁగలరు
నుడికి పలికినయట్లు చేయుదురు గాని
వట్టి కోటీశ్వరులు నాకును గట్టఁజనదు. ౬౨

క. తలపెట్టుకొఁ డీక నెన్నఁడుఁ
గలనైనను మత్ప్రసంగకారణమున వ
ర్తిలెనట్టియీకథాస్థితి
యిల నిట్టిపై నోరఁ దివియ నేత్రై పాలున్. ౬౩

సీ. మఱి మఱి నేకతంబునఁ జెప్పుకొనినట్టి
కథ యిదే తొలిన యిక్కడను బుట్టె
సంకేతమాత్రము గాక యిటమీఁద నీకథ
వృద్ధిపొందఁ గలుగఁ జెప్పితిరి మీరు
తొలుతన యిది బ్రహ్మవలన వచ్చినయది
యనఁగఁ దబ్బాల మెయ్యదియొ యనఁగ
వాఙ్మయప్రతిబింబవర్ణన మనఁగ ని
ట్టిప్రసక్తి నిది సంఘటిల్లె ననఁగ

గీ. వచ్చె నగుఁబాట్లు నాకు మీవలన నాథ
నన్ను మన్నించి యింకనైనను దడవక
మీర లూరకయున్న నెవ్వారు నంత
వినరు గాన గుప్తంబు గావింపవచ్చు. ౬౪

మ. అనుడుం బైపయి మాటగాక యిది యేమాశ్చర్యకృత్సర్వగాంగో
భనలీలాయశ మేకి కల్పితము పిపట్కు న్నప్తనో మట్టిం
బురు నేకం బగు నేని నాలుకతుద న్నీక రం కెరిస్తా పిలా
సిని యేనమ్మెద నంచు బ్రహ్మ సగిపించె న్నేంకురాలు న్ మే.

మ. ఘనయత్నంబున న వ్విడంచికొనుచుం గంజాక్షియు న్నా స్వే
యే, మనిసం గోపము వచ్చుచున్నది సుడీ యత్నాంతము న్న
న్నింకం, జెనకిన్ రాకుండు చాలు నవ్వే లని నైచెం గాంతు
మీంద న్నిజ, స్తనగుచ్ఛప్రతిచుల్లమాల్లికడ నోడ్యాప్తరం కకం
బంతటన్. ౬౬

మ. అనయంబుం జల మొప్పంగా మఱియు నాయాబ్జాసనుం డట్ల
యా, డెను మాయుం డిపి యంచు వాణియును పేంజెం జేక
తా నొక్కచే, తనకంఠంబును గాంగిలించి యొక చేతన్ గడ్డ
ముం బట్టి చెక్కున జెక్కు నుచు నొక్కచన్నొంగ యుక్క
కోణంబుతో రాయంగన్. ౬౭

తరల. అతండు నేల పెసంగె దోజలజాక్షి బ తెల్పటు లున్న నీ
కత ప్రకాశిత మాట నీ మదిం గాంక్షితంబ యవశ్యమున్
క్షితిం బ్రసిద్ధము గాంగ నున్న విచిత్రసత్కథ నీ కస
మ్మతమె య ట్లగు నేని యేమహిమం బ్రసిద్ధత గల్గెడున్. ౬౮

సీ. వివరింప సకలవస్తువులప్రసిద్ధి వా
గ్జాలమూలంబు వాగ్జాల మెల్లం

ద్వన్మయం బిట్లుండెఁ దరుణి నీమది కన
మ్రత మైనయట్టి వి మహి వెలయు నె
యాకళాపూర్ణ మహారాజుకథ తావ
కీనశృంగారలీలానిమి త్త
మగుచు మన్ముఖజాత మగుచు నవశ్యంబుఁ
గరము ప్రసిద్ధంబు గాఁగలయది

గీ. నీకుఁ బ్రియ మని వేఱ వర్ణింపనేల
నీ విపుడు పల్కుపల్కు స్వాభావికంబ
పతులయనురాగలీల లేపగిది నైన
వెలయఁ గోరియు చాఁచు టింతులగుణంబు. ౘ౯

వ. అనిన విని యాభారతీదేవి యావారిజాసనుం జూచి మీర
లింత చలముఁగొని సమర్థింప నాకు నేఁ గా దననేల యడి
యును గాక యారాజు వాలాయంబుగా ధరణిం బుట్టఁగ
లండఁట రాజ్యంబును జేయునఁట యతనిచరిత్రం బెట్లును
వెలయఁగల దఁట యిది సిద్ధంబు దానిసంగడిన యస్మద్ర
హస్యకథ వెలయుటకు నియమం బే యనుటయు నంత డిది
మునుపను నది వెనుకయుం గా వెలయు నని పలుక నట్లని
వెలయుభంగు లెవ్వియో యెఱుంగవలయు మీర లెక్కడఁ
నుమువకుండుం డని ప్రార్థించి నుడువ ననిపించుకొని నన్నుఁ గ
నుంగొని యిది యిప్పుడు వారాంగనాజన్మంబునఁ బుట్టను
న్నయది యందు నేతద్భోధశంక నెరయ లేదని పలికి రంభ

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] నావశ్యకంబుగ [illegible] బని పల్కెన్.

చ. సతి పతిఁ జూచి [illegible] జాలును [illegible]
ధృతియు [illegible]
పతి [illegible]
క్షితిపయి [illegible]

క. అని మాహాత్మ్యంబున [illegible]
తన వర్తన [illegible]
వినిపించి విచిత్ర [illegible]
సనిధానము [illegible] రాజునకు [illegible] 2.9

క. కలభాషిణి యనుపేరన్
వెలయుచు నే వాణి [illegible] విధిఫల [illegible]

[illegible] గపిక నొకదాని [illegible]
[illegible] జూచి దాని [illegible] నాకీదను పై. ౭౩

[illegible] [illegible] మయమునకు
నాకది [illegible]
కలిసి [illegible] తలఁచి యిప్పుడు
[illegible] గాంచి [illegible]. ౭౪

వ. అని చెప్పిన. ౭౫

క. అల [illegible]
[illegible] ముని సుస్థితుఁడై
[illegible] ప్రతిఁ [illegible]
కేలఁ [illegible] లేచి యిట్లని పలికెన్. ౭౬

క. [illegible] జన్మమునందును
కలభాషిణి యనఁగఁ బరఁగి [illegible]ంచినదీ
యల[illegible]త్రులతో నా
[illegible] నొకవ[illegible] బారాయణమ్యెన్. ౭౭

సీ. అనుచు నీ కేమి [illegible]ణము [illegible]ఁ జెప్పు
మనుచు నా[illegible] [illegible]వ్యాతివవలనఁ
[illegible] గీతాపూర్ణ విని చదివి జపంబు
[illegible]గు నా సభఁ బడి[illegible]యును జెప్పె. ౭౮

ఉ. చెప్పి యతండు బాలికకుఁ జేసెఁ బ్రణామములీ ధరాత్మ జా
ల్లివ్వాని రా[illegible] నాఁడు నాకుఁ గలదే [illegible]
యొ ప్పిఁక నీకు నాథుఁడుగ నున్న మహాత్ముఁడు నన్నుఁ జూచి నా
కెప్పుడు మాఁడఁగాఁ గలుగు [illegible]

ఆ. క్షితిసుపర్వ యేను జెప్పిన [illegible]
యుండ దటఁ వెుకండగి యున్నవాఁడ
వీర లెల్ల నడిగి వీరు చెప్పఁగ వినుఁ
మనియె శిశు వజంబు సాదరమున. ౮౦

గీ. ఆ సభాపతిఁ జూచి యాయమ్మ యాడు
పలుకు విని యిట్టి కృపాలు యే[illegible]
నాకు మీపేరు మీ వర్తనములు నెత
దీయనామ వర్తనములు దెలియఁ బడఁగ. ౮౧

మ. ఇది యేలోకము యే[illegible] మఱి మీ [illegible]
బాల యెట్టిదియో యేమియుఁ గాన [illegible]
దంబు వి[illegible]భ్రాంతశం, [illegible] యున్నవాఁడఁ దెలి
యం జెప్పించుకో వేళ గల్గద [illegible] దర్శాభాక[illegible]
నలీలాభవ్యవైచిత్రిచేన్. ౮౨

సీ. అనుడు సజ్జనపాలుఁ డట్లు యూ వేళ గ
ల్గద యున్న మాట నీకతయు నాకు
నడుగఁగ నెడ లేద యంత కంతకు నమ్మ
తపుఁగథ లాడవ నిందాఁక నసఘ

క. శ్రీలం గొంత నిస్తుల్యేంత పంపుడు విరా
నీ నిలుకఁ జెప్పెద వినుము తెలియ
శే. కళాపూర్ణుఁడ నిది మా స్వభావం డి
చ్చినయట్టి మాయయును సింగణియును

గీ. నమ్మలుచు నీరు ప్రథమరాగమహిమ లైన
యట్టి యలఘుప్రేమ మహిమ సత్వ మాత్మఁ దాతఁ
దాతఁడు మహాశయుండు మహానుభూతి
నుల్లయుడు దాకెవిక్ష యాయుధుడు నిపుం ౧౩

చ. వినఁగలఁ డీ ప్రసాదయుతుఁ డప్పుడు కేడ్చుల్లె ననుమున్ భజించి
యుండెన్, జన ననుదెంచినాఁ డిపుడు నాకడకుం దటు నట్లు
నాయనమృద్ధకము సేదదేరెనని జాయయుఁ దాను మున
మ్మాదంబునం, దనకుచు నిట్లు ముందట నతం డిడినాఁడు ప
రీక్షితాత్మ్యత్రోన్. ౧౪

వ. దీని వేఁడు మధురాలాపన యొనర్ బరఁగు నని యాయా పేరుల
వారు నరసెజుఁ జూపి చెప్పె యిది యంగదేశంబు నగు సీపురం
బు గ్రంథకర్తృ నామధేయంబ నే జనియించినది
యున్ననాగారపురంబ యని యిచ్చటికి కనతిదూరంబున నున్న
యది యిన్నియుం జెప్ప నేల వేసునూట యొకటి కల దని
యుఖ్లసించె. ౧౫

సీ. ఇవ్విధము వాణికిఁ జెప్పి సత్యభామకథలోని
నాఁటిపేర్లను వారి వర్తనంబు

లోకటియుఁ దక్కి యుండు [illegible]
[illegible]
బహుదానార్హ్యతేఁ భాగ్యంగ [illegible] పడ
[illegible] ప్రకటిబి- బా- నామతిర్ర
కల్పనాకే ప్రకారసమాత్రము [illegible]
యస్మదాఖ్యాన [illegible]

గీ. తోడ [illegible] నాకింత [illegible]
సమ మగుట యెల్ల యనువిచారము [illegible]
నడుమఁ దత్ఫలకుడు [illegible] నేయఁ
జనమి నూరక యుంటిని వినుచు [illegible] ౮౩

క. అంతటఁ దత్ఫలితుఁడవ్వ
త్యాంతముచేఁ దీక్ష [illegible] నా [illegible]
బంతయు [illegible] మహా
[illegible] నతఁడు [illegible] నన. [illegible]

గీ. ఆజ్ఞ [illegible] చెప్పి [illegible]
[illegible] యుడు [illegible]
యునె మహీపాల నీకు నాయుల్లమునకు
నిది వెఱఁగొందుచున్న [illegible] ౮౮

క. అన నాకును దద్వాక్యం
బనయము చిత్ర మగుచున్నయది యాశిశువా

స్త్రైణ[illegible]
[illegible] మబాపము చూడఁ గడుగు మాని తెల్విపడన్. ౮౯

క. [illegible]
[illegible] కృతార్థుల [illegible]న్
భావించి [illegible] కట్టి [illegible]న్
భావియు [illegible] మొదలి [illegible] దెలియున్. ౯౦

వ. అని [illegible] పలికెఁ. ౯౧

క. అలఘు వ్రతుఁ డప్పుడు కృతాం
జలి యై [illegible] జూచి సర్వము నీకుం
దెలియఁ [illegible] యాభా
తెలపతిజన్మము [illegible] దయఁ దెలుపఁ దగున్. ౯౨

వ. [illegible] సీకళాపూర్ణకథాకర్ణనఫలమహత్త్వం
[illegible] బడంబడి యత్తినాజపంబునకు ఫలం బైనయితని
కథ [illegible] నీకృపనే కలిగె [illegible]మాత్రంబును గాక యీ
కల్యాణచరిత్రము ప్రత్యక్షంబు చూడఁ గంటి నత్యద్భుతం బై
[illegible]తనిజ [illegible]ప్రకారంబును సవిస్తరంబుగా నానతియిచ్చి
నన్నుం గృతార్థుని జేయు మనిన నమ్మధురలాలస యిట్లని
వినిపించె. ౯౩

సీ. భూవిబుధోత్తమ నీవు మృగేంద్రవా
హనగేహమునకు మున్నట్లు వచ్చు

నప్పుడు మణిస్తంభముఁ గనుసిద్ధుఁడును సుము
　　ఖాసక్తి ... మెఱుఁగు తలని కేయు
నాతోడిసంభాషణమున సక్తిలుచుండె
　　కెఱుఁగుము గద యని యెన్నుడుఁగ
దత్యాశ్చర్యవృత్తి మాతయుఁ జెప్పె నుల్లసి
　　వారలు యోగ్యప్రవర్తనుః

గీ. సమ్మహాశక్తిభవుఁ డంబుజాద కొల్చు
నాప్తి విజితేంద్రియతఁ బ్రవర్తిల్లుచుండి
రదియు నీకును జెలిసినయది మె యంత
వా రచటు వాసి చని యొక్కవనములోన. ౯౪

గీ. రతి సలుపుచుండి సిద్ధుఁ డోయతివ నీవు
పురుషుఁడవు గమ్ము నాతిత్వమును భజింతు
నే ననుచు విపరీతరతేచ్ఛఁ బలికెఁ
బలుకుటయు నాదరమున నజ్జలజముఖియు. ౯౫

క. స్త్రీత్వము నీ వొందుము పురు
షత్వము నేఁ బాల్తు నని నిజప్రియుఁ బలికెన్
సత్వరత నట్లు వారల
స్త్రీత్వము పురుషత్వము విపరీతము లయ్యెన్. ౯౬

వ. అప్పుడు. ౯౭

సీ. ఎక్కడ చూచినఁ జక్కనై నిక్కఁగా
   నిమ్ముల మాటల క్రొత్తదరము
తక్క ఘట కుబ్బల దొక్కు పిలుకులు
   వారికెనుఁ బసిమొక్కిదము
జక్కు నక్కు గొంగళుల వెన్నెలల
   సరసాలంబకచిత్రవైభవమున్
చక్కని కొలఁకుల కైవారము
   మిగులఁగ నాడుఁదనంబుపసల్. ౯౮

తే. చాల సద్భక్తముగ నాలకింపఁగియు
   నప్రసిద్ధ పరికింత వప్పకుండఁ
బూని నాకుఁ జాలు సానురాగమీఁసలు
   గుజ్జుపల్లవ జడలఁ గొమరు మిగుల. ౯౯

తే. వలపు గెలపు సాహసులు కొంకప్పుడు దడం
   బురును గాని వెట్టియమల నెట్టు
జగతి నాడుఁదనము మగతనమును దడం
   బజముకొనుట పొందు నెఱుఁగఁబడదు. ౧౦౦

సీ. స్త్రీత్వపుంసత్వముల్ లీల్ల చెందువేళ
   వాని కొండొరుపై దృష్టి వర్తిలుటను
బోరికనొండొరుచూపు లొండొరుల కట్లు
   భావసమౌ ప్రధానం బెట్టిపట్ల సరయ. ౧౦౧

ఆ. అమ్మొయి బరిష్ణు రాకృతిస్సృత్యయు-
బగుటఁ జూచికొని మహాద్భుతంబు
హృదయమున వహించి నిజ మేమి యనయము
క్రో యటంచు వాడు గాంతతజన్ని. ౧౦౨

సీ. అంతట నాసుముఖాసక్తి యాత్మలోఁ
దస్మి వృత్తంబును దలఁచుకొను మ-
దన నాథువదనంబు గనుఁగొని యిష్టనే
ననిష్టనాటమహాత్మ్యము గు
తప్పను మును జరతారయ మేకలనక్తి
సన్నిధి విహారనుసమయమున
నను సత్యవచనఁగా నొనరించ నానాను
బ్రాఖ్యించితిని వృథ నైన నేఁడు

గీ. శాసన స్తంభలిపికీర్తిఁ జర్చ సేయు
నసిన విని యింక నేటియు నకు మెచ్చ
వాడఁబోవంగ నె ల్లనో యనుచుఁ బలికె
నమ్మణి స్తంభుఁడు భవిష్యదర్థవశత. ౧౦౩

వ. ఇట్లు పలికి వెండియు నిట్లనియె. ౧౦౪

గీ. నీకు గర్భంబు గాకుండ నాకు నాకుఁ
గొడుకు నీకూటమిని గలుగుటకు నీకు

వరము లిచ్చినయవ్వాణివాక్య మెట్లు
ఫలితము గనున్న దియొ యెందుఁ బదరఁ జనదు. ౧౦౫

చ. అదియునుగాక యంగనల కంగజసంగరకేళికావిశే
షదశలయందు నెక్కుడఁట సౌఖ్యగతు ల్మగవారికంటె నా
కిదియు నెఱింగికో నిపు డభీష్టము గాన్పన నిట్లయుండఁ గో
రెద నొకకొన్ని నాళ్లు విహరింపుమునీప్రుసుబూరుషాకృతిన్

వ. అనిన విని సుముఖాసత్తి యోయనఘ నీవే సూపంబున నుం
డు మన్న నీదువాక్యంబు నాకు వేదవిధిసమానంబు గాన్పున
నీపల్కినయట్ల చేసెద నని తదాజ్ఞప్రకారంబునఁ దనపురుష
రూపంబుతోడ నడపుచుండె మణిస్తంభుండును స్త్రీనారీ
రూపంబున మదనక్రీడలఁ బ్రవర్తిల్లుచుండె నప్పుడు తమను
ముఖాసత్తిమణిస్తంభ నామధేయంబులు స్త్రీత్వపురుషత్వం
బులవెంబడిన వీడ్పాటుగా సంకేతంబులు చేసికొని రంత నా
కృత్రిమవనిత తనపురుషుండును దానును నానావిహార
యోగ్యంబులైనయారామప్రదేశంబులు చూచువేడ్కఁ ద
నసింహంబు నాక్షరించి తదారూఢులై దానియుత్కృష్టసంచా
రవేగంబునకు సంతసిల్లుచు సంతరిక్షంబునం జరియించుచుం
డి యెదుట నొక్కపురంబుఁ గని తనహృదయవల్లభున కిట్ల
నియె. ౧౦౭

క. పుర మల్లదె యద్భుతగో
పుర మై వరణమిషలసితపుణ్యస్త్రీనూ

పురమై విభవములకుం గాం
పురమై శోభిలెను స్వర్గమునకుం గస్వర్గంబై. ౧౧౨

చ. కలకలహంససారసబకప్రముఖాంబుజహంగమంబులే
కలకలనాదలీలఁ దగఁ గైరవతామరసాదిలక్ష్మి జో
కల కలహంసాభ్యుదయగౌరవముల్ సరిగా వటించుఁ దా
గలకల నవ్వుచున్న పరిఖావలయంబు విశేషంబుఁ జూచితే.

క. ఈరమ్యపరిఖనడుమన్
సారపుశృంగములతోడ సాలము పద్మా
కారత నొప్పుఁగ నిడి తా
సారపురం బబ్రము కొలనిచాడ్పున నునికిన్. ౧౧౩

క. తోరణములింద్రవిభునిపుల
తోరణములు లోనసర్వ నొప్పు తోరపుఁ బురముల్
సారపురీతుల నీకా
సారపురీతులకు రావు చర్చింపంగన్. ౧౧౪

ఉ. తోరపువస్తుసంపదలతో రమణీయత నొప్పు నిప్పురం
బోరమణుండ రత్నఖచితోజ్జ్వలసౌధవిహారణోసకి
స్ఫారసుపేటికాదుచిరభూరిసుగంధసమేతవాతసం
చారకృతావిదూరసురసంపదపూర్వమనఃప్రమోద మై.

క. ఇచ్చోటికిఁ దొల్లియు నే
వచ్చి యెఱుంగుదును దీనివైభవమహిమం

బచ్చెపు విందు వసింపఁగ
నిచ్చ యగుచునున్నయది యఖిలేశ్వరి నాథున్. ౧౧౩

కం. అని పలికి యంతటను దీ
నిని దిగవలయు నని యపుడ నేలకు డిగ్గ
న సింహవాహనముఁ బ
ట్టి నిజేశుఁడు దాను దాని డిగ్గఁ బడచి చనన్. ౧౧౪

వ. అప్పట్టణం బేలురాజు సత్వదాత్ముఁ డనువాఁ డప్పుడు
వాహ్యాళికిఁబోయి తిరిగి యరుగుదెంచుచు నాపూర్వాంగనఁ గాంచి త
ద్రూపలావణ్యంబు లాపోవక నిక్కమే ... సందేహించి త
న మనంబునన్. ౧౧౫

కం. ఒంటరిరాజులఁ గప్పుము
గొంటి న్నే లేర్చి కలికిగెల్చితిఁ ... న
... గల రంతకంటెను
... పైనవాలుఁగంటిఁ ... ౧౧౬

కం. అనరాదుగాక నాయీ
టున నా దివ్యవనితచెలువు నాకన్నన గి
ల్గునె చెప్పనేల సకలా
వనితలనాయకులయి ... వనితలను ... ౧౧౭

కం. అసిక్ధనిసంబంధ
బీసాంద్ర ... నాకో

వోసం బిట్టటు భావఁ
చేసినఁ దెలియుదము హాయి చెప్పిన నింకన్. ౧౧౮

మ. అని చింతింప యదృచ్ఛ నచ్చెలువ తన్నాశ్వేళి నీక్షించినన్
ఘనసైన్యంబులు గొంత మించఁ దనతుక్కారంబు జేసెఁ జప్ర
కుప్పున బాఁటించి గుడించి బిత్తరపులాగుల్మీఱ నాడించి శో
భనతద్వల్గనవల్గదగ్రిమనుచిస్వాయత్తిఘంటంబుతోన్. ౧౧౯

వ. ఇవ్విధంబున ఘోటకంబును నొక్కింతవడి యిట్టట్టుఁ ద్రో
క్కించి యాఁకించి కించిదుదంచితరత్నకంకణాలంకారంబులు
గాదళింపఁ గందం బప్పళించుచు నిలిపి యమ్మహీశు. ౧౨౦

సీ. కేయూరమాణిక్యకిరణముల్ మెఱయంగఁ
జలితాననూపుఁ జేయి చేర్చి
రత్నాంగుళీయకప్రభ పేరెములు వాఱఁ
గేళిపద్మంబుఁ గొంగెలఁ ద్రిప్పి
యతిపుత్రాగ్రకాంతులు దొలంకఁగ దండ
నాయనితో ఛత్రమంతనము నడపు
బలపత్త్రవ్యాలము ప్రియపుంజోకట్టుఁ బొ
చంగ సర్వసచివులతో సంసనగం

తె. మణికిరీటంబు వాలించి మగుడ నద్దఁ
దళుకుఁగొనగోర మీసలనుబ్బి యెడలుచ్చి

నాచకోరాక్షి తపుం జూచు టనిసి యనిసి
భావజవికారములు కిడుం బరిథవిల్లె. ౧౨౧

ఉ. కంతువికార పూరకరణి గాటముగాం దలంచుచుం బ్రస్ఫుట
క్రాంతిగ నుప్పచో నొకఁడు కానుక యిచ్చినపూ స్త్రి బంతి బా
హాంతరసీమ నద్దుకొని యామృగలోచనం జూచె ... స
క్రాంత యొకింత జాఱుచనుఁగవ్వ ఘటించుచు మోము
వంచఁగన్. ౧౨౨

వ. అంత నశ్వంబు డిగ్గి తా నొక్కరుండ మోసీ ... జేరంబోయి మహాత్మా మీర లెచ్చటనుండి వచ్చితి రెందు బోవుచున్న వారు మీనామధేయంబు లెవ్వి యివ్వనిత నీ కేమియగు ననియడిగిన నతండు తమవచ్చిన తెఱంగు చెప్పి యే మణిస్తంభుం డనువాఁడ నాపూర్వభోగడిసు ... నుపేరం బరఁగు నని పలికి యంత తనభార్య యగు ... నీకుం గలో చన యే తెఱంగున నైన సన్నిధి నున్న ... జాలు ... భాగ్యవశంబున నైనయ ... చింతించుచు నతం డతనికిం గపటవినయంబునం గృతాంజలి యై. ౧౨౩

చ. హృదయమునం జలింగనెను నెంతయు భ ... నాల్గి ...
సదనమునందు నుంచికొని శక్త్యనుసారకృతోపచారసం
పదం బరిచర్య సేయుటకు మామది నున్నది వేడ్కమీర తే
తదభిమతం బొనర్చు టుచితంబు మహాత్మ కసిద్ధశేఖరా.

క. అసమ మణిస్తంభుం డం
గనవానకు(జూడ నట్లు కాని మ్రొక్కుచుం
డిన మన కేషణ యని భ
ర్తను బలికెన్ నగుచు నాకురంగేక్షణయున్. ౧౨౨

క. అతిథి [illegible] సత్కరించిన
వారలు దోషాగ్రనుమ(జనిరి వసుధావరుం డిం
పారంగ నవమణిమయశిబి
కారూఢులు(జేసికొని నిజాలయమునకున్. ౧౨౩

గీ. ఇట్లు దోడ్కొని చని కరం బింపు మీఱ
నట్టిమణిగేహములు వైడూర్యపట్టె మంచ
ములును సొమ్ములుం బరిమళద్రవ్యములును జేటి
కాజనంబులుం గడు నధికముగ నిచ్చె. ౧౨౪

క. ఇచ్చి పలుమారు వారల
[illegible] జని విసిదిం గొలుచుచుం దా
నచ్చో ననుదినమొక్కను
నచ్చట కడిగిన దగిన వారలచేతన్. ౧౨౫

ఆ. అలతొలఁగియుం దనకష్టమౌకొంత
గర్భజనితచింత గలదటంచుఁ
జెప్పి సిద్ధసుతుని సిద్ధసకీకయేఁ
గలయ నన్న్య ననుచుఁ గడపి పుచ్చె. ౧౨౬

క. ఆవారిజముఖి కంతన్
వేవిళ్ళుదయించెఁ జిక్కె నెమ్మేను గడున్
భావము మృద్భక్షణవాం
ఛావర్తనఁ జెందె గర్భసంసూచన గాన్. ౧౩౦

సీ. కడుఁ గృశమై నసనాభిని మధ్యముఁ
గన్గొని కన్గొని యేమొ బలం
బెడలఁగఁ జిక్కెఁ గరం బపు డంగము
తెల్లఁ దదీయసౌకృశత్వమును బోఁ
గడఁగుటయుం బోదలె న్గరిసం బగు
కాంతచనుంగవ మున్నను చూ
బడలదు తత్పరిపుష్టితఁ జొం గను
పట్టె మొగంబుల నల్లోదవన్. ౧౩౧

మ. కడుఁ దోరంపుఁబయోధరంబుల మొనల్ గప్పౌగు చూ బస్వసి
ష్పుడు తద్వక్త్రసుధాంశుబింబ మనయంబుం బాండురశ్రీ గ
నం, బడియెం గార్తికపూర్ణిమాతిథిబలె న్వ్యాపించి చూడ న్గ
నె, న్యెడలన్ స్థానగుణంబునం గలుగవే యేమేసియుం జి
త్రముల్. ౧౩౨

గీ. అంతఁ గడుఁ గౌను బొదలె రత్న్యాళ్ళ వదలె
వళులు విరియంగఁ బాఱెఁ బేరలఁత మీఁఁ
నాభి వికసించె గతుల మాంద్యంబు మించె
సతికిఁ బ్రొద్దులు నెల చొచ్చె జడత హెచ్చె. ౧౩౩

క. ఈరాజోత్తముఁ డంతట
నారమణికి నుద్భవిల్లె నైదుగ్రహంబుల్
సారగుణత నుచ్చస్థా
నారూఢిం దనర భవ్య మగులగ్నమునన్. ౧౩౪

సీ. సకలదిక్కులును బ్రసన్నతఁ గాన్పించెఁ
జలువనెత్తావిగాడ్పులు చరించెఁ
గుసుమవర్షంబు లోకుల కద్భుతముచేసె
శుభలీల దివ్యదుందుభులు మ్రోసె
సర్వామరులజయశబ్దముల్ విలసిల్లెఁ
బరఁగఁ ద్రేతాగ్నులుఁ బ్రజ్వరిల్లెఁ
బరమసాధుజనంబుభావంబు లుప్పొంగెఁ
గలుషచారిత్రులబలిమి గ్రుంగె

గీ. శౌర్యగాంభీర్యధైర్యసౌజన్యనీతి
సత్యకీర్తిప్రతాపాదిసకలసుగుణ
పుంజరంజిష్యమాణభూభువనుఁ డగుచు
నిమ్మహారాజవసుఁ డుదయించినపుడు. ౧౩౫

వ. బ్రహ్మదేవుం డితనితల్లిదండ్రులకు నాగంతుకంబు లైనవర్త
మానస్త్రీత్వపురుషత్వనామధేయంబులు చూడక సహజ
స్త్రీత్వపురుషత్వనామధేయంబు లవలంబించి యవ్విధంబు
న నివ్విభునకు మణిస్తంభుండు తల్లి యునియు సుముఖాసత్తి

తండ్రి యనియుఁ బలికినవాఁ డతనివాక్యంబున కన్యథాభా
వశంక గలదే యమ్మణిస్తంభుండు పుత్త్రోదయం బైనయనం
తరంబ తన తొల్లింటిమగతనంబు తనకును సుముఖాసత్త్రి
యాఁడుఁదనంబు సుముఖాసత్త్రికిని గలుగునట్టు లామెచేతం
బలికించి యాభార్యయుం దాను దమతమపూర్వనామధే
యంబులతోడన తిరుగ యోగాభ్యాసభాసురు లగుచుఁ గా
సారపురంబునన యున్నవార లీరహస్యంబు వారివలనం బా
ర్కాణగాఁ దెలియవలసినఁ దెలియుండని పలికి యిట్లనియె.

ఉ. ఎప్పు డితండు తల్లి కుదయించెఁ గరంబు విచిత్రలీలనై
నప్పుడ కల్గె యౌవనము యౌవన మెప్పుడు గల్గె నిచ్చెఁ దా
నప్పుడవచ్చి యొక్కమణి యమ్ములు విల్లు స్వభావసంజ్ఞతో
నొప్పెడుసిద్ధుఁ డిందుఁ బ్రథమోత్తరభావముఁ గాన రెవ్వరున్

సీ. అంతఁ గళాపూర్ణుఁ డను నామ మితనికి
నిడియె నాసిద్ధలోకేశ్వరుండు
అప్పుడ తత్పట్టణాధీశుఁ డితనిస
ద్యోయౌవనాదిమహోన్నతి విని
యితఁ డెవ్వఁడో మహాద్భుతవైభవుఁడు దివ్య
పురుషవర్యుండు గాఁబోలు నితని
తల్లి నే నితరసాధారణంబుగఁ జూచి
కామించి పాపంబుఁ గట్టుకొంటి

గీ. నిది మఱవఁజేయఁదగు నేమి యిచ్చి యైన
ననుచు నాసాధ్వికడ కేఁగి యమ్మ మిమ్ము
నెఱుఁగ కొనరించినట్టినాయొగ్గు లెవ్వి
గల్గినఁ గృపార్ద్రచిత్త వై కావు మనుచు. ౧౩౮

వ. తత్ప్రియంబుగా నితనికి నిజాధిపత్యం బెల్ల సమర్పించి తాను మంత్రి యై కొలిచియుండె నని చెప్పిన నలఘువ్రతుం డా బాలికం జూచి స్వభావుం డనఁ బరఁగ నాసిద్ధుఁ డెవ్వఁ డే మికారణంబున నమ్మణియు శరచాపంబు లితనికిఁ దెచ్చి యిచ్చె నని యడిగిన నది యిట్లని చెప్పె. ౧౩౯

సీ. ఓవిప్రవర యాస్వభావాఖ్యసిద్ధుండు
విను సుముఖాసత్తిజనకుఁ డాతఁ
డాపుత్త్రి జనియించినట్టిపిమ్మటఁ దన
కాంతను విడిచి దేశాంతరి యయి
తిరుగుచు మాహురీపురమున కేతెంచి
యందు దత్తాత్రేయు నఖిలయోగ
విద్యారహస్యకోవిదు మహామహుఁ దప
శ్చర్యచేఁ దనకుఁ బ్రసన్నుఁ జేసి

గీ. కనియెఁ దత్కృపచేత యోగప్రకార
ములు సమస్తంబు తద్యోగవిలసనమున
భావ మెప్పుడు దనయందుఁ బొదుకొలుపు
చునికిఁ జేసి స్వభావాఖ్య యొనరఁ దాల్చె. ౧౪౦

ఆ. అనుడు వినయ మొప్ప నలఘువ్రతుండు కే
ల్మోగిచి సకలబోధములకు నిధివి
నీ వెఱుంగనియవి లే వెవ్వి యోగముల్
చెప్పవలయు ననిన శిష్యు వలికె. ౧౪౧

క. విమలాత్మక వినుము ప్రశ
స్తము జీవాత్మపరమాత్మసంయోగము యో
గ మగుఁ దదంగము లెనిమిది
క్రమమున వినిపింతుఁ దత్ప్రకారము తెలియన్. ౧౪౨

వ. ఆయోగాంగంబులు యమనియమాసనప్రాణాయామప్ర
త్యాహారధారణధ్యానసమాధు లనఁ బ్రసిద్ధంబులై యుం
డు నందు నొక్కటొకటి యనేకభేదంబు లగు నవి యెఱింగిం
చెద వినుము. ౧౪౩

మ. యమముల్ సత్యదయాక్షమాధృతిమితాహారార్జవబ్రహ్మచ
ర్యము లస్తేయ మహింస శౌచమును నొప్పారున్ స్త్రీసుగో
త్రము యందుం దశభంగులై పరులబాధం బెట్ట కింపారు బా
కమి సత్యంబు పరార్తి కోర్వమి దయాఖ్యం బెంపుమీఱుం
గడున్. ౧౪౪

క. విను మొదలతప్పులందుం
గనలక సైరించి యునికి క్షమ యనఁ బరఁగున్

ఘనబంధువిరోగాదుల
కును హృదయము కలఁగకునికి గోజలు ధృతి యనన్. ౧౭౪

క. ఎనిమిదికబళంబులు యతి
కినుమడి వనవాసి కతని కినుమడి గృహికిన్
విను లఘుభోజన మిత్రుల
కసఘ మితాహార మనఁగ నభినుతి కెక్కున్. ౧౭౫

గీ. విహితకర్మంబు లెందుఁ గావించునెడల
మఱి నిషిద్ధకర్మంబులు మాను నెడల
వాఙ్మనఃకాయకర్తైకర్తనంబు
సూవె యార్జవ మన మహీసురవరేణ్య. ౧౭౬

సీ. సన్న్యాసికిని బ్రహ్మచారికి నైష్ఠికుం
డగువనస్థునకు నోయనఘ చరితి
స్త్రీసంగమంబును బ్రతికర్ణాంబులయందు
నొకయప్పజమును జేయకునికి బ్రహ్మ
చర్యంబు ఋతుకాలభార్యాభిగమనంబు
దక్కొనబోంట్లతో దవ్విహార
మును మానుట యు గృహస్థునకు బ్రహ్మచ
ర్యం బింక నస్తేయ మనఁగ నెందుఁ

గీ జౌర్య మెఱుఁగమి యెపుడు నేజంతువులకు
నెగ్గొనర్పకయునికి యహింస యనఁగ

శౌచమును రెండుదెఱఁగులై శాస్త్రములను
బాహ్యమును నాంతరంబు నాఁ బ్రణుతి కెక్కె. ౧౪౮

ఆ. అందు బాహ్యశౌచ మనఁగ మృజ్జలములఁ
జేయఁబడినయది ప్రసిద్ధి కెక్కు
నాంతరం బనంగ ననఘ ధర్మమున న
ధ్యాత్మవిద్యచేత నయినశుద్ధి. ౧౪౯

క. విను నియమంబులు పది తప
మును సంతోషాస్తికత్వములు దానేశా
ర్చనసిద్ధాంతశ్రవణము
లును హ్రీయును మతి జపంబులును వ్రతము నగున్. ౧౫౦

గీ. కృచ్ఛ్రచాంద్రాయణాదిక్రియలఁ గాయ
శోషణము సేత తపము సంతోష మనఁగ
నెప్పు డేమిలాభము గల్గె హృదయవృత్తి
నదియ చాలు నం చునికి సు మ్మనఘచరిత. ౧౫౧

క. విను పుణ్యపాపములు గల
వని యెడువిశ్వాస మెద్ది యది యాస్తిక్యం
బనఁ బరఁగున్ న్యాయార్జిత
ధన మర్థుల కొసఁగు టొప్పు దానం బనఁగన్. ౧౫౨

క. ఈశార్చన మన హరిఁ బర
మేశుం బూజించుటయును నెపుడును రాగా

వేశ్యానృతహింసాప్రము
ఖాశంకలు లేనిహృద్వచోంగస్థితియున్. ౧౫౩

సీ. అనఘాత్మ వినుము సిద్ధాంతశ్రవణ మన
వేదాంతశాస్త్రంబు వినుచు నునికి
వైదికలౌకికవర్తనలకు దూర
మగునింద్యకర్మంబు లందు లజ్జ
యెయ్యది యది సుమ్ము హ్రీశబ్దవాచ్యంబు
విహితసదాచారవిధులమీఁది
శ్రద్ధ మతి యనంగఁ బ్రస్తుతి కెక్కును
వేదబాహ్యము గానివిమలమంత్ర

ఆ. మును గురూక్తమార్గమున జపించుటయు న
నీత మగుశ్రుతిస్మృతీతిహాస
ముఖ్యవాఙ్మయంబు మునుకొని యావర్త
నంబు సేఁత జప మనంగఁ బరఁగు. ౧౫౪

క. వినుము విశిష్టాచారం
బును ధర్మప్రముఖనిఖిలపురుషార్థకరం
బును నగునుపవాసాదిక
మనఘాత్మక సుప్రసిద్ధ మగు వ్రత మనఁగన్. ౧౫౫

క. ఈయమనియమంబులు గల
ధీయుతుఁ డధికారి వసుమతీసురవర ని

శ్రేయసకరాసనప్రా
ణాయామాద్యష్టప్రత్యయస్థంబులకున్. ౧౫౬

వ. ఆసనంబు లనేకభేదంబులం బ్రవర్తిల్లు నందు ముఖ్యంబు ల
యినకొన్నిటిని వివరించెద. ౧౫౭

క. విను జానూర్వంతరభా
గనివేశితపాదతలుండై కడు ఋజుకాయుం
డును నై కూర్చుండుట యో
యనఘాత్మక వెలయు స్వస్తికాసన మనఁగన్. ౧౫౮

గీ. వామపృష్ఠపార్శ్వమునను వామగుల్ఫ
మమరఁ జార్వంతరమున గుల్ఫాంతరంబు
నునిచి గోముఖాకృతి దృఢాసనత నుసికి
ఉపమలగుణ గోముఖాసన మనఁగఁ బరఁగు. ౧౫౯

సీ. దక్షిణపాదంబు వక్షిణాంకమున స
దక్షిణపాదంబు దక్షిణాంక
మున నిడి యిరుగేలు వెనుకగా పీడ్వడ
నిగిడించి బొటనవ్రేళ్లు దగులఁ బట్టి
యురముపై చిబుకాగ్ర మొనరంగ హత్తించి
దృష్టి నాసాగ్రసుస్థితము సేసి
యునికి పద్మాసన మనఁ నొప్పు నిందు కొం
దఱు చిబుకవ్యవస్థానియమము

గీ. చెప్ప రాక కొంద ఊరుసుస్థితిగ నడుగు
దోయి యుత్తానముగ నిడి తొడలనడుమ
నట్లు పాణులు నిలిపి నాసాగ్రదృష్టి
యుగుచు నునికి పద్మాసనం బండ్రు బుధులు. ౧౬౦

గీ. అనఘ తుదఁ జెప్పినట్టిపద్మాసనవిధి
యందుఁ జిబుకాగ్రమును హృదయమునఁ జేర్చి
రాజదంతమూలంబున రసన చేర్చి
వాయుకర్షణ మొనర్పఁ జేయవలయు. ౧౬౧

క. కుడితొడపై వామపదం
బిడి యితరము మీఁద నితర మిడి నిశ్చలతం
గడుఁ గుదురై కూర్చుండుట
పుడమిన్ వీరాసనాఖ్యఁ బొలుచు మహాత్మా. ౧౬౨

శా. అండాధస్స్థిత మైన రేఖయుభయోపాంతంబుల న్గుల్ఫముల్
రెండున్వీడ్వడఁ జేర్చి బాహుయుగము న్వ్రేళ్లుంగడుంజిక్కనై
యుండ న్జానువులందుఁ బూంచి వివృతాస్యుండై సనాసాగ్రవీ
క్షుండై యుండెడునట్టియాసనము మించు న్సింహాసంజ్ఞాకమై.

మ. తనగుల్ఫంబులు రెండు నండయుగళాధస్సీవనీపార్శ్వవ
ర్తన నుండన్ ఘటియించి హస్తములఁ దత్పార్శ్వంబులత్యం
తయత్ననిరూఢిం గ్రహియించి వర్తిలుట యోధర్మాత్మ

భద్రాసనం, బనఁ బ్రఖ్యాతి వహించి యుండు నని సర్వాగో
గ్యదం బెప్పుడున్. ౧౬౪

క. తగ మేహనంబు పై స
వ్యగుల్ఫ మిడి దాని పైఁ దదస్యం బిడి గ
ట్టిగఁ గూర్చుండుట యోభ
వ్యగుణా ముక్తాసనాఖ్య మై పెంపొందున్. ౧౬౫

క. కొందఱు సిద్ధాసన మని
కొందఱు వజ్రాసన మని కొనియాడుదు రిం
పొందఁగ దీనిని మఱియొక
కొందఱు గుప్తాసన మనుకొంద్రు మహాత్మా. ౧౬౬

చ. కరతలముల్ ధరిత్రిపయి గట్టిగ రెండును నూఁది వానికూ
ర్పరముల నాభిపార్శ్వములఁ బన్పడ నాని శరీర మెల్ల సం
బరమున దండలీలఁ గనుపట్టఁగఁ జక్కఁగఁ జాఁగి యున్కి సు
స్థిరయ మయూరసంజ్ఞ మగు నాసన మోధరణీసురోత్తమా

గీ. ధరణిపై రెండుపాదము లొరయఁ జాచి
పాణులఁ దదగ్రములు బిగఁబట్టి నుదురు
జానువులఁ జేర్చి యున్కి యోసాధుచరిత
తాపసేంద్రులు పశ్చిమస్థాన మంద్రు. ౧౬౮

క. ఈయాసనములు మిక్కి లి
కాయలఘుత్వమును సకలగద నాశనముం

జేయుచుఁ బాపనికాయము
పాయఁ ద్రోలుచును బరఁగు భవ్యచరిత్రా. ౧౬౯

సీ. ధౌతినేతికపాలభాతివస్తిత్రాట
కములు నౌలికి నాఁగ సమరయోగ
షట్కర్మముల దేహసంసిద్ధికలితుఁ డై
పరఁగి యాచెప్పినభద్రసింహ
పద్మాసనాదులపరిచయం బమరంగఁ
బ్రణవసంఖ్యాభేదగుణనిరూఢిఁ
గొమరొందుపూరకకుంభకరేచకం
బులవిశేషంబుతోఁ బొలుపుమీఱు

గీ. చున్నయట్టిప్రాణాయామ మోమహాత్మ
సలుపఁ జలుపంగ మారుతజయము గల్గు
నంత కంతకు సంసిద్ధి నతిశయిల్లు
నాఁడు నాఁటికి మేనిలో నాడు లెల్ల. ౧౭౦

గీ. వినుమపానంబునకు రెండుప్రేళ్ళయెడను
పై నెసఁగుపావకునియునికిపట్టునకును
పైని తొమ్మిదిప్రేళులపాటియెడ చు
ధరణిసురవర్య నాడికందంబు వొలుచు. ౧౭౧

గీ. ఉండుఁ దనువున డెబ్బదిరెండువేలు
నాడు లొకటియు నూఱుగణ్యంబు లందు

నంకుఁ బదునాల్గు శ్రేష్ఠంబు లందులోన
మూఁడు నుతికెక్కె నందును ముఖ్య మొకటి. ౧౭౨

వ. పదునాల్గునాడులలోపల సరస్వతీప్రముఖంబు లైన యేకా
దశనాడులు జిహ్వాదివ్యాపారకారణంబు లై పరఁగు నిడా
పింగళ లనునాడీద్వయంబు వామదక్షిణనాసారంధ్రగామి
యగుచుఁ బ్రాణాయామసాధనం బై ప్రవర్తించుఁ బ్రధానత
మం బైనసుషుమ్నాహ్వయనాడి బ్రహ్మనాడియనం బరఁగు
చు నాడీకందమధ్యవర్తిని యై బ్రహ్మరంధ్రగామిని యైయుం
డు నందు పవనంబుఁ బ్రవేశింపఁ జేయుట యుత్తమయోగం
బనం బరఁగు నింకఁ బ్రత్యాహారప్రకారంబులు వినుమని యి
ట్లనియె. ౧౭౩

సీ. ఇంద్రియార్థములందు నింద్రియంబులఁ బ్రవ
ర్తిలనీక కుదియించి త్రిప్పు టొకటి
యవి యెంతుఁ జరియించె నది సమస్తంబు నా
త్మయ కాఁగ మనసులోఁ దలఁచు టొకటి
నిత్యకర్మంబు లన్నియు నాత్మయంద సం
తతము చిత్తముచే నొనర్చు టొకటి
తనువునం గలపదునెనిమిదిమర్మస్థ
మలఁ గ్రమంబున గాడ్పునిలుపు టొకటి

ఆ. యోగశాస్త్రశీలయుతులు ప్రత్యాహార
భేదరీతు లనుచు నాదరమున

సాంప్రదాయికముగఁ జలుపుచు నుండుదు
రో వసుంధరాసురావతంస. ౧౭౪

సీ. పాదాదిగా జానుపర్యంత ముర్వి యు
ర్వ్యాదిగాఁ బాయుపర్యంత ముదక
ముదకాదిగా మఱి హృదయాబ్జపర్యంత
మగ్ని యగ్న్యాదిగా నంతమీఁద
భ్రూమధ్యపర్యంతము మరుత్తు మరుదాది
గా మూర్ధపర్యంత మోమహాత్మ
నభము వర్తిల్లుఁ దానక మవి యైదు భా
వింపఁగా వేర్వేఱ విహితగతిని

గీ. ధాతృవిష్ణురుద్రేశసదాశివాఖ్య
దైవతములఁ బృథివ్యాదితత్త్వపంచ
కమున ధారణ మొనరింపఁగావలయును
బ్రణవముననుఁ బ్రాణాయామభంగు లమర. ౧౭౫

ఆ. అని మఱియును దద్రహస్యవిశేషంబు
లన్నియును వచించి ప్రాణముఖ్య
పవనగతుల తెఱఁగు పదునెనిమిదిమర్మ
ములును నాడు లుండుపోలుపుఁ దెలిపె. ౧౭౬

వ. తెలిపి యింక ధ్యానప్రకారంబు విను మని యిట్లనియె.

క. అప్రతిమముగ విజాతీ
యప్రత్యయవాసనానిరాసావిచ్ఛి
న్నప్రవహదురుసజాతీ
యప్రత్యయరూప మగుచు ధ్యానము వెలయున్. ౧౭౮

క. అది సగుణధ్యాన మనన్
సదమలగుణ వినుము నిర్గుణధ్యాన మనన్
విదితముగ నిరుదెఱంగుల
మొదలిటియది చేయ నితరమును సిద్ధించున్. ౧౭౯

చ. సగుణ మనంగ నింక విను శంఖసుదర్శనముఖ్యచిహ్నితం
బగు పురుషోత్తమాకృతి తదన్యము నిర్మలనిత్యచిన్మయం
బగుపరమాత్మరూప మది యబ్బుట దుర్లభ మెట్టివారికిన్
సగుణవిలాసచింతనము సల్పఁగ సల్పఁగఁగాని భూసురా.

క. మానసము విష్ణునందున్
లీన మగుచు నించుకయుఁ జలింపక యుండం
బూనుట సమాధి యగు వి
ద్యానిరతా యేకరూప మది భావింపన్. ౧౮౧

వ. ఇది యోగవిద్యాప్రకారంబు దీని మహత్త్వంబునం జేసి య
త్తెఱంగున భావంబు దనయందుఁ దిరంబుగా నిలుపుచు నా
సిద్ధుండు స్వభావుం డనం బరఁగె. ౧౮౨

తరల. అతఁడు నిత్యము నాత్మయోగసమాధికిన్ విజనస్థల
స్థితి మనంబునఁ గోరి పెక్కులు దేశముల్ చరియించుచుం
గతివశంబున జన్మదేశము గాంచి యందు గడున్ వివి
క్తతల మంచు వసించెఁ దా శతతాళదఘ్నహ్రదంబులోన్.

సీ. అట్లు వసించి యోగారూఢి నుండు చోఁ
దనయల్లుఁ డాలిపైఁ గినుక వలన
మడువున నాకీతిఁ బడి తన్నుఁ జేర వ
యస్తంభమణి మొదలైనయట్టి
వానిఁ గొన్నిటి నిచ్చి తా నంపెఁ గాని య
ప్పుడు దనబంధుత్వమును దెలుపఁడ
యోయినబంధంబు పోనీక తగిలించు
కొన నేల మగుడఁగ ననుతలఁపున

గీ. సంత నెంతయు బహుకాల మరుగ నతఁడు
నియతివశమునఁ దద్యోగనిష్ఠ వదలి
హ్రదములోపల వెలువడి యరుగుదెంచె
సకలబుధసేవ్య మైనశ్రీశైలమునకు. ౧౫౪

ఉ. శీలితయోగవైభవుఁడు సిద్ధుఁడు వేడుకమించఁ గాంచె శ్రీ
శైలము నీలలోహితలసన్మణిచిత్రితసానువైభవో
త్తాలము సేవకేష్టఫలదానవిధానసవీనదేవతా
సాలము నిత్యవర్ణగుణజాలము ముక్తిలతాలవాలమున్.

ఉ. వెల్లగిలెం గుబేరుమల వెంపటి ఘూర్ణిలె మందరంబు దా
విల్లయి వంగె మేరుగిరి వింధ్యము నిల్వ న్నెఱయంగఁ గ్రుంగె రూ
పెల్లఁ దుషారమాత్ర మగు చెన్న హిమాద్రికి సాజ మైప్రప
ర్తిల్లెను గాన శ్రీనగము శ్రీనగ మస్మనకీర్తికిం దగున్. ౧౮౬

సీ. నవపుష్పవనము నానామణుల్ గ్రుచ్చిన
పచ్చపట్టుఁగ బాయిబాగు నెఱప
ధాతుస్థలంబు లాతతకుంకుమాంగరా
గ ప్రకారంబునఁ గానుపింపఁ
దెలిడాలు పచరించు సెలయేటికాలువల్
హారవల్లరులసోయగముఁ దాల్ప
బహువిధోపలయుతోపత్యకాభాగంబు
భద్రాసనములీలఁ బరిఢవిల్ల

గీ. నపరధరణిభృన్మూర్ధసమాదరార్హ
పాదకటకంబు లమరంగఁ బ్రణుతిఁ గన్న
యన్నగేంద్రుని కినకిరీటార్పణకరి
మైనయుడిగంపుఁగత్తె మధ్యాహ్నలక్ష్మి. ౧౮౭

క. సిద్ధమణుల్ గనుగనులున్
సిద్ధౌషధమూలికావిశేషపుఁబనులున్
సిద్ధరసధునులు గూడి ప్ర
సిద్ధిగఁ జేకొన్నరూపు శ్రీగిరి యయ్యెన్. ౧౮౮

క. పాతాళగంగ యనియెడు
కైతవమున నన్నగేంద్రుఁ గాలికడియము
ద్ద్యోతించు గండశైల
వ్రాతనిమగ్నస్థితనగాంతరప్రతిమలతోన్. ౧౮౯

చ. ఘనఘరిరంభసంభ్రమవికాసముఁ గనుపట్టినట్టి మి
న్ననుహరిపేరురంబు దనయందును దార్క్ష్యకుండ నెత్తిప
ట్టినవిధిగర్భ బాహువన కేవి ప్రవర్తిలునన్నగంబు శో
భనఖచరద్రుమావిరళపల్లవతల్లజశోణపాణియై. ౧౯౦

వ. ఇవ్విధంబున నతిపవిత్రవిచిత్రమహిమంబున నతిశయిల్లుచున్న యన్నగోత్తమంబు నత్యంతభక్తియుక్తుండగుచుఁ బ్రస్తుతింపుచు నధిరోహణంబు సేసి మల్లికార్జునమహాదేవసేవావిధానంబు బహుమాసంబుగ నడపి యదృచ్ఛావిహారంబున సంచరించువాఁడందు నంతట భృగుపాతంబున కాయత్తపడుచున్న మణికంధరుం జూచి నీవెవ్వండ వీసాహసోత్సాహంబునకుం గారణం బేమి యెఱింగింపవలయు ననుటయు నతండు తనపేరునుం జాతియుం దెలిపి తద్భృగుపాతోత్సాహపర్యంతంబుఁ దనపూర్వవర్తనంబు సకలంబునుం జెప్ప నందు వినంబడిన నిజపుత్త్రిజామాతలవృత్తాంతంబున నుత్కంఠమానమానసుం డగుచు మఱియుం దద్విశేషం బతనికి నెఱుకపడినంత యడిగి తెలిసి తాను సుగాత్రిజనకుం డగుట వినిపించి తనవ

ర్తనం బంతయుం జెప్పి శారదాదేవి యాసుగాత్రీశాలీనుల
కు నిచ్చినవరంబు లెట్లు ఫలితంబు లగునో యని యొకింత
చింతించి యవి యట్టట్ట సఫలంబులు గాక మానవుగా యని
నిశ్చయించి మణికంధరున కిట్లనియె. ౧౯౧

సీ. నారదుపరిచర్యచే రుక్మిణీకాంతు
శిక్షను సంగీతసిద్ధిఁ గనుట
యమహాత్మునికరుణచే హరిభక్తితీర్థయా
త్రాదిపుణ్యంబుల నతిశయిలుట
నమమఁ బ్రమాదంపునడకఁ జేకుఱినశా
పము రాజ్యఫలముగాఁ బనుపడుటయు
నధికపుణ్యప్రాప్య మైనగంధర్వజా
తిని సముద్భవమంది తేజరిలుట

గీ. యూహఁ జేయంగ నీ వింక నొందుజన్మ
మమితసాద్గుణ్యసంపన్న మగుట ధ్రువము
పుణ్యవాసన లూరక పోవు సూవె
యెట్లుఁ దమతమఫలముల నిచ్చుఁగాని. ౧౯౨

క. సుగుణగణైకనివాసం
బగుజన్మము నీకుఁ గలిమి కాదిమహేతూ
పగమంబ చాలు నిచ్చటి
భృగుపాతంబునకు నే మపేక్షిత మింకన్. ౧౯3

చ. అనుడు నతండు శ్రీమహితు లై శుచివర్తను లైనవారికిం
దనయుఁడ నై జనించుటయదఃఫలమంచుఁదలంచి నాఁడ నా
విని యటులైన నెంతయుఁ బవిత్రచరిత్రత నీకుఁ గాన్పడం
దనరినవారు మత్సుతయుఁ దత్పతియుం దలపోసి చూడఁగన్

ఉ. వారలు తల్లిదండ్రులుగ వాంఛయొనర్చుట మేలుగాదె యిం
పారఁగ దాన నాకు నుబ్రియంబగుటొక్కటి యెక్కడాప్రియం
బూరకపోదు నీమదికి నొప్పగుసట్టిమహాపకార మో
సారగుణాఢ్య యేఁ జలుప శక్తుఁడ మీఁదట నీకు నెంతయున్

వ. అని మఱియు నిట్లనియె. ౧౯౬

సీ. తొల్లి యొకప్డు మద్గురువుల నే నాత్మ
పరిరక్షకొఱకును బట్టె మొకటి
గావలయు నటంచు దైవసంప్రేరణ
నడిగిన సృజియించి యట్లు నాకు
నొసఁగుచు నిది యమోఘోద్యమం బని పల్కి
వారలు నన్ను నీవంశ మొకను
క్షత్త్రివంశంబు గాఁగల దని రావాక్య
మరసిన నీవు నాయల్లునకును

గీ. గొడుక వై పుట్టుట కె యనుకూల మగుచు
నున్నయది క్షత్త్రిధర్మ మత్యుజ్జ్వలముగ

జగతి యేలెదు తక్కిన సందియంబు
లన్నియును మాని నామాట యాచరింపు. ౧౯౭

సీ. అనుడు నల్లేని నాయాత్మచందము విను
మల్లేను మాఱుమే నత్త నందు
రాజనాటకును గారణము లున్నవియు యిం
కను బవిత్రులయింట జనన మొందు
కాంక్షచే నిప్పు డీకరిమేశ్వరపుఁజుఱి
నుఱుకుచున్నాఁడను మఱియుఁ గొంత
మదిలోనిమెరిమెర మాన దేమిటికి నం
టేని నెంతటిరాజ నైన నెట్టి

గీ. పావనులయింటఁ బుట్టిన బహిరబహిర
రాతివర్గజయం బజస్రమును గలిగి
వర్తిలుట యబ్బురము గాన వగపు గలదు
చిత్తమున నాకు నోమహాసిద్ధవర్య. ౧౯౮

ఆ. అదియుఁ గాక రాజ్య మనుమహాభూతంబు
సోఁకినప్పు డెట్టిసుజనులకును
లేనిచీకుఁదనము లేనిమూఁగతనంబు
లేనిచెవుడుఁ గొంత యైనఁ గలుగు. ౧౯౯

గీ. వేదశాస్త్రాదిసకలసద్విద్యలందు
నెందుఁ గొదవ యించుకయు లేక యెసఁగునట్టి

బ్రాహ్మణులగోష్ఠిచే నష్టరాజ్యదోష
ములు నివారింప నగు నని తలఁచితేని. ౨౦౦

ఉత్సా. భోగ్యవస్తుతృష్ణ లేమిఁ బుడమిఁ జేనిదానముల్
యోగ్యములును గామిఁ జేర నొల్ల రుత్తమద్విజుల్
మృగ్యతముల వారి వెదకి మెచ్చుఁ గొలిచి తెచ్చికో
భాగ్య మతని కబ్బుటరుదు బ్రదుకె యదియు నక్కటా. ౨౦౧

వ. అట్లుత్యుత్తమద్విజులచిత్తంబు నారాధించి చేర్చుకొనియె
దనన్నఁ దద్వివేకం బెన్నినాళ్లకుఁ గలుగవలయు నిపియే
యెంచి చూచినఁ నొక్కటొకటియ మిగుల ననహ్యంబు ల
గుచు హృదయశల్యంబులై యున్నయని నిపు సకలకార్య
ఘటనాతిసమర్థుండవు నాకు నిప్విచారంబు వాయ నొక్క
తెరువు సూపి రక్షింపు మని మణికంధరుం డాస్వభావాఖ్య
సిద్ధు నెంతయుం బ్రార్థించిన నతండు నతనికి విషాదనివారణం
బుగా నిట్లనియె. ౨౦౨

క. సతతముఁ బెం పొందుజయో
న్నతి యొసఁగెడునొక్కవిల్లు నవశరములుఁ ని
మతికిఁ దగినవి సృజించెద
క్షితి దత్తాత్రేయుదయ కకృత్యము గలదే. ౨౦౩

శా. నీ కింకన్ సృజియించి యద్భుతపుమాణిక్యంబు నేనిత్తుఁదా
నాకర్షించును నీదుసేవ గొనఁ సర్వామ్నాయశాస్త్రదివి

వైశ్వాక ధారత నొప్పువారి సది యాత్మలోకసగాత్రంబుసం
జేకూర్చున్ సకలాశ్రితాళి కఖిలశ్రేయాయు రారోగ్యముల్.

క. అని యప్పు డొకసింగిణివి
ల్లును వాఁడిమెఱుంగుటమ్ములును గెంజాయం
దనరారుమణిశలాకయుఁ
దసమాహాత్మ్యము ప్రకాశితముగ సృజించెన్. ౨౦౫

గీ. ఇట్లు సృజియించి వీని నీ వెప్పు డుదయ
మొందితటమున్న యట్ల నీ కొసర నిత్తు
నేను గనిపెట్టుకొనివచ్చి యివి యొదవుట
యెట్లొ యెన్నినాళ్ళకొ యని యెన్నవలదు. ౨౦౬

వ. అని పలుకుచుండ. ౨౦౭

సీ. అప్పు డాచేరువ సరుగుచుఁ దద్వాక్య
ములు విని శివరాత్రిపుణ్యకాల
శోభితమల్లికార్జునదేవభజనోత్స
వాయాతు లైనమదాశయుండు
నతనిభార్యయుఁ బురోహితుఁడు నచ్చోటికి
నరుదెంచి యాసిద్ధవరునినామ
మడిగి యెఱింగి మహాసమ్మదమున సా
ష్టాంగప్రణామంబు లాచరించి

ఆ. పూచి ఫలిత మయ్యె మల్లికార్జునదేవు
సేవమహిమ యిపుడు సిద్ధవర్య
నిన్ను వెదకి వెదకి కన్నులు సాఫల్య
గరిమఁ జెందె నిచటఁ గనుటఁ జేసి. ౨౦౮

వ. అని పలికినంతలో నృపాలుండు. ౨౦౯

మత్త. ఏ మదాశయుఁ డస్మహీశుఁ డహైహయాన్వయజుండ ని
ట్టామయోగియనఘాత్మ మత్ప్రియ భార్య వీరుపురోహితుల్
ధీమహత్త్వగుణాభిరాములు దివ్య తేజులు ఋగ్యజు
స్సామతుర్యమహాగమక్రమసంప్రదాయధురంధరుల్. ౨౧౦

క. ఓయనఘాత్మక దత్తా
త్రేయమహామునిని మాహురీపురనిలయున్
జాయయు నేనును వీరి స
హాయతఁ గొలిచితిమి బహువిధారాధనలన్. ౨౧౧

గీ. కార్తవీర్యార్జునుఁడు చక్రవర్తి యగుచు
సంతసునుఁ జౌట యాయోగి నాశ్రయించి
కాదె తద్రాజకులజుఁడఁ గాన నేను
నమ్మునీంద్రుఁ భజించితి సవిధమున. ౨౧౨

వ. ఆదత్తాత్రేయుండు నంతట నాకుఁ గలలోనం గానుపించి మ
దీయభక్తుండు స్వభావుం డనుసిద్ధుం డొక్కరుండు గలం డ

తనివలన నీకాంక్షితార్థం బీడేఱు నతనిసందర్శనంబు సాధిం
చుమని యని చెప్పిన నేను దేవరయున్నచోటును స్వరూపం
బును నెఱుంగక యనేకవిధంబుల నరయుచు నిచ్చటికి నిద్దేవ
తామహోత్సవంబునకు వచ్చి యిప్పటిమీమాటలయందు
దత్తాత్రేయశబ్దంబు వినంబడిన నిది తెలిసి పోదముగాక యని
చేర నేతెంచితిమి మాకుం జిరప్రార్థితం బైనభవద్దర్శనంబు
దొరకె నిఁక మాయభీష్టంబు సిద్ధించినట్లయ్యె ననఁ విని యా
సిద్ధుండు తనుఁ బ్రసిద్ధునిం జేయఁ బన్నినగుణుసుస్రులపన్నుగడ
కు నద్భుతసంతోషంబు లంతరంగమున నెంతయుఁ గందళిం
ప నింత భక్తవత్సలుండవే యని యమ్మునిం దలంచి కేలు మొ
గిచి యంత నారాజునుం జూచి యిట్లనియె. ౨౧౩

క. ఏ నెవ్వఁడ నీకోరిక
లీనైనను మస్తుమాక్త మిది యంటి గదా
యానియతిచేత నెల్లవి
గానున్నవి యట్లాదవెదుఁ గానీ చెప్పుమా. ౨౧౪

క. అనుడు జయంబును సంతతి
యును నాయభివాంఛితంబు లోయుంచితవ
ర్తన యనుచు విన్నవించెను
జననాయకుఁ డతని కప్పుడు సంయమి వరుఁడున్. ౨౧౫

వ. అటమున్న దా సృజించినధనుర్బాణంబులను మణికంధరు
నిం జూపుచు నిట్లనియె. ౨౧౬

సీ. మానవనాథ యీమణికంఠరుచకంబు భా
విభవంబునందును విజయసిద్ధి
గావించుకొనుటకు నే నీవిల్లు నమ్ములు
నీటమున్నుగా సృజియించినాఁడఁ
గావున నితని కోర్కెనికిఁ దక్కఁగ నన్య
భూజుల కెందుఁ బరాజితుఁడవు
గాక నీవు జయింతు గట్టిగ నన నట్లు
కానిందు మీకృపఁ గలిగినయది

గీ. చాలుఁ గడమకు మఱి యేన చాలుదు మణి
కంఠకుని కీధనుస్సాయకముల నప్పుడు
గాఁగలజయంబు మదితరకర్మకత్వ
మునను సిద్ధింపనేర్చునే యనియె రాజు. ౨౧౬

మ. అనఁ దద్గర్వపుమాటకుం గనలి యీయస్త్రప్రభావంబుచే
నిను నజ్జన్మమునం దితండు గెలుచు న్నిస్సంశయం బట్లు గె
ల్చిన మాత్రంబునుగాక యీఁడిగము నీచేతం గళత్రంబుచే
తను జేయించుకొనంగలాఁ డనియె సిద్ధశ్రేష్ఠుఁ డారాజుతోన్

ఉత్సా. అనుడుఁ దమపురోహితుల్ మహానిసీతితోడ నా
యనకుఁ గేలు మొగిచి యోయుదాత్తచరిత యేమి యీ
యనకుఁ దెలియు మూఁడుమాట లాఱుతప్పు లేము మీ
కొనరఁ బలుకఁ గలమె యస్మదుక్తి తెలుఁగు లెంతు రే.

గీ. మీగురువు సేవకుల మని మిమ్ము వెదకి
కొనుచు వచ్చుట యొకటియే గుఱిగఁ జూచి
యీనృపతికోర్కు లీడేర్చు మెట్టులైన
ననుడు వారలఁ జూచి యిట్లనియె నతఁడు. ౨౨౦

ఉ. తప్పనె నాదుమాట యది ధాత లిఖించినవ్రాఁతసుండిలం
దప్పక యెల్లరాజులను దాను జయించును మీనృపాలుఁ డేఁ
జెప్పినవానిఁ దక్క నిఁక సేవయు వానికిఁ జేయఁజాలఁ డెం
పొప్పఁగనాలుఁదానుఁదనయుల్లమునందువిముక్తమానుఁడై

క. మీనరపతిమదిఁ గలసం
తానపుఁగోర్కియు ఫలించుఁ దత్సేవతఁజిం
దానును భార్యయు నేలిక
పూనినయొకమణివిశేషమును గనుఁగొనఁగన్. ౨౨౨

వ. అనిన విని వార లొకింత చింతించి. ౨౨౩

శా. మాభోగంబులె యాత్మభోగములుగా మామాటయే మా
టగా, నోభవ్యాత్మక మమ్ము దా నడుపుకొంచున్నాఁ డితండి
మ్మహా,సౌభాగ్యంబున నున్నమాకును దగన్ సంసేవ్యుఁడై
వ్వాఁడు దా,సీభావంబున నీతఁ డట్లు పరుఁ దా సేవించుకా
లంబునన్. ౨౨౪

మ. అనిన న్నీమహిభర్త యేలికయె మీ కారాధ్యుఁ డావేళ నా
తనిభూషామణి మీకు నెంతయుఁ బ్రమోదస్ఫూర్తి గావిం

చుచుం, దనకు స్మీరలు నిస్పృహాశయుఁడు దత్సాంగత్యనిత్యో
త్సవం, బునఁ బూర్వోన్నతు లన్నియు స్మఱచి యుంపు న్గాం
తు రత్యంతమున్. ౨౨౫

వ. కావున మణికంధరుండు వసుంధరాపతి యగుచు జన్మించు
నందాఁక యభీష్టవిజయవిహారంబుల మీరాజు ప్రవర్తిల్లఁ
గలం డటమీఁద మదుక్తప్రకారంబునం దత్సేవ సేయం గ
లండు మీరును దన్మణిస్పర్శమహిమంబున మహానందంబు
నొందెద రని పలికి స్వభావనాముసిద్ధుండు వారి నందఱ నని
పి తానును మణికంధరుని వీడ్కొని నిజేచ్ఛం జనియెఁ దద్వ
చనప్రకారంబున మదాశయుండును సకలశత్రుజయంబునఁ
దేజరిల్లె ననిన విని యలఘువ్రతుండు మణికంధరుం డట్లు
సిద్ధుని వీడ్కొని యటమీఁద నేమి చేసెఁ దద్వృత్తాంతంబు
వినవలతుం జెప్పు మనుటయు. ౨౨౬

ఉ. కావ్యకథారసానుభవకౌశలనూతనభోజరాజ సం
స్తవ్యనవీనగానసరసత్వమహత్త్వమరుత్తనూజ క
ర్తవ్యవివేచనాచనధార్మ్యగుణావరధర్మరాజ శా
స్త్రవ్యసనానుపాలన బుధవ్రజపాలన పుణ్యఖేలనా. ౨౨౭

క. కించిదుదంచితరాగదృ
గంచలరుచిహూతనాతపాంకుర రేఖా
వంచితసకలప్రతిభట
సంచయగర్వాంధకార జలధిగభీరా. ౨౨౮

మణి. సమధికవితరణచతురమగరిగు
క్రమజితరవిసుతఘనసితకిరణా
శమదమముఖగుణసముదయకలనా
విమలితనిజమతివృతగురుచరణా. ౨౨౯

గద్య. ఇది నిఖిలసూరిలోకాంగీకారతరంగితకవిత్వవైభవపింగళి
యమరనార్యతనూభవసౌజన్యజేయసూరయనామ
ధేయప్రణీతంబైనకళాపూర్ణోదయం బను
మహాకావ్యంబునందుఁ
బంచమాశ్వాసము.

కళాపూర్ణోదయము

షష్ఠాశ్వాసము.

శ్రీమత్పదనఖకాంతి
స్తోమప్రచితాసితాంశుచూడామణిని
ష్కామోద్దామప్రభావ
స్థేమశ్రీకృష్ణ నారసింహునికృష్ణా. ౧

వ. అవధరింపు మమ్మధురలాలస యలఘువ్రతుం జూచి నీవడి
గినమణికంధరునివృత్తాంతంబు సకలంబును వినిపించెద వి
నుమని యిట్లనియె. ౨

క. అచలధృతి నతండు తజ్జ్ఞుల
వచనసరణిం దగిననియమనువర్తన మమరన్
శుచియై యాచటి దర్భల
యుచితస్థితి నిలిచి యుఱుక నుంకించుతఱిన్. 3

ఆ. మథనసమయఘూర్ణమానాబ్ధిపోలెం బెన్
మ్రోఁత లడరెఁ బటుసమూఁక లెల్ల
బిట్టు కలఁగి తల్లి బిడ్డ పట్టక పాఱె
నతనిమది మహాద్భుతాకులముగ. ౪

వ. అంత. ౫

మ. బిగిచన్గుత్తులు గుత్తపుంబయిఁటలోఁ బింపిల్లుగూయంగ శీ
ఘ్రగతి న్భామ యొకర్తు వచ్చి యదె యోగంధర్వ నీపంటెదీ
భృగుపాతంబుఫలంబు నీపరుసవారిం గావు మంచుం ధగ
ద్ధగితాశాంతర మైనఖడ్గ మొకటిం దత్పాణి కిచ్చె న్వెసన్. ౬

వ. తదనంతరంబ. ౭

సీ. చుట్టుపట్టుల నున్న యట్టిపెన్మ్రాఁకులు
బలువడిమైఁ దూలిపాఱునవియు
గండోపలంబు లుద్దండవేగాధికో
ద్ధతిఁ జెక్కులై రాలఁ దాఁకునవియుఁ
గరిసింహశార్దూలశరభాది మృగముల
నుగ్గునూచంబుగా నుఱుచునవియు
నంతరిక్షమున నత్యంతంబు దట్టమై
పందిటిబాగుగాఁ బర్వునవియు

గీ. నగుచు బలితంపుటినుపకట్లమర నొప్పు
వెండిగునపంబులో కాక వెండికట్ల
యినుపగునపంబులో యనఁ దనరి కురిసె
నెంతయును జిత్తజిల్లుగ నేదుముంష్ణు. ౮

క. మణికంధరుండు తద్దా
రుణశిలలీవృష్టి మిగులఁ గ్రొత్త యగుచు వీ
క్షణముల కత్యద్భుతకా
రణ మై తనరారఁ జూచి ప్రమదం బలికెన్. ౯

ఆ. చెలువ యీయపూర్వశిలలిఖితవర్ణ మె
క్కడిది యీమహాసిఁ గార్య మేమి
సేయు మనుచు నాదుచేతికి నిచ్చి తె
వ్వతెవు నీవు వినఁగవలయు నాకు. ౧౦

ఉ. నా పని యింక నేమియు వినన్ రణకోవిద నీ కొకింతయుం
బావల మెద్ది యాకపటదైత్యుఁడు చేప్పునకేఁగుదెంచు నే
మో వడిఁబర్వఁజొచ్చెఁగడుముండలవాని యెదుర్వ మింతట
న్నీవు మహాసిచేత నవి నిర్భరవేగతఁ జక్కఁ జేయుచున్. ౧౧

వ. అని మఱియును. ౧౨

ఆ. ఏదురూపుతోడ నిదిగో నాకించుక
దవ్వునందువాఁ డుదగ్రవృత్తి
నీకు నెదురువచ్చు నాకష్టు నిటు నిలించి
రాకయుండఁ దునుము రయముతోడ. ౧౩

వ. అని సత్వరంబుగాఁ బ్రార్థించిన నాయింతిం జూచి. ౧౪

చ. అమరవిరోధిఁ ద్రుంతు నిదె యంగన భీతుల కెల్ల భీతి దీ
ర్చుము వెసఁబొమ్ము నమ్ముమనుచుం గదలెన్ రయ మొప్పదర్పదు
ర్దమరిపుఖండకాండభుజదండుఁ డతండు ప్రచండమండలా
గ్రము జళిపించుచుం గిరగిరన్ దిరుగ న్నగవైచి పట్టుచున్.

వ. ఇత్తెఱంగున నత్యంతోత్సాహసంభ్రమంబునం గదలి. ౧౬

మహా. శలలీసంవాహముందోస్సమధికలఘిమా
శ్చర్యచాతుర్యచర్యా
విలసద్ఘోరాసిధారావిహృతిహతము గా
వించుచుం బోయి కాంచెన్
శలసంతానంబు మేసన్ గగురుపొడిచి క
న్పట్టుచున్నట్టియేదుం
దులితానూన ప్రసూనద్యుతిశబలవసీ
ధుర్యధాత్రీధరంబున్. ౧౭

వ. ఇట్లు కాంచి నిరంతరాసారం బైనతద్ఘోరశలశీవృష్టి కనకృ
పాణవిహరణవిచిత్రవేగంబునం గుత్తుముసేయుచు నశై-
పటుశాఖన్న నుద్దేశించి. ౧౮

క. ఓరి యవివేకిరాక్షస
యీరూపవికారవృత్తి నేమి గలదు దు
ర్వారత నీదుజగద్ద్రో
హారంభము నిన్నుఁ జెఱుప కకట విడుమనే. ౧౯

సీ. దిగ్గజంబులకును దేఱి చూడఁగరాక
యేపారుగజదైత్యుఁ డేమి యయ్యె
మొగులులో నుండి యమ్ములవాన గురియించు
నింద్రజిద్దానవుం డేమి యయ్యె

విశ్వమంతయు నిండ వృద్ధిఁ బొందుచు సురా
హితకారి యగువృత్రుఁ డేమి యయ్యె
జగమెల్లఁ జాఁపచుట్టుగఁ జుట్టి ఘనశక్తి
నెసఁగుమహాకర్ణ్యాక్షుఁ డేమి యయ్యె

గీ. వెండియును బెక్కుమాయల వెలయునట్టి
వాఁడు శంబరప్రముఖు లేమైరి వినవె
యకట యోరిదురాత్మ యీవికృతరూప
మేమిటికి వచ్చె నిదె వధియింతు నిన్ను. ౨౦

చ. అన విని రక్కసుండు నగి యక్కట యెక్కడివాఁడు వీఁడచే
తనుఁడొ మతిభ్రమార్తుఁడొ మదస్ఖలితాత్ముఁడొ పుట్టువెఱ్ఱి
యో, తనభుజసత్వ మెక్కడ యధఃకృతదిక్కరివిక్రమప్రవ
ర్తను ననుఁదాఁకు టెక్కడ విధాతకడుం బెడఁ జేసెనో సుమీ

వ. అని యతని నుద్దేశించి. ౨౨

క. బ్రదు కొల్లకున్న రార
మ్మెదురుగ నిటువంటిమాట లిమ్మై నేలా
వదరఁగ దొంతుల కోపని
గుదియలునుం గలవె నీదు క్రొవ్వడఁగింతున్. ౨౩

చ. అనుచు నొకింత మై మరచి యత్యధికోగ్రశిలాఘవృష్టిచే
మునుఁగఁగఁ జేయ దానిని సముద్ధతఖడ్గవిహారచాతురిం

దనుముచుఁ జేరి తద్గళము ద్రుంచె వడి స్మణికంధరుండు త
ద్ఘనశిలజాల మా తెఱపిఁ ద న్వసుధాఁకి గప్పాసుఁజేయఁగన్

క. అని చెప్పిన సలఘువ్రతుఁ
డనయంబును గుతుకయుక్తుఁ డై యవ్వాఁ డ
ద్దనుజుం డాతని నాకే
శిని దునిమించినది యెవ తె తెలియఁగవలయున్. ౨౫

వ. అనిన విని యాశిశువు వారి పుర్వరితెఱంగును వివరించెద విను
మని యి ట్లనియె. ౨౬

క. మహితాత్మక యాదైత్యుఁడు
మహిషాసురుమాతులునికుమారుఁడు దుర్గా
నిహతుఁ డగువాని విని తా
నహితము దుర్గకు నొనర్ప నాత్మం గోరున్. ౨౭

గీ. వాఁడు శల్యాసురుం డన వసుధఁ బరఁగు
శల్యహూపత నునికిఁ దచ్ఛలలచయము
గడ్డపాఱలకై వడిఁ గానుపించి
పేర్చుట ఖనిత్రశిలుఁ డను పేరు గలదు. ౨౮

వ. మహిషాసురుని జంపినసూడు తనమనంబున్నం బాయక యి
వ్విధంబున దుర్గయందు బద్ధమత్సరుం డై యారాక్షసుండు
తనమనంబున. ౨౯

చ. క్షితితల మంతయు న్వెదకి చెందుదునో వెసఁ గాశికాఞ్చనా
వ్రతపరు లెంద ఱందఱ సవారణ నెయ్యెడలందుఁ జండికా
యతనము పేరు లేక ఖిలమై చనఁగూల్తునొ యాఞ్చలెల్లకో
మతినొకయప్పుడున్విడక మండఁగఁ బెట్టుచునున్న కోపమున్

ఆ. ఏను గినుకఁ బూని యిట్లు గావింప నే
మనుచు నుడుకునో బలాంతకుండు
పేదకోప మొందుఁ బెదవులచేటు గా
కుడికి యేమి సేయనోపు నన్ను. ౩౧

క. భార్గవుదీవనఁ గన్నయ
నర్గళమద్విపులబలమహాత్త్వము సుమనో
వర్గమునకు లోఁబడునే
దుర్గాశక్తికిని వెఱవ దుర్దమశక్తిన్. ౩౨

గీ. ఏయుపాయంబుచేనైన నెచ్చరిలఁగ
నీక రాక్షసకులము రమేశ్వరుండు
దునుము ననుశంక యొక్కటి మనసునందు
నున్నయది దీని కెద్దియో యుక్తి యనుచు. ౩౩

క. దీనికిఁ దగినయుపాయము
గానంబడుదాఁక శాంతికంథ తనువునన్
బూని చరించుట మేలౌ
దానవకులుఁ డయ్యు నితఁడు ధార్మికుఁ డనఁగన్. ౩౪

గీ. అనుచిచారంబుతో నొకవనముఖోన
వాఁడు వర్తిలఁగా దైవవశత వచ్చె
నచటి కభినవకౌముది యనుతుషార
కరకిరణజాప్సరోజాతిక న్నె యొకతె. 3౫

ఉ. వచ్చినఁ దద్విలాసవిభవంబున కద్దను జెంద్రమానస
బచ్చెరువంది మున్నటిసమ స్తవిచారముఁ దక్కి యిక్కలిన్
హెచ్చినపచ్చవిల్తుపస నెంతయుఁ జంచలభావ మొందఁ బా
నచ్చపలాక్షి కిట్లనియె నద్దివిజప్రతిపక్షుఁ డయ్యెడన్. 3౬

ఉ. కోమలి నాకు నెట్టియెడఁ గొట్టినపిండి సమస్తలోకముల్
నీమది కింపు లైనయవి నిర్భరశక్తిని దే సమర్థుఁడన్
నీమహనీయహావరమణీయతకుం దగునట్లుగాఁగ నే
నేమగరూపు లైన ధరియింపఁగ నేర్తును గామరూపినై. 3౭

ఆ. నన్ను నేలుకొనుము నాపుడు నేమియు
ననక తన్న నాదరావలోక
ములఁ దిరస్కరించి జలజాక్షి యటు వాసి
చనుచునుండ నతఁడు కినుకతోడ. 3౮

ఆ. నాతి యిట్లు వేఁడునన్నాదరింపక
పోవునిన్ను నొక్కపురుషుఁ డింక
నేలెడునె తలంక కేరికి నెన్నిగుం
డియులు గలవు నాదుప్రియను జేర. 3౯

క. అని పెఱపించిన నపితన
మనమునఁ జల మొదవ నన్ను మఱియుంచినవా
నిని దక్క నే వరింపను
విను మిదె నా ప్రతిన దీని పెడ నీక ననియెన్. ౪౦

చ. అనుడుఁ దదుక్తిక్రూరతకు నద్దనుజుండు సగమున్ ఘనంబుగాఁ
గినిసియుఁ బోవనిచ్చె నొకకీడును జేయక యవ్విలాసినిన్
మనమున నెప్డు దేటెఱుఁగుచుండ దన కబ్బునో దానినంగనుం
బని యడియాస యాకినుక కత్యధికంబగుచుం బ్రవర్తిలన్.

గీ. అది మొదలుగాఁగ నాకన్య యనియుచుండె
వాని నుడియుంప శక్తుఁ డెవ్వాఁడొ యనుచు
వాఁడు దనుఁ జంపఁ బూనినవానిఁ జంపఁ
దనకు వచ్చెట్లు సాధింతు ననుచు నుండె. ౪౨

గీ. అంతట మృగేంద్రవాహనమాలయమున
కతఁడు దైవవశంబున నరిగి యందు
ప్రస్తర స్తంభశిఖితాక్షరములు చూచి
చదువుకొనుచోఁ దదంతరసరణి యందు. ౪౩

క. ఈమెఱుఁగుగండకత్తెర
చే మిడిదల యిచ్చు సాహసికుఁడు శిరంబ
ట్లే మగుడఁగ నదుకుకొనం
గా మని చంపుఁ దనుఁ జంపఁగడఁగినవానిన్. ౪౪

క. అని యెడియర్థముఁ గనుఁగొని
తనయభిమతసిద్ధికి నిదానం బగుటన్
మనమునఁ గడు సంతోషము
దనరారఁ దను త్రికీతిఁ దప్పక నడపెన్. ౪౫

గీ. నడపి తత్ఫలసంసిద్ధినమ్మికఁ దన
కెంతు నెదు రింక లే దని యెందమునను
గరము గర్వించి యపుడ యాఖలుఁడు పూనె
నమ్మహాశక్తిత్రాగుడి నవనిఁ గూల్ప. ౪౬

క. అభినవకౌముదియును స
ర్వభూమిమండలమునందు వానిఁ దునుమఁ జా
లుభుజాబలాఢ్యు నరయుచు
శుభ మగుతచ్ఛక్తిమహిమసుద్ది విని మదిన్. ౪౭

క. తనకోర్కె కెద్దియే నొక
యనుకూలం బైనత్రోవ యచ్చో సమకూ
రునొ యని యక్కడికిని దాఁ
జనుదెంచుచు నాఖనిత్రశలునిం గనియెన్. ౪౮

క. కని వీఁ డిక్కడి కెచ్చో
టనుండి ప్రత్యక్షమయ్యె డగ్గఱ కెడగాఁ
జను తెరువు లేదొకో యని
మనమునఁ దలపోసె సంతమాత్రన వాఁడున్. ౪౯

గీ. ఆచకోరాక్షిఁ జూచి యొయ్యలరుఁబోఁడి
యేను బ్రార్థింపఁ గైకొనక యెట్టివానిఁ
గాని వరియింప నంటివి గర్వవృత్తి
నల్లనాఁ డాకవనములోఁ గనుచుఁ బలికె. ౫౦

చ. తన కపు డబ్బినట్టివరదర్పముచే నతఁ డట్లు పల్కె నీ
సొసరఁగ మీర లెవ్వరును జూఁకొనకుండిటుచూచి చెప్పెద
న్నిను వధియించునట్టిమహనీయుబలాఢ్యునిగాని యే వరిం
ప ననుచుఁబల్కితిం గలదె పల్కిన కెగ్గని యెవ్వఘాటియున్

తరల. అనిన నెగ్గన నింక నెద్దియొ యంబుజాక్షి యెఱుంగ నే
ననువుగా సలలాటికంబమునందు వ్రాసిన వ్రాఁతఁ గ
న్గొనుము మూర్ధము గండకత్తెరఁ గూలఁదన్నియుఁ గ్రమ్మఱ
న్మనినయట్టిననుం గనుంగొను మాట లెవ్వియు నేఁటికిన్.

వస. నావిని సుపర్వలలనామణి వెసం ద
ద్గ్రావలిఖితాక్షరకదంబకము నార
క్షోవరునిమస్తకముగొంతయుకుకున్ ర
క్తావనియుఁ జూచి కడు నాకులతఁ జెందెన్. ౫౩

స్రగ్ధర. ఈరీతిన్ ఖిన్నయై నాహృదయము వెత యూ
హించి వారింప దిక్కె
వ్వారున్ లే రింక నిద్దేవత కె యురుకృపా
వర్తన న్నన్నుఁ బ్రోవన్

భారంబుచు న్వెసం దత్పదములు కెరఁగెం
బఱ్వెసం బోయి గర్భా
గారంబుం జొచ్చి వా డక్కడనె తనదురా
కం బ్రతీక్షించుచుండెన్. ౫౮

వ. ఇవ్విధంబునఁ బాదంబులం బడి లేవక తనతొల్లింటిప్రతిజ్ఞాప్రకారంబును ఖనిత్రకలలుగాను వలికిన యుల్లసనంపుఁబలుకును నతనిగర్వాకారణంబును వినిపించి యామహాదేవి యేసు వెనుక ముందఱ గానక కలవరపడి యున్నదాన నాకు న్నట్టి ప్రతిజ్ఞాభంగంబు గాకయుండఁ ద్రోవ యొకటి సంఘటించి రక్షింపు మని ప్రార్థించె మృగేంద్రవాహనయు నస్వహారాక్షుసునిచేతఁదనసద్యోమహోపద్రవంబునకు నివారకంబగుచు నొదవినయాయువిదరాకకు సంతసిల్లి మనికిం జేసి యప్పటి తత్ప్రార్థనంబునకు శీఘ్రప్రసన్న యగుచు ని ట్లనియె. ౫౯

ఉ. ఈదనుజాంతు దన్ను వధియింపఁగడంగినవానిఁ జంపుటో
పైదలి తప్పదుక్త మగుపద్ధతి నిచ్చట నాత్మమస్తక
చ్ఛేద మొనర్చుకొన్నతనిఁ బొందుఫలంబునుమాన్పవచ్చునే
నీదుప్రతిజ్ఞకుం బరిగణించి ఘటించెద నొండుపాయమున్.

సీ. అని కొంత చింతించి యద్దేవి యభినవ
కౌముదిఁ జూచి యోకమలవదన
వీనిసాహసకర్మవృత్తికి ఫల మెన్నఁ
దనుఁ జంపఁ బూను నాతనిని జంపు

టింతియు కాని తా నెట్లును వానిచే
మడియకుండఁగ నియమంబు లేదు
కావున నధికవిక్రముఁ డగువాఁడు వీ
నిని జంపి చచ్చు నన్నియమశక్తి

గీ. నీప్రతిజ్ఞయుఁ దలఁప వీని దునిమిన
తీవ్రశౌర్యు వరించు టింతియకదమ్మ
యతనిమఱుమేన నైన నీప్రతిన దప్ప
కుండ వరియింపవచ్చు నీ కుచితవిధిని. ౫౭

ఆ. ఇంక నట్టివరుని నెన్నిక మీఱఁగ
నిశ్చయింపవలయు నీరజాక్షి
యని యొకింత చింత యొనరించి తదుపాయ
మాత్మఁ గాంచి మోద మలరఁ బలికె. ౫౮

సీ. మణికంధరుం డన గుణనిధి యొక్క-గం
ధర్వకుమారుఁ డోతలిరుఁబోఁడి
తన కొకకారణంబునఁ జేసి యొదవిన
యవితథోద్యమము మహాసి యొకటి
యిదె నాదుసన్నిధి నిడిపోయినాఁ డని
యాయింతి కాఖడ్గ మపుడు చూపి
నీ విది గొనిపోయి యావీరవరుచేతి
కిచ్చి వే చంపింపు మిద్దురాత్ము

గీ. వీఁడు నీయాపుషసఁ జిక్కి వెంటవెంట
వచ్చు నెలయించికొని పొమ్ము వానికడకు
నెంత విసివియు నీమీఁద నించుకయును
దెగఁ డితఁడు డెందమున నీవు బెగడవలదు. ౫౯

వ. ఇమ్మహాఖడ్గంబుఁ దొల్లి దత్తాత్రేయుండు స్వభావనామధేయుం డగుసిద్ధున కిచ్చె నతండు మణిస్తంభుం డను తనయల్లుని కిచ్చె నతండును నిక్కడ నొక్క ప్రయోజనంబుకొఱకు గంధర్వుం డైనమణికంధరున కిచ్చె దానం జేసి యిద్దివ్యాయుధంబమ్మణికంధరునకు సంప్రదాయాగతం బగుచుఁ గార్యకారి యగు నితరులకుం బనుపు సేయుదు గావున నతనిచేతిక యీవలయు నతండు నిప్పుడు శ్రీశైలంబున నొక్కశాపంబు కారణంబుగా భృగుపాతంబున కాయత్తపడుచున్నవాఁడు నీవు వేగంబ చని తత్ఫలంబు దీనిచేత సేయు నని యాభృగుపాతంబు మాన్పి యిద్దానవువధంబునకు నియోగింపు మాగంధర్వుండు రెండవ మేనఁ గళాపూర్ణుం డనం గాసారనామధేయం బగుపట్టణమునఁ బుట్టఁగలం డతని వరియించి నీప్రతిజ్ఞ చెల్లించుకొనుము పొమ్మని యమ్మహాసి చేతి కిచ్చి యనిపిన.

చ. పయఁట బిగించి నెన్నడుముపైఁ బిరిచుట్టుగఁ జుట్టి కుంతలో
చ్చయము దృఢంబుగా ముడిచి చయ్యన నచ్చటిమండలాగ్ర
మున్ ,శయమునఁ బూని వెల్వడియె శక్తినివాస మవక్రవి
క్రమో,దయపరిభాసమాన యగుదర్పకవైభవలక్ష్మి యో
యనన్. ౬౧

గీ. ఇవ్విధంబున వెలువడి యేఁగుదెంచు
నట్టియాయింతిఁ గనుఁగొని యసుర వెఱచెఁ
దనుఁ దునుమఁ బూని వచ్చెనో యని తలంచి
దానఁ దన్నాశ మగునొ యత్తలఁపుతోడ. ౬౨

చ. అతఁ డపు డాసుధాకరనిభాననఁ గన్గొని సంభ్రమించుచున్
మతి గలఁగంగ నిట్లనియె నాపయి వచ్చిన నీకు నిష్టదై
వతములయాపసుష్మ్ము వరవర్ణిని యొంటిఁ దలంక నేను దు
ర్మతి వయి నీవు నాకుఁ దెగి ప్రమగ్గదవో యని తల్లడిల్లదన్

సీ. అనుడు నయ్యింతి యోయసురేంద్ర నీవు నా
హానికి నోర్వ కిట్లానతిడఁగ
నకట నీమీఁద రానంత యెఱుఁగని
దానవే యెవు నీతలఁపుబడిన
నడచెద నని తన్నుఁ గడచి చనఁగఁ ద
ద్వాక్యరీతి నిజాభివాంఛితమున
కనుకూల మైనయట్లై తోఁచుటయు నతఁ
డక్కన్య వెనువెంట నరిగె నింత

గీ. నరిగె నెంతయు నిలువక యబ్జముఖియు
మిగుల నెడఁబాయ కొక్కొక్కమిషముతోడ
నప్పటప్పటి కొక్కింత యాలసించి
కూడ నిచ్చుచు నెలయించికొనుచుఁ జనియె. ౬౪

శా. ఆతండు న్మదిఁదల్ప్రయాణపుఁదెఱం గాత్మానురాగక్రియా
రీతిన్ మానసమున్ హరింపఁ జనియెన్ శ్రీశైలపర్యంత సు
ద్యానాంతరంగవిజృంభణంబువలనన్ దూరత్వము న్గాన కా
నాతిం జూచుచు మన్మథాతురుఁడుగా నన్నేర్పు నేయేమియున్

గీ. అంతట విసివి యతఁ డాలతాంగిఁ బిల్చి
నాతలంపు వెంబడి నీవు నడచెద వని
పలికి తిది యేమి చెపుము నీభంగు లిపుడు
వనిత నను భ్రమయించెదో యనుచుఁ బలికె. ౬౬

చ. పలికిన నేను నీతలఁపుపద్ధతిగా కిపు డేమి మీఱి వ
ర్తిలితిఁ దోడింబడ న్నిను వధింపఁగ వచ్చెదనో యటంచు మనా
కలఁగుచు రాక మానుమని యానలు పెట్టఁగ నప్పు డేను నీ
తలఁపుబడిం బ్రవర్తిలఁగ దానవ పల్కితిఁ దప్పు నిప్పుడున్.

సీ. అనినఁ గ్రోధించి యేఁ బ్రాణభయంబున
నీ కలంగెడువాఁడ నే వధింపఁ
జాలక నిన్ను నీసరణిఁ గరంబు ద
వ్వనుసరించుట నన్ను నసదు గాఁగఁ
దలఁచెదు గాఁబోలుఁ దెలుప కేరికి నెట్లు
దెలియు యుక్తమ యిది తలఁచి చూడఁ
గావున నాలావుఁ గనుఁగొను మనుచు నా
తరలాక్షి నప్పుడు దాఁక నుండ

ఆ. ఘోరశిలలవృష్టి గురియించె నోడలు ప్రేఁ
గించి యతఁడు నికటగిరులు గాడ
గురుతరద్రుమములు విఱిగిగ్రుచ్చుకొల్లగి
నిఖిలజంతుతతులు నేలఁ గలయ. ౩౮

గీ. ఇత్తెఱంగునఁ దనశక్తి యెఱుకపఱచి
యింక వరింపక చనియెదే యీవు చనిన
చోటు లన్నియు నాబలస్ఫూర్తిచేతఁ
బిడుగు పాటునఁ డొంక నైపెం పడంగు. ౩౯

ఆ. దానవఖిలభువనిదానంబ వగుదు నీ
యస్వయమున లేనియట్టిట్టు
గుడువ నీకుఁ దగునె కోమలి యది యొంచి
నైన నను వరింపు మనుచుఁ బలికె. ౪౦

క. అన విని యింక నిట్టటుఁ దడ
సిన కార్యము దప్పు ననుచు శ్రీగిరికి వడిం
జనియె సతి యింత నంతం
దనుజుఁడు వెన్కొనియె శిలలతతులు గురియుచున్. ౪౧

వ. అంత నా యింతియు నత్యంతరయంబునం జని యప్పు డప్పర్వ
తంబునందు శివరాత్రిమహోత్సవమునకుం జేరినసకలదిగ్దేశ
జనసముదయంబునకు వానిరాక యెఱింగించి మీకన్నగ
తులు చూచుకొం డని పలికి మణికంఠమునఁ దున్న చోటు వది

కించి వేవేగ నేఁగి యాతనిచేతికిం దనచేతియమోఘూద్యము
ఖడ్గంబు నొసంగి యవ్విధంబున నాశల్యాసురుని జంపించి
యతనిచేతఁ బొలిసినమణికంధరుని రెండవజన్మంబుఁ గనిపె
ట్టుకొని యుండె నతం డంతఁ గళాపూర్ణుండై జనియింప ను
చితగతిం జేరి తనపూర్వవృత్తాంబు వివరించి దివ్యంబగుసుం జ
సక యావజ్జీవంబు నవ్విభుం డునిచిచనచోటను యునికికి నో
డంబడి గాంధర్వవివాహవిధిని వరియించె నంతట నాదుగాశ
యుండు స్వభావసిద్ధనివచనప్రకారంబున సకలశత్రుజయ
గర్వితుం డగుచు నెందు నడ్డంబు లేక చరియించువాఁడు గతి
వశంబునఁ గాసారపురంబుపై నేతెంచి యిమ్మహారాజునకుఁ
బరాజితుండై తనభార్యయుఁ దానును దాసత్వంబునఁ బను
లు సేయుచుండె నకాలంబునందు వారికి నత్తదీయమహేశసం
దర్శనమహిమవలన నే నుదయించితి నంతట నాతల్లిదండ్రు
లు నేకచిత్తంబున నెడసరి తత్ప్రకారంబు సరస్వతీకనకగ
ర్భులసల్లాపకథయందు వినంబడినదియు నయ్యెడను నారలీక్ర
ముకకంఠోత్తరపురంబు వెలువడి పోయి ప్రయాణాక్షోభం
బునం గృశత్వంబు నొంది తేఱకయున్ననన్ను గొనుచుం ది
రిగి వచ్చి నేఁ డింతకు మున్నుగా నొదవినయేతన్మాణిక్యవి
లోకనమహత్త్వంబున నే నారోగ్యంబు నొంది మిక్కిలి యె
లమిం బొడల హృదయంబుల ముదంబు నద్భుతంబు నొందు
చు నివ్విధంబున నివ్విభుసన్నిధి నిడి మదీయదౌర్బల్యనివర్త

ఈప్రకారంబు విన్నవించి సన్నుతించిరి తత్పురోహితులును మహామహిమవశీకృతు లగుచు నిమ్మహనీయప్రసంగ ప్రస్తుత నా శ్రయించి యిట్టె యున్న వారని చెప్పిరి. నలఘువ్రతుం డాబా లికకుం గేలు మొగిచి యోదివ్యమహిమశోభిని యీపురో హితు లెవ్వరు వారి తెఱం గెఱుంగవలయు నని యడిగిన.

క. వారి తెఱం గే నెఱుఁగను
పారీణా వారు నీదుసత్పుత్త్రులు నీ
తోరపుభాగ్యము నిన్నును
జేరిచె నని పలికె శిశువు చిఱునగ వెసఁగన్. ౨౩

క. ఆపలుకున కత్యాశ్చ
ర్యాపూర్ణమనస్కుఁ డగుచు నలఘువ్రతుఁ డా
పాపం గనుఁగొని వారలు
నాపుత్త్రకు లగుట యెట్లు నవ్వాక చెపుమా. ౨౪

వ. అని సభాపతిం జూచి యిట్లనియె. ౨౫

ఆ. అంటకుండి యోడునట్టి ప్రాయ మొకింత
నడచునంతలోన నామసతులఁ
బుణ్యశీలవతులఁ బోఁకార్చుకొన్నట్టి
నాకుఁ బుత్త్రు లనుట నగవు గాదె. ౨౬

చ. తలఁపఁగ వారిపోకయును దక్కినయట్టిది గాదు వార్ధిలో
పలఁబడి యందు పడ్డదియె పాటుగఁ దీఱ మునింగిపోయిరే

నలఘుతదన్వయాకృతిగుణాదుల మక్కువ సన్యసంగ మే
చ్ఛ యుడిగినాఁడఁ బుత్త్రు లనుసంశయ మైనను గల్గనేర్చు నే

ఆ. నాకుఁ జూడ ధరణినాయక యిది యసం
గతము యీవిచిత్రకథలవల్లి
దీని కొనర నేగతిని బట్టులలు మో
కాళ్లు ముళ్ళు పెట్టఁగలదొ కాని. ౭౮

వ. అనుటయు నట్లు తప్ప దనుచు నవ్వి యవ్వసుమతీనాథుండు న
మ్మధురలాలస నాలోకించి యో బాలికాతిలక యీసంది
యంబు దీఱ నీబ్రాహ్మణునిజన్మాదివర్తనంబు నితనికిఁ బ్రథ
మాగమాదులు పుత్త్రు లైనప్రకారంబును వారు మహాశ
యునకుఁ బురోహితు లైన తెఱంగును నెఱింగింపు మనిన
నట్లు సేసెద నని యబ్బాల యిట్లని చెప్పె. ౭౯

సీ. జననాథ పాండ్యదేశమునందు నురగాఖ్య
పట్టణంబున నొకబ్రాహ్మణుండు
సోమశర్మాఖ్యుఁడు శ్రుతిపారగుఁడు తపో
యోగాధికుండు శ్రీయుతుఁడు గలఁడు
తత్త్వజ్ఞఁ డయ్యు నాతఁడు గుప్తమాహాత్మ్యుఁ
డగుచు గృహస్థాశ్రమార్హవిధులు
జగదనుగ్రహణార్థముగ నడపుచు నందు
నతిముఖ్య మని సంతతాన్నదాన

గీ. విధిని విప్రులఁ దనుపుచు వెలసె నతని
యాత్మజుఁడు యజ్ఞశర్మాఖ్యుఁ డతని కంటె
దయ్యె వేదాదివిద్యలయందుఁ దొకటియుఁ
బరమమైత్రంబుతో నెన్నిపాళ్లు పడిన. ౮౦

క. ఉపనయనము సలిపించుట
కై దివ్యాంగనలఁ బోలు సతివలఁ గులశీ
లాదిగుణాఢ్యల నలువుర
నాదరమునఁ బెండ్లిచేసె నతనికి గురుఁడున్. ౮౧

క. ఆకోడండ్రకు సొమ్ములు
కోకలు ననులేపనములు కొదవ యించుకయున్
లేక ప్రవర్తిల నడపెన
నాకులతం గొమరు వెంద మలరారుట కై. ౮౨

క. కడపటివేళం దాతఁడు
కొడుకుఁ బిలిచి యిట్లనియెం గోడండ్రు విన
న్నడపుము నీ వెన్నైనను
విడువక మనయన్నదానవిధినియమంబున్. ౮౩

క. దానను జతురాగమసం
తానం బుదయించు నీకుఁ దప్పదు మద్వా
చానియమం బిది యనుటయుఁ
గాని మ్మని యియ్యకొనియెఁ గడఁక నతండున్. ౮౪

ఉ. ఆయన త్రాడ్రియాజ్ఞ దనయాదలఁదాల్చి యొకప్పుడున్మదిం
బాయక హెచ్చునట్టిపితృభక్తిఁ సంగలసూన్నమున్ హవిః
పాయసపూపసూపబహుపక్వఫలాదుల సంత్రకంత కిం
పై యరుదందఁ బెట్టె వసుధామరకోటికనేకవర్షముల్. ౮౫

చ. పయిఁబయిఁ బండుకొల్చువిరిపైఁడియుగట్టిదినుస్సుసొయిఁజ
ప్పయు మఱిబంటుబానిసలుఁబైరముఁబెయ్యయుఁజేనుఁజొట్టు
లో, నయినసమస్తసంపదలు సన్నపితీర్ణికి వెచ్చపెట్టఁగాఁ
బ్రియలుధరించుసొమ్ములకుఁ జేటసఁబెట్టెఁజలింపకంతటన్.

వ. ఇట్లు గడంగి పరమపతివ్రతలం దనసతుల నెఱుపుర నుపల
క్షించి. ౮౭

ఉ. ఏకలకంఠిసొమ్ము హరియింతును మున్నని చింతిలెన్ సమ
స్తోకమనోనురాగత సతుల్ దను సంతట నాదుసొమ్ము మున్
గైకొను నాదుసొమ్ము మును గైకొనుమంచుఁగడంగి వేఁడఁగా
నేకలకంఠిసొమ్ము హరియింతును మున్నని వంతఁ జింతిలెన్

వ. అప్పుడు. ౮౯

ఉ. మంగళసూత్రమొక్కటియె మానిసమస్తవిభూషణంబులున్
రంగదభంగురప్రణయరమ్యతనొండొరుమీఱునూడ్చుచుం
బొంగుచుఁదెచ్చి ముందటను బ్రోవిడుకాంతల చూపు తోంటికం
టెంగరఁగించెఁ గాంతుఁ బ్రకటీకృతభక్తియె సొమ్ము సాధ్వికిన్

గీ. వెచ్చ మన్నదానమ్మంట వేఁడువాఁడ
ధీశ్వరుం డంట తాము పతివ్రత లంట
యొండొరుల మీఁజి యిట్లు సొమ్మొసఁగు టరుదె
యది యలంకృతికంటె రమ్యంబు గాదె. ౯౧

ఉ. సొమ్ములు వేఁడి పుచ్చుకొనుచోట్ల సపత్నులమత్సరంబు లో
కమ్మున నెచ్చటం గలదు కాని నిజాభరణంబు లెల్లఁ దా
రిమ్మెయి నాథువెచ్చమునకిచ్చుటకొండొరుమీఱుపుణ్యపుం
గొమ్మలు వీరె యంచు జనకోటి నుతించెను వారి నర్తిఁజిన్.

వ. ఇవ్విధంబునం దమతమసొమ్ములే మున్ను పుచ్చుకొనుటకుం
బ్రదికర్ణాకైక్యంబు గానిపింపం బ్రార్థించునిజసతులయందు నె
వ్వారి సత్క్రియఁబునపం జాలక యాతం డందఱం బ్రియంబునం జే
కొని తదాభరణంబు లన్నియు నొకమాఱె పుచ్చుకొని వె
చ్చపెట్టం దొడంగెఁ దత్కాలంబున. ౯౩

క. మతిలోఁ జతురాగమసం
తతి నీ కుదయించు ననినతంద్రిపలుకు సు
స్థితముగఁ దదాశకతమున
సతతము నతఁ డుండుఁ జదువుసంధ్యలదండన్. ౯౪

క. దానికి ఫల మపు డేమియుఁ
గానక యుండియు గురూక్తిక్రమ మెద్దియొ యె

వ్వాఁకిఁ దెలియు నటంచును
దా నెప్పటి యట్ల యన్నదానము నడుపున్. ౯౫

క. ఆయజ్ఞశర్ముఁడే సు
మ్నాయలఘువ్రతుఁడు మేదినీశ్వర యీపే
రాయన్నదానసువ్రత
మేయెడ విడువకునికి యపు డితనికిఁ గలిగెన్. ౯౬

ఉ. ఏమని చెప్పవచ్చు నపు డింతులసొమ్ములు చెల్లిపోనఁ ద
త్ప్రేమము నెక్కుడం జదుపఁబెట్టెనొ గట్టిగ నిశ్చయించె నా
భామల జట్టియిచ్చి తనపట్టినయట్టికడింది నేమముం
దా మఱికొన్ని నాళ్లవిహతంబుగ నిల్పుకొనన్ మనంబులోన.

వ. ఇట్లు నిశ్చయించి వారికది యెఱింగింపని కపటమార్గంబున
నమ్ముకొనునుపాయంబు చింతించి యొక్కనాఁ డక్కొమ్మ
లతో ని ట్లనియె. ౯౮

ఆ. తామ్రపర్ణిరేవుదండ నోడలు డిగి
యున్నవియఁట యేను నువిదలార
యొకనిపొత్తుగూడి యోడబేరము వోయె
దను సదాన్నదానధనముకొఱకు. ౯౯

చ. అనవుడు నిన్నుఁబాసి క్షణమైన గృహంబున నుండనోప మే
మును నినుఁ గూడి వచ్చెదము మోదముతో మముఁదోడు

కొంచుం బొ, మ్మని నిజ లెస్సకార్య మనియందఱు కొక్క బె
హారిచే రహస్యనిమతి మూల్య మంపకొని యుచ్చటికిం
గొనిపోయె వారలన్. ౧౦౦

క. విను మధిప యట్లు గొనిపో
యి నయంబున నొక్క నావ యెక్కించి మదం
దస కెక్కంగ నెడ లేమిం
డనుజును పటిపదరుం గట్టడం గలం బడిగెన్. ౧౦౧

క. పదియైదుబార లెడ గా
నది యాంగతిం గదలి పోవ నపు డేమని చె
ప్పుదు నరవర శోకమహా
భిదుర మితనిధైర్యగిరిని బిట్టు వగిల్చెన్. ౧౦౨

వ. ఇట్లు విశకలితధైర్యుండై. ౧౦౩

మ. అతిదుష్టం బగునాదుచేఁత తుద నాహా యింతకుం దెచ్చెనే
సతులారా మిము నంచు రూపగుణవంశస్ఫూర్జితశ్రీకర లి
ట్లతికష్టస్థితి నొడబేహాపుల పా లైపోవ నాచెట్ట ప
ట్టితి రే యంచు మహారవం బడరఁ నేడ్చెన్ శోకవేగంబునన్.

క. ఆయేడ్పు విని సతుల్ తము
నాయకు వంచించి యిట్లు నావపతి కొం
పోయెడునో యని ఘనశో
కాయత్తత నలువురును మహాసంభ్రమమతన్. ౧౦౫

క. జడనిధిలోఁ బడ నుఱికిరి
పడ నెవ్వారలును నొడిచి పట్టంగా నే
యెడఁ గానక హాహారవ
మడర మహాశోకసంభ్రమాకులితులుగాన్. ౧౦౩

ఉ. పట్టఁగ లేమి కొండొరులఁ బల్మఱుఁ జాల దిసంతు నొట్టుచుం
దిట్టుచు నీటిలో వలలు తీవరయంబున వైచియుం గడుం
దిట్టల నీఁతకాండ్ర జడధిం బడఁ ద్రోసియుఁ దజ్జనుల్ గరం
బట్టియెడన్ గడంక మెఱయ న్వెదకించిరి వారిఁ బల్మఱున్. ౧౦౪

వ. ఇవ్విధంబునం దడవుగా వెదకి ముదితలఁ గానక ర్తిరి వారిం గొ
న్నట్టిసెట్టి యంతట నివ్విప్రుని బలాత్కారంబున నాక్రమిం
చి నీ యేద్పుకతన నింత పుట్టె నని తన్నాల్యధనంబుఁ గ్రమ్మఱం
గొని విడిచిపెట్ట నట్టిపాట్లం బడినయితండు తనకు సుతు లసి
యెడు నామాట నమ్మ కెట్లాడిన నుచితంబ. ౧౦౫

క. అత్తలిరుఁబోండ్లయవ్వలి
వృత్తము వినిపింతు నింక విను మోభూపా!
లోత్తమ వారత్తెఱఁగునఁ
దత్తఱపడి నీట నుఱుకుతత్సమయమునన్. ౧౦౬

క. బలుమీ నొక్కటి నోరన్
సలిలం బెగఁ ద్రోలుచుండఁ జని రాచెలువల్

నలువురుఁ దద్వదనములో
వలి వాసలిలంబు వెంటఁ బాష్పతిలకా. ౧౧౦

ఉ. అంతక దవ్వుగాఁ బఱచి యంబుచరంబు సరోషపూర్ణవ
క్త్రాంతరతోయము మూర్ధ్వముఖమై ప్రవహింపఁగ మూర్ధరం
ధ్రని, షష్ఠాంతముచేసెఁ దజ్జలము రాజితెవాయణ కేతుపంక్తిల నా
యింతులు వాల్చి రంపు లిఖియించినబాగసకేఁగలోయనన్

సీ. ఆపీతజలబలాహకముతో గగనంబు
చిరుగఁ బ్రాఁకు మొఱుంగుఁడీఁగె లనఁగ
సురసదిఁ జల్లఁజూచుసముద్రు చేతికా
శ్మీరజంబాలంపుఁజాఱ లనఁగ
బలుమీలచయము జొబ్బిలఁ బొగతోఁ బర్వ
తోయొంధనపుమంటతునుక లనఁగ
నదులకుఁ గూర్మి యన్నసిఁడిమే డైలుప వా
రిధి నిల్పునారగంటి కేఖ లనఁగ

ఆ. విపులమీనమస్తవివరనిర్గమితోర్ధ్వ
గామితతమహోదకప్రవాహ
సంగతిని బయోదసరణికి నెగయునా
సతులు గానిపించి రతులలీల. ౧౧౨

గీ. మిగుల దవ్వగ నెగసి యామగువ లంత
నుత్తరంబుగఁ జనుచున్నయొకవిమాన

వరముమీఁదటఁ బడి రెండు వగను జూడ
మాడుచున్నట్టియుభయుగ్మ మగుదుపడఁగ. ౧౧౩

వ. ఇవ్విధంబున నద్దివ్యపరిహాసంబుమీఁదం బడి యొక్కింతతడ
వునకు మూర్ఛ దేఱి కనువిచ్చినయచ్చెలువల తడివలువలు
సూచి యలఘుకారుణ్యంబున నద్దివ్యనిధనంబు దివ్యాంబ
రంబు లొసంగి యారాధించి మీ రెవ్వ రెచ్చటనుండి యి
చ్చటం బడితి రని యడుగుటయు నప్పడంతులు వడవడక ల
డుఁగుచుఁ గులుకుచెలుంగులతోఁ బలుకం దొడంగిన.

క. తాంబూలరాగకించి
చ్చుంబితతద్దంతకాంతిసొబ గెంతయు ర
మ్యం బగుచు నందు దివ్యని
తంబినిచిత్తమున కద్భుతం బొసఁగించెన్. ౧౧౪

గీ. మున్ను తద్రూపలావణ్యములకుఁ దనదు
నాయకునిచిత్త మెట్లగునో యటంచుఁ
దలఁకుదివ్యవధూటి నాతలిరుఁబోండ్లు
పలువరుసయొప్పు పలుకులుఁ గలఁచె మిగుల. ౧౧౫

గీ. ఇట్లు శంకిత యగుచు నాయిగురుఁబోఁడి
కాంతు నీక్షించి వారలకత యటుండ
నిచ్చి నీపందె మాడుకొమ్మేల యాల
సింప నీయాట యోడవచ్చినది యనియె. ౧౧౬

ఉత్సా. అని యొకంత వారిఁ జూచి యమ్మలార యిప్పు డే
ననినమాట మీకుఁ గోప మైన నయ్యెఁ గాని యీ
యన నను బరాకు పఱచి యాట గెలుపు తనదిగా
వెరుక వాడుఁబాడ నేను విసుగఁ జాల నని తగన్. ౧౧౭

వ. విభుని జూచి. ౧౧౮

ఉ. ఆడితె నీకుఁ జూచె మని హస్తనఖప్రసరచ్ఛవిచ్ఛటా
ప్రేడితపాండురద్యుతిసమృద్ధి గరం బమరంగఁ బాచికల్
వేడుకతోడఁ బుచ్చుకొని ప్రేళ్ళను నిట్టనటున్ బొరల్చి ని
ర్భాడకలంకకంకణవిరావము మీఱఁ గదల్చి వైచు నన్.

సీ. నిలు మహో బొంకకు నెత్తికమ్మ యటంచుఁ
బల్కు లుఱ్ఱడు నోయ్యఁ బలుకు ననుచు
జిక్కె నీసారె నాచే నంచుఁ జిక్కె నా
దీనిపాలిటికిఁ గూడు దిన్న ననుచు
నదె నుగ తివకుమీ సుదతి నీవంచు నా
విదె సారె దాఁకె నీయిచ్చ యనుచు
నినుమాటు దంచిన నెసటిపోఁత లటంచు
నా నట్లు యుడికెడుఁగాని యంచు

గీ. నిట్టిదంటమాటలు నేర్చి తెచట ననుచు
దంట నే నాట నీసంగతమున నంచుఁ

దమపరస్ఫురసరసవాక్యములు దనర
నెంతె తనవల్లభుండు విను నెత్తమాడె. ౧౨౧

చ. కృపఁ గవ వాసి కుచాటను జక్కవజోళ్ళమనోనురాగ మే
ల పొగడ సత్కృపాతిశయ లగ్నసుసంగసగర్వకల్ క్షణం
బపుడ వియోగ మొంది యుపాయ మెనఁ జూచఁదోడంగెఁ దు
ల్యాదాగపుఁ సయుంచ స్ఫుటమఁటాదె తదీయమాస రెల్ల
వాకిన్. ౧౨౨

ఉ. సాకేకఁబోయి తాఁకిన జాడ్యమునొందక జోడు విచ్చిపో
సాకెఁ గడకతోఁ బొడిచి చాటుచుఁ దీవ్రతరణస్ఫురత్ప్రతా
పాకఫలప్రఘట్టఁలఁ జాలఁగ మచ్చర మొకిం దుర్వ్యథన్
సాంతఁజోకచక్రబకానొకచ్ఛి కూడ పుఁబోడమి తాఁచున్.

గీ. అంతఁ బతి గెల్చి తన్నెఱిఁగి సఖిని
యాస్యమునకు నిర్వానీయ మడిగి సఖి
సడగఁ దల యెత్తియ్యిననుఁ మను ప్రియసతుఁ
యనికి గనుసన్నఁ జూపె నాయుత్పలాక్షి. ౧౨౪

ఉ. ఆమధురంపుఁజూపు కడు నాత్మఁ గొరల్ప సతండు చూడ్కి
నే, వేసుకుఁ దాసదల్చియును పోఁడియు బ్రెమొక్కియు బుజ్జ
గించియున్, భామిని సప్పుడే తనదుపన్నిద మీఁదుబికొల్ప
వాడు మ్రాఁరోన్మి మిడి చూడ కుసిక్కఁ దనమో మొకకొంత
మలంచి తెల్పెచున్. ౧౨౫

చ. [illegible] వియు మున్ను [illegible] నిష్ఠియు
జ్వలదంశపాత్రికామధుర [illegible] పించి త్రాఁ
జెలువపనినొక్కిచ్చెఁ జెలిచెల్వలు మాచెదరి [illegible] చుఁ జ
చలితకటాక్షవీక్షణము సారెకు వారలపై నిగుడ్చుచున్.

ఉ. అంతటఁ బోకి వేడ్క ప్రణయవ్యసనం జెనకొల్పఁ ద్రోలి రా
కాంతుఁడు ఁగాంతయున్మణిమయుఁ ల్పకమానవసం [illegible] స్ఫురా
క్రాంతమినుకపోలఫలకప్రతిబింబితలోకనామృతా
త్యంతవితీర్ణనూతనరసానుభవంబుగ నేకపాత్రికన్ ౧౨౭

ఉ. చెక్కు [illegible] జెక్కు [illegible] వక్త్రతలంబు [illegible]
[illegible] కుచుఁ జెక్కు [illegible]
గ్రుక్కెడు గ్రుక్కెడు [illegible]
కొంచు వా, రక్కు [illegible] దన్ని [illegible] చక దైవ
తంబులన్ ౧౨౮

ఉ. సిబ్బితిఁ బెంపు పోఁదుడిచి స్నేహము పెంపు బహు [illegible] కొల్పుచుం
బ్రబ్బఁగ మాట లక్షరవిభాగము తొలఁగ [illegible]
బ్బిబ్బులుగాఁగ వెల్వడియె ఫేనిల మానసుఁ [illegible] చూపులు
న్నిబ్బర మైన కౌఁగిలియు నేత్రములుం గదియించె నాతికిన్.

ఉ. అంతటఁ బానపాత్రమున నాత్మసుఖంబు [illegible] మోము నీ
మంతిని చూచి యోరి హరమానిని పానసహాయమయ్యె నే

యింతటిలోన నీకు నిది యెవ్వతె యంచును జిహ్వయాడ క
త్యంతముదొట్రిలంబలికెఁ దన్మధువాసవపానమత్తతోన్

వ. అప్పుడతండు. ౧౩౧

ఉ. చేడియ లెన్నచూడు పెఱచేడియ యెయ్యది యిందులోన నీ
నీడ యకాక యన్న నవనీసుర భార్యలఁ జూపి యాకె నా
నీడలె వీరు నట్లయిన నీవు ననుంబలె నార వీరలన్
వేడుకఁ జూతువో యలదు వీరికి నిచ్చట నంచు భీతిలెన్.

వ. ఇవ్విధంబున నవ్వధూమణి మధుమదంబున మతి చెదర యు
క్తాయుక్తవివేకంబు లేక యాకొమ్మలవలనఁ దలంకు పుట్టి
యిలకుడింప నుద్యోగించి కించిదవనతవదనంబుతో నధో
భాగంబు పరికించునపుడు నిజవిమానయానానుసారంబున
గోదావరీసరిత్సమీపదందృశ్యమానఘర్మపుష్పనామ నగరి
వాస్తవ్యవారముఖ్యాకేళిసౌధంబు గగనంబుతో నొరయు
చు సమీపంబున దీపింపఁ దదీయచంద్రశాలాప్రాంగణం బు
చేర నాత్మీయదివ్యవిమానంబు నియోగించి యాంగతలం
లుపురం గ్రమంబున దానకై దండ యిచ్చి యచ్చట నుంచి
తనచేతి కియ్యకొనక యిట్టట్టు నట్టుకొట్టుచున్న వల్లభుం జూ
చి యుల్లంబునం దక్కినచింతవదలి పొదండు పొదండు వీర
ల చేరిక జారభావంబునం గోరువాఁడు నాచేత నవశ్యంబును
నొచ్చు ననుచు విమానారోహణం బొనర్చిన నతండు నాకు

సిస్టితలం వేమియు చే పిష్పుగుదల కాహరాదు లెట్లని కి
చాలిం చెదం గాని మానుటయు నాయువిద సుతనికి నానా
ఖోత్తమంబులో పలిపలు చెఱంగులవస్త్రప్రకరంబుకరంబునం
జూపుచు. ౧౩౩

చ. అపె ఘృతతండులప్రకర మల్లవె చీరలు భూషణాదిసం
పదలవె రాజు రాక కులుపా యొనగూర్చినయట్లు మీ కెడు
న్మదితల కేమి యచ్చికము మహాఘత నిందొను లెవ్వియుట్టినం
బ్రమకనివారువారనుచు భామినియేఁ గని జేప్పఁగాంతుతోన్

గీ. ఆత్మవిభుచిత్తచలనశంకాంకురంబు
వలనఁ గాడంబకీమదాకులతవలన
వెడలుతద్వాక్యముల దొప్పు విప్రసతుల
ప్రాణశీలాదిరక్ష మై పరిణమించె. ౧౩౫

క. ఆమగువ యట్లు పలుకుచు
నామేడన్ వారి నిలిపి యరుగు తెఱఁగుఁ డ
త్స్వామిని యగుగణికామణి
దా మఱుఁగున నుండి చూచి తలఁకెమమదితోన్. ౧౩౬

క. ఎవ్వారో దివ్యస్త్రీ
లివ్వారసాధంబు నాశ్రయించి రిచటికిం
ద ప్వ్వేతి మించటివస్తువు
లెవ్వియు నాసించు టొప్ప దిఁక మాకనుచున్. ౧౩౭

మ. తలపోఁతల్ వాడమునంగ నూషసరణిం దత్తోషముం డిగ్గియా
తలిరుంబోఁడితనాభిముఖ్యమమరం దా మ్రొక్కి యిమ్మేడనిం
పొలయన్ నిల్చినయమ్మలార యిపు డిం దుమ్ముట్టినా సర్వవ
స్తులు మీకిచ్చితి ధారవోసి యిదె యంచున్వేగఁ దోయాక్షితల్

క. చల్లి మదీయసమ్మలు వ
దిల్లెమనీ చుట్టపట్టగృహావసముఖ్యం
బెల్లను మీసొమ్ముఁ గానముఁ
జల్లఁగఁ జలికాలఁ దన్ని సాఁకుం డనియెన్. ౧౩౯

క. అని యాయాచోటులఁ దన
జనులం బిలిచికొని వెడలి చని యానుద్దల్
వినిపించెఁ బట్టణములో
మనుజుల కందఱకు వెఱఁగు మనమునఁ దనరన్. ౧౪౦

ఆ. ఆమెఱుంగుఁబోఁడుల్లాసపు దవ్విధంబెల్లఁ
జూచి యిది కరంబుఁ జోద్య మనుచు
దీనజనులపాల దేవుఁ డొందును గలఁ
డనుచు సారెఁ జెప్పుకొనుచు సరగి. ౧౪౧

క. వారలు తమతలవాకిటి
కోరుతలు పుట్టిసమయములఁ దెలుపక తా
రారసి పదిలము సేయుచు
నారూఢస్థితి వహించి రాసౌధములోన్. ౧౪౨

క. శకునాదులచే నిజనా
యకపునరభిసంగమాశ లపుడుదయింపన్
వికలత నొందని ధైర్యా
ధికత స్వర్గిలి రభీష్టదేహాభరణలై. ౧౪౩

చ. పురజను లప్పటప్పటికిఁ బుణ్యచరిత్రల వారల న్విభా
స్వరమణిసౌధమార్గముల వచ్చుచుఁ బోవుచు నుండఁ జూచు
చుం గరములు మోడ్చి మ్రొక్కుదురు గాని తదీయసుహావ
లక్ష్మికె వ్వరుఁ బెఱపోకఁ బోవు మనువా ర్తగిషం బెద ని
ల్చి పాయమిన్. ౧౪౪

శా. గంధర్వాంగనలో మహత్సతులొ యక్షస్త్రీలొ యిస్త్రీడలో
నింధానద్యుతితో మెలంగుచునటే యెవ్వాఁడు సాకస్పృహా
గంధిస్వాంతతఁ జూచిన స్మనఁడటే కన్గొఁడటంచుం బ్రజా
బంధుల్ వేళలు గాచి చూతు రతితాత్పర్యంబున న్వారలన్

సీ. సభమున మణివిమానమునఁ గ్రుమ్మరుచువార
లీమేడఁ బెక్కునాళ్లు నిలిచి
యిలలోని జనములబలె వండుకొని వార్చు
కొని గణికాదత్త మనుభవింప
నేమిటివ్రత మొకో యిది యెన్నినాళ్ళకో
యూ వేశ్య యెట్టిధన్యాత్మ మొకో
యేము సమర్పింప నిల్లైకకొని కరు
ణింతురో యని పౌరు లంతఁ దెచ్చి

గీ. పెట్ట సాగిరి సద్వ్యారపృథివి యలికి
ముద్దతండులఘృతపయోముఖ్యనితతు
లప్పటప్పటికిని వారు నప్పి పరిగ్ర
హించి రాజను లతిదూర మేఁగి మ్రొక్క. ౧౪౬

ఆ. అంతఁ గొన్ని నాళ్ళ కాపతివ్రతలకు
నలువురకును శోభనత్వ మొదవ
గర్భలక్షణములు గాన్పించెఁ బరిపూర్ణ
గర్భతయుఁ దనర్చెఁ గ్రమముతోడ. ౧౪౭

ఉ. గర్భములందు నుండియుఁ బ్రకాశత నప్పుడు నే ర్చెలర్పఁగా
నర్భకు లొక్కవేళఁ జతురాగమసూక్తుల నొక్కవేళ శా
స్త్రార్భటి నొక్కవేళ నితిహాసమయోక్తుల నొక్కవేళ నా
నిర్భవదర్థశాస్త్రముల వేడ్కఁ జెలంగుదు రద్భుతంబుగన్. ౧౪౮

వ. అంత. ౧౪౯

క. జ్యేష్ఠానుపూర్వి నార్భ
శ్రేష్ఠులు పుట్టిరి శుభోల్లసితలగ్నమునన్
నిష్ఠాగుణసౌభాగ్యగ
రిష్ఠుల కానలువురకు ధరిత్రీనాథా ౧౫౦

క. వారలకు యదృచ్ఛాపసం
చారంబున నొదవి యొక్కసంయమి విహితా

చారము నడపుచు శుభసం
స్కారములను గావించె జాతకర్మాదికముల్. ౧౬౧

వ. నామకరణంబు నన్నప్రాశనంబును జేసి జాతకఫలంబుల యనుభావంబుఁ
దెలిసికొని వ్రాయించి పిదప వారి వయస్సునకుఁ దగిన సంస్కారంబులనెల్ల
వేదంబులని యాఱ్ఱ్ఱఁ బ్రతి దినమునుచాచి వేయఁ ఇన్నారకరూఢముల యనుస
రించియు వారి తల్లులు ప్రేమతోఁ బ్రథమభాగమ ద్వితీయభాగ
మ తృతీయభాగ చతుర్థభాగము లను పేరులు గల్పించెఁ దన్నాత
లు పూర్వకాలంబునఁ దమదమ పలికిన చతుర్భాగమునం
జాతకశబ్దంబునకు నర్థంబు నీర తల్లి తమలోఁ దాము నడిపు
చ్చుకొని సంతసిలుచు నన్నటి సంవత్సరంబుల యొక్కటికిని వె
ఱఁగుపడుచు నక్కుమారులకు నుచితకాలంబున వచ్చి యు
పనయన సిద్ధి యొదవించుటకు నాతపస్విని వేఁడుకొని యట్ల
సేయించి రా బ్రహ్మచారులు స్వాధ్యాయప్రకాశితసకలవిద్యాల
య్యె శాస్త్రసిద్ధి కొఱకు నతనియొద్దన యఖిలవిద్యలు నత్య
ల్పకాలంబులో పలన యభ్యసనంబు చేసి రంతఁ దన్నాత లెం
తకాలం బున్నఁ దమ పెనిమిటిని మానసంబు దుర్లభంబ యను
ని విచారించియచ్చోటు విడిచి యెచ్చటి కేనియుం బోవఁ ద
లంచి యుదిత తనుకుమారులఁ బిలిచి చెప్పిన విని వారలిట్లనిరి.

క. పెద్దతల లేక మీరీ
నిద్దపురూపముల నెచట నిల్చిన మనకుం

బెద్దఱికము చాలదు పెఱ
సుద్దులు గల్పింతు రెందు సుజనులు గలరే. ౧౫౩

క. కావున నిచటన మీరీ
దైవత్రవనిత లనుగుట్టు దప్పక యుండం
ద్రోవ్వఁడు దివసము లే మొక
భూవరుఁ గని వైభవంబుఁ బొందెదు దాఁకన్. ౧౫౪

గీ. అపుడు గాని మాత్రంఁడి యున్నట్టిచోటు
నరసి సంధించుకొనుటకు వెరవు పడదు
తప్ప దిది యని వారలు తమనివాస
మొరు లెఱుఁగకుండ వెలువడి యరిగి రంత. ౧౫౫

వ. అట్లరిగి యాబ్రహ్మచారులు నలువురు పురంబులోనం గొం తసంచారంబు చేసి యప్పు డది యేలెడు రాజు మహాశయుం డు గావున నతనివాకిటికిం జని యతండు సకలవిద్యావిశేష జ్ఞుం డనియుఁ దద్దర్శనంబు పురోహితునియనుమతి లేక బ్రా హ్మణుల కెవ్వరికి దొరక దనియు నతండు విద్యాధికుండు కాకుండుటం జేసి నిజగౌరవశైథిల్యభయంబున నితరు లగు విద్యాధికులకు రాజగృహంబునఁ బ్రవేశంబు లేకయుండ దౌవారికాదిసకలపరిజనచక్రంబును వలకట్టుకొని యుండు టయుఁ బ్రభువునకు యాగేచ్ఛ గలిగి తనతోడ విచారించినఁ దదార్త్విజ్యసమర్థుల నెచ్చటం గాన మని పరిబోధించుట యు నచ్చటిజనంబులవలన విని మఱియును. ౧౫౬

సీ. ఎవ్వరి నేసుద్ది ద్రవ్వించి యొక్కచోట
నేశాస్త్రఘనుచుకల్మి యెఱుఁగునో కాఁ
మనుజేశుఁ డనుచు సేవనికి వెల్పలివాఁ
వాక్ప్రగల్భత లేనివారిఁ గాని
చోరనీచు రాజముఁ బెరమును దావాఁ
కులు మఱి యెట్టివార లని మిమ్ము
నరసి సేమము గీను మడిగిన రాజుతో
నీలీల నేలంగ నెపుడు శుభము

గీ. యనెడుమాటగా నాకుకొం డనియు వార్త
లేమి యడిగిన మేము మాయిండ్లలోనె
యుండుదు మెఱుంగ మనుఁ డనియును దదర్థ
మానలిడికాని చోరఁగ నీ రనుచు వినిరి. ౧౫౭

క. విని తదుచితమును బ్రభుపుస
కును దమ నుహిమంబుఁ దెలుపుకొన ననుకూలం
బును గా నొక వాక్పద్ధతి
నొనరించికొని నీచబాలయోగ్యాకృతితోన్. ౧౫౮

ఉ. భూవరుఁ డున్నచోటికిని బోయెదుమామిడిపండ్లపుట్టికల్
మోవఁగఁగూలి పుచ్చుకొనిమూఢతగు రేఁడుగ్రామ్యచేష్టితం
బావహిలంగ నేఁగి ప్రతిహారజనంబుల కిష్టమైనవా
చావిధి కొప్పి చొచ్చి ప్రభుసన్నిధిఁ బెట్టిరి పండ్లపుట్టికల్.

క. పెట్టి వెనువెనుక కటు చని
యట్టిటు భయచపలచేష్టు లై యరుగుచుఁ గ
న్పట్టెడియాబాలురఁ గృప
యుట్టిపడఁగఁ జూచి నృపతి యొయ్యన నగుచున్. ౧౩౦

క. సంతోషమొకద యెవ్వఁడుఁ
జింత యొకప్పుడు నొకింత చేయుచుఁ గా
కొంతమఱుఁ గడక కలిగిన
యంతయు నిక్కముగఁ జెప్పఁ డనుటయు వారల్. ౧౩౧

క. మాయమ్మ యానసునీవే
రాయల వై కావదేవరా జేజేజే
మాయాతు సులానినయది
పాయక సంతోసమున్న పలమిలసామీ. ౧౩౨

క. అని యమ్మాటల చందము
తన యప్పటివాక్యములకుఁ దగునుత్తర మై
యనయముఁ గ్రతుభుక్సేవా
ఘనోపదేశంబు నగుచుఁ గాన్పించుటయున్. ౧౩౩

చ. విరిసిగ నంతరంగమున విస్మయ మావహిలంగ వారిహా
పరయుచు భస్మసంవృతమహాగ్నికణంబులువోలె గూఢవి
స్ఫురణత నున్కిఁ గాంచి పరిపూర్ణవివేకిసమోదభక్తిత
త్పరత దలిర్ప లేచి నరపాలుఁడు సాఁగిలి మ్రొక్కె వారికిన్

క. అని చెప్పఁ గళాప్రాజ్ఞుఁడు
కని వానిం జీఁకట్లఁ బాపఁడే యిటు లౌరా
ల్లై రెఱుంగ మని మహాత్ముఁడు
గనుఁగొనియెన్ సభజనమానసగంపద్వృష్టిన్. ౧౬౫

వ. కనుఁగొని మహాశయుండు కాళిదాసుం జూచి మునుత్రాటిపాఁ
కె ముదలపెట్టి యంతట బలికిన కాళిదాసు నిరూపించి న
ఘురలాలసం గటాక్షించి యటవిరాజం జెప్పు మనుటయు
నది యిట్లని చెప్పె నట్లు మహాశయుండు ప్రముఖా దూరగ
లుపుర నాగరపాచ్యావివేకులం బూజించి నిజాస్థానజనులం
జూచి యిప్పటినీలవాక్యంబులు దేవీవిశేషంబు గలుగఁ
దెలిసి యింత పూజించె నని మీమాంసకంబుల పన్నదియే మొ
యవ్వాక్యంబుల సంహిమ వినుండు. ౧౬౬

సీ. ఆమంబు నంతు సేయకుము శోభనమూల
షేయండ షేనం బచ్చిదంబు ముఖ్య
మైనయుట్టడి తన్నుఁ దప్పుజేని కఱ యి
జించువానికి లక్ష్మి చేరుఁ బాత
కములు చేర ప్రరిక్షకా కోపిములు కల్గి
రా యసమోహుండ వై యనగకు
నమ్మ్రశభావంబు నలుపుమ మాలక్ష్మి
కోవిదు లని యెను దేవభాష

ఆ. వచసఁ బదవిభాగవిరచనతో నర్థ
మరయఁ దోఁచుచున్నయది కరంబుఁ
దెలియఁ జూడుఁ డేతదీయాంధ్రవచనసం
దర్భమునను శబ్దశాస్త్రవిదులు. ౧౬౭

వ. అని పలికి మదాశయుండు ప్రథమాగమున కభిముఖుండై వి
నయవినమితుండును ముకుళితకరకమలుండును నగుచు మీ
రెవ్వ రిట్టిప్రచ్ఛన్నవేషంబున నేల వచ్చితిరి మీవిధం బంత
యు నాకుఁ దెలియ నానతీవలయు నని ప్రార్థించిన నతండు
తనుతండ్రియున్నదాననియమంబు మొదలుకొని పూర్వవృ
త్తాంతంబు తమతల్లులవలన విన్నదియుం దాను గన్నదియుం
దద్దర్శనపర్యంతంబు సకలంబుఁ జెప్పిన నతండు నిజపురో
హితదోషాయత్తతఁ జేసి పూజార్హులైనవారిని విచారింపనే
రనితనదుర్వివేకంబునకు సిగ్గుపడుచు నిట్లనియె. ౧౬౮

క. ఇది దెలిసియె కావలయు
న్మదాశయుం డనుచుఁ బేరు నాకు నిడుట యే
నిదిగోఁ గననేరన కో
విదులఁ బురోహితునికపటవృత్తికి లోనై. ౧౬౯

చ. అని యపు డమ్మహామహులప్రార్థనబల్మిని దక్కినట్టిదం
డనము నరేంద్రుఁ డాతని కొనర్పక యాత్మపురోహితత్వవ
ర్తనమును మాన్పి తత్కపటతంత్రములోఁ బలివారలై చరిం
చినజనులన్ లఘుప్రహితశిక్ష వినీతులఁ జేసె నెంతయున్.

ఆ. ప్రార్థనం బొనర్చి ప్రథమాగమాదుల
వేగ్మవిధిం బురోహితత్వమునను
నిలుపుకొనియె వారి నిజమాత్ర్యయుక్తు లై
తగినగతి గృహీతదారు లగుచు. ౧౭౧

వ. ప్రభుసస్థానంబున నత్యంత వైభవంబునం బ్రవర్తిల్లుచు నతని
కభిమతంబు లైనక్రతువులు సేయించుచుం దమజనకునియు
నికి యురగపట్టణంబు మొదలుకొని పాండ్యకేరళచోళద్రవి
ళాదిదేశంబులం బరికింపం దగినవారిం బనిచి యందు నలబ్ధ
వృత్తాంతు లయి చింతాక్రాంతు లగుచుం దల్లుల నుచితవి
ధిం గొన్నిగొన్ని యాశలు చూపి యూరార్చుచుండి రలఘు
వ్రతుండును నట్లు భార్యావృథావిక్రమలజ్జితుం డగుచుం ద
జ్జనపదంబుల సుహృజ్జనులకుం దలచూప నోడి దూరదే
శాంతరంబుల యాయావరవృత్తి నర్థార్జనం బొనర్చుచుం ద
త్పరిమితాన్నదానంబు నడపుచు నది నెలయు సాగకున్న న
న్నవర్జనంబు చేసి తాను గందమూలపయఃఫలాదుల దేహ
యాత్ర సలుపుచు నంతరాంతరప్రవర్తితస్వల్పాన్నదానా
చరణంబులం దనియక బహుధనార్జనంబునకు నుపాయంబు
వెదకుచు నంతట మృగేంద్రవాహనామహాశక్తిమహిమ వి
ని తదారాధనంబునకు నొకనివలన మంత్రోపదేశంబు సా
ధించి యద్దేవిసన్నిధికిం జని యచ్చట భవత్కథాశ్రవణఫ
లం బైనసకలసంపదాయురభివృద్ధిపుత్రపౌత్రాదిలాభంబు

ఏని యనఁగఁ వసరోచిఁ బుత్త్రపౌత్త్రాదు లనుమాట యటుం డవి తత్కీర్తనఫలంబు గల్గుట సిద్ధంబుగదా యని యెడుతలఁ బ్రు స జపంబుచేత భవత్కథాశ్రవణంబు సాధించెఁ జూడ నది య త్యంతసంభావనీయం బైనపుత్త్రాదిలాభంబును గలిగింపక మాన దయ్యెం జూచితే యోకాంచనస్తంభతనయా యిట్టిదిసు మీ దేవరకథామహిమ యని పలికి మధురలాలస యారా కుంచెఁ గళాపూర్ణుండను నలఘువ్రతుం జూచి నీసందియం బెల్లను దీఱెఁ గదా యని పలికెఁ బ్రథమాంగమాంసల నిరీక్షిం చి మీతండ్రికిఁ దగినయుపచారంబులు నడపక యిప్పుడు ననుమానించినం బాతకంబు గాదే యని పలికెఁ బ్రథమాంగ మాదులును భయభక్తివినయసహర్షాదసంభ్రమంబులతోడ నలువురును లేచి వచ్చి యలఘువ్రతునిపాదంబులకుం బ్ర ణామంబులు గావించి యానందబాష్పపులకపల్లవితశరీరం బైనయాజనకుని గాఢాలింగనముఖాఘ్రాణాదివివిధలాల నంబుల నానందించి యతనిచేరువఁ గొలిచి యుండె నప్పుడ మ్మహాత్ములతోఁ దెలుఁగాంధ్రగీర్వాణభాషావిశేషవైచిత్త్రి చి త్త్రంబునం బాఱఁ గళాపూర్ణుండు వారలం జూచి యట్టివిచి త్త్రకవిత మీమాతులకు నిపుడు నోఁచునో కో యని కౌతుక సంభావితమందహాసితంబుతోడఁ బలికిన నందుఁ బ్రథ మాంగముండు. ౧౭౨

క. తా వినువారికి సరవిగ
భావనతో నానుపతివిభావిసు తేజా

దేవకగౌరవమహిమున
గావలఁబికకవితమరిగిమాకుఁ గిరీశా. ౧౭౩

చ. అన బలిరా మహాశక్త్రిశిఖాభరణంబు మనుక్తిభాషణం
బునకు కృప శిష్యుని నెత్తమ స్ఫూని విచిత్రపుఁబద్య మరొప్పె మే
లని విభుఁడా గిరీశుఁ డటు లాటించుచుఁగవీంద్రుఁ డనవ్వె నవ్వె నా
యనఁగ తెయింపుమా తిరుగఁ జెప్పుఁడనుక్తికి మెచ్చి చెప్పుఁడున్

క. ఆకీతిని దమలోపల
వారే సరిపుచ్చుకొనఁగఁ దత్పద్యచమ
త్కారం బప్పుడు సభాజన
నూరసి యేమియును గానకద్భుత మందెన్. ౧౭౪

వ. అంత నవనీకాంతుండు సభాసదులం జూచి యిప్పు డాపద్యం
బు తిరుగం బఠియింపు మనుట మఱియును బఠియింపు మను
ట కాదు వినుఁ డని యిట్లనియె. ౧౭౫

సీ. ఏలు మోనాయక యిల గిరు లెంతకా
ల మ్మంతకాల మోనమ్మతుండ
మిపుల శోభిల్లెదు లవకుమారసమాన
మానుఁడ మహిమ ననూన మైన
గౌరవం బొసఁగుచక్కని ప్రభు విట్లు గ
ల్గఁగ నోయి పురుషుఁ డీగౌరవమున

నభినవతేజస్కుఁడై వాణి రసములు
గులికెడునట్టిది గలుగఁగాను
గీ. వినుతి సేయనివాఁడె యంచును మహార్థ
మున్నయది సంస్కృతంబునఁ జెన్నుమీఱ
వరుసఁ దాఁదినుండి మొదలికిఁ దిరుగఁ జదువ
నాతెనుఁగుఁబద్యమున బుధు లరసికొనుఁడు. ౧౭౭

ఆ. అనుఁడు వారు నట్ల యవరోహమున దానిఁ
జదువుకొనుచుఁ దెలిసి సంతసిలుచు
నెరయ మెచ్చిరి కవినృపులయానువిచిత్ర
మృదుకవిత్వకృతియుఁ దదవగతియు. ౧౭౮

వ. కళాపూర్ణుం డంత ననేకమణివిభూషణవిచిత్రాంబరప్రధానం బైనపారితోషికదానంబునఁ బ్రథమాగను నలరించె నప్పుడతనియమాత్యుండు సత్వదాత్మనామధేయుండు మధురలాలసకుం బ్రణామంబు చేసి యిట్లనియె. ౧౭౯

ఉ. ఓరుచిరాత్మ యోపరమయోగిని యేనటు పూర్వమైన నా
పేరుఁగులాదులున్నఱచి పిమ్మట నొక్కెడ నుండఁ దెచ్చి కా
సారపురంబువారిడిరి సమ్మతి నాకును సత్వదాత్ముఁ డన్
పేరవి దెల్పవమ్మ మఱి పెద్దలఁ గానమ యొందుఁ దద్జ్ఞులన్

క. అని యడుగుచుండ బాలిక
కను నులుముచుఁ బెదవి విఱిచి కటకట వాపో

యెస మొగ్గవాలుచందం
బున నడు మెగ నెత్తికొనుచుఁ బొత్తులమీఁదన్. ౧౮౧

క. అప్పుడె యిది గని యింతయ యీ
విపరీతపుఁజేఁత లేల సవరింపఁగదే
యిప్పు డే నడిగినయది చో
ద్యపుఁదల్లీ యనుచు మఱియు నాతఁడు మ్రొక్కెన్. ౧౮౨

చ. కఱదులఫూషవై మునులు గానియట్టికతల్ వచింపఁగా
నెఱిఁగిననీకు నాఁకలియు నేప్పులు నాయను వాయుమాయలం
బఱచిన నేము పోమిఁక స్వభావపుదివ్యవిభూతితోడ నే
వఱలుచు మమ్ముఁ బ్రోవుమను వారును నైరపుడా సభాసదుల్

ఆ. ఇంక నేమి యైన నెఱుఁగంగవలయు సం
దేహపదము నీవు దెలిపె దనుచు
నమ్మి యున్నవార మమ్మ యీవెడమాయ
లంద నేల యనిరి కొంద ఱంత. ౧౮౩

క. అమ్మాడిక మఱియు నెవ్వా
రెమ్మెయిఁ దను వేఁడుకొన్న నెఱుకకలిమి లే
శమ్మును గాన్పింపక స
త్యమ్ముగ నాఁకటన యేడ్చె నాశిశువు గడున్. ౧౮౪

శా. ఆవాక్రోధియు నాసుబోధముఁ దిరంబై యున్న యెట్లబ్బుపై
వావేశం బపుడెద్దియో తగిలిమాహాత్మ్యంబు రప్పించెఁ గా

కావేశం దెలియంగ లేదు తగ సంప్రార్థించి తద్దివ్యబో
ధావిర్భావసిధానముం గటగటా యంచుం దెనుప్వేశుండున్

వ. తదనంతరంబ యమ్మణిస్తంభ నందనుం డగుకళాపూర్ణుండు
రూపానుభూతిని మదాశయుం బిలిచి మీ బాలికకథ లన్ని
యు వింటి రేకదా మీభాగ్యవైభవంబునకు నెందు నీడు లే
దిది మొదలు నాకు మీర లత్తమామ లైతిరి సందియంబు
లేదు మీర లింకం దక్కినకొలువు మాని యీశిశువు నింటి
కిం గొనిపోయి పోషింపుం డనుటయు నతనికి సత్వదాత్ముం
డి ట్లనియె. ౧౮౭

ఆ. పార్థివేంద్ర వారిపడుచు మొడ స్మణి
హార మెపుడు వెట్టె తపుడ నీకు
వార లత్తమామ లై రని యున్నాండం
దదనుగుణము లయ్యెం దత్కథలును. ౧౮౮

క. ఈనిసువుసులక్షణము ల
నూనంబుగం జూడ నిది నృపోత్తమ నానా
భూనాథవధూమౌళిమ
ణీనిర్మితనూపురార్చనీయాంఘ్రిసుమీ. ౧౮౯

చ. అని యతం డాడుమాటలకు నాత్మ గరం బలరన్ దరస్మితా
ననుం డగుచు న్నహీశుండు ఘనప్రమదంబున వారినంతం దా

నని పెంచె నందు వెలుపలు గ్రహంబున నాత్మఁ బెంగొంచుఁ దాఁచుఁ
గాం, చనమణిభూషణప్రవాళసంపదక్షేత్రగణంబనంపుచున్

క. ఆమధురలాలనాకథ
లేమియు శుద్ధాంతమునను నేఁగకయుండెన్
భూమిపతి యడఁచె నభినవ
కౌముది విననేల యనుచు ఘనయత్నముతోన్. ౧౯౧

గీ. అంత నలఘువ్రతుఁ డియ ఘేష్టాన్నదాన
కరణపర్యాప్తబహుధనగ్రామదాన
ములు మిగులఁ జన్ని యనిపె సప్తర్షికములఁ
దత్పురంధ్రీనివాససద్మములకతఁడు. ౧౯౨

క. క్షితిపతి చేసినగౌరవ
మతిమోద మొనర్ప నింటి కాచందనునన్
సుతఁ గొని పోయె మహాశ్రయు
సతియుఁ బ్రయత్నంబుతోడ సతతప్రేమన్. ౧౯౩

క. పలుమఱుఁ దలయంటి తగ
న్నలుఁగిడి దోయిళ్ల జలమునం బోరాడిం
చి లలిం జన్నిచ్చుచు ను
య్యాల నూఁపుచుఁ బెనుపఁదొడఁగె నావరశిశువున్. ౧౯౪

వ. బ్రహ్మవచనసామర్థ్యలబ్ధం బైనసహజపాతివ్రత్యంబునం జేసి
యాసమయంబున. ౧౯౫

చ. పొలుపుగఁ దన్ను వే నిదురపుచ్చుటకై తమతల్లి పైఁడియు
య్యాల నిడి యూఁపుచున్ ధవలయాధిపు పాటలుపాడినం గరం
బలరుచుఁ గేరికేరి నగు సన్న్యులపాటలు పాడినం గరం
బలుకుచు నేడ్చు లోకులన్వురా పతిభక్తియటంచు నవ్వఁగన్

సీ. లీలఁ బొత్తులమీఁద లేచి కూర్చుండుచోఁ
దద్దయు నొకక్రొత్త ముద్దుఁ జెలువు
క్షితిమీఁద లేఁత కెంగేలిడి తడవుచో
మొనలిడు నొండొక ముద్దుఁ జెలువు
నల్లనల్లన తప్పుటడుగులు పెట్టుచో
నిద్దంపుఁ బసలూరు ముద్దుఁ జెలువుఁ
గొదలుమాటలు తేనె గులుకుచుఁ బలుకుచో
మోహనం బగువింత ముద్దుఁ జెలువుఁ

గీ. గలిగి యాబాల నవచంద్రకళ యనంగఁ
దివుట నామనిఁ దనరు లేఁదీఁగ యనఁగ
నంతకంతకుఁ బ్రోదిచే నతిశయిలుచుఁ
బరఁగెఁ జూపఱకును గనుపండు వగుచు. ౧౫౭

ఆ. ఎల్లబంధువులకు నల్లారుబెల్లమై
యరిదిగారవంబు నతిశయిలఁగఁ
దల్లిప్రేమఁ గరముఁ దనరారె ముంగిటి
ముత్తె మగుచుఁ గ్రొత్తక్రొత్తసిరుల. ౧౫౮

ఉత్సా. చేతిగ్రవ్వాలు చూచి యిది యశేషరాజ్యవిభవభో
గాతిశయము గలిగి యలరు ననియు మృదులచరణకం
జాతరేఖ లరసి రాజసతులనతులకర్త యీ
నాతి యనియు నప్పుడు లక్షణజ్ఞు లాడుకొనిరిలన్. ౧౯౯

చ. గలగలమ్రోయుచుం జెలువుగజ్జెలు మువ్వలుఁ బైఁడియుంగరం
బులుఁ బులిగోరుసంకులును బొద్దులుగాజులు రావిరేకయుం
జెలు వలరంగ నెంతయును జెన్నలరాడుచుఁ గొన్నివాసరం
బులు ముదమందఁ జేసెఁ గడుముద్దులచేతలఁ దల్లిదండ్రులన్

ఉ. విందులువిందు లంచుఁ దను వేడుక నెత్తుకొనంగఁ బిల్వనిం
పొందఁగ నేఁగి పైఁబడుచు నుబ్బుచుఁ గేరుచుఁ జెంగలించుచు
న్నందిలివట్టియాడుచును నాట్యములాడుచు ముద్దులన్ మహా
నందమొనర్చె బాలిక దినంబును జుట్టపుఁబూవుఁబోఁడ్లకున్

క. పుట్టకతొల్లియ యెక్కుడ
నిట్టివి నేర్చె తని చూప తెల్లను జెక్కుల్
ముట్టుచు లాలింపఁగ నా
చిట్టికలికి చిందులాడు క్షితిపతి దడవన్. ౨౦౨

మ. దినముల్గొన్ని చనంగనంతఁగడుఁ బ్రీతిన్బొమ్మపెండ్లిండ్లు గు
జ్జనగూళ్ళుచ్చనగండ్లు పింపిళులు కుచ్చిళ్ళ్ గీరనంగింజలో
మనగుంటల్ కనుమూసిగంత నలుగం బాలాటలో నైనఖే
లనముల్మీఱఁగ బోంట్లతో నలరె బాలారత్న మెల్లప్పుడున్.

సీ. ఆపిన్నపాప హా సంతసై యింతయై
యోలి నొయ్యన బాల్యకేళి వదలె
మగవారియెదుటఁ బల్మాఱు నుండుటకుఁ గొంకెఁ
సఱచుగా రాదయ్యెఁ దండ్రితోడకు
సంగకంబులబాగు లరసి యోమఁ దొడంగె
నడలనీదయ్యె నెప్పాడును బైఁట
క్రేల్లుఁజూపులఁ గలికితనంబు నన నేర్చెఁ
బలుకుచో బామ లార్చుభంగు లెఱిఁగె

గీ. ముదురుఁబ్రాయంపుఁబడతులమదనకథలు
పొడమచో సిగ్గుపడి పాఱిపోవఁజొచ్చె
శైశవముఁ బాఱనొత్తుచు జవ్వనంబు
క్రమముతో సంతకంతకుఁ గానిపించె. ౨౦౪

గీ. స్తనజఘనభారములచేత జవ్వనంబు
మించి యిరువిక్కులను నాక్రమించి బలియ
నడుమఁ జిక్కినబాల్యమో నాఁ గృశత్వ
మంతకంతకు నొందె నాయతివసుమము. ౨౦౫

క. తోరపుఁగచభారముఁ గుచ
భారముఁ గటిభారము న్విభాసిలుచుండన్
మారుని త్రిభువనరాజ్యపు
భారములు వహించినట్లు బాలిక యొప్పెన్. ౨౦౬

సీ. సుందరస్త్రీనేత్రగిరులును గంభీర
తరనాభికాకమల్లికలయును
నాసికోపహాస్త్రమానోద్ఘారాగర
జీవము ... సికలంపుచయంబు
సుకరాంకరాహుమల్లికలను దమ్యోష్ఠ
కడళికాస్తంభప్రకాండములును
సువలితాకారవింబస్థలవిలాసముఁ బుష్ప
విసరచంద్రికాహాసవిభ్రమంబుఁ

గీ. గలిగి పలుకులు శుకపికకలకలముగఁ
గుంతలంబులు మధుకరకులము గాఁగ
శంబరారాతికేళీవనంబుఁ బోలె
సుదతి యప్పు డొప్పె నొకవింతసోయగమున. ౨౦౭

గీ. అలతాంగియు నాలోన నభ్యసించె
వివిధసంగీతసాహిత్యవిద్య లెల్లఁ
గావ్యరచనయు నేర్చెఁ బ్రాజ్ఞస్మరాస
నాతిశయముచే ననతిప్రయత్నమునను. ౨౦౮

వ. కళాపూర్ణుండు నమ్మధురలాలసను మున్ను తల్లిదండ్రులయింటను పెరుఁగని మ్మని యనుచుట యావిగా నభినవకౌముదీవిహారవిశేషంబులవలనను రాజ్యకార్యవ్యాసంగములవలనను మఱచి మఱియెన్నఁడుఁ దడవఁ డయ్యె మదాశయుండు

సతనిచిత్తంబు తెఱంగెఱుంగక యూరకుండె నంత నామ
ధురలాలసయు నవ్విధంబున జవ్వనంబు ప్రాపించి యంకురిత
మదనవికార యగుచు నాకళాపూర్ణుపాణిగ్రహణం బభిల
షించుచున్నంత. ౨౦౯

చ. మునుకొనికూర్మినెచ్చెలులముచ్చటవేళలఁదద్గుణౌఘముల్
విని విని పిన్నయర్థ మొకవేళను మానసనిత్యభావనం
గని కని కన్నయంతయును గావ్యవినిర్మితిచేతఁ జొప్పుచుం
గొనకొనిమిక్కిలింబెనిచెఁ గోమలిప్రేమము నామహీశుపైన్

క. అంతటఁ బ్రత్యక్షంబుగ
గాంతుం గనుఁగొనఁగ బిగువుఁ గాఁగిటఁ జేర్పం
గంతువిహారంబుల న
త్యంతము మోదింపఁ గోరె నంగన మదిలోన్. ౨౧౧

క. అసలుంగొనలుంబాఱుచు
మనమున నాకోర్కెతీఁగె మగువకు మిగులన్
ఘనముగఁ దత్కుసుమద్యుతి
పనుపడ వెలిఁ బర్వె ననఁగఁ బాండిమ దోఁచెన్. ౨౧౨

వ. అంత. ౨౧3

ఉ. ఒక్కతెఁబిల్వఁబోయి మఱియొక్కతెఁబేర్కొనిపిల్చు మేనసొ
మ్మొక్కటిఁదాల్పఁబూనిమఱియొక్కటిపీడ్వడఁదాల్చునర్థిమై

క్రీడ కేఁగఁ జూచి మఱి యాక్రీడ కేఁగుఁ బయోజహస్తుఁ డా
మిక్కిలిఁ బేర్చు భూమిభువి మీఁదిపరాకుఁ జేసి నిచ్చలున్.

సీ. ఏమి కన్నులఁ గన్న హృదయేశురూపంబు
దోఁపక యది మున్ను దోఁచకుండె
నేమి వీనుల విన్న హృదయేశుమధురోక్తి
దోఁపక యది మున్ను దోఁచకుండె
నేమి మైసోఁకిన హృదయేశుసంస్పర్శ
దోఁపక యది మున్ను దోఁచకుండె
నేమి దాఁ జవిఁగొన్న హృదయేశు కెమ్మోవి
దోఁపక యది మున్ను దోఁచకుండెఁ

గీ. కాంత కంతట సంతతకాంతు కేళి
వివిధసంకల్పవాసనఁ బవలు రేలుఁ
దనరుపులకలుఁ గలవరింతలును మాట
వీడుపాటులుఁ జెలులకు వెఱఁ గొనర్చె. ౨౧౫

ఆ. తరుణి తాఁ బగల్లు తామరసాక్షియ
స్వైరవర్తె నుచితనియతిఁ బరగ
నిర్వహించె రేలు నీలోత్పలాక్షియ
స్వైర నృపునిమీఁది ప్రేమ నంత. ౨౧౬

క. సితకరుని శుక్లపక్ష
ప్రతిపత్కళ చూచి చూడ భామిని నెమ్మో

నితనుత్వముఁ బొందిమసం
గతియును గను నెక్కుడగుచుఁ గాంచనపయెన్. ౨౧౮

ఉ. నీలియ ముత్యపుటల్ మిగులనింతలు పెంపుసఁ జెక్కుఁజోదతో
రాణదలిర్పఁ బల్మొట కరంబు బపుహాప మపూర్వ మాతయుం
బ్రాణసఖీవిహాస్యముల భ్రాంతియుఁ గ్రీడలు కానివాని యా
యేణపలోలలోచనకు హెచ్చినమన్మథచేష్ట సయ్యెఁగన్.

క. నిచ్చలు నీగతిఁ బైపై
హెచ్చు వియోగానలమున నెంతయుఁ బాపం
బచ్చుపడఁ బ్రవర్తిల్లఁగ
నెచ్చెలు లచ్చెలువఁ జూచి నెమ్మది గలఁగన్. ౨౧౯

క. పెక్కుదినంబులనుండియు
నిక్కన్నియవర్తనంబులెల్ల నరయ నే
ఁడొక్కగతిఁ దోఁచుచున్నవి
మిక్కిలి సూహింపఁ డానిచిత్తము మీరల్. ౨౨౦

క. కొమ్మ కడుఁ జిక్కుచున్నది
నెమ్మోమునఁ బొండిమంబు నిబ్బర మయ్యెన్
నెమ్మదిలోనివిచారము
ముమ్మర మిది మన్మథకృతమూలము గావలయున్. ౨౨౧

మ. మన మొక్కొక్కతెజీ న్సమస్తగుణసంపన్నుం గళాపూర్ణు శో
భనరూపు న్వినుతింపకుంటి మదియుప్పాటన్ సఖిన్ఁ ల్కెంచెదు

ద్రిపురీవారాయణికామునఁగృష్ణకొమరుఁడు ద్రిమురుపుఁబూవుఁబోంత్ల
నొ ప్పునిండు క్త్ర వెంటనుంతొ ద్రిసగిపునకాయపునుపద్యాంతిప్

కం. కాపురుషునిపొందుఁ గోరెదక్
భావజుబారిఁ బడి యేఁటి బతుకుట నిజ భా
భావంబును మఱపింపఁ
గావలయును వనవిహారకేళులచేతన్. ౨౨౩

గీ. అని విచారించి యాపంచబాణమనికి
వేడ్క పుట్టించి యెద్దేరఁజుచు వెలయఁ జేఁగ
రవెలరుమకరందనిష్యందవికసితముకుళి
తాళసంతానమైనయుద్యానమునకు. ౨౨౪

వ. అప్పుడయ్యుద్యానవనంబు పవనంబునకుం దూరంబై కాముకో
నుదుం జాపజాయిచ్చుకు మెచ్చినచ్చెంగంద్ర కొచ్చం బచ్చ
వ్రబల్లాడవిష్టపటలంబులం జాల నెఱపుచు నొక్కపుమిగులు మొగ
లిగములుగుముసల్లసుమం బొడప్రలుగి దీపించుతోఁపుగు
జారంబుల చెలువు నలవరించుచిప్పంటిమెఱపాకతెడంబులు
ను దంపతులపటంబులై మెండుకొన నొదవ్రమదమునం బెను
పొదలు పొదల మెదలుకొదనుతుమ్మెదలపదుపు లిచుపసరి
వెణల వెనుపును బనుపజుచుమఁ గనుపట్టు దట్టం బగుచిగురు
జొంపపుఁ గెంపుసొంపు సిందూరంపుఁ గెంపుతూళిచందంబు నం
దపజూప నుపరిభాగంబాగ మాకపల్లవప్రసూనదళపటలశబలి

మవిలసనంబు లలితకుసుమమతల్లికలయుల్లాసంబు వెల్లిగొ
లుప వెలుతురులేనిస్రుఁదేనెసోనవాసనదానధారాప్రకారం
బున దోరం బగుచుఁ దనరార మారుతప్రచారంబుల నప్పు
టప్పటికి నుప్పతిల్లుపుప్పొళ్ళు కేళీధూళిపాళికలపోలిక నేలి
కొనంగ నేనికబూమియులు పూని కానిపించుచున్నపొన్నలు
ను నసరళదళకిసలయవిలసితలతానితానంబులు మరకతకు
ట్టిమదనిచయఖచితంబు లగునగతులపగిదిఁ జూపట్ట సమక
ట్టుజల్లులమొల్లమి నుల్లసిల్లుచు నిరుగడల ప్రేలువిడుపోగపూ
వ్రగెలను పోలుపొందనగ్రభాగపల్లవంబు లింద్రగోపంబు
టుల్లాదులయోజ రాజిల్లఁ దేజీలపోలిక భాసిల్లువాసంతికా
కుసుంగంబులును కమదళంబుగఁ బొడెలి యెదుగం గలభం
గులఁ జెంగలించుచు నమపతముల సాకుఁదీఁగెయల్లికలమీఁ
ద మించి వెల్లితలస్ఫుటకట్టడంబు నెట్టకొలుపుతోలుంబట్ట
లపొదగుళ్ళపైఁ గ్రొమ్మడుఁగు నెఱబిఱుసుఁజుంగులనిక్కు
టెక్కును మిక్కిలిం గడలుకొలుపుచున్నయరుదఱచిగురు
మొగిలియాకులతోడ పీరభటులజోకలు జోకపఱచు లేఁ
బోఁకప్రమాఁకులును వివిధజనకోలాహలంబులకరణిం బరిఢ
విల్లుశుకపికశారికానికరకలకలంబులును గలిగి విరహిసము
దయంబు పైఁ గదలినకుసుమకోదండుదండుసీడునుం బోలె
నాలోకనీయం బగుచుండ నందు నిందువదనలు మందగమన
స్వభావంబు నతకరించుకుతుకరయంబునకుఁ బ్రతికూలంబు

లగుచుం బిగువ్రఁ బాలిండ్ల ప్రేఁగును బిఱుఁదులఁ గఱిమయుఁ ద
రముఁ గాక కరఁ బులయుఁ జేయుచుండ నొండొరులం గదచు
చు నద్దపిడికఁ డుచుచుఁ గూడమికిఁ గేలిచేయుచుఁ గ్రొవ్వి
రులు మించి కోయుచుఁ గస్తురిగొజ్జంగులకుం జేఁపుచుఁ గ
న్నెగేదంగులకుం బోపుచుఁ బొన్నలకు మూఁగుచు బొం
డుమల్లెలకు నేఁగుచు సంపెఁగలకు డాయుచు జాతికుసుం
గంబుల రోయుచు మల్లెలకు నిగుడుచు మరువంబునకు మ
గుడుచుఁ గుసవేరు గొల్లలాడుచుఁ గంధంబులకు మల్లాడు
చుఁ బొగడలకు జరగుచుఁ బొఁకపాళికలకుఁ దిరుగుచుఁ దిల
కంబులకుం జనుచు దిరిసెనపువ్వులు గైకొనుచు నవమా
లికలఁ గ్రీడించుచు నారంగంబులఁ గ్రీడించుచుఁ గలిగొట్ల
కుఁ దత్తరిల్లుచుఁ గంకేళిమంజరులకు రంజిల్లుచుఁ గ్రొమ్మా
విసీడ లాశ్రయించుచుఁ గురువిందపందిరుల విశ్రమించుచు
నీరంబులఁ దూఱుచు నెందేనియుం బొఱువుఁ బూఁదేనియ
లఁ దోఁగుచుఁ బొదరిండ్ల డాఁగుచుఁ గని నవ్వుపుఁ గమ్మవి
రులు రువ్వుచుఁ దీఁగెయుయ్యేలలఁ దూఁగుచుఁ దియ్యవి
లుకానిం బాడుచుఁ బరాగంబులు రాల్చుచుం బయ్యెదలు
విదుల్చుచు నందనిపూఁగొమ్మలకు నిక్కుచు నలఁతి మ్రాఁ
కు లెక్కుచుఁ గొంజిగుళ్లకుం బదరుచుఁ గొరలు తేంట్లకు బెద
రుచుఁ గోకిలస్వరంబు లాలించుచు గోరువంకల నాలోకించు
చుఁ జిలుకలకుం బలుకు లందిచ్చుచుఁ జిన్నిరాయంచలనడ

లు మెచ్చుచుఁ బూబంతులవేఁటలాడుచుఁ బొసఁగ నుగ్గులు
గూడుచు నాట గెలిచి గోనీక పట్టుచుఁ గేకిసలు గొట్టుచు
నొక రొకరిఁ జీరుచు నుబ్బుసం గెరుచు నిబ్బరంపుఁదమిని
దమకుఁ దమకంబు గమకంబు హెచ్చింప నింపుమీఱుసి
హారంబులచేత నడఁగుబడలికలం బొడమునెడనెడఁ జిఱుచె
మటతడి దొమిష్టంగనుఁ బ్రబలి గుబులుకొనుమృగమద
ఘనసారగంధసారకాశ్మీరవిలేపనపరిమళంబులు పరిమళితది
గంతంబు లగుచు నంతట జోడుముట్టు సహజకృతత్వంబున
కుం దోడు క్రీడలయలంత నెంతయు ఘనంబైనబడుగుఁదనం
బునం దడఁబడుచు వడవడవడంకుచుం గుడుచు నడుములం ద
డఁబాటువలన నడలఁబాఱునన్నలు తాల్ప్రలం జక్కం గప్పు
కొనుతఱిఁ గొంకి క్లాంత్రవేశించి సహసంచితకుసుమిందకంద
ళసందర్భసంగతాంగుళీయకప్రచురరుచినిచయకపచితకరాగ
లరాగంబు లగుచుల నిగ్రహింప నియమడిందినో యనఁగ నతి
మాత్రసంచారసంఘర్షంబు లగుచరణతలంబుల నత్యాంతర
క్తిమ యుట్టిపడుచుండ నట్టిట్టు పైటచెఱంగున విసరుకొన
నెసఁగుకరకంకణమణిఘణాత్కారంబులకు నులుకుకరణిఁ
దఱచుటూర్పులపెంపున నుత్కంపమానంబు లగుచుఁ జె
న్నొందుచన్నుఁజక్కవకవల కెలంకులఁ జొక్కపుఁజుక్కలకద
లికపాదలికల ముదలకించుచు నిగుడునిగనిగలతరఁగలయం
దంబు నంచిదండలశళుకులకుఁ జెలికారంబు నెఱపనలయిక

సాలయికల నొకవింతయొయ్యారంబు చూపుచూపుల పస
కుం జూపోవక యేపఱకపులఁ జాల వసివాళ్లువాడిక క్రీడావ
తంసితకర్ణసీలోత్పలదళంబులు నిజప్రతిబింబకపటపరిదృశ్య
మానసోదరాలింగనలోలుపంబులుగ వాలెఁ దెక్కిళ్ళు మిక్కిలి
నంటుకొను పెంపు నొసల నసలుకొనుకప్పకస్తూరియుప్తలిం
బడి కదలమెదలలేనిసీలాలకజాలంబుల నిజబాలకాంకం జేసి
వెఱలఁ బెనఁచు సందడించుచందంబునఁ గందంపక్రొంబుకొని
యొఱుని శ్వాసవాసనాసమాకృష్టచంచరీకసంచయంబులకు
నుదరి యదలించుమృదులపుఁగలికిపలుకులు దమనిసువుల
కొసరుచెలుఁగులసరి కొసరక ముసుఁసుకొనుపసనిరాచిలు
కగములం దొలంగం దోలు కేలుఁ కెంజిగురాకులకు మూఁక
లై కవియుకోకిలంబులచేత నాకులంబు లగుచు మైదీఁగల
బాగుల వసంతాగమశ్రీవిభూషితవనదేవతావిలాసశేషం
బు నభినయింప నాత్మసాదృశ్యసంభావనాగర్వంబు పెల్లు
నం బ్రమ్ముమల్లరపుఁగల్లరి తేఁటితండంబులకంపక్రొవ్వు పైపై
పక వానిజీవికలాక్రమించి తదనుసరణంబున దయ వోడమి
కొంత మగుడ విడుచువడువు గనంబడఁగ నెడనెడం గులుకు
నడల బడిబడిం దొలఁగువిరిగముల నమరెడియురపీడుకొప్పు
లయొప్పిదంబు చెప్ప నలవిగాక యతిశయిల్లఁ జెదరినసిం
గారంబులును జిగురుంగొనలచేరులును నంటినపరాగంబు
లు నకరువులతోడి పాపటలును వాడుదేఱెడినెమ్మోములు

ను వడఁకెడుకులుకు టెలుంగులునుం గలిగి యపూర్వవిభ్ర
మంబున సొంపుమీఱుచుం దదనంతరంబ. ౨౨౫

క్రౌంచ. చంచలవీచీసంచయలీలాసలలితతరళితజలరుహపాళీ
సంచితహాస్తోదంచితభంగీజనితమదనమతసరణిగుణవ్యా
ఖ్యాంచితగోష్ఠీసంచరణప్రత్యయసముచితహాళహాళికలతో
రా,యంచలు ప్రేమాయం గొంచలు గూయన్ వ్యవహితపర
రవమయినకోలంకున్. ౨౨౬

ఉ. చేరఁగఁ బోయి రంగనలు చెల్వగుమోములసోయగంబు త
ద్వారిజలక్ష్మిఁ గేరఁగ నవారితవారితరంగరంగలీ
లారతహంససారసకులస్థలదారవసారవంచనా
పారగనూపురాదిబహుభవ్యవిభూషణఘోష మొప్పఁగన్.

ఉ. అంతట నంతరంగముల నంబువిహారకుతూహలంబు ల
త్యంతముమీఱ మెట్లుడిగి రామగువల్ మునికొంగులూరుగా
ఘాంతరసీమఁ బట్టుచు జలాశయలక్ష్మిపయి న్నఖచ్ఛటా
కాంతులచేఁ బదాబ్జములు కప్రపుధూళి వసంతమాడఁగన్

సీ. అలఁతి గాడ్పులచేతఁ దొలఁగుపయ్యెదకడ
లిరువంకలను జిక్కి నిఱికికొనుచుఁ
దరఁగల నిట్టట్టుఁ దరలుముంగొంగులు
తిరుగ జంఘలను సంధించుకొనుచుఁ

మునుపుగాఁ జొచ్చినవనితలు చల్లెడి
యుదకంబునకుఁ జేతు లొడ్డుకొనుచు
నెడనెడ మిట్టించి పడుమీలబెళుకుల
కులికిపా టొదవంగ నోసరిలుచుఁ

గీ. వొగలమఱుఁగుననుండి బిట్టెగయువిహగ
కులమురవళికి బెదరుచూపులు దలిర్పఁ
దమ్మికొలను బ్రవేశించుతలిరుఁబోండ్ల
విలసనము లంత యెంతయు వింత లయ్యె. ౨౨౯

ఉ. ఆరమణీమణుల్ సరసి సట్లు ప్రవేశ మొనర్చువేళఁ ద
త్కారణవీచికాచలితకంజములన్ మధులోలభృంగముల్
వారక సారెకు న్నగసి వ్రాలుచు నొప్పెఁ దదంబుదేవతల్
నేరుపుతోడ నాడుహరినీలపుటచ్చనగండ్లకై వడిన్. ౨౩౦

లయ. నెమ్మొగములం గరతలమ్ములఁ గుచమ్ములఁ గ
చమ్ములను జూడ్కి నయనమ్ములఁ బరాభూ
తమ్ములనుబోలె విరిదమ్ములును రక్తజల
జమ్ములును గోకమిథునమ్ములును శైవా
లమ్ములును భృంగనిచయమ్ములును మీననిక
రమ్ములుఁ గలంగఁ జలసమ్ములు భజింపం
గొమ్మ లపు డెంతయును సమ్మదకుతూహలభ
రమ్ముల నొనర్చిరి కరమ్ము జలకేళిన్. ౨౩౧

లయ. ఓల యనుచున్ వలదు గేలి యనుచుం బఱవం
జాల వనుచుం గడుం బిసాళి వనుచుం బ
ద్మాళిం గొని కొట్టుచును దోలి వడిం బట్టుచును
మేలములం దిట్టుచు గయాళితన మింకం
జాలు సనుచున్ బళిర గోల యనుచుం బగట
నేల యనుచున్ ముగుద బాల వనుచుం గ
య్యాల వెసం బెట్టుచును హాళిం జలపట్టుచు సు
మాళములం గిట్టుచును బాలికలు వేడ్కన్.

కవి. గుభులుగుభు ల్లనుఘోషణం దోయశకుంతతతు ల్గలగుండు
వడన్, క్షుభితఘన స్తనకుంభపరిచ్యుతకుంకుముచందనకుంత
లసూ, నభరవిలాసమున న్బహువర్ణము నవ్యసుగంధిగుణం
బుకొలం, కభినుతిభాజన మై భజియింపంగ నాగతి నంబువి
హారిణు లై. ౨౩౩

మాలి. తడిసి తనువులన్ ఛేదంబు గొన్పింపకుండం
గడు నడంగినచేలల్ కల్కి-ప్రుకు ల్లిప ట్టే
ర్పడం దెలుప ఘనాంభోభారతం గుంతలంబుల్
మడమలపయి ౹ వ్రేలన్ మత్తమాతంగయానల్. ౨౩౪

వ. కాసారంబు వెలువడి నవీనవస్త్రాభరణగంధమాల్యంబుల న
లంకృత లై రి మధురలాలసయుం గాంతునిమీఱందిపరాకునం
దోడిచేడియలబలిమిని వనక్రీడాదు లెట్టకేలకు నిట్టట్టు సలు
పుచుండె. ౨౩౫

ఉ. వర్ణనపాత్రచిత్రగుణవైభవశోభితుఁ డత్తఱిం గ్రా
పూర్ణుఁడు డేగ వేఁటతమిఁ బూన్పున వచ్చి ముదంబుసం దద
భ్యర్ణమహాంజరంచు చొకపక్షికి బాఱిఁ డేగఁ బిల్చుచుం
దూర్ణత నేఁగె నానిజవధూటియు బోటులుఁ బుష్పచోటికిన్.

వ. అప్పుడు. ౨౩౭

ఉ. నిద్దపుఁ జెక్కుటద్దముల నింపులుగాఁ బులకల్ జనింప న
మ్ముద్దియబోటిమూఁపుపయి మోమరదోఁపఁగ నిల్పి యత్తఱిం
దద్దయుఁ బ్రేమఁ జూచె నిజనాథు నతండును దానిఁ జూచె నా
యిద్దఱచూపులు న్నడుమ నించుక తాఁకొని లజ్జఁ గ్రమ్మఱన్

చ. వనజదళాక్షి చూచినను వల్లభుచూపు లతండు చూచినన్
వనజదళాక్షిచూపులు ఘనత్రపచే వెనువెనుకకు న్వొసం
జనుచు నొకొళ్లొకళ్ల కయిసారెకు వచ్చుచుఁ బోల్పుమీఱెఁగ
న్గొన రతిపంచబాణులవినోదపుటుయ్యెలచేయుఁగో యనసన్.

చ. వినుకలిచేత మున్నిగుల వింతలుగాఁగ విరాళిఁ గొన్న యా
వ్వనజదళాక్షి యట్లు తనవల్లభురూపము గన్నులారఁగాఁ
గనుఁగొని యేమి చెప్పఁ గడుఁ గంతుశరాహతిఁ దాపమొం
దుచు, న్మనమునఁ గుందె నప్పుడటు నాథునిఁ గౌఁగిటఁ జే
ర్ప లేమికిన్. ౨౪౦

గీ. అతఁడు మధురలాలసయ్యుండు నాత్మ దగిలి
మగిడి రాకలయింపఁగ మరలి మరలి

యొక్కొక నెపంబుతో దానియొప్పిదంబు
గనుఁగొనుచు నెట్టకేలకుఁ జని యెఁ దిరిగి. ౨౮౧

వ. అంత నక్కాంతయు నంతరంగంబునం గాంతుఁ జింతించుచు.

ఉ. ఆమృదుపాదపద్మములు హస్తతలంబున నొత్తఁ గోరు నా
శ్రీమహనీయవక్షమునఁ జేర్పఁగఁ గోరుఁ గుచద్వయంబు నా
కోమలగండపాళికలఁ గూర్పఁగఁ గోరును గండపాళికల్
కాముని బారి కగ్గమయి కామిని తాలిమి చంచలింపఁగన్.

ఉ. అప్పుడు తత్పయోజముఖయాకృతిచందము బోటులందఱుం
దప్పక చూచి యక్కట వృథావనఖేలలహాళి నించుకే
నిప్పుడుచుం దలంపము మృగేక్షణలార గణించి చూడుఁ డా
యెప్పుడు నేవినోదములు నీచెలి కింపులుగా వొకింతయున్.

ఉ. ఈనళినాక్షి చింత హరియింత మొకింత పరాకుచేసియు
న్వానికతోడ వచ్చి మనపోకడ లేమని చెప్ప నాటలే
కాని నృపాత్మజం దలఁపఁగానము దీనివిచార మేమియున్
మానుట లేద మిక్కిలి ఘనం బగుచున్న దిగాని యెన్నఁగన్

వ. అదియునుంగాక. ౨౮౪

స్రగ్ధ. శైత్యనంపాతావిహారాశ్రయణమధుర వే
షంబుతోఁ జూడ్కి వేడ్కం
బూనంగా నింతకున్ము న్పురుషమణి కళా
పూర్ణుఁ డేతెంచి పేర్మిన్

దా నిచ్చోటం జరించెం దరుణి యతనిక
త్యంతమున్ వింత ప్రేమన్
మే నుబ్బం జూచినట్లుండె నది మొదలుసుం
డీ కడుం దాప మొందెన్. ౨౮౭

ఉ. కావున నీవసంతమదగర్వితకోకిలకీరశారికా
రావముఁ దేఁటిపిండురవరావము మెల్లనిచల్లగాడ్పుఁబూఁ
దావులసొంపుఁ గెంజిగురుఁదండము లేఁబొదరిండ్లయొప్పులు
న్నావజుపత్తు మై మిగుల బాలిక తాలిమిఁ గొల్లలాడెడిన్.

ఉ. ఇట్టిది గాన లేము మన మిందఱముం దరళాక్షికిన్ మదిం
బుట్టినపంచబాణువెఱపుల్ మఱపింపఁగఁ బూని వానికిం
బట్టపురాజధాని యనఁ బట్టగుతోఁటకుఁ దెచ్చు టొప్పనే
ఘుట్టకుటీప్రభాత మనఁగా నిదివో పరికించి చూడఁగన్.

క. అనునంతట నయ్యంగన
యనయముఁ బ్రబల మగునట్టియంగజతాపం
బున నుస్సురస్సు రనుచుం
గను తెప్పలు దేలవైచి కడు సోలుటయున్. ౨౯౦

మణి. పడఁతులు చిడిముడి పడియెడుమదితో
నడుగులు తడఁబడ నడరెడునడపుం
గడఁకల నమ్ముడులు గడగడ వడఁకం
బడిబడిఁ బొడమఁగ బడలికఁ జెమటల్. ౨౯౧

సీ. విరిదమ్మితావులు వెదచల్లుకొలనిచెం
గటఁ గమ్మపన్నీటికాలువలను
గడు నివతాళించుకప్రంపుటరఁటుల
యిరవులఁ బూవుఁజప్పరముఁ బన్ని
వట్టివేళ్లను దడిగట్టి శ్రీగంధంపు
టసలున మెత్తి తదంతరమునఁ
గర్పూరవేదిక గావించి చల్లని
చెంగల్వరేకుల సెజ్జ దీర్చి

గీ. చిలుకుఁదేనియతోడిగొజ్జెంగపూవుఁ
దలగడ యమర్చి యందు నాచెలువ నునిచి
జగతిఁ గలసర్వశైత్యోపచారవిధులుఁ
జలిపి రందును గడఁగాన కలసి రంత. ౨౬౨

ఉ. అప్పువుఁబోండ్లు వెండియుఁ బ్రయత్నముతోఁ బలుమాఱుఁ బీను
లం గప్పురమూఁది పూవిసనకఱ్ఱలు గొజ్జఁగనీట మాటికిం
దొప్పఁగఁదోఁచి వీచుచుఁ జనుంగవపై నఱకాళ్లఁ బాణులన్
లప్పలుగాఁగఁ జందనములందుచుఁ గొందలమందిరందఱున్

వ. అంత. ౨౬౪

క. విరులుఁ జిగుళ్లును జొరువుగ
సిరిగందపుటసలొకింత చిలుచిల మని వే

గిరము వఱువట్లు గొనఁ గమఁ
బారలెడితరలాక్షి తాపమ్ముం గని కలఁకన్. ౨౫౫

గీ. చతుర యగునొక్కబోటి యాసతిని జేరఁ
చలువచెంగావిపయ్యెద చక్కఁ గప్పి
నేత్రయుగళంబుమీఁద పన్నీటిచేతఁ
దుడిచి చెదరినకురులు దిద్దుచును బలికె. ౨౫౬

క. ఎక్కడ మే నంటినఁ గే
ల్వొక్కెడునం తగుచుఁ గళలు వొదలెడుఁ బారం
బెక్కువు శైత్యక్రియలో
యక్క యిఁకం బోదు కోర్కి యడఁచిన నెపుడున్. ౨౫౭

గీ. ఇంతి సిగ్గుగదా యని యెంతదాఁకఁ
దలఁపు డాఁచి లోలోఁ గుమారిలఁగవచ్చు
సదియుఁగా కేను లాఁతినే యకట నీకు
రమణి నాపట్టునను దాఁపురంబు వలదు. ౨౫౮

క. ప్రాణములకుఁ బ్రాణం బగు
ప్రాణసఖికిఁ జెప్పరానిపనులుం గలవే
యేణాక్షి కలిగెనేనిం
బ్రాణసఖియు నుసుఱు నొక్కపాటియ కాదే. ౨౫౯

మ. అనిన న్మిక్కిలిసాహసంబున నభీష్టార్థంబు చెప్ప న్మనం
బున నుంకించుచు లజ్జచే నుడుగుచుం బూఁబోఁడి యొక్కిం

తన్నే, పు నితాంతాకుల యమ్యో సంతటను దాఁ బోనీక యా
బోటియుం, దనపై నానలువెట్టి పెట్టియడిగెన్ యత్నంబు
సంధిల్లఁగన్. ౨౬౦

క. ఇమ్మెయి నిర్బంధించుచు
నమ్ముద్దియ యడుగ నృపవరాత్మజ యనుమా
న మ్మొక్క భంగి నుడుపుచు
నెమ్మది నూల్కొల్పి పలికె నిజసఖితోడన్. ౨౬౧

ఉ. ఓహరిణాక్షి నీకు నిఁక నుల్లము దాఁపఁగ నేటికిన్ జగ
న్మోహనమూర్తితోడ నిటను న్నొకనాఁటినిశన్ విలాసస
న్నాహముమీఱమద్విభుఁడునాకలలోపలవచ్చి తేర్చెఁ గా
మాహవకేళి నద్భుతసుఖైకమయం బది యేమి చెప్పుదున్.

క. అనుచుఁ దదుత్సవలీలలు
మనసునఁ బొఱుటయు వివశమతి యై మోడ్పుం
గనుఁగవతో నొక్కించుక
వనిత నిలిచి ఘర్మపులకవతి యై యంతన్. ౨౬౩

వ. ఆకూర్మినెచ్చెలిం గటాక్షించి. ౨౬౪

క. చెప్పెడి దేమె లతాంగీ
యప్పురుషోత్తముఁడు నన్ను నట్లు రసాబ్ధిం
దెప్పలఁదేలిచి నిను విడ
నెప్పుడు నని యూఱడించి యెందే నరిగెన్. ౨౬౫

ఆ. అదియుఁ గాక యాధరాక్షసుఁ డింతకు
మున్ను నససమీపమునకుఁ దనదు
డేగఁ బిలిచికొనుచు ీవితో రాఁడె యా
యొప్పు మిగులఁ దాల్మి నుదురఁదోలె. ౨౬౬

క. అది మొదలు వదల కొదవెడు
మదనదశావశత వివశమతి నైతి నిఁకన్
ముదితా చలువలు గిలువలు
మదికి నసహ్యంబు లతనిమన్నన దక్కన్. ౨౬౭

క. కటకట మీ రవివేకత
నటునిటు శైత్యోపచార మని యేటికి ని
చ్చటఁ దడసెద రిఁక వెన్నెల
మిటమిటఁ గాయంగ మేను మిగుల నెఱియదే. ౨౬౮

ఆ. కొఱవి చేతఁ బట్టుకొని చంద్రుఁ డదె వచ్చె
గ్రీష్మసమయభానురీతి మెఱయఁ
దనకు నేల యమృతధామాఖ్య గోముఖ
వ్యాఘ్రు మనఁగ నిట్టివాఁడు సుమ్ము. ౨౬౯

క. చిలుకచదు వనుట చదివిన
ములుచకు దృష్టాంత మట్టిమూఢపుదుర్జా
తుల చిలుకఁ దెలిచినం దయ
గలదే మది బెదర వదరుఁగాక నిజేచ్ఛన్. ౨౭౦

క. కోకిలములు తెలిచినఁ బం
గాకులఁబొదిఁ బొదలి సట్టికష్ట ప్రఁబులుఁగుల్
నాకు నసహ్యము లని యా
హా కూఁతలు మానఁగలవె యని ప్రార్థనలన్. ౨౭౧

ఉ. కావునఁ జంద్రు గింద్రుఁ జిలుకం గిఁలుకం బికముం గికంబు న
గ్గావు మటంచు వేఁడకుఁడు నాబ్రతు కీరిపుజాతికిం బ్రియం
బే వివరింప మీకుబలెఁ బెంచినవారికి ముగ్ధగాక పె
న్బావురుఁబ్లిల్కింగలుగు నా మొగమోటయొకింతచిల్కపైన్.

గీ. వేయు నేటికి శ్రీఘ్రంబ విభునిపొందు
సంఘటింపఁగఁ గలవేని జలజవదన
యాస నొక్కింత ప్రాణంబు లాఁపవచ్చు
నన్యథాచింత లెల్ల నిరర్థకములు. ౨౭౩

చ. అన విని నీకు నీవిభునమాగమ మెంతయు శీఘ్రవృత్తినో
వనజదళాయతేక్షణ యవశ్యము గల్గుట కేను బూఁట నా
కు నవల మాఱుపూఁట యనికుంఠితలీలఁ దనర్చు నాదయై
కనిరతుదీనవత్సలత గావున నెమ్మది నమ్ము మెంతయున్.

క. అని పలికెడు చెలిపలుకులు
తన కమృతమువోలె హృదయతాపము నడఁపన్
వనజాక్షి సేదదేఱుచుఁ
జనియె న్నిజభవనమునకు సఖులుం దానున్. ౨౭౫

ఉ. లోలవిలోచనాహృదయలుంఠనసౌరతహావిలాస సం
ద్యాలపురీనివాస సతతాత్మవికాస నృసింహమేదినీ
పాలుప్రపౌత్త్రి నారవిభుపౌత్త్రి నృసింహునిపుత్త్రి సర్వధ
ర్మాలయనిత్యవైభవమహత్త్వమ కృష్ణనృపాలసత్తమా.

క. సంగీతాదికళారస
రంగన్మానస మహాతురంగమమదమా
తంగారోహణచతురిమ
సంగతవనితామనోజ సమధికతేజా. ౨౭౭

తర. కురుకరూశవిదేహకోసలకుంతలాంగకళింగబ
ర్బరపుళిందకమత్స్యమాళవపాండ్యకేరళచోళఘూ
ర్జరశకాదిసమస్తదేశధరాతలేశసభానిరం
తరవిభాసురకీర్తినర్తన ధర్మనిర్మలవర్తనా. ౨౭౮

గద్య. ఇది నిఖిలసూరిలోకాంగీకారతరంగితకవిత్వవైభవపింగళి
యమరనార్యతనూభవసౌజన్యజేయసూరయనామ
ధేయప్రణీతంబైనకళాపూర్ణోదయంబను
మహాకావ్యంబునందు
షష్ఠాశ్వాసము.

కళాపూర్ణోదయము

సప్తమాశ్వాసము.

శ్రీరమణీయస్వగుణక
థారంజితలోకహృదయ తతనిత్యదయా
సూరిజనారాధనసము
దారస్ఫుటవినయ కొండమాంబాతనయా. ౧

వ. అవధరింపుము. ౨

ఉ. కర్ణరసాయనోల్లసితక్రమయశోమహనీయుఁ డాకళా
పూర్ణుఁడు నట్లు కేళివనభూమిఁ గనుంగొను టాదిగాఁగ నా
పూర్ణసుధాంశుబింబముఖిపొల్పు మనంబున నిల్పి తద్గుణో
దీర్ణలతాంతసాయకవిదీర్ణమనోధృతి యై యజస్రమున్. ౩

క. తలపోయుచుఁ దనతలఁ పా
యెలనాఁగం బాయకునికి నితరవిచారం
బులు విడిచి తాపమునఁ గడు
నలఁగుచు నేకాంతగృహమునన్ వర్తిలుచున్. ౪

ఆ. తనకు నర్మసచివుఁడును దిథివారతా
రాదిశంసకుండు నైనయట్టి
యొక్కవృద్ధవిప్రు నొకనాఁడు పిలిపించి
కొంతతడవు నర్మగోష్ఠి నడపి. ౫

గీ. అనుఁగుఁజెలికాఁడ యొకటి నిన్నడిగి తెలియ
వలయు నని యుండుదును నీవు వచ్చి యున్న
యప్పు డది యేమి యడిగెద ననుచు విడుతు
నడుగకుండినఁ బో దింక ననుచుఁ బలికె. ౬

చ. మననగరంబుతూర్పుకడ మంజులరత్నవినూత్నకాంతితో
ననయము నొప్పునట్టివి మదాశయుచుప్పరిగల్ గదా తదీ
యనవసువర్ణసాలముల కవ్వల నున్నది నిత్యసాంద్రనూ
తనకుసుమప్రవాళలలితం బొక కేళివనం బెఱుంగుదే. ౭

క. ఇటము నొ్నక నాఁ డే న
చ్చటి కరిగితి వేఁటడేగ చనినఁ బిలుచుచుం
గుటిలాలక నొక తెను ముం
దటఁ గాంచితి నందు చెలులుఁ దాను జరింపన్. ౮

ఉ. ఆలలితాంగిరూపుపస యారసి చూడఁగ నెన్నియాత్మలుం
జాలవు దానిసర్వగుణసంపద లెన్నఁగ నెన్నిజిహ్వలుం
జాలవు తద్విలోకనరసస్థితిఁ జొక్కఁగ నెన్నికన్నులుం
జాలవు వేయునేల యది చక్కఁదనంబులరాశి భూసురా. ౯

క. ఎక్కడియుపమాకల్పన
లెక్కడియత్యుక్తిరచన లెక్కడిమతి నే
ర్పెక్కడివర్ణన లెక్కడి
వెక్కడ వాఙ్మతుల కంద వింతిబెడంగుల్. ౧౦

సీ. భువనంబులం దెల్ల మిన్నుల నెక్కుడుగ నీ
యిల యేమిపుణ్యంబు సలిపె నొక్కొ
యిలలోనఁ గరము మిక్కిలిగ జంబూద్వీప
మేమిభాగ్యంబు వహించె నొక్కొ
తనర జంబూద్వీపమునను భారతవర్ష
మేసుకృతంబు మున్ జేసె నొక్కొ
ప్రఖ్యాతిగాఁగ భారతవర్షమున నంగ
దేశ మేతపము సాధించె నొక్కొ

గీ. యంగదేశమునందు నేయధికనియతిఁ
గ్రముకకంఠోత్తరపురంబు గాంచె నొక్కొ
తద్వధూపాదవిన్యాసధన్య మైన
యట్టియాపూవుఁదోఁటచే నతిశయిలఁగ. ౧౧

చ. అపగతధైర్యఁ జేసె నను సత్త్రిటి నాసుకవాణివేణిచొ
క్కపుఁబసకాముఁబల్లిరుసుఁగ త్రియుఁబోలెనరాళపార్శ్వమై
యుపరికృతప్రసూనరచనోజ్జ్వలతావిభవంబుచేత దం
తపుఁబిడి కైవడి న్మొదలు తద్దయు నింపుజనింపఁ జేయఁగన్

ఉ. ఆకమనీయవేణిభర మాకురు లాబొమతీరుసోయగం
బాకనుదమ్ము లామృదులహాసకపోలము లాముఖాంబుజం
బాకుచకుంభజృంభణసమగ్రత యాకృశమధ్య మాసల
జ్జాకుతుకావలోకముపసల్ మదిఁబాయవు నాకునెప్పుడున్

చ. ఇంక నిజంబు డాఁచ నిఁక నేల ధనాకాంక్షఁ గ
గ్గొనుట యాదిగాఁగఁ గినిసి కినిసి
పంచశరాళిఁ జిప్పిన ప్రాణనాయకుఁ బాసి
నన్ను మిగుల నేఁచుచున్న వాఁడు. ౧౪

ఉ. అగలి నాఱ్ఱి కన్నగతి నప్పుడు దోఁచ మనీయదృష్టికిం
వాని తెలంగ నీ వెఱిఁగిన వ్వినిపింపు మొగంగనున్న నీ
చే నయిన ట్లిఁకం దెలిసి చెప్పు మనన్ మనుజాఁ బ్ధేనాఁ
డీనర నాథుఁ డప్పరస మే నొసరంగ నప్పులం ప్రత్తోనెం. ౧౫

వ. నవ్వుచు నాక్రుఁ డతనికిట్లనియె. ౧౬

గీ. ఇప్పు డాయమ్మ కన్న గానిమ్ము గాక
మానని మ్మింత సి న్నేఁచుమాట వింటిఁ
జల్ల నయ్యె నా యాత్మ యాతల్లి యేల
వలయుఁ బది వేలు రాజ్యముల్ వసుమతీశ. ౧౭

వ. ఇంత సంతసిల్లుచు నేల దీర్చి చె దంశేని. ౧౮

సీ. ఓమన్యథా యంచు నోరయువిద్వాంసుల
గోష్ఠి కెన్నఁడుఁ గడగుఱుతు లేదు
పౌరాణికులు చేరి పచరించుకున్న వా
చాలత విడువని మేల మెప్పుడుఁ

చెవులు చిందఱవోవఁ జెలఁగుకవీంద్రుల
ఘోరఁటీమా శనివారపుజడి
మఱి ప్రధానులవట్టిమంతనా లెటు సనఁ
రానివి పేసులఁలోనితీఁట

గీ. యంత సంతఃపురంబున కఱిగితేని
నీదుకొలువు బుధప్రకాశోదయంబు
మమ్ము నున్నారె యనుమాటమాత్ర కైన
నెడ గలదె నీకు మాకొలు విపుడు గాక. ౧౯

వ. అదియునుం గాక. ౨౦

సీ. స్థలశుద్ధిగా వసుంధర ద్రవ్వి పూడ్చిరే
కట్టించుచును బచ్చకప్పురముసఁ
గమ్మపన్నీటియగడ్తలు దీర్చిరే
వెలిఁ బెక్కువరుసల విస్తరిలఁగ
బిసకాండములలోనిపసి యూర్చి నిలిపిరే
మంచిగంధమ్మున మదురుగోడ
నవచంద్రకాంతమండపములోఁ బన్నిరే
తలిరాకుదళ్ల చెంగలువచవికె

గీ. యెన్నఁడైనను దొల్లి నీకిపుడువోలె
నీమది న్నిల్వసాగి జయ్యా మృగాక్షి

వెతసంబుపఁబట్టి దివసము ను వింత వింత
లైనయీపనుల్ చూడ మాకబ్బెఁ గాక. ౨౧

క. అన నతఁ డన్నియు నయ్యె
న్నిను నెఱుఁగమె యఱపులకును నేర్పరి వని నా
కును జెపు మే నడిగినయా
వనితకులస్థాననామవర్తన లనుడున్. ౨౨

చ. సరవర తత్కులాదులు వినం దమకించెదు నాకుఁ దెల్పునా
విరహపుశీతలక్రియలవెచ్చము సర్వము నాయమం గొనం
ద్వరపడులాగొ యట్లయినఁ దప్పన మెత్తుద మూళ్లమీఁదట
న్విరహపుఁబన్నుపేరిడి గణింపదు క్రొన్నవ నెవ్వనిం బ్రజల్.

గీ. ఇదియు నూరక యుంటిఁగా కేల నీకు
మాకతల్ విన బంటుకిల్లాకువోవఁ
దొత్తుకొడుకులువోలెఁ దోస్తో దిగంత
భూమిపతు లంపుచున్నారు కామితములు. ౨౪

సీ. ఇవె చందనపుఁబ్రమాఁకు లెన్నికఁ గొనరయా
కేరళదేశభూదారుఁ డనిపెఁ
గట్టాణిముత్యాలపెట్టె లయ్యా యివి
పాండ్యదేశపురాజు పనిచినాఁడు
పన్నీరుచెంబులబండ్లయా యివి కామ
రూపదేశాధీశ్వరుండు పనిచెఁ

చంద్రకాంతపురాచలపులయమ్యా యి
ఘ శిలలముల్ నశ్శ్మిగ్గిం చూపినాడు

గీ. కష్టపరపుగోన లనె తుసమ్ము పునిలివ
యనుజనులక్రిందు వాకిట నద్భుతంబు
నీకు విరహాగ్నియను టన్యస్త్రపుల కెల్ల
నఖిలరాజ్యలక్ష్మివిరహాగ్ని యాయెన్యు. ౨౫

చ. తెలియయనాను జన్యజగతీతలనాథులు నీకు సంతశ్
తలపిధివెచ్చముల్ నడపుబడిన్యములోన సగంబు చాలు నీ
తలపునం బాయకీ ల్లలంబు మతిస్ప్వకి సన్ను పరంచులంద మీరం
గకిగిన నేల తోంచు నని కారణ మింగతి నున్న వారికిన్.

క. అన నిట్టిపలుపయుక్కపుల
కును గోటికిం బడగి యెత్తి నటు యగుపెట్టన్
నిను నమ్మ రాదు గాక
ట్లానడచితే నిట్టలంచి మొసగెగ నె నీకున్. ౨౭

వ. అని పలుకుజగతీపతి ముగొంబు దప్పక చూచి. ౨౮

గీ. వట్టితానాలు దగ్గులు పుట్టెం దుష్ప
గడ్డపాఱయు ప్రేంగినగతిని బిట్టు
బిగిసి కూర్చుండుటలు లేక పెద్దతనము
గలదె యని లేమి నను నీవు పలుకవ యంటి. ౨౯

ఉత్సా. అనుచు నలుక దెచ్చుకొనుచు నప్పు డాకాంత మును వే
చనియె గంగనొప్పవంటి నాదు బాహుశక్తి నిష్ఠు
జరుని వలువ యట్లుగ నింక సారెకనము పోకర
మ్మనియె నృపతి యతం డదిగి యాఘవుతోడ నిట్లనున్. ౩౦

సీ. నీ విప్పు డనినట్లు మా వచనము నమ్మఁ
గా రాదు నిజము మీవారి పంగుట
రాజకుంజర యథా రాజా తథా ప్రజా
యను పలుకు వృథ సేయ నర్హ మగునె
యత్తమామలు మీరి త్రైతి రెంతటివాండ
ముని నిన్నల్ల నాఁడు మహానుభూతిఁ
దద్విభుఁ బిలిచి యాస్థానంబునందు నీ
వాడినమాట యే మయ్యెఁ జెపుము

గీ. యామ మప్పుడోస నిట్ల నీయాత్మఁ బొడిచె
వేఁచుచున్నది యె ట్లన్న ననుము తెలియ
చానఁ బరితప్త యయ్యె మహానుభూతి
తనయు తదవాప్తి నీయాత్మ తాప మొందె. ౩౧

చ. అనుటయు నెట్టులు తెలుపవయ్య మహాత్మక యేలనే నెడి
ట్లనయము నింపుసొంపెసఁగ నమ్మెయి నాపుప్రఁబోట సేనుగ
న్గొనినది యామదాశయతనూభవయే యది యింత వేగిరం
బున నెమనోజ్ఞయూవనముఁ బూనె నెయమ్మ్భత మెన్న నాప్రభున్

ఆ. ఏమి దెలుపు మనియె దింకను సందేహ
మా కృపాల నీదుమనసు నింత
కొల్లలాడ సకలగుణరాశి మాయన్న
గాక వేఱొకర్తు గలదె జగతి. 33

సీ. వివిధనిత్యాచారవిధిఁ గొంతతడవు పా
  గుణ్యాదినయచింతఁ గొంతతడవు
గరిడిసాదనల వేడ్కలఁ గొంతతడవు పాఖ
  ఘోటకారోహణిని గొంతతడవు
దేవవిప్రార్చనస్థితిఁ గొంతతడవు వే
  దాంతవిద్వద్గోష్ఠిఁ గొంతతడవు
స్నానభోజనవర్తనలఁ గొంతతడ వింపు
  గొలుపు నాట్యనిరీక్షఁ గొంతతడవు

గీ. మంత్రిసామంతముఖ్యసమస్తజనులు
గొలువఁ గొలువుండు మహిమలఁ గొంతతడవు
చనఁగఁ గాలంబు నీపినిక్కి కనఘ తోఁప
దేమొ తగినజవ్వనమ యాయింతి కిపుడు. 34

ఉ. ఆమెలప్రాయమున్ భవమదంచితకీర్తియు గోళ్లురాచఁ గాఁ
గాయజుఁ డాకెపై నలిగి కత్తులునూఱుచు నుండు నంతట
న్నీయవలోకనం బొదవ నేలకుఁగోలకుఁ దెచ్చుచున్న వాఁ
డామెల నాఁగబోట్లు తెలియన్నివనిపింతురు నాకు నెంతయున్

ఉ. పాపపురాచజాతిగుణభంగు లెఱుంగుదు వేమి చెప్పను
య్యో పెనుఁగోరముల్ త్రిభువనోత్తమరత్నము నాఁడ్డుఁగూఁ
తుఁ బ్రాణాపను లంతఁజెందుతఱి నైనఁదలంపవు నీకుఁజెప్ప నీ
వై పరికింప వంచు మరహాంకృతి నాయముఁగన్నదాపతుల్.

క. ఆకన్నియ వెత్త చూడఁగ
లేక సఖీజనులె యున్మలించుచు నెపుడున్
నాకు వినిపింతు రొకతఱి
నీ కేఁ జెప్పుమనో యనుచు నృపకులతిలకా. ౩౭

సీ. ఏనును సముచితం బైనకాలము ప్రతీ
క్షించుచుండుదు నీమచిత్తవృత్తి
దెలియక యాసుద్ది తలపెట్ట వెఱతు రూ
పానుభూతికిని మదాశయునకు
మును నీ వనుగ్రహించినమాట తలఁపుచే
సినఁ జాలు బొంక వీ వనుచుఁ దలఁతు
బ్రాహ్మణజాతిచాపలమున మఱియుఁ గొం
కుదు నీవిరాళిభంగులు గణింతు

గీ. నివి యితరమూలములొ యంచు నెంతు నిపుడు
పిలిచి యడుగఁ దదాఖ్య లే తెలుప నైతి
మనమదాశయుపుత్రియే యనుచు సులభ
తావగుణమున వదలుదో యనుచు నీకు. ౩౮

ఆ. తమ కసాధ్యమైనఁ దమిఁ బోడఁ గాంక్షింతు
రార నాకమును సురాధినాధు
తమకు సులభ మైన నమృతంబుఁ గైకొన
రెందుఁ జెఱటిచెట్టు మందు గాదె. ౩౯

క. ఇవి యితరులచో దొప్పులు గా
ని విశేషజ్ఞతఁ దనర్చునీయందును గ
ల్గవ నిక్కువ మైనను నా
యవివేకము దెలుఁగు లిట్టి వనినీ నాధా. ౪౦

గీ. అంత నాయింతిజాత్యాదు లడుగు గుండిగి
దానిఁ గూర్చిన నేల యిచ్చ మీఁద నీకు
ననుచు నీవాడ మదిఁ గోరి యధిక మగుట
యరసి తెలిపితి నిపుడు తచ్చరిత మెల్ల. ౪౧

గీ. ఇంక సంబంధసాదృశ్య మెంచి చూడఁ
గొదవ గలయది గాదు దిక్కులఁ బ్రసిద్ధ
మైన యది కార్తవీర్యార్జునాన్వయంబు
దిగ్విజయశాలి యందు నీ తెఱవతండ్రి. ౪౨

క. తనమహిమ నాశ్రయక్షితి
యొనరుచుఁ జనఁ జూచి సుగ్రహులీనత యం
చు నుదాహరింతు రెఱుఁగుదె
యనుజుఁడు సుమ్మాతఁ డిష్టదాశయు సతికిన్. ౪౩

చ. కడు నుతికెక్కినట్టియధికంపుఁగులీనతచే నతండు న
ల్గడల జనాధిపుల్ దనకుఁ గన్యల నిచ్చెద మంచు నెందఱే
బడిబడిఁ జెప్పిపంప నది పాటిగఁ బట్టక వారి యీసుచే
నడపొడ లేక పోయెనఁట యల్పములయ్యెఁగులాభిమానముల్

క. జనివేళయందు సురభా
గ్యనిమిత్తము లగుచుఁ బెక్కుగ్రహము లునికి నా
తని కిడినారఁట సుగ్రహుఁ
డను పేరాశాస్త్ర మేమి యయ్యెనొ యెఱుఁగన్. ౪౫

వ. అది యెట్టులు గాని మ్మిప్పు డింతయు మధురలాలస యుభ
యకులశుద్ధి చెప్పెదు ప్రకారం బింతియ యని పలికి యి ట్లని యె. ౪౬

క. అవనితామణి నిప్పుడు
జీవితము న్నిలిపి ప్రోవఁ జిత్తము గలదే
నో వసుధాధిప పూనుము
వేవేగం దద్వివాహవిధిమంగళమున్. ౪౭

క. అని పంచాంగముపుస్తక
మును విడిచి కడుం బ్రయత్నమునఁ దిథివారా
దినిరీక్ష చేసి వ్రేళ్లె
న్ని నిరూపించెన్ గ్రహాదినిఖిలబలంబుల్. ౪౮

వ. ఇట్లు నిరూపించి సంతసిల్లుచు దేవరసిద్ధసంకల్పత యేమి చెప్పుదు నెల్లియ మీయిరువురపేర నత్యుత్తమం బైనదివా లగ్నం బున్నయది వివాహోత్సవంబునకుం దగినసకలసామగ్రియు సార్వభౌమునకు నీకు నెప్పుడైనను గలిగియునికి చెప్పవలద యిప్పురం బెప్పుడును సునిహితమంగళాలంకారంబ యని పలికి మఱియు నతం డిట్లనియె. ౮౯

మహా. ఫలము ల్మారిద్రపంకప్రమిళితమణిశో
భన్ వహింపన్ గృహాశ్రీ
గళసౌభాగ్యాభినీతిక్షమతఁ బురము పైఁ
గంతముల్ మించి యొప్పం
బొలుచు న్నిత్యోత్సవద్వావస్ఫురితము లగు లేఁ
బోఁకప్రూఁకుల్ కరంబిం
పొలయం గా దానఁ గాదే యొనరఁ గ్రముకకం
తోత్తరం బంద్రు దీనిన్. ౫౦

శా. ఐనన్ దేవరపెండ్లికిం దగ వినూత్నాలంక్రియాసంపదం
బూనంగావలదే పురం బిపుడుసొంపుల్ మీఱఁ జాటింపు స
న్మానం బొప్పఁగ మామయింటికిని గన్యారత్నయాచ్ఞార్థమ
న్యూనప్రజ్ఞులఁ బెద్దలం బనుపు మోయుర్వీశ ధర్మస్థితిన్.

చ. అనుటయు సంతసిల్లుచు ధరాధిపుఁ డవ్విధమెల్ల సత్వదా
త్మని బిలిపించి తెల్పి తదమోఘనయానుగతి న్నిజాగ్రభా

ర్య ననుమతింపఁజేయఁ బ్రథమాగమముఖ్యులఁబంపె నల్వుర
జ్జనపతిపూన్కి- వారు దగుజాడను జెప్పిరి తద్వధూటికిన్.

వ. చెప్పి దీనికుత్తరం బెయ్యది చెప్పు మనుడు నప్పరమపతివ్రత
వారితో ని ట్లనియె. ౫౩

ఆ. చల్లఁదనముతోడ నెల్ల బంధువులకుఁ
దత్తదుచితమధురతరగుణములఁ
జిత్తరంజనంబు చేయుట నభినవ
కౌముది యనుపేరు గలిగె నాకు. ౫౪

గీ. చంద్రకిరణభవాప్సరోజాతిఁ బుట్టి
యట్టి పేరొంది వెలయు నే నకట యిపుడు
తగ సతుల కెల్ల సామాన్యధర్మ మైన
పతిమనోనుకూలతకును బాయఁ దెరువె. ౫౫

క. కావున న న్నే మడిగెద
రావసుధాధిపున కేది యభిమత మదియే
నా వాంఛితంబు నిక్కువ
మీవృత్తాంతంబు దెలుపుఁ డేర్పడ నచటన్. ౫౬

వ. అని పలికి వీడ్కొలుపుటయు వారలు చని యావిధంబు భూ
విభునకు విన్నవించి తదీయనిదేశంబున మదాశయునిగృహం
బున కేఁగి యాకళాపూర్ణమహారాజునకుం గలిగినవివాహో

ద్యోగంబు దెలిపి సుముహూర్తంబున సాక్షితాంబూలాది సముచితశుభవర్తనంబులు నడపి రంత మంత్రిజనులు తద్వివాహోత్సవంబునకు నాయత్తపడం బురంబులోనం జాటించిన. ౫౭

సీ. ఎక్కడం జూచిన నిండ్లపైం బసిండికుం
డలు క్రొత్తమెఱుంగిడి నిలుపువారు
నేవంకం జూచిన హిమవారితో గంధ
సారంబు కలయంపి చల్లువారు
నెచ్చోటం జూచిన నెలమి గోడలం దట్టు
పునుంగు జవ్వాదియుం బూయువారు
నేదిక్కుం జూచిన నింపుగా మణివేది
కలు కమ్మకస్తురి సలుకువారుం

గీ. ప్రేమం గప్రంపుముగ్గులు వెట్టువారుం
గలువడంబులు మేల్కట్లు గట్టువారుం
బచ్చతోరణములు పొందుపఱచువారు
నై రహోరాత్రసంభ్రమం బలర జనులు. ౫౮

ఉ. పెండ్లి నృపాలునింట నని పేరంటముల్ ప్రియ మొప్పం జెప్ప
నిం,డ్లిండ్లకు శోభనాక్షతలు హేమపుం బాత్రలం గొంచుం బెద్ద
పూం,బోండ్లు చరించి రాకలును బోంకలుం గుంకుమపొళ్లు
నూనెయుం, బండ్లును గొంచు వాద్యపుశుభధ్వనితోం దగు
వారు వెంట రాన్ ౫౯

సీ. కర్పూరమృగమదగంధసారాదులు
విరివిగాఁ బసిఁడికొప్పెరలఁ గలిపి
మల్లికాకుంద చంపక జాతివకుళాది
పుష్పముల్ హేరాళముగను గూర్చి
మంచివాసనల వాసించిన నెలవత్తి
బాగాలు రాసులువడఁగఁ బోసి
బంగారుచఱపులపసమించుతమలపా
కులమూవటాలు కొండలుగ వైచి

గీ. తత్తదధికారపురుషు లత్యంతమోద
గరిమ నేవీథిఁ జూచినఁ గ్రందుకొనుచుఁ
బురములో గంధమాల్యతాంబూలముల న
శేషజనములఁ దనియంగఁ జేసి రపుడు. ౬౦

గీ. అయిదువతనంబు సుతసమృద్ధియును గలుగు
సతులు శుభవేళ మంగళస్నానవిధులు
నడపఁ దొడఁగిరి బహువాద్యనాద మెల్ల
దెసల నెసఁగంగ మధురలాలసకు నంత. ౬౧

ఉ. క్రొత్తగ నల్కఁ గస్తురిని గోమలి యొక్కతె యొక్క వేదిక
న్ముత్తెపుమ్రుగ్గువెట్టె నొకముద్దియ తద్దయు నేర్పుమీఱఁగాఁ
బుత్తడిపెండ్లిపీఁట యొకబోటి రయంబునఁ బెట్టె దాని పై
నుత్తరపుం జెఱంగులుగ నొక్కతె గప్పె విశుద్ధవస్త్రమున్.

గీ. పెద్దముత్తైదు వొక్కర్తుఁ బెండ్లికూఁతుఁ
గాంత లిరువురు తూర్పుమొగంబుగాఁగఁ
బెండ్లిపీఁట పైఁ గూర్చుండఁబెట్టి నేర్పు
నెరయ సంపెంగనూనె యంటిరి ముదమున. ౬౩

క. ప్రేమమున సంభ్రమించుచుఁ
గామిను లంతటను బసుపు గలిపినశుభగం
ధామలకముఁ బెట్టిరి మఱి
హైమఘటాంబువుల జలకమార్చిరి సతికిన్. ౬౪

సీ. దడిమంపుఁజేలలఁ దడియొత్తి పసుపుకొం
గుల తెల్లపట్టుదువ్వలువ గట్టి
తల వెంట్రుకలఁ బావడల నద్ది యద్ది శీ
ఘ్రమ తడియార్చి పుష్పములు ముడిచి
మలయజ మంగకంబులఁ బూసి ఘనవాస
నాశేషముగ నది నలిచి వైచి
పాలిండ్లఁ గుంకుమపత్రవల్లులు వ్రాసి
కమ్మకస్తురితిలకంబు దీర్చి

గీ. ముగుదతొంగలిఱెప్పల మొదల మిగుల
సన్న మైకనుపట్టఁ గజ్జల మమర్చి
లాక్షఁ బాదాంబుజంబు లలంకరించి
యామదాళయతనయను నతివ లంత. ౬౫

సీ. తళుకుఁబిల్లాండ్లు బొబ్బిలికాయలును మట్టె
యలు పీరముద్దెలు నందియలును
మొలనూళ్లు నొడ్డాణమును నేవళంబుఁ బుం
జాలదండయుఁ బన్న సరము మొగపుఁ
దీఁగెయు నాణెము త్తెపుఁబేర్లు సందిదం
డలు సూడిగములు గొడసరములును
గడియాలుఁ బెక్కుజోకలయుంగరములు ముం
గరయుఁ గోలాటంపుఁగమ్మజోడు

గీ. చెవులపూవులు బవిరలు చేరుచుక్క
కొప్పువలయును సవరించి గొప్ప మీఱ
భూషణములకుఁ దా నొకభూషణ మయి
పడఁతి యపుడొప్పెఁ గన్నులపండు వగుచు. ౬౬

సీ. ఇట్లు కైసేసి యాయింతులు తజ్జన
యిత్రిని బిల్చి నీపుత్రిసొబగు
లెస్సగాఁ జూడు మోలేమ మాఘ్వాపాక
లాగు నీచూపాకలాగు నీవు
రూపానుభూతినా రూఢికెక్కినదాన
వెవ్వరు నీపాటి యెఱుఁగ లేరు
రూపవిశేషంబు రూపింప ననుడు నా
కొమ్మ నవ్వుచు నటు గొంత యెడగ

గీ. నేఁగి తనకూఁతుసింగార మెల్ల పెక్కు
మాఱు లెగదిగఁ ద్రేఁగంటఁ బాఱఁజూచి
యింతకంటెను గయిసేయ నెవ్వ రింక
నేర్తు రనుచును వారలనేర్పు మెచ్చె. ౬౭

సీ. మెచ్చి యాచెలువంబు మిక్కిలిఁ జూడ్కికి
వెక్కసం బై తోఁప వెఱఁగుపాటు
గరము లోలోనన కప్పిపుచ్చుచు దృష్టి
దాఁకునో యనుచును దల్లడిల్లి
పువ్వుదండలనెపంబునఁ గొంత యిది మాటు
పఱచెద నని ముద్దుపట్టియఱుతఁ
దగ నొక్కచెంగల్వదండ మున్నమరించి
యది గుబ్బచనుఁగవయందు మిగుల

గీ. వింతగాఁగ నొకానొకవిలసనంబుఁ
జూప నయ్యింతిఁ గడుఁ దాను జూడ వెఱచి
కడమపూదండలెల్ల నొక్కటిగఁ బట్టి
బాల కపుడు సురాళించి పాఱవైచె. ౬౮

వ. అట్టిసమయంబునం గళాపూర్ణుండును వివాహంబునకుం గ
ట్టాయితం బై ప్రథమాగమాదిభూదేవసముదయాశీర్వాద
నాదంబులును వివిధపుణ్యాంగనాసంఘాతమంగళగీతగాన
స్వనంబులును వందివైతాళికసూతమాగధస్తుతికోలాహలం

బులును సందర్శనసమయాపేక్షసామంతసేవాప్రబోధనా యాతవేత్రహస్తజనస్తోమవిస్తారితాలోకశబ్దంబులును సర్వ సర్వంసహాజనజనితజయజయశబ్దంబులును శంఖకాహళభేరీ పటహఝల్లరీపణవమర్దళతమ్మటప్రముఖనిఖిలవాద్య నిర్ఘో షంబులును మిక్కుటంబగుచు నొక్కమొగి నలుదిక్కులుఁ బిక్కటిల్ల మిక్కిలి యెక్కుడగు వైభవంబున నగరు వెలువ డి శుభశోభనాభరణభరణాభిరామరూపంబున దీపించు నౌ పవాహ్యంబు నారోహణంబుచేసి భాసమానానాసమాననా నాదేశభూమీశభూషాసంఘ సంఘర్షరేణు పటలంబులును గరటిఘటాకరతటోత్కటస్యందమానదాసధారాప్రసారం బులును సంకలితంబు లగుచుఁ గుంకుమపంకసంకరాలంకార పన్నీర సీర నిర్వర్తితోర్వీసేచనపిధానంబునకుఁ బౌనరుక్త్య ప్రసంగంబునొసంగఁ గుసుమకిసలయవిసరవిరచితనీరంధ్రనం దనమాలికాబృందంబు పందిరిచందంబు నొందపఱచుచు నం దిరుప్రక్కలఁ దరణికిరణమండలిచండిమ బెండుపడి యుండు టంజేసి పీసరపోనిచఁబవచెలు వొందుమకరందబిందుకంద ళసందోహంబులపొందునఁ జంద్రికాసౌందర్యధుర్యంబగు చు విస్తరిల్లుసమస్తపరివారతారహారప్రభావిభవంబునకు సముచితంబుగఁ బరిపూర్ణచంద్రమండలాయమానంబగు ధవళాతపత్త్రంబు ధాత్రీజనంబులకు నేత్రోత్సవంబు గావిం ప నింపు లగుచు మిగుల దిగంతరాళంబునఁ బ్రబలి గుబులు

కొనుగంధసారగంధోపాయనంబులు పచరించి వెలయుచు మలయపవనుండును దండతండంబులై మెండుకొని దశదిశలును గుసుమైకమయంబుల యనిపించుచు నుల్లసిల్లుమల్లికాకుంద చంపక వకుళకురవకతిలకపున్నాగనవమాలికాశోకముఖ్యవిఖ్యాతవివిధసురభిప్రసూనమాలికలు కానుక లగుచుఁ బొసఁగ వసంతుఁడును మునుమున్న గాఁ గొలిచి చిత్తంబు వడసి యునికిఁ దనకు నవలంబముగఁ గొలు వభిలషించు తలఁపుతోడఁ దోడుచూపెడుకొఱకుఁ జెఱకువిలుతుఁ డిరుగడలఁ బొఁజుదీర్చినశుకపికమధుకరప్రకరంబులగతి నతిశయిల్లుచున్న యుభయోపాంతసంతతవితర్దికానిచయఖచితమరకతకురువిందరాజావర్తహరినీలజాలంబులు నిజాలోకనాచరితంబులఁ జరితార్థంబులగుచుండ నగణితవితానయవనికాది వివిధ విరచనోల్లసితపల్లవప్రసవతల్లజమ్లానిపరిహారార్థంబుగఁ దగువిధంబున దీప్రబంధంబుల నిబంధించినమంచు తిత్తులతుంపర లతిసూక్ష్మంపువలిపెపయ్యెదలయొయ్యారంబున బాగుమీఱుచునికి భోగరాగత్వరాసమయసముచితవేషవిస్ఫురితపురలక్ష్మీవక్షోజసాక్షాత్కారసంతానంబునుంబోలెఁ బ్రతిగృహద్వారవేదికావిశేషవిన్యస్తపూర్ణకలశవిలసనానుభవం బెడతెగక పొలుపుమిగుల నగురుధూపధూమస్తోమసంరంభదంభజృంభితాంభోవాహసంభ్రమంబునకు సాఫల్యంబు నాపాదించుప్రాసాదభాసురసువాసినీ

వారధారాయితలాజవర్షంబులసంగడిసంగడిఁ గోలమెఱుం గులతెఱంగున రంగుమీఱుబంగారుజలపోఁతబెత్తంబులన టనఘటిల్లఁ గటికవారు సారెకుబరాబరిసేయుచునేఁగుదేరఁ జారుతర చతురిమ తురంగలీలావృత్తన ర్తిత శ్రవణాభూషణ వినిర్ముక్తముక్తావర్గనిర్గచ్ఛచ్ఛవిగుళుచ్ఛంబులచేత నినువు డినుమ్మడి యగుచు రంజిల్లువింజామరలు మంజుహాసామృత సరోవరాయమానగండస్థలసదేశంబులఁ గాశనీకాశంబు లై ప్రకాశింప నాకాశమణిఘృణిమతల్లికలయుల్లాసంబు నో ల్లక యటు వెనుకచేసి నాళాగ్రంబునం దమకభిముఖంబున మగిడి నిలిచినపుండరీకంబునకుం బుష్పంధయబాంధవంబు ను మకరందంబుమిసిమియుం బరాగంబుపసిమియు నసదృ శంబుగా నొసఁగుచు విశేషాధికతం బ్రకటించుముకుటమ హానీలహీరచామీకరమరీచిపిచికలవైచిత్రి లోచనపర్వం బు నాచరింప సమీచీనసతతజయసుధాసేకంబున నాకు లుఁ జిగుళ్ళుఁ బూవులు మవ్వంబు లగుచు నామూలచూ డంబుగా నుప్పతిల్ల నొప్పుచున్నవియో యనంగ నప్రతిమ రంగదంగుళీయకకంకణాంగదఖచితగారుత్మతపద్మరాగమౌ క్తికప్రభలశబలిమబలిమిఁ బ్రబలబలబాహుస్తంభములస్తం భజృంభణంబు నెఱప నపూర్వనిర్మలత్వయాచ్ఞాపేక్షనుం బోలె నక్షత్రమాలికలచేత బహిరుపాసితం బగుచు హృద యంబు ప్రకటీకరించినఖనీభూతకరుణారసరేఖభావంబున

స్వభావనామసిద్ధవిభ్రాణితశోణమాణిక్యశలాక విలోకన మోహానం బగుచు బాహాంతరంబునం గరంబుఁ గనుపట్టు చుండ నొండొంటిఁ గదిసి నానావర్ణవిలసదసిరళప్రవాళజా లకసూనసంతతులతోడి లేఁదీఁగలు దడివడుపున నడ లిడు బెడంగు నడపెడువిచిత్రాంబరాభరణవిభూషితమృదుశరీరంబు లును దదగ్రభాగంబున శోభార్థంబుగాఁ దెరలిసయరవింద పంక్తి యోయనంగ సోయగంబునం బొగడొందునగు మొగం బులును దదుపరిక్రీడమానకలహంసవిభ్రమప్రాచుర్యసూ చనాచాతురీప్రబలంబు లగుకబరీభరంబులు గలిగి యొప్పా రువారనాకిజనశ్రేణీకటాక్షవీక్షణంబు లక్షుద్రసారభాతిశ యసమాకృష్యమాణరోలంబజాలంబులుంబోలె వదనాం బుజంబునఁ బరిభ్రమింప నదభ్రవిభ్రమభ్రాజినాజివర్తనసర్త నోచ్చలితతచ్చరణకటకనాదంబులకు సహానువాదంబుగ నిజపాదమంజీరమాణిక్యలక్ష్మికరపల్లవంబులు వినయవినమి తపరిసరచరకురుకరూశకోసలమగధమచ్ఛిల్లకమత్స్యవత్సా దిరాజకుమారులచెక్కిళ్ల నల్లనల్లన తాళంబు లొత్తనత్యం తంబు నిం పొందుచు ముందటిముందటిభూభాగంబు నావరిం చునమంచితరత్ననూపురపారిహార్యనిర్యాతనూతనప్రభాప టలపరంపరలచేత నడుగులకు మడుఁగులొత్తుట దోఁపగభీ . రగమనంబుల నడుచుగుడజీరకహారిద్రాదిసుభద్రద్రవ్యపరిపూ ర్ణభాజనరాజమానహస్తప్రశస్తపురంధ్రీలోకంబు లోకపా

వసత్వంబున విలోకనీయం బగుచు నొప్పు లోకాతిశయవిభ
వాభిరాముండును రామణీయకవిశేషవిజితకాముండును గా
మనీయకాఖర్వసర్వగుణసంపదుద్దాముండు నగుచు నుచిత
గాంభీర్యగమనంబున మదాశయునిగృహంబున కరిగిన నతం
డు నఖండవైభవంబున దవుదవ్వులన యెదురుకోలుచేసె
నప్పు డొకించుకవడి యత్యంతసంభ్రమంబున. ౬౯

క. చెలరేఁగి రెండుదోయం
బుల పేరంటాండ్రు చిత్తముల నెంతయు వే
డ్కలు మీఱఁ జల్లులాడిరి
తలఁకక యభినవశుభాక్షతవ్రాతములన్. ౭౦

వ. ఆసమయంబున. ౭౧

సీ. కడు వేగమునఁ బెండ్లికొడుకు నెమ్మొగమున
కరిగె సద్దము వట్టె గురువిభుండు
హయము కేళ్ళుఱుకునో యని రెండుగడలందు
వాగెఁ బట్టిరి మత్స్యవత్సపతులు
జతన యెచ్చరిక యం చతిరయంబునఁ జేరి
కైదండ యిచ్చెను జేదిభర్త
యశ్వలోచనముల కాత్మవస్త్రముకొంగు
మాటుగా నొనరించె మగధరాజు

గీ. తమి నెదురుకోలుసేయుమామతల్లి చెలుల
యక్షతలవాన సరకుసేయక చొరంగ

శత్రుశరవృష్టి గాదు రా సామి కాన
నవ్వెఁ బుఁగ వుగ్ర మని నవ్వె నర్మసఖుఁడు. ౭౩

ఉ. శ్రీలు దలిర్ప భూరమణశేఖరు నిట్లు మదాశయుం డెదు
ర్కోలు లొనరించి తెచ్చి మణికోమలపీఠిక నుంచి కూర్మియి
ల్లాలు పసిండిగిండిగొని యాదటఁ దోయము వోయఁగాఁ బద
క్షాళనమాచరించి వరుసం జలిపె న్మధుపర్కముఖ్యముల్

మ. క్రమ మొప్పారఁగఁ బెండ్లిపెద్ద లిరువంకన్ వర్తిలంగాఁ బ్రగ
ల్భమనీషం బ్రథమాగముండు తమితో లగ్నాష్టకంబుల్ పఠిం
చి మనోజ్ఞం బగులగ్నవేళ భుజముల్ సేర్పించె శాస్త్రస్థితిన్
విమలశ్రీల మదాశయాత్మజకు మాణిస్తంభకిం బ్రేమతోన్

క. మంగళసూత్రముఁ గట్టెఁ గు
రంగాక్షికి నంత నంగరాజేంద్రుఁడు పు
ణ్యాంగనలు పెండ్లిపాటలు
మంగళకోళ్లమృదుగీతిమధురిమ నెనయన్. ౭౬

సీ. ఇరువంకఁ జెలు లెత్తులిడుచు నుబ్బింపంగఁ
జిఱునవ్వులోఁ గొంతసిగ్గు వదలి
ఘనతరం బగుగుబ్బచనుదోయి మీఁది కెం
తయు మిటారింప హస్తంబు లెత్తి
కడుఁ దీఁగసాగుచు బడుగునెన్నడుము మి
క్కిలిఁ గృశంబుగఁ దత్తఱిలుచు నిక్క

ముత్తైదువలు దగ నెత్తుబంగరుపళ్ళె
ములఁ బ్రాలు దోయిళ్ళ ముంచి ముంచి

గీ. ప్రియునిచే వేగిరము నొకింతయును మించ
నీక సాటికి మాటికి నిందువదన
పోలుపుమీఱంగఁ దలఁబ్రాలు వోయుకడఁక
చూపఱులచూడ్కి కొకవింతసొబ గొనర్చె. ౭౬

ఉ. పావకుఁ డగ్రభాగమునఁ బ్రస్ఫుటకీలలఁ బర్వ లాజహో
మావసరోద్యతాంజలిఁ దదంగన శోభిలె నందుకోఁగ హ
స్తావళి యెత్తి యాడెడుగణాధిపుముగ్ధులు చూచువేడ్కనిం
పావహిలంగ మీఁదఁ జలితాంజలి పట్టుభవానికైవడిన్.

చ. అలరుచునాలతాంగి ప్రథమాగముపంపుచలాజహోమము
జ్జ్వలశిఖియందుసల్పుచును జాలఁగ నొప్పె సమీరలోలకో
మలనవమాలికాలతిక మంజులపల్లవతల్లజోల్లస
ల్లలితరసాలకోపరిగళత్కుసుమావళి నొప్పుచాడ్పునన్.

మ. చెలికత్తెల్ ధ్రువదర్శనంబుకొఱకుం జేముట్టి పల్మారు నె
త్తులిడంగా మొగ మెత్తె నొయ్యనఁ దదస్తోకత్రపాభారము
న్నెల దోడ్తోడన పైకిఁ బుచ్చుకొనుచున్కింబోలె వ్రీడావతీ
తిలకంబా సతి నమ్రభావముఁ గ్రమోత్తీర్ణంబుఁ గావించుచున్

చ. మివులఁగ సూక్ష్మమై మినుకుమినుకు మటంచుఁ బ్రకాశ
మొందెడుం, ధ్రువుఁ గన్గొంటె యల్లదె యరుంధతిఁ జూ

చిత్తె యంచుఁ దత్సమీ,పవిశదతారలం గెఱుఁగుతు పల్మరుఁ
జెప్పుచు బోంట్లు తెల్పి తెల్పి వనితచేతఁ గంటి సనిపించిరి
తత్పతి విన్కి రంజిలన్. ౮౦

వ. అంత. ౮౧

సీ. కలవంటకములు బూరెలు తేనెతోలలు చా
పట్లు మండెఁగ లొబ్బట్లు వడలు
పుడుకులు సుకియలు కడియంపుటట్లు వె
న్నప్పాలు వడియంబు లప్పడాలు
పొంగరంబులు సొజ్జెబూరె లౌఁగులు సేవె
లుకెరర లరిసెలు చక్కిలములు
ఖర్జూరగోస్తనీకదళికాసహకార
ఫలములు కొబ్బెర పనసతొలలు

గీ. తేనియలు జున్ను మీఁగడ లానవాలు
పానకములు రసావళ్ళుఁ బచ్చడులును
నాజ్యములుఁ బప్పుకూరలు ననుపమాన్న
మపుడు ప్రజ నెల్లఁ దనియించె నహరహంబు. ౮౨

ఉత్సా. సురుచిభక్ష్యభోజ్యలేహ్యచూష్యపేయభేదముల్
ధరణి నెన్నిగలవు వానిఁ దగ ఘటించి యందు నె
వ్వరికి నెప్పు డెద్ది వలసె వారికపుడ యది గరం
బరసి యిడుదు రెప్డుఁ దరమె యచటిభోజనస్థితుల్. ౮౩

వ. అది యట్లుండె నంత. ౨౪

సీ. వెలయ వియ్యాలంది పీడుకోళ్ళు గుడిచి
నరఁ బువుల్ ముడిచిన నాపసాని
యొజ్జన మొనరింప నుచితక్రమంబునఁ
బుణ్యాంగనల్ గడఁ బ్రోలు సొచ్చి
పాలుపుమీఱఁగ నాకబలికృత్యములు దీర్చి
యావధూవరుల నెయ్యంబుతోడఁ
బూర్ణకుంభాంతరస్వర్ణరౌప్యంబు లోఁ
డొరలకంటె మును పరయ వృత్తిఁ

గీ. బుచ్చుకొనుటకు నెచ్చెలు లెచ్చరింపఁ
గరము లిడి యిరువురును నొక్కటియె దొరకఁ
బెనఁగులాడుచుఁ జిఱునవ్వు లొనరఁ బులక
లడరఁ గనిరి మిథస్స్పర్శనానుభవము. ౨౫

గీ. ఎల్లభంగులఁ జిత్రమై యెసఁగునట్టి
సతి కళాపూర్ణ రాజసంగతిఁ దనర్పు
జగతి కెల్ల మహాపర్వ మగుచుఁ బరఁగె
నప్పు డావేళ మఱుఁ డేఁచు టరిదిగాదె. ౨౬

క. అనుపమరూపశ్రీలం
బెనుపొందెడు పెండ్లికూఁతుఁ బెండ్లికొడుకుఁ గ

న్గొనుజను లప్పుడు దమలో
ననయముఁ బ్రమదాద్భుతంబు లావహిలంగన్. ౮౭

గీ. కడుఁ గళాపూర్ణుఁ డనుకీర్తిఁ గన్నయాతఁ
డీసతివిశేష మెఱుఁగుట యెన్నవలదె
యీమధురవస్తువును గొన నెఱిఁగెఁ గాన
మధురలాలస యనుపేరు మగువ కొనరు. ౮౮

ఆ. అని నుతించి రిట్లు ఘనసమృద్ధిని వివా
హంబు సంపతిల మహాశయుండు
పెండ్లికొడుకువెంటఁ బ్రియపుత్రి ననిపె న
నంతవస్తుతతుల నరణ మిచ్చి. ౮౯

వ. ఇవ్విధంబున ననుపునప్పుడు సముచితలౌకికవైదికాచారంబు
లన్నియును విహితంబులు గావించి రూపానుభూతి తనకూఁ
తుఁ బిలిచి యి ట్లని బుద్ధిచెప్పె. ౯౦

క. సుముఖాసత్త్రమణిస్తం
భమహాయోగీంద్రు లత్తమామలు నీ కో
రమణీమణి నీకోడం
ద్రము నెఱుఁగరు వారు యోగరసనిశ్చలతన్. ౯౧

ఆ. అత్తమామ లన్న నాచార్యుఁ డన్న స
ద్ధర్మ మన్న నిష్టదైవ మన్న

నీకుఁ బతియ సుమ్ము నెయ్యంపుఁగూఁతుర
యిది మహోపదేశ మెఱిఁగికొనుము. ౯౨

క. దివ్యాంగన యొఱపరి గడు
భవ్యచరిత నీదుసవతి పతికంటెను సం
సేవ్యసుమీ యాయమయెడ
నవ్యయభయభక్తి వినయవై యుండఁ దగున్. ౯౩

క. సౌందర్యవిలాసాదుల
యందునె తగులువడి యితర మరయనిమగవా
రుం దఱుచుగఁ గల రయిన న
నిందితచరితము లెసుమ్ము నీపతి కింపుల్. ౯౪

ఉ. కొందఱు రూపసంపదనె కొందఱు సాధుచరిత్రశక్తినే
యెందుఁ బ్రసిద్ధలై పతుల కింపొనరింతు రనూనమైనచ
క్కందనమున్ సువర్తనముఁ గల్గినఁ బెన్మిటి కేమిచెప్ప నా
చందనగంధి జాదులుప్రసాదము గాదె చకోరలోచనా.

ఉ. కావున రూపయౌవనవికస్వరగర్వభరంబుచేతఁ గా
నీ విభుఁ డిచ్చుమన్ననల నెయ్యపుటాల నటంచు నమ్మి కా
నీ వినయంబు లేమఁ జక నీహృదయేశుఁ దదీయబంధుమి
త్రావళులన్ సపత్నిని యథార్హవిధి న్ముద మందఁజేయుమీ

మ. అని డగ్గుత్తిక వెట్టుకొంచు ఘనపక్ష్మాంతర్నిరుద్ధాశ్రువై
యనుపం జాలక చాల కంపె సుతఁ గన్యారత్నముం దల్లి పీ

డ్డానఁగాఁజాలక చాలకంత మదియెట్లో యొక్క చందానవీ
డ్డానియెన్వో మఱపింపలేవు పతిభక్తుల్ మాతృవిశ్లేషమున్.

వ. ఇవ్విధంబున మధురలాలసాపాణిగ్రహణకల్యాణవైభవంబు నవధరించుకళాపూర్ణుండు గృహప్రవేశమహోత్సవానంతరంబున దేశాంతరాయాతరాజలోకంబు నస్తోకసత్కారవిశేషంబులం బరితోషంబు నొందించి తత్తద్దేశంబుల కనిపె నంతఁ దద్వధూతిలకంబు వికసితవదన లగుసకియలగుసగుస లవలన. ౯౮

క. తననవసంగమదిన మది
యని విని యుబ్బుచుఁ బ్రహృష్టయై మాటికి వ
చ్చినచోటికి వచ్చుచుఁ బో
యినచోటికి పోవుచుండ నేమో కలఁకన్. ౯౯

సీ. మధురలాలస నేఁడు మగనిపా న్పనుచును
నిజకోప మీక్షించి నిలుచువారు
కోప మేలె ఫలించెఁ గోర్కె నీ కని తన
యదరువ్రేఁతలకు మా ఱలుగువారు
మాయమ్మ యివి కల్లమాట లింతియె నీవు
గైకోకు మని శాంతి గఱపువారు
నిప్పటినుండి మాకేల యప్పుడు చూఁచె
దివ్వార్త నిజ మని నవ్వువారు

గీ. నిజ మయిన నేమి యనఁగదే నీవు వెఱవఁ
దఱుముకొని వచ్చుచున్నారు తరుణి వీరు
నౌరె కనువారు నై బోఁట్లు సరసగోష్ఠి
సలుపఁగా నాఁటివవ లెల్లఁ జెలువ గడపె. ౧౦౦

క. అంతటఁ దలయంటి కడున్
వింతగ సింగారములు ప్రవీణతఁ జెలు లా
కాంతకుఁ జేసిరి లజ్జా
క్రాంతత నొల్లమి నటింపఁగాఁ దమబలిమిన్. ౧౦౧

సీ. ఇట్లు సింగారించి యెదుట నద్దము వెట్టి
చూచుకొమ్మన లజ్జఁ జూడఁ గొంకఁ
జెలు లెడఁగాఁ జన్న నిలువుటద్దముఁ జూచి
కొసగోర నటు దిద్దుఁ గురులు విరులు
సంత వా కేతేర నెంతసూక్ష్మగ్రాహి
యిది యంచు ముకురపరీక్ష సెఱపు
నాఁచులంకారరమ్యత చెదరకమున్న
యధిపుఁడు తనుఁ జూడ నాత్మఁ గోరు

గీ. సిగ్గుకతమున సకియలచేర్పు వాసి
చనును బరికించుఁ దొడవులయునికిమట్టు
మచ్చు మర లేక యుండ నేమఱక మోము
మిగుల మెఁగరగరిక నామెఱుఁగుఁబోఁడి. ౧౦౨

చ. లసదురుభూషణాన్వితవిలాసవిచిత్రత నొప్పె నాసను
ల్లసితసువర్ణవర్ణగృహాలక్ష్ములచెక్కిళులో యనంగ ని
వెసఁగెడునిల్పుటద్దముల నేణసుదాదివిచిత్రలోచనా
రసమయపత్త్రవల్లరులప్రక్రియతోఁ దనసీడ యొప్పడన్.

వ. అంత. ౧౦౪

శా. ఆసౌభాగ్యవతీవతంస మొకనాఁ డాంతఃప్రదేశంబునం
బూసెజ్జకు విహితోపవేశయగుచుం బొల్పొందెఁ బత్త్రావళీ
న్యాసప్రచ్యుతిభీత్యగోచరతనూహస్తాంచలోత్సేచలంబుగా
న్వాసింగామునినిల్పుటద్దమునకున్ సౌందర్యము లొందఁగన్

ఆ. ఇవ్విధమున నామృగేక్షణ యేకాంత
వర్తనమున నుండి పరసపూఁగ
పూవిలంబసిద్ధి కభిలాష మెంతయు
మహిమఁ బొలయఁ దనమనమ్మునను. ౧౦౬

చ. విభుఁడిఁక వచ్చు నెప్పుడొకొ విఘ్నము లేమగునంతుటింగులో
యభినవకౌముదీకృతము లైనవి యూరకపో నాదునవయుగమం
బభిమత మాట కూడదె యొకప్పుడు నట్టిది గాని నాఁడుదు
ర్లభమ గణించునే సురవిలాసినివల్లభుఁ డన్యకాంతలన్.

చ. తనకడ కేఁగినప్పుడు పదంబుల కేఁ బ్రణమిల్ల నవ్వరాం
గన కృప గల్గినట్ల కడుగారవ మొప్పఁగఁ గౌఁగిలించుచుం

దనరుము చాల నైదువతనంబున నంచు నొసంగె దీవనల్
తనకును వాంఛితంబ యిది తత్క్రియ భంగులు నవ్వువచ్చునే.

చ. అదియును గాక యాత్రిభువనైకసమాదరణీయరూపసం
పద గలవల్లభుం గలసి భవ్యసుఖంబులు గన్నయింతి దా
మదిని సహించునే నిమిషమాత్రముఁ బాయఁగఁ బాయ
కుండఁ ద, త్తదుచితరీతు లెప్పుడును దప్పక పన్నుచునుండుఁ
గాకిలన్. ౧౦౯

శా. లోకుల్ కాముఁడు కాముఁడంచుఁ గొలఁదుల్ రూపింప
కాయుత్తమ,శ్లోకుం బోలిచినన్ గతానుగతికోల్లోకో య
టంచుండుటల్, గాక స్త్రీతఁడు నొప్పునే యఖిలదృక్పర్వంబు
గాకున్నె ర,మ్యాకారుండఁట శంభుదృష్టి కహహా యా
మంట రప్పించునే. ౧౧౦

మ. తరుణీశాతకటాక్షవీక్షలకొనల్ దార్కొన్న చోట్లంబలె
న్గురుశోభావిభవాకరంబులగుచున్ రోమాంకురస్థానముల్
పరఁగున్మట్టినఁ గందునోయనఁ గడుం బాల్గారుచున్నట్టియా
ధరణీనాథుమెఱుంగుఁజెక్కిళులు నేత్రప్రేమపాత్రంబులై.

మ. పరమానందముఁ బొందఁజేయుచుఁ గడున్ భాసిల్లునాభూ
పశే,ఖరునేత్రాంబుజకోణశోణరుచిరేఖల్ నిత్యలక్ష్మీగుణా
దరణాధీనకనీనికానవమిళిందస్పందసందర్భని
ర్భరనిక్షిప్తపరాగనిర్గళనమార్గభ్రాంతియోగ్యంబులై.

శా. మాకుం దద్భుతశంఖ మొక్కటిని సంపాదించి దోర్మధ్యక
స్తూరీచర్చనెపంబునం దనదు కేల్ దోఁపన్ సువర్ణత్వశో
భారిప్సన్ శశి కెత్తి చూప నతఁడత్యంభోదుఁడై చేరి యిం
పారంబట్టుట దోఁచుఁ దద్గళముఁ గేశౌఘంబు మోముంగసన్

మ. శమగాంభీర్యధృతిక్షమార్జవదయాశౌర్యప్రమోదాదికో
త్తమనానాగుణరత్నకోశనిలయోద్యత్కాంచనద్వారబం
ధమహాస్తంభదనూనబాహుఁ డగునాథాత్రీశువక్షఃకవా
టముపై నడ్డాకొ గందపట్టగతినుండన్నాదు కేల్ చేర్చుటల్

క. ఏలిక యైతను రాజ్యోకఁ
డేలఁగ మనియునికి మెచ్చ కేమో యొకతా
రాళియుగ మఖిలరాజశి
ఖాలంకృతి యయ్యె మదధిపాంఘ్రినఖము లై. ౧౧౫

గీ. ఆలలితచరణము లొత్తు కేలు కేలు
కోరికఁ దద్వక్షమునఁ జేర్చు కుచము కుచము
దివుటఁ దద్రహఃకథ విను చెవులు చెవులు
పలుకు లేల తద్రతి గన్న బ్రదుకు బ్రదుకు. ౧౧౬

చ. అని తలపోయుచున్ నిజవయస్యలు పిల్వఁగ వేళ యైన నం
దునికి యెఱుంగ కెందరయుచుండెదరో తను నంచు లేచిపో
వ నలరుఁబోఁడి యించుక ప్రవర్తిలునంతన వేడ్కతో సఖీ
జను లరుదెంచి రచ్చటికి సంభ్రమ మొప్పఁగ నల్లనవ్వుచున్

వ. అందు నొక్కప్రౌఢ యగుసకి నయంబుతోడ. ౧౧౪

సీ. ఓచెలి యెక్కడ నున్న దానవె యంచు
నల్లన డాసి వాలారుగోళ్ల
నూరక ముంగురు లొకచోట దువ్వి పా
పటచేరుచుక్కసంఘటన యరసి
శ్రవణభూషల లేనిరవ వారఁ దుడుచుచు
నిది వేళయఁట హృదయేశు సేవ
కే తేరవలయును రా తడయక యంచు
నొడివి యొక్కించుకతడవు నిలిచి

గీ. యింతి యామాట కేమంటి వీ వెఱుఁగని
నీతి లేదు ప్రియుం డట నీదు రాక
కెదురు చూచుచు నున్నవాఁ డిచ్చ యెఱిఁగి
చనుట తగుఁ గేళిగృహమున కనుచుఁ బలికె. ౧౧౫

చ. పలికిన మాటలు వలక్క త్రపాభరనమ్రముఖారవింద యై
జలజదళాక్షి యొప్పెఁ దనచక్కవఁ గన్గవడాలు పర్వఁగాఁ
గలయఁగమంచిగందమునఁగస్తురి తత్సమయోత్సవాంగమం
గళకలశార్చనాఖ్యశుభకర్మము సల్పెడుపోల్కి దోఁపఁగన్

ఉ. ఆగతి నున్కి చూచి సఖు లందఱు నే మిటు వచ్చు టేమి నీ
లా గిది యేమి యింతి కిది లక్షణమే చను దెమ్ము లె మ్మనన్

ప్రీఁగరిమంబు నాఁపుచు నొకించుక లేవఁగఁ బూను మాను
నాలోఁగాదగొన్న సిగ్గునఁజెలుల్పలిమిందను జేర్పఁగోరుచున్

వ. అంత నొక్క మిక్కిలి ప్రగల్భ యగుమగువ మిగులం జనవు
మెఱసి. ౧౨౨

మ. పొదివైనాథులుఁ దారుఁ గాఁపురము లింపుల్ మీఱఁగాఁ
జేయుచుం, గదుపెం డేసి కొమాళ్లఁ గూఁతులఁ దగం గన్నట్టి
యిల్లాండ్రకున్, మది లజ్జాదులు లేవె సీకుబలె సన్మానంబు
తోఁ జక్కవచ్చెదో యేమేఁ గలదే యటంచుఁ దిగిచెం జే
పట్టి యాయంగనన్. ౧౨౩

వ. అయ్యవసరంబునం గళాపూర్ణుండు తదాగమనంబున కెదు
రుచూచుచుండి వారిగజిబిజి కొంతచేరువను వినంబడినం
బ్రేయసీవిలోకనోత్కంఠ యాఁపలేక లేచి వచ్చి కౌతుకం
బడర గవాక్షమార్గంబునం దద్రూపలావణ్యవిలాసంబు నిరీ
క్షించుచు నచ్చెరువంది యాపాదమస్తకంబుం గ్రమంబునఁ
బరికించుచుఁ దనమనంబున. ౧౨౪

ఉ. క్రిందను మీఁదనుం బడి యకించిదసూయఁ బెనంగులాడున
ట్లందుఁడు నుల్లసద్బలసమృద్ధతమిస్రముఁబోలెఁ జాలఁ జె
న్నొందెడుఫాలముం గబరియున్మఱిపాపటము త్తియంపుఁజే
రుం దిలకంబుకస్తురియు రూఢిగ బాహులలీల నొప్పఁగన్.

ఉ. ఎత్తినకోలగా మదనుఁ డేసిన వే చని వచ్చునర్ధచం
ద్రోత్తరబాణమో యనఁగ నొప్పెడుఁ బావటతో లలాట
మా,యుత్తముఁ డంత చానిఁ బడకుండఁగ విల్చిడుపెల్ల కౌ
తుకా,యత్తతఁ దన్ముఖంబునకు నానెనొకో యన నొప్పె
డున్ బొమల్. ౧౨౬

లయ. తనపడగకై భువనమున వెదకఁగాఁ జనిన
వినుతములు రెండు దొరికినను మరుఁ డందుం
బెనుగడఁక చూడ మొగ మనెడుహాసితామృతపు
ఘనసరసిఁ బాఱవిడిచిన సమత నొండొం
టిని దఱుముచాడు నయననిభశుభమీనముల
కును బతనకృత్యవధి పనుపఱుప మధ్యం
బున నిడినచంపకపుఁగనదిషుధి యో యనఁగ
వనితవరనాసపస దనరెడు నిరూఢిన్. ౧౨౭

క. సమదాక్షిమీనసంచా
రముసఁ దొలంకుచును ముఖసరస్సున లావ
ణ్యము వెల్లివాఱఁ గ్రేవల
నమరించినపిల్లకొలఁకు లంగనవీనుల్. ౧౨౮

గీ. ఒనర మకరధ్వజుండు చేర్చినతదంక
విలసనముతోడఁ జిన్ని లేఁదళుకుటరిగ
బిళ్లలో యన మకరిసముల్లసత్క
పోలఫలకంబు లమరెను బాలికకును. ౧౨౯

మ. సిరిచందం బరయం బరాత్ములకు నీశీతాంశుబింబాస్యనా
తెర బింబప్రతిబింబభావము సమర్థించున్ నిశాఘంబుగా
పరబింబానుభవంబు చుఁబలె సధోవార్తిన్ విశుద్ధామృతం
పురసం బానుచు నే శుకాదులుబలె న్మోదింతుఁ జిత్రంబు
గన్. ౧౩౦

గీ. సంజఁ గెంపారుసన్నంపుజలదరేఖ
యందు నొక్కింత మినుమినుక్కమను చుఁ దోఁచు
చిన్నితారలగతిని రాజిలెడుఁ జెలువ
పలువరుస మోవిమఱుఁగునఁ బలుకుఁబడిని. ౧౩౧

చ. ప్రతినవచారుకేసరపరాగశలాటుమిళిందబృందచి
త్రితకుహాళియుగంబుగతిఁ గ్రేవలఁ గ్ణకలాపరత్నని
ర్గతరుచిమంజరుల్ దనరఁగాఁ గ్రముకద్రుమకంఠలక్ష్మికిం
బ్రతిభటవృత్తిఁ జూపెడును భామినికంఠముసొంపు పెంపుతోన్

సీ. లీలమైఁ గదియ నిల్పినపైఁడితమ్మిమొ
గ్గలనాళయుగ మన నలరుకొను
నవి ప్రేఁగుచేతఁ దిర్యఙ్ముఖంబునఁ గొంత
నతిఁ జెందె ననఁగఁ జన్గవ బెడంగు
పొలుపొందుతన్నాళములసంధిరేఖ యే
ర్పడుచోటుబలె రోమరాజిపొలుపు
నొండొంటిఁ బాసిపోకుండ వానికి నట్లు
వైచినచందాన వళులసొంపు

గీ. నోప్పుచున్నవి యే మని చెప్ప నార
చాల స న్నివి కలఁచుట సముచితంబ
కామునకు బొట్టికోలలు గావె నాళ
ములఁ బ్రకాశించు తామర మొగ్గ లరయ. ౧౩౩

చ. అనుపమముల్ రతిస్మరులయాటకు నర్మము లంచుఁ గప్పి పె
ట్టిన పువ్వుబంతు లీసతికడిందిచనుంగవ తేఁట్లు క్రేవలం
దును జొరకుండఁ జేరిచినతోరపుసంపఁగిపూవ్వదండ లీ
వినుతభుజంబు లాతుదల వేడ్కఁ గుని ద్దచిగుళ్లఁ హస్తముల్.

గీ. అతివ యవలగ్నయష్టిఁ బెంపారు నాభి
ముఖపు కాంచనస్రుగ్బిలమో యనంగ
నుల్లమును నెల్ల హరియించుచున్న దార
యతనుశిఖియందు వేల్వ హవ్యము రుబోలె. ౧౩౫

ఉ. మానవతీవతంసము సమగ్రనితంబవిజృంభణంబు జం
బూనది సైకతస్థలము పొల్పు వహించుచుఁ జాల నొప్పెడుం
బై నునుమంచువోలె వెలిపట్టుమడుంగు బెడంగుఁజూప నా
పై నవసారసాళిపరిపాటి నుదంచితకాంచి మించఁగన్.

గీ. అతివతొడలును జఘనంబు సరసిఁజూడఁ
గామరుమీఁ జెడుజమిలితొండములశిరసు
తోడిపలరాచవారి యద్భుతపుహస్తి
యగ్రభాగంబు చూపఱ కాత్మఁ దోఁప. ౧౩౭

మ. ప్రమదారత్నముజంఘ లిం పెసఁగెడుం బ్రాధ్మాయపూనం
బులై, సమనోజాతుసువర్ణకాహళికలో నా వానిఁ బూఁదిం
చువా, రిమెఱుంగుంజిఱుబుగ్గలో యసః సుభద్రశ్రీ నొప్పెడు
న్గుల్ఫదే, శము లాపైఁ బిడికిళ్లునాఁ గనకభూషాపంక్తు లిం
పారెడున్. ౧౩౯

చ. జలజదళాయతాక్షి మృదుచాపతరప్రపదద్వయీవిని
ర్మలరుచిఘల్లుఘల్లుమనురత్నపుటందెలమ్రోఁతజృంభణం
బుల నవకంపుఁగచ్ఛపముపోల్పునదల్చుచు నల్పు దెల్పెడుం
గలుగునె యింక దీనికి జగంబులలో నుపమాప్రసంగముల్

చ. ఆకలుషతార లేతదబలాంఘ్రితఁ బుట్టినతన్ముల న్సఖా
త్మకతను గొల్చి పాయ విదిధర్మమయీజలజంబు లాగిఁటా
రకములరాజరాజు గ్రహరాజు కరం బిడ నొప్పు పెంపుతో
సకలజయస్మరోదయము సల్పుట తెల్లమ నాకు నిత్తఱిన్.

గీ. అతనుదశదిశావిజయకీర్త్యంకురముల
మీఁద మునుపుగ వెలువడి మెఱయువిత్తు
లతివపదనఖములు వానియంతికమునఁ
జలువ కిడినలతావిశేషంబు మేను. ౧౪౧

క. అని వర్ణించుచు మిగులన్
మనము తదాలింగనంబునకుఁ దమకింపన్

జనపతి కోరె నవిఘ్నత
ననయముఁ గొనసాగి రాఁ దదాగమనంబున్. ౧౪౩

ఉ. ఆమెలనాఁగ యంతటఁ దదాలయసన్నిధిఁ బేర్చు లజ్జపెన్
తాయిడిచేత బోంట్లను గరం బలయించెను సాగిపోక భూ
నాయకుఁ డేమియుఁ బ్రియ మొనర్చితి నీకును దోసకారెసి
గ్గా యుడికించెదింత ననుఁ గొంతనురా పడకంచుదూఱఁగన్

క. అంతటఁ దద్గృహదేహళి
చెంతకు నయ్యింతి చేర శీఘ్రతఁ జని భూ
కాంతుఁడు దనపానుపుపై
సంతసమునఁ బొదలుచుండె శయనించి తగన్. ౧౪౪

వ. అంత. ౧౪౫

ఆ. ఓసివెఱ్ఱిపడుచ యూరక రమ్మి పె
నంగ కెదుట నదె కనుంగొనియెడు
ననుచు నొయ్యఁ బలుకుచును జూపెఁ బ్రియు నొక్క-
ముగుద కేల నోరు మూసికొనుచు. ౧౪౬

క. అడుగులు తడఁబడఁ బులకలు
పొడమఁగ సఖివెనుక కొదుఁగఁ బోవుచు నరసెన్
మెడ మలఁచి పడఁతి యప్పుడు
కడకంటివిలోకనమునఁ గాంతునియునికిన్. ౧౪౭

సీ. శేఖరై మీఁదటిరెప్పలమొప్పు ప
న్నాగంబుకడపళ్ళబాగు నెఱప
నడిదిప్పటపడాలయంచులగతిఁ గ్రింది
పక్ష్మమాలికలు చూపట్టుచుండ
వెలయింపఁ బన్నాగములకుఁ బైనిడినయ
బ్బురపుదండెలుపోలె భ్రూమలు దనర
నొఱసలదెసఁ దోఁచుచున్నట్టిసిరసుల
బలెఁ గనీనికలు కొలుకులఁ దలిర్ప

గీ. శుభ్రభాగముల్ బిగియ ముసుంగుదన్ని
మెసఁగుపెరమేను లసనొప్ప నెదురఁబడుర
తిస్మరులచుందలము లసఁ దృష్టి పొలిచె
వెఱపుతో నింతి క్రేగంట విభుని నరయ. ౧౪౮

గీ. అతివ మరలంగ మరలంగ నపుడు చెలులు
బలిమిఁ బొదువంగఁ బట్టి లోపలికిఁ దెచ్చి
రప్పు డొకబోటి నృపునిపాదాంతికమున
రెండుసందిళ్లు పట్టి కూర్చుండఁ బెట్టె. ౧౪౯

ఆ. పెట్టి యోలతాంగి ప్రియుసంభ్రము లొత్తు మ
ట్టిట్టు పెనఁగితేని యెఱుఁగుదుగద
యని నృపాలుఁ జూచి యటు పాదమిడఁగద
య్యా పరాకు మాని యనియె నగుచు. ౧౫౦

క. అని తచ్చరణంబు విలా
సినియూరువులందుఁ జేర్చఁజేసి బలిమి నా
వనజముఖి చేతఁ బట్టిం
చెను సంవాహన మొనర్పఁజేసెఁ గ్రమమునన్. ౧౫౧

వ. అంత. ౧౫౨

సీ. అదె యెవ్వరే పిలిచెదరు నన్నో యేమొ
యరసి వచ్చెద నంచు నరిగె నొకతె
చిలుక యాఁకలిని దర్పింపరైతిరె యదె
కూయుచున్నది యంచుఁ బోయె నొకతె
మనజాలవల్లిక మఱచి వచ్చితిఁ గొంచుఁ
జనుదెంతు నిదె యని జాఱె నొకతె
యది పోయి యెంత సేపయ్యెఁ జూచితె తోడు
కొని వత్తు నే నంచుఁ జనియె నొకతె

గీ. యందఱును బోయెదరె నేను నరుగుదెంతు
ననుచు నొయ్యనఁ బల్కుచుఁ బెనఁగి లేవ
మధురలాలస నప్పుడు మనుజవిభుఁడు
పదములఁ దదూరుభాగంబు లదిమిపట్టె. ౧౫౩

ఉ. లేవఁ బెనంగ వెండియును లేమవిభూషలు మ్రోయఁ దోడనే
యీవిధి మ్రోఁత లైన శరదిందుముఖీ వినవా యు నిన్ను బ్రీ

డావతి యంౘె యంచుఁ దను డాయఁగ హస్తమువట్టికొంచు గోత్రావిభుఁ డొయ్యఁ బల్కెఁ జెవిదండఁ బెనంగఁ దలంకె నింతియున్. ౧౫౪

చ. కదలఁగ రాదొకించుకయు ఘల్లున మ్రోయఁగ నంచు నందియ, ల్వొదలుగఁ గొంతసా ప్పుడు ముద్దియ యొయ్యన కీలెడల్చి మె, ల్పదవఁగ నూర్చె వల్లభుఁడు నోసతి యాయితపాటు లెన్నయం,చు దయితతోఁ గపోలములు సోఁకఁగ మంతనమాడె నవ్వుచున్. ౧౫౫

వ. అప్పుడు. ౧౫౬

ఉ. ఏపలుకుం జెవిం బడఁగనీక పెనంగుచు మోము దవ్వగాఁ బాపుచుఁ ద్రోపులాడుసతి పాణితలంబుల మేళసంబ యు ర్వీపతి కింద్రభోగమటు వేడ్కనొనర్చు ముఖాబ్జముం గడుం బాపక యాలకించుట యె బ్రహ్మసుఖోదయమయ్యె సయ్యెడన్

సీ. ప్రథితమిథోరాగకథల మంతనముల
హృదయంబులోపలి బెదరు దీర్చి
సవ్యాజకృతకుచస్పర్శాదిలీలల
నంగాంగమేళన మలవరించి
జిలిబిలి నెయ్యంపుఁజిట్టకంబుల చేత
నెలనవ్వు చెక్కుల మొలవఁజేసి
లజ్జాపదంబు లల్లన మాటిమాటికిఁ
జెనకుచు నొక్కింత సిగ్గుదఱిమి

ఆ. యపుడు కుసుమసాయకాగమాఖ్యయనాధి
కారసిద్ధి గొంత గలుగఁజేసె
నావసుంధరాధిపావతంసుండు రూ
పానుభూతితనయ కాదరమున. ౧౫౮

గీ. వరుని చిట్టంటుసేఁతలఁ గెరలుప్రేమ
మెఱపువోలెఁ దళుక్కున మెఱచుఁ గాని
నెలఁతసిగ్గను మొగిలులో నిలువలేద
యదియు మిక్కిలి నింపయ్యె నతనిమదికి. ౧౫౯

ఉ. భీతియు లజ్జయుం దనరఁ బెంపఱి డాఁగు మనోజుఁ దేర్చి ధా
త్రీతలనాథుఁ డంగనమదిం దలపూఁపఁగ నల్లుసేయ వాఁ
డాతనికిం బ్రియాసచివుఁడై సతినీవి వదల్చెఁ బాదుకో
నాతని నిల్పె జేఁదు ప్రియయాత్మఁ గరంచుచుఁ జుంబనాదులన్

వ. ఇవ్విధంబున. ౧౬౧

ఉ. మిక్కిలిమిక్కుటం బగుతమిన్ రతికిన్నతి నూలుకొల్పుచుం
జెక్కిలి నొక్కి చుంబనముచేసి కవుంగిట నోలలార్చి తాఁ
జొక్కుచుఁ జొక్కఁజేయుచుఁ బ్రసూనశరాసనఖేలనక్రియ
ల్నెక్కుడెఱాఁగులంజలిపెఁ బ్రేయసి యింపుకొలంది నంతటన్

క దినదినమున కతివమదిన్
ఘనగరిమ న్నరుఁడు దఱుఁగా రతులతతిన్

దినదినమునకుఁ గృశించెను
గనుకనియును ద్రపయు నిరవకాశతఁబోలెన్. ౧౬౩

వ. అప్పుడు. ౧౬౪

మ. చనుకట్టంటఁగనీక మోవికి ముఖస్పర్శంబు గానీక తా
గనయంబున్ గ్రహియింపనీక జఘనక్రాంతిం బ్రవర్తిల్లనీ
క నితాంతంబుఁ బెనంగుటల్ క్రమముసం గంజాక్షి వేసారిన
ట్టొనరన్నానుచు వేడ్కఁదేల్చె నృపముఖ్యుం గొన్ని రేలంతటన్

సీ. పరిరంభరోధంబుపైఁ బరాకునఁబోలె
సధరపానంబున కనుమతించి
నెమ్మోవిపీడఁ జింతిలుపరాకునఁబోలె
గోరొత్తులకుఁ జనుగుబ్బ లొసఁగి
కుచకళికలు పూఁచుకొనుపరాకునఁబోలెఁ
గటివస్త్రహృతి కవకాశ మిచ్చి
నీవి క్రమ్మఱఁగఁ బూనెడుపరాకునఁబోలె
జఘన మంటుటకును సమ్మతించి

గీ. చెలువ తనలజ్జ చెలిమియుఁ జెడక నడవఁ
దద్విరోధి యొనర్చిచిత్తజునిపనియు
హరువు సేయుచుఁ గొన్ని నాళ్ళాత్మవిభుని
హృదయవృత్తికి నొకవింత యింపొనర్చె. ౧౬౬

చ. కపటపునిద్రవో వ్రతతిఁ గౌఁగిట నానుచు మోము మోముఁ జే
ర్చుచు మనుగొన్ని నాళ్ళుఁ గవఁ దనియించి చెలంగి యంతఁ ద
త్కపటముఁ గాంచియుం గనని కైవడి నట్ల యొనర్చె కొన్ని నా
ళ్ళపుడతఁ డోఁపలేక నగ నల్లన తానుచు నవ్వె నేర్పుతోన్

ఉ. అల్లన యంతఁ బ్రేమవిభవాతిశయంబునఁ బజ్జ నొప్పుచున్
వల్లభు చేతు లాఁచుతతి నవ్వులఁ గలుకుఁ జుంబునా నినంత నే
నొల్లక యున్న మాన విపు కొప్పుగ నీ విటయించు నవ్వుము
బల్లవపాణి యొత్తె మునిపంట నిజోష్ఠము మాఁప నయ్యెడన్.

వ. అంత. ౧౬౯

ఉ. చెప్పిన యట్లు సేయు నిఁకఁ జెల్వ కరంబుఁ బెనంగి తేవి నేఁ
జెప్పెద నమ్ము మని చెప్పుడు సేసిన వాతెఱఁ గంటి గంటితోఁ
దప్పక యుంచు వల్లభుఁ డదన్వె జపింపఁ దలంకినట్టి నా
నప్పతికోర్కి దీర్చె సతి యట్టిమెయిం బురుషాయితక్రియన్.

వ. అందు. ౧౭౦

సీ. పాలిండ్లు ప్రియుపడి పతి చూడ లజ్జఁ ద
ద్వక్షస్థలంబుపైఁ బ్రాలి ప్రాలి
మగుడఁ దన్నేలుచు నగనె త్రిప్పుఁ గా
ముకునన్ను లిరుగేల మూసి మూసి
యుఁకఁ జూడఁ గప్పితి నిదె యంచుఁ జనుముక్కు
లతఁడు పాణుల నంట నలఁగి యలఁగి

కటిభార మొసఁగయ నెత్తుటకుఁ దోడ్పడియెద
నని చాఁపఁ బతిచేతు లాఁచి యాఁచి

గీ. తనమృగోప్యాంగముల వాఁచికొనఁగరాని
యరసి కెలనికి డిగిపోవ మరలి మరలి
కొమ్మ పుంభావరతి కాదిఁ గొంచెఁ గాని
కొలఁది యెఱుఁగద మది దొరకొన్న వెనుక. ౧౭౨

సీ. తరళిత తాటంక ధాళధళ్యంబులు
మెఱుపుఁదీఁగెలకేలి మెఱయుచుండఁ
బరిగళన్మల్లికాప్రసవవిలాసంబు
తరుణబలాకలసరణిఁ బరఁగ
నతిరభసచ్ఛిన్నహారమౌక్తికములు
వడగండ్ల చందంబు గడలుకొలుప
నూర్పుగాడ్పులతోడ నోలిమైఁ బర్వెఘ
ర్మకణోదయంబు వర్షంబుగాఁగఁ

గీ. గాంతకబరీభరం బను కారుమొగులు
వితతముగ సంతకంతకు విఱియఁబాఱెఁ
దన్నుఁ గని సుమాళించుచు ధన్యునిహృదయ
నవమయూరము చెలరేఁగి నాట్యమాడె. ౧౭౩

చ. దరముకుళద్విలోచనము దార్యదుదంచితకాంచినాదమున్
విరమదురోజవల్గనము విస్ఖలదూరుకముం గళాసిరి

త్కారమణితంబు నై సతతరతంబు తదాత్మాంతస్స్పృహాపుంజ
పురుషితపూరితం బగుచుఁ బొంపెసఁగ న్సుంబకసూనశాంతకున్

వ. ఇవ్విధంబునం గ్రమప్రవర్ధమానకందర్పదర్పశిల్పంబులనొ
ప్పునప్పుడంతితోడి క్రీడల నాపుడమిఱేఁడు వేడుకం బ్రవర్తి
ల్లుచున్నంత. ౧౭౫

ఉ. పాటిలె గ్రీష్మధర్మ మొకపాటిగ నంత వసంతకృంతనో
చ్చాటితహేతిసంపదలసత్ప్రసవప్రదరప్రతాపసం
ఘాటహుతాశనోల్ముకనికాయమతిప్రతిపాదనోదయ
త్పాటవపాటలాపటలపాటలితోపవనావళిక నై. ౧౭౬

సీ. కమలసౌగంధికగంధవాసితసర్వ
దిక్కంబు లగు కేళిదీర్ఘికలను
బన్నీటితుంపరఁ బరఁగించుధారాగృ
హంబులఖేలనాడంబరముల
వెలఁదివెన్నెలలఁ జిప్పిలుచంద్రకాంతంబు
మేడలమీఁదిసంక్రీడనములఁ
జెంగల్వరేకులసెజ్జలనొప్పుక
ర్పూరవేదికలవిహారములను

గీ. వలిపెచెంగావులను ముత్యములతొడవుల
మల్లెపూవులదండల మలయజాంగ

రాగకుల సంతతము ననురాగ మమరఁ
గడపి రాకొంతతులు గ్రీష్మకాల మెల్ల. ౧౭౮

ఉ. అందముగాఁగ నంతట ఘనాగమకాలము చాలనొప్పె ని
ర్నిందితగంధబంధురవనీపవనీకమనీభవన్ని సం
దిందిరబృందము ల్పరసనిమలినీభవనాగరారసా
స్పందజుగుప్సతస్కనయశాయితయాయిసురాజజాలమై.

వ. అకాలంబున. ౧౭౯

క. మెఱుపులకును నుఱుములకును
వెఱచుట నెపముగ లతాంగి విభుకౌఁగిటిలో
నెఱిఁ బొదిగి విడువ దతఁడును
న్వెఱ పుడుపుట నెపముగాఁగ విడ కుండె సతిన్. ౧౮౦

క. ఇవ్విధమున నొండొంటిపై
మవ్వంబుగఁ బ్రబలు ప్రేమమహిమంబులతో
జవ్వనపుఁబోఁడుములుఁ గడు
నవ్విభుఁడున్ సతియు నడప నాతటిలోనన్. ౧౮౧

క. తనవిభుఁ డనిశము నవ్విధ
మున నాసతిఁ బాయకునికిఁబోలె న్మహిం దా
ఘనఫలశాలీక్షుశరా
సనబాణాక్రాంతిఁ జెంద శరదృతు వమరెన్. ౧౮౨

క. ఆరమణీరమణుల కా
శారదవేళలు గరంబు సరసతఁ బెనిచెన్
శారదగంధానయనవి
శారదపవనములు ఘర్మసలిలము సడలఁగన్. ౧౮౩

స్రగ్ధర. హేమంతం బంత నంతర్హితకమలజనోద్దీతవిస్ఫీతశీత
శ్రీమాత్మస్వామిధామక్రమణకృతపపుష్పప్రవిద్రాణితాతి
క్షేమప్రేమప్రకామశ్రితరతముదితస్త్రీసుఖప్ర్యాహసాహా
ర్ధామందానందసందోహదయకలనబలె న్స్వామినుల్ వెచ్చ
వచ్చెన్. ౧౮౪

క. అగలున జవ్వాదిని దె
మ్మగఁ బూసినయట్టివజ్రమణిసౌధములన్
బిగికౌఁగిటఁ జేర్చె విభుం
డిగురాకుంబోఁడి నట్టిహేమంతమునన్. ౧౮౫

వ. అంత. ౧౮౬

శా. అన్యోన్యోన్నతిఁ బొల్చె మాఘుము లవంగాసంగభృంగౌఘు
మై, యన్యాకారతుషారభృత్యవరశైత్యచ్ఛన్నకందర్పదా
ర్జన్యాసంగమసంప్రవర్ధితపరీరంభక్రియాసంభృతా
న్యోన్యాంగప్రసభప్రవేశయువయుగ్మాంతఃకృతశ్లాఘు మై.

గీ. మడతపసిమిడిగింబెముల్ మంజిడిజిగి
దోమతెరమంచములు హసంతులు జవాది

యుగళుసిరులు చిన్నెలుగాఁగ నతఁడు గడపెఁ
జలి నెలలు తద్వధూకుచశరణుఁ డగుచు. ౧౮౮

వ. తదనంతరంబ. ౧౮౯

మాలి. వికసితసితసూనోద్వేలబాలప్రవాళ
ప్రకటకపటరూఢప్రౌఢకీర్తిప్రతాప
ప్రకటజయసమంచత్పంచబాణస్తవోద్గా
యకశుకపికకాంతంబై వసంతంబు వచ్చెన్. ౧౯౦

ఉ. బాలికతో వనీరతుల భాసిలుఁ జేనికిఁ గుంకుమాంకరే
ఖాలలితస్తనగ్రహణకాంక్షను వాతెఱవాంఛఁ బెంచెఁ ద
ద్వేళఁ గడుం బచేళిమభిదేళిమదాడిమకేళిమత్తకీ
రాళియు బాలపల్లవరసాకలనాకులకోకిలంబులున్. ౧౯౧

గీ. ఇవ్విధంబున నతఁ డెల్లఋతువులందు
నంతకంతకు మఱి ప్రేమ యగ్గలింపఁ
దత్తదుపభోగ్యవస్తుసంతతులచేత
మిగుల నింపుగ రమియించె మగువఁ గూడి. ౧౯౨

చ. అరుదుగఁ దెచ్చుకోలుఁ బొలయలుకనొకప్పుడు మాన్యోగంబు
గాఁ, జొరలిన నింతసాహసముపోలునె మీఁకని నవ్వు నవ్వ
ధూవరులఁ బ్రవాళశయ్య యిరువంకలఁ దత్తనుతాపయో
గని, స్సరదకలంకఫేనలవజాలమిషంబున డాలు సంధిలన్.

క. అమనుజాధిపుఁ డభినవ
కౌముదికిని వరుస దప్పక సమానమనః
ప్రేమలు మీఱఁగ దక్షిణ
తామహనీయుఁ డయి నడపె దర్పకలీలల్. ౧౫౪

చ. అభినవకౌముదీరమణి యంతటిలో నొకనాఁడు రాగసా
రభముదలిర్పఁగాఁ దనుఁ డిరంబుగ వీణియఁబూని పాడుచు
న్నభగతిఁ గొల్వఁ దత్పటిమసొంపు వినం బిలిపించె భూమివ
ల్లభుఁ డొకయింతిచే మధురలాలస సచ్చటి నాదరంబునన్.

గీ. ఇట్లు పిలిపించి తద్గాన మించుకంత
యాకె వినునంత నధిపుఁ డోయబల నినుఁ బ్రి
వీణ యన విందు నేను దద్వీణ నీవు
పుచ్చుకొని పాడు మనుచు నాపొలఁతిఁ బలికె. ౧౫౬

క. పలికిన నాఁ గా దన భీ
తిలి యిటు నటు నట్టుకొట్టు తెలవ తెఱఁగు భూ
తలవిభుఁడు చూచి యిది యే
మలికుంతల తెలుపు మనుచు నడిగెఁ బొరిఁబొరిన్. ౧౫౭

గీ. అనుగుటయు నీవిపంచిసమంచితప్ర
తిప్రసాండములకు జగతీతలేంద్ర
మామకస్వరపటిమ సమాన మగునొ
కాదొ యని యెదుశంక యొక్కటి జనించె. ౧౫౮

క. నా విని యందుల కేమి స్వ
భావగతిం బాడు మనిన భామిని గాన
ప్రావీణ్యముఁ జూపెను గడు
నావీణియ శ్రుతులు గీతు లధరితములుగాన్. ౧౯౯

క. విభుఁ డపు డాకంఠస్వర
విభవమునకు నేరుపునకు బెఱఁగొందెఁ గడుం
ద్రిభువనదుర్లభ మిది యని
యభినవకౌముదియు మిగుల నద్భుత మొందెన్. ౨౦౦

వ. పదంపడి యొక్కింత విచారించి మేదినీనాయకుండు మధుర
లాలసం జూచి. ౨౦౧

క. నీవాయించువిపంచికఁ
దేవలయున్ దానికొలఁది దెలియుద మనినన్
భూవలయాధీశ్వరునకు
నావనరుహదళనిభాయతాక్షి వినీతిన్. ౨౦౨

ఉ. ఏరికి నెట్లు దోఁచిన సహించుట గాని నిజంబు చెప్ప కే
నేర మెఱుంగుపెట్ట ధరణీవర యింక వినుండు మత్స్వరో
దీరణమెత్తికోలునకు నీడుగఁ బల్కెడువీణ లేద యెం
దారసి చూచినం గొలుప దాత్మకు దానను బాటమిక్కిలిన్

గీ. నగర నిర్వాణయునికి భూనాథ యేను
వినుచుఁ జూడంగవలయు నంచును దలంతు

దీనికోలఁది యేపాటియో దేవరకును
దెలియఁ బలికించితిని తేటతెల్లముగను. ౨౦౪

వ. అనుటయు నమ్మహీపాలుం డబ్బాలికతో నిట్లనియె నేఁటి వర్తమానం బుపేక్షించియలంకు నిదియె యుత్తమం బగుట చిత్తంబున నిడి యేను మొదలనుండియు దీనిపరిచయంబునం దగిలి యుండుటం జేసి యిప్పటిదాఁక నెప్పుడు నధికంబునకు బుద్ధి పాఱదు గాని యిప్పుడు భవదీయగానంబు వినంగ మంద్రమధ్యమతారస్వరవిలాసవిశేషంబుల కిదియ కడకక్ష్య యనియు నివ్వీణియపలుకులు సమగ్రంబులు గావనియును నామనంబునకు సరిదాఁకి యున్నయది యని యభినవకోము లిం జూచి దీనికంఠస్వరంబునకుఁ దగినవీణియ యెక్కడనేనియుఁ గలదో యనిన విని యాభామిని యోభూవర దేవరకు గానప్రసంగంబున మున్నెను విస్మయంబుచేసితి మదీయం బైనయీావల్లకి యెల్లవీణియలకు నెక్కుడని తొల్లి తుంబురుండు మెచ్చి ధరించియుండుఁ దనకుం బ్రియశిష్యురాలం గావున నతండు నాకు నొసంగె నింక నింతకంటె నుత్తమంబు లెక్కడం గలిగెడు నని పలికి యొక్కింత చింతించి యిట్లనియె ౨౦౫

క. ఆతుంబురుఁ డీసందున
గీతకళన్నారదునకుఁ గీడ్పడియె ననన్

భూతలనాయక వింటివి
జేతోగతిఁ దెలియ మేవిశేషము గలదో. ౨౦౬

వ. అనుటయు నమ్మాటలవలనఁ గళాపూర్ణుండు మున్ను మధురలాలసకథలలోనఁ దనకు వినఁబడిననారదునితుంబురజయోద్యోగంబు దలంచుకొని తత్ప్రసంగంబున నిజపూర్వజన్మవృత్తాంతంబు సంస్మృతం బైన నందు మృగేంద్రవాహనామందిరగుప్తం బైనతనవిపంచియునికి చింతించి మదాశయపుత్త్రికంఠస్వరంబునకు నదియె తగినది యని హృదయంబున వితర్కించుచు దానిం బరికించి తెప్పించుట కుద్యోగించి యాచంచలాక్షిం జూచి యింక నొక్కవీణియ యొక్కచోట నున్నయది యది నీదుపాటకు ననురూపంబు గాఁ బోలు నని పలికె నప్పలుకులకు మున్న యభినవకౌముదిం దదీయసఖులు ప్రకట బఱటి యొక్కెడం దొలంగం దోడ్కొనిపోయి యేకతంబున నిట్లనిరి. ౨౦౭

క. అకటకట ముగుద వన్నం
తకుఁ గలవు సపత్నిపాటతగులంబు గడుం
బ్రకటించుపతికిఁ దోడై
వికసిల్లుచుఁ జెప్పె దెచటివీణెలసుద్దుల్. ౨౦౮

గీ. ఆకెగానంబు నీవీణె నతకరించు
టాదియందునె యెఱిఁగిచుమ్మతఁడు నేఁడు

పిలిచి తెప్పించె నిన్నింతచులుకఁ జేయు
కొఱకె తప్పదు మామాట యొఱఁగికొనుము. ౨౦౯

ఉ. నేఁడు దలంప నీవిభుఁడు నీభవనంబునఁ బాట వించు ను
న్నాఁడట యాకెమీఁదట మనం బిడె నేనిడుఁగాక యంతటం
బోఁడిమిఁ బిల్వఁబంపెఁ దలపోయఁగ నింకొకవింత యాకెపి
ల్లాఁడికరంబు వ్రేలఁ బదిలంబుగఁ దాల్చినవాఁడు చూడ వే.

చ. ఎఱుఁగవు గాక యొక్కపు డొకించుక మార్గమిడ్డఁ గూ
ర్మికిం, గొఱఁతయె యొంతచెప్పినను గోమలి నేరవ యల్కఁ
దెచ్చుకో, నెఱయ నధీన వౌ టెఱిఁగి నేఁ డిదిగోఁ గయికొ
మ్మిమికిలి, న్నెఱపె నతండు నీవు వినవేర్చెదె మాపలు కె
ప్పుడేనియున్. ౨౧౧

క. పడఁతి యెటులైనఁ బ్రాణముఁ
బిడికిటఁ బట్టుకొని నేఁడు ప్రియుతో నీ వె
ప్పుడుబలెఁ బలుకక యుంచుక
తడ వుండుము మాకుఁగాను దాలిమితోడన్. ౨౧౨

తే. మధురలాలసపాటపై మదిని దనకు
నింత వేడుక గలిగిన నేకతమున
సతతమును వింటగాక యిట్లతఁడు నిన్ను
నోటుపఱుచుట తగునె నీ కోర్వఁ దగునె. ౨౧౩

క. కావున నీయోటమి నీ
కేవెరవునఁ బాయు నది యధీనుఁడు తానే
కావించు క్షణము పలుకక
నీ వుండిన నే మెఱుఁగమె నెయ్యముకొలఁదుల్. ౨౧౪

వ. అని బోధించి యయ్యింతులు బుద్ధి మఱలించిన నాయింతు
బోఁడి తనమనంబున. ౨౧౫

క. నా నెయ్యపుఁదమిమహిమము
చే నప్పుడు విభుని తెఱఁగు జింతింపఁగ లేఁ
గాని సఖీజనకథితం
బైనది యింతయు నిజంబ యారసి చూడన్. ౨౧౬

క. కావున నేఁ జనవులకుం
బోవుట యిఁక ననుచితంబు బుద్ధిఁ దలంపం
గా వినువారలు నగరే
తా వలపున విభునికోదవఁ దలఁపనికాంతన్. ౨౧౭

వ. అని విచారించుచు వారికప్పటికిం దగినయుత్తరం బిచ్చి నిశ్చ
లం బైనధైర్యంబున నెప్పటియట్ల ప్రవర్తిల్లుచుండె నంత నాఁ
టిరేయి భూనాయకుండు తదీయగృహంబున కరుగునప్పుడు

క. నాయకునిరాకఁ గనుఁగొని
యాయచ్చరపూవుఁబోఁడి యత్యంతపరి

స్ఫారసద్భక్తి నిసితివి
ధేయత ఘనసంభ్రమమున(జేటపడంగన్.

శా. అత్యంతంబు సళంకరింపనిమకో[illegible]గంబుతో [illegible]
ప్రత్యుత్థానము చేసి మాలికల [illegible] బాహ్యాదిసంపూజనా
కృత్యంబుల్ ఘటియించె([illegible] సంప్రోక్తి [illegible]
నిత్యం బేమియు(బాపదయ్యె నితికే [illegible] నంబుల [illegible]

క. తలిమమునై నెనసులు గిర
సులు లేకుండ([illegible] దాడిచి సుకీవడిమపున
వ్వెలువ పయి(బఅచి తలగడ
నిలిపె విభునిశయనమునకా నెలంతుక [illegible]

వ. తదనంతరంబ యా [illegible]
లాక్షి చేరువ(దా [illegible]
కుమడిచి యొసంగుచుండె(బత్త్రికాంబు [illegible]
భూరమణుండు కొంత మోజించి తనమనంబున.

సీ. శృంగారగంధి నై చి[illegible]
చెక్కుట[illegible]ములనై(బెక్కటిల్లి(
బుష్పబాణోద్ధతి(బుంఖానుపుంఖనై
తోలంక చుండు(గటాక్షవిలసనంబులు
నాకూతగర్భంబు లగుచు(దేనియ లుట్టి(
గలికిపల్కులు | పవ [illegible]లుచు నుండు

సబ్బుచన్నులకెలంకుల నారువోసిన
యట్లు పుప్పతిలుఁ బులకాంకురములు

సీ. వచ్చి యే నిట్లు నిలిచిన నచ్చెలువకు
నిప్పుడవి మాని యేమకో యిట్లు శుభగ-
వినయభక్తి పాతివ్రత్యవిహితవిధుల
నన్ను వంచించుచున్నది సఖినవదన. ౨౨౩

వ. అని సంశయించి నేఁటిపాట లీపాటలగంధికిం గౌటిల్యాకార
ణంబు గాఁబోలుఁ బరీక్షించి చూచెదంగాక యని యాకమ
లవదనకిట్లనియె. ౨౨౪

ఆ. నీవిదేమి చెపుము నేఁ డొకలాగునఁ
గానిపించుచున్నదాన వతివ
యెపుడు నే నెఱుంగ నిట్టివి నీయందు
ననుడు మాఱుపలుక కబల యున్న. ౨౨౫

ద్వ్య. క. నా నెమ్మనమునుమానీ
మానవిమానమున మనను మన్నన నను నో
మానిని నీమనమున నను
మానము మానమును మాని మను మను నెమ్మిన్. ౨౨౬

వ. అనుడు నచ్చెలువ సోలయుచుఁ బతితో నిట్లనియె. ౨౨౭

ఉ. పాటల గెల్చినట్టిసతిపల్కులు పల్కులు గాక యిట్లు నేఁ
డోటమి గన్నమాపలుకు లోన్నృప యేటికి నీకు వట్టియా

మాటలకే పెత్తోడు మది మక్కువ వేఱొక చోటనుండెఁగా
బోటుల దనాలు చన్నె కనుబొమ్మలు దక్కన వాటికించబెన్

ఉ. మాపని యేమియున్న యది మానక యొక్కప్పు డెత్తెఁగాన
న్మ్రపోడగాన్పుగట్టుటయు మిక్కిలి నబ్బుర మింతనుండి కా
కీపరిపాటిసేవ నొనయించుటకే తగినట్టి వారమో
భూపవరేణ్య యేను బెఱపోఁడుము లెంతటిదప్ప్రమాకిఁకన్

చ. అనయము నట్టినున్న నలు నాబహుమానము నాప్రియంబు
నా, చనువును గల్గియున్నపుడ చచ్చుట యుక్తము నాను
నట్టిదో, భవనగతికిన్ విరోధ యనపాపపుఁబాయుచుఁ దిట్టుకొం
టగా, కని మొసి దేమి యున్నది నరాధిప నిన్ను గుణైకభూ
షణున్. ౨౩౦

క. సంగీతకళలఁ జెలఁగుకు
రంగాక్షి బెడంగులం గరంగుట తప్పో
భంగించి యితరకాంతఁ దొ
లంగుట తప్పో తడంబఱచి పురుషులకున్. ౨౩౧

క. నా వివి యేయపరాధము
నావలనం గలుగఁ దెలిసి నాకీమణి యీ
భావమున నెన్ని యేనియు
భావంబులు ముట్ట దూఱి పలికెదు కినుకన్. ౨౩౨

చ. పయి[illegible]ని నను [illegible] మను బాలికే [illegible] సుగ[illegible] య[illegible]
నియతి [illegible] నిను స[illegible]
[illegible] హిత మే [illegible] సుఘటింపను నీ[illegible]
న యనుచు లేచి వచ్చి పతి నాతి [illegible]

ఉ. ము[illegible]కు చాలు [illegible] గడు మోహపు దీప్తుల [illegible]
నె[illegible] జె[illegible] గాక ధరణీశ్వర యేటికి [illegible]
గట్టెదు నాకు [illegible] జ[illegible] దని [illegible]
దాఁ బట్టెఁ దదీయహ స్తములు భామిని యాఁపుచు [illegible]
చేతులన్. ౧౩౪

ఆ. అతఁడు నోసరోరుహాక్షి సీకం[illegible] మో
హంపు[illegible] లెవ్వ రంచు సతిని
గ్రుచ్చి కౌఁగిలించుకొని యె త్తి [illegible]
గదిసెఁ జేప్చుకొని [illegible] ౧౩౫

ఉ. అ త్త[illegible] యపు [illegible] గ్రుక్కణంబు [illegible]
[illegible] సీదయా [illegible] గ[illegible] త [illegible]
[illegible] త్తమ కల్గునే కలుగ [illegible] పు [illegible] యే మొ [illegible]
చి త్తములోన మాన దొక సిగ్గును [illegible] దసంబుఁ [illegible]

సీ. [illegible] యు సమ్మోహకాంతుఁ [illegible] నీచింత [illegible]
[illegible] గుడు నేటి [illegible] ద్వితీయం బనఁ [illegible]
[illegible] యితర నానాగానంబు చేత నవహా[illegible]
[illegible] నీపు వగచు [illegible] దానవు [illegible] సత్య [illegible]

మం బైనవిచిత్రవల్లికి మొక్కటి యేను మత్పూర్వజన్మంబున ఫలియించినది యొక్కచోట నున్నది యని విన్నవాఁడ నది యెటు లైనను సంధించి తెచ్చి తద్వాదనాభ్యాసంబుతోడ నైన నిన్నెంతటివారికిని మీఱ శక్యంబు గానిగానవిద్య నుద్యోతించునట్లు చేయుదు నమ్ము మనియె నవ్వనితయు నతండు పూర్వజన్మంబున మహేశకంఠపీఠం బనుగంధర్వకుమారుం డగుట దాను నెఱుంగునది గావున నతనికి నట్టివీణె గలుగుట సంభవించునది యని మనంబునకు నరిపుచ్చుకొని సంతసిల్లెం గళాపూర్ణుండు నివ్విధంబున నవ్వనితడెందంబుకందు వాపిసౌం బ్రాసాదంబున నభిమతక్రీడల రమించె మఱునాఁ డచ్చెలువ నెచ్చెలులముచ్చటలవలనఁ గర్ణాకర్ణిక నవ్వార్త మధురలాలసచెలికత్తెలు విని యన్నెలఁత కెఱింగించిన నయ్యంగన తనమనంబున. ౨౩౭

క. గానాధికకళలకొదవలు
మాన తగం దీర్చు పతి ముదం బొనరింపం
గా నునికి కెనయె పతిఁ దమ
గానాంకుల మెచ్చఁజేయుకాంతలబ్రదుకుల్. ౨౩౮

ఆ. నాకుఁ జేఁ దలంచుకొనికోత్తరపువీణెఁ
దనకుఁ నొసఁగఁ జేసకొనియె నోర
పతిని ప్రేమ నడువఁ దెరువాటుగొట్టెని
ట్లుండవలదె జగతి నువిద యెంత. ౨౩౯

చ. అని తలపోయుచున్ జలరుహాసన యాన నొకింత పిమ్మటన్
దెలిసి గనుపట్టఁ గర్గొని రతిక్రియవేళఁ దదీయచిత్త మిం
పెస్ఁ నతఁడు కాళ్ల మీఁదఁ బడి శీఘ్రము తప్పదొసంగు లన్నిటిన్
గజపతిదారవర్గాళిమణిసంతతిఁ జేయఁ గృతప్రవీణుఁడై. ౨౮౦

గీ. ఈగతిం దనకాంతల కిరువురకును
దా నొడంబడినట్టియర్థములు రెండు
తలఁపులోపల నుండఁ దత్ప్రాణనాథ
మొక్క వేళ స్మృపాలుఁ డి ట్లూహ సేసె. ౨౮౧

సీ. అభినవకౌముది కాపీక నుయ్యన్న చో
టెఱిఁగించి పొమ్మన్న నిపుడ పోయి
తెచ్చుకొనోపుఁ బో దివ్యకామిని గాన
నైన నా కనుచితం బట్లు పనుప
దాన మత్సామర్థ్యహీనత దోఁచుఁ గా
వున నట్లుగా కేను జనులఁ దగిన
వారిఁ బంచిన విఘ్నకారు లెవ్వారు గల
రో మాన్పుకొన సమర్థులుగ వలయు

గీ. నింక నటుగాక తద్దేశ మేలుదొరకుఁ
జెప్పి పంపిన నతఁడ యూసించు నేమొ
యిన్నియును మాని యేనె దండెత్తి చనిన
నదియుఁ దన్మార్గరిపులసంపదలుఁ జేరు. ౨౮౨

వ. ఇంక మధురలాలస కోడం బడినయందియలు సాధింప దిగ్వి
జయంబునం గాని శక్యంబు గా దని తోఁచుచున్నయది యని
విచారించి తదూహాపోహార్థంబు సకలనిజకార్యభారధౌరే
యు సత్త్వదాత్మనామధేయుఁ బిలిపించి. ౨౮౩

క. లోనికి నపు డెవ్వారిని
రానీకుండంగ ద్వారరక్షుల నిడి ధా
త్రీనాథుఁ డేఁగె మంత్రవి
ధానోచితభవనమున కతండును దానున్. ౨౮౪

గీ. ఏఁగి తనతలఁపుప్రకార మెల్లఁ జెప్ప
నధిప సరిదాఁకెఁ గద నేఁటియత్న మెల్ల
నాఁడు మధురలాలసలక్షణములు చూచి
యే ననినమాట కని ప్రీతి నెసఁగె నతఁడు. ౨౮౫

గీ. అనుడు నతఁ డట్లయవు నని యపుడు నగుచు
నింక దీనికిఁ గర్తవ్య మెద్ది మనకుఁ
బదియుఁబదియునుగా నీతిపదవి నరసి
తెలియఁదగు నని యి ట్లని పలికె మఱియు. ౨౮౬

ఆ. అనఘ శ్రుతిచతుష్టయైకాధిగమ్య మై
నిపుణమంత్రిసంప్రణీత మగుచుఁ
గడు నపూర్వఫలము గావించు మంత్రంబు
యజ్ఞశీలునకు ధరాధిపతికి. ౨౮౭

క. నాకుం జూడఁగ నీతిక
ళాకలనము లల్పశౌర్యుల తెఱంగులు గా
నేకార్యమునకు వచ్చు న
నైకపదము శౌర్యబలమ యనియుం దోఁచున్. ౨౬౮

గీ. ఎచట నెపు డెద్ది చేఁబూని యెట్టివానిఁ
బ్రబలశౌర్యుండు దాఁకి పరాక్రమించు
నదియె పోరికిఁ దగుదెస మదియె సమయ
మదియె కైదువు శక్తుండు నతఁడె గెలువ. ౨౬౯

ఉ. ఆల మొనర్పఁబూనురిపు నగ్రమునం గనుఁగొన్న నోర్వ
రా,భీలపుఁదేజ మప్పుడటు బిట్టుదయించును శౌర్యశా
లికిన్, జ్వాలలు పుట్టి కూర్చుకొని వచ్చి దహించు కా
ననంబుఁ దా,తాత్కాలిక హేతిసంపదలఁ గాక పుట్టినా
డెంచి చూడఁగన్. ౨౭౦

ఉ. ఏనుఁగు శైలతుల్యత వహించియు నుందగతిత్వగోచము,
బూనుట వధ్యభావమును బొందెఁ దనుస్థితిఁ గొంచెమ
య్యుఁ బంచానన మెంతయున్ సరభసాతిశయోత్పతన ప్ర
భావముం, బూనుట ఘాతుకత్వమును బొందె జయంబులు
శౌర్యసాధ్యముల్. ౨౭౧

క. సకలకళానిపుణులు సే
వకులై కొలువఁగఁ బ్రతాపవంతుఁడు గొలిపిం

చుకొనుం గాపునఁ బోలవు
సకలకళలు నొకప్రతాపసంపదతోడన్. ౨౫౨

చ. ఇనుఁడొకచో నొకింతయుదయించినమాత్రనవిచ్చి సొప్రహా
చ్చిన పెనుచీఁకటుల్ నిరవశేషములై చని యట్లు విచ్చిపో
వనయుఁ గుశీతభానుసకళౌఘుమృజావిధి నైనఁ గాని చే
తనకుఁ గరాదెదేహికిఁ బ్రతాపకళాగుణాతి రతమ్యముల్.

చ. ఒకఁ డొకకేల వంచె సగరకోన్నతిఁ బేర్చినమేరుశైలనా
యకుఁ బెఱవేల్పులందఱుఁ జిరాశ్రయణంబున వంశలే నొ
కించుక యును బుద్ధిలో సరిసిచూడ జగంబుల నస్త్రఁ డస్త్రవసి
ద్ధికి బాధ లస్త్రవసిద్ధికిని బెల్లవుగా నిపెసూ ఫలస్థితున్.

మ. ఇది యత్యంతము దుష్కరంబు సుకరంబీకార్య మస్మోదచిం
త దగుం గొంచెపుఁగార్యక స్తృమెనసత్యంతప్రతాపాస్యాసం
దటి యొంతే విఫలంబు దాసస్త్రలసుమాసుముతాభేదము
దృఢతిస్ఫూర్జితచాపపావకునెడన్ వ్యర్థంబు గాదే కడాన్.

క. నానృప కుమారుం డుతా
హావేశం బైసయపుడు యహితులమీఁదన్
వేవేగ దండుగదలం
గావలయుం గదల నిపుడు కాలోచితమున్. ౨౫౬

చ. అన విని సత్వదాత్ముఁడు ధరాధిపుతో వినయంబు మీఱ ని
ట్లను మనుజేంద్ర నీవు గనుకల్ల నయస్థితి నేను గానసే

ర్తునె యయిన న్మనంబునకుఁ దోఁచినలాగున విన్నవింతు నీ
యనుమతిఁ జేసి నిర్భయత నాప్తుల కిచ్చక మాడవచ్చునే.

ఆ. ధరణినాథ కడుఁ బ్రతాపోజ్జ్వలం బైన
నీదు భావమునకు నాదు మృదున
యోక్తి యొకటఁ గొంత యొప్పునఁ గైకొన్న
జ్వలితఖడ్గమునకు జలముపోలె. ౨౫౮

ఆ. నృపతి నీతిపథము నీ రీఁడువాఁడు తె
ప్పను గడాకులుండు పథ్యవిధిని
విడిచియును నొకొక్కయెడ జయించుట గల
దైన నిందఁ జెందు నజయ మైన. ౨౫౯

క. నీతిపథంబున నడుచుమ
హీతలనాయకున కొక్కయె గ్గొదవినఁ దా
రాతని నిట్టట్టనరు వి
ధాతఁ దిట్టుదురు గాని ధరణిన్ లోకుల్. ౨౬౦

గీ. ఎందు నీతివిహీనుని జెందునట్టి
సిరిని దిట్టుదు రెట్లు చాఁ జేరె నతని
ననుచు భూజను లందఱు నినుముఁ గూడి
యున్నయగ్నికిఁ బెట్టు రాకుండు నెట్లు. ౨౬౧

ఉ. ఏయెడ నెంతయున్ వినుతి కెక్కునఁ గుట్టిబలంబునం దనూ
ద్భ్రాయము ఫేర్మిచేతఁ దముఁజాలఁగ మించినసామజంబుల

స్థియుత యడ్డకట్టుకొని తెచ్చి నరుల్ దమ కెక్కరింతలం
జేయుట నీతివైభవవిశేషముగాదె తలంచి చూడఁగన్.

చ. ఇమ్మెయి నాచరింపఁ దగు నీపని యీపని యిట్లొనర్ప సా
ధ్యమ్మగు నన్నయుక్తి యొకచో భువి నీతి యనంగఁ దద్వివే
కమ్ము మహాబలాఢ్యునకుఁ గా దనరాదు పురత్రయీజయా
ర్థమ్ము నగంబు చాపముగఁ దాల్చినరుద్రుఁడె సాక్షి దీనికిన్

ఆ. వింటఁ దొడిగి యేయ వెసఁ జను నెంతద
వ్వంతదవ్వు చనునె యంపకోల
దేవుఁ డైన రిత్తచే నైన నటుగాన
బలిమికంటె నీతికలిమి యన్న. ౩౬౪

ఆ. విను నృపాల సంధివిగ్రహంబులు యాన
మాసనంబు ద్వైధ మాశ్రయు మనఁ
దనరుషడ్గుణములు దగువేళ సలుప మే
లొసఁగు ననమయప్రయుక్తిఁ గీడు. ౩౬౫

ఆ. ధరణి సామభేదదానదండము లన
నాల్గుపాయము లని నామములును
లక్షణములు చెప్ప దత్త్వు లందఱు ప్రయో
గప్రకారవిదులు గలుగు టరుదు. ౩౬౬

ఆ. గోరఁ బోవ్రుపనికి గొడ్డలియును దాన
సలుపునకు గోరుబలె నృపాల

గురులఘువ్యవస్థ యెఱుఁగయని చతుష్షష్టి
యప్రయోగకరణ మనుచితంబు. ౨౬. ౭

సీ. సరిగాఁగఁ బదవు లొండొంటులకు సమపఙ్గా
సమవిపక్షునియందు సామసిద్ధియు
మూలబలంబు పెంపున దుర్గయుం బౌఱు
పేర్చు శాత్రవునందు భేదసిద్ధియు
నొందను సంధిని హేతుబలంగఁ గుఱు
చేనొప్పు రిపునందు దానసిద్ధియు
సాధునిశ్చితపరాజయుఁ డై సముద్బ
లుం డైనయరిపైని దండసిద్ధియు

గీ. సలుపవలయు ధరాతలేశ్వరుని కెన్న
బుద్ధియందు క్షయస్థానవృద్ధు లనుత్రి
వర్గము నెఱింగి పంచాంగవర్తనములఁ
దెలిసి శక్తిత్రయంబున వెలయవలయు. ౨౭

సీ. మంత్రగోపనము నేమఱుటయు దీర్ఘచిం
తయు నిరర్థకపుఁబూఁతయుఁ బ్రసాద
విరహితత్వము బుధావిజ్ఞానమును దుష్ప్ర
యోగంబు విషయానురాగభరము
ననృతంబు నాలస్యమును నాస్తికత్వంబు
నర్థంబులందు ననర్థమతియు

దీర్ఘసూత్రత్వంబు దీర్ఘరోషంబు ని
శ్చితకార్యము లాచరింపమియును

ఆ. భూమిపతికి దోషములు నివి పదునాల్గు
వీనిఁ దెలిసి నెఱయ విడువవలయుఁ
గామరోషజంబు లై మీఱినట్టిస
ప్తవ్యసనములందుఁ దగుల వలదు. ౨౧౯

క. కొలిచినవారలజీతం
బులు వేళలు దప్పకుండఁ బూర్ణముగా నీ
వలయును వారల ప్రేమము
బలము నృపాలునకు నెల్లపట్లను మిగులన్. ౨౨౦

క. ఏయేకష్టుడ లెవ్వరి
కాయాకష్టుడలు దప్ప కధిపతి ప్రజలన్
నాయమునఁ బ్రోవవలయుఁ గృ
పాయుతుఁ డై తస్కరాదిబాధ లుడుపుచున్. ౨౨౧

క. దండార్హుల దండింపమి
దండానర్హు లగువారి దండించుట యీ
రెండు నకీర్తిదములు భూ
మండలనాయకుల నిరయమగ్నులఁ జేయున్. ౨౨౨

క. ఇవి యన్నియు నిపుడు ప్రసం
గవశంబునఁ జెప్పఁబడియెఁ గాని సకలనీ

తివిధుఁడ వీ వలఘువిధి
ప్రవర్తనము నీక కలదు పార్థివముఖ్యా. ౨౭౩

ఆ. సకలదిగ్జయంబు సలిపినయట్టిమ
హాశయుని జయించి నపుడె సిద్ధ
మెల్లదిశల నీదుకీర్తి సాగుట
యైన నృపుల శాంతి యస్థిరంబు. ౨౭౪

వ. కావున నీవును జని యీనడుమ నంకురితదర్పు లగుచు నెదు
ర్పడం గడంగుగడుసుదొర లెక్కుడెక్కుడు గలరో వారి ను
క్కడంచి దిక్కుల నప్రతిహతంబుగా భవత్ప్రతాపంబు నెఱ
పుట తగినకార్యంబు చేవ యానతిచ్చినట్టు తగినపతిసమ
యం బిదియ యెట్లంటేని నీవు మధురలాలసకు సకలదిగ్భూ
ధీశశుద్ధాంతకామినీమాళిమాణిక్యనిర్మితనూపురసమర్పణం
బు శీఘ్రంబు సేయుటకుఁ బ్రతినవట్టుట చెప్పుచున్నవాఁడ
వు తాదృశమంజీరధారణకారణంబై సయూనాగీసునకు సదృ
ష్టంబు శీఘ్రం బావిర్భవం బగుచు నిన్ను సత్ప్రతిన వట్టిం
చెఁ దప్పదు దానఁ జేసి జయంబు నవశ్యలభ్యంబు యభినవ
కౌముదీప్రయోజనంబును దదానుషంగికఫలం బగుచు స
ద్ధించుట చెప్పవలద కావున నీతిచాతుర్యపూర్వకంబు దండ
యాత్ర సలుపు మని యిట్లనియె. ౨౭౫

బలములు గొంత శాత్రవునిబల్మి నడంగినపిమ్మటన్ ధనం
బులపస దండువెచ్చములఁ బొల్పఱి పోయినయట్టిపిమ్మటన్

గెలిచిన గెల్పు గెల్పెయగు నీసతిభాగ్యము సార్థమే యగున్
బలధనహాని యెంత కడుఁ గాటిల కుండును నీతిమైఁ జనన్.

శా. ఓరాజేంద్ర ప్రదక్షిణక్రమముగా యుక్తంబు దిగ్జైత్రయా
త్రారంభం బటుగాన గెల్వ మును ప్రాచ్యావాచ్యపాశ్చా
త్యులన్, నీరాష్ట్రంబున కెగ్గొనర్చుటకుఁ బార్ష్ణిగ్రాహుఁ
డివ్వేళకున్, సారోదగ్రుఁడు మాగధుం డిపుడు తత్సంధాన
మర్హాం బగున్. ౨౭౭

వ. అని విన్నవించిన. ౨౭౮

శా. సారప్రస్ఫురితాంగపంచకలసత్సంధ్యాదిషాడ్గుణ్యవి
స్తారోద్యత్సచివైకమత్యకృతమంత్రప్రక్రియానిర్ణిరో
ధారూఢాయతశక్తియుగ్మభృతరాజ్యశ్రీపరిభ్రాజితా
ధారుస్ఫూర్తికళావిరాజితసమస్తక్షోణిభృత్పూజితా. ౨౭౯

క. బంధురభేరీభూరిధ
ణంధణరవచలితవలయనగధాతురజో
బంధుత్వప్రత్యుద్గమ
సంధుక్షితదోఃప్రతాపశౌర్యకలాపా. ౨౮౦

మాలి. గురుతరజయధాటీఘోటకస్తోమచంచ
త్ఖురపుటదళితక్ష్మాసాంద్రధూళిధూమ్యావలాయు

త్పరనృపమఃకౌఘా ధర్మవిధ్వంసితాఘా
నరవినుతచరిత్రా నారభూపాలపౌత్త్రా. ౨౮౧

గద్య. ఇది నిఖిలసూరిలోకాంగీకారతరంగితకవిత్వవైభవపింగళి
యమరనార్యతనూభవసౌజన్యజేయసూరయనామ
ధేయప్రణీతంబైనకళాపూర్ణోదయం బను
మహాకావ్యంబునందు
సప్తమాశ్వాసము.

కళాపూర్ణోదయము

అష్టమాశ్వాసము.

శ్రీలాకీర్తిసతీసమ
లాలనశీలనగుణాచలద్గ్రామణ్యా
శీలితపుణ్యజయత్కర
వాలా నంద్యాలకృష్ణమనూభూపాలా. ౧

ఆ. అవధరింపు మమ్మహామాత్యవరునీతి
సరణి విని కరంబు సంతసిల్లి
యిద్ధతేజుఁ డానరేంద్రుఁ డిప్పటికిని
మగధరాజుసంధి దగునటనుచు. ౨

ఉ. ఆనరపాలుపాలికి షడంతరరాతిజయంబుకల్మియున్
మానగుణంబు నాప్తతయు మాటలనేరుపు ధైర్యముం బరా
స్థానజనానురంజనసుదక్షతయున్ వినయోన్నతి స్థలా
నూనవివేకముం గలనయోన్నతు నంపెను రాయబారిగాన్.

సీ. ఆరాయబారియు నగ్రసంప్రేషిత
జనులచే మగధేశ్వరుని పురోహి
తప్రధానాదులఁ దగుసామదానాది
వర్తనంబుల వశంవదులఁ జేసి

యతిగౌరవప్రవేశితుఁ డై సభాస్థలిఁ
    దద్విభుఁ బ్రశ్నోచితంబు గాఁగ
దేశకాలాదివార్తాశంసనము నిజే
    శ్వరుమహిమశ్వనుల్ జరగ నడపి

గీ. దాన నౌరికి మానంబు దఱుఁగకుండఁ
గడను దద్గుణస్తుతిఁ జేసి కలయు నాడి
మఱియుఁ గలనీతిపటిమ నాత్మప్రభునకు
నతనికిని దాను సంధాన మమరఁ జేసె. ౪

చ. అనుపమనీతిశౌర్యనిధి యంగనమీరమణుండు నర్థావ
ర్తనముఁ జాల యంత్రధనధాన్యబలప్రముఖంబులందు నెం
దను గొద లేకయుండ గడిదుర్గములుం దనరాజధానియున్
ఘనపరిరక్షణక్రియఁ దనర్పఁగఁ జేసె దృఢప్రయత్నుఁ డై.

క. తనబలనాథుల కందఱ
కును జెప్పించెను గరంబుగొరెఁ బ్రయాణం
బని వారలు నుత్సాహము
దనరఁగఁ జాటించి రపుడు తమపాళెములన్. ౬

ఉ. అంబుజమిత్త్రుఁ డంత నపరాంబుధి డాయఁగఁ బోయె నాత్మ
బింబము బపు డంతకంతకుఁ గ్రమప్రభవన్నికటత్వతారత
మ్యంబున సంక్రమించుతదుదంచితవిద్రుమరాగవీచిశై
త్యంబునుబోలె రక్తిమము తద్దయుఁబూనఁగ వేఁడిమాసఁగన్

ఉ. కాలకృషీవలుండు గడఁకం బరిణత్యరుణాతపచ్ఛటా
శాలిచయంబు గోసి పెలుచం బస మాయు మనున్న వాఁడు
గాఁ, బోలును ఘస్రగా సన నభోమణిమండల మంతకంతకుం
జాలవిశాల మై చరమశైలము చేర్పన నొప్పెఁ జూడ్కికిన్.

ఉ. కాలకలాదుఁ డొండ యనుగాం దన రేణుప్రపత్యగాశ నాఁ
గ్రాలెడు క్రోవిఁ గూర్చి కరఁగంగఁ బ్రవర్ధన మొందుజాళువా
మేలిమి పూదెనాఁ బోలు పుమీఁతె నిచుం డది గాఁక యార్పఁ
గీలాలనిమజ్జితం బయి పలాగునఁ గ్రుంకెను బశ్చిమాంబుధిన్

చ. పడిఁ దనుఁ బాఁచఁగా దఱుముపాసరకర్ణకు చేతిఘాసుఁ డ
న్పడిద పుసుంగు మూర్ఛ కడుఁ బేర్చుచు రోదసి వేఁడపంటచే
నుడుగక చొచ్చు రే యరువనోద్ధతహస్తముగంబుసందు
నొ, ప్పెసుమదబిందుబృంద మనఁ బెం పెసఁగెం గడసంజ
చూడ్కికిన్. ౧౦

ఉ. కేశవుఁ డవ్విరాత్రినుప్రకృష్ణసమున్నఖ్య వహింపఁ జేసనో
యీశుఁడు మూర్తి లెన్మిదియు నేరికతోలునఁ గప్పెనో స
మస్తాశలుఁ గూడి వృత్రదనుజాధిపభూమికఁ దాల్చెనో య
నం, బేశలతాం దమఃపటలి పేర్చె సమస్తముఁ గప్పె నంతటన్.

గీ. నింగి యని యెడిప్రశస్తిచేనికిని గత్తి
బలి యిడి రసంగ నెఱసంజ తోలుత నమరఁ

దళుచుగా దాన విలసిన మెఱుఁగుఁ బ్రత్తి
విప్పినాఁ జుక్క లెంతయు నుల్లసిల్లె. ౧౨

చ. అరయఁగ నూర్ధ్వలోకము ప్రభాకమయంబ యసంశయంబు
గా, నరుదుగ నెంతయుం బ్రకటమై యదిగో గగనంపుఁ బ్రాంత
చప్పరము సుధీవ్రజంబున విభాసిలుచున్నది యంచుఁ జూ
పరుల్ గరము కుతూహలంబు మెయిఁ గన్గొనఁగాఁ దనరా
రెఁ దారకల్. ౧౩

గీ. అంత నమరాధినాథుగృహాంగణమునఁ
జాల గందపుఁగలయంపిఁ జల్లి రనఁగఁ
దూర్పు తెలుపయ్యె నంత నందును దదీయ
గజము నిల్పిరో యన సుధాకరుఁడు దోఁచె. ౧౪

గీ. కాల మనుకువిందుఁడు చంద్రికాపటంబు
నేయఁ బన్నినమగ్గ మొకో యనంగ
నవమయూఖాళి గొనసాగి మిన్నుల నొప్పె
విధుఁ డమరె వానిగృహాభిత్తివివర మనఁగ. ౧౫

ఆ. వెల్లమదుఁగుఁగోఁక విచ్చినరీతిఁ బా
లారఁబోసినట్టియందముగను
బిండి చల్లినట్లు పండువెన్నెలలు గా
యంగఁ దొడఁగెఁ జెలువ మమర నంత. ౧౬

మ. కలయన్ లోకములందుఁ బర్విసతమఃకాలుష్యముం జంద్రి
కా, ఖ్యలసత్సత్వగుణప్రకర్షమునఁ బ్రక్షాళించుచుం దద్ద
యుఁ, బొలుపొందెన్ ద్విజరాజమండలము పెంపుల్మీఱ
నాకాశ్కాచో, జలదం బుండెను మీఁదమీఁద భవదోష
ప్రక్రియం బర్వఁగన్. ౧౭

ఉ. ఇట్టిటు యామినీరమణుఁ డేఁచఁగ నెప్పటిలీలఁ జాలఁ జూ
పట్టమిఁ జూచి శ్రీ నెలవు పద్మినిఁ గైకొన కప్పు డక్కటా
గట్టిగఁ దత్ప్రియాళితతి కైరవిణిన్ వెసఁ జేరె రాజు చే
పట్టినవారు దేవు లనుపల్కు యథార్థము చర్చ సేయఁగన్

సీ. కొనుఁ డివే విరులన్నఁ గొననేల మిముఁ జూడ
మరుఁడు రువ్వెను విరుల్ విరివి ననుచు
నీవట్టిమాటలకా వచ్చుటన్న న
ట్లేమి రా మిది వెల యింద మనుచు
నిపుడు మీకిష్టంబు లిం చెవ్వ యనిన నా
కప్పి డాఁచినగుచ్ఛకములె యనుచు
నివి చెల్ల కవి యమ్మెడివి కావు తలుఁ డన్న
నెఱుఁగుదు మిపు డంట మేము ననుచు

గీ. బైటివాని నోల్లక తడిపావడలను
బొదివి పెట్టినయవి దివఁ బోపునట్టి
యువజనులదంటమాటల కొప్పి నగుచుఁ
బుష్పలావిక లమ్మిరి పువ్వు లపుడు. ౧౯

వ. అట్టిసమయంబునఁ బట్టణంబునం గలదండనాయకు లంద ఱుం దమయేలికజయప్రయాణంబునకుం దగుసన్నాహం బున నాయత్తపడుచుండిరి కళాపూర్ణుండు నభినవకౌముది మందిరంబున కఱిగి యయ్యోగుఁబోఁడితోడ నోకమలవదన నీకు నొడఁబడినవీణియ సాధించుటకు దిగ్విజయంబు బొసర్చు నంతవలసె నేఁటివేకువఁ దత్ప్రయాణం బని యెఱింగించి మ ధురలాలసపాలికిం జని యాకంజవదనతో. ౨౦

క. నీనూపురంబుమణులకు
నై నిఖిలదిగంతవిజయయాత్ర యొసర్పం
గా నెల్లి మంచిదివసం
బో నెలఁతుక యనుచుఁ జెప్పి యోగి సలరించెన్. ౨౧

వ. అంత. ౨౨

చ. తమతమయంగనల్ గరము తత్పరతన్ బిగియించుకౌఁగిళుల్
గమనపువేడ్క నించుకయుఁ గైకొన కెప్పుడు నెల్లవాఱలు స
త్తమకము మానసంబులను దాల్చుచు మాటికి నెల్లవారు
సంభ్రమమునఁ దూర్పు చూడఁ గడు భాసిలె నాఁటి
త్రియామ మిక్కిలిన్. ౨౩

సీ. సమకాంతిఁ జదలఁ దోఁచనినీలిగవ్రుసెన
సిడిమ్రాఁకుతుద నిడ్డపడగ విధుఁడు

వలసినప్పుడు దాని వ్రాల్చుటకై కట్టి
 పట్టెపగ్గములు దీర్ఘాంశులతలు
రతిరాజు సిరిమెచ్చ రజనికాళికి సిడి
 యాడుకోకిలభటుఁ డంకశోభ
యతనిమీఁద వసంతమాడుకప్రపుధూళి
 చంద్రిక విరులు నక్షత్రసమితి

గీ. యారజనికాళి యెందేని యరుగఁ దలఁచు
టెఱిఁగి వ్రాల్పించుచున్నవాఁ డేమొ యిప్పు
డతఁడు తలసిడికొమ్మ నా నంతకంత
కోలిఁ జంద్రుండు పడమట వ్రాలఁజొచ్చె. ౨౮

గీ. కోడి తపతప ఱెక్కలు గొట్టుకొనుచుఁ
గూయుక్రమ మొప్పమీఱె వేకువ యనియెడు
కనుమ గట్టి వధూమానధనము దోఁచు
నసమశరుఁడు తప్పటఁ గొట్టి యార్చె ననఁగ. ౨౯

ఉ. పారదబద్ధస్ఫటికపాకపరీక్ష గొనంగఁ జంద్రికా
క్షీరమునంచుసన్ సమయసిద్ధుఁడు పెట్టె ననంగఁ జాల నొ
ప్పారెను వేగుచుక్క యదియంటినచోటు సువర్ణమయ్యెనో
నా రమణీయమైనయరుణద్యుతిఁ దద్దయుఁదూర్పుశోభిలెన్

చ. హిమకరుఁ డప్పు డొప్పెఁ బ్రణయించి తుషావృతి నిడ్డగార్హ
పత్యముక్రియ దక్షిణాగ్నిగతిఁ దాల్చె నగస్త్యుఁ డనూరుదీప్తి

స్రాం, పమరె సముల్లసద్ద్యుతియుతాహవనీయము నాఁగ నొ
క్క-చో, నుముకలబూది చిందినదియో యనఁ జిల్లరచుక్క-
లుండఁగన్. ౨౭

వ. అంత. ౨౮

సీ. సమయవ్యతిక్రమశంకాససంరంభ
జాగ్రదుత్థితసర్వజనచయంబు
రథ్యకేతనముఖ్యరథకార్యఘటనాది
సంభ్రమాకులసూతసంచయంబు
ఘంటాకుథాప్రముఖద్విపసన్నాహ
భూరితరత్వరాధోరణంబుఁ
బల్యయనఖలీనబంధాది సైంధవ
కల్పనాలోలాశ్వికవ్రజంబుఁ

గీ. దక్రదధ్యుపదంశాదివిక్రయకర
భామినీహూతివాచాటభటకదంబ
సమవలంబితభోజనసచాపలంబు
నగుచు నవ్వేళఁ దనరె నన్నగర మంత. ౨౯

సీ పొందుగా నందలంబులు పల్లకీలు ద
క్షత నాయితము సేయు శైబికులును
దగువాహనముల నంతఃపురకాంతల
నిడి దిడ్డు వైపించు హెగ్గడులును

ద్రోవఁ బాఁజులఁ బెట్టి తోలుతగాఁ దమతమ
మొనల నస్పృశ్యచమూపతులును
నష్ట్రినామీశకటోత్కటాళివాహిని
ఘర్మమేచక లసుభాసదులును

ఆ. గరము సంభ్రమింప ఘనతర మైనత
తక్కలకలంబు లపుడు పొలుపుమీఱఁ
గైరవప్రియోదయారంభఘూర్ణమా
నార్ణవారవంబు ననుకరించె. ౩౦

సీ. ప్రస్థానసముచితబ్రహ్మమంత్రముల భూ
గీర్వాణపంక్తు లాశీర్వదింప
జయజయదేవ యన్శబ్దజృంభణముతో
బిరుదావళులు వందిమాగధులు చదువ
వేత్రహస్తులు పేళ్లు వినిపించి చూప సా
మంతభూనాథు లంతంత మ్రొక్కఁ
బట్టపేనుఁగుఁ బైఁడిపల్లకిఁ జేజీని
దగ నాయితము సేసి దండఁ బెట్ట

గీ. చైత్రభేరీధణంధణశబ్దమహిమఁ
గరము ఘూర్ణిల్లి దిక్కులు గ్రక్కదలఁగ
లలితగుణయుక్త మగుశుభలగ్నవేళఁ
దనదుభవనంబు వెడలె భూతలవిభుండు. ౩౧

క. క్షాత్త్రేశుఁ గుసుమ వెడలి యత
డుత్తుంగ నెక్కి దిగ్జయోత్సాహంబులా
సోత్తుంగనకాహళికా
తుత్తుంభధ్వనులు పొరిఁబొరిఁ గ్రాలఁగ నడచెన్. ౩౭

చ. లసదురుతర కేతుఘాతఘనకూటము లైనమహాగజంబులున్
జరదవనీధరేంద్రముల చాడ్పున నొప్పెడు సింధురంబులున్
మరుదవమాననాచతురమస్ఫుట వేగము లైన వాజులున్
వరభటసంచయంబుఁ గొలువన్ వెడలెం బురినుండి యాతఁడున్

వ. అప్పుడు. ౩౮

సీ. మిళితభూగగనాంతములసందు విచ్చినఁ
గాన్పించుబ్రహ్మాండకాంతి యనఁగ
దిశ లెన్నుచో నిది పూర్వదిశ యని బ్రహ్మ స
ల్పినయట్టి మొదలిటెక్క యనఁగ
నుదయాచలాధీశు నుత్తమాంగంబున
భాసిల్లుమాణిక్యపాగ యనఁగ
గగనాఖ్యవనసమృద్ధప్రకాండోదగ్ర
భ్రాజితం బగుపక్వఫల మనంగఁ

గీ. దారకాభక్త చంద్రికాక్షీరభోజ
నాంతమునఁ బూర్వసంధ్యయ నాఁగ నంత నొంది

లీలఁ జేర్చెనపసిఁడిపళ్ళెరి మనంగఁ
ధరణి విశ్వంబు గాన్పించె వసుసతోడ. ౩౬

వ. ఇవ్విధంబున సూర్యోదయంబు సకలజనమనోరంజకం బగు
చు నొప్పె నయ్యంత. ౩౭

చ. శిళశిళ నాయుధప్రతతిచిత్రానము గ్రమ్మఁగఁ జాల నొప్పుచు
న్వేలువనసేవలం బురముహీధులు సన్మణిసౌధకోటితోఁ
బోలు పెసంగెన్ ఘనేశసుచిప్రాగధగద్ధగితాంబుసారి.పి
విలసితపుష్పితోపవనవీథులుఁబోలె సురాళిఁగూడికొనిన్.

క. అంతటఁ బ్రాకారద్వా
రాంతము సమ్మర్ద మెసఁగ నత్యంతాయు
ష్మంతులముగ రా యనుచును
సంతసమునఁ గడచి గోపురజను లాడికొనన్. ౩౮

సీ. ఇవ్విధంబున గ్రముకకంఠోత్తర పురద్వారంబు సర్గమించి తి
ద్బలంబులు నడచు నప్పుడు. ౩౯

గీ. ఎంతదప్పులవస్తువు నెదుటఁ గాన
నైన ప్రథమని మేషంబునందుఁ దకర
బోని నంతన కడచురథవ్రజంబు
వేగమునఁ జేసి రథికులు వెఱఁగుపడుచుం. ౪౦

క. తురగప్రచారమును గుం
జరమదముఁ బరస్పరాతిశయభావగుణ

స్ఫురణము నణఁప నపంకము
పరజనమ్ము నగుచు మార్గ మప్పుడింపొసఁగెన్. ౮౧

సీ. జల్లులతోడి పెన్పల్లెంబు లెగనెత్తి
పట్టుమఁ బేరెములాడువారు
మెఱుఁగులు సూడుకాల మెఱుఁగులిడ్లు గొలుపంగఁ
జేకటారుల బయల్ చిమ్ముచువారు
బెడిదంపుటరిగెలు బిఱబిఱాఁ ద్రిప్పుచు
వడిఁ బెల్లు మొఱములు నైచువారు
సెగ నిండఁ దిగిచి నల్లైనలకుఁ బాట్లకో
లలు సూపి పల్లటీల్ దాఁటువారు

గీ. నొండొరులకల కఠముఖ మూసనుబ్బువారు
గడలు చాపుచు వేడుకకల్యమునను
జెలఁగి తమదొరలకు నింపు సలుపువారు
నగుచు వీరభటుల్ మించి రతిశయమున. ౮౨

గీ. మునుపుగా నేఁగి యనిమిగొల్లెనలు వన్ని
త్రోవ నెక్కడెక్కడ నేమి కావలసిన
నట్టిభక్ష్యభోజ్యాదులయమ్మకములఁ
దనియఁ జేసిరి వణిజులు తద్బలముల. ౮౩

చ. వలసినచోట నెల్ల నభివాంఛితవస్తుచయంబు గల్గుటన్
బలనలు దారు సాంద్రవరణంబుల నొప్పెడుపల్లకీలఁ బోఁ

గలుగుట నర్థవంతులకు గట్టిగ నాన్నృపుదండయాత్ర యుం
పలరఁగఁ జేసెఁ బట్టణమునట్ల యనర్గళభోగహేతువై. ౪౪

చ. అలఘుబలప్రతాపయుతుఁడై యతఁడమ్మెయివచ్చుదండువా
ర్తలు వినుచుం దదగ్రదిశరాజులుగొందఱు ముక్తమార్గులై
వలసలుపోవువారుఁ దగువస్తువు లప్పన పంపువారుఁ గే
వలవినయంబుతోఁ గొలుచువారును నైరి యథోచితస్థితిన్.

వ. అంత. ౪౫

సీ. సకలసౌభాగ్యలక్షణధన్య యైనట్టి
మధురలాలసకు నత్యధికపుణ్య
విభవకు జగదేకవీరపత్నికి సందె
లఖిలదిగ్దేశధరాధిపతుల
పట్టపుదేవులు భరియించుమహాళిర
త్నములఁ జేయింపఁ దన్నాథుప్రతిన
యేతదర్థంబు దంపతి తా నిదె యమ్మ
హారాజు వచ్చె మీయర్థములను

గీ. ప్రాణముల నిల్పుకొనుఁడింక రాజులార
మొనరు గాఁ దగ దిష్టంబు లిచ్చి యనిపి
యనుచుఁ దనపత్త్రికలు సత్వదాత్ముఁ డనిపె
నరపతుల కెల్లఁ గొండఱు నడచి రట్లు. ౪౬

క. ఇత్తెఱఁగునఁ దగఁ గానుక
పుత్తెంచినన్నృపులనెల్లఁ బ్రోచుచు నారా
జోత్తముఁడు చని పరాక్రమ
వృత్తిని మత్తిలినగాడవిభుసై విడిసెన్. ౭౮

చ. విడిసిన నల్గి గాడపృథివీతలనాథుఁడు క్రోధదీప్తుఁడై
బెడిదపులీలఁ బేర్చుఘనభీషణసేనలతోఁ బురంబు వె
వెడలి పరాక్రమించెఁ దనవిక్రమసంపద కోహటించి య
ల్గడల నరాతిసైనికనికాయము బిట్టు గలంగి పాఱఁగన్. ౭౯

వ. అట్టిసమయంబునఁ గళాపూర్ణుండు. ౮౦

క. తనదుగుడారముదాఁకను
గనుకని తలఁగఁబడి వచ్చుఘననిజసేనం
గనుఁగొని యోడకుఁ డోడకుఁ
డనుచుం గాడవిభుఁ డనికి సఱమె నె యనుచున్. ౮౧

క. కానుకలు గొనుచు నిటం బోడ
గానఁగ వచ్చునో యటంచుఁ గడుఁ దెగఁ దనసై
నే నిందాఁకం గటకట
యీనేఁటి దన కున్న నడఁతు నిప్పుడ యనుచున్. ౮౨

వ. పరిసరవర్తులం గనుంగొని. ౮౩

శా. తేజిం బల్లము కట్టి కూడఁగ వెసం దెం డంచు మత్సేనలన్
రాజన్యోత్కరముం గలంచి పోఁగలఁడె తాఁ బ్రాణంబుతో నంచు
మ్మాత్తైజిత్ప్రౌఢిఁ గణింపఁడె ట్లనుచు నేదీయః కృపాణం బతి
భ్రాజిష్ణుద్యుతిగా నొఱం దిగుచుచుం బ్రస్ఫీతసంరంభుఁడై.

వ. దంభప్రసంగంబు వెలువడి పగఱ కభిముఖంబుగాఁ జనుచుండ.

ఉ. సాహిణి యంతఁ గూడ రభసంబునఁ దెచ్చె సమిద్ధయుద్ధస
న్నాహము జిత్రసత్త్వజవసత్త్వక్రమౌర్యము ఘోటకప్రభా
షోహము రోషభీషణవిఘోషితహేషితభీషితాహిత
వ్యూహము భూరిభూషణసముజ్జ్వలదేహము నొక్కవాహ
మున్. ౧౬

ఉ. తెచ్చిన నెక్కె నవ్వసుమతీధవుఁ డాతనిపూనిక్కఁ జూచి యు
ద్యచ్చతురంగవాహినులు దారుఁ దదీయబలాధినాయకు
ల్వచ్చిసశౌర్యసాహససమృద్ధుల నొండొరు మీఱి జేని కి
న్మెచ్చొసఁగించు మవ్వడి సమిత్త్రిబలంబులఁ దాఁకి రంతటన్

ఉ. అత్తఱిఁ దద్బలంబు నిబిడౌఘముల న్నలుమూడి వైచె ను
వ్వెత్తుగఁ జుట్టుముట్టుకొని యోఁకెల డొంకెసలం గటార్లబ
ల్లెత్తుల సత్తలంబులను బైదువు పక్కెర జోడు కాలు గే
డ్గిత్తుక డాక్కప్రకక చెవి కొమ్ముని యేర్పడకుండునట్లుగన్

ఉ. ఈడితశక్తి నంగజగతీశ్వరుసైనికు లిట్లు చెండు బెం
డాడఁగ నాత్మసైనికచయంబు కకావికలై కలంగి యు

ప్రీడతఁ బాఱఁజొచ్చుటయు నీఁకను గాఁడభరాతలేశ్వరుం
డోడకుఁ డోడకుం డని పటూక్తులచే నిజసేన నిల్పుచున్.

చ. కడువడి మీఱఁ దాఁ దొలుతగా రథము న్బఱపించి ఘోరగ
ఫుం, బిడుగులువోనితూపు లరిబృందముపైఁ బరఁగించె నా
తనిం, గడచి తదీయసేనలును గ్రమ్మె నరాతులమీఁద సా
హసం, బడరఁగఁ జేఁపచే ద్రిగిచినట్లు సమస్తము నొక్క
మొత్తమై. ౬౧

క. ఆకఠినపుఁగోల్తలకుం
గాక కలంగఁబడి నాల్గుగడలకు విచ్చెం
జీకాకుపడుచు నంగమ
హీకాంతుని సేన లెల్ల నెంతయు భీతిన్. ౬౧

ఉ. ఆకరణిన్ గలంగి చనునట్టిబలంబును హాసభాసురా
లోకములం గనుంగొనుచు లోకజనస్తుతుఁ డంగభర్తయు
గ్రాకృతితో విపక్షనిచయంబుపయిం గదలించె సర్వమున్
భీకరలీల వాలు జళిపించుచుఁ గెంపువహించుచూడ్కితోన్

వ. అప్పుడు. ౬౩

చ. హయమునదల్చి థే యనుచు నాజికిఁదోలుట యొండు దోఁ
చె న,వ్యయరయశక్తినంత మఱి వచ్చినత్రోవయుఁబోయిన
ట్టిత్రో,వయు నొకటం గనంబడద వాడలు వాడలుగా సతం
డసి,క్రియలనుజక్కఁ జేసినహరిదిరదాదులచేతఁదగ్గఁగన్

ఉ. ఇక్క [illegible] గడంగి [illegible] తఁ డెంతయు మిక్కిలి సక్క [illegible]
[illegible] జక్కు సెయఁగడునోటమితో హతశేష సైన్యముల్
గ్రక్కున విచ్చి [illegible] వెనుకన్మఱుమానిసి లేక యమ్మఁగాఁ
[illegible] లెపగఁ [illegible] నిజాధిపుఁ [illegible] టెఁ జిక్కఁగన్

శా. [illegible] నొంటెఁ జిక్కినిజకార్యజ్ఞుండు శిక్షించి [illegible]
త్రా [illegible] నాయకుఁడు [illegible] ద్యుద్ఘోటకారోహణి
[illegible] తుర్యధురంధ [illegible] డనుచు ఖడ్గాఖడ్గిసంగ్రామ [illegible]
[illegible] డని ప్రస్తుతు ల్గనినవాఁ డత్యంతశౌర్యంబునన్

క. తురగారోహణమున [illegible]
కర [illegible] నొప్ప [illegible] గి నిజే
శ్వ [illegible] కు [illegible] బై [illegible]
ర్వ్య [illegible] సమూతో [illegible] గ [illegible] నెరిరించెన్. ౬౭

సీ. త్రో [illegible] నకను [illegible] దమవారి
సన్న వెంబడిగ నశ్వములు మెలఁగ
నొ [illegible] టెఁ గొట్టు [illegible] ఖండాలు ఖంగుఖం
గున [illegible] పెనుమినుఁగులు గ్రక్క
నొక [illegible] సూటి వేఱొకచోటు వడి వేయు
పూన్పు [illegible] చ్చురికలఁ బొల్లువోవ
నెన్న [illegible] తక్కువ లెందు నించుకయుఁ గ
ల్గక [illegible] కీలన తసర్ప

గీ. వరణరణకౌతుకాకులస్వర్గయువతి
జనకటాక్షనిరీక్షానుసరణవశత
నిద్ధకౌక్షేయకద్యుతు లినుమడింపఁ
బోరి రప్పుడు వార లద్భుతముగాఁగ. ౬౮

క. ఆయెడ యాత్రాచంగుని
మాయాయుద్ధముఁ జూచి మొత్తమై గౌడమహీ
నాయకుదండకు విజయా
శాయత్తతఁ దిరుగఁ జేరె నతనిబలంబుల్. ౬౯

సీ. అమ్మహాయుద్ధంబు నట్లు ఘోరతఁ బ్రవ
ర్తిలఁ గళాపూర్ణుండు తీవ్రగతిని
గడుఁ జిత్రహస్తలాఘవముఁ జూపుచును ద
త్ప్రైషిలోపల నాత్మరక్షయందు
నించు కేమఱుట దోఁపించి వ్రేటున కాస
యిచ్చిన వేయ వాఁ డెత్తినట్టి
బలువాలు నారౌతు పల్లంబు నశ్వంబు
నెనిమిదితునుకలై యిలఁ బడంగ

గీ. వ్రేసె నేటవాలుగ నొక్కవ్రేటునన గ
భీరరయమున నసిధారఁ బెడమరల్చి
కలన వేటాఱుతునియలు గాఁగ వ్రేయు
బిరుదురౌతులవార్తలు బెండుపడఁగ. ౭౦

వ. అప్పు డాకాశంబుననుండి విలోకించు నాకలోకనివాసు లా కళాపూర్ణునిభుజశక్తిశౌర్యసాహసహస్తలాఘవంబులకు న ద్భుతంబు నొందుచుఁ దమలోన. 20

ఉ. వ్రేటున కెత్తినట్టిప్రతివీరునికత్తికి నొడ్డుకొంట యొ
చ్చోటను గల్గినట్టిది యశోధనుఁ డీఘనుఁ డివ్విచిత్రగో
పాటవ మెంత సమ్మనొకొ వైరి నిజాయుధ మెత్తివేసెఁ దా
వ్రేటిరునాల్గుతునకలుగ వ్రేయుచలంబుఫలంబునొందఁగన్

వ. అని కొనియాడి రట్టిసమయంబున. 23

క. సంగరకేళీ సతండీ
భంగిని విహరింప గౌడపతి సేనయుఁ దా
నుం దలఁగి పాఱె రేఁగులు
దంగెళ్లుగఁ ద్రొక్కికొనుచుఁ దద్దయు భీతిన్. 24

వ. ఇవ్విధంబునఁ బలాయనంబు నొంది యతండు నిజపట్టణంబు సొచ్చెఁ గళాపూర్ణుండును బ్రచండతరసింహనాదబంధురజ యదుందుభిధణంధణఘోషణభీషణం బగుసేనయుం దాను ను నతని వెనుకొని చని యతిరయంబునఁ బురంబుఁ జొర నురువణించినఁ దద్రక్షకులు తమకపడుచు గవనులు మూ యించి దంచనంబులుఁ బిరంగులు జబురుజంగులుఁ దుపాకు లు మొదలైనసాధనంబుల ముమ్మరమ్ముతోఁ గ్రమ్ముకొని కొమ్మకొమ్మకుఁ బెక్కండ్రుగా నుక్కుమిగిలి లెక్కకు నెక్కు

డగుచు విక్రమాటోపంబున గొంటు బలసికొనుటయుఁ గట
క భ్రుకుటీవికటితముఖుం డగుచు సత్వరంబుగ దనుకళా
పూర్ణుని ప్రెగ్గడ దమ మొగ్గరంబు నగ్గలిక ... ...
డగ్గఱించినఁ దదుగ్రతకుం గాక చేసాకుపడు ప్రజ లగలు
వారించుచు గౌడపతి వివిధోపాయసంపూర్ణ ...
రంబు వెడలి యాకళాపూర్ణమహారాజుఁ గని కొల్చి వియత్స
దయ వడసె నివ్విధంబున దుర్వారదోర్వీర్యభవగర్వంబున
నాయుర్వీవల్లభుండు సర్వాల నడచి గడుసుదనంబున బసను
మెం డొడ్డినయొడ్డనిపై బలంబుల విడియించె నప్పుడు. 262

క. చతురంగబలోన్నతిసం
భృతగర్వత నెదురు పోజుఁ బెట్టు నత ...
ద్ధతవీరరసాతిస్ఫూ
ర్జిత మగురణ మప్పు డుభయ సేనలకయ్యెన్. 263

వ. అంత. 264

ఉ. దుష్టునఁ గొంతసేపు సది దుర్దమర ... చే నడ ... వ
ర్పమ్మునఁ గొంతసేపు సది పంచినపేరలుతం గలంగి క్రో
ధమ్మునఁ గొంతసేపు సది తద్విషయాంతహాతిం ... గ
ర్వమ్మునఁ గొంతసేపుఁ బరువాసి గణింపక ... పొసల్

ఉ. అట్టియెడన్ సమగ్రబలుఁ డంగవిభుండు చరస్మయ ప్రదానఁ
బట్టగుచుం గడు న్మైజయుపట్టపు ... సెక్కి ... కి ...

బెట్టిదపుంగడంకఁ గరిబృందముతో బలనాయకుల్ దనుం
జట్టిగఁ గొల్చి రాఁ దనరుచు న్నడిచెం బ్రతిపక్షసేనపై. ౭౯

ఉ. అప్పుడు పెట్టి యుత్కలధరాధిపునాజ్ఞను దద్గజేంద్రముల్
చెప్ప నశక్యమైనమదజృంభణలీల పెలిర్పఁ బోరె నే
ర్పొప్పఁగ శాత్రవద్విరదయూథముతోడను జూడ మెట్టి
చో, నెప్పుడు నిట్టిబెట్టిదపుఁ జేనికపోరని మెచ్చఁ జూపరుల్

సీ. ఎడనెడ వడిఁ గూడి సుడిరీతిఁ దిరుగుచుఁ
దలపడి దర్పంబుఁ దెలుపునవియు
వెనువెనుకకు కొక్కింత చని యొక్కటొక్కటి
దంతముల్ ఘట్టిల్లఁ దాఁకునవియు
పడి బాయక బల్విడి నంటఁ గదుముచు
సఘట్టిల్లు వడిఁ గ్రోవులాడునవియు
నాగవంతు లన్యోన్యమస్తకములై కూలినఁ
బూఁపు తప్పక యల్కఁ బోరునవియు

గీ. నగుచు నప్పు డగ్గజేంద్రంబు లతిశయిల్లె
దంతఘట్టనవిస్ఫురధ్ధ్వానములను
జటులఘంటాఘణాఘణశబ్దములను
గర్జఘీంకారములను దిక్తటము లదర. ౮౧

క. ఆవేళ వంగపతిభుజదం
తావళము ముట్టవడిని దిరిగి తాఁకినఁ బ్రతిదం

తావళము లెల్ల వెలికిల
మావంతులు గ్రిందుగాఁగ మహిపైఁ ద్రెళ్ళన్. ౮౨

వ. అపుడు నిజగజేంద్రంబు సత్తువఁ బఱపి నుఱిపించుక్రమమున కంఠోత్తరపురాధీశునియాటోపవిజృంభణంబునఁ గలంగి, బహునిజసైన్యంబుదైన్యంబు వారించుచు ఘోరాకారం బైన వారణంబు నారోహణంబు చేసి యుత్కళాధీశ్వరుం డకుం డిందీవరుని మారొడ్డని యక్కజం బైనసత్త్రమంబు నెఱపె నట్టిసమయంబున. ౮౩

మ. సమవృత్తిన్ జవసత్త్వముల్ నెఱపుచున్ సవ్యాపసవ్యక్రమభ్రమణం బొప్పఁ దటాలునం దలపడున్ బల్గాలు సుండాప్రకాండము లొండొంటిఁ బెసంచుఘీంకృతిమహానాదంబు రోదోంతరాళము ఘూర్ణిల్లఁగఁ జేయు సమ్మదకరు ల్సంరంభఘోరంబు లై. ౮౪

వ. ఇత్తెఱంగున నత్యంత ఘోరంబుగా సవ్యాపరణంబు లవారణీయసారంబు లై పోరుచుండ నంతటఁ గళాపూర్ణుండు. ౮౫

క. ఎడనెడఁ దలపడుచో వడిఁ
గుడియెడమలఁ దిరుగునేనుఁగులపిఱుఁదులు నే
ర్పడునట్టిక్షణములోనన
పెడమరలి విపక్షుపెనుక బిట్టుఱికె వెసన్. ౮౬

క. ఊఱుకుచు నె కరిసముష్టిన్
నెఱిచెడ నడిపెపు వాడిచి నిజభుజముల నే
ర్తెఱ మెఱయ వానిసంధులు
బిఱుసున వెస్రుకకుఁ గుదించి పెడకేల్ గట్టెన్. ౮౭

క. వెండియు న ట్టిటు గదలక
యుండ నతం డతులబలర యోద్ధతి మహానీ
యుం డగుచు వానిఁ దద్వే
దండము నడికట్టు త్రాళ్ళఁ దగ బంధించెన్. ౮౮

ఉ. ఎంతయు విక్రమం బలర ని ట్లరివీరుని గట్టి నెచి తా
నంతట వాని వానిమదహస్తిని జంగున దాఁటి మిక్కిలిన్
వింతగ సంతరాళమున నెవ్వడిఁ గ్రమ్మఱి వ్రాలె నప్పుడా
దంతి నెదిర్చి పోఱుతనదంతిపయిన్ రణసమ్ముఖంబుగన్.

గీ. అంత నొకపంట్రకోలచే సహితుకరిని
విగిగిపాఱఁగఁ బొడిచి పోవిడక మగుడఁ
ద్రిప్పికొని తెచ్చి తత్కుంభదేశపార్శ్వ
ములు చుఱుకుముట్ట నేయుచు బలము లుఱుక. ౯౦

ఉ. ప్రాణముతోడ నుత్కళనృపాలకు నిమ్మెయిఁ బట్టి తెచ్చి సం
ప్రీణుని జేసి తా విడిచె నెన్నఁడు నిట్లసమానయుద్ధపా
రీణులతోడ నింక నెదిరింపకుమీ యని బుద్ధి చెప్పి క
ల్యాణగుణాఢ్యుఁ డంగ వసుధాధిపుఁ డీప్సితరత్నహారి యై.

వ. ఇవ్విధంబున నిరర్గళవిజయస్ఫురణంబున బాసిల్లు నాసుముఖా
సత్తినందనుండు తనకు నంతటం గళింగ ద్రవిడ గౌళ పాం
డ్యాదిభూపతులు తమయంత నేవచ్చి పట్టుగట్టిన నానావిధో
పాయనంబులతోడ నెదుర్కొనుచుండ నంత దక్షిణసముద్ర
తీరంబునకుం జని కేరళమహీపాలుని సీమ దాఁకి నిలిచిన నతండును

క. శూరత పాటించి చమూ
వారంబులఁ దాను నతని వడి మార్కొనఁ గాహళ
భేరీభూరిధ్వానము
హారభటిజితాబ్ధిఘుమఘుమారవ మగుచున్. ౯౩

ఉ. అత్తఱి రెండుసేనలు రయంబునఁ దారసిలెన్ గభీరకస్ఫు
రత్తరదక్షిణార్ణవము లొండొకటన్ వడిఁ దాఁకెనో యనన్
నుత్తరళత్వదీప్తతఁ దనర్చు నబింధనవహ్ని యో యనన్
నెత్తురువాఱ్చె నంత మునునింగికిఁ బర్వఁగ [illegible]ముల్

వ. అంత నప్పుడు. ౯౪

లయ. తనదుసకలాయుధములును బరునిచేతఁ జుని
సినను బాలివోనిమగతనము గనుఁ ద్రొక్కి పై
తనర నని వేడ్క నహితునకు నెదురేఁగి నిజ
తనుపుశరముల్ వెలికిఁ గొనుచు బలుమూర్ఛన్
మునుఁగుచుఁ దదీయ మగుతనువు ప్రథమంబుగ [illegible]
తునఁ బొడుచువీరవరుఁ గని తమపభోగ

బునకుఁ దమకించుచున్నవారలకుఁ బల్విరకు
ఘనముగా నవ్వారు నొకపెను జగడ మయ్యెన్.

అయ. సరయునిరవస్త్రిత్ర భూనుతకు విఘ్న మని
చూచి తమ యన్యదళప్రభావము
స్థిరత సత్సద్ఘనము సమరమున సాత్త్విక గుణము
సరభసగతిస్ఫురణఁ బరుఁ గనుముఁ బోఁగా
మరమునకు మహస్సనుగఁ బరఁగినపరాయుధము
నగమతిఁ బెంచు నవసరనియమములంఘి
త్వరితపరరాభవిధిగనిమపాలిసుర
తనుజవిభిన్నకచభర మగఁగ నొప్పెన్. 82

అయ. ఒడియుని హస్తమును బిడికిటను క్రిందటికి
నడఁచి యడి మొట్టుకొని పడిఁ జివచివన్ రెం
డవగు లెను రెక్కొనియొక లెడిదప్రభటుండు తన
యొడమచెయి కుంభతటి నిడి తనపరిస్థం
బూమచుచు బోటువడి కడుఁ దలఁకె నాత్మఁ గర
ముడిన వికుచస్థలి గఁ గడుఁ గదిసి వేల్పుం
బడఁతి గనుపట్టఁగను జడిసి యిపు డే నెచటఁ
బొడిచితినో దీనిఁ దొడిఁబడ ననుచు లజ్జన్. 83

సీ. మావంతుగర్వంపుమాటఁ గోపించి త
న్మదహస్తి కొక్కెనా తెమగ నిలిచి

సమరక్ష్మాజంబులు [illegible]
స్వర్ణకూటము [illegible] మహనీయమగుచు
గిరిశిఖరంబులై [illegible]
[illegible]
సతతము [illegible] నా [illegible]
[illegible]

గీ. నాథ [illegible] లాయు [illegible]
నా [illegible] యీనా [illegible]
వడల నా [illegible] తద్వి [illegible]
[illegible] [illegible]

వ. ఇట్లు [illegible] సంబులు [illegible]
[illegible] యుధి [illegible] గుచు [illegible]
భూరమణుండు [illegible]
ధాబల [illegible]
నుద్ది౦చుకొని [illegible]
ద్యంబులకొలంది [illegible] వం
బున సతం [illegible] నా
రించె. ౧౧౦

ఉ. భూరి [illegible] బరి [illegible] గొ [illegible] బూని [illegible]
[illegible]

[illegible] [illegible] మనిత [illegible]
[illegible] [illegible] బట్టుచున్

చ. [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]

చ. [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]

క. [illegible] [illegible]
[illegible] [illegible]
[illegible] [illegible]
[illegible] [illegible]. ౧౨౮

క. [illegible] [illegible] గడు
[illegible] చిత్ర[illegible] [illegible]
[illegible] [illegible]
[illegible] [illegible] [illegible] ౧౨౯

గ. అష్ట[illegible] [illegible] ౧౩౦

క. ఆనేర్పునకును జనపం
గా నోల్లమికిని మనంబు గిడు వెఱఁగుపడన్
డా నతనిపాదయుగ్మకే
నాసతుఁ డయ్యెను గటారి యిటు వైచి వెసన్. ౧౦౭

వ. ఇట్లానతుం డై కరకమలంబులు మొగిడ్చి యామానినుభా
వా నీవు రాజమాత్రుండవే దివ్యపురుషుండవు గాక యేను నాం
ధ్రదేశంబుననుండి వచ్చినయొక్క యత్యంతచాతుర్యనిరూప
ణం బైనకటారిసాధనకౌశలంబు నపరిమితకాలం బభ్యసించి యేను
గలబిరుదుమాత్రేఁ బెక్కండ్ర జయించి యునికి దయ మొ
క్కవోనిమానుషంబున ననూనగర్వోండ నగు చున్నంతఁ జేసి
నిన్ను నిట్టిపోరునకుం బిలిచితి నన్ను నిన్నుఁ బరిభవించుట
యత్యద్భుతంబుగాదె యని కొనియాడి యమ్మహాపురలోకసార
ముణు సపరివారంబుగా నిజపురంబునకుఁ బ్రవేశించి తోడు
కొనిపోయి మహోపచారంబులం బూజించి యతని నభిమ
తంబు లైనతనదుహితృకాంతలకిరీటరత్నంబులు సమర్పిం
చి ప్రణయపూర్వకంబుగాఁ బనిచె నప్పుడు గాధిసుతుఁ డతని
వలన మృగేంద్రవాహనానిలయంబున్న చోటు విని యచ్చ
టికరిగి యమ్మహాదేవిని సేవించి తద్భవానీమాహాత్మ్యము లరసి తన
పూర్వజన్మంబుపేరిటఁ గని పుచ్చుకొని యత్యంతసంతు
ష్టాంతరంగుం డగుచు నంత నుత్తరాభిముఖుం బుగా యాత్ర
గావించె. ౧౦౮

గీ. అప్పు డాచుట్టుపట్లధరాధిపతులు
తనకు నిష్టంబు లైనరత్నంబు లిచ్చి
కొలిచి యనుప నాభూపతి ఘూర్జరేశు
ప్రశంసించె వానిశౌర్యదర్పంబు వినుచు. ౧౦౯

క. అతఁడును దద్వార్తలు విని
యతిభీషణ సైన్యయుక్తి యాత్మధ్వజినీ
తతితోడ వచ్చి తాఁకెం
బ్రతిపక్షులదిశల ధూళిపటలము గ్రమ్మంగన్. ౧౧౦

ఉత్సా. అబ్బలంబు లొక్కటొకటి నగ్గలించి యుప్పొంగ లా
గుబ్బు గాఁగ నడరె వాద్యఘోషభీషణంబుగా
నిబ్బరంపుటార్భటిని జనించె నంత నెల్లచో
డుబ్బుడుబ్బు ఖంగుఖంగు ఢంగుఢంగు మన్ధ్వనుల్. ౧౧౧

వ. అప్పు డప్పుష్పహాసనామంబు చొప్పు నుత్పాదించుచు రోదోంతరాళంబు నాచ్ఛాదించుచు ఘోరాపరాంగంబువలన నంగీకృతం బైనయుభయబలంబులు దమతమయోధికలబిరుదు లుగ్గడించుటలకతన నాత్మపరసైనికవివేకంబు లోకాలోకభంగిని సంఘటిల్లం బోయినచో ఖంగుఖంగున నొండొంటిఁ దాఁకుచుఁ దడఁబడు బెడిదంపుటడిదంబుల వెడలు మిడుఁగుఱులవలన నుద్యోతంబు లైనయీఁటెపోటులచేతఁ గాటంపుఁ బెల్లునఁ జిల్లచిల్లున వెల్లువలగు జ్వాలామాలికల నాభీలంబు లగు

ధారాళరక్తప్రవాహ [illegible]
తాపప్రాదుర్భావసద్యఃకార్పటి [illegible]
ళకంఖ [illegible]
విఘట్టనసమయ [illegible]
నుమదచండిమోద్దండ [illegible]
బులును భీషణహా [illegible]
రామటంకారనిస్వనంబులును [illegible]
శబ్దంబులును సంబ [illegible]
డిగిననిబిడంపుజల [illegible]
జంబులమదధారా [illegible]
పబృందసంచేహా [illegible]
గానిపింప సంతత [illegible]
తోడ యోధవరులు చేర [illegible]
గలు కర్ణం చెగి [illegible]
స్తకస్తోమంబులభం [illegible]
త్రిభక్ష్యమాన [illegible]
రక్తసలంబులు [illegible]
నెఱమేటి బలుమగల [illegible]
నిష్ప్రాణంబు [illegible]
ఆ మొగములం బ్రవేశించి [illegible]
తాత్కాలికరోషాధిక్య [illegible]

పై [illegible] యము [illegible] పవిత్ర పక్క జప్యజపభరంబునఁ గరం
బు [illegible] కొని వెనుకయునిగ్గితచికురంబు లగు
[illegible] జప్యకంబులును బ్బాలు శృంగారపీఠం
[illegible] చిత్రపుసొంపు సంపాదిం
[illegible] దేవతా [illegible] త్సనస్నానాంబుఁ దలఁచింప
[illegible] లగుభూషణంబులు గలుగొనలం
బొ [illegible] పుణ్యరాత నెఱప నీలమ్మనః యసుపులు విడిచి ని
గంతంబ [illegible] మరప్రముఖ శస్త్రచరమ భాగాలం
[illegible] లసితంబులై యథోభాగంబు
లఁ [illegible] పుపలలపంకిలపథిశ్రవా
హంబు [illegible] విలంబాసహంభాముఖ్య
[illegible] చేసినదెస స్తంభ
[illegible] నిపిం మనేనుంగులమీఁద శిఖ
[illegible] రణకేరం
బు [illegible] చక్రంబు [illegible] కడ నొత్తగిల్లి
[illegible] యుతరచక్రంబులు కృష్ణముఖలిలిముఖ
[illegible] బిఱబిఱం దిరు
గు [illegible] పేరంబున నైనిర వ్రా
తసాతనాగ్రంబు చక్రాయుధంబుఁ ద్రిప్పెడినో యనుతలంపు
సంపాదింపఁ జెంపుమీఱుచు నొప్పు త్రిప్పుడు వడువుసం బరి
శవిల్లుచు నుండఁ గొండంబు [illegible] నుచువడిఁ

దిరుగుచు నొండొంటిం జాఁకుకరుల...
...

చ. సరిపడఁ బోరు చుండ నటు సైన్యము ...
యరిబలముం గనుంగొనుచు ...
...

ఉ. ఘూర్జరభూమిపాలుఁడును ...
తూర్జితబాణవృష్టిఁ గడునుగ్రతఁ ...
స్ఫూర్జితసాయకంబుల ...
నిర్జితబాహుశౌర్యుఁడు ...

ఆ. ఇట్టు దలఁకి యతని కిచ్చె నాత్మీయ ...
ధ్వాంతకామినీశిరోవతంస
మణు లతండు నతని మన్నించి యవ్వేల
నరిగె విజయవార్త లతిశయిల. ౧౧౫

ఉ. అంతటఁ గానుకల్ గొనుచు నంగపతిం గురుకాశిదేశభూ
కాంతులు వచ్చి కొల్చిరి యుధిష్ఠిరుకృష్ణు నెనర్చి రుక్మిణీ
కాంతుఁడు శౌరి చిత్తమునకుం దగ దక్షుఁడు పీవ యెవ్వరీ
శింపయు నొప్ప సత్కృతముచేఁ గనరాని సభాసదంబులన్.

సీ. ఆరాజతిలకుఁ డమ్మహానీయపదంబు
నిష్ఠతి ఏమి గనదకకృపా విన్నవాఁడు
గాపున వారిఁ బత్యేక లాదరంబున
సమాగమ యుదిసింహలు వంబుజాక్షుఁ
దనపూర్వజన్మగాంభీర్యవిద్యాగుణుఁ
గనుఁగొనునట్టిభాగ్యంబు తనకు
దొరకెను నాత్మబంధుఁడును బాల మగమును
నాత్మప్రత్యయమునఁ దత్ప్రాంతికమున

గీ. కరిగి దండప్రణామంబు లాచరించి
వగున వినోదబంధురఫరణిపతుల
పై నడిచి శ్రీమదాంధ్రసభాసదమున
బహువిభాయుతపటిమచే భంగపాటిచె. ౧౧౭

శా. ఆనాంగల్లవదస్వప్నములనుచు హయాణా పక్షమానాయకుల్
వే వేగన్ విషయంబులోడ నిజతన్వీవధాళిరత్నాదినా
నావస్త్రాదుల మెఱపు సం బనిపె సన్మానంబుచేయున్ హిమ
ప్రాంతంబుగ నేగి తాఁ దిరిగి నానాజంతటం దూర్పుగాన్

లయ. ఆజినిమహాజయవిభూతి పసరించు సవి
గీతరణకేళికటిమాతిశయగర్వ
స్ఫీతునకు నాకితఁడు పో తగినజోడు వసు
ధాతలమునం దనుచుఁ గౌతుకముతోఁ బ్రా
గ్జ్యోతిషపురాధిపుఁ డభీతి నెదు రేఁగి ఘన
హేతినికురుంబమణికేతనసముద్య
న్న్వాతనగభస్తిపరిపీతకకుబంతరము
లై తనకు దారుణచమూతతులు గొల్వన్.

వ. ఇవ్విధంబునఁ బ్రాగ్జ్యోతిషపతి యాయంగపతికి నెదురు నడిచి యుద్ధసన్నాహంబు చెన్ను మీఱఁ బన్నినసైన్యంబులం దానును దన్నాగ్రంబకకట్టుకొనియుండె నతనిసైన్యంబు లప్పుడు.

సీ. రథకేతుపటములు రత్నాద్రిలంబమా
నాభ్రశంక నొనర్ప సలగుచోట్ల
కరులు గండోపలాకారతఁ దనర ను
పత్యకాభంగిఁ గన్పట్టుచోట్ల
కంచుపక్కెరలకంఖాణపంక్తులను షే
విలసింధుతటలీల నెఱపుచోట్ల
తలచుట్లు కోటకొమ్మలయొప్పు గస నొప్పు
నరిగెలపటవణి సమరుచోట్ల

గీ. భటులు పోరఁ బోరి నెగవైచి పట్టుతెల్ల
జల్లులపసిఁడిగడలు చంచన్నరాళ

తృట్యమాణపతద్బిసాకృతి వహింప
మానసముచోట్లు నై (యట ?) కానిపించె. ౧౨౧

క. ఆహవపరతఁ దదీయ
ప్రూహాను లై యంగసేనయును జనుదెంచెన్
రాహిత్యోదకము రజో
బాహుళ్యముచేతఁ బంకభావము పొందన్. ౧౨౨

ఉ. సింగిణిపింటికోలగతిఁ జిత్రరయంబునఁ దేలువాలు సే
నాంగములన్వడింగడచి యప్పుడుతద్విభుఁ డాక్కఱుండ చొ
చ్చెం గడు ఘోర మైనరిపుసేన సరస్సుదగాహి మత్తమా
తంగముభంగిఁ బొంగుచు నుదగ్రజయగ్ర (హాణోగ్ర ?)
గర్వతన్. ౧౨౩

ఉ. వైరిచమూసమూహము లవారణ సన్నియు నప్పు డాతనిన్
ఘోరతఁ జుట్టుముట్టుకొని కోవన నార్చెను దోన యద్భుత
స్ఫారతరార్భటిం బిరుదుసంకులుఁ దారలుబూరగొమ్ములున్
భేరులుఁ దప్పటంబులును భీషణవృత్తిని బిట్టుమ్రోయఁగన్

చ. బెడిదపుభంగిఁ దద్ధ్వనులపెంపు సడంచుచు నంతనెంతయు
న్వడిఁ దనరారె సంగజననాథుగుణక్వణనంబు దానిఁ దా
మడమలు ద్రొక్కుచున్విశిఖమండలి వెన్కొని యొగ్గరంబుబ
ల్విడిని సమస్తదిక్పుపులపీనులమేనులనుచ్చదక్కఁగన్.

వ. అట్టి సమయంబున. ౧౨౬

ఆ. ఆతనివింట వెడలునస్త్రముల నేగ్రస్త
చిత్రి యేమి చెప్పఁ బిలసిన
మురువు బిరుసుఁ బ్రోక్షమెట్టించిన తెలుగుఁ
జెలువుకట్ట తెగినబిరుసుఁ దోఁచు. ౧౨౭

చ. దొనవయి: [illegible] కెవ్వనుసు హుంకృ [illegible] సుప్త
తిఁదాఁ, జనుమజుచేస్సునం దపుడు [illegible] యు [illegible]
యున్నచాప్పున శ్రీవసంతసేను నతృసుస [illegible] త్వృత
చాప మై వసం, బినగిలఁ [illegible] దత్క్రపము [illegible]
నఁ బెకుల్చెపు వృత్తి. ౧౨౮

వ. ఇత్తెఱంగున [illegible] సూర్య ద్యవేర్పు నిర్వహించిన సుచారిత్రంబు [illegible] గపరల చేత నరాతి సైన్యంబులంబుఁ [illegible] బులును జినిఁగిన కేతువ్రలును [illegible] జదిసిన సారథులును ద్రుంగిన యేనుంగులును [illegible] లును దుత్తుము రైన యంకుశంబులును [illegible] పరిస్తోమంబులును బొరిసిన యశ్వంబులును [illegible] బొడవడంగిన పల్లంబులును [illegible] రలును సుఖముల్లైన పదాతులును నులిసిన కంకటంబులును నుసి యైన కైదువులును నుగ్గునాచం బైన యరిగెలును చెగిపడిన యాభరణంబులును చెరలి పొలుపు రక్తంబులును దెప్పవలు గొన్న

మాంసంబులును దెట్టెలుగట్ట నయస్థిశకలంబులును జూపట్ట కుణపస్ఫీతభయానకభీభత్సరసంబు లావహిల్లఁ జేసె నవ్విధంబున నమ్మాణి స్తంభసంభవుని యసుందవిక్రమంబున నుత్సాదకుం ప్రపుసేనాంగంబులభంగిం గనుంగొని యతనిబలంబులు జయోత్సాహదర్పంబులై యుపవణించె నయ్యెడం గలంగి పాఱునిజబలంబుల నిలువరించుచుం బ్రాగ్జ్యోతిషాధ్యక్షుండు రోషకషాయితాక్షుం డగుచు నక్షయంబైనతనవిక్రమోత్సేకంబునం బరానీకంబులు కాందిశీకంబులై చీకాకుపడ భీకరంబయినయాసందనరత్నంబు కళాపూర్ణుని దిక్కు నంబరుపించిన నతనిం దలకడచి తత్ప్రియసఖుండు చండబాహుండను వాఁడు వాఁడిమిగిలి యా యంగపతితోడం దలపడియె నప్పు డయ్యుభయులకు దర్పయుం బ్రౌఢమహాయుద్ధంబు ప్రవర్తిల్లె నంత. ౧౨౯

గీ. వార లతివిచిత్రకరలాఘవంబు మెఱయఁ
బేర్చి యొండొరులపయి నేయఁ బెంజమింజఁ
గలుచుకొని పాఱుతూఁపు లొక్కటియ వోలెఁ
గానిపించుచుం దలపించె గడలపోరు. ౧౩౦

కం. అనయమునుఁ గరలాఘవ మి
మ్ముసరఁగ సేయుచుఁ బరస్పరయుక్తము లెల్లం
దునుముచుఁ బోరఁ దదంతర
మునఁ గుప్పలువడియె బాణములశకలంబుల్. ౧౩౧

వ. అట్టి సమయంబున మధురలాలసావల్లభుఁ డెల్లసిద్ధులుఁ బ్ర
శ్లాఘించుఁ దనకు నెదిరించి కడుఁదడఁబ్రాఁగాఁ బోరుచున్నయవ్వైరి
వీరుబరవసంబునకు వెఱఁగందుచు నతనిఁ గెల్చు టెట్లొకో
యని తలంపు వొడమ ధనుర్గురుం డైనస్వభావస్వామిం దలంచి
మనంబునందు నమస్కరించి తదనుగ్రహాలబ్ధంబు లయిన యను
మోఘనిజధనుర్బాణంబుల నుద్దేశించి యేమీ మీకును
లోకంబులోని శరశరాసనంబులు సరియగుచు నింతసేపు పో
రించుట సహింపవచ్చునే మీమహత్త్వంబుఁ జూపుటకు ని
దే యవసరం బనుచు హుమ్మనుచు నుత్సాహంబున హె
చ్చి మిక్కిలి యెక్కుడైనహస్తలాఘవవిశేషంబున. ౧౩౨

సీ. ఆవిభుఁ డేసెఁ గ్రూరాస్త్ర మట్టిద యేసె
దాని వెన్వెనుక కొత్తెఁగఁ బటుండు
నది యోర్వ కమ్మనుజాధినాయకుఁ డాత్మ
విశిఖపుంజము నేసె వేఱ యొకటఁ
విమతుఁడు తనదు బాణము పింజ యేసె న
ట్లిరువురుఁ బైపయి నేయ నేయ
సారిది నిద్దఱవింత్లు పోఁకుట కొక్కింత
కడముగా శరరాజి నిడుపు సాగెఁ

గీ. దనవరుసయేటు వెస నేసి ధనువుఁ దునిమి
యంగవిభుఁ డంత రిపునియే పడఁచెఁ దద్భ

జాంతరముఁ దూఱిపాఱె నాయంపచాలు
పుంఖపుంఖ మయ్యెఁ జేబల్మి పొగడఁ దరమె. ౧౩౩

క. దానఁ బ్రాగ్జ్యోతిషధా
త్రీనాథునిసఖుఁడు ధరణిఁ ద్రెళ్ళుటయును ద
త్సేనలు చెల్లాచెదరై
నానాదిక్కులకు భయమునన్ వెసఁ బఱచెన్. ౧౩౪

వ. అప్పుడాచండబాహునిపాటువలన నాటోపంబు దక్కి ప్రాగ్జ్యోతిషపతి యంగపతి శరణుసొచ్చి తనశుద్ధాంతకాంతాశిరోరత్నంబులఁ గానుక యిచ్చె నంతఁ దద్వార్తచేతన భీతిల్లి కోసలప్రముఖులును మాగధుండును దమయంతన వశవర్తులగుచు నమ్మణిస్తంభసుతు నభిమతార్థంబులం దనిపి యనుగ్రహంబు వడసి యివ్విధంబునం గళాపూర్ణుండు సకలదిగ్దేశాధీశుల జయించి తత్తత్ప్రియాంగనామాళిమాణిక్యంబుల మధురలాలసాచరణమంజీరనిర్మాణంబుకొఱకు సాధించి యెందును నెదురు లేక యమందవిజయానందంబునం దిరిగి వందిమాగధవారంబులు కైవారంబులు సేయ నిజపట్టణంబు చేర నరుగుదెంచె నప్పుడు. ౧౩౫

సీ. ఇంక నించుకవడి కిండ్లన విశ్రమిం
తము కూడ రారండు తడయ కనుచు
నఱమిట్టు చాఁటిన ధళధళఁ గాన్పించు
మనపీటికనకహార్మ్యంబు లనుచుఁ

గంటిరే యల్లగంగాసరయూసంగ
మప్రాంతవనరాజిమహిమ లనుచు
సకలదిగ్దేశముల్ చరియించితిమి కాని
యిట్టితోఁటలు గాన మెందు ననుచుఁ

గీ. కనుఁగొనుం డోలిఁ గాన్పింపఁగాఁ దొడంగె
గోపురము లవె యవె పైఁడికోట లనుచుఁ
గ్రముకకంఠోత్తరపురంబుఁ గ్రమ్మఱంగఁ
జూడఁ గంటిమి నేఁడు నీసొంపు లనుచుం ౧౩౬

క. ప్రమదమున సంభ్రమించుచుఁ
దమతమవా రెదుటకొనఁగఁ దత్తద్వస్తు
క్రమవీక్షణముల నధ్వ
శ్రమ మంతయు మఱచి వేడ్కఁ జనుచు స్వగ్రామమున్. ౧౩౭

ఉ. తొల్లిటిప్రాఁతపట్టణముత్రోవలు నల్లన గోపపాలుఁ డా
దల్లుని ఋశ్యశృంగుని గృహస్థత నింపుగ మించ నెంచద
త్యుల్లసితంబుఁ జేసె ప్రియ మొప్పఁగ నిల్పెనయుట్ల నుండె గా
నల్లదె కంటిరే నవనవాకృతి నిప్పుడు నొప్పెడుం గడున్.

గీ. పూని కర్ణాత్మజుఁడు వృషసేనుఁ డాత్మ
హయము దాఁటించినట్టివాఁగల్ల యదిగొ
నాఁటి కది యబ్బురము గాని నేఁటిలోని
నేఁటికిగ్గాడిగుఱ్ఱాలు దాఁటుచుండు. ౧౩౮

ఉ. [illegible] నసన్నిహితోన్నత [illegible] సన్నగి తూర్యనినాదముం గొ
నా రఫురంబు [illegible] భుజం [illegible] తశీలుండు సత్వరాత్ముఁడై
యోధపుణీ [illegible] తులకితుల్యా [illegible] నిబిడ భూ
భృత్ [illegible] సౌధాగ్రపు [illegible] సనాత్ముఁడై.

వ. ఇవ్విధంబున నయోధ్యయుం దత్ప్రదేశవస్తువిశేషదర్శనప్రసం
గోచితభాషణంబులు [illegible] లగుచు [illegible]
లు [illegible] గుచున్న సకలజనంబులు [illegible] గడలకుం
[illegible] కనుంగొనుచుండ నుద్దండభేరీపటహశంఖకాహళా
దినాదంబులు రోదోంతరంబునం బిక్కటిల్ల నుక్కలి నెక్కు
[illegible] యక్కజంపు వైభవంబునం భూవిభుం డా పురంబు ప్రవేశిం
[illegible] యయ్యవసరంబున. ౧౪౧

ఉ. భేరులు [illegible] గాం గలగ భేరపు [illegible] చయంబు ప్రాంతల
[illegible] గపుం [illegible] చెను గుతూహలసంభ్రమజృంభమాణ
రాజమార్గ [illegible] ధిరోహణ [illegible] సౌధసమంజుస [illegible]
[illegible] ధ్వనివిశేషము లెంత ప్రజాసమృద్ధియో.

ఉ. ఆవిభుఁ [illegible] ంతలముఖావళి సౌరణగండ్లశోభిలం
గా విలసిల్లె సౌధము [illegible] ఖండితదిగ్జయధామచిత్రిత
[illegible] కీర్తికృతతర్జనభీతి సహస్రధావిభి
న్నా [illegible] సిన్ధుజ [illegible] యనన్.

గీ. అతనిఁ జూడంగఁ బఱతేర నడరి జారు
నొక తెకొప్పు విరాజిల్లె నొకతెఁ బట్టఁ
బదరుమరునాజ్ఞఁ జని మెడఁ బట్టి త్రొబ్బి
తెచ్చు రోలంబభరణాలఁ దేజరిలుచు. ౧౪౪

ఉ. శ్రోణితలేంద్రుఁ జూడ నొకకొమ్మ వడిం బఱతెంచె నుల్లస
ద్వేణిభరంబుతో మొగపుఁ గేఁగె వలగ్నమునం దమర్చి యొ
డ్డాణము తీఁగెగా నిడి మెడన్ వలగొనది చాలమిగా నిఁ
ల్పాణుల నుండఁ గొను మఱిబాగుగఁ గానుక పట్టి తెచ్చెడిన్.

ఉ. గుబ్బెత యొర్తు వచ్చె నృపకుంజరుఁ జూడ రతాస్త్రసిద్ధి చా
గొబ్బునఁ గట్టుచుం బయఁటకొంగ గరిమ్మున వ్రేఁగఁ దేఁగొల్పి
పైఁ బ్రబ్బికొనంగు చోద్ధతభరంబు నకుం బయిఁ గప్పునట్టిఁ డ
బ్బిబ్బుగఁ జేతికిన్ దొంకు పెన్మిటివస్త్ర మురోవృతంబుగా నస

లయ. జలకమపు డాడి యొక చెలువ నునుఁగావిజిగి
వలువ వెసఁ గట్టుకొని జలుఁగురవమూగా
వళపుఁదడియొత్తు కచములఁ బెనఁచి చుట్టుకొని
కెలని కది కెంజడలమొలిపగిదిఁ దోఁపన్
గళితధృతి యోగినియుబలె నరుగుదెంచె నృప
తిలకుని గనుంగొనఁగ లలితకుచమధ్య
స్థలిఁ దరళమౌక్తికము కలఁగి హృదయంబు వెలిఁ
దొలఁకెడుసత్త్వ మన వెలుఁగు నటియింపన్

ఉ. తన్మారమణుం గనుంగొనంగ గాటపువేడుకఁ బాలుపెంచె నొ
య్యారు యొకర్తు ముజ్జ్వలకమాడుచు వైచినకీలుగంటు బా
సారెకు జంఘలం బెసఁగ సవ్యకరంబునఁ బాయఁ బట్టి శృం
గారరసంపుగాడి గలకాముని యూడె పుఁగత్తియో యనన్

గీ. ఇత్తెఱంగునఁ బౌరుల కెల్ల నత్త
పర్వ మొసరించుచూవ వైభవముతోడఁ
గ్రముకకంఠో త్తరమహాపురప్రవేశ
మాచరించి ఘనైశ్వర్య మతిశయిలఁగ. ౧౪౯

క. సుభతర మొనవిపాదిక
యభిసంవకముునకి నొసఁగ యాత్మస దివ్య
విభుఁడు సమమెుంచె రూపా
నుభవతిజకు సుపురములనుం జేయింపన్. ౧౫౦

వ. బాసి జేసి యమ్మానవతియు నానందంబు నొందుచు నెం
మనఃత్యపూర్వంబులైన నానాభూషణవిశేషంబుల నలంకృ
తయగుసమయంబునఁ బ్రసంగవశంబునఁ జెలులవలన నా
త్మబాల్యసమయసంప్రాప్తరత్నహారంబుసుద్ది విని ప్రాణవల్ల
భునిప్రపక్షమానుగ్రహావిశేషంబైనయామాభరణంబు ధరి
యించుటకు సభలాషంబు వొడమ బాసిం దెప్పించి నిజహ్మా
దయస్థలలంబితముగుటకుఁ దగునట్లుగా నిరుగడలఁ గొన్నిమ
ణులు నిలిపి నూతనసూత్రంబునం గ్రుచ్చి ధరియించి యాచిత

పిలాసంబు వరుసవిల్లు సురటిగాన వాసనమును బట్టి [illegible]
సేయుచుండె సంతతంబు. ౧౫౧

సీ. [illegible]బుగఁ జేసినట్టియాయనయజోత
సత్వదాత్మునకు కరాబ్జమునఁ బూని
యచ్చటికే తెంచి యధిపుకినౌక్యమునఁ [illegible]
నయ్యంతియుగ్రంబునందునఁ బెట్టి
స్వామి నీ కొడఁబడ్డ సకలదిగ్దేశభూ
నాథశుద్ధాంతకాంతాశిరోమ
శ్రీప్రకల్పితనూపురప్రకాండము లివె
యంఘ్రులఁ బూనుమనాయుమన్న యనిన

గీ. వసుధఁ జాఁగిలి మ్రొక్కిన నలసి [illegible]
మ్రొక్క నాకును వందనాన్వితుఁడవు నీవు
నీసమానమ [illegible] గాన నేఁటి
దాఁక నివి యంచు నతఁడు నాతి మ్రొక్క. ౧౫౨

తే. మ్రొక్కిన నతఁడు దనుదుంచుచు
మిక్కిలి వెనువెనుక కొదిగి మేను వడంకగ
నికరంబిడి సంకోచము
చక్కమనియె సతియు లేచి తగుపనయమునను. ౧౫౩

వ. అప్పుడు కళాపూర్ణుఁడు సర్వ్వము మనోనుజాఁచి [illegible]
యన్నట్లు నిజంబుగా వలయు సంకోచంబేల తప్పకొనఁగను
శైలియ నడుగుట గాక యని యుక్తినిరా. ౧౫౪

గీ. అంతకు శైశవమున నన్ను తను నడిగిన
నకులు [illegible] వ్యాసు లింతికి నేఁడు దోఁచె
నేను [illegible] దెలియుద నిప్పు డడిగి
[illegible] నాపుత్త్రుఁబోఁడి [illegible] ననముఁ జూచి. ౧౫౫

సీ. నీదగు [illegible] టిన్న నాఁటియాలనిర్మలబోధవిశేష మిష్ట్ర ల
[illegible] దయ మయ్యెనో తిరుగనుల్లములోన నితంతు నీకు నో
[illegible] నలి [illegible] నమామ యగుపష్టతి యె [illegible] ది నేఁడు చెప్పు టె
[illegible] దట నాఁ [illegible] డడుగ నప్పుడు చెప్పుమి యె [illegible] చెప్పుమా

ఆ. [illegible] బుసి [illegible] బు గెలుగుటకుఁ [illegible] బు నాఁ
డడిగి [illegible] లేమికిఁ బశ్చాత్తాపము [illegible] నోందు [illegible]
[illegible] యోఁ [illegible] పవలయు. ౧౫౬

క. [illegible] పిసి [illegible] తియు
[illegible] పినుఁ [illegible] ము [illegible] లలు
[illegible] తిసు [illegible] చు
వినయమధురోక్తి [illegible] పిసిపించెఁ దగన్. ౧౫౭

సీ. [illegible] స్మితేఁడు [illegible] రాష్ట్రదేశ మే
[illegible] సుగ్రహ [illegible] పుడ [illegible]
[illegible] త్తి [illegible] నుభూతి యూతని యప్ప
[illegible] ల్లస్మృతులు

కడు వేడ్కపడి తమకన్నుల నచ్చిన
బంధబంధువులుగాఁ బ్రజానసృష్టిఁ
బత్త్రికలంప నంపఁగ నతఁడు నెవ్వరి
వాంఛ నీడేర్తు నెవ్వరిని విడుతు

గీ. తను విచారమున్నతోడ నిట్టట్లు నడుపరేఁ
గడపె బహుకాల మది యవగణన గాఁగ
వగచి యొక్కొక్క నెపమున వారి మీఁద
దప్పి యితనిపైఁ జేసిరి దండయాత్ర. ౧౦౯

కం. ఇతఁడు దా వెలుపల నై
యే తెఱఁగున నైన వారి యేపడఁచి పరా
భూతులఁ జేయుదు నని ప్ర
ఖ్యాతజవహయాధిరోహుఁడై పుర మెడలెన్. ౧౧౦

ఆ. ఇట్లు కడకుఁ దొలఁగు టెఱిఁగి యారాజులు
తిరిగి యరిగి రాత్మదేశములకు
రాజు లేనియట్టి రాష్ట్రంబుపైఁ జని
జయము గొనుట యేమి శౌర్య మనుచు. ౧౧౧

వ. ఇట్లు నయ్యహితభూపతులు తిరిగి పోవుట యెఱుంగక యతఁ
డున నతిదూరంబుగాఁ జని యొక మహాపథంబునం ద్వరితగతి
చి యూర్మిత్రుపుల నెవ్వధంబున జయింతు నని చింత నొందుచు
తఱి వుండె భవితవ్యతానుసారంబున నిట్టని తలపోసి. ౧౧౨

సీ. పగులఁగ ముష్టిచేఁ బగులఁజేసితి కలఁకి
నేఁకి నొక్కఁగిన నెఱుఁగ కీర్తి
శీఘ్రముగ యోఁగు వెంచితి సనహాయుక
సేసినమ్మ్యనో పురం బేమి నైన
బ్రజ లేమి నైన విపక్షభూపాలకు
లిప్పు నొక్కగుణపాయ మేమి గొన్న
నిష్ట నహాస్పృతిఁ బెకుసచోద్య గాత్రతభీతి
నావాసగన లేక నన్ను నరసి

గీ. యోమ తిరిగి పో యెద నంటి సేసి శత్రు
లేచట నె స్సృష్టింతురో యనియుఁ దగద
యనుష్ఠచోట నె యుండి తా నుల్లమునను
సకలమును గాంచువాఁ డెంత సుకృతి గొన్న. ౧౬౭

క. అష్ట మహాశ్వసము గాంచిన
యష్టిబ్రహ్మకు బ్రహ్మకు గాక యన్యమహాశ్వా
పెట్టినయు నేల జనులకు
నష్టిప్రయాసంబు పాసినలను దలంపన్. ౧౬౮

వ. అని యష్టిసర్వజ్ఞత్వంబు సాధించుటకు దృఢనిశ్చయంబున
మహాకాత్మునిగాని తురగాధిరోహణంబు సేసి వాసుదేవ
నిత్యసాన్నిధ్యప్రసిద్ధంబైనయమునాతీరంబున కరిగి యందు
స్నానపానముల. ౧౬౯

కం. తానయ్యెడ నతిభక్తిన్
బూని కొలుచు బాలకృష్ణుఁ బొగడుచు శ్రీమ
త్తానశయున్ వటపత్రశ
యానున్ మఱి పిలిచి పిలిచె నధికతపంబున్. ౧౯౬

సీ. కౌమారగోపాలమూర్తియాకృతిఁ బ్రవ్యక్తించి యపుడు
పట్టుడు బాలరూపంబుతోడఁ
బాణియుగ్మంబునఁ బదిలంబుగాఁ బట్టి
మొగమున నిడుపదాంబుజముతోడఁ
జరణాంగుళీపానజాతలాలాభిషి
క్తం బైనచిన్నిహారంబుతోడఁ
బూని చూడ్కికి బ్రహ్మానందదాత్యంబు
గలుగు నెయ్యాఘమున్గాఁ జెలువుతోడ

గీ. నతని మనమున నవిరతధ్యానమహిమఁ
దిరముగాఁ బాదుకొన్నట్టియదిదిరూపు
వెలిఁ బ్రకాశింపఁ జేయుచు విష్ణుదేవుఁ
డధికకారుణ్యలీలఁ బ్రత్యక్షమయ్యె. ౧౯౭

కం. ఆ తెఱఁగునఁ బ్రత్యక్షం
బై తను నిష్టమును వేఁడు మని హరి పలుకం
బ్రీతివశత నించుకతడ
పాతం డేమియును బలుక నెఱుఁగక యుండెన్. ౧౯౮

క. పదపడి ప్రబుద్ధుఁ డైత
త్పదపద్మంబులకు భక్తిఁ బ్రణమిల్లి తగన్
ముకుటన్యస్తకుడ్మలితకరములు
గదియించి వినీతి దసరఁగా నిట్లని యెన్. ౧౯

క. అలఘుగాత్రానందంబునఁ
బలుకఁ నేలుఁగకున్నవాఁడఁ బరమపురుష నీ
వలనన్ సర్వజ్ఞత్వము
గలుగుట నాకిచ్చి కరుణింపు దయన్. ౧౨౦

వ. అని విన్నవించుటయు నద్దేవ దేవుండు తనమెడ నున్న రత్నహా
రంబుఁ దిగిచి దీని నాయకరత్నం బెవ్వరిహృదయస్థలంబున
సొంతతడవు నొసఁకి యుండు వారికి నంతతడవును సర్వజ్ఞత్వం
బును సకలవాక్పటుత్వంబును గలిగియుండు ననియును బ్రా
హ్మణమనోవ్యథ గావించువారియొద్ద నిది యుండ దనియు
నానతిచ్చి యతని చేతికి సద్దివ్యహారంబు నిచ్చి యంతర్ధానం
బు నొందె నితండు నమ్మహనీయహారంబు వడసి వచ్చువాఁ
డవ్వనంబులో నొక్కదేవాలయంబునందు. ౧౨౧

సీ. మొఱుఁగక్కఁ బిగువులై మీఱిటిన నవియున
త్లింపొందుగుబ్బపాలిండ్లతోడఁ
గడుఁ గృశత్వంబునఁ బిడికిటిలోపల
నడఁగెడుబడుగు నెన్నడుముతోడఁ

జిఱునవ్వు తెలినిగ్గు చిలుకుచుఁ దనరారు
తళుకులేఁ జెక్కుటద్దములతోడ
జగతి నెందును లేనిచక్కఁదనాన సొం
పగుచిన్నిముద్దునెమ్మొగముతోడఁ

గీ. గరము విలసిల్లు సకలాంగకములతోడ
రహిఁ దనర్చు నలంకారమహిమతోడ
ద్వారశాఖలదండ నింపారుచున్న
ప్రతిమ నొక్కటి చూచె భూపాలచంద్ర. ౧౭౨

క. చూచి మనంబున మెచ్చుచు
నాచేరువ నితఁ డటుండ సంతటిలో భ
వ్యాచారశీలుఁ డచటికి
వాచంయముఁ డొకఁడు మార్గవశమునఁ జేరెన్. ౧౭౩

గీ. చేరి కాషాయవస్త్రంబు చెఱఁగు విసరు
కొనుచు హరిహరి యనుచు నింపున నొకింత
తడవు గూర్చుండెఁ దత్సవిధప్రదేశ
మండపంబున నధ్వశ్రమంబుకతన. ౧౭౪

సీ. ఆయతీశ్వరుఁ డంత నతిరమ్యమైనయా
లెప్పంపుఁబూఁబోఁడియొప్పుఁ జూచి
బళిర శిల్పికులేంద్ర బ్రహ్మను మీఱి తే
పగిదిఁ జేసితిర యీప్రతిమ ననుచు

[illegible] మనుని ల్లి
[illegible] పుడమి ననుచు
[illegible] దని
[illegible] మఱియు మఱియు

గీ. [illegible] చెప్ప
[illegible] నుచుఁ [illegible]
[illegible]
[illegible] నపుంబుసను మంత్రి. ౧౨౫

క. [illegible] భాగ్య[illegible]
[illegible] కౌతుకముం
[illegible]
[illegible] యని పలికెన్. ౧౨౬

చ. అని విని [illegible] చెప్పెను జనాధిప [illegible]యతిముఖ్యుఁ డంత నె
[illegible] ప్రతిమ స్ఫురి[illegible] కవుంగిలించె నిం
[illegible] లేచి వచ్చి [illegible] సద్దు సుగ్రహం
[illegible] స్ఫురితము నుండఁగ లేక [illegible]

వ. [illegible] విననిచందంబుఁ గల్పించుకొని
[illegible] చేష్టావిశేషంబుగాఁ గ
[illegible] సద్గేవాలయంబున వెండి
యుం [illegible] ప్రతిమల నట్ల యాలింగనంబు చే

యుచు నమస్కరించి తత్ప్రదక్షిణంబు సేయం దొడంగిన సుగ్రహుండును నతనికపటచేష్టలు తెలియం గనుంగొని గుఱి స్మితచేసినం బూర్వంపుంజేత నే నెఱుంగుదును గద యది యేమి వ ననుచు మఱియుం బరిహసించె నా సన్యాసి యతివ్యాపమానమానసుం డగుచుం గడు సలిగి యిది తుదగా నీ సుదలి యొఱుక యొంత గల దంతయు విని సాతిం బయ్యెదు మని శాపం బిచ్చె సుగ్రహుం డతిభయాకులుం డగుచు శాపమోక్షణంబు దయచేయు మని పాదంబులం బడి లేవకున్న నా సన్యాతీశ్వరుండును. ౧౭౮

క. నాయీరహస్యచేష్టిత
మేయెడ నేనియును నుబ్బె నేని గలుగు నీ
పోయినమది గ్రమ్మఱఁగఁ ద
దాయత్తత వెలయున ప్రియము మఱి లేమిన్. ౧౭౯

ఆ. అనుచుం జనియె నతనియా శాపమహిమచే
నెఱియ సుగ్రహుండు మఱచిపోయె
నాక్షణంబు తుదగ నటు ప్రథమమున వి
జ్ఞాత మగు ప్రపంచజాత మెల్ల. ౧౮౦

గీ. అట్లు విస్మృతసకలపూర్వాత్మచరితుఁ
డగుట నీతఁ డెఱుంగ లేఁ డయ్యె దిరుగఁ
గైకొనంగఁ దదాదిమక్షణమునందె
యొకశుచిస్థలి నిడినహారోత్తమమును. ౧౮౧

గీ. బ్రాహ్మణవ్యథఁ గావించుపాపమతికి
నిది నిలింపవధంబు సూరి పలుకు మొదల వినియు
నతని వెతఁ బట్టి కోల్పోయె హార మితఁడు
దైవఘటన నెవ్వారికిఁ దప్పు టరుదు. ౧౮౨

క. ధర నెవ్వాగలు చేసిన
దారితంబులు నుచ్చరింప దోసమఁట మహా
పురుషులు కొందఱ యొకచోఁ
బొరసిన నది పగటుపాపము వృథా చనునే. ౧౮౩

ఉ. అంతట దైవసంఘటన నచ్చటు వాసి యతండు దివ్యదే
శాంతరముల్ చరించుచు నిజాహ్వయవంశచరిత్రవిస్మృతిన్
భ్రాంతునిగోల ముత్తుగతి బాలుని కైవడి నెద్ది గన్న న
త్యంతమునద్భుతంబగుచు నాత్మకుఁదోఁచుచునుండ వర్తిలెన్

క. ఆదిమసంకేతగ్రహ
ణాదులు విస్మృతము లగుట నాఖ్యాగుణజా
త్యాదివ్యవహారజ్ఞత
లేదయ్యెను నితని కపుడు లేశంబైనన్. ౧౮౫

చ. వెనుకఁ గ్రమక్రమంబున నవీనముగా నుదయంబునొందిపెం
పొనరె స్వపాల ఘ్రాతనికి నుత్తమమధ్యమవృద్ధకర్మద
ర్శనమున ద్రవ్యకర్మగుణజాతివిశేషవివేచనంబు బా
లునకును బోలె మానసములో నిఖిలవ్యవహారహేతువై.

క. తనకులనామాదులు ద
క్కనశేషము నిట్లు వెలసెఁ గాని యితఁడు భూ
జనవర యవి యెఱుఁగఁడె యొ
దుసు దద్జ్ఞులు నేఁటిదాఁక దొరకక యునికిన్. ౧౮౭

వ. ఇవ్విధంబునఁ బరిభ్రమించుచు నొక్కనాఁడు గంగాసరయూ సంగమప్రాంతవనంబు చేరి వర్తిలుచుండఁ దత్కాలంబునం దుఁ గాసారపురం బరాజకం బైన నందుఁ గలమంత్రిప్రముఖ రాజపురుషులును పౌరులును రాజనిశ్చయార్థులై యుత్తమగజంబు నలంకరించి దానికరంబున నొక్కపుష్పమాలిక యిచ్చి యిది యెవ్వనికంఠంబునం దగులఁ జేయు నతండు మనకు రా జని దైవప్రార్థనాపూర్వకంబుగా నియమంబు చేసికొని దాని వెంబడి నేతేర నది యేతెంచి తనతొండంబున నున్నపుష్పమాలిక యీసుగ్రహుని మెడ వైవ నరాజకత్వదుఃఖదుర్బలులై యున్నయామంత్రిముఖ్యుల కందఱకు నటమున్న యితనిదర్శనమాత్రంబున నొక్కసత్వవిశేషం బుదయించె నయ్యుభయనిమిత్తంబుల నత్యంతసంతుష్టు లగుచు నతనిఁ దద్గజారూఢునింగాఁ జేసి పురంబునకుం గొనిపోయి రాజ్యాధిపత్యంబునకుం బట్టంబుగట్టి తత్స్వరూపమాత్రంబ తమకు మున్ను సత్వదాయకం బగుట సంస్మరించి సత్వదాత్ముం డని ప్రశంసించిరి యితనినామజాత్యాదు లప్పటికి ప్రసిద్ధంబు లగుట నదియ పేరగుచు దిక్కులం బ్రఖ్యాతం బ

[illegible] గాంధర్వ పురాధీశ్వరుం [illegible] రాజ్యభోగంబు లనుభ
[illegible] సీమనము [illegible] సుఖాసక్తి మఱి
[illegible] ప్రకారం [illegible] సేయుచుం గ్రమం
బున [illegible] దస్త్రాగారంబులు విస్తరంబు
గా [illegible] నీకు [illegible] దలంచి
కొను [illegible] వెనుక నంగదేశం [illegible]
[illegible] కాకర [illegible] త్రం నామధేయం బైనయీ
పుర [illegible] నిర్మించి నిన్నుం బట్టంబుగట్టినది నీకు
[illegible] సోమాదిశ్వవిశ్వంభరామండలేశ్వర
[illegible] పూర్వంబున
[illegible] నిప్పుడు చెప్పుటకు
మఱియు [illegible] దయంబునకు నిమిత్తం బడిగితి
[illegible] పుం [illegible] ప్లనియె. ౧౮౮

సీ. అట్టి సుగ్రహుండను [illegible] దేవతాలయం
బునం బెట్టి క్రమ్మఱం బుచ్చుకొనంగ
మఱి విసయట్టియమ్మణిహారమును మధు
రాపురాశ్రయుం డొక బ్రాహ్మణుండు
[illegible] దైవవశంబునం [illegible] నచ్చటికి వచ్చి
కని పుచ్చుకొని పోయి తనగృహమున
[illegible] నర్థము లేవ్వ [illegible] భక్తిం బూజించి
యుంతట నది త్రిలోకాధిపతికి

గీ. యదుకులాభరణంబున కచ్యుతున కు
పాయసంబుగఁ గొనిపోవు టర్హ మనుచు
ద్వారవతి కేఁగి యతనిసందర్శనంబు
వడసి కానుకగాఁ బెట్టెఁ బార్థివేంద్ర. ౧౮౯

చ. అనయముఁ బ్రీతితో హరియు నాతనికానుక యాదరించి కై
కొని తదభీష్టవస్తువులు గొబ్బునఁ దాఁ గృపచేసి యప్పు డిం
పొనరుచు దండకాకృతిసముజ్జ్వలసంస్తవలీల కెంతయున్
ఘనముగ మెచ్చి యిచ్చె మణికంధరనామునకు స్థిరాధిపా.

చ. అతఁడు మహాప్రసాద మని యప్పుడు దానిఁ దగ ధరించి బా
లతఁ గనుపట్టువిష్ణునికలాపము గావునఁ దద్భుజాంతర
స్థితి కిది చాల కొప్పి గళసీమన యొంతయు గుప్తమై తదీ
యతరళమీఁదుచిద్గుణము నాతనికిన్ హృదయంబు సోఁకినన్

ఉ. ఆమణికంధరుండు తుదయందలఘుప్రతతుఁ జేర్చె దాని నా
భూమిసురుండు నీ కొసఁగె భూరికృపోన్నతి నిచ్చి తీవు నా
కోమహితాత్మ తత్తరళ మొప్పఁగ నాహృదయంబు సోఁకను
ద్ధామసుబోధ నైతి శిశుతాసమయంబున నట్లు నిక్కలిన్.

ఉ. క్ష్మావరచంద్ర నీవు ప్రథమంపుజనిన్ మణికంధరుండ వై
యావిధిఁ గృష్ణుచేఁ బడసి యంతట నిజ్జననంబునందు భూ
దేవవరేణ్యుచేఁ బడసి దివ్యము నమ్మణిహారముం గృపై
కావృతబుద్ధి నల్లొసఁగి యంతగఁ జేసితి నన్ను మన్ననన్.

క. ఇగిగా సటు [illegible] గదలఁగ [illegible]
రేపు నిన్నాదు[illegible] మాని తను[illegible] కడ నేఁ
గుట [illegible] యన్నా
గట సేమ [illegible]శ్రీ[illegible] [illegible] సవసి[illegible]. ౧౫౪

వ. [illegible] సత్వ[illegible]నామజాత్యాగు [illegible]ను [illegible] గుండుటు కిది [illegible]రణ[illegible]బు నాఁడెల్ల బోధో[illegible]దయ[illegible]బగుటయు ముసుగి[illegible]టయు [illegible]తని[illegible]బు లని యెవ్వరు నెఱుఁగకుండు ట [illegible] సా[illegible] [illegible] ర[illegible]బ[illegible]నుత[illegible]పుస [illegible] వా[illegible] దాఁచి [illegible]మాటఁజేసి నాఁటనుండి నేఁటి[illegible] నిద్రివ్యవహారం బె [illegible]ఁడును ధగిగ[illegible]ముటయు లేదా నేఁ డాభరణాభరణసమ యంబున [illegible] బునఁ దగి[illegible]కొని చెలులు తత్ప్రి [illegible] గింప [illegible] సుముహూర్తలగ్నం [illegible]ప్రథమ భూ[illegible] భవద్దత్తంబనియు నత్యాదరంబునఁ బె ట్టించి [illegible] నాయకరత్నంబుగా నిపుడు ధ[illegible] యించి [illegible] నిపుడు నూపురంబులు గొ నుచు సత్వ[illegible] [illegible] నింతలోపలికొంబున్నవకు వచ్చుపాటి [illegible]కలిమికి నితం [illegible]ంత భాగ్యవంతుఁడొకో యని [illegible] భావింప [illegible]నిజాత్యాదు లిన్నియు మ దీయహారనాయకమాణిక్యంబుమాహాత్మ్యంబున నిట్లు చె ప్పఁదోఁచె భూతభవిష్యద్వర్తమానభువనప్రపంచంబునందు నెద్ది[illegible] దేవరకుఁ దెలియవలసినయది కరతలామలకస

సూనం బై కనంబడియెడు దీని ఘనగుణంబుచే నూనం గని యు
నుపమ స్తనకుంభలక్ష్మి నెంతయుఁ జాటున నగ్గికి తెలుపగుచుం గిం
చిత్ప్రకాశాప్రకాశమునం బగుచు నపూర్వగుణంబు నెంతయున్న
హనీయరత్నమాలికఁ దనదుఱొమ్మెద నెలుపగోరి కనుచుం
జూచి యారాజగతీవల్లభుండు. ౧౯౫

ఉత్సా. తివకు మట్ల యుండనిమ్ము నీసుగఁ బుచ్చుకొనుట గొ
ప్పునె నీకు నిచ్చినట్టిహార మట్లు యుండఁగా
నువిద దీనిమహిమఁ దెలుపు టొప్పుఁ గాక యసబ్బీ
యవనినాథ జాణ విది యుపాయ మనుచు నప్పుడున్. ౧౯౬

గీ. ఒరగుమీఁదటఁ జేరి కూర్చున్న ప్రియుని
యురము తరలంబు సోఁక మీనొయ్య వంచి
కనఁగవలసినయది గనుం డనుచు సంతఁ
గుచభరాలస లోలె సకుశసను వ్రాలె. ౧౯౭

క. వనజాక్షి యిపుడు గనవల
సినయది నా కిదియె యంచుఁ జెలువుఁడు తమకం
బునఁ గౌఁగిలించె నిరుగే
లను బిగియారంగ మధురలాలసఁ బ్రేమన్. ౧౯౮

చ. మదితమి నంతట న్నిలక మానవనాథుఁడు చిత్తభావశం
వదబహుచేష్టితుం డగుచు వర్తిల నేనిటికిం గడంగి వా

నృత్యము ద్వారకొంటి మాలను మసజ్జుఁ డిష్టభంగిఁ జంచలాత్ముల
సన్నదృగుల చెన్నుగాఁ గాచె జతనంబున నంచు లతాంగి నవ్వఁగన్

ఉ. అంతట నృత్యకేళికిఁ బ్రియంబుగ నభ్యర్థన నవ్వసుంధరా
కాంతుఁడు తేట తెల్లముగఁ గాంచెఁ దదీయ కథాప్రపంచము
న్యంతయు సత్యమాట మహితంబగు తత్కుచముష్యరత్న సం
క్రాంతిని స్వాత్మప్రదేశ మొసఁగన్నది నింపుకపాళిఁ జూచుచున్

వ. అంతట సత్యవాక్యుండగు శాపమోక్షంబున నాబాల్యాను
భూతపదార్థజాలంబంతయుఁ దలంచిన యాత్మసంస్మరణాగో
చరంబగు మనటయున్న మధురలాలసచేతఁ దా వినినవిను
కలికి సంతోసంబునఁ బ్రమోదంబు నద్భుతంబును నాపాదిం
చుకొనుచు నుండఁగ పెంచి తగినయవసరంబు దెలిసి యాకళాపూ
ర్ణుము కరాబుం గాంచి తనకుఁ బునఃప్రాప్తం బైనయామోక్షంబు
కతంబున [illegible] గించి మాం [illegible] మధురలాలస దేవరకు భిక్షు
కస్వామికత్వంబు కడుఁబుట్ట ఘటింపఁజెసెనో యిట్లు శాపము
[illegible] [illegible] తి యని యనేకప్రకారంబుల నాపుణ్యదంపతుల
సంస్తుతించి [illegible] ంటి నాఁటి మహారాష్ట్రరాజ్యభోగంబుకం
టె ననేకగుణంబుల నధికంబై యిప్పటి దేవర పాదపద్మసేవ
పరిపూర్ణ సౌఖ్యంబు నొసంగుచున్నది యది యెల్లకాలంబు
నాకుఁ గలుగ ననుగ్రహింపవలయు నని సాష్టాంగప్రణామం
బాచరించిన నతండు మధురలాలసా బంధుత్వపిశేషజ్ఞానంబున
నతని నెప్పటికంటె మిక్కిలి గౌరవించి గృహంబున కనిపి

మఱియు నభిమతవస్తుభోగసౌభాగ్యముల మనుపమలాలనాపరి
రంభణసుఖంబు లనుభవించుచుండె నప్పుడు. ౨౦౧

ఆ. ఉభయహృదయదేశయుగపన్మణిస్పర్శ
మహిమ నొక్కరొకరిమక్కువపసన
లోకమాఱె యొక్కరొకరి కేర్పడఁ డెందా
శ్లేషసుఖము మిగులఁ జిత్ర మయ్యె. ౨౦౨

క. శుభధర్మశీల యగునవ
ల్లభయత్నముచేత నపుడిలాపతి దనకున్
నభినవకౌముదికిం గల
సుభక్తి గని తదుచితంబు చొప్పడ నడపెన్. ౨౦౩

చ. అలఘుతరానుభావ యగు హైహయకన్యక హారశక్తిచేఁ
దెలివియు వాక్పటుత్వమును దేజరిలన్ నిజపూర్వవాసనా
బలముల వల్లకీరణనపాటవ మెంతయు మీఱఁ దిట్ట భూ
తలవిభుఁ డప్పు డగ్రసతిఁ దద్దయు గానకళాప్రవీణఁగన్.

చ. సకలమహీజనావనవిచారము సంధిల నంత నోలిఁ దా
నకలుషధర్మశోభిని మదాశయపుత్రిక యత్నమొప్ప భ
ర్తకుఁ దెలిపెన్ స్వరాష్ట్రపరరాష్ట్రగుణాగుణవర్తనల్ సనా
యకపరిరంభకాలముల నప్పటికప్పటి కెచ్చరించుచున్.

సీ. [illegible] యక్షు[illegible] బట్టు [illegible]
పసి [illegible] చెప్పించుం [illegible] చెంబుల
[illegible] పుణ్యము [illegible] పరా[illegible] యాగమ్యు [illegible]
[illegible] యా[illegible] ప్యతత్వ లరసి యాడించు
ప్ర[illegible] [illegible] [illegible] [illegible] మీద
[illegible] బిస [illegible] ము [illegible] ములను
నాత్మ[illegible] [illegible] [illegible] మాత్రము [illegible]
పగ దసి చెప్పించుం దగినరీతి

గీ. మధురగలారావ[illegible] షట్పద శేష
సమ [illegible] తతచాతకా[illegible]
[illegible] సమస్త [illegible] గుము
భువనము [illegible] సాకల్య పూర్తిం [illegible] ౧౦౭

వ. అంత నా కప్పాంగంతులను మధురలాలసతోడ నేకాంతంబున
[illegible] సర్వజ్ఞత్వ [illegible] వ్యయామా[illegible] ప్రశంసా ప్రసంగంబు
[illegible] దేవ[illegible] త్వంబు తలంపున బోధమం దదీయకీర్త
[illegible] బిహారపరాయణు బని సంభావించుచుం దత్సంగవశం
బున. ౧౦౮

గీ. ఆ విష్ణుభక్తి[illegible] సంతతశయన
పద్మనాభుని సన్నిధి భాగవతుల
వచనముల రసాన్వితుల వాదనకథ
తానొనర్పుట మటంగోనం దలంచుకొనియె. ౧౦౯

క. ఈపగిదిఁ దలఁచుకొని సుక
లాపంబుగ దాని మధురలాలసమంగురా
లాపములచేత వినుటకు
భూపాలునిమదిని వేడ్క పొడమె నెసఁగుచున్. ౨౧౯

ఆ. ఇట్లు వేడ్క పొడమ నిందుబింబానను
యాననంబుఁ జూచి యానృపాలుఁ
డాదరాతిశయము ననురాగమును గరం
బలరుచుండ నిట్టు లనుచుఁ బలికె. ౨౨౦

ఉ. ఆదిమ మైనజన్మమున నంగన యేను గమాముకుందసం
వాదము కావ్యరూపమున వర్తిలఁజేసితి నంచు సంతత శ్రీం
ల్యోదితతావకీనమధురోక్తులలో నది నీమఁగనుగా
శ్రీదనరార నారసి యశేషము నిప్పుడు చెప్పఁగాఁ దగున్. ౨౨౧

క. నీపరిరంభణమహిమను
దీపిత మగు తెలివివేళఁ దిరముగ నది యే
నోపడఁతి కనుట లేదెదఁ
బైపై నీమోఁదితమి విభాసిలు చునికిన్. ౨౨౨

వ. అని పలుకుప్రాణవల్లభునిపలుకులకు నగుచు నమ్మగువ యోజగతీవర దేవరమది కిపు డిట్టిది ప్రియం బదియు చేయుట నాకునుం బరమప్రేమాస్పదంబు గావున నప్పవనకథ యెల్ల వినిపించెద విన నవధరింపు మని పలికి తనకు సకలజ్ఞా

నని చెప్పి యంబుజనాభుని హృదయప్రదేశంబున నలంకరింపుచున్న
ప్రశస్యగనాయకమాణిక్యంబునకు నంజలిచేసి తదీయప్రా
ప్తికారణంబు సనకసనకకళాపూర్ణుని నలఘుప్రతతు మణికం
ఠంబు గన్గొని క్షిప్రము ననుగ్రహం వటపత్త్రశాయిని హృద
యంబునఁ దలంచి యంగురనపరంపర నాకు ననుగ్రహకారి
తి యగుఁగాక యని మనుమన్ బ్రాణతిక్తి యామలక్ష్మీనారాయణ
సామాద్భుతక్షేత్ర మణికర్ణికాక్షేత్రప్రకారంబున నిల్లిని చె
ప్పఁదొడంగెను. ౨౧౩

సీ. అమృతపూర్ణాశ్చర్యతమవిరజానదీ
 మహానవస్థ సంస్కృతికథంబు
పరిగణనాతిగబ్రహ్మాండబుద్బుద
 ప్రకృతిమహార్ధిపారాయితంబు
సూర్యచంద్రాగ్నికోటీనిరపేక్షణ
 ప్రాకృతస్వప్రభాభాస్వరంబు
స్వేచ్ఛాపరిగృహీతసముద్ధవిశుద్ధస
 త్త్వశరీరనిత్యముక్తవ్రజంబు

గీ. నగు మహాప్రాంతమునిఖిలవేదాంతసిద్ధ
పరమకళ్యాణగుణచణబ్రహ్మతత్త్వ
సతతసాక్షాత్క్రియావిభూషితనిజాను
భవసుఖితకోవిదము వైకుంఠపరమపదము. ౨౧౪

గీ. చిదచిదీశ్వరాత్మకము నశేషజగము
నాశ్రయము తోయహుతవహపవనవియద
హంక్రియామహదవ్యక్తావరణము
నగునజాండాలి కవల నజ్జగము మోక్షము. ౨౧౫

క. గణుతింపఁ బ్రకృతిదోషము
లణుమాత్రము లేవు గాని యచటఁ బరఁగు స
త్ప్రణుతబ్రహ్మాదిజగ
ద్గుణమహిమ లనంతకోటిగుణత సమృద్ధిన్. ౨౧౬

క. అరము నరణ్యము ననఁగా
శరధు లమృతమయము లచటఁ జలములూర్మిసము
త్కరశీకరశీతలతర
మరుదురుపులకితతటద్రుమము లై యమరున్. ౨౧౭

క. ఆవిష్ణులోకమున సీ
మావాహిని విరజ యమరు మానితమోక్ష
శ్రీవరణరాగభాగవ
తావళిశుభలగ్నసమయయవనిక పోలెన్. ౨౧౮

శా. ఆసింధూత్తము చేరువన్ సరసి యొం డైరమ్మదీయంబు నా
భాసిల్లున్ జలనీలికాకబరికాపద్మాస్యపుష్పంధయా
లీసంవీక్షణవీచికావళిమృణాళీబాహుకోకస్తన
శ్రీసంపాదితమూర్తిముక్తిపదలక్ష్మీమండలీతర్కమై. ౨౧౯

గీ. ఆసహస్రకరసుప్రాంత నతిశయిల్లు
బిల్వభూరుహ మొకటి శోభితపలాశ
విసరకిసలయసముదయోల్లసనమహిమ
సపరధస్థితసుకపుంజ మనఁగఁ దనరి. ౨౨౧

ఆ. ఇంపు మీఱు సరసనాతయు సశ్వత్థ
శాఖ యొకటి సామసదన మనఁగ
మహిమతో సుపర్ణమయమును శాఖాత్రయీ
శోభితంబు నగుచు శ్రుతులు పొగడ. ౨౨౧

చ. వెలకొని యామ్రభూరుహమునీడను బంచశతాప్సరస్సమ
ద్యుతులు సుమార్గణజ్ఞుల విభూషణంబు లనేకముల్ కరం
బుల ధరియించి వ్రేలుచు సముత్తత నచ్చటి కేఁగుదెంచు వా
రల కెదురేఁగి చేయుదురు ప్రార్థన సంధిలఁగా సలంక్రియల్

సీ. కలికికస్తూరిచూపుల పేరఁ బర్వము
వ్యాపుసల్లగల్వలు వైచి వైచి
మందహాసము ననుచందనోదకములు
పలుపాఱు మోసులఁ జిలికి చిలికి
హారంబు లిడుచు బాహారుచిచ్ఛలమున
భుజములందు హరిద్ర పూసి పూసి
శ్రుతిభూషణము లమర్చుచు హస్తకాంతికుం
సుమములు చెక్కిళ్లఁ జమరి చమరి

ఆ. యలరఁ జేయు నచ్చరలపిండు నుక్తిక
న్యలను బెండ్లియాడి బలియు నున్న
క్రొత్తపెండ్లికొడుకుఁ గోమటులనయ్యాన్యు
లాడుతద్వధూవయస్యలనఁగ. ౧౧౩

వ. ఇవ్విధంబునఁబరమాద్భుతంబైనయాభువనోత్తమంబునగు

గీ. ఉభయకర్మతంత్రులకు సయోధనీయ
మగుట నామ్నాయము లయోధ్య యని నుతింప
వాఙ్మనసగోచరము గాని వైభవమునఁ
బ్రబలు రాజీవలోచను రాజధాని. ౧౧౪

సీ. ఘట మంచుఁ బట మంచుఁ గారుయుక్తులఁ బెంచు
దుష్టతార్కికులకు దూర మగుచు
శ్రుతి యంచు స్మృతు లంచు శుష్కకర్మము లెంచు
మీమాంసకుల కప్రమేయ మగుచు
ఝరి యంచు ఖరి యంచు జనులవీనుల నొంచు
శబ్దైకరతుల కసాధ్య మగుచు
మృష యంచు మిష యంచు విషమోక్తిఁ గలహించు
నద్వైతపరుల కప్రాప్య మగుచుఁ
గృష్ణ విష్ణో హృషీకేశ కేశవ యను
భక్తుల కొకప్పనును దుర్లభంబు గాక

కరఁగుఁ బ్రకృతిసిద్ధమౌ స్వచ్ఛతరము
గుణితరాసందుగ్ధసింధు వైకుంఠపురము. ౧౨౮

చ. తనరఁ బసిండి మేడలను దానవమ్మృతగోపురాలయంబులు గోష్యభూము
లు, స్వాదులఁ బంచబాణరాచలువ నేలలు పచ్చికచోళ్ళు కంజి
గుళ్ళ, జడిగొను పస్మాగమణిసౌధములుం దలిరాకుమ్రాఁ
కులం, బతంగతులపిచ్ఛిభ్రిగత భాసురతత్ప్రతిబింబజాలముల్

క. పరమానందమనోజ్ఞతఁ
గరము గ్రాహ్మరాణపరవిశ్వాసము దనరం
గరువపుఁజాతులగరితల
గరగఁగఁ గలగను నగరిగమకు సమయున్. ౧౨౯

చ. పిసిపిరి రచింప నీలి తనూవిం తగునవ్వులసొంపు గల్గఁ గ
స్తురికలయింపు లీల తమచోకపుఁజూపులయింపు గల్గఁ
గ, ప్పూరము లౌగ్రసుమ్ముల లీల తనుపుణ్యనఖద్యుతి పెంపు గల్గ సం
చరుడుగఁ జూపని యొప్పగడ సఖ్యాయిలీలఁ జరింతురంగనల్

సీ. విసిలవెండిమడిపేరఁ బటసుద్ధసత్త్వంబుఁ
దలిరాకు సెపమున సలఘుకృపయు
దశమిమంచునిస నాత్మఁ గలకృష్ణకాంతియుఁ
బుష్పాళ్ళు నాఁ గల్మిపాలఁతిడాలు
మధుకైతవమును సస్మిత బాష్పధారలుఁ
గలికాచలంబునఁ బులకములును

సౌరభసంజ్ఞ సుజ్ఞానసవాసనయుఁ బ్ర
రెలమివేఁట సౌఖ్యవిలసనంబు

గీ. వెలిఁ బ్రకాశింప నిత్యముక్తులు నిజేచ్ఛఁ
గోమరుమీఱంగఁ దగులతాకుంజసౌప
ధారు లగుచు వర్తింతురు తత్పురంపు
బహువిధోద్యానవాటికాభ్యంతరమున. ౨౩౦

చ. అలిశుకకోకిలాదివపురాశ్రయలీలఁ దమున్ భజించు ని
త్యుల సుమనఃఫలాదిపరితుష్టులఁ జేయుచు వారిఁ బ్రేమ
ముక్తులకు వినోదలీల సముద్ధురవృత్తులఁ జెందు నైనవా
రలు హరిదాసు లెప్పుడుఁ బరస్పరభక్తిపరాయణుల్ గదా.

సీ. కొన్ని సౌభాగ్యసంపన్నలక్ష్మీశపాదాం
భోజలాక్షాలక్ష్మపూజితములుఁ
గొన్ని భూదేవివిఘూర్ణత్కిటీటోత్క్షవీ
క్షాపక్ష్మలితగుళుచ్ఛవ్రజములుఁ
గొన్ని నీళానఖాంకూరవిన్యాసచం
ద్రకితప్రవాళసంతానకములుఁ
గొన్ని భాగవతగోకోన్నతక్రీడాపి
భూషితచ్ఛాయావిశేషితములు

గీ. నగుచుఁ బరవాసుదేవవిహారకుతుక
విభవముల కాస్పదంబులై వెలయుచుండుఁ

దత్పురోభాగములు నిరంతరపరాగ
పుష్పగనవృష్టి శీతలభూతలములు. ౨౩౨

వ. అట్టి దివ్యవస్తుశోభనంబులం గరంబు గనుపట్టునట్టియాపట్టణమధ్యప్రదేశంబునందు. ౨౩౩

సీ. రవిచంద్రకోటిభాసురసాంద్రరత్నశ్రేయ
మహనీయదీప్తిసంపదలఁ బొదలి
వేదప్రసిద్ధమై వెలయు నద్భుతరత్న
మయసహస్రస్తంభమండపమున
మహితవిభూతియుక్తవిచిత్రరూపమై
ధర్మాదిసూపపాదములతోడఁ
జెలువొందు మాణిక్యసింహాసనమున స
హస్రదళాబ్జమధ్యంబునందు

గీ. శేషతల్పాధిరోహణుఁడై సిరియు ధరయు
నీళయును భజియింపంగ లీల నుండుఁ
గేవలబ్రహ్మవిలాసానుభావభావి
తాఖిలాజాండవర్తనుం డచ్యుతుండు. ౨౩౪

గీ. ఆసహస్రపత్త్రంబు పూర్వాదిగాఁగ
సకలదళములను విమలాదిసతులు నిలిచి
హరి భజింతురు చామరహస్తలగుచుఁ
గమలనిలయలీలావతారములరీతి. ౨౩౫

చ. అతులితభక్తిఁ బూర్వదిశయందు సమగ్రమహాయశస్విసూటిఁ బోఁ
గుతుకము మీఱఁ గాంచి సడికుంచితుఁడై మహిమఁ గొల్చు సేయు
సంతతమును హస్తకంకణాగ్నిగ్రాణతత్కనకవ్రజంబు లవిభ్ర
స్థతన పరాకు స్వామి యనుశబ్దములాగున నచ్చెప్ప బరఁగెన్.

సీ. శయనాసనాంశుకచ్ఛత్త్రపీఠికంబులు
దాన నైన ఫణికులోత్తముఁడు గొలువ
ధ్వజము వాహనము వీవనయు నాదిగఁ బెక్కు-
రూపులై గరుడుఁడు వాహాళిఁ గొలువ
వఱలువిద్యాధిదేవత యైన వేత్రంబుఁ
బూని సూత్రవతీవిభుండు గొలువ
నారక్షకత్వ మింపారఁ దత్పురిఁ గాచు
కుముదాదినిత్యసంఘములు గొలువ

గీ. భువనముల దుష్టనిగ్రహంబునకుఁ దాన
పాలుపడి యున్న యాయుధపంచకంబు
జయజయధ్వను లెసఁగంగఁ జారపురుష
భావమునఁ గొల్వ నావిశ్వభర్త మెఱయు. ౨3

మ. ర. కెందమ్ముల సడఁకించుపదంబులు
నిందువైభవము నేలునఖంబులుఁ
గర మరు దగుచొక్కపుఁ జిక్కుఁదొడలును
గరికరవిభవముఁ గాదనుతొడలును

బడిఁగొన నార్ద్వని రుచిబంగరు పట్టువును
మెరసెడి తగునూలి మొలనూలి చెలువును
భువనములు గాంగ గనుపొందు విల్లనియును
గవిసి యుగంబులం దనరెడు సిరియును
ఘనమైన యానంద మగు కౌస్తుభమును
దనరఁగు సరసిజయమున శ్రీసింగభవును
ప్రాకృతిమయాతఁ బ్రాప్తమౌ శ్రీవత్సము
పికసల్లఁగఁ బర్వాఘను వత్సము
ఘనాంబ్రికిరణాత్మక మగు శంఖంబును
మనసీయామనోమయ చక్రంబును
దనర నాకపిచిత్రపుసోయగమును
ఘనపుష్పమున మనోజాంబుజయుగమును
సురగతల్పసునాస సూర్యదినకరమును
బరఁగినజానుపు పై నోకగరమును
దివ్యమకరకుండలసువిలాసము
భవ్యకపోలప్రకటితహాసమ్ముఁ
బవడమును గణింపని నెమ్మోవియు
నవచంపకనిభ నాసికగోవియుఁ
దెలిదమ్ముల నగు తీరునయనములు
బోలు పలరెడు కనుబొమల చెలువములు
గనుఁగొనఁ నిం పగు కస్తూరి నామము

ననుపమాన మగు నలకస్తోమముఁ
గలకల నగు చక్క నిపదనంబును
ధళధళ మను రత్నకిరీటంబును
ననుకృతజలధర మగు వర్ణంబును
దినకోటుల సరి యగు తేజంబును
గలుగు దివ్యమంగళవిగ్రహమును
నలరు భక్తనిత్యానుగ్రహమునఁ
బరఁగు రమావిభు పరమపదేశ్వరు
నిరవద్యాత్మకు నిత్యు నిరీశ్వరు
నజు నచ్యుతు హరి నఘసంహారుని
ద్రిజగన్నాథుని ద్రిగుణవిదూరుని
నఖిల శేషిఁ గరుణైకపరాయణు
నిఖిలవేదవర్ణితు నారాయణుఁ
గొలిచి నిత్యముక్తులు ప్రమదంబున
నలరుదు రక్కడ నతివిభవంబున. ౧౩౮

వ. అందు. ౧౩౯

సీ. తనవిలోచనసంజ్ఞ ధవునకు భువనస
ర్గముఖక్రియాచార్యకంబు నడపఁ
దనవిలాసంబు కాంతునకు శృంగారసా
మ్రాజ్యనీతిధురీణమంత్రి గాఁగఁ

దశసహస్రశీర్ష నాథునకు దశాకృతి
ప్రకరణసూత్రధారత వహింపఁ
గనముల్ఁ బెంచు భర్తకు భక్తవాత్సల్య
కల్పితాకారవిధానకారణముగ

గీ. సకలకళలందుఁ దోడునీడగుచు మెలఁగు
సధిపనకుఁ బాలమున్నీటియాఁడుబిడ్డ
యగు రమకుఁ బాటుక్కువ నవిరతంబు
సురనగు దొంపక యశోదను దన్నుపచరింప. ౨౮౦

ఉ. ఆజగదేకపూత తగుసత్ప్రసంగవశంబునన్ సము
ద్వేజకభూరిసంసృతినిషీదవాసలతవ్యమానసా
నాజనకోటికిఁ బ్రోదుకరుణారస మాత్మఁ గదుం దోలంక నీ
రేజదళాక్షుఁ జూచి మృదుకీతి వినీతి దలిర్ప నిట్లనున్. ౨౮౧

క. దేవా యిపు డొకయర్థము
దేవర నడుగంగ బుద్ధి దివిరెడు మిగులన్
నావిన్నపము ప్రసాద
శ్రీ వెలయఁగ నొకటి యవధరింపఁగవలయున్. ౨౮౨

ఉ. ఈభువనంబు లెల్ల సృజియింప భరింప హరింపఁ గర్తవై
శోభిలువాఁడ వీవ మధుసూదన యంబుజసంభవుండుఁ జే
తోభవవైరియున్ గ్రమముతో భవదీయకృపాసమర్పిత
ప్రాభవులైరి కదా కనిరి పన్నడ సర్గలయాధికారముల్. ౨౮౩

గీ. జీవకోటుల నుభయకర్మావళీఫ
లానుభవమున దగఁ జేయ నాత్మఁ దలఁచి
నీవు బ్రహ్మాండసృష్టిరక్షావిలయము
లిట్లు గావింతు వని నుతియించు శ్రుతులు. ౨౪౪

ఆ. అదియుఁ గాక మొదలు తుద లేనిసుకృతదు
ష్క్రియలు భోగమునఁ దఱింపరామి
యరసి యాత్మబోధనార్థమై వేదశా
స్త్రములు గలుగఁ జేసి తమలకృపను. ౨౪౫

ఉ. అట్టిశ్రుతిస్మృతుల్ దెలుపునట్టియుపాయము నాదరింప కి
ట్టట్టు చరించి ముక్తి కెడ నైనజనంబులఁ బ్రోవ మనసా ప్రప
న్నట్టన రామకృష్ణముఖనిర్మలమూర్తులు దాల్చి నీవు ని
న్నట్టు నుతింప నేర్తుఁ బరమేశ నకారణసత్కృపాపరా.

ఉ. ఇంచుకయేని వేసరక యీగతిఁ జక్రికిలిగట్టి పాలు ద్రా
గించువిధంబునన్ బలిమిఁ గేశవ నీవు హితంబు నేర్పుచో
నెంచఁ గృతార్థుఁడౌ కడఁ గడింతి మోక్షానిసమస్తజీవులుఁ
గొంచక యంతకంతకును గ్రుంకెద దుర్గభవార్ణవంబులోన్

క. ఇది యంతయు నీమాయా
భ్యుదయవిలాసంబు దెలియఁ బురుషోత్తమ నీ
మదిలో నెయ్యది దలఁచిన
నాదవక మాన దని తోఁచుచున్నది నాకున్. ౨౪౮

ఉ. కావున నిట్టివిప్రులకుఁ గారుణికోత్తమ నీయనుగ్రహ
శ్రీవిభవంబుచేత నమ్మతిస్థగఁ గోరెద సర్వశేషి వా
దేవకునన్ విశేషము మఱిం గలదే యొకకొందఱన్ భవా
భావనుఁబో సఁజేయభవబంధులఁ గొందఱఁ జేయ నచ్యుతా

వ. అని యుపశ్లేషంబు సకలరక్షణార్థంబుగాఁ బరమకరుణావేశ
కలితహృదయ యగుచుఁ బలుకుతన నెయ్యంపుఁదొయ్యలి
తియ్యంపుఁబలుకుల కయ్యంబు జాఱుం డిచ్చు మెచ్చుచు న
త్యాదరంబున నమ్మహాత్మునకుఁ బ్రసాద మేదురదరహాసితలో
చనంబుల వీక్షించి. ౨౮౦

క. జనకునకుఁ దనుజ జనకుఁ
దనయులు పుత్రపౌత్త్వాదిధర్మము మిగులన్
ఘనమగు బ్రహ్మ గాన సికి
యనుపమకారుణ్య ముచిత మరవిందముఖీ. ౨౮౧

ఉ. అంబురుహాక్షి నీపలికినట్లు యసంకుచితప్రభావధాక్
ష్యంబున సంప్రవర్తిలుట సత్యమ యైనను వారివారిక
ర్మంబులు చూచి కొందఱ సమంబుగ నెవ్వరిఁ బ్రోవవచ్చునెం
దుం బరికించి చూడ గుణదోషవివేక మనార్యకృత్యమే.

వ. ఆర్యానార్యకర్మంబు లేను బ్రియాంగంబులుగాఁ గొనుట
కును దదుభయవ్యవస్థానిమిత్తంబైన వేదమహాపాజ్ఞ లోకం
బున నిలుపుటకును గారణంబు మత్స్వాతంత్ర్యంబ కావున

వారివారకర్మంబులవెంబడిసు యేను శుభ... బొనట్టు పెంట
స్వాభావికంబుగఁ దెలిసికొ మ్మని యుప్పసగను. ౨౫3

క. విను మట్లైనను శుభవ
ర్తన కించుక బుద్ధి జనుఁడు దలకొల్పినను౯
త్రన యది యే నీడేర్చుచు
ఘనకారుణ్యమునఁ బ్రోతుఁ గంజదళాక్షీ. ౨౫౪

చ. సుకృతములందునుం బరమశోభనమైనమదర్చనాప్రసి
ద్ధికిఁదలఁపుల్ జనంబుల మదిం దలకొల్పనఁగా ... గృపా
ధికత దశావతారసముదీర్ణవిహారసుపూజనుఁటుల్ పరా
త్మకులకుఁదన్మహామహిమదర్శనముం... సేయుదున్

వ. మఱియును. ౨౫౬

క. అమృతపదప్రాప్తి కుపా
యము లగుమత్పూజనాదు లఖిలజనులకున
సమకూర్పనె యుండుదు ని
త్యము శ్రీరంగాదిదివ్యధామములందున్. ౨౫౭

తరల. ఇదియుఁ జాలక యింకనుం గృప నెల్లజీవులఁ బ్రోవ నీ
మదిఁ గడుం దమకించి తేనియు మానసంబున నాదు స
మ్మదము మిక్కిలి యెంచి చూడ సమస్తజీవదయాంశు తా
భ్యుదయ మెవ్వరి కింపు గాదు పయోజపత్త్రవిలోచనా.

వ. కావున నస్మదనుష్ఠానంబునం జేసి యిప్పు డొసరెప్పపి శేషంబు విను
మస్మల్లోకానుగ్రహార్థంబుగా నేను నిత్యసన్నిధిస్థానంబులు
గా నంగీకరించిన శ్రీరంగకాంచీవేంకటాచలాహోబలపురు
షోత్తమాదిదివ్యస్థలంబుల కరిగి సేవింప నోపకున్నను దమ
యున్నచోట నేయుండి తత్తద్దివ్యదేశనివాసు నన్ను నిజేచ్ఛా
నుసారంబునం దలంచి కేలు మొగిచి నన్ను భజించినవారిని
సంసారంబు నుత్తీర్ణులం జేయుదు నని యానతిచ్చిన సంతసిల్లి
యవియ చాలు నని యమ్మహాదేవునిదీనవాత్సల్యంబు ననేక
ప్రకారంబుల సన్నుతించుచు నని చెప్పి మధురలాలస యా
శ్లాఘాపూర్వకముగ రాజుం గనుంగొని యిది యిప్పుడు మీర
లడిగిన భవదీయపూర్వజన్మవిరచితలక్ష్మీనారాయణసంవా
దకథాప్రకారంబు భవత్ప్రశ్ననిమిత్తంబున నిశ్శ్రేయసను
లభ్యోపాయంబు దొరికె నేడు సుదినంబయ్యె మదీయజన్మం
బు సఫలం బయ్యె నని పలికి శ్రీరంగాదిదివ్యదేశమాహా
త్మ్యంబులను వినంగిందుము నింతభక్తివత్సలుండవే యని పర
మపురుషార్థంబులకొక్కనాథు నారాయణుం దలంచి ప్రణా
మిల్లెం గళాపూర్ణుండును దబాదిగా సత్యాదరంబున విష్ణు
సేవ గావించుచు ధర్మమార్గంబున రాజ్యపరిపాలనంబు సే
యుచు. ౨౧౯

తే. సమ్మదమున మీరుం దనయగ్రజాయుతముగ
మధురలాలస యుందు ననుర్త్యనిభుల

సుతులఁ గాంచెఁ గ్రమంబున సుప్రసాదఁ
డనఁగ సరసుఁ డనంగఁ బెంపారుఘనుల. ౨౬౦

క. వల పమరఁగ నవవర్షం
బులసతి దన కేళి కొదవి భోగక్రియ నిం
పలరెడునట్టుగఁ జేసెం
దలఁపఁగ నిది చిత్ర మనఁగ ధర నాతఁ డేలెన్. ౨౬౧

గీ. ఆయిలాతలవిభుమహనీయకీర్తి
పుండరీకంబుఁ బాయక యుండులక్ష్మి
వేడ్కఁ దాల్చిన సంపంగెవిరులబంతి
కరణిఁ గాన్పించు బ్రహ్మాండ మరసిచూడ. ౨౬౨

ఉ. ఆయవనీశ్వరున్ విమతు లాజి నెదుర్కొనుపాటివారు లే
రేయెడఁ గల్గినన్ వ్రణము లించుక తద్బలసత్క్షకోటికిం
జేయఁగ లేరు చేసినను జృంభితతన్మదకుంభికుంభవ
శ్యాయతనిర్జరీకుచములంద యావి న్నఖఘాతమాత్రముల్.

శా. తద్ధాటీసమయంబులం జటులగాంధర్వాళిపాదాహతి
ప్రోద్ధూతక్షితిధూళి నిండెడుమహాంభోధిన్ ద్విషన్మండలీ
శుద్ధాంతప్రమదావిలోచనము లశ్రుప్రౌఢిచేఁ గ్రమ్మఱన్
వృద్ధింబొందఁగఁ జేయు మీనసఖతావిఖ్యాతి సార్థంబుగన్.

ఉ. రూపవిలాసవైభవనిరూఢిన కాదసమాస్త్రికౌశలుం
డాపృథివీశుఁ డొండొకక్రియం బరికించిన మన్మథుండ యు

గ్రీపిత కాంతుఁ దక్షను సుదీర్ణ విహారము చేత శాత్రవ
ప్రస్తరము న్నిబింపఫురకాంతుఁ నొండొరుతోడఁ గూర్చుటన్

ఉ. స్థిరుఁడు ... దక్షుఁ ... విహారుఁడు బంధులోకమం
దారుఁడు సీతిమార్గసము ... లోకపవిత్రకీర్తివి
స్తారుఁడు దోషదూరుఁడు నితాంతగభీరుఁడు నిత్యశోభనా
కారుఁడు ధర్మసారుఁ డవికారుఁడు తజ్జనపాలుఁ డెయ్యెడన్

గీ. అతనిగుణము లెన్నఁగఁ జతురాస్యుఁడైన
నచతురాస్యుఁడు క్షముఁడు నధిక్షముండు
ధర సహీనుఁడు హీనుఁడు దక్షముఖు ల
దక్షముఖు లని సరికి వేఱ తడవ నేల. ౨౬౭

ఉ. పూర్ణసను స్తసద్గుణవిభూషితుఁడై పొలుపొందు నాకళా
పూర్ణుకథ ల్వినం జదువఁ బొల్పుగ సంతతి వైభవాదివి
స్తీర్ణశుభంబుకల్మికజుదీవన మున్నది గల్గెఁ గాన నా
నిర్ణయ మార్గు లెల్ల మదినిల్పివినుండు పఠింపుఁడింపుతోన్

ఉ. భవ్యత నెల్లదేశములఁ బ్రస్తుతి కెక్కుచు మీఱి యిమ్మహా
కావ్యము సుప్రసిద్ధ మగుఁగావుత నిత్యము సర్వలోకసం
స్తవ్యనిజస్మృతిన్ వెలయుతాండవకృష్ణుకృపన్ బవిత్రశా
స్త్రవ్యసనాతిధన్య మగుసజ్జనకోటియనుగ్రహంబునన్.

శా. శ్రీరోచిష్ణుకటాక్షవీక్షజయాలక్ష్మీసంతతాశ్లేష మో
గ్యారాజద్భుజ యోరసీటిపురబుక్కక్షోణిపాలాన్వయ
క్షీరాంభోనిధికౌస్తుభాయితమహాస్సేమోద సంగ్రస్యుగ
న్నాగక్ష్మావరపాత్రగోత్రతిలకా నంద్యాల కృష్ణాధిపా.

క. శోభిత వైభవరూపసు
నోభవ కొండాంబికాతనూభవ భూరి
శ్రీభవ పరిశమితారి
ప్రాభవ బుధవర్ణ్యమాన రామసమానా. ౨౭౦

వన. శైలవరధీర నిజసంగరపవిత్రా
ణాలఘుసిచార సకలాంగనుతగోత్రా
పాలనవిహార యవిభంగజయసూత్రా
శీలసగభీర నరసింగవిభుపుత్రా. ౨౭౧

గద్య. ఇది నిఖిలసూరిలోకాంగీకారతరంగితకవిత్వవైభవపింగళి
యమరనార్యతనూభవసౌజన్యజేగీయసూరయనామధేయ
ప్రణీతంబైన కళాపూర్ణోదయం బనుమహాకావ్యం
బునందుఁ బ్రబంధపరిపూర్తిశోభనం బైన
యష్టమాశ్వాసము సర్వంబును
సమాప్తము.

ఓంతత్సత్

టిప్పణి.

(కఠినపద్యభాగములఘువ్యాఖ్య.)

ప్రథమాశ్వాసము.

౧. నిటలనేత్రుని యొక్క ఫాలభాగమున రాజిలుచుండు మపంకసం కాశిత మైన నయనమున్ భాసమణి యను నెడిదినమణిచే సజ్జనహృదయాబ్జము లకు శాశ్వతప్రకాశ మొసంగు శ్రీవిష్ణుతత్త్వము నంద్యాలకృష్ణ ప్రభుని నిత్యవైభవ శ్రీసంపన్నుని జేయుంత మని భావము. ఇట నవిరత మనునది సామాన్యప్రభాత కాంతికి నిత్యత లేదనియు నీనవీనసూ ర్యుడు నస్తమయ మెన్నడు గాక సదాప్రకాశమాన మగుచుండు ననియు భావము. నే న్నంద్యాలకృష్ణవిభుని నిత్యశ్రీవిలసితుని జేయం జాలినయు న్న సూర్యుడు లెస్సు మనగును.

ఈ పద్యమునందు కవి నాటకములో నాందియందువలె నించుక ప్రాబంధ్యార్థ్యనము గావించియున్నాడు. ఇందు లావణ్యవతీశబ్దము కథానాయికను, మణికంధరము మణికంధగమణిహారములను, నవీనార్కపదము బాలభానుని పతి నున్న మోహరేఖను చతుర్ముఖుని చెంత నున్న సగస్వతితో పోల్చినగంభాననలయాబయులవృత్తాంతమును, సూచించు చున్నవి.

3. శంకరశరీరము కుడివైపున పురుషాకృతియు నెడమపట్టున నారీరూ పమును మిళిత మై యుండుటచే నిట్లు వర్ణింపబడినది. దక్షిణకరము పార్వతీభాగ్యమున నున్న పయోధరమును పట్టునపుడు నటువైపు నొంగ నాయుమావామకరము దానిని సిగ్గుచే వారించినది. అనివారణ మునకు కారణ మలుక యనుకొని తనదక్షిణహస్తముతో నాదా

క్షోణియొక్క లలిత మగుకపోలతలమును మృదుల మగుపదతలమును తాఁకుచు నిజానురాగసంపదల వెలిఁబుచ్చునర్ధనారీశ్వరుఁడు కృతిపతిని కాపాడుఁగావుత.

౭. అజాగళస్తనసగోత్రులు = మేఁక మెడ చంటివంటివారు. ఎందులకును పనికిరానివా రని భావము.

౮. ఈపద్యమున కవికిని పాలుపితుకునతనికిని పోలిక తెలుపఁబడినది. (కవిపక్షు) యతిభ్రంశములను గావింపక సాంతము లగుసాహిత్య సంపదలను పాండిత్యంపుసొంపులను బాగుగా నెఱిఁగి కవిసమయములనతిక్రమింపక నోటుమాటలచే ధ్వన్యర్థములను చెడఁగొట్టక మృదుపదములచే భావముల వెలయఁ జేయుచు నర్మికయందు బిగి సడులనీయక తక్కినగుణాలంకారాదులయందు ప్రమాదపడక జాగరూకుఁ డై యుండుకవి కీర్తి గాంచును. (గోపాలకపక్షు) ఆవు సీద దీస్సుకొనుట కవకాశ మిచ్చి దూడపై నావునకుఁ గల్గుప్రేమ గుర్తించి పాలు పిదుకువేళ దాఁటనీక కాఁకుటుఁపులచే మొదపను బెదరింపక ఇంపుపలుకులచే లాలించి బందము వేయుటకు మఱపు చెందక చే యెట్టిలోటును లేకుండ జాగరూకుఁ డై యుండుగొల్లవాఁడు శ్రీగముఁ బడయును. కవిగోపులు మెలఁకువతో వర్తింపకున్నచో కృతిగోవులు కీర్తిక్షీరములు సమకూర్పకపోవుటయే గాక వారిని పరిహాసపాత్రులనుగా చేయు నని భావము.

౧౭. ఇట కృతిపతిచంద్రుల కభేదాధ్యవసాయము చూపఁబడినది. (కృతిపతిపక్షు) కువలయము=భూవలయము. (చంద్రపక్షు) కలువ.

౧౮. ఇందు కవి చంద్రుని కుమారస్వామికన్న మిన్నఁగా వర్ణించినాఁడు. కుమారస్వామి ముక్కంటిపట్టి యయ్యు నొక్కతారకుని మాత్రమే జయింపఁ గలిగెను. చంద్రుఁడు త్రినేత్రపుత్రుఁడు కాకున్నను లెక్క

లేనితాఁగుల కన్యపతి యయ్యెను. అత్రిలోచనభవుఁడు = అత్రిముని కంటినుండి పుట్టినవాఁడు. (చంద్రుఁ డత్రిమునిపుత్రుఁ డని పురాణ ప్రసిద్ధం.)

3౧. సంగ్యాల నాగభూపాలుని గణభేరులమ్రోఁత వినినంతనె యెల్లరాజులును దిగులొందఁగా నింద్రాదిదిక్పతులుమాత్రము భయపడకుండిరఁట. ఇట్లుండుటను శ్లేషచే కవి సమత్కరించినాఁడు.

ఇంద్రుఁడు, స్వారాడ్భావంబు, స్వ + అరాజభావంబు = తాను రాజు కాకుండుట. (స్వర్గమునకు ప్రభు వగుట అని వాస్తవార్థము.)

యముఁడు, మిత్రపుత్రతన్ = చెలికానికొడు కగుటచే. (సూర్యుని కుమారుఁ డని వాస్తవార్థము.)

వరుణుఁడు, వారుణీ...చేన్ = కల్లు త్రాగినమత్తతచే. (పడమర దిక్కు నాశ్రయించుటచే నని వాస్తవార్థము.)

కుబేరుఁడు, ధనదుఁడను = ధన మిచ్చువాఁడను. దిక్కు = రక్షకుఁడు. (తూర్పుమొదలగు దెస లని వాస్తవార్థము.)

3౨. పగలు శత్రునృపులు; పగటిపూఁట. సూర్యునిప్రతాప మెక్కువ యైన కొలఁది పగ లధిక మగును గాని తగ్గదు. సారభూవిభునిప్రతాపమున పగలు గగనారవిందమువలె వినవచ్చునే కాని కనవచ్చుట లే దని భావము.

33. ఇందలి 'సవాయిబకీను' 'మదుపనమల్కు' అనునవి తురకబంట్ల పేళ్లు.

34. వాసిగల...తోడన్ (సైన్యపక్షము) వాసిగల = ఉత్కృష్టగల, అతివిభ = అధికమగు కాంతి గల, అసిప్రాస + ఆదులతోడన్ = కత్తులు ఈఁటెలు మున్నగువానితో (కావ్యపక్షము) ప్రసిద్ధ మగుయతియు ప్రాసయు మున్నగువానితో.

౬౮. (రాజపక్షు) కరజ...స్థితి, [illegible] (రాజపక్షు) కరజ=గోళ్లయొక్క, శ్రీ=సంపదచే (రాజపక్షు) [illegible]...ము, [illegible] గొప్పదగు, ప్రహ్లాద సంతోషముయొక్క, [illegible] దుటచే (నరసింహపక్షు) గొప్పవాఁడగు ప్రహ్లాదుని [illegible] మటచే.

౬౯. సహోవస్థాన...బాలు=ఒంటరింటితో కలసి యున్న [illegible] లరెండలు. అనిర్మర్యాద వైచిత్రి=అత్యధిక మైనవిచిత్రత.

౬౭. (రాజపక్షు) విబుధ...నన్ విద్వాంసులకు [illegible] భూములు దగుటచేత (మేరుపక్షు) దేవతల కాశ్రయ మగుటచే (రాజపక్షు) [illegible]...నస్= ఇతరులకు మేలు కలిగించుధర్మమార్గ ప్రవర్తనము చేత (మేరుపక్షు) ఈ శ్వరున కిష్ట మైనవిల్లగుటచే.

౬౫. (అరిపక్షు) స్వస్త్రీసుఖప్రద తమ [illegible] గా [illegible] ట (ప్రత్యర్థిపక్షు) దేవతాస్త్రీలతో [illegible] గా [illegible], ఉద్యోత కృపాణుండు (అరిపక్షు) ఉద్యత్కృపా [illegible] యించుకంతదయ కలవాఁడు (ప్రత్యర్థిపక్షు) [illegible] వాఁడు.

౭౫. గుడిసెలలో [illegible] గా [illegible] ల్పింపఁబడిన (తిమ్మనృపుని) గొప్పతనమును [illegible] లనె డిజంతుచే వణఁకుచున్న శత్రురాజులసముదాయము కలవాఁడు.

౮౨. తిమ్మరాజుకీర్తిప్రతాపములు [illegible] పగడములు నై, లోకాలోకపర్వతమందు సింహములగు [illegible] జేగురు జాలగుంపు నై, దిగ్గజకర్ణములయందు వింజామరలును [illegible] పుష్పం గారము నై యొప్పెను.

౮౩. దానవారి, దానవ + అరి=విష్ణుమూర్తి, దాన + వారి=దాన మిచ్చిన ఘనవినోదమునీరు. ప్రశస్తినిధానస్ఫూర్తి (విష్ణుపక్ష) ధ్రువునియొక్క యున్నతస్థితికి కారణమగుట (దానోదకపక్ష) స్థిరమైనమర్యాదకు హేతువగుట, ప్రహ్లాదపోషిత (విష్ణుపక్ష) ప్రహ్లాదుని పోషించుట (దానోదకపక్ష) అధికమగుసంతోషమును సంపాదించుట, శేషభోగిపాణి (విష్ణుపక్ష) శేషాహియొక్క శరీరము ముఖ్యముగా కలిగియుండుట (దానోదకపక్ష) అశేషభోగపరిణతి=సమస్త మయినసుఖానుభవములు ప్రసన్నముగా కలిగియుండుట.

౮౪. దేవేంద్రుసుత్రామునకు పోలుచుటచే ఒప్పుచున్న అవిచ్ఛిన్న మగు వైభవముతో విలసిల్లువాఁడు. (ఇంద్రవైభవము కలవాఁ డనుట.)
సింహాసనములకు రిపుల కారణ మైనయుద్ధరంగములం దడ్డంకి లేని చక్కని భుజాపరాక్రమము కలవాఁడు. (సింహపరాక్రముఁ డనుట.)
సూర్యుని తేజస్సునకు సందేహమును కూర్చుటయందు మిక్కిలి యుత్కట మగురోచిక్క కల ప్రతాపముతో కూడినవాఁడు. (సూర్యుని తేజస్సును మించిన తేజస్సు కలవాఁ డనుట.)
బంధువుల మొత్తమనెడిపాలసముద్రమునకు చంద్రుఁ డగుచున్న గొప్ప యశశ్చంద్రములఁ బలు బలుపుచే ప్రకాశించువాఁడు. (ఇతనిజయములకు మిత్త్రము లుప్పొంగుదు రనుట.)
సమస్త మైనదిక్కులకొనలయందలి రాజుల శిరఃకంపములచే కదలుచున్న పదములయందున్న శ్రేష్ఠమయిన వజ్రమణులకాంతులకు ప్రతిపక్షి యగుకీర్తి వైభవము కలవాఁడు. (ఇతనికీర్తిని తల లూఁచుచు రాజులందఱును శ్లాఘింతు రనుట.)

౮౫. వర్ణాధిక్యత్యాగద్యోగము=ఉన్నతకులస్థుల సంబంధము; అధికాక్షరములు కలిగియుండుట. ఈరెండు పదములయందున్న ప్రత్యక్షపదమునందు అక్షరాధిక్యము కలదు. దానము=ఈవి; నఱుకుట. వర్ణము=జాతి; అక్షరము.

౯౦. దానవారి తొల్లి యదువంశమునం దుద్భవించి ఒక్క ప్రద్యుమ్నునే కాంచెను గాని వందార్యలక్ష్మీభూపతికి పద్మమునం దుద్భవించి భూసురుల వంశమునను ప్రద్యుమ్నులనుగా కాంచెను. దానవారి=విష్ణువు; దానోదకము. ప్రద్యుమ్నుఁడు=కృష్ణుని కుమారుడు; అధిక మగుధనము కలవాఁడు.

౯౮. (భూమిపక్ష) అనంతవిభవాధిక్యము=శేషాహియొక్క వైభవముయొక్క అతిశయము, నగ ... ణంగు=అగినగాహమునం దున్న నేర్పుయొక్క వికాసము, కులగోత్రౌన్నత్యము=కులపర్వతముల యొక్క యెత్తు, అనేకప + అవనగుణ + ఉదారత్వము ఏనుఁగుల సంబంధమైన రక్షణ మనుగుణముయొక్క గొప్పతనము (రాజపక్ష) అనంత + విభవ + ఆధిక్యంబు=అపరిమిత మయిన ఐశ్వర్యాతిశయము, నగ + ఆహవ + సత్ + కౌశల + జృంభణంబు=శ్రేష్ఠ మయిన యుద్ధములందలి మంచి నేర్పు పెంపు, వంశముయొక్కయు గోత్రముయొక్కయు ఆధిక్యము, అనేక + పావన + గుణ + ఉదారత్వము=పెక్కులైన సద్గుణములగొప్పతనము.

౧౦౯. సమస్తవస్తుసంపత్తిచే నొప్పారు న్యాగరాపురి బంగారు మేడల కాంతులనెడిచేతులు చాఁచి స్వర్గపురిని చీరకొంగు పట్టి లాగుచు సంపద్వైభవమున నీవు నాతో నేపాటి సాటివచ్చెదో యమ్మని వివాదము తీర్చుకొనుటకై పురజనులకలకల మనుగర్జింపులతో పిలుచుచున్న ట్లున్నదని భావము. (ఈవర్ణనము తృతీయాశ్వాసమందలిమాయాసత్యగంధుల వివాదమును సూచించుచున్నది.) అంబరము=ఆకాశము; వస్త్రము.

౧౧౦. (దుర్గపక్ష) అహి=పాములయొక్కయు, మకర=మొసళ్లయొక్కయు, ప్రచార=సంచారముచేత, సుదురాసదము=చేరశక్యము కానిది (పర్వతపక్ష) అహిమకర=సూర్యునియొక్క, ప్రచార=సంచారమునకు, సుదురాసదము=పొంద రానిది, సన్నాహనము=కవచము; ప్రయత్నము.

౧౧౮. పుర మనులక్ష్మి పార్శ్వశయానుఁ డగుసముద్రుఁ డనువిష్ణునిపై అలల సంగడు దీర్ఘముగ ప్రతిఫలించుచున్నట్టి ప్రతిబింబ మనుతనహస్తమును చాఁపఁగా ఆసముద్రుఁ డనువిష్ణువు సైతము పరిఖ యనుతనబాహువుయొక్క బంధనముచే సాయంసంధ్యలయందు పురలక్ష్మిని కౌఁగిలించెను. ఇది ఒజ్జలపుచ్చకాయను బోలినధర్మము. ఒజ్జలపుచ్చకాయ=శిష్యులతో పుచ్చకాయ తినరా దని చెప్పి గురువు భక్షించుట. సంధ్యా సమయముల కాంతాలింగనాదులు నిషిద్ధములు. అది యిట్లు జరుగుచున్నట్లు వర్ణించుటచే తప్పుగానులఁ బోవుచున్నల నెవరినో మనస్సులో నిడికొని కవి యీరీతి వెల్లడించె నని తోఁచుచున్నది.

౧౧౯. చేతో...నిరీక్షులు, చేతోనామ=చిత్త మను పేరుకల (మనస్సనెడు) విలోచన=కంటిచే, అచలిత=చలింప కుండునట్లుగ, లక్ష్మీనాథసంజ్ఞ=శ్రీమహావిష్ణు వను పేరుకల, ఆదిమ=మొట్టమొదటి, జ్యోతిః=తేజస్సునొక్క, నిత్య ఎడ తెగని, నిరీక్షులు=చూచుట కలవారు.

౧౨౫. విమాన...పారావాలచేత=విమానములగర్వ మడంచెడి చక్కని చంద్రశాలలందు సుఖవంతు లగువిటులతో కూడి రమించునారీరత్నముల రతికూజితములను నేర్చినపావురములచే.

౧౩౨. బాలిశ...ఆలోకనములు, బాలిశకేళిశత=పలువిధము లగుచిన్నతనపు టాటలయందు, అలసతా=బద్ధకముతో, లసత్=ప్రకాశించుచున్న, అచిరాపతగణ=క్రొత్తగా నంకురించిన, తరుణిమ=జవ్వనము గల, తరుణీ=ఆబసరాలియొక్క, లోల=చంచలములును, అలసాలస=మిక్కిలి మందములు నగు, విలసదాలోకనములు=విలాసవీక్షణములు.

౧౩౩. ఆలపన్=అనుచునట్లు. మన కెప్పుడు ధీనిపొందు లభించునో యని ప్రలాపించునట్లు.

౧౩౮. ఆయామటికిఁ ద్రిపుర తనవిగ్రహపుంజా పనుమికిఁ దీని చెప్పుగా మెల్లగా సొగ యుక్తచే చికిలిచేసి ప్రకాశింపుచు గానితో కీటుల నిగ్రహముల ఖండించి యాగంట్లమార్గమున తా నందుఁ బ్రవేశించి రాఁగాలు.
కటారికి తైలకి కైలది.

౧౩౯. అత్యపూర్వ...సముద్రక్రియలకు = వింతవింత లగునట్టి నవవిలాసములచే, అప్సరఃకీర్తి...వి స్తృతుల్ అప్సరఃకీర్తితో ప్రాయి కీటుల నిస్తృతులను గూడ హరింపఁజొచ్చె ననుట. (ఇది గంధతోడ స్తంభ సూచితము)

౧౪౫. పత్త్రిము...నందితో కొద్దిగా స్వపారితో పిపేసు ప్రగొంటివా యనుట. పల్లవశిఖామణి=పిపుల్ శేషుండు; బిగుసాని నిందించె. పత్త్రిము వ్రాసినట్టు యుండబడెను. పుష్పమునందు తుపిల్లముగా సుంగుగొనఁ బహునందులకు నిశ్చితార్థలాభము.

ద్వితీయాశ్వాసము.

౪౪. రంభామనోహరాకారుఁడు = రంభ మనస్సు నాకర్షించినట్టి యాకారము కలవాఁడు. (నలకూబరుఁడని యతని కర్థము) రంభకు వల్లభుఁడైన నలకూబరునియొక్క యాకారము కలవాఁడు. (మణికంధరుఁడని రెండవయర్థము.)

౪౫. దొంగఁ దేలుకుట్టినట్లు. దొంగకు తేలు కుట్టినచో నోరెత్తక యుండునే గాని యేడ్వఁడు. తనదోషమువలన తనకు కలిగిన యనర్థమును కప్పిపుచ్చునపుడీ సామెతను వాడుదురు.
మూడి చొచ్చి వాఁత వెడలుడువాఁడు = రహస్యముగా లోనఁ బ్రవేశించి బహిరంగముగా వెలికి వచ్చువాఁడు.

౯౩. తాడిం దన్ను వానిం దలం దన్ను వాఁడు = తాటిచెట్టుయొక్క కొనను తన్ను నట్టివాఁడు పైనవానితలను గూడ తన్ను నట్టివాఁడు. అనఁగా నెంతటిశూరుఁడైనను వానినిగూడ మించువాఁడుండునని భావము.

౯౮. నీటనుండు తామర చెఱువులో నీ రెంతలోఁతుగా నుండునో అంత యెత్తుగ తామరపూవు లేచును. ప్రాజ్ఞులు తమశక్తి నెవరియొద్ద నెంతవఱకు కనఁబఱుపవచ్చునో వారిచెంత నంతవఱకే కనఁబఱుతు రని భావము.

౧౦౭. వెఱ్ఱి శిఖ గోఁచలి తలఁ జుట్టు మన్న క్రియన్. కొంత తెలిసినవాఁడు మ్యాను గోఁచలిని తలకు బట్టచుట్టినరీతిని చుట్టు మనునంత మూర్ఖతతో ప్రవర్తించువారిపట్ల నీసామెత నుపయోగింతురు.
కర్మపువాసన పూర్వజన్మములందు చేసినకర్మములసంస్కారము. లోకములో నొండొరుగా శాస్త్రజ్ఞులయ్యు తొల్లింటి కర్మవశమున తప్పుత్రోవను నడచుచుందు రని భావము.

౧౧౯. ప్రాంచత్ ...మునన్ మిక్కిలి ప్రకాశించు మేఘమువలె నల్లనైననీటితో, సారావ...మునన్=ధ్వనితో కూడినయాఁడుతుమ్మెదలగుంపులతో, వ్యాఘోషిత ప్రకటింపఁబడిన, అఘవ్యపాయము=పాపనాశనము.

౧౨౦. మధ్యేతీర...చాంచల్యముల్=తీరమునడుమ నున్న బ్రాహ్మణబృందములచే చక్కఁగ వల్లెవేయఁబడిన యారణ్యకము లను వేదభాగములను చదువుట యందలి యుదాత్తాదిస్వరముల తెలియఁజేయువిలాసములచే చలించుట గలతీఁగలవంటి కనుబొమ లనుతలంపును సంపాదించుట యందలి నేర్పుతో నొప్పుచున్న నీటియలలకదలికలు గలది. యమునానదియందలితరంగముల కదలికలు ఒడ్డునందు వేదములను పఠించుచున్న బ్రాహ్మణులయుదాత్తాదిస్వరములను స్పష్టపఱుచుటకై చేయు

స్ఫటికనుబోమలకు దలికల నిభినగుచు గుచున్నవా న నున్నలు న్నెలపం డువుగా నున్న దని భావము.

౧౨౧. రెండుగట్టుల చెంతను చేరన ద్రాక్ష తీగ ఫలపుష్పములపం క్తి సాహిత్య నమ్ము, తీగల మలయందు గాలిచే కదలుచున్న లానాగ లసనలో ... గానుగమునలె ను, ఒప్పుచుండె యమునానది పొంత ... పర్ణసంగినకినలె నున్న దని భావము.

౧౨౬. శ్రీమత్...సంసుము ... క్కోన మేఘ దయున యుగళ్ళలన్ని ... స్వామి కాలిగో ల్లి నెడిన కుసుమములగుంపు. (ఆస్వామిపాదము ... నుదురు సోకునట్లు నమస్కరించి యని భావము.)

౧౨౭, ఘన...మనోజ్ఞ ... గొప్పసంతోషము ... సేవించి ... నిం డినకౌగిలింత యందలి తొందర యనుభావమును ... నెదురు గా ప్రసరించుతలి ... భావమును ... సాటి లేనిసొం పు గలది. గాలికి కదలి స్వామిపుష్కరిణిలోనిదగు ... గంధ రున కెదురుగా ప్రసరించు నుండె నాపుష్కరిణి మహాభక్తి గలిన యతనిని ప్రేమ మీర కౌగిలించి నట్లు చేతులు చాచుచున్న ట్లున్న దని భావము.

౧౨౮. హరి...స్వాంతము=విష్ణుదేవునిచే నెల్లపుడు నాశ్రయింపబడిన యగ్ర భాగము కలది. (పుష్కరిణి.) విష్ణుదేవునిచే నెల్లపుడు నాశ్రయింపఁ బడినమనస్సు కలది. (తనువు.)

౧౨౯. భక్తి...చిత్తవృత్తి=భక్తి, ఆసక్తి, వేడుక, సంతోషము అనుభావ ములసమ్మేళనముచే నొప్పుచున్న మనోవ్యాపారము కలవాడు.

౧౩౮. ముక్తి...శాలి=మోక్షకారణము లైనట్టి మోక్షము, మధుర మున్న గునేడు పట్టణములలోపల లెక్కించుటచేత మిక్కిలి ప్రసిద్ధితో నొప్పు చున్నది.

[illegible] ...పించుచున్న గుణకామ్రనాథుఁ డనెడి యీశ్వరుని [illegible] యొక్క ఫలమండలి వంగానదితో మాత్సర్యము కలకాలం [illegible] యొక్క [illegible]చే ప్రకాశించుచున్నది.

[illegible]...నిధాయి — అతిశయించిన కామాక్షి యను దేవతయొక్క తపస్సునకు ఫలసమృద్ధిని కలిగించునది. (ఇచ్చట కామాక్షీదేవి యీశ్వరునిగురించి తప మాచరించి యిష్టార్థసిద్ధి పడసె నని పురాణము.)

సరస్వ...ద్విజాళి — నదీరూపము నందినసరస్వతీ దేవియొక్క ఆశ్రమముచే (విద్యావంతు లైన) ఒప్పుచున్నబ్రాహ్మణులవరుస కలది.

బహ్మ...సౌభాగ్యము = బ్రహ్మదేవునియొక్క యజ్ఞమునందలివపాహోమముచే కలిగిన పరిమళముతోఁ గూడఁ బుట్టినశ్రీమహావిష్ణువుయొక్క సాన్నిధ్య మనెడునదృష్టసంపదను తగినది. (పూర్వము బ్రహ్మ విష్ణు నుద్దేశించి కాంచీపురమున నశ్వమేధ మహాక్రతువు నాచరింపఁగా దేవుఁడు వరదరాజస్వామి యై ప్రత్యక్షమయ్యె నని స్థలపురాణము.)

౧౪౩. సుమనః = పూవుల యొక్క. మధూళి = మకరందమందు. గంధవాహస్ఫురితి = పిల్లగాలులయొక్క. చరిత్రము = దాఁటుటచే.

౧౪౪. నేనే మిక్కిలి పుణ్యనది నని విష్ణుసీఁగుగంగతో మచ్చరించి నీ వెక్కువపవిత్రవో నే నెక్కుడుపవిత్రనో తేల్చుకొందము రమ్మని కావేరి యాకాశగంగను తరంగము లనెడుచేతులు చాఁపుచు వివాదమునకు పిలుచుచున్న ట్లున్న దనుట.

౧౪౫. శ్రీరంగక్షేత్రమున కిరువంకల పాఱుచుండు ప్రవాహము లనెడిబాహువులతో సంతతము రంగనాథు నాలింగనము చేసికొనుచున్న దనుట.

౧౪౬. విశిష్టాద్వైతమతమున ముక్తి - సాలోక్యము, సామీప్యము, సారూప్యము, సాయుజ్యము అని నాలుగు తెఱఁగులు. కావేరీనదిని తన్నాశ్రయించినవారికి సారూప్యముక్తిని కలిగించుచున్న దనుట.

౧౫౬. అహమ్మతి...ము=అహంకారము [illegible] విల సిత...ము = ప్రకాశించు మేడలయొక్క [illegible] ౧౦౧౧యొక్క ప్రవాహమందు [illegible] మనెడిబుద్ధిని కలిగించునట్టి దర్శనీయములైన [illegible] దృష్టులచే నలంకృత మైనది. (మేడల [illegible] కాంతుల [illegible] గంగాప్రవాహములవలెను [illegible] చూపులు అందు తిరుగాడు [illegible].)

౧౬౩. సమీప...స్పర్ధిన్=చెంత నున్న [illegible] ఘుమఘుమములందలి రత్నసమూహముయొక్క కాంతులతో [illegible]. (వానిని జయింపవలయు ననుతలంపుతో.)

౧౭౫. నిత్య...ఘటలు—ఎడతెగక చేయుస్నానము [illegible] సపలం బించుటచే నెల్లనైనజటలతో కలిసియున్న [illegible], మిక్కిలి [illegible] ము లైనసంపూర్ణకాంతులయొక్క సమూహముతో ప్రసరించుచున్న నిప్పుమంటలయొక్క సముదాయములు. (ఆపరోనిర [illegible] భాగము నిత్య స్నానములచే నెల్లవారినజడలయొక్క [illegible] కలిసియున్న [illegible] ప్రకాశము లై దట్టమైనమంటలు బయులువెడలుచున్న ట్లున్న దని భావము.)

౧౭౭. ఇందు శుకమునకు శ్రీశుకునితో నభేదాధ్యవసాయము చేసి యున్నాడు.

(శుకపక్ష) అఖిలంబునందు = [illegible] మెల్లచేలను (శ్రీశుకపక్ష) ఖిలము గానితావులందు. (శుకపక్ష) అతి + ఉదార + ఆగమ : మిక్కిలి పెద్ద వగుచెట్లతో నొప్పువిశాలనందనవనమున (ఉండును.) (శ్రీశుకపక్ష) ఉదార + ఆగమ మిగుల గొప్ప దగు వేదసంపత్తిచే నొప్పువ్యాసునిపుత్రుం డగుటచే నధికానందముతో (ఒప్పుచుండు

ము.) (గోపక...స...ఉల్లసిల్లుచు — దృష్టమయిన కౌతుకలవిలాస ముననను [illegible] దనము స్పష్టపఱచి ప్రకాశించుచు (శ్రీశుకపక్ష) [illegible] మయినపనులచే ప్రకాశించుటవలన విష్ణ్వా[illegible]యును స్పష్టము గా [illegible] ప్రకాశించుచు (శుకపక్ష) విష్ణు...నన్ = ముఖ్యమైన [illegible] దగుటచే (శ్రీశుకపక్ష) విష్ణుపాదములే ముఖ్యమైనగి హ్యస్థానముగా కలవాఁడగుటచే.

తృతీయాశ్వాసము.

౧౧. పాలను నీళ్లను కలిపినప్పుడు వానిని వేఱుపఱుచుట అసాధ్యము. [illegible] గుణసాహ్యములవలన అప్పనసలుచు వసలక్కులుచు భేదము తెలియఁగాఁగాదు గని భావము.

౧౨. కీర...విభావనయా — చిలుకపలుకులచే సంపాదింపఁబడినసమస్త మునిసమూహముయొక్క సంసారమును తరింపఁజేయుపరతత్త్వ ముయొక్క ధ్యానము కలవాఁడు.

౧౩. [illegible]...నికరలు = అతనియొక్క కాళ్ళగోళ్ళనెడు చంద్రునికాంతిచే ముకుళించినసుందర మగుచేతులనుతామరపూలయొక్క గుంపునందు [illegible] లయియొప్పుచున్నముంగురులగుంపులు కలవాఁడు. (చేతులు జోడించి నొసట నుంచుకొని యతనిపాదములకు నమస్కరించి గనుక.)

3౫. క్రీడార్థము = విలాసార్థము; కలయికకొఱకు. తపఃఫలము = తపస్సునకు కలిగినలాభము; అనుభవయోగ్యము.

౮౧. [illegible]
[illegible]
[illegible]
యాజ్ఞవల్క్య [illegible]

౯౦. బాతిపతిమకుఁ జక్కిలిగింత కలదు. దృష్టాంతముగ నీ సామెత సర్వత్రముల నైనను చలింప దనుట కీ సామెత వాడుదురు.

౨౦. ఎద్దులు బండియును నేకమైనఁ గొండమీఁదికిఁ బోవును. పని చేయువా రందఱు నైకమత్యము కలిగియున్న నెంతటి కార్యమైన చేయవచ్చు నని భావము.

౭౨. నిన్న కడ తేర్చెదనుగనుక నీ దుఃఖమంతయు తొలఁగిపోవు నని ధ్వని.

౭౩. కుడువఁ బోవుచుఁ గూరగలచవు లడుగనేల. తనలోనే యనుభవము నకు రానున్న విషయమున నిన్ని ప్రశ్నలెందుల కను భావమున నీ సామెతను వాడుదురు.

౭౬. ఉచ్చాటన...తఱుటునన్=దయ్యములు మొదలగువానిని పోఁగొట్టుటకు వనమూలికలతో చేసిన కొండా యొక్క యబ్బచేత.

౧౦౯. కొఱుకుకుఁ బోవ బడిగల్లు వడియె మేఁకకుపోఁగా చాప ... యి మీఁద పడినది. మంచికిపోఁగా చెఱుపుకలిగినను సందర్భమున నీ సామెత వాడఁబడును.

౨౦౧. ఇల్లలికినఁ బండు వగునె=ఇల్లలికినంతమాత్రము చేత నే పండుగ జరిగి నట్లగునా. ఇంతమాత్రములోనే కార్యము నెఱవేఱుదునమా అను భావమున నీ సామెతను వాడుదురు.

౨౦౮. దొంగలాడ్సోడిదినఁ గోకల్వేషుతురేఁ=ఒట్టు పెట్టినంతమాత్రమున దొంగలు కోకలనపహరింపక విడుతురా. దుష్టులచేష్టలు ఒట్టులకు కట్టుపడవు అనునర్థమున నీసామెతను వాడుదురు.

౨౦౯. జగదేకపుఁగసాటిసత్రపువు=కబ్బమనెడియన్నము పెట్టుసత్రమును; పోగాలుములతావును. అగ్గలికాఁ= వెంబడించు, తందనాలజడదారి = తానన శబ్దము నుచ్చరించుచు రాగాలాపము చేయుతాపసుఁడు. (నారదుఁడనుట.)

౨౩౦. అందుచేతఁ బంగారువచ్చినప్పుడు మముం గాచెదవు. నీ కింతటిగొప్పయోగకారము వచ్చినప్పుడు మమ్ముదండించుచున్నలెమ్మని భావము.

౨౩౨. నీవుదునాసే ప్రొద్దుపొడిచనె=నీకొక్కతెకే దేవుఁడున్నాఁడా. (నాకుమాత్రము లేఁడా యనుట.)

౨౮౪. కాకదంతపరీక్ష=కాకికి పండ్లెన్ని యని పరీక్షించుట. (వ్యర్థమయినపని యని భావము.)

చతుర్థాశ్వాసము.

౨౦. ఏక...గుణంబుచే= కొంతవరకు పోలిక యుండుట అనుతప్పుచే. (మణికంధగమణిగిరిశబ్దములకు కొంతవట్టు పోలిక యున్నది. ఇట్లు శాఖాసంక్రమణముగా మనస్సు పోవుచుండుట సర్వజనసాధారణము.)

౩౧. శిలా...విఘని=జాతియందనియాత్రుగములచే చెప్పఁబడినసాహసకార్యముచేత.

౭౫. వట్రిగొడ్డు తాకట్టు= పాలియ్యనిపశువును తాకట్టుపెట్టుట. (తిండి దండుగ కాని లాభ మేమియును లేదనుట.)

౭౮. సమ...రమన్ = మిక్కిలియెక్కు వైనపూఁదేనెచేకలిగిన మాధుర్యముయొక్క అతిశయముచే సాటిలేని వై భవించుచున్నయు మ్మెదకొదుపులయొక్క భ్రమణములచే నిండినపుష్పసమృద్ధిచే.

౮౮. ఘనాఘన...గన్ = మేఘబృందములయొక్క గొప్ప వై యడ్డులేని గట్టిగట్టి మహాధ్వనులతో కూడుటచే అధిక మైన కదలు చున్న నీటియొక్క జలజల మను చప్పుళ్ళు కలప్రవాహములచే నిగలము లగు చున్నట్టియు, పర్వతములనుండి జారుచున్న రాలయొక్క ఘణాంఘణ ధ్వనులచే భయంకర మగునట్లు.

౮౯. ఉదధి...లతంబు= మేఘములు సముద్రోదకంబులతో పాటు త్రాగి వెడలఁగ్రక్కినబడబాగ్నిజ్వాలలా యనిపించుచున్న మెఱపుఁదీఁగె లు కలది.

నిర్ఘాత...తంబు= పిడుగులచప్పుళ్లచే చిల్లులుపడ్డబ్రహ్మాండముయొక్క వెలుపలినీరే యిది యనుభ్రాంతి పుట్టించు నీటిధారలతో బలిసి యున్నది.

నిర్హ్రాద్య...గమము= పెద్దపెద్దయురుములధ్వనిచే తిరస్కరింపఁబడినప్రళయకాలభైరవునితప్పెట్లధ్వని కలది.

ఝంఝా...గణము=ఝంఝామారుతముయొక్క యొత్తిడిచే జారి పడిపోవుచున్ననక్షత్రములా యున్నటు లున్నవడగండ్లు కలది.
ఘనఘనాఘనసంఘము-దట్ట మగు మేఘబృందము.

౧౭౧. సద్యః...తంబు=తత్క్షణము మొలక లెత్తునిగ్గుచే నలంకరింపఁబడినది.

౧౯౦. సం ద్ధ సా . . . గ ర్వము = గర్వించినశత్రువులపత్తులను సత్తరించుటయం గు నేర్పరి యగుని విదితియిమని.

౨౦౦. అశీత . . . ఘా వళ్యము = సూర్యుని యొక్క కిరణసమూహముతో డి స్నేహ ముచే కలిగింపఁబడినతళతళలు కలది. (తరంగములనుండి గాలివలన రేఁగినతుంపురులు సూర్యకిరణసంపర్కమున తళతళ మెఱయుచుండ సముద్రుఁడు తనగర్వమును పైభాగమందు కూడ ప్రకటించు చున్న ట్లున్న దని భావము.)

౨౦౧. కుండలి తాంగ్ధ గి = చుట్టగా నున్న పాము. (భయంకర మగుతిమి తన శిరోరంధ్రములనుండి యెగఁజిమ్మిన నీరు చుట్టచుట్టుకొని పండుకొని యున్న సముద్ర మనుమహాసర్పము ధిస్సున తనపడగ యెత్తిన ట్లుండె నని భావము.)

౨౦౩. బడబాగ్ని యనుదుస్సహ మగువిరహాగ్ని లోన రగుల్కొనుచుండ తాళఁజాలక సముద్రుఁడు రసోల్లసిత గ్గమెస్సపేయసి యగుసురనదిని కౌఁగిలించుటకై తరంగము లనుచేతులను చాఁచు చున్న ట్లున్న దని భావము.

౨౦౪. గసోల్లుంభణాధికతన్ = శృంగారమును వెల్లివిరియించుటయొక్క అతి శయమును. (నీరుపొంగుటయొక్క అతిశయము అని అర్థాంతరము.)

౨౦౫. సముద్రము అధోభాగమున పండుకొన్న విష్ణుదేవునివలెను నీరు త్రాగు టకై వంగినమేఘములు పురుషాయితంబునందలి తొందరచే వీడినలక్ష్మీ దేవికొప్పువలెను మెఱుపు లభివ్యక్తము లైనయామెశరీర కాంతులవలెను ఒప్పారుచున్న దని భావము.

౨౦౬. తత్ . . . వదుఁడు = ఆమెశృంగారచేష్టలచే చెల రేఁగినమన్మథునికి లోఁ బడినవాఁడు.

౨౦౭. కిసలయ...యందున్ = చిగుళ్ళుగను పువ్వులను మొగ్గలచే వ్యాప్తమైన అనేకము లగువనప్రదేశములతో ఇంపుగనుండు మాన్యగ్రామ ప్రాంతము దరిండ్లయందలి కొనియాడఁ దగిన తావులందు.

పంచమాశ్వాసము.

౧. శ్రీ...వైభవ=కుబేరుని ప్రసిద్ధిని నిరసించుటయందు నేర్పుకల ప్రసిద్ధమాన మగుధనసమృద్ధి కలవాఁడా.

౧౩. అరవింద...చేతన్ = తామరపూల గ్రొత్తవాసనలఁగుప్పుచు మెల్లనయిన వాయువులవలన కలిగినసంతోషములచేత.

౨౦. అధర...నన్ = మోవిపల్లొత్తునవు తాళఁజాలకపోవుట నభినయించుటచేత.

౨౭. సభ్రూ...కర్ణిక = కనుబొమలవిలాసములతో కూడిన కనుఁగొనలచే నొరపిడి పెట్టఁబడినకర్ణభూషణములు కలది. (కడగంటిచూపులు పరిసరింపచేయు చున్న దనుట.)

४३. నిరవ...నన్ = అత్యధికమైనయనురాగముయొక్క పుట్టుకచే కప్పిపుచ్చరానియట్లుగా మొలకెత్తుచున్నమృదువైననవ్వుయొక్క కాంతిచే మిక్కిలి చక్కనైనరోషముయొక్క స్ఫురింపఁ జేయుటచేత. (ఆపలుకులు వినఁగానే వానికి పార్శ్వేశ్వరుని పై అత్యధికముగ అనురాగ ముదయించినది. తోడనే లోఁపుగొంద మున్న నాఁగక నవ్వు వచ్చినది. అంతలోనే యామె తెచ్చికోలుకోపముతో కనుబొమలు ముడిచినది అని భావము.)

౫౮. వెను...గడా. ఇస్పవచ్చినటులు తిరుగుచు నోటికి వచ్చినట్లు ప్రేలె డుస్స్వభావము సెలదాన వనుట. (అదరు బెదరు లేక నోటికివచ్చునట్లు వద రెడునీ కిటిచేష్ట లసాధ్యములా అని భావము.)

౬౦. పలుకు నే చెప్పిన కథయును దేవేరులు ఏజాతులు ఏక్రియలు వ్యక్తము సెనపా అని దుర్ల్ల తప్పక జఱుగు నవియే. కథ కాన జరిగినట్లు చెప్పినక్రియ లన్నియును ముందు జఱుగునట్లుగా నెంచు మని బ్రహ్మ చెప్పెను.

౬౬. నిజ...సెంగుసెంబు పూలగుత్తులవంటి తనవక్షోజములతో సాటివచ్చు చెంగల్వరేకులతో ఒప్పు చున్న బంతిని.

౭౨. తత్కథా...చేస అబాలిక కథచెప్పుటయందలివిలాసముచే కలిగిన మంగళసెగ మనయూర్చ్వ్యయుచేత.

౭౮. భాగబా...నిని సరస్వతీముఖప్రతిబింబము మున్నగువానికి కళా పూర్ణుడు మున్నగు పేళ్లు వానిపనులు కల్పించుట యనువిలాసము.

౧౦౭. వరణ...పురము ప్రాకార మను నెపమున ఒప్పుచున్న పవిత్రమైన లక్ష్మీదేవియందియ కలది.

౧౦౯. అగ్రస్థ తనలోని తెల్లకలువలు తామరలు మున్నగువానిశోభకు మానస సరోవరశోభలు సాటిరా వని మధురరుతములు కావించు చున్నహంసలు కాగండవములు మొద లగునీటిపిట్టలకలకలములవిలాసముచే నవ్వు చున్న దని భావము.

౧౧౨. ఈపురమున మణిమయము లైనమహోన్నతసౌధములపై విహరించు వనితామణులతమ్మలంపుకమ్మతావి యొక్కయంతదవ్వుల నున్నవియచ్చరులచిత్తముల నానంద మిగురొత్త చేయు చుండు నని భావము.

౧౩౧. సనాభి = బంధువు; బ్రాహ్మణుఁడో యూహింపదగు. ఆనయుడను మన్నియు తనబంధు వైననడుము చిక్కినపుడు తానును చిక్కియుండి ఇప్పు డానడుము బలియ నారంభించినట్లే పటనే తానును బలిసియుండఁ జొచ్చినవి. కఠినాత్మక మగుచనుఁగవ నడుము చిక్కినపుడు తాను చిక్కక పోవుటయే గాక అది బలిసినపు డోర్వలేక మొగము (చూచు కము) నలుపుచేసికొన్నది. (ఆగర్భిణీనడుము లావైనది. చూచుకములు నల్లపడిన వని భావము.)

౧౩౨. పయోధరంబులమొనలు = మేఘబృందములు; చనుమొనలు. కప్పారు, కప్పు + ఆరు = నల్లపడు. లోకములో మేఘములు నలు పెక్కిన సమయమున సందర్శింపఁబడు పండువెన్నెలను గ్రహింపఁజేయఁ జాలదు. కానియాకాంతిముఖ మనెడిచంద్రుఁడు పయోధరముల మొనలు నలుపెక్కినపుడును కార్తికపూర్ణిమనాఁటియుఁడువలె గాంతులను ప్రసరింపచేయుచునే యుండెను. (స్థానగుణమును ... విశేషము గలుగుచుండునుకదాయని తాత్పర్యము. స్థానమహిమ ... ఈపయోధరములను సుధాంశుబింబమును ఆకాశమునందున్నవి ... స్త్రీ ... గుస్థానాంతరమందున్న వగుటచే ... వైచిత్ర్యము ... నని భావము. జలబిందువులు పద్మపత్రమందును ... యందును పడినపుడు రూపభేదమునొందుచుండుట ప్రసిద్ధమే.)

౧౫౩. ఇందు క్రమాన్వయము. రాగములేని హృదయము, అసత్యము లేని మాట, హింస లేనిశరీరస్థితి.

౧౨౮. విజాతీయజ్ఞానవాసనను నిరసించుటచే (తైలధారవలె, అవిచ్ఛిన్నమై ప్రవహించుగొప్పసజాతీయజ్ఞానమే ధ్యాన మనుట.

౧౮౭. నీల...లము నీలములు కెంపులు అనెడుపవ్రి కాశించుచున్నరత్నములచే త్రిభుజములుగా చేయఁబడిన చలియలు కలది. (ఈశ్వరుఁడను ఒప్పిద మాణిక్యములచే అలంకరింపఁబడిన గతియు కలది.)
సేవ...సాలము సేవించువారికి ఇష్టఫలంబుల నొసఁగు కార్యమున కల్పవృక్షమయినది.

౧౮౮. అసుర...కటకంబులు=(1) ఇతరగిరిరాజులయొక్క తలలచే నాదరించుటకు తగిన కొండలు (2) మిగిలినపర్వతములయొక్క శిఖరములచే ఆదరించుటకు (పోల్చుటకు) తగినప్రత్యంతపర్వతములయొక్క నితంబప్రదేశములు. వింత పువ్వుల విలసిల్లునసము లనెడిపలురంగులమణులు కూర్చినపచ్చపట్టుచొక్కా తొడిగి జేగురుచాయలచఱియ లనెడికుంకుమపుపూఁత పూసికొని తెల్లనికాంతు లొలసిల్లు నిలయేళ్లనెడుముత్యాలహారములు ధరించి పలురంగుల గుహలు గలచేయుపునేల గనుసింగపుగద్దెను నధిష్ఠించిన యీశైలరాజమునకు మధ్యాహ్నశోభ కిరీటము నుమపురమ్యమగుచున్నది. (నడిమింటిసూర్యుఁడీగిరిసార్వభౌముని గలపై కిరీటమువలె నొప్పుచుండు నని భావము.)

౧౮౯. ఈపర్వతప్రభువు (లనచుంత నున్న) పాతాళగంగ యను నెపమున గండభేరుండము నొక్కదానిని ధరించుచున్నాఁడు. అందు చూడపలు లనుమిషచే ప్రముక్కవచ్చినతిక్కనపర్వతముల ప్రతిబింబము లొప్పుచున్న వని భావము.

౧౯౦. బహి...జయము వెలుపలను లోపలను ఉండు శత్రువులసమూహముయొక్క గెల్పు. (బాహ్యశత్రువులను అంతశ్శత్రువులను జయించుట.)

౧౯౧. మదితరకర్మకర్తృత్వమునను నాకంటె అన్యులు కర్మముగా కల్గుటచేత నైనను. (నన్ను కాక తక్కినవారిని జయించుటచేత నైనను)

షష్ఠాశ్వాసము.

౧౭. దోస్సముద్ధిత...హతము=బాహువులయొక్క మిక్కిలియుక్కు పైన చులుకుదనముచే అబ్బురము కల్గించు నేర్పుతో గూడినపనిచేత ప్రకాశించుచున్న భయంకరమైనకత్తియొక్క అంచులయొక్క విహారముచేత కొట్టబడినది.

తులిత...భరంబున్=పోల్పబడిన తక్కువకానిపువ్వులయొక్క కాంతి కల (పువ్వుల కాంతిని పోలియున్న కాంతి కల) ఏదుముండ్లతో పుల భారమును వహించినపర్వత మయిన. (అట్లు కనపడుచున్న ఏదును కాంచెను.)

౨౩. దొంతుల కోపనిగుడియలు గలవి కుండలవాసులను పగులగొట్టలేని దుష్టకత్తులుండునా. (నీయట్టియల్పసత్త్వులను జయించుటకును మా జాతివారు చాలరా అనుట.)

౩౧. పేదకోపము పెదవులచేటు. పేదవానికి ఇతరులపయి కోపము వచ్చిన పండ్లు బిగించి తన పెదవులనే కొఱుకుకొనును గాని ఇతరుల నేమియు చేయ జాలడు అనుట.

౪౫. పిడుగుపాటినడొంక=పిడుగుపడుటచే కాలిపోయినపొద. (డొంక అనుటచే పిడుగుపాటువలన వ్రేటునే దగ్ధమగు నని భావము.)

౬౬. సమస్తోకమనోనురాగతన్=చక్కనియొక్క పైనమనస్సునందలి ప్రేమ కలవారగుటచే.

౧౧౨. విపుల...సంగతిన్=పెద్ద దగుచేపతలయందలి రంధ్రములనుండి వెలువరింపబడిన పై పైకి పోవుచున్న విస్తృతమైనగొప్పనీటిపెల్లుబతోడి కూడికచేత. (పెద్దచేపయొక్క శిరోరంధ్రములనుండి వెలువడు నీటితో

కూడ నైసర్గికముగనున్న అనుగువలు నీరు తాఁకిని యాకసమున కెఁగయుచున్న మేఘసమూహములలోని మెఱుపులా యన్నట్లును, ఆకాశగంగపయి సముద్రగామినినిగ్నమైనసంతమా యన్నట్లును, మింటివైపునకు వ్యాపించుచుండెడు బాణస్త్రీలు కుచ్చులాగ తోడిసుటలా యన్నట్లును, నదీకాంతలకు తన యనురాగ మనుబంగారముయొక్క మేలిమిని తెల్పుటకు సముద్రుడొసగిన యొంటిపిడి రాతివ్రైగీతలా యన్నట్లును ప్రకాశించి రని తాత్పర్యము.)

౧౨౦. హాస్త...సమృద్ధి చేతిగోళ్లనుండి ప్రసరించుచున్న కాంతులయొక్క సముదాయముచేత స్ఫురించిన తెల్లని కాంతియొక్క అతిశయము.

౧౨౧. ఇది నిమానసుంగున్న దివ్యమిథునముసల్లాపము. మొదటిది ప్రియుని మాట. పిమ్మటిది ప్రేయసిమాట. చివరవఱకు నిట్లే. (1) ఆగు. నీయాటపోయినది. పందెము గెలిచితిని. (2) (ఉడుకుఁబోతుతనముతో) పిట్ట లంభియుపడును. మెల్లఁగా మాటాడుము. (1) నీసారె నాచేఁ జిక్కినది. సారె పాచిక; గోరువంక పిట్ట. చిక్కు=దొరకినది; కృశించినది. (ప్రియుని భావము నీపాచిక నాకు దొరకినదని. ప్రేయసి రెండవయర్థముచేసి దీనిగూర్చి నీవు తిన్నందున గోరువంకపిట్ట కృశించిపోయినది అన్నది.) (1) అదిగో, దుగ రెండు (రెండుపడినది.) తివరుమీఁదలాగి వేయుము (అదిగో పాలిండ్లదోయి అది మఱుఁగుపడునట్లు పయ్యెద లాగుకొనుమీ.) (2) ఔను ఈపాచిక నీచిత్తము వచ్చినది. నీకీదుగమీఁద నేసే బుద్ధి. (1) ఇనుమారు దంచిన పెసటిపోఁతలు = రెండుసార్లు నిన్నోడించినందుల కెంత కోఱకోఱ. (2) కానిమ్ము. ఓడినప్పు డుడుక వచ్చును. (1) ఈదంటుమాటలెచ్చుట నేర్చికొంటివి. (2) నీదగ్గఱనే.

౧౨౨. అక్ష...శారికలు, అక్ష=పాచికలయొక్క, పాతి=పడవేయుటకల, కౌశల్యాతిశయమందు, లబ్ధ=పొందఁబడిన, సుసంగమ=చక్కనికలయికగల,

శారికలు=సారెలు. అపుడు + అా - తత్క్షణమె, క్షణము-ఒక్కనిమిషము, వియోగము=విడిపోవుటను. వేగ శీఘ్రముగా చావఁ బొచ్చెను. తుల్యరాగపుఁబస=సమాన మగురంగుయొక్క సొగసు. (పాచికలను ద్రొల్లించునట్టిచేతిలో చక్కఁగ గూడియున్న సారెలు పలకపై పడి వెంటనే చచ్చుచున్నవి. ఆసారెల యొక్కవిధ మగురంగే యయుండును. అదివఱకు చేతిలో కలసియున్న పాచికలు పలకపై పడఁగానే యాటలో నొకక్షణములో చచ్చిపోవుచున్నవి.)

ఇందు శ్లేషచే మఱియొకయర్థమును చేర్చి కవి చమత్కరించినాఁడు. అక్షపా... శారికలు, అక్షపా పగలు, అతిశయ ఎక్కువగా, లబ్ధ=పొందఁబడిన, సుసంగమ చక్కనికలయికగల, శారికలు గోరువంకలు, అపుడ ఆపగటివేళనే, క్షణంబు ఒక్కనిమిషము, వియోగము=ఎడఁబాటును ఒంది చావఁ బొచ్చెను. అదీయము వానిదయిన, తుల్యరాగపుఁబసయును=సమానమైనయనురాగపుఁగరిమ సైతము, పరిస్ఫుటము=స్పష్టముగా తెలిసినది. (గోరువంకలు పగటివేళ ఒక్క క్షణము ఎడఁబాటు కలిగినంతనే చనిపోవుచుండ రాత్రి కవ వీడియుండొంటికై దురపిల్లుచక్రవాకముల ప్రేమను ఎక్కువఁగా పొగడుట యుక్తము కాదని భావము.)

౧౨౩. సారెకున్=మాటిమాటికి (పాచికకు) పోటు పెట్టు (పోడుపు) జాడ్యము=మొద్దుపాఱుట (మాంద్యము) జోడు-కవచము (జోటు) తీవ్ర... వలన్=భయంకర మయినయుద్ధములందు ప్రకాశించుచున్న యేనుఁగులమీఁదియంబారులయొక్కయు కేడెములయొక్కయు కూల్చుటలచే. (భయంకరమైనయుద్ధమువలె ప్రకాశించుచున్న గొప్పపాచికల వలనిలాభముల నడ్డగించుటచేత.)

౧౨౪. పన్నిదము=పందెపుసొమ్ము. (అది యిక్కడ ముఖ్యద్యూతము.)

౧౨౭. పగ...భవము ఉంగరాలతో ఆక్రమింపఁబడియున్న (కలిసియున్న) ఉంగరాలకొనలకుఁగొమ్మలనీడలను చూచుటచే అమృతము గురిసినట్లు గుమ్మనునట్టి యిచ్చుకల క్రొత్తదయినయానందము ననుభవింపుము.

౧౬౨. ఇది యచ్చతెలుఁగుపద్యమును సంస్కృతశ్లోకమును కూడ నై యున్నది. తెలుఁగుపద్యము రాణిప్రశ్న కుత్తరము. సంస్కృతశ్లోకము ప్రభువునకు హితోపదేశము. దానియర్థము ౧౬౭ వ పద్యమున వివరింపఁబడినది. అచ్చతెలుఁగయినపుడు పదవిభాగము.
మాయమ్మ, ను, నీవు, ఏ, రాయలవు, ఐ, కావన్, దేవరా, జే, జే, జే, మాయాతుమలు, అనిసయది, పాయక, సంతోసము, ఉన్నపలను, ఇలసామీ.

అర్థము:— దేవరా=ఓప్రభూ, జేజేజే=జయము జయము జయము (రాజులందఱికంటె అధికుఁడవు కమ్ము.) ఇలసామీ=ఓభూపాలుఁడా, నీవే, రాయలపై అధిపతివై, కావన్=కాపాడుచుండ, సంతోసము, మాయాతుమలు మామనస్సులను, పాయక=విడువక, అనిసయది=ఆశ్రయించినది (పొందియున్నది.) ఉన్నపలము=తక్కిన కార్యసిద్ధియును (అనిసయది.) మాయమ్మను=మాతల్లిమీఁద ఒట్టుసుమీ. (ఓరాజా నీవు పరిపాలనము చేయుచుండ మామనస్సుల కానంద మవిచ్ఛిన్నముగా కలుగుచున్నది. సర్వకార్యసిద్ధియు నగుచున్నది. ఇది సత్యముసుమీ యని తాత్పర్యము.)

సంస్కృతమైనపుడు పదవిభాగము.

మా, అయమ్, మాన, సునీవే, రాః, అలవా, ఏకా, అవత్, ఏవ, రాజే, అజేజే, మా, అయాతు, మలాని, న, యది, పాయక, సంతః, అసమత్, న, పల, మిల, సా, అమీ.

అర్థము:—(శోభనా నీవీ యస్యసః సునీవిః తస్య సంబుద్ధిః) హే సునీవే= మంచిమూలధనము కలవాఁడా, ఆయాసపు రాఁబడిని, మామనోరాగ వింపకుము. (రాఁబడిని ముఖ్యముగా నెంచి మూలధనమును వదలింపకుము.) రాః=ధనము, (నవిద్యతే లవః యస్యాః సా) అలవా=నాశము లేనిదియు, ఏకాముఖ్యమైనదియు, అవనేవ,అవత్+ఏవ కాపాడు నదియు (అగుచున్నది.) (అజం గచ్ఛతీతి అజగః తస్మై) అజగే=శ్రీహరిని పూజించెడి, రాజే=రాజునకు (రాజునుగూర్చి) మా లక్ష్మీ, ఆయాతు=వచ్చును. ఇలాని పాపములు న (న+ఆగమిష్యన్తి) రా కుండును. పాయక=ఒకగ్గకుండా, సంతోష సజ్జనులు (విద్వాంసులు) యుక్తి=(వచ్చినట్లయిన) అసమున్ సతోషముతో కూడనివాఁడవై (సంతోషము లేనివాఁడవై) నపల తొలఁగిపోకుము, మిల-(చాగిని) కలిసికొనుము, సాక్షాల్లక్ష్మి, అవిద్యాంసులు. (విద్వాంసులు సాక్షాల్లక్ష్మీస్వరూపులు.)

౧౨౩. ఇది మొదటినుండి చదివిన తెనుఁగుపద్యమును చివరనుండి చదివిన సంస్కృతశ్లోకమును అగును. సంస్కృతశ్లోకార్థము ౧౨౨ వ పద్యము నవివరింపఁబడినది. తెనుఁగున పదవిభాగము.

తాను, వినువారికిన్, సగవి, కన్, భావనతోన్, అనున్, అతివిభా విసుతేజా, దేవరగౌరవమహిమన్, అ, మావలసినకవిత, మరిగి, మాకున్, అధీశా.

అర్థము:—అతివిభావిసుతేజా=ఎక్కువగా వ్యాపించునట్టిచక్కని ప్రతాపము కలవాఁడా, అధీశా=ఓప్రభూ, దేవరగౌరవమహిమన=ప్రభువులయాదరాతిశయముచేతనే, మావలసినకవిత=మా కావలసినకమగు కవిత్వము, తాను=స్వయముగా, వినువారికి, సగవిగన్=అనుకూల్యము కలుగునట్లుగా, భావనతోన్=తలఁపుతో (తలఁచినంతనే) మాకు, మరిగి=స్వాధీనమయి, అనున్=ఆశ్రయించును. (సమ్ముఖంబొందుననుట.)

(పీనసులగాగా ఓకరివారి చూడరాతిశయమున వినువారివీనులకు విం
గు గొలుపు పద్యము మా కవడియున్న దని భావము.)
సంస్కృతమున పదవిభాగము.

శాధి, ఇన, కుమ్, ఆగిరి, మత, వికసన్, లవమాన, మహిమవరగౌరవదే, జాతే, సువిభా, ఇతి, నా, అతః, నవభాః, గవి, రసకిరి, వా, అనువితా.

అన్వయము: ఇన ఓప్రభూ, కుమ్=భూమిని, ఆగిరి=పర్వతములున్నంత కాలము, శాధి=పాలింపుము. మత=ఓయిష్టుఁడా, (జనసమ్మతుఁడా) వికసన్=మిక్కిలి ప్రకాశించుచున్నావు. (లవస్య మాన ఇవ మానః యస్య సః లిస్య సంబుద్ధిః)లవమాన లవునివంటి చిత్తౌన్నత్యము కలవాఁడా (మహిమా చ గౌరవం చ వరగౌరవమ్ తత్ దదాతీతి వరగౌరవదః మహిమ్నా వరగౌరవదః మహిమవరగౌరవదః తస్మిన్) మహిమవర గౌరవదే=గొప్పతనముచే మిక్కిలి మర్యాదను కల్గించునట్టి, సువిభౌ= మంచిప్రభువు, ఇతి=ఈప్రకారముగా, జాతే (సతి)=కలుగుచుండఁ గా, నను=ఓయీ, నా=మానవుఁడు, అతః=దీనివలన (యీరాజగౌర వమువలన) (నవా భాః యస్యసః) నవభాః=క్రొత్త తేజస్సుకలవాఁడే యి, రసకిరి రసములను (శృంగారాదులను) వెదజల్లెడు, గవి=వాక్కు (కలుగుచుండఁగా) అనువితా వా స్తోత్రముచేయునివాఁ డగునా. (ఊరాజప్పుడ మహిమకుఁ డగు సత్ప్రభువు గౌరవము నొసఁగి పాలించు చుండ రసోదంచితము లగువాక్కులు కలమానవుఁ డెవ్వఁడు స్తుతింప కుండు నని భావము.)

౬. ఉపవనము పుష్కసనిదండమువలె నుండెను. అందు మొగలిచెట్లనడుమ సొమ్ము పిసిరిగి చిగిర్చియున్న క్రొమ్మామ్మలు తోఁపురంగుదేరాలు నగ్ర మ త్తిల్లి జామ్మని గంపపెట్టుతు మెమ్మవలబాసు ఇనుపగోలుసులును, చి వురుల చుంగావి తలపై సిందూరమును, పయిభాగమునందలి చివుళ్లయు పువ్వులయు ఆకులయు వింతరంగులసొగసు పై కెగఁజిమ్మినక లువ

తీఁగలగుంపును, ఓడికట్టుపూఁదోఁట మధ్యభాగము, గాలికి కదలిన పుష్పపుడి ఎగఁజిమ్మినదుమ్మును గాను సౌగంధులు వీచుఁచున్నవి; నట్టి మైనయాకులతోను చివుళ్ళతోను నొప్పుచున్న పచ్చనిగంపలను చెక్కిన జీనితీఁగె మోడిపనియు, చంద్రకాంతములను ప్రోలుచున్న పూలగొలలు జాలకలును, ముద్దుప్రక్క నున్న చిప్పలుగల పురుపురంగు కలజీనిమీఁదిపట్టుపునుగా మల్లెపాదులు గుబ్బుచున్నవి; దట్టముగ అల్లుకొన్న తమలపాకులతీఁగలు తెల్లతలగుడ్డలును, పూలగుత్తులు అందు చెక్కినకుచ్చులునుగా పోఁకమ్రాఁకులు యోధులు; శుకపిక శారికారవము కోలాహలమునై యుండె నని భావము.

౨౨౬. తరంగచలనములచే కలిగినతామరపూలకదలికలు హస్తవిన్యాసములవల నొప్పుచుండ హంసలు క్రౌంచములు మున్నగుజలపక్షులకోలాహలమున పద్మాకరము కామశాస్త్రప్రసంగము గావించుచున్న ట్లుండె నని భావము.

సప్తమాశ్వాసము.

౧౨. ఉపరి... చేతన్ — పైభాగమున కావింపఁబడినపుష్పవిన్యాసముచేత మిగుల ప్రకాశమానమైన దాగుటనుబట్టి. (ఉపరిభాగమున ముడిచిన పువ్వులు దంతపుపిడివలెను వాలుజడ మన్మథునిచేతికత్తివలె నుండె ననుట.)

౧౯. ఓమన్యథాయంచు — ఓను కాదు అనిపలుకుము. శనివారపుజడి శనివారమున నారంభించిన పెద్దవాన. (విడువక యుండునని దీనిభావము.) బుధప్రకాశోదయంబు — బుధగ్రహామునకు వెలుతు రుదయించుట.

(గ్రహముల యొక్క నడుము సూర్యునిచేసృన సంచరించు గ్రహము. కావున నతః పాలగు దోషములను రానగాదు అసంభవ మని దీనిభావము.)

౨౭. కోటిక నడగ్రయుక్తు. యొక్క ప్రధనము కలిగియుండు నని భావము.

3౫. నేలకు గోలకు ఏమ్ము పటువిధముల శోభి పెట్టు.

౫౦. హాటక...శోభన్ పసుపుతో కూడినమణాల కాంతిని. గృహ... కుమతన్ గృహాలక్ష్మల మెసల చక్కదనమును అభినయించు సావ న్యాసుతతో. నితోత్సవము లైనగృహద్వారముల కిరువైపులందు ఉన్న లేంతపోకచెట్లు తమపండ్లు పసుపుతో కలిసినగృహాలక్ష్ముల కంఠప రిమళముల శోభను పహించుచుండ వారి మెసల చక్కదనమును అభి యించక దలంచి మెడ లెత్తి యున్నవా యన్న ట్లొప్పుచుండును (దానిచేసియే యీపురికి క్రముకకంఠ త్రిపుర మను పేరు కలిగి దనుట.)

౭౮. అగ్నిలో లాజలు వేల్చునపు డాపగును కోమలము లగుచక్కని చిత్ త్తో నల్లని గ్రామ్యాలగున్న పై గాలిక కదలి పుష్పాలు వెదచల్ల సన్నజాజిత్రాగనల విలసిల్ల నని భావము.

౮౬. చిత్రః చిత్రా నక్షత్రము. కళ పూర్ణుడు పదాఱుకళలతో నిండి వాడు. రాజు చంద్రుడు. (చిత్రానక్షత్రము పూర్ణచంద్రునితో కూడియుండుసమయము (చైత్రపూర్ణిమ) లోకమునకంతకును గొప పర్వము. (పండుగు) అట్టిసమయమున (వసంతఋతువునందు) మన భుండు విజృంభించుట యాశ్చర్యము కాదని యర్థాంతరము స్ఫురించు చున్నది.)

౯౫. జాదుబ్రప్రసాదము. దేవతాప్రసాదముగా లభించినవస్తువు అలంకి చికొనదగుజాజిపూవు లగు ననుట. (ఐహికపారలౌకికసౌఖ్యములు రెంటిని తెలుపువిషయమునం దిది వాడుదురు.)

౧౨౭. నన్న్రహించు కళాపూర్ణునియందు [illegible] సుజాతన చేతి తో కంఠము వెడలినట్టియును [illegible] మనసు [illegible] చూపఁగా (చంద్రశేఖరులు రంగును సముద్రమున ప్రతిబింబించుచు చే దానిబాగోగు లతనికి తెలియుట ననుభావము) [illegible] లవెడి మేఘములను దాఁటి వచ్చిన దానిని [illegible] శంఖము వలెను మూలము చంద్రునివలెను [illegible] మోసుకొని వచ్చునన్న వనుట.)

౧౨౮. సీమంతమునంటిలి ముత్యాలసరములను [illegible] వెలిపిన చేతులవలె ఒప్పుచుండ ఆ కాంతామణి నాసికను [illegible] పాశమును అధిక మగు అనూయతో క్రిందను మీఁదను పడి [illegible] మెసఁగు లాడు అర్థేందుఁడును కటికచీకటియును వలె ఒప్పుచుండె నని భావము.

౧౨౯. కన్నులను పెద్దచేఁపలసంచలనముచే [illegible] లావ ణ్యామృతము వెల్లివిరియ ప్రక్కలను [illegible] కొలఁకులా యివి యనుచు ట్లాకోమలి చెవులు ఒప్పె నని భావము.

౧౩౦. ఈ కాంతామణి వాతెఱ పక్కదనమును [illegible] దొండపండునకు సాటి వచ్చుచున్నది. చిలుక తలక్రిందుగా దొండపండును కొఱికి [illegible] సమాన మైన తద్రసము నాస్వాదించునట్లు [illegible] నొక్క [illegible] య్యధరామృతము [illegible] అనుభవించె నని భావము. (ఇందలి యర్థాంతరము: ఈశ్వరధ్యానపరు లైన శ్రీమంతులు జీవాత్మపరమా త్మలకు బింబప్రతిబింబభావమును అరసి [illegible] లై ఈశ్వ రైక్యానుసంధానమున మోక్షానందము ననుభవించునట్లు.)

పరాత్ములు—సహృదయులు; పరమాత్మయందే మనసు కలవారు. బింబప్రతిబింబభావము=దొండపండునకు సమాన మగుట; బింబయునకును దానినీడకును కలధర్మము. బింబానుభవంబు-దొండపండు నాస్వాదించుట; ఆత్మవిషయికజ్ఞానము కలిగియుండుట. అధోవాంఛ=క్రింది భాగమును పొందుట; జీవాత్మజానము.

౧౪౦. ఈ కాంతామణి పాదము లై పుట్టినపద్మములను చక్కనిగోరు లై పుట్టి తారకలు విడువక సేవించుచున్నవి. ఇది ధర్మమే. ఏలయన తారకలు పద్మములను ఆ ముక్కల కేంద్రమగు చంద్రుడును సూర్యుని తేజములు (కిరణసంపర్కముచే) పెంపువడసి స్వర్గోద్దీపకము లగుచుండెను. లోకమున ప్రభుతుల్యుల సేవించుట ప్రభువుల సేవించు టకే యని భావముతో తారక లట్లు చేయుచున్న వని కల్పన. ఆ మోహనములు పద్మములవ టి వనియు ఆ మెరుగోరులు చక్కని యంటి వనియు భావము.) సకలజనాస్మరణోదయము=ఎల్లలోకములకు కల మన్మధునియభ్యుదయము. అమృతంపురసంబు=అమృతతుల్యరసము; మోక్షానందము.

౧౪౩. మగువలు పెండ్లి కూతుల వలె పట్టుపుట్టము కట్టి జడలు గొనుచు సందర్భమున కనుల పై రెప్పలు రెండు కలువలవలెను కెంపుల క్రింద కట్టిన చాందినికొనలవలెను క్రింది రెప్పలు అంగుళమునకు పట్టుతివాచీలవలెను కనుబొమ లు పల్లకీలోనిచాందినిపై నున్న బొంగులవలెను, కనుపాపలు దిండ్లకడ కనుపట్టు తుమ్మెదలవలెను తెల్లనికంటిభాగములు దుప్పటులు కప్పుకొన్న యుత్తమభాగములవలెను ఒప్పుచుండ ఆ చెలువకనుగవ యుగము కమ్మ గణించినట్లు ఎక్కినపల్లకులజంటవలె నున్న దని భావము.

౧౭౬. గ్రీష్మఋతువు పొడచూపినది. తోడనే వసంత మంతరించునుకదా. వసంతముతో పాటు పువ్వులన్నియును అంతర్ధాన మైనవి. మన్మథుని బాణములు పూవులు గాన అప్పుడు బాణములు లేక అతడు జడను పడిపోయినాడు. అట్లు మందుడైనమన్మథుని వెనుకటిప్రతాప మను అగ్నియొక్క కొనసాగువే యివి యనుబుద్ధి పుట్టించుపాటలపుష్పముల తో ఉద్యానవనము లన్నియు నిండిపోయె నని భావము.

౧౭౩. సువాసనయొక్క, బంధ=సంబంధముకల, నవ=క్రొత్తవియగు, నీపవ నీ=కడిమిచెట్లతోఁపులుగు, కమనీయత=అనక్తి కల దగుచున్న, నిజ=స్వకీయమైన (ఇంతదనుక తమయందుఁగల) ఘనగిరిగ్రంధ గు మ్మదగుంపులచే, ముక్త విడువఁబడిన, సరసీ=తామరకొలఁకులయొక్క, మలినీభవన=మలినముగుటచేత (పలవెలవాఁడుటచేత) అంగ సంప్రాప్తమైన, అగస్త్య సాభ్యమును (పైనస్యము) కలిగియు, అస్పందజాగుప్స=చలింపనిరోఁతకలవియౌనవైన, తత్త్వనయా శాయి ఆతామరతీఁగ లయొక్క గొప్పకీర్తివలె నొప్పుచుఁడిన, తూగాయి (తామరతీఁగలను విడచి) పోవుచున్న, మరాళజాలము హంసలసమూహము కలదై, సునా గమకాలము=వర్షఋతువు, గడచెను.

౧౭౪. అంతన్=పిమ్మట, అంతర్గ్రా...బాలన్, అంతర్గ్రా అంతర్గానము నొందిన (మఱుఁగుపడిన) కమల తామరపూవుల నిడు, ఘల సస్యము కలదై, ఉదిత=పుట్టిన, కస్తూరి పలసిన, పత మందముచే, పొగడ వ్యాపించిన, ఆత్మస్వామి తమకు ప్రభువైన సూర్యునియొక్క, ధామ తేజస్సు నయొక్క, క్రమణ ఆక్రమించుటచేత, కృశపద్మ=చిక్కిపోయిన శరీర ముకల (తగ్గిపోయిన) ఘనస్రాపుగ్లచే, విక్రాంతి యొనర్పఁబడిన, అతి క్షేమ=మిక్కిలిభద్రమైన, ప్రేమ అనురాగముచే, ప్రణామశ్రిత= అత్యంతము ఆశ్రయింపఁబడినవారును, గ్రామముదిత=సుఖముచే సంతో షించినవారునగు, స్త్రీ=స్త్రీలయొక్క, ముఖ మోములయొక్క, వ్యూహ=సమూహముతోడి, సౌహార్ద=స్నేహముచే, అమందానందత్=ఎక్కువసంతోషము కలవాఁడగుచున్న, ఇందు=చంద్రునియొక్క, ఉదయ=పొడుపు (ఉదయించుట)యొక్క, కలనబలన్=సంబంధము చేతనో యనునట్లుగ, యామినులు=రాత్రులు, పెంపన్=పెరుఁగు చుండ, హేమంతము వచ్చెను.

౧౯౦. వసంతము వచ్చినంతనే పలు తెఱఁగుల పుష్పములు లేఁతచివుళ్ళును వెచ్చ పెరిఁగి సకలభువనవిజయశాలి యగుమన్మథునికీర్తిప్రతాపములా యివి యనునట్లు ప్రకాశించెను. ఆమహాత్ముని గుణగణమును కీర్తించుస్తోత్ర పాఠకులా యనునట్లు శుకపికాదులు మధురవతములు గావింపసాఁగె నని భావము.

౧౯౧. పచేళిమ...శీరాళి పండినపై పగిలినదానిమ్మపండ్లు తినుటయను ఆటు చేమ త్రిల్లిన చిలుకలగుంపు. బాల...కోకిలంబులు=లేఁతచివుళ్లగసము ను గ్రోలుటయందు త్వరపడుచున్నగండుకోయిలలు.

౨౨౬. మానిని ఓ కాంతా, నీమానని వత్తానమునన్=నీవిడువనిమాటలాడమిచే, మనన్ జీవించియుండుటకు, నా నెమ్మనము, ఇనుమా=అయోమయమా, (ఇనుముతోచేయఁబడినదా.) నీమనమున అనుమానమును మానమును మాని నన్ను, మన్ననన్=గౌరవముతో, నెమ్మిన్=సంతోషముతో, మనుము అను=బ్రదుకు మనుము.

౨౪౭. శ్రుతి...గమ్యము=నాలుగు చెవులకు మాత్రమే తెలియ దగినది (మూఁడవవాఁడు వినరానిది.) మంత్రము=ఆలోచనము; వేదభాగము.

౨౫౩. సూర్యుఁ డించుక యుదయించినంతనే గాఢాంధకారము పటాపంచ లగును. చంద్రుఁడు షోడశకళాపరిపూర్ణుఁడై వెలుఁగుచుండినను అది యట్లు విరిసిపోదు. దీనింబట్టి ప్రతాపమునకును కళలకును కలతారతమ్యము తెలియవచ్చును గదా యని భావము. ప్రజావిధి=శుద్ధిచేయు పద్ధతి; తుడుచురీతి.

౨౫౫. శుష్కాశుష్కతాభేదము=పచ్చిది యెండునది అను భేదము. ఉద్య... దయెడన్=మంట లెగయుచున్న బలిష్ఠ మగు కార్చిచ్చువిషయమున.

అష్టమాశ్వాసము.

౧. శ్రీలా...దాక్షిణ్య, శ్రీ=లక్ష్మి, ఇలా=భూమి, కీర్తి=కీర్తియు, వాణి=సరస్వతియు, సతీ=పతివ్రతలను, సమ=సమానతగ్గులు లేని, లాలన=లాలింపుట, ఖేలన=క్రీడింపఁజేయుట యను, గుణ=గుణములచే, అచలత్=కదలని (స్థిరమైన) దాక్షిణ్య=సమతాధర్మము కలవాఁడా. (యీసంబోధనముచే కవి యీయాశ్వాసమునందు తాను వర్ణింపఁబోవుగ్రంథానాయకుని దక్షిణ నాయకత్వమును సూచించినాఁడు.)

౭. క్రమ...నన్=అంతకంతకు సంభవించు చున్నదగ్గుచున్న ఖేదమువలన. తత్...లన్=ఆసముద్రమందు కల పగడముల ఎఱ్ఱపుచేతన అలలచల్లఁదనముచేతను. (సూర్యుఁడస్తమింపఁబోవుచు పశ్చిమసముద్రమును సమీపించినకాలమని యందలిపగడముల యెఱ్ఱపును తరఁగముల చల్లఁదనమును అతనికంటినవా యనునట్లు అంతకంతకు ఎఱ్ఱపడి చల్లపడఁజొచ్చె ననుట.)

౮. పరి...చయంబు=పండుటచే ఎఱ్ఱనైన సూర్యకాంతులసముదాయమును వరిచేను.

౯. కాల మనెడుఅగసాలి యెండ యనుబంగారుచూర్ణమును పశ్చిమదిక్కనెడిమూసలో నుంచి కరఁగఁగా అంతకంతకు చిక్కదగుచున్న మేలిమిబంగారుపూదెయో యన్నట్లు సూర్యమండల మొప్పెను. సూర్యుని బింబము సముద్రమున మునుఁగుట వేఁడి చల్లార్చుట కాఁబోలు రుపూసను నీట ముంచుటవలె నుండె నని భావము.

౧౦. తన్నుదూరముగా తఱుముచుగల లనెడిక్షత్రియవలుని చేతనున్న సూర్యుఁడనుచక్రాకార మగుదివ్వటీ నార్పివైచి మిగుల దర్పించి రోదోంతరశి మనెడిపంటచేనిలో చొఱఁబాఱినరాత్రి యను వనేచరమదేభము

గమునఁదలిమదబిందుసందోహమా యిది యన్నట్లు సంజకెంజాయలు విలసిల్లె నని భావము.

౧౭. చంద్రి...నన్=వెన్నెల యనుసత్త్వగుణముయొక్క యుత్కర్షము చేత. ద్విజరాజమండలము=చంద్రబింబము; బ్రాహ్మణశ్రేష్ఠులసముదాయము. భవదోషప్రక్రియన్=సంసారదోషమువిధమున.

౧౮. రాజు=చంద్రుఁడు; ప్రభువు. ప్రియాళితతి=ఇష్టములైనతుమ్మెదలమొత్తము; ప్రేమపాత్ర మగుచెలికత్తెలసముదాయము.

౨౪. (చంద్రాస్తమయసమయమున) మసమసకచీఁకటియే సిడిమ్రాను, దాని తుదనుంచినపడగచంద్రుఁడు, ఆపడగను ఇచ్చవచ్చినప్పుడు వాల్చుటకై కట్టినపగ్గములు చంద్రకిరణములు, రతిరాజువైభవము హెచ్చుటకై రాత్రి యనుకాళికనుద్దేశించి సిడియాడుకోకిల మనుభటుఁడు చంద్రునిలోనికళంకము, ఆభటునిపై చల్లుకప్పురపుధూళి వెన్నెల, పువ్వులు నక్షత్రములు, ఆకాళిక వెడలిపోదలఁచుట ఎఱిగి మన్మథుఁడు ఆపడగను క్రిందికి దింపించుచుండెనా యనునట్లు చంద్రుఁడు క్రమక్రమముగ క్రిందికి దిగఁజొచ్చెను.

౨౬. సమయ మనుసిద్ధుఁడు తనశక్తిచే గడ్డకట్టించినపాదరసపుగుళికను వెన్నెలపాలలోనుడికించి చక్కఁగ నుడికెనో లేదో పరీక్షించుటకై దాని నాపొలయంచున నుంచెనా యనునట్లు వేగుచుక్క వెలుఁగొందెను. ఆరసఘుటిక తాఁకినతావు సువర్ణమయమైనదా యన్నట్లు తూర్పుదిక్కు ఎఱుపెక్కె నని భావము.

౨౮. రేఁగులు దంగేళ్ళుగఁద్రొక్కికొంచున్=రేఁగుచెట్లనుద్రొక్కినపుడు కాళ్ళలో ముండ్లు గ్రుచ్చుకొనినను ఆబాధ లెక్కచేయక ముండ్లు లేనితంగేటిచెట్లను ద్రొక్కుకొని పోవునట్లు పోవుచు. (శత్రురాజుల భయముచే పారిపోవుచు రేబాధ నైన లెక్కింప రని భావము.)

౧౧౧. పసిండి...కటాక్షము- బంగారు వంటి ప్రాము చెసిన క్రొన్ని, మిశ్ర...ంభీ గతన్- ఒండొరులపై నల్లని హైనశిగల సమూహము శుభంబగు నున్న ట్టి చూపులు కలయాభిప్రాయముచే నగాంభీర్యముచే.

౧౧౨. సంగ్రామ...,నన్ గణగంగ మనెడి యంగముల ఫలంకగ మైన కాళరాత్రిచే వేడబడినదై పడగ పడుచున్న పేరాలపో ల్కని. దగ్గర...తాంట బలు రక్తప్రవాహము మాంసముతోడను కూడి యున్న మిక్కుట మైన రయము గల పులు.

౧౧౯. ఘన...ములు- గొప్ప వైన అయుధ్ధములనుండియు గున్నములు చ క్కని కెక్కుములనుండియు వెడలుచున్న నూతన కాంతులచే వ్యాప్త మైన దిఙ్మధ్యభాగములు కలది.

౧౪౨. కుతూ...విశేషములు- వేడుకతో కూడిన తొందరతో కల్పించు చున్న స్త్రీలసత్వరారోహణముచే కలంతి మేడల యందలి యింపు లొలుకు నవ్వులతో కూడిన ముంగిటిలో పెక్కు అతిశయములు.

౧౪౩ పౌర కాంత లాభూకాంతుని కాంచు వేడుకతో అవయవములను కిటికీ లలో నుంచగా ఆపురమందలి మేడలు భువనవిజయము నందు తేజస్సు తోకూడినయామహనీయునికి ఎదురై తాను వేలకొలది పాయ లై తనయందలి బంగరుతామరలతో కూడ భూమికి దిగివచ్చిన యా కాశగంగాప్రవాహమా యనునట్లు ప్రకాశించె నని భావము.

౧౫౨. సకల...ములు=ఎల్లదిశలందలి దేశముల రాజుల రాణివాసముల నలందలి మణులచే నిర్మింపఁబడిన ప్రశస్త మైనమంజీరములు.

౨౧౪. అమృత...కథంబు=అమృతపువెల్లిచే మిక్కిలియాశ్చర్యకర మైనవిగ

జ్ఞానదియనెడి హస్తముచేనరికట్టఁబడినజననమరణప్రవాహరూప మగు సంసారము నెడుపెక్కు ప్రసక్తి కలది.

ప్రకృతి...తీరము నెక్కుకొనుమిక్కిలి దైనబ్రహ్మాండ మనుబుడగలకెల్ల మూలప్రకృతి (మాయ) అనుసముద్రమున కావలిగ ట్టయినది. (అనఁగా ప్రకృతికతీత మైన దనుట.)

సూర్య...గఁబు-సూర్యుఁడు చంద్రుఁడు అగ్నియను తేజస్సులఅపేక్ష లేని అసాధారణ కాంతిచే ప్రకాశించునది.

స్వేచ్ఛా...గ్రహణము-తమయిచ్ఛచే గ్రహింపఁబడిన ప్రకాశమానమై పరిశుద్ధ మైనసాత్త్వికశరీరము కలనిత్యముక్తులసముదాయము కలది.

నిఖిల...కోవిదము=సమస్త మైనయుపనిషత్తులయందు ప్రసిద్ధి వహించిన శ్రీసామ్య మైనకల్యాణగుణములచే ప్రసిద్ధి వహించినపరమాత్మను నెల్లప్పుడును ప్రత్యక్షముచేసికొనుటచే ఒప్పుచున్న స్వానుభవముచే సుఖించుచున్నతత్త్వజ్ఞులు కలది.

౨౧౭. చటు...ములు చంచలము లైనయలలమొత్తములతుంపురులమిగులచల్లని గాలిచే గగుర్పొడిచిన (మిక్కిలి వృద్ధిచెందిన) గట్లపై నున్న చెట్లు కలది.

౨౧౮. మానిత...యువనికా గౌరవింపఁబడినమోక్షలక్ష్మియుం దనురాగము కలభగవద్భక్తులసమూహములమోక్షలక్ష్మీపాణిగ్రహణసమయమందలి తెర.

౨౧౯. ఆవిరజానదిచెంతను నాఁచుతీఁగె లను కేశపాశములచేతను పద్మము లనెడిమోములచేతను తుమ్మెదబారు లనెడిచూపులచేతను తరంగము లనెడువళులచేతను తామరతూఁడు లనెడిబాహులతలచేతను చక్రవాకము లనెడి స్తనములచేతను రూపొందినముక్తికాంతలసముదాయమా యని యూహింప తగిన ఐరమ్మద మనుసరోవర మొకటి కలదు.

౨౨౩. పెండ్లికొడుకుఁగొమయలన్ - కౌమారవయోవిశిష్టులగు పెండ్లికొడుకులను.

౨౨౫. ఉభ...లకున్ = శ్రౌతకర్మము స్మార్తకర్మము అను రెండింటికిని లోఁ బడినవారికి, అయోధ్య = యుద్ధము చేయరానిది (పొందరానిది. కేవల భక్తిమాత్రప్రాప్య మని భావము.)


౨౨౮. పరమ...జ్ఞతన్ - (స్త్రీపక్షు) శ్రేష్ఠమైన పుష్పాలసౌందర్యముచే (నగరపక్షు) ప్రశస్తమైన దేవతాసౌందర్యముచే.
ఆత్మ...సము - (నగరపక్షు) తనయందలి యుద్యానవనములప్రశస్తమైనశోభ (స్త్రీపక్షు) ఆత్మజ్ఞానానందముచే శ్రేష్ఠమైన వికాసము.
గరగరికలగరిమ = చక్కఁదనములయతిశయము.

౨౩౪. కేవల...నుండు = భ్రూవిలాసపరిభావమాత్రముచేతనే కల్పింపఁబడిన సమస్తబ్రహ్మాండములనడఁక కలవాఁడు. (కనుబొమల చలనముచేతనే సృష్టిస్థితిలయములు కావించువాఁ డనుట.)

౨౪౧. సముద్వేజక...కోటిన్ = భయంకరమైనసంసార మనుగ్రీష్మకాలపువెచ్చచే తపింప చేయఁబడుచున్న పలు తెఱఁగులమానవులసమూహమును.

౨౪౭. చెక్కిలి గొట్టి పాలు త్రాగించుట పసిపాప పాలుత్రాగక దిక్కులుచూచుచున్నప్పుడు తల్లి చెక్కిలిపై కొట్టి యేడ్పించి బలవంతముగ పాలు త్రాగించుట. వల దన్నను విడువక యుపకారము నొనర్చు సందర్భమున నీ దేశీయమును వాడుదురు.

కఠినపదార్థ వివరణము.



అ.

అంతరాగ్రణము = శిష్యులను వాఁడు ప్రారంభము.

అంతర్వాణి = శాస్త్రవేత్త, పండితుఁడు.

అందలము = నగ్బీవానుఁడు వాహనము.

అంబరీషము = మంగలము, వేఁపుడు పెట్టె.

అకరు = కింజల్కము.

అగదంకారుఁడు = వైద్యుఁడు.

అచ్చికము = గొఱ్ఱె.

అడపపుదొయ్యాలి = పాందాను మోయునది.

అనలుంగొనలుం బాఱు = చిగుర్చు, వర్ధిల్లు.

అనిపించుకొను = సెలవుపొందు, వీడ్కోలుపడయు.

అన్నిగొల్పు = మత్తిలఁజేయు, పారవశ్యము పొందించు.

అన్నువ = అల్పము, కొంచెము.

అపురూపము = అపూర్వము, వింత.

అబింధనము = నీరే కట్టెలుగా కలది. (మెఱుపు)

అభినీతి = అభినయించుట.

అయుతసిద్ధత్వము = అవినాభావసంబంధము, ఒండొంటిని విడువకయుండుట.

అరాళము = వంకరదైనది.

అరిగ(గె) = ఎండ మొదలగువాని కడ్డముగా పట్టుకేడెము.

అత్తిమత్తి = సంభ్రమము, కలఁత.

అఱుబుము = ప్రతిఘటించు, మార్కొను.

అస్తుఁకి = మిక్కిలి నిర్బంధము.

అలఁత = బాధ.

అల్లారుబెల్లము = మిక్కిలి ప్రియమైనది.

అళుకు = భయము.

అవగణనము = తిరస్కారము.

అవలగ్నము = నడుము.

అసదు = అల్పుఁడు; అల్పము.

అసలుకొను = పంకిలమగు.

అసిమిగొల్లెన = గోనెలతో వేసినచిన్నగుడారము.

ఆ.

ఆఁక = ఆజ్ఞ.

ఆఁచు = అడఁచు.

ఆకళించు = అవగాహనముచేసికొను.

ఆకించన్యము = దారిద్ర్యము.

ఆఢకీకణము = కందిగింజ.

ఆఢ్యంభవిష్ణుఁడు = సంపన్నుఁడు.

ఆదట = ప్రేమము; ఆసక్తి.

ఆధోరణుఁడు = మావటివాఁడు.

ఆనవోడుచు = ఆజ్ఞపెట్టు.

ఆయము = మర్మము, రహస్యము.

ఆరనాళము = పులియఁబెట్టినకడుగునీరు

ఆర్చు = ఆడించు, చలింపఁజేయు; పోఁగొట్టు.

ఆసారము=ధారాసంపాతము, అవిచ్ఛిన్నముగా కురియునది.

ఇ.

ఇంద్రగోపము=ఆరుద్రపురుగు.
ఇత్తి=పాచికమీఁదిమూఁడుబొట్లు జత; అగ్గ.
ఇముడుకొను=ఇముడ్చుకొను.

ఈ.

ఈఁగు=చొరఁబడు.
ఈగడ=జాడ.
ఈగడవెన్ను=జాడతెలియు.
ఈరమి=గుబురు.
ఈరము=పొదరిల్లు.
ఈరసము=కీడ్చుపనిశనము.
ఈరితము=త్రోయఁబడినది.
ఈలువు=పాతివ్రత్యము.

ఉ.

ఉక్కు=శౌర్యము; స్థైర్యము
ఉచ్ఛ్రాయము=ఎత్తు, ఔన్నత్యము
ఉడిగంపుకత్తె=సేవకురాలు.
ఉడివోవు=తొలఁగు.
ఉత్సేకము=అతిశయము.
ఉదరు=ఉద్దవిడి.
ఉద్ది=జత; సమానము.
ఉపదంశము=ఊరుఁగాయ.
ఉపశ్లోకించు=స్తుతించు, పొగడు.
ఉప్పరవీధి=ఆకాశమార్గము.
ఉప్పరిగ=మేడ.
ఉమ్మలి=బురద.
ఉమ్మలించు=దుఃఖించు.
ఉరుగడము=సెలవేరు, నెగ్గు.
ఉలుపా=కానుక.
ఉల్లసము=ఎత్తిపొడుపు.
ఉల్లాఘుఁడు=గుణపడినవాఁడు, నిరామయుఁడు.
ఉష్ణీషము=తలపాగ.

ఊ.

ఊడిగము=సేవ, దాస్యము.

ఎ.

ఎక్కుడిరెత్త=వాహనము.
ఎక్కుడు=అధికుఁడు.
ఎగవిడుచు=విడిచివేయు.
ఎడయు=తొలఁగు.
ఎడలు=విచ్ఛిన్నమగు.
ఎత్తిపొడుచు=పురికొల్పు, ప్రోత్సహించు.
ఎనయు=మేళవించు, కలియు.
ఎఱియు=కాలిపోవు.
ఎలయించు=మోసగొనిపోవు.
ఎలమి=సంతోషము.
ఎల్లి=రేపు.
ఎసకము=అతిశయము.

ఏ.

ఏఁచుకొను=బాధించుకొను.
ఏకసంథ=ఒక్కసారి వినుట.
ఏదు=ముండ్లపంది.

ఒ.

ఒంటనిరాజు=గిట్టనిరాజు.
ఒజ్జతనము=ఉపాధ్యాయత్వము.
ఒడ్డారించు=ఎదుర్కొను.

ఒప్పి[illegible]=[illegible].
ఒ[illegible]ము=[illegible].
ఒ[illegible]=[illegible].
[illegible]
[illegible].
[illegible]

ఓ.

ఓమము=[illegible]ము, [illegible]ము.
ఓలాలా[illegible]=[illegible].

ఔ.

ఔడుగు=[illegible].
ఔపవాహ్యము=[illegible]
[illegible].
ఔర్ణ్యము=[illegible].

క.

కండగుడు=[illegible].
కం[illegible]=[illegible]ము.
కంఖాణము=గుఱ్ఱము.
కందము=[illegible].
కం[illegible]=[illegible].
కటిపాలు=పంటకు నుండి విడిసంచి.
కట్టడి=నియమము, కట్టుపాటు.
కడపల=నివస.
కడింది=అధికము.
కడిమి=పరాక్రమము.
కనుకని=సంభ్రమము.
కనుమ=కొండలసందుత్రోవ. [జూ.
కపిత్థము=కోటుగోడ్డసైనుండుబారు

కరంచు=కరంగజేయు.
కగన్ను=అమ్ము.
క[illegible]=ఆభరణవిశేషము.
క[illegible]=నవ్వులు.
[illegible].
క[illegible].
క[illegible]=కమసాలి.
కలుపడుచు=[illegible].
క[illegible]=[illegible].
కళలు=శరీరమందలిసప్తధాతువులు.
క[illegible]=[illegible].
కవళ్ళు=[illegible]భాగములందు [illegible]
[illegible] ఒకటి విడిచి
[illegible]
[illegible].

కా.

కాండు=[illegible].
కాకరించు=బాధపెట్టు.
కార్శ్యము=కృశత్వము.

కి.

కిగ్గాడి=నీచము, అల్పము.
కిణము=గాయము.
కిమ్మీరితము=చిత్రవర్ణములు కలది.
కిరుచుకత్తి=ఇరువైపుల వాడి గల
కత్తి.
కిల్లాడు=చీటి.

కీ.

కీలాలము=నీరు.

క్రొంటు=జాఱుగా ముడిచిన పెండ్రుకల ముడి.

కు.

కుంభీనసము=సర్పము.
కుడుంగము=పొదరిల్లు.
కుమారిలు=తపించు.
కురువిందము=మాణిక్యము.
కురువిందవిరిగుబ్బసరము=పద్మరాగములె చెక్కినమాణిక్యము నాయకమణిగా గల హారము.
కుఱు=కొంచెము, అల్పము.
కులము=ఇల్లు.
కువిందుడు=సాలెవాడు.

కూ.

కూకటి=పిల్లజుట్టు.

కె.

కెరలించు=అతిశయింపజేయు.
కెలంకులు=పార్శ్వములు.

కొ.

కొంచు=వెనుదీయు, సంకోచపడు.
కొడిమె=అపనింద.
కొద=కొదవ, లోటు.
కొమ్మి=ఒకానొక ఫలవృక్షము.
కొఱ=ప్రయోజనము.
కొఱడు=ఆయుధవిశేషము.
కొఱకు=ఎర, ఆహారము.
కొలుచు=ధాన్యము.

కో.

కోవిదుడు=పండితుడు.

క్రా.

క్రాయము=ఉపాయము, క్రియ.

క్రో.

క్రోడము=వరాహము, అడవిపంది.
క్రోవి=మూస, లోహములు కరగించెడు పాత్రవిశేషము.

ఖ.

ఖలీనము=కళ్లెము.

గ.

గంధసారము=మంచిగంధము.
గద=యుద్ధసాధనవిశేషము.
గనయము=పోలికముట్టు.
గర్వ్యాళించు=ధిక్కరించి మాటలాడు.
గగ్గెర=సొంపు.
గరడిము=ఎచ్చు, అతిశయము గనంగ.
గవను=దుర్గద్వారము.

గా.

గాంధర్వము=సంగీతము.

గు.

గునియు=సంతసించు.
గుములు=గుంపు.
గుళుచ్ఛము=గుత్తి.

గె.

గెంటు=చలనము.

గొ.

గొలుసు సంకెల.
గొరసాను అతిశయించు.

గో.

గోత్రస్ఖలనము ఒకని మరియొకని పేర
త్రో పలుకుట.

గౌ.

గౌతమీయమను న్యాయశాస్త్రము.

గ్రా.

గ్రాసము [illegible]యి.

ఘన.

ఘనసారనిర్మితపుష్పములు గొప్పవారిమనుజులు
[illegible] పప్ప
తెప్పగాపుత్తిప్పలు.

ఘు.

ఘుటిక గుళిక.

ఘూ.

ఘూర్ణమానము తిరుగుచున్నది.

చ.

చంచము(ము) బుట్ట.
చంద్రశాలను సనకాపురకున్నబుతెలది
చక్కడాలు [illegible]ము.
చక్కచేయుము ముక్కలుచేయుము.
చనుగ నేర్పరి.
చాలు లేదు.
చలపట్టు అభినివేశము కలదగు, పట్టు
పట్టు.

చొ.

చొంగు ప్రవర్ధిల్లు.

చి.

చిప్పంటుచేతలు నఖదంతక్షతాదులగు
శృంగారచేష్టలు.
చిట్టకము శృంగారచేష్ట.
చిరుతడి కొంచెపు తేమ.

చు.

చుంచు ప్రసిద్ధికెక్కిన.

చె.

చెయ్వులు పనులు.
చెలందిపురుగు సాలెపురుగు.

చే.

చేకొను ఆదరించు.
చేడ్పడు బాధపడు.

చొ.

చొక్కు పరవశమగు.

చౌ.

చౌకళించు నాలుగు కాళ్ళపై కొత్త
దాటు.

జ.

జంబాలము బురద.
జబురుజంగు ఒకవిధమగు చిన్న
పిరంగి.
జలపోలత వెండిబంగారముల నీటితో
చేసిన మొలాము.
జల్లులు కుచ్చులు.
జవరందనము మృదుత్వము, సొంపు.

జా.

జానపదుఁడు=గ్రామ్యుఁడు, పల్లెటూరి వాఁడు.

జి.

జిగి=కాంతి.

జు.

జునిగిపోవు=డాఁగుకొను.

జృ.

జృంభణము=అతిశయము; ఆవులింత.

జై.

జైమినీయము=పూర్వమీమాంసాశాస్త్రము.

జో.

జోకు=తిట్టు.

జోఘుష్యమాణము=అధికముగా చాటింపఁబడుచున్నది; ప్రకటింపఁబడుచున్నది.

డ.

డంబరము=అతిశయము.

డగర=పిశాచము.

డా.

డాలు=కాంతి.

డి.

డిండీరము=నురుగు.

త.

తందనము=మాటిమాటికి తానశబ్దపూర్వకముగా చేసెడు రాగాలాపము.

తగులము=సంబంధము.

తట్టుపునుఁగు=పిల్లి మొదలైన పునుఁగు.

తపస్సు=(క) ప్రసిద్ధము. (ఖ) మాఘమాసము.

తత్త్వము=పరబ్రహ్మము; యథార్థస్వరూపము.

[illegible]

తమి=కుతూహలము.

తరణితనూజ=సూర్యపుత్రి, యమున.

తలఁకు=సంకోచము.

[illegible]

తలోదరి=స్త్రీ.

[illegible]

తల్లజము=శ్రేష్ఠమైనది.

తా.

తామరతంపర=అవిచ్ఛిన్నము, [illegible]

తాల్చు=[illegible]

తావలము=వ్యవస్థ, అవకాశము.

తి.

తిగుచు=ఆకర్షించు, తీసికొనివచ్చు.

తు.

[illegible]

[illegible]

తె.

తెగతెంపు=మిక్కిలి [illegible]

తెగువ=సాహసము.

తెరువు=మార్గము, న్యాయము.

తెఱపి=అవకాశము, సందు.

తెలచు=ప్రార్థించు.

తే.

తేజీ గుఱ్ఱము.

తొ.

తొడఁగు ప్రారంభించు.
తొడుసుగు ఒడిసిపట్టుకొను.

తో.

తోఁగు తడిపోవు.
తోయము పత్రము. తేగ.
తోయేంధనము బడబాగ్ని.

త్రా.

త్రాప సిగ్గు.

త్రే.

త్రేన్లు పడు.

ద.

దంచనము పెద్దపిరంగి.
దంటు పేగ్పరి.
దచ్చ్వాక ఇరువాల్గు, ఎనిమిది.
దడిమము సన్నము.
దసిలీను = జరపట్టు వసిధముగుసున్నిత
మైనపట్టుతో నేసినవారు.

దా.

దాపల ఎడమభాగము.
దారున తటాలున, శీఘ్రముగ.

ది.

దిష్ణ = బిన్నగుమ్మటులు.
దిట్టు శిక్షించు.
దిదృక్ష పాండవాల సముకోరిక.
దిసంతులుకొట్టు = నిందించు.

దు.

దుఁదుము కాష్ఠదీపిక.
దుగ్గు రెంగు.

దే.

దేహళి కడప.

దై.

దైవతమేదినీధరము = మేరుపర్వతము.

దొ.

దొరయు = ఒండొంటిని పొందియుండు.

న.

నట్టుకొట్టు = సందేహించు.
నట్టుకొను ప్రవర్తిల్లు.
నట్లు = ఆటంకము కలిగించుకట్లు.
నరలు = పలితము, ముదిమిచే పొడమి
కలయందు కలుగు తెలుపు.

నా.

నాన - సిగ్గు.
నాపసాని - నాకబలిము త్తైదువ.

ని.

నిశ్చలము - స్థిరమైనది.
నిదానము = మొదటికారణము.
నిద్ధము = స్నిగ్ధము; మనోజ్ఞము.
నిబ్బరము నిర్భరము, పూర్ణమైనది.
నిర్వాణము = ఆరిపోవుట; మోక్షము.
నిష్ణాతము = నేర్పుకలది.
నిష్యందము - ఓడిక, స్రవించుట.
నిసుఁగు = శిశువు.

ను.

నులుము=ధ్వంసముచేయు.

నె.

నెకబికె=మిక్కిలి చాకచక్యము; పట్టుదల.
నెగడ=వృద్ధిపొందు.
నెట్టుకొను=నెలకొను, నివసించు.
నెత్తకమ్మ=పాచికలపందెము.
నెత్తము=పందెము.
నెమకు=వెదకు.
నెఱచూఱ్కులు=నిండుచూపులు.
నెఱపు=నెఱవేర్చు, చేయు.
నెఱయన్=పూర్తిగా, నిండుగా.
నెఱి=పరాక్రమము; అందము
నెలవత్తి=పచ్చకప్పురము.

నే.

నేదీయము=సమీపము.
నేవళము=మణులు గ్రుచ్చినహారము.

నో.

నోరుమెంగ=మూంగ.

ప.

పక్కెర=గుఱ్ఱపుటంగీ.
పచరించు=వ్యక్తముచేయు, ప్రకటించు
పటిమ=నేర్పు.
పడము=అందలమున క్రిందపఱచు[illegible] కంబళము.
పదరు=త్వరపడు.
పదువు=సముదాయము.
పనుపడు=వాడుకపడు.
పనుప[illegible]=[illegible]టము.
పనుపు=ఆజ్ఞ.
పన్నాగము=అం[illegible]లములోని[illegible].
పరిస్తోమము=[illegible]ము.
పరుసమూక=[illegible]గుంపు.
పలుకే=[illegible].
పల్లము=జీను.
పల్యాణము=జీను.
పస=సారము.

పా.

పాటుపాటు=[illegible].
పాదుకొల్పు=[illegible], అవశ్యముగ [illegible].
పాతంగిలము=[illegible]వస్త్రము.
పా[illegible]=[illegible].
పారీంద్రము=సింహము.
పా[illegible]ము=[illegible].
పావడ=[illegible]వస్త్రము, [illegible].
పావలు=పాదరక్షలు.

పి.

పిం[illegible]=[illegible].
పిరుసుట్టు=[illegible].
పిసునీడు=[illegible].
పిల్లమోవము=[illegible]గా [illegible].
పిల్లాండి=అందుదాని[illegible] వ్రేలి [illegible]ము.
పిసాళించు=పరిహాసములాడు.

పూ.

పూఁపు=పూనిక

పూ[illegible] నేర్పు
గల స్త్రీ.

పూన్కి=ప్రయత్నము.

పె.

పె[illegible] పెరుగుదల, వృద్ధి
[illegible].

పే.

పేర్కొను=ప్రశంసించు.

పేరములు=[illegible].

పై.

పైదలి=స్త్రీ.

పైరము=ఋణము.

పొ.

పొగడ్తపడఁదగు=పొందువాఁడు.

పొదలు=వర్తించు.

పొదిగొను=గుంపుగూడు.

పొరయించు=కలిగించు.

పొరలు=ప్రవర్తించు.

పొరిఁ=క్రమముగా.

పొరపొచ్చు=కలఁగు.

పొలపము=వ్యాప్తము.

పో.

పోహణించు=కూర్చు, గుచ్చు.

పౌ.

పౌఁజులుదీర్చు=సేనలను వరుసగా
నిలుపు.

ప్ర.

ప్రకాండము=శ్రేష్ఠమైనది.

ప్రణయించు=జ్వలింపఁజేయు.

ప్రత్యయము=జ్ఞానము.

ప్రద్యుమ్నుఁడు=అధికమైనధనముకల
వాఁడు.

ప్రభాతము=ఉదయము.

ప్రా.

ప్రాక్తనము=పూర్వపుది.

ప్రార్థ్యమానము=కోరఁబడుచున్న
[ది.

ప్రాలు=తలఁబ్రాలు.

ప్రి

ప్రిదులు=వదలు.

ప్రో.

ప్రోక=రాశి.

ప్రోదిసేయు=పోషించు.

బ.

బడిగల్లు=చాఁపరాయి; తాతిబోను.

బతము=వ్రతము.

బభ్రువు=ముంగిస.

బఱటు=గ్రోఁదు.

బరాబరిచేయు=తొలఁగుఁడనుచు
ప్రజలను ప్రక్కకొత్తిగించు
చుత్రోవసరిచేయు.

బలువడి=పరాక్రమము.

బవిర=గుండ్రనికర్ణాభరణవిశేషము.

బా.

బాగాలు=పోఁకచెక్కలు.

బారా=పండ్రెండు.

బి.

బిఱుసుఁగ్రోవి=చిచ్చుబుడ్డి.

బీ.

బీఱబడలు=పెద్దజడలు.

బు

బులియు=సుఖించు.

బూ.

బూమియలు=భూమికలు, వేషములు.

బె

బెగడు=(క్రి) భయపడు.
(వి) భయము.

బెసకు=భేదము.

బెల్లి=వంచకురాలు.

బో.

బోందు=మాలావిశేషము.

బొబ్బిలికాయ=ఆభరణవిశేషము.

బ్ర.

బ్రద్దలవారు=వేత్రహస్తులు.

బ్రమయించు=మోసగించు.

బ్రా.

బ్రాంతి=లోపము.

భూ

భూమ=అతిశయము.

భృ.

భృగుపాతము=కొండచరియనుండి క్రిందికి పడుట.

భో.

భోగములపంటగామని=సుఖములు పండుకాలము.

భౌ.

భౌరికుఁడు=లింగాయత [illegible] ముసలికారి.

భ్ర.

భ్రమరకములు=ముంగురులు.

మ.

మంగళికోష్ఠ్యస్నానయి=నాగస్వానము.

మంజిడి=చిత్రవర్ణవస్త్రము, నీలవర్ణవస్త్రము.

మంటెలాగ్రము=శిఖరము.

మందాకము=సిగ్గు.

మంటనేళము=[illegible].

మగుడ్చు=మరలింపఁజేయు.

మట్టు=మితి.

మడవ=మళ్లకు పాదులకు నీళ్ళు పోవుటకు త్రవ్వు కాలువ.

మడియు=చచ్చు.

మలగొను=మొలిచియగు.

మలిష్టుమేడము=[illegible].

మా.

మాణిస్తంభి=మణిస్తంభునికుమారుఁడు, [illegible].

మాదావళము=కపిలవర్గము.

మావటము=మోద, కట్టు.

మాస్త్రిఁడు=[illegible], మల్లుఁడు.

మా.

మిత్ర[illegible] = [illegible].

ము.

ము[illegible] [illegible].

ము[illegible] [illegible].

ముద[illegible].

ము[illegible] (నాము[illegible]గ[illegible]మునది.)

ము[illegible]

ము[illegible].

మూ.

మూ[illegible]గించు.

మృ.

మృ[illegible] = [illegible]ముట, శుద్ధిచేయుట.

మె.

మెండగు = [illegible].

మెచ్చు = ప్రీతి, సంతోషము.

మె[illegible] = [illegible].

మెలపు = జాగరూకత.

మే.

మే[illegible] = [illegible]రాగము

మే[illegible] = [illegible]ముతోఁ బెట్టినబొట్టు.

మొ.

మొంగులు = మే[illegible]ము.

మొదవు = ఆవు; పాఁడియావు.

యా.

యాయావరవృత్తి = భిక్షాటనము, బిచ్చ మెత్తుకొనుట.

ర.

రంతు - సంభోగము.

రభసము - సంతోషము.

రహి - సంతోషము, ఆనందము.

రా.

రాయిడి = సమ్మర్దము, ఒరయిక.

రి.

రింఛోళి = గుఱ్ఱపు డెక్క.

రిక్తము = వ్యర్థము.

రు

రువ్వ = (వేదభాగముల) వల్లె.

రే.

రేచు = విజృంభించు.

రొ.

రొప్పు = తఱుము.

రో.

రోమాళి = నూఁగారు.

ఱి.

ఱిచ్చవడు = చేష్టలు లేకుండు.

ల.

లక్ష్యము = వ్యాజము, మిష.

లఘుత్వము = లాఘవము, అగౌరవము.

లాఁ.

లాఁగులు = లంఘనములు (గుఱ్ఱపు దుముకులు).

లాఁతి=అన్యము.

లాతపుఁగోల=[illegible]గండడము.

లాక్ష=లక్క.

లాయము=ఉద్రేకించు, విజృంభించు.

లాలసుఁడు=మిక్కిలి ఆసక్తి గలవాఁడు.

లాహిరిమోదము=గంజాయి గొట్టము.

లుం.

లుంగము=పుల్లమాదీవృక్షము.

లె.

లెప్పము=సున్నపుపూఁత.

లో.

లోఁగు=వెనుదీయు.

లోఁచు=లోఁబఱచుకొను.

లోలత=ఆసక్తి; చాంచల్యము.

వ.

వంగడము=వంశము.

వగ్గు=కృశించినది.

వతంసము=శిరోభూషణము.

వలకేలు=కుడిచేయి.

వలగ్నము=నడుము.

వలభి=ఇంటిచూరు.

వసివాళ్ళు=మిక్కిలి వాడుటలు.

వా.

వాఁడి=పదను; శౌర్యము.

వాగ=గుఱ్ఱము నోటికి కట్టుకొనుటకు దగిలించెడు పగ్గము.

వామీ=ఆఁడుగుఱ్ఱము.

వాలాయము=అవశ్యము, తప్పక.

వాలాఱు=వాఁడిగొను.

వాల్లభ్యము=[illegible].

వాసము=[illegible].

వి.

విండు=[illegible].

విచ్ఛిత్తి=సహజసౌందర్యము.

విటంకము=[illegible].

వితర్ది=అరుగు.

వితానము=చాఁదిని, మేలుకట్టు.

విత్తి=[illegible].

విపన్నము=ఆపద పొందినది.

విరాళపడి=[illegible].

వివేకించు=విచారించు.

విస్ఫూర్జితము=వ్యాపించునది.

వీ.

వీఁక=ఉత్సాహము.

వీఁగు=ఓసరించు; కూలఁబడు.

వీడు=సేన.

వీరముష్టులు=[illegible].

వీసరపోవు=[illegible].

వె.

వెక్కసము=దుస్సహము, సహింపరానిది.

వెడఁగు=[illegible].

వెరసు=మొత్తము.

వెలచు=వెలిచేయు, త్రోయు.

వెలార్చు=వెల్లడించు.

వే.

వేసవి = కోస్తు
వేళాకోళపుతీరులు = దిక్కుపడియు స్తుతీరులు.

వై.

వైయాత్యము = దిట్టతనము.
వైయాసికము = ఉత్తరమీమాంసాశాస్త్రము.

వ్రా.

వ్రాలు = అతిశయించు, మీరు.

వ్రే.

వ్రేఁకదనము = బరువు, భారము.
వ్రేఁగు = (1) తపించు, వేఁగు.
(2) భారము, బరువు.

శ.

శయము = చేయి, హస్తము.
శలలము = ఏదుపందిముళ్లు.
శలలి = ఏదుపందిముళ్లు.

శా.

శారద = ఏడాకులరఁటి.

శూ.

శూర్పము = చేట.

శై.

శైబికులు = పల్లకి బోయవారు.

శ్యే.

శ్యేనంపాత = డేగవేఁట; వేట

షా.

షాడ్గుణ్యము = సంధివిగ్రహయాన ఆసన ద్వైధీభావసమాశ్రయములు, అను నీతిశాస్త్రప్రసిద్ధమైనగుణములు.

స.

సంగడి = జత, సమూహము, సాహచర్యము.
సంతాయమానము = ఆచరింపఁబడుచున్నది.
సందుకొను = కుందుకొను.
సంపదిలు = సమృద్ధమగు.
సమ్మాళిగలు = పావుకోళ్ళు.
సంవాహనము = పిసుకుట.
సంప్రీణుఁడు = బాగుగా సిగ్గునొందినవాఁడు
సగతు = గుఱ్ఱపుజీను పైరత్నాదులపక్కిషి.
సత్తి = శక్తి.
సత్త్వము = సత్తువ, బలము.
సరదాఁకు = ఋజువగు.
సరిపెణలు = గొలుసులు.
సవి = అని, అనుకొని.

సా.

సాలము = కోట.
సాహిణి = గుఱ్ఱపువాఁడు.

సిం.

సింగినాదము = పిల్లరోగుల వాద్యవిశేషము.

సిడెమ్రాఁకు=గ్రామదేవతలజాతరకు నాఁటినస్తంభము.

సిబ్బితికాఁడు=సిగ్గు కలవాఁడు.

సు.

సుమాళము=పారవశ్యము.

సుమాళించు=పారవశ్యమునొందు,

సురాళించు=దిగఁదుడుచు.

సుషి=రంధ్రము.

సూ.

సూడిగము=గాజు.

సూడు=పగ, రోషము.

సో.

సోలయు=విముఖతనుబొందు,

సౌ.

సౌమనసము=పువ్వు.

స్థే.

స్థేమము=స్థిరత్వము.

స్రు.

స్రుక్కుట=వెనుకదీయుట.

హా.

హాదుపు=సదుపాయము.

హు.

హరద్రము=సముద్రము.

హి.

హిమవారి=పన్నీరు.

హూ.

హూతి=పిలుపు.

హొ.

హొగ్గసులు=అంతఃపురపు కావలివారు.

హే.

హేతి=అగ్నిజ్వాల; ఆయుధము.

హేరాళము=అధికము.

కళాపూర్ణోదయము

(నూతనపాఠములు)

(ఈ గ్రంథము పునర్ముద్రణమునఁ గ్రొత్తగఁ జేర్పఁబడినపాఠము లే యే ప్రతులనుండి తీసికొనఁబడినవియో తెలుపుటకై యా ప్రతులపేరులు క్రిందఁ జూపిన సంకేతాక్షరములతో నిర్దేశింపఁబడినవి.)

(ఏలూరి ప్రతికి (ఏ) తిరుపతిప్రతులకు (తి) తంజనగరప్రతులకు (తం) మరియుఁ జిన్నయసూరిగారిపాఠములకు (చి) సూర్యరాయాంధ్రనిఘంటుపాఠములకు (సూ) శ్రీగిరిలక్ష్మీకరపాఠములకు (శ) అనియు గ్రహించునది.)

ప్రథమాశ్వాసము.

పద్యసంఖ్య

౩ అల్పాపసు. (తి)

౫ నెఱ్ఱసిసి. (చి)

౮ వివాహోత్సవసంతతి. (తి)

" సాంద్ర మదఘ. (ఏ)

౧౧ శిరము...వాత్సల్యమునఁబట్టి హత్తుకొనాది. (ఏ)

" కావ్యపరిసంగ. (తి)

౧౬ సత్కీర్తియుతుఁ డెవ్వఁ డా...భూవిభుని గృష్ణ మని...అభిగర్జించెద (ఏ)

౧౯ అనువీటి (ఏ)

౨౯ పరిశుద్ధి (ఏ)

౩౦ నాగనిభుఁడు. (తి)

౩౬ గణనకు...పద్ధతిం దత్త్వ. (ఏ)

౪౦ ఉదయించి...వెలయుచున్. (తి)

౪౬ యశోధమ్య. (ఏ. తం)

౪౭ జ్ఞోభఘనార. (ఏ)

౫౬ భూరిగుణ...హారి. (ఏ)

పద్యసంఖ్య.

౬౪ మహి. (ఏ)

౭౦ పొనరించు. (ఏ)

౭౩ భూవరుఁడు విశిష్ట. (ఏ)

౭౭ తదనుజుఁడు. (తి)

౭౯ దానహోతి... నిధానంబు... నుతియింప ఘన. (ఏ)

౮౨ శ్రవశ్చామగ. (ఏ)

" గజతతిన్. (తి)

౮౩ భోగపదతన్. (ఏ)

౯౨ ఉలుకున్. (ఏ)

౧౧౧ పలుప. (సూ)

౧౧౨ కోటల మేడల గోపురంబులన్. (ఏ)

౧౧౫ పంకిలేప. (ఏ)

౧౧౬ కనకులు. (సూ)

౧౧౮ తలిర్చు (ఏ)

౧౧౯ అచలిత (ఏ)

ద్వితీయాశ్వాసము.

తృతీయాశ్వాసము.

చతుర్థాశ్వాసము.

పంచమాశ్వాసము.

షష్ఠాశ్వాసము.

సప్తమాశ్వాసము.

అష్టమాశ్వాసము.